సంపూర్ణ

# తెలుగు సామెతలు

సేకరణ, కూర్పు

**మైథిలీ వెంకటేశ్వరరావు**

సంపూర్ణ తెలుగు సామెతలు

సేకరణ, కూర్పు :
మైథిలీ వెంకటేశ్వరరావు
I.S.B.N. 978-81-920538-9-9

పేజ్ మేకింగ్:
సరస్వతి గ్రాఫిక్స్
విజయవాడ - 2

ప్రథమ ముద్రణ:
జూలై 2011

ముద్రణ:
Ramana Offset Printers,
VJA - 3

ముఖచిత్రం:
రమణ

# సంపూర్ణ

# తెలుగు సామెతలు

తెలుగు సామెతలు ఇవి ఎవరివోకాదు మనవాళ్ళవే మన తాత, ముత్తాతల నుంచి ఆస్తులుగా మనకి సంక్రమించాయి. ఎన్ని తరాలు మారినా, మనమెంత మారినా మారనివి... మన సంస్కృతికీ, వైభవానికీ, చాదస్థానికీ, అస్థిత్వానికీ, అవకాశవాదాలకీ, ఆనందానికీ, ఆవేశానికీ మచ్చు తునకలు.

ఇవి చదువుతుంటే... అమ్మ, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, అత్తయ్య, మామయ్య, బాబాయి ఇలా మనవాళ్లెందరో మాటల్లో సామెతలు కలగలిపి మాట్లాడిన మనవాళ్ళు గుర్తుకు వస్తారు. మనసుకి దగ్గరవుతారు. కళ్ల ముందు మెదులుతారు.

వేగవంతమైన ప్రపంచంలో తెలుగు భాషను వదిలి ఆంగ్లభాష మాత్రమే మాట్లాడే వాళ్ళు ఈ ఆనందాన్ని కోల్పోతారు. ఆవకాయ, గోంగూర పచ్చడి, బొబ్బట్లు, నేతిగారెలు, వీటి రుచులన్నీ మనతో పెనవేసుకున్న అనుభూతులు. అవి ఆంగ్ల భాషలో రావు.

తెలుగు భాషలో తెలుగు సామెతలు చేర్చి మాట్లాడితే వేడి అన్నము, కొత్త ఆవకాయ, నెయ్యితో తిన్నంత భేషుగ్గా ఉంటుంది.

అతిగాళ్ళు...... అనవసర విషయాలు మాట్లాడేవాళ్ళు......లేని గొప్పలు చెప్పకునే వాళ్ళు.....స్థాయికి మించి మాట్లాడేవాళ్ళు.... ఇలా ఎంతో మంది మనకి తగులుతుంటారు. వారికి ఎంత చెప్పినా అర్థంకాదు. ఒకటే మాట.... 'తింటానికి తిండి లేదు కాని మీసాలకి సంపెంగనూనె.'..... 'నిండా మునిగిన వాడికి చలేమిటి'

ఇలా ఒక్క సామెతతో కట్టిపడేయచ్చు. సాహిత్యంలో నవరసాల్లా తెలుగు సామెతల్లో కూడా అన్ని రసాలతోనూ సామెతలు సృష్టించి మనకంద చేసారు మన పూర్వీకులు.

**మోటు సామెతలు:** మొగుడు చచ్చి ఏడుస్తుంటే మిండ మొగుడొచ్చి రాళ్లేశాడట.

**సరస సామెతలు:** అనుభవం ఒకడిది. ఆర్భాటం ఇంకొకడిది.

**వినయం:** అన్నీ ఉన్న విస్తరి అణిగిమణిగి ఉంటుంది. ఏమీలేని విస్తరి ఎగిరి ఎగిరి పడుతుంది.

**ధర్మశాస్త్రం:** అపుత్రస్యగతిర్నాస్తిః

**వివేకం:** అవివేకితో చెలిమికంటే వివేకితో విరోధం మేలు.

**ప్రేమ:** కాకిపిల్ల కాకికి ముద్దు.

**నిజం:** నిప్పులేనిదే పొగరాదు.

**ధనం:** డబ్బుంటే కొండమీద కోతి అయినా దిగివస్తుంది.

**మనస్తత్వము:** అందలం ఎక్కించినా కుక్క ఎంగిలాకు కోసం ఇలకు దూకు.

**విలువలు:** ఢిల్లీకీ రాజైనా తల్లికి కొడుకే

**అందం:** పేరు కామాక్షి చూపులేమో కాకి చూపులు

**మర్యాద:** బట్టలిప్పి నీళ్ళు పోసుకుంటుంటే బావగారొచ్చారని లేచి నిల్చుందట.

చివరగా నా మీద తెలుగు సామెత!..... చెప్పేవాడికి వినేవాడు లోకువ అన్నట్లు రాసేవాడికి చదివేవాడు(రు) లోకువ అన్నట్టు ఇంక మీ చేత అన్పించుకోకుండా ఆపేస్తున్నాను...........

- మీ

మైథిలీ వెంకటేశ్వరరావు

## విషయసూచిక........


| | |
|---|---|
| అ | 7 |
| ఆ | 37 |
| ఇ | 53 |
| ఈ | 62 |
| ఉ | 65 |
| ఊ | 72 |
| ఋ | 76 |
| ఎ | 76 |
| ఏ | 87 |
| ఐ | 96 |
| ఒ | 97 |
| ఓ | 101 |
| ఔ | 102 |
| క | 102 |
| కా | 118 |
| కి | 125 |
| కీ | 125 |
| కు | 125 |
| కూ | 132 |
| కృ | 136 |
| కె | 136 |
| కై | 136 |
| కొ | 137 |
| కో | 142 |
| ఖా | 146 |
| గ | 147 |
| గా | 151 |
| గి | 154 |
| గు | 154 |
| గూ | 161 |
| గృ | 162 |
| గె | 162 |
| గే | 162 |
| గొ | 162 |
| గో | 165 |
| గ్ర | 167 |
| గ్రా | 167 |
| ఘ | 167 |
| చ | 167 |
| చా | 172 |
| చి | 173 |
| చీ | 178 |
| చు | 179 |
| చూ | 180 |
| చె | 181 |
| చే | 188 |
| చై | 192 |
| చొ | 192 |
| చో | 192 |
| చౌ | 193 |
| ఛీ | 193 |
| జ | 193 |
| జా | 194 |
| జి | 194 |
| జీ | 195 |
| జు | 195 |
| జె | 195 |
| జే | 195 |
| జై | 196 |
| జొ | 196 |
| జో | 196 |
| ట | 196 |
| టా | 196 |
| టె | 196 |
| డ | 196 |
| డా | 197 |
| డి | 197 |
| డూ | 197 |
| డొం | 197 |
| డౌ | 197 |
| ఢి | 197 |
| త | 198 |
| తా | 208 |
| తి | 213 |
| తీ | 216 |
| తు | 217 |
| తూ | 218 |
| తృ | 219 |
| తె | 219 |
| తే | 221 |
| తై | 222 |
| తొ | 222 |
| తో | 224 |
| తౌ | 225 |
| త్రా | 225 |
| తో | 225 |
| త్యా | 225 |
| ద | 225 |
| దా | 229 |
| ది | 231 |
| దీ | 232 |
| దు | 233 |
| దూ | 235 |
| దె | 236 |
| దే | 236 |
| దై | 237 |
| దొ | 237 |
| దో | 239 |
| దౌ | 240 |
| ద్ర | 240 |
| ద్వి | 240 |
| ధ | 240 |
| ధా | 241 |
| ధీ | 241 |
| ధూ | 241 |
| ధై | 241 |
| ధ్వ | 241 |
| న | 241 |
| నా | 247 |
| ని | 251 |
| నీ | 254 |
| ను | 258 |
| నూ | 259 |
| నె | 260 |
| నే | 261 |
| నై | 262 |
| నొ | 262 |
| నో | 263 |
| న్యా | 264 |
| ప | 264 |
| పా | 277 |
| పి | 284 |
| పీ | 288 |
| పు | 289 |

| | |
|---|---|
| పూ | 295 |
| పె | 297 |
| పే | 302 |
| పై | 304 |
| పొ | 305 |
| పో | 308 |
| పౌ | 310 |
| ప్ర | 310 |
| ప్రా | 310 |
| ప్రి | 311 |
| ప్రీ | 311 |
| ప్రే | 311 |
| ప్రో | 311 |
| ఫ | 311 |
| ఫా | 312 |
| బ | 312 |
| బా | 317 |
| బి | 318 |
| బీ | 319 |
| బు | 320 |
| బూ | 321 |
| బె | 321 |
| బే | 322 |
| బొ | 322 |
| బో | 323 |
| బ్ర | 324 |
| భ | 325 |
| భా | 325 |
| భి | 326 |
| భూ | 326 |
| భో | 327 |
| భ్ర | 327 |
| మ | 327 |
| మా | 339 |
| మి | 345 |
| మీ | 346 |
| ము | 347 |
| మూ | 354 |
| మృ | 357 |
| మె | 357 |
| మే | 358 |
| మై | 360 |
| మొ | 360 |
| మో | 363 |
| మౌ | 364 |
| మ్రా | 364 |
| మ్రు | 364 |
| మ్రొ | 364 |
| య | 365 |
| యా | 365 |
| యు | 365 |
| యె | 365 |
| యో | 366 |
| ర | 366 |
| రా | 366 |
| రి | 371 |
| రీ | 371 |
| రు | 371 |
| రూ | 371 |
| రె | 372 |
| రే | 372 |
| రై | 373 |
| రొ | 373 |
| రో | 373 |
| రౌ | 375 |
| ఱ | 375 |
| ఱా | 375 |
| ఱె | 376 |
| ల | 376 |
| లా | 377 |
| లి | 377 |
| లె | 377 |
| లే | 377 |
| లొ | 378 |
| లో | 378 |
| వ | 379 |
| వా | 386 |
| వి | 388 |
| వీ | 392 |
| వృ | 393 |
| వె | 393 |
| వే | 397 |
| వై | 400 |
| వ్య | 400 |
| వ్యా | 400 |
| వ్ర | 401 |
| వ్రా | 401 |
| శ | 401 |
| శా | 402 |
| శి | 402 |
| శీ | 403 |
| శు | 403 |
| శె | 404 |
| శే | 404 |
| శొ | 404 |
| శో | 404 |
| శ్మ | 404 |
| శ్యా | 404 |
| శ్రా | 404 |
| శ్రీ | 404 |
| శ్రు | 405 |
| శ్వా | 405 |
| ష | 405 |
| స | 405 |
| సా | 410 |
| సి | 412 |
| సీ | 413 |
| సు | 414 |
| సూ | 415 |
| సె | 416 |
| సే | 416 |
| సై | 416 |
| సొ | 417 |
| సో | 417 |
| సౌ | 417 |
| స్త | 417 |
| స్త్రీ | 418 |
| స్వ | 418 |
| స్వా | 418 |
| హ | 419 |
| హా | 420 |
| హీ | 420 |
| హే | 420 |
| హో | 420 |
| క్ష | 420 |
| క్షే | 420 |
| పొడుపుకథలు | 421 |
| మహనీయుల సూక్తులు | 440 |


❀ ❀ ❀

■ వివేకవంతుడిని అతని పరోక్షంలో పొగడండి. స్త్రీలను మాత్రం వారి సమక్షంలోనే పొగడండి. – ఇంగ్లీషు సూక్తి

■ జీవితంలో యవ్వనం ఒక్కసారే వస్తుంది. – లాంగ్‌వెల్

■ నిన్న గడిచిపోయింది రేపు రాదు. ఈ రోజే అన్నిటికన్నా విలువైనది. – గొథే

■ నాయకులకు ఆఖరిశ్వాస వదిలేవరకు పదవిలో వుండడం మినహా మరొక ఆశయం లేనపుడు శ్వాస ఆడక ప్రజలు ఉక్కిరిబిక్కిరి కావలసి వస్తుంది. – మన్నవ

■ ఆడపిల్లలకు తెలివితేటలు ఉండాలిగాని, తెగింపు ఉండకూడదు. – ఒక సూక్తి

■ ధనముతో ఎట్టి పనినైనా సాధించవచ్చుననే అభిప్రాయం గలవారు ధనం కోసం ఎట్టిపనైనా చేయడానికి వెనుదీయరు. – పోలిఫాక్సు

■ ఎడమచేతికి తెలికుండా, కుడిచేతితో చేసిన దానమే ఉత్తమ దానము. – మహమ్మద్

■ వార్తాపత్రికలు విశ్వవిద్యాలయాలు వంటివి. అవి ప్రజలకు విద్య, విజ్ఞాన, వినోద, వికాసాలను అందచేసే మహత్తర సాధనాలు. – ఇందిరాగాంధీ

■ తరానికో వంద కవులు తయారవుతారెప్పుడూ. వందలోనూ మిగల గలిగేదొక్కడే. – ఆరుద్ర

■ మనమంతా మోకరిల్లబట్టే కొందరు గొప్పవారుగా చెలామణి అవుతున్నారు. మనం ఠీవిగా నిలబడితే వారి గొప్ప నట్టేట కలుస్తుంది. – ప్రౌథాన్

■ ఒక మంచి ఉపాధ్యాయుడు వేయి మంది పూజారుల కన్నా మిన్న. – రాబర్ట్ జి. యింగర్వాల్

■ చాలా తెలివిగల పురుషులు కూడా స్త్రీల విషయంలో తరచు తెలివి తక్కువగా ప్రవర్తిస్తూ వుంటారు. – ఆస్కార్ వైల్డ్

■ పుస్తకం, స్త్రీ, ధనం- ఇవి ఒకరి చేతికి ఇస్తే తిరిగిరావు. ఒక వేళ వచ్చినా పుస్తకం నలిగిపోయే, చిరిగిపోయే వస్తుంది. స్త్రీ చెడిపోయి వస్తుంది, ధనం కొంత మాత్రమే వస్తుంది గాని పూర్తిగా రాదు. – సంస్కృత సూక్తి

■ అష్టైశ్వర్యాలు, అష్టభోగాలు ఇచ్చేది లక్ష్మీదేవే కాదు, కొంతమందికి సరస్వతీదేవి కూడా ఇస్తుంది. – మైథిలీ వెంకటేశ్వరరావు

■ ఎప్పుడూ ముందు అడుగుతోనే ముందుకు వెళ్ళు, వెనక అడుగు వేస్తే అడుగులు వెనకకు పడతాయి. – ఓ సూక్తి

■ ఎవ్వరూ కొల్లగొట్టలేనిదీ, ఎవ్వరూ మీ నుంచి దూరం చేయలేనిది విద్య ఒక్కటే. – ఓ సూక్తి

❊ ❊ ❊

# సంపూర్ణ తెలుగు సామెతలు

## అ

అంగాన ఆటసాగితే మద్దెలకానికి బయట పెట్టిందట.

అంగడివీథిలో ఆలిని పడుకోబెట్టి, వచ్చేవాళ్ళూ పోయేవాళ్ళూ దాటిపోతున్నారు అన్నట్టు.

అంగడి వీథిలో అబ్బా అంటే, ఎవరికి పుట్టినావురా కొడకా అన్నట్లు.

అంటాముట్టరాని అగ్రహారం.

అంగడిలో చింగుడు దొరకదా.

అంగడి మీద చేతులు, అత్తమీద కన్ను.

అంగడి బియ్యం, తంగెడి కట్టెలు.

అంటూ సంటూ ఆసాదివానిది, రట్టూరవ్వా గంగానమ్మది.

అంగడి అమ్మి గొంగడి (కప్పు) కొన్నట్లు.

అంగడమును బట్టి గొడ్డు, వంగడమును బట్టి బిడ్డ.

అంగట్లో బెల్లం గుళ్లో లింగానికి నైవేద్యం.

అంటూ సొంటూ లేని కోడలిదాని వేనమామకొడుకు చిక్కుడు చెట్టుకిందికిపోయి వక్కలు యెగురవేసినాడట.

అంగట్లో ఎక్కువైతే ముంగిట్లోకి వస్తుంది.

అంగట్లో అష్టభాగ్యం, అల్లునినోట్లో శనేశ్వరం.

అంగట్లో అరువు, తలమీద బరువు.

అందనిపూలు దేవునికి అర్పణ.

అంగట్లో అన్నీ ఉన్నా అల్లునినోట్లో శని ఉన్నది.

అంకెలోనికోతి లంకంతా చెఱిచిందట.

అంకెకురాని ఆలు,కీలెడలిన కాలు.

అందనిమావిపండ్లకు ఆశపడ్డట్లు.

అక్కరకు రాని ఆలిని, ఆర్గురు బిడ్డలతల్లి అయినా విడవాలి.

అంకె అయితే గొంగెడు తెమ్మన్నానుగాని, మంచె గుంజలపాలు కమ్మన్నానా.

అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.

అందరికి నేను లోకువ, నాకు నంబిరామయ లోకువ.

అంతకుట్టూ వస్తుంది గాని, అక్షంత కుట్టు రాదు; తీర్పుకుట్టు వస్తుందిగాని, దిబ్బ కుట్టురాదు.

అంతకుఇంతయింది, ఇంత ఎంతవుతుందో, ఇంత కింతే.

అంతఃపురము బ్రతుక్కు ఆకాశమే కావాలి.

అందరికీ శకునము చెప్పే బల్లి, కుడితి తొట్టిలో పడ్డటు.

అంతురిమీ ఇంతేనా కురిసేది.

అంతంతవాణ్ణి చూస్తే ఆవు పెయ్యే కుమ్మ వస్తుంది.

అంతంత కోడికి అర్థసేరు మసాలా.

అందరూ అందలము ఎక్కితే మోసేవారు ఎవరు.

అండలేని ఊళ్ళోఉండ దోషం, ఆశలేని పుట్టింట అడుగ దోషం.

అండఉంటే కొండలు దాటవచ్చు.

అంటే ఆరడి అవుతుంది, అనకుంటే అలుసవుతుంది.

అందానికి రెండు బొందలు, ఆటకు రెండు తాళాలు.

అంటుబొడ్డు ఆవు తల ఎద్దుకూ, జారుబొడ్డు చనుకట్టు ఆవుకూ మంచివి.

అంటుకోను ఆముదము లేకుంటే మీసాలకు సంపెంగినూనె.

అంటనప్పడు ఆముదము రాసుకొన్నా అంటదు.

అకటవికటపురాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారము.

అంటక ముట్టక దేవరకు పెడుతున్నాను, ఆశపడకండి బిడ్డల్లారా అవతలికి పొండి అన్నదట.

అంచు డాబే కాని, పంచె డాబు లేదు.

అంచనగాడికి పుట్టి ఆతుతో సమానం.

అచ్చివచ్చినభూమి అడుగే చాలును.

అంగిట విషం, మున్నాలిక తియ్యదనం.

అంగిటబెల్లం, ఆత్మలో విషం.

అంతాబోయె హరిగోవిందా అంటే కొదమ కుంచాబోయె కలో జోగో.

ఆదిలోనే హంసపాదా.

అంతా తెలిసినవాడులేడు, ఏమీ తెలియనివాడూ లేడు.

అంతా తడిసిన తర్వాత చలేమిటి.

అంతా ఆర్దుము అమ్మితే, అత్తను కానక కోడలు ముత్తము అమ్మింది.

అడవినక్కలకు కొత్వాలు దురాయా.

అంతా అయినవాళ్ళే, మంచినీళ్ళు పుట్టవు.

అంతా అయినతర్వాత ముద్దరపిండి కాడనా తగవు.

అంతా అయిన తర్వాత రంతుపెట్టుకొన్నట్లు.

అడసులో నాటిన స్తంభము.

అంతర్వేదికి అవతల అసలే ఊళ్ళు లేవు.

అంతర్వేదితీర్థంలో మా వెధవ మేనత్తనుచూచావా.

అంతములేని చోటులేదు, ఆది లేని ఆరంభము లేదు.

అడ్డగోడమీద పిల్లి.

అంతమాత్రముంటే దొంతులతో కాపురము చేయనా.

అంతమాత్రమా కొడకా, చెవులుపట్టుక తడవేపు అన్నట్లు.

అంతపెద్దపుస్తకం చంకలో ఉన్నదే, పంచాంగం చెప్పలేవా అన్నట్లు.

అతిరహస్యం బట్టబయలు.

అంతపెద్ద కత్తి ఉన్నదే గొరుగలేవా అన్నట్లు.

అంతనాడులేదు, ఇంతనాడులేదు, సంతనాడు పెట్టింది ముంతంత కొప్పు.

అంబటిమీద ఆశ, మీసాలమీద ఆశ.

అంబడిపూడి అప్పయ్యదీ బట్టతలే, నా మొగునిదీ బట్టతలే! కానీ, అప్పయ్యది ఐశ్వర్యపు బట్టతల, నా మొగుడిది పేను కొఱికిన బట్టతల.

అంబటికి ఉప్ప అబ్బదంటే పిండివంట మీద పోయిందట మనసు.

అద్దము మీద పెసరగింజ పడ్డట్టు.

అంబటి ఏరు వచ్చింది అత్తగారూ అంటే కొలబుఱ్ఱ నా చేతిలోనే ఉన్నది కోడలా అన్నదట.

అంపబోయిన అల్లీసాహెబు, పిలువబోయిన పీరుసాహెబు ఫికరులేదు.

అంధేఖాను దర్బారులో అదే పోతగాళ్ళు, పిలిస్తే పలుకనివాళ్ళు.

అనువుగానిచోట అధికులమనరాదు.

అంధునికి అద్దం చూపినట్లు.

అంధుని కాలు పంగునకు ఆధారమైనట్లు.

అందులో పసలేదు, గంజితో వార్చమన్నట్లు.

అన్నచొరవేగాని అక్షరచొరవలేదు.

అందులో పసలేకున్నా, అరలో మంచం వేయమన్నట్లు.

అందుకోనే లేకుంటే, తుంచుకో నెక్కడిది.

అందినవారికి మిన్ను అరచేతిదే.

అన్నరసముకన్నా ఆదరణరసము మేలు.

అందిన తియ్యన అందకున్న పుల్లన.

అందితే సిగ, అందకుంటే కాళ్ళు.

అన్నీ తెలిసినవాడు లేడు, యేమీ తెలియనివాడూ లేడు.

అందాల పురుషుడికి రాగి మీసాలు.

అపకారికయినా ఉపకారమే చెయ్యవలెను.

అందానికి పెట్టిన సొమ్ము ఆపదకు అడ్డం వస్తుంది.

అందానికి గోవింద గంతులు.

అప్ప ముప్ప.

అక్కఱ ఉన్నంతవఱకు ఆదినారాయణ, అక్కఱ తీరితే గూద నారాయణ.

అక్కమ్మ శ్రాద్ధానికి అధిశ్రవణము.

అబద్ధాల పంచాంగముకు అరవైగడియలు త్యాజ్యము.

అక్కమ్మ గుమ్మాలు ఎక్కాలేము దిగాలేము.

అక్క మనది అయితే బావ మనవాడవుతాడా.

అక్క పగ, బావ మంచి.

అభ్యాసము కూసువిద్య.

అక్కన్న మాదన్నగార్లు అందలమెక్కితే, సాటికి సరసప్ప చెరువుకట్ట ఎక్కినాడట.

అక్కన్న అద్దంకి పోనూపోయాడు, రానూ వచ్చాడు.

అక్కాచెల్లెళ్ళకు అన్నంపెట్టి లెక్క వ్రాసినట్లు.

అమ్మగా మిగిలిన మేక.

అక్కకుంటే అరితికిలేదు, చెల్లెలికుంటే చేతికిలేదు.

అక్క ఆరాటమే కాని, బావ బతకడు.

అకాలపువాన ఆరికకూడు.

అయినపనికి చింతించేవాడు అల్పబుద్ధిగలవాడు.

అకటావికటపు రాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారము.

“అ ఆ”లు రావు అగ్రతాంబూలం మాత్రం కావాల.

అరచేతి రేగుపంటికి అద్దము కావలెనా.

అంభంలో కుంభం! ఆదివారంలో సోమవారం.

అంబలి దినువేళ అమృత మబ్బినట్లు.

అరిచేకుక్క కరవనేరదు.

అంబలి తాగేవాడికి మీసాలెగబెట్టే వాడొకడా.

అంబలి తాగితే ఆరప్ప, అన్నం తింటే మూడప్ప.

అరిటిపండు వలిచి చేత వుంచినట్టు.

అంబలా అంటే, ముఖాలే చెబుతాయి అన్నట్లు.

అగ్నిలో ఒక కాలు,గంధంలో ఇంకొక కాలు ఉంచి తగవు తీర్చినట్లు.

అగ్నిలో ఆజ్యం పోసినట్లు.

అర్థములేనివాడు నిరర్థకుడు.

అగ్నిదేవుడు చలికాలంలో చంటివాడు,ఎండకాలంలో ఎదిగినవాడు.

అగ్నికి వాయువు తోడైనట్లు.

అర్థమూ, ప్రాణమూ ఆచార్యాదీనమూ, తాళమూ, దేహమూ నా ఆధీనము.

అగ్గువ బేరం నుగ్గునుగ్గు.

అగ్గువ కొననీదు, ప్రియం అమ్మనీదు.

అలవాటులేని ఔపాసనం చెయ్యబోతే మీసాలన్నీ తెగకాలినవి.

అగ్గువ అయితే అందఱూ కొంటారు.

అల్లులలో మల్లు పెద్ద.

అగ్గువ అయితే అంగడికి వస్తుంది.

అగ్గిమీద గుగ్గిలం చల్లినట్లు.

అవలక్షణముగలవాడికి అక్షింతలు యిస్తే అవతకిపోయి నోట్లో వేసుకున్నాడట.

అగ్గికిపోయినమ్మ ఆరునెలలు గర్భమై వచ్చినట్లు.

అగ్గికి చల్లదనం వచ్చినట్లు.

అవివేకితో స్నేహము కన్నా వివేకితో విరోధము మేలు.

అగ్గిచూపితే వెన్న అడక్కుండా కరుగుతుంది.

అగసాలి పొందు, వెలమల చెలిమి నమ్మరాదు.

అవ్వని పట్టుకొని వసంతాలాడినట్టు.

అగసాలిని, వెలయాలిని నమ్మరాదు.

అగడ్తలో పడ్డ పిల్లికి అదే వైకుంఠం.

అవ్వ వడికిన నూలు తాత మొలతాటికి సరి.

అగడు మగడు పాలు, ఆనందం ఊరి పాలు.

అక్కునలేదు, చెక్కునలేదు, పీతిరికాళ్ళకు పిల్లాండ్లు.

అందరూ ఒకయెత్తు, అగస్త్యుడు వకయెత్తు, అతని కమండలం వకయెత్తు.

అక్కాజిపల్లి అంతా తిరిగినా అరదుడ్డే గోవిందా.

అక్కలు లేచేవఱకు నక్కలు కూస్తాయి.

అడవి వుశిరికకాయ, సముద్రపు వుప్ప కలిసినట్టు.

అక్కఱ తీరితే, అల్లుడశుద్ధంతో సమానం.

అక్కఱ తీరితే, అక్క మొగుడు కుక్క.

అక్కఱ గడుపుకోని, తక్కెడ పొయ్యిలో బెట్టినట్లు.

అక్కఱకు ఒదవని అర్థమెందుకు? అక్కఱకురాని చుట్టమెందుకు.

అభ్యాసము కూసు విద్య.

అటుకులు దిన్న కడుపు కుట్టుకు ఓర్చుకోవలదా.

అటుకులు బొక్కేనోరు, ఆడిపోసుకొనే నోరు ఊరుకోవు.

అయితే అతడి ఆలాయె, కాకపోతే దాసురాలాయె.

అజీర్ణానికి ఆకలి మెండు.

అచ్చువేసిన ఆబోతువలె.

అల్లి అడిగినది, యిల్లి యిచ్చినది, మల్లి మాయము చేసినది.

అచ్చిరాని కాలానికి అడుక్కతినబోతే ఉన్న బొచ్చె కాస్త ఊడ్చుకొని పోయిందట.

అచ్చివస్తే హనుమంతడిమొర, లేకపోతే కోతిమొర.

అచ్చివచ్చేకాలానికి నడచివచ్చే కొడుకు పుడతాడు.

అందరూ శ్రీ వైష్ణవులే బుట్టెడు రొయ్యలు మాయమయ్యాయి.

అచ్చిపెళ్ళి బుచ్చి చావుకు వచ్చింది.

అరవం అద్వాన్నం- తెలుగు తేట, కన్నడం కస్తూరి.

అచ్చిగాడు చావనీ అంటే, బుచ్చిగాడే చచ్చేనట.

అచ్చిగాడి పెళ్ళిలో బుచ్చిగాడి కోపోచ.

అచ్చమైన సంసారి  ఉచ్చబోసి ఇల్లలికిందట.

అలకాపురికి రాజైనా అమితంగా ఖర్చుచేయగూడదు.

అచ్చమ్మ పెళ్ళిలో బుచ్చమ్మ శోభనం.

అచ్చపు నేతిముందర పచ్చి వెన్న మెచ్చా.

అలలసముద్రాన్నైనా దాటి అర్థం ఆర్జించాలి.

అచ్చ తిరుమణిధారి అయితే పుట్ట పట్టడంలోనే తెలుస్తుంది.

అగ్రహారంలో తంబళి జోస్యం.

అగ్రహారం పోతేపోయిందికాని, ఆక్టు అంతా బాగా తెలిసింది.

అల్ప పాండిత్యం అనర్ధానికి మూలకారణం.

అగ్నిశేషం, ఋణశేషం, శత్రుశేషం, వ్రణశేషం ఉంచరాదు.

అగ్నిలో మిడత పడ్డట్లు.

అడవిపంది చేను మేసిపోతే, ఊరపంది చెవులు కోసినట్లు.

అలిగేబిడ్డతో, చెలిగే గొడ్డుతో ఏగేది కష్టం.

అడవినక్కలకు కొత్వాతు దురాయా.

అంచులేనిగిన్నె- అదుపులేని పెళ్ళాం.

అడగనిదే అమ్మయినా పెట్టదు.

అడగని జోలే చెప్పే అవుసలి రామక్క.

అక్కఱ ఉన్నంతవరకు సత్యనారాయణ- అక్కఱ తీరితే  ఉత్తనారాయణ.

అడక్కుంటే జోలె అడుక్కుపోతుంది.

అడక్కుండా చెప్పలిచ్చాడు! అడిగితే గుఱ్ఱమిస్తాడని అనుకొన్నట్లు.

అడకత్తెరలో జిక్కిన వక్కమాదిరి.

అడ్డెడు వడ్ల ఆశకుపోతే- తూమెడువడ్లు దూడ తినిపోయినట్లు.

అట్లు వండే అత్తకు అరవై ఆరు ఎత్తులు పెట్టినట్లు.

అట్లు వండినమ్మకు ఆర్గు రమర్చవలె.

అట్టే చూస్తే అయ్యవారు కోతిలా కనపడతాడు.

అతిలోభిరాజుకు అడుగనివాడే పండితుడు.

అట్టు పెట్టినమ్మకు అట్టున్నర.

అట్టుపిట్టు ఆసాదివానిది, రట్టురవ్వ గంగానమ్మది.

అదృష్టం కలిసొస్తే అందరూ మొనగాళ్ళే.

అట్టుతినంగానే కుట్టుపుట్టుతుందా.

అట్టు ఒకరికీ ముక్క ఒకరికా.

అటైతే వైద్యకట్నం, ఇటైతే వైతరణీ గోదానం.

అనుమానం పెనుభూతం.

అటైతే కందిపప్పు, ఇటైతే పెసరపప్పు.

అటునుంచి నరుక్కు రమ్మన్నారు.

అడుక్కొని తినేవాళ్ళకు అరవై ఊళ్ళు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం.

అడుక్కుని తినేదానికి తిరిసికొని తిరిగేవాడే గతి.

అడుక్కొని తినేవాడి ఆలి అయ్యేకంటే, భాగ్యవంతుడి బానిస అయ్యేది మేలు.

అడుక్కునితిన్నా బోలె అలాదాగ ఉండాలె.

అన్నీఎరిగినోడు అమావాస్యనాడు చస్తే ఏదెరగనోడు ఏకాదశినాడు చచ్చినట్టు.

అడుక్కుతినేవాడింటికి తిరసకతినే వాడొచ్చినట్లు.

అడుకులు తింటే అయేనా కడుపులో కుట్టెత్తినప్పడు కదాయెనా.

అడివిచెట్టుకు యానాదివాడు పెట్టినదే పేరు.

అడియాస, పాడియాస దుఃఖానికి కారణం.

అడియాస, పడిభత్యం.

అమ్మ మంచిదే కాని తెడ్డు చెడ్డది.

అడిదెకు రామగోవిందట.

అయ్య తిరుపతి అమ్మ పరపతి.

అడిగి పెట్టించుకోరా బుడిగిదాసరీ అన్నట్లు.

అడిగినట్టు ఇస్తే, కడిగినట్టు పోతుంది.

అరసుకి అంకెలేదు, దేవునికి కాటకం లేదు.

అడిగితే చిరాకు, అడుగకపోతే పరాకు.

అడిగింది రొట్టె, ఇచ్చింది రాయి.

అడవిలో తిని, ఆకుతో తుడిచినట్లు.

అరిషడ్వర్గములను జయించు- ఆత్మానందం పొందు.

అడవిని గాచినవెన్నెల, ముదిమిన చేసిన పెండ్లి.

అడవిపులి మాసుల ఆదరించునా.

అర్ధం లేని జీవితం వ్యర్థం.

అడవికిపోయిన ఆవులకు బంది అడిగినట్లు.

అడవిపత్రి, వాననీరు.

అడ్డెడు తవ్వెడు బియ్యమిచ్చి, అమ్మా నీప్రసాదమన్నట్లు.

అలవాటులో పొరపాటు.

అడ్డెడాళ్ళకు ఆత్రతపడితే కుంచెడాళ్ళు దూడ తినిపోయిందట.

అడ్డము దిడ్డము తిరిగెడి తెడ్డెరుగునే పాలతీపి.

అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలనాడు బిడ్డలా.

అడ్డజామీనులకు పోతే తెడ్డు దెబ్బలు వస్తాయి.

అడ్డగోడంత రొట్టె, గడ్డివామంత తొక్కు.

అందం చందం లేని మగడు మంచం నిండా ఉన్నట్లు.

అడ్డం పడితే గడ్డం లోతే, బోర్లపడితే పుక్కిటిలోతే.

అడేజావ్ వొచ్చి జడేజావ్ అన్నదంట.

అడుసున పాతిన కంబం, అటు ఒరుగునో, ఇటు ఒరుగునో.

అడుసు త్రొక్కనేల? కాలు కడగనేల.

అడుగులోనే ఆరక విరిగినట్లు.

అడుగు పెట్టగానే పిడుగు పడ్డట్లు.

అడుగున ఎరువుకొద్దీ పైన బంగారం.

అడుగుదాటితే అక్కఱ దాటుతుంది.

అడుగుతప్పితే అరవై ఆరు గుణాలు.

అడుగు తప్పితే పిడుగు తప్పతుంది.

అడుగనేరను ఊడ్చి పెట్టు మన్నట్లు.

అడుగనియ్యలేని యాతడే పెనులోభి.

అడుగుబోయిన ఆలీసాబ్ అక్కణ్ణే, పిలువబోయిన పీరుసాబూ అక్కణ్ణే.

అడుక్కోవడానికి ఈ గడపకాకపోతే, ఇంకో గడప.

అడుక్కొని తినేవాడు పెరుగన్నము కోరినట్లు.

అతుకు కనిపించ దల్లుడా అంటే, కుంపటి కనుపించదు మామా అన్నాడట.

అతిసుకుమారం, కటికి దరిద్రం.

అతివృష్టి అయినా, అనావృష్టి అయినా ఆకలిబాధ తప్పదు.

అతిలోభిరాఉకు అడుగనివాడే పండితుడు.

అతిరహస్యం బట్టబయలు.

అతి రహస్యం చెవిలోపోటు.

అతిరహస్యం ఏమిటిరా అంటే పొగాకు తిరిపెము అన్నట్లు.

అతిరసాలు లేనిదే అల్లెం కాదు.

అతిచేస్తే గతి చెడుతుంది.

అతికించిన కోరమీసం అట్టే నిలుస్తుందా.

అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న.

అతడెంత ఘనుడైన అడుగక తీరదు.

అతంత్రునికి ఆశ పెట్టరాదు, బలవంతునికి చోటు ఇవ్వరాదు.

అణిగిమణిగి ఆకులలో పిందెవలె ఉండాలంటే, గుమ్మడిపాదులలో కూర్చుందట.

అడ్డేటుమీద గుడ్డేటు.

అడ్డెడు వడ్ల ఆశకుబోతే, తూమెడు వడ్లు దూడ తినిపోయింది.

అడ్డెడు వండిన బుడ్డెడాయె.

అడ్డెడు తినేవాడికి ఆలెందుకు? ఇద్దుము మోసేవానికి ఎద్దెందుకు.

అడ్డెడు తినే నా సవతి ఎలా తింటుందో! గిద్దెడు తినే నా సవతి ఎలా తింటుందో.

తవ్వెడు ఆడ్డెడు తినేవఅకు నా దవడ లీడ్చుక పోయినవి.

అత్త చచ్చిన ఆరునెలలకు, కోడలు నిట్రాయి పట్టుకొని నిగిడినిగిడి ఏడ్చిందంట.

అత్తకొట్టినకుండ అడుగోటికుండ, కోడలు కొట్టిన కుండ కొత్తకుండ.

అత్తకూడు వండమన్నదేకాని, కుండపగులగొట్టమన్నదా.

అత్తకును శాంతంబు, కత్తికిని మెత్తన కలదె.

అత్తకు లేక అటికలు నాకుతూ ఉంటే, అల్లుడు వచ్చి దీపావళి పండుగ అన్నాడట.

అత్తకు మొగుడల్లుడు.

అత్తకు మంచీలేదు, చింతకు పచ్చీలేదు.

అత్తకు నాకు ఆరంబేరం, అత్తనెత్తుకపో ముత్యాలమ్మా! అత్త నెత్తుకపోతే ఆరుగాళ్ళ జీవాన్ని అర్పిస్తాను.

అత్తకు తుత్తర తీరినట్లు అల్లుడు నేర్చుకొన్నట్లు.

అత్తకు అల్లుడాశ, బాపనికి పప్పాశ.

అత్తకాలము కొన్నాళ్ళు, కోడలికాలం కొన్నాళ్ళు.

అత్తకంటె ఆడపాపలేదు, అతగానికంటే జీతగాడు లేడు.

అత్త ఒప్పినా దుత్త ఒప్పదు.

అత్త ఏలిన కోడలు, చిత్తపట్టిన వరి.

అత్త ఎత్తుకొని తింటుంటే, అల్లుడికి మనుగుడుపా.

అత్త ఆరోనెలలో పట్టిన దయ్యం.

అత్త అప్పతీరె, అల్లుని భ్రమతీరె.

అతకుల బొంత, గతుకుల బాట.

అతుకుల కాపురం చిదుగుల మంటవంటిది.

అత్తమెత్తన వేము తియ్యన లేవు.

అత్త మెత్తన కత్తి మెత్తన ఉండవు.

అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు.

అత్తమిత్తి, ఏరాలు కత్తి.

అత్త మంచీ, వేము తీపి లేదు.

అత్త పోరులేదు, మాదు పోరులేదు, గుడిసెలో గుడ్డివాని పోరు.

అత్తపోరులేదు, మామ పోరులేదు, ఏరుకొన బోయిన చోట ఎనుబోతు లేదు

అత్తపేరుపెట్టి కూతురిని కుంపట్లో వేసిందట.

అత్తపెట్టే ఆరళ్ళు కనపడుతవికాని, కోడలుచేసే కొంటెపనులు కనపడవు.

అత్తపని రిత్తపని-దినమొక కండె, నాపని రాచపని-నెలకొక కండె.

అత్తను కొట్టితే కోడలు ఏడ్చినట్లు.

అత్తనుకొట్టి అటకెక్కింది, మొగుణ్ణి కొక్కి మొగసాలెక్కింది.

అత్తను ఉంచుకొన్నవాడు ఆయుష్మంతుడు.

అత్తను అమ్ముకొమ్మంటారు, కోడలిని కొలుచుకొమ్మంటారు.

అత్తతో పోట్లాడి, తేరు చూడకుండా పోయినట్లు.

అత్తతో చెప్పి అఘ అనిపించలేదుకాని, లంకించడానికి బ్రహ్మకొడుకు.

అత్త తుత్తర తీరె, అల్లుడి భ్రమ తీరె.

అత్త చేసిన పనికి ఆరళ్ళు లేవు.

అదంతా ఒక కంప రామాయణము.

అత్తిపండు పగులకొట్టితే అన్నీ పురుగులే.

అత్తింటి కాపురము కత్తిమీది సాము.

అత్తా నీ కొంగు తొలగిందన్నా తప్పే, లేదన్నా తప్పే.

అత్తా! నా రాట్నమాపకుండా చూడు, కదుటిదిండులో దారం పడకుండా చూడు.

అత్తా కోడళ్ళమాట ఆనోటా ఆనోటా.

అత్తా కోడలు అల్లీబిల్లీ, ఇరుగుపొరుగు ఇల్లామల్లి.

అత్తా ఒక ఇంటి కోడలే, మామా ఒక ఇంటి అల్లుడే.

అత్తది అల్లుడు దానం చేసినట్లు.

అత్తసొమ్ము అల్లుడు ధారవోసినట్లు.

అత్తవారింట సుఖం, మోచేతి దెబ్బవంటిది.

అత్తవారిల్లంటే కత్తులబోను.

అత్తవారింటి లేమి అల్లుడెరుగడు.

అత్తవారింటి ఐశ్వర్యముకన్నా పుట్టింటి గంజిమేలు.

అత్తవారింటికి అల్లుడైనా కావాలి, ఆబోతైనా కావాలి.

అత్తవారింట అల్లుణ్ణి చూడాలి, ఆముదాల చేలో ఆబోతును చూడాలి.

అత్తవల్ల దొంగతనము, మగనివల్ల అంకుతనము నేర్చుకొన్నట్లు.

అత్తలేనికోడలుత్తమురాలు, కోడలులేనత్త గుణవంతురాలు.

అత్తలేనమ్మ ఉత్తమురాలు, మామలేనమ్మ మరీభాగ్యశాలి.

అత్త అంకుపోతూ, కోడలికి బుద్ధి చెప్పినట్లు.

అదృష్టానికి ఏడ్వనా? అదవమొగుడికి ఏడ్వనా.

అదృష్టవంతుణ్ణి చెటిపేవారు లేరు, భ్రష్టుణ్ణి బాగుపటిచేవారు లేరు.

అదృష్టము అందలమెక్కిస్తానంటే, బుద్ధి బురదలోకి లాక్కెళ్లిందంట.

అదృష్టం పండితే, ఆరునూరవుతాయి.

అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పిపోదు.

అదృష్టం చాలని ఆడుబిడ్డను అక్కటలేని అల్లునికిచ్చి, అమావాస్య ఆదివారం నాటి ఆరుద్రానక్షత్రాన అతివైభవంగా వివాహం జరిపినట్లు.

అదృష్టం కలిసివస్తే అదే పెండ్లామవుతుంది.

అదృష్టం ఉంటే చేయి జారిపోయేదికూడా చేతికి వస్తుంది.

అదుపులేని మగనిమాట అరచీమ కుట్టినంత.

అదుపులేని గుఱ్ఱాలు, అడవులు పట్టుకుని తిరిగినవట.

అదుపుకురాని ఆలిని, అందిరాని చెప్పను విడవమన్నారు.

అదునుచూచి పొదలో చల్లినా పండుతుంది

అది లేనిదే గడెందుకు.

అది మంచిసరుకైతే అంగడివీధి కెందుకెక్కుతుంది.

అదిగో పులి అంటే, తోక తొంబై ఆమడ అన్నట్లు.

అదిగో పులి అంటే, ఇదిగో తోక అన్నట్లు.

అదిగో అంటే ఆరునెలలు.

అది అడుసు,ఇది తొడుసు, పదరా పందిట్లోకి.

అదరిపాటు ఏదైనా గంతబరువు తప్పదు.

అదనుకానిపేరు,ముదిమిలోని బిడ్డ.

అదనుకాని పదును అయితే నేమి గియితేనేమి.

అదను ఎఱిగి సేద్యం, పదును ఎఱిగి పైరు.

అధికారం బంగారుగొలుసుల బందిఖాన.

అధికారం ఆరుపాళ్ళయితే, బొచ్చు మూడుపాళ్ళు

అధరరసముచూచి అన్నియు మఱచును.

అద్వైతులు వస్తున్నారు చెంబు తప్పేలా జాగర్త చేయండి.

అద్దె పేరంటము సిద్దె మురికి.

అద్దెకువచ్చిన గుఱ్ఱాలు అగడ్తలు దాటుతవా.

అద్దుకోనే లేకుంటే తుంచుకో నెక్కడిది.

అద్దద్ద అనేవానికి అర్ధరూపాయి. మొద్దుకొట్టేవానికి పెద్దదుడ్డు.

అద్దంలో నీడకు ఆశపడినట్టు.

అద్దంలోని ముడుపు అందిరాదు.

అద్దం మీద పెసరగింజ పడ్డట్లు.

అద్దంమీద అలిగి ముక్కు గోసుకున్నట్లు.

అద్దంకివారిముద్ర భుజం తప్పినా, వీపు తప్పదు.

అద్దంకివారి ముద్రకు అడ్డులేదు.

అద్దం ఉంది, అంద మడుగనేల.

అదైవస్తే ఆడ్డగ, వాడైపోతే రూక.

అదేమిటి రెడ్డీ, వంగివంగి నడుస్తావంటే, ఎప్పటికాలు అన్నాడట.

అదేపోతగాడు, ఎదురుమాటలవాడు, కంబంచాటుగాడు.

అదే పదకమయితే అమ్ముక బదకనా.

అదే ఊరైతే, కోళ్ళు కూయవా.

అనుములు దిన్న తర్వాత అపానవాయువులకు వెరిస్తే ఎట్లా.

అనుములు తింటూ మినుములు పెట్టినట్లు

అనుమానపు మొగుడు ఆలిని వీపుకు కట్టుకొంటే, పెండ్లాము మిండ మగనిని కొప్పులో బెట్టుకొన్నదట.

అనుమానం ముందుపుట్టి ఆడది తర్వాత పుట్టింది.

అనుమానం ప్రాణసంకటం.

అనుభవమే శాస్త్రం, మాటలే మంత్రాలు.

అనుభవం ఒకరిది, అగుడు ఇంకొకరిది.

అనుభవం ఒకరిది, ఆర్భాటం ఇంకొకరిది.

అనిష్టానికి ఎవరంటే, అప్పిగాడే పాత్రుడు.

అనిత్యానిశరీరాణి, అందటిసొమ్ము మనకేరానీ. అని అనిపించుకోవలెనా అత్తగారు.

అనగా అనగా రాగం, తినగా తినగా రోగం.

అనంతయ్య చేతిమాత్ర వైకుంఠయాత్ర.

అనంతమ్మ కట్టట్లు, జగ్గమ్మకు దగ్గు.

అధికాశ లోకదరిద్రం.

అధికారికి చెవులుంటాయిగాని, కళ్ళుండవు.

అధికారి ఆరుమూర, బంటు పదిమూర.

అధికారాంతమునందుచూడవలెరా ఆయయ్య సౌభాగ్యముల్.

అధికభాషణంబు లాయాసదములు.

అన్నదమ్ములలో కడపటివాడికంటే, అడవిలోమానై పుట్టడం మంచిది.

అన్నదమ్ముల శత్రుత్వం, అక్కచెల్లెండ్ర మిత్రత్వం.

అన్నదమ్ములపొత్తు చిన్నప్పుడు, అప్పచెల్లెళ్ళపొత్తు పెద్దప్పుడు.

అన్నం లేకుంటే జొన్న సాగుచెయ్యి.

అన్నం లేకపోయినా పట్టుబట్ట.

అన్నం పెట్టినవారింటికి కన్నము పెట్టినట్లు.

అన్నం పెడితే అరిగిపోతుంది చీర ఇస్తే చిరిగి పోతుంది కట్టి కాల్చి వాత పెడితే కలకాలముంటుంది అన్నట్లు.

అన్నం తిన్నవాడు, తన్నులు తిన్నవారు మరచిపోరు.

అన్నం ఎక్కువైతే ఆచార మెక్కువ, ఆచార మెక్కువైతే గ్రహచారం తక్కువ.

అన్నం ఉడికినాక పొయ్యి మండుతుంది.

అన్నం ఉడికిందో లేదో అంతా పట్టి చూడనక్కరలేదు.

అన్నం అడిగినవాడికి సున్నం పెట్టినట్లు.

అమృతం అందచందాల అత్తి పండువంటిది.

అనూరాధలో తడిస్తే ఆడది మగవాడౌతాడు.

అనూరాధలో అడిగినంత పంట.

అనూరాధలో తడిస్తే మనోరోగాలు పోతవి.

అనూరాధ కార్తెలో అనాధకట్టయినా ఈనుతుంది

అనువుగానిచోట పుండు, అల్లుడివైద్యం, చెప్పకుంటే ప్రాణం పోతుంది.

అన్నీ ఉన్నవిగాని అంచుకు తొగరులేదు

అన్నీ అయిన తరువాత అగ్నివైద్యం

అన్నీ అమర్చిన తరువాత అత్తగారు వేలు పెట్టినట్లు.

అన్నీ రోగాలకువాతలు వేసేవైద్యుణ్ణి అవతల ఉంచు.

అన్ని రుచులు సరేగాని, అందులో ఉప్ప లేదు

అన్ని పైర్లకు ఆషాఢం.

అన్ని కార్తెలు తప్పినా హస్త తప్పదు

అన్నానికి పదను తప్పినా,భూమికి అదనుతప్పినా పనికిరావు

అన్నానికి ఆధారము లేదుగాని అందటికి పంక్తిభోజనమట

అన్నహితవులేనివానిని కరువేమి చేయును.

అన్నవారు బాగున్నవారు, పడినవారు బాగున్నారు, నడుమున్నవారే నలగిచచ్చారు.

అన్నవస్త్రాలకుపోతే ఉన్న వస్త్రం ఊడిపోయింది

అన్నవస్తే ముష్టికిపోతాను అన్నట్లు

అన్నరసం కన్న ఆదరణరసం మేలు

అన్నము అరగడియలో అరుగుతుంది, ఆదరణ శాశ్వతంగా ఉంటుంది.

అన్న మదముతోడ నిఖిలమదంబులు

అన్న ప్రాశనమునాడే ఆవకాయ పప్పా

అన్నద్వేషం బ్రహ్మద్వేషం పనికిరావు.

అన్నదేవుడు సన్నగిల్లితే అన్ని పనులూ తీరిపోతవి.

అన్నదేవర సన్నగిస్తే గోలుకొండకు జాతరే.

అన్నదేవర సన్నగిస్తే, అన్నీ అణుగుతవి.

అన్న దీక్షయేకాని, అక్షరదీక్షలేదు.

అపుత్రస్య గతిర్నాస్తి.

అపానవాయువు వదలితే - అర్జునః ఫల్గునః కిరీటి శ్వేతవాహనః అని పిడుగు మంత్రం చదివినట్లు.

అపశబ్దాలు ఏమిటోయ్ అంటే మచ్చాలు దినేనోట సొచ్చాలు ఎట్లావస్తవిలేండి అన్నాడట.

అపనింద అవతలపోతే, నిందవచ్చి నెత్తిన పడ్డది.

అపండితునికంటే అర్ధపండితుడే అపాయకరం.

అన్ను లిచ్చుదానమది తల్లివంటిది.

అన్యాయపు సంపాదన అసడ్డాలంగా పోతుంది.

అన్యాయపు ఊరిలో ఆలూ మొగుడికే అంకు.

అన్యాయం చేసినవాడు చేయించుకొనినవానికంటే అధముడు.

అన్నేసిచూడు, నన్నేసి చూడు.

అన్నెం పున్నెం తినడానికి ఆలితమ్ముడు, అబ్బ తద్దినం పెట్టడానికి మగని తమ్ముడు.

అన్నీ సాగితే రోగమంత భోగం లేదు

అన్నీ పాములు తలకాయ వెళ్లబెట్టితే, ఏలిక పాము గూడ వెళ్లబెట్టిందట

అన్నీ పండించిన రైతుకు అన్నమే కఱవు.

అన్నీ ఉన్నాయిగాని, ఐదవతనం లేదు

అన్నీ ఉన్నాయిగాని, అయనాతీది లేదు.

అప్ప ఆరుమాడల కన్నా, రొఖ్ఖం మూడుమాడలు మేలు.

అప్ప ఆరుతెన్నులు, ముప్ప మూడు తెన్నులు.

అప్ప అదనుకూ రాదు, ఆకటికీ రాదు.

అప్పిగాడుపోతే ఆపంచా నాకే, పాపిగాడుపోతే ఆపై పంచ నాకే!

అప్పా! పప్పపండవే, చెడేవాడు బావ ఉన్నాడు కదా!

పానవాయువును అణచిపెడితే ఆవులింత ఆగునా.

అప్పసిరి చూచుకొని మాచి మణిమలు తొక్కిందట!

అప్ప అత్తవారింటికి వెళ్ళితే, అప్ప ఈరికలు, నా ఈరికలు నావే అన్నదట.

అప్పవంక బావ చుట్టము, ఆళ్ళవంక తిరగలి చుట్టము.

అప్పన్నగుళ్ళోన ఆవులు పడ్డాయి, రావోయి తమ్ముడా తోలుకొద్దాము

అప్పను చూడబోతే తెప్పలు పోయినవి.

అప్పడి కాలమునుంచే లేదు ఉప్పవేసిన గంజి

అప్పటిమాటలకు దుప్పటి ఇచ్చినానుగాని, కలకాలం కప్పకోను ఇచ్చినానా!

అప్పటికోపము అన్యాయమెరుగదు

అప్పటికి దుప్పిటిచ్చాముగాని కలికాలం ఇస్తామా.

అప్పచెల్లెలు బ్రతుకగోరితే, తోడికోడలు చావుకోరుతుంది.

అప్ప ఆర్భాటము, బావ బడాయేగాని ఆకలివేస్తే అన్నం మెతుకులేదు.

అప్పసొప్పచేసి ముచ్చెలుకొంటే, అప్ప తీరకమునుపే బొచ్చలు బొచ్చెలైనాయి.

అప్పలో అప్ప చెప్పాలః ఆపూ్ప చేటపూ్ప ముప్పందుమే కదా

అప్ప లేనివాడే అధిక సంపన్నుడు

అప్పలేనివాడు అధికబలుడు

అప్పలేని మనిషి, పిప్పిలేని పగడం ఉండునా

అప్పలేనిదే ఒక ఐశ్వర్యం.

అప్పలేని గంజి దొప్పెడే చాలు

అప్పలేకపోతే ఉప్పగంజైనా మేలు.

అప్పలున్నవాడి వెంట చెప్పలున్న వాడి వెంట పోరాదు.

అప్పలవాడు చస్తేనేమి, పత్రాలు మునిగితేనేమి.

అప్ప పత్రానికి ఆ∈సర్' ఉన్నదిగాని చేబదులు కున్నదా.

అప్పులవాని నమ్ముకొని అంగడికిపోరాదు, మిండనినమ్ముకొని జాతరకుపోరాదు.

అప్పు తీసుకున్నప్పుడే చెప్పు చేతలలో ఉండాలి.

అప్పు తీర్చేవాడికి అపహరించేవాడికి పత్రం సంగతి అవసరంలేదు.

అప్పుతీర్చి అంగట్లో కాపురం చేయాలి.

అప్పుచేసి పప్పు దప్పళం.

అప్పుచేసి పప్పుకూడు.

అప్పుచేసి అయినా నిప్పంటి సారా తాగాలి.

అప్పుచేసి చెడును, చెట్టెక్కిచేయివిడిచి చెడును.

అప్పుచేసి కొప్పు దీర్చిందట.

అప్పుచేసి ఆవును కొనవచ్చునుగాని, గేదెను కొనరాదు.

అప్పు ఇచ్చినవాడు బాగుకోరును, తీసుకున్నవాడు చెడుగోరును.

అప్పు ఇచ్చిచూడు, ఆడపిల్లను ఇచ్చిచూడు.

అబ్బినవాని ఇల్లాలు, గట్టగచూచు, తానియ్యవలసిన దడ్డుచూపు.

అబ్బితే సిగ, అబ్బకపోతే కాళ్ళు.

అబ్బిగాడు చస్తే ఆ పంచా నాకే.

అబ్బాయి పోతురాజు, అమ్మాయి గంగానమ్మ.

అబ్బలేని బిడ్డ, మబ్బులేని ఎండ.

అబ్బలేని బిడ్డ గట్టులేని చేను.

అబ్బరాన అబ్బాయి పుడితే, ఆముదముతో ముడ్డి కడిగిందట!

అబ్బ పెంచిన బిడ్డ అయినా కావాల, అమ్మ పెంచిన బిడ్డ అయినా కావాల, ముండ పెంచిన బిడ్డ మండలాధిపతి అవుతాడా?

అబ్బ త్రవ్విస్తే అబ్బాయి పూడ్పించినాడు.

అబ్బడి నెత్తి దిబ్బడు కొడితే, దిబ్బడి నెత్తి సుబ్బడు కొట్టినాడు.

అబ్బచస్తే పొత్తుపంచ నాది అన్నాడట.

అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారు.

అబద్ధాల పంచాంగానికి అరవైగడియలు త్యాజ్యం.

అబద్ధాలనోటికి అరవీసెడు సున్నం రావాల.

అబద్ధాల అంకయ్యకు అరవైనాలుగు అసత్య ప్రమాణాలు.

అబద్ధమాడితే గోడ కట్టినట్లుండవలె.

అబద్ధానికి అంతులేదు, అమ్మగారికి చింతలేదు.

అబద్ధం చెప్పతావేమిరా? వేడినీళ్ళ బిందెలో ఏడు కొరమీన్లు ఉంటే.

అబద్ధం చెప్పితే అన్నం పుట్టదు, నిజం చెప్పితే నీళ్ళు పుట్టవు.

అబద్ధం చెపితే నిజం ముడ్డిలో మేకు కొట్టినట్లుండాల.

అబద్ధం చెబితే, నిజంచెప్పేవాడి కంట్లో మిరప్పొడి కొట్టినట్లుండాల.

అబద్ధం అంటే అతుకులమాట.

అమ్మకడుపున పుట్టిన వాళ్ళందరూ నిక్షేపరాయుళ్ళే!

అమ్మ కడుపుచూస్తుంది. ఆలి జేబు చూస్తుంది.

అమురువచ్చిన గొఱ్ఱె అగడ్తలో అల్లాడినట్లు.

అముడు అంటే తెముడు, అత్త అంటే మామ.

అమావాస్యనాడు పొద్దుకు వంగలు కాచునా!

అమావాస్య నాడు ఎందుకు కయ్యానికి దిగినావు అంటే, ఎదిరి వాడికి అచ్చి రాకుండును అన్నట్లు.

అమావాస్యనాడు అట్టుపెట్టలేదు, పూర్ణిమనాడు బూరె పెట్టలేదు.

అమావాస్య తరువాత పూర్ణిమ రాదా?

అమావాస్యకు అట్లు, పున్నానికి బూరెలు.

అమర్చినదానిలో అత్త వ్రేలు బెట్టినట్లు.

అమరినమ్మ అట్లు పోస్తుంటే, అమరనమ్మ పోలెలు బూరెలు పోస్తుంది.

అమరితే ఆడది అమరకుంటే గాడిది.

అమరము నెమరుకు వస్తే కావ్యాలెందుకు కాల్చనా?

అభ్యాసంలేని రెడ్డి అందలమెక్కితే, అటూ ఇటూ అయిందట!

అభ్యాసం కూసువిద్య.

అభిషేకం చేసిన అగ్నిహోత్రం వలె.

అభిమానానికి మంగలికత్తులు మింగినట్లు

అభాగ్యునికి ఆకలెక్కువ, నిర్భాగ్యునికి నిద్ర ఎక్కువ.

అబ్బరాన బిడ్డ పుట్టిందిట, గడ్డపార తేరా చెవులు కుడుతాను- అన్నాడట.

వట్టి మూతికి ఒక చేయి చాలునని రెండోదానితో తలగోకుకొన్నాడట.

అబ్బరాన అబ్బికి మీసాలు వస్తే, అవి ఈ చేతా ఆ చేతా సాగదీసే సరికి ఊడి పోయినవట

అమ్మా అని పిలువని నోరు కుమ్మరిమను ద్రవ్వినట్టి గుంట.

అమ్మవారి మొక్కు తీరదు, ఆడబిడ్డ ఆప్పూ తీరదు.

అమ్మ వస్తే అన్నీ అణుగతవి.

అమ్మ రాకాసి! ఆలి భూకాసి

అమ్మయినా అడగందే పెట్టదు.

అమ్మ మంచిదేకాని, తెడ్డు మంచిదికాదు.

అమ్మబోతే అడివి, కొనబోతే కొరవి.

అమ్మ పెట్టేవి నాలుగు పెడితేగాని, అరికలచేట బయట పెట్టదు.

అమ్మ పెట్టేవి నాలుగూ పెడితేగాని, కుదరదు.

అమ్మ పెట్టేవి నాలుగు అప్పడే పెట్టితే ఆ పనిచేయనా- అన్నాడట.

అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కుతిన్నా తిననీయదు.

అమ్మ పెంచిన బిడ్డా? అబ్బ పెంచినబిడ్డా?

అమ్మ పుట్టిల్లు మేనమామ దగ్గర పొగిడినట్లు

అమ్మ పుట్టిల్లు మేనమామ కెరుక.

అమ్మన్న అమ్మకు మొగుడు, తిమ్మన్న తల్లికి మొగుడు.

అమ్మను తిడతావేమిరా? లంజకొడుకా- అన్నాడట.

అమ్మ దాసర్లకు, అయ్య జంగాలకు.

అమ్మ దగ్గఱ కింద పడుకున్నా ఒకటే, అయ్యదగ్గఱ నేల మీద పడుకున్నా ఒకటే!

అమ్మ చెడ్డ చేటుకి ముసుగొకటా.

అమ్మ గృహప్రవేశం, అయ్య అగ్నిప్రవేశం

అమ్మగూటికి, అయ్యకాటికి

అమ్మకు పుట్టిన ఆరుగురూ గుగ్గిళ్ళ దొంగలే!

అమ్మకళ గుమ్మంలో తేలుతుంది.

అయితే ఆదివారం, కాకుంటే సోమవారం

అయితే ఆతుకూరు, లేకపోతే దాతుకూరు,

అయితే ఆడుబిడ్డ, లేకుంటే మగబిడ్డ.

అయితే అవతలి ఒడ్డు, కాకుంటే ఇవతలి ఒడ్డు.

అయితంపూడి ఉద్యోగం అయితేగియితే, ఆరావులపాడి చేస్తే గీస్తే, పెరుగు పాలు మావారికి పోస్తావా, మీ వారికి పోస్తావా?

అయిందిరా పెండ్లి అంటే, అణిగిందిరా రంది అన్నాడట.

అయిందమ్మా పెండ్లి అణగిందమ్మా రంది.

అమృతమైనను చవుల జాత్యన్న సమమె.

అమ్మే దొకటి అసిమిలో దొకటి.

అమ్ముకొనుటకు నేర్చినమ్మ వంత ఓర్వదు.

అమ్మి చిన్న, కమ్మ పెద్ద.

అమ్మాయి వస్తే అన్నీ అణుగుతవి

అమ్మాయి రాకపోయినా ఆవులింతలు రాకపోవునా?

అమ్మాయి పుట్టింది అంటే! ఆయువు సగం కుంగింది అన్నమాటే!

అమ్మా బాబు పిచ్చిగాని, నాకు చదువు వస్తుందా.

అమ్మా, పెట్టేవి నాలుగూ పెందలాడే పెట్టవే, దూడ గడ్డికిపోవాల అన్నాడట.

అమ్మా నీ అల్లుడు వచ్చాడంటే, నన్నేమి చేస్తాడమ్మా నిన్నే తీసి కెళ్తాడు అన్నట్లు!

అమ్మా, అమ్మా నొప్పు లెత్తుకున్నపుడు నన్ను లేపవే అంటే, అలాగే పడుకోబిడ్డ ఊటగా నొప్పు లెత్తుకుంటే ఊరెల్ల నీవే లేపుతావు అందట.

అయుష్యం గట్టిగా ఉంటే, అడవిలో ఉన్నా, అయోధ్యలో ఉన్నా ఒకటే.

అయిపోయిన పెళ్ళికి మేళం ఎందుకు.

అయినాతిది లేదుగాని, అహంకారమెక్కువ.

అయినా కాకున్నా హైదరాబాదే గతి.

అయినవాళ్ళను అవతలకునెట్టి, కానివాళ్ళ కాళ్ళు పట్టుకొన్నట్లు.

అయినవాళ్ళకు ఆకులలోను, కానివాళ్ళకు కంచాలలోను

అయినవారందఱు ఆ దోవను పోగా, జంగాన్ని పట్టుకొని జాము ఏడ్చినట్లు.

అయినవాడు కాలుదువ్వితే కానివాడు మీదికి వస్తాడు.

అయినవాడిని ఆశ్రయించే కంటే, కానివాడికాళ్ళుపట్టడం మేలు.

అయినకాడికి జమాబంది

అయిదేళ్ళ ఆడపిల్ల అయినా, మూడేళ్ళ మొగపిల్లవాడికి లోకువే.

అయిదుసార్లు గొడ్డెలమంద కట్టడం తైనెలలో దున్నడం ఒకటే.

అయిదు శిఖలున్నా ఇబ్బంది లేదు కాని, మూడు కొప్పులు చేరాయంటే ముత నష్టమే.

అయిదునాళ్ళు పైచాలే తోలినట్లు

అయిదవతనం లేని అందం, అడుక్కుతిననా.

అయినవారు లోతుకుతీస్తే కానివారు మిట్టకు తీస్తారు.

అయితే అమీరు, కాకుంటే ఫకీరు

అయితే ఆరిక, కాకుంటే కంది

అయితే ఆముదాలు, కాకపోతే కంది.

అయ్యవారంతంత, అయ్యవారి పెండ్లాము ముంతంత.

అయ్యవాత పెట్టనూ, బట్టె బ్రతకనూనా.

అయ్యలో ప్రాణం కొయ్యలోనికి వచ్చినట్లు

అయ్యలకూ మియ్యలకూ అప్ప పెట్టరాదు.

అయ్యనీటు అడుగతీరదు, అమ్మఏమో దమ్మాయపాళెంలో దంచుకొని త్రాగుతున్నది.

అయ్యనా డెఌగనే ఉయ్యేల,అమ్మనా డెఌగునే  ఉయ్యేల

అయ్య దేశసంచారం, అమ్మ గ్రామ సంచారం.

అయ్య దాసర్లకు పెట్టితే, అమ్మ జంగాలకు పెట్టిందట.

అయ్య తిరుపతి, అమ్మ పరపతి.

అయ్యగారి చేను ఎండితే,కమతగాడి మల్ల ఎండునా.

అయ్యగాండ్రకైన ఆశలు పుట్టవా

అయ్యకు కోపం సంవత్సరానికి రెండు సార్లే వస్తుంది. వచ్చింది ఆరేసి నెలలు ఉంటుంది.

అయ్యకు విద్యాలేదు, అమ్మకు గర్వమూలేదు.

అయ్యకు వణుకుప్రాయం, అమ్మకు కులుకుప్రాయం

అయ్యకు రెండోపెండ్లి అని సంతోషమేకాని, అమ్మకు సవతిపోరని ఎఌగడు.

అయ్యకు రెండుగుణములు తక్కువ- తనకుగా తోచదు, ఇంకొకరు చెపితే వినడు.

అయ్యకు చెప్పమంటావా; పొయ్యేక్క మంటావా.

అయ్యకు ఆరాటమేగాని పోరాటం తక్కువ.

అయ్య కదురవలె, అమ్మ కుదురువలె

అయ్య ఊరోళ్ళ పాలు, అమ్మ మాలోళ్ళ పాలు

అయుష్యంగల రోగి హస్తవాసిగల వైద్యునిదగ్గరకు పోతాడు.

అయ్యో వదినా! అంతకుముందు వచ్చిన అన్నబంతిన తిందువు, ఇంతకుముందు! వచ్చి పేరాలి ఒంతిన తిందువు, ఇప్పడెలాగు, ఎలుక పొయ్యి ఎత్తుకపోయిందే.

అయ్యో పాపం! పోతున్నావా! అని పచ్చాకు పండుటాకుతో అన్నట్లు.

అయ్యో! అంటే ఆరునెలల పాపం వస్తుంది.

అయ్యే వఱకు ఉండి, ఆరేవఱకు ఉండనట్లు.

అయ్యేపూజ అవుతూ ఉండనీ, ఊదే శంఖం ఊదేస్తాం

అయ్యేపనికి అరఖత్తు, కానిపనికి కుమ్మక్కు.

అయ్యేది లేదు, పొయ్యేదిలేదు, వీరభద్రప్పా నా ఎనిమిది అణాలు నాకిచ్చి, నీ అర్ధ రూపాయి నీవు తీసుకో.

అయ్యేదాకా అరిసెలపాకం,అయిన తరువాత బూరెల పాకం.

అయ్యారా, బోసేతు, వస్తాబో సింగమా.

అయ్యతో గూడ సద్దన్నంతిని అక్కతోగూడ వేడన్నంతిని, అమ్మతో గూడ పరమాన్నం తింటాడు.

అయ్య సామెల్ల ఇంట్లోనే.

అయ్య సవాసేరు, లింగ మరవీశెడు

అయ్య సంపాద్యానికి అరవై ఆరుజోలులా

అయ్యవార్లగారి నట్టిల్లు వలె

అయ్యవారు రాకపోతే అమావాస్య అట్టే ఉంటుందా

అయ్యవారు తప్పలుచేసి దిద్దుకుంటూ ఉంటే, అమ్మగారు పారబోయనూ ఎత్తనూ, ఎత్తనూ పారబోయనూ.

అయ్యవారిని చేయబోతే కోతి అయినట్లు.

అయ్యవారి జందెం అయ్యవారికే ముప్ప.

అయ్యవారి గుఱ్ఱాని కన్నీ అవలక్షణాలే,

అయ్యవార్లంగారి గుఱ్ఱం ఎనుబోతషే.

అయ్యవారటికంత, అయ్యవారి పెండ్లాం పుటికంత.

అరటిపండు ఒలవను ఇనుపగోళ్ళు కావలనా.

అరటికి ఆరుగొప్పలు, నూరు తడుపులు

అరటిచెట్లు రెండుసార్లు గెలవేయునా

అరటికాయ ఆరునెలల రోగం

అరటి కట్టు జ్ఞాతిగుట్టు వదలవు.

అరటాకుమీద ముల్లుపడ్డా ముల్లుమీద అరటాకు పడ్డా, అరటాకుకేముప్ప

అరిచేవి మేక అరుపులు, దూరేవి కోరిందపొదలు

అరచేయిచూపి, అవలక్షణ మనిపించుకొన్నట్లు

అరచేతిలో వైకుంఠం చూపినట్లు

అరచేతిలో బెల్లం పెట్టి, మోచేతివఱకు నాకించినట్లు

అరచేతిలో బెల్లం అని వ్రాసి నాకితే తీపగునా.

అరచేతి పుంటికి అద్దము వలయునా

అరచేతిలో ఉసిరికాయవలె

అరచేతిలో ఉప్పపెడితే, ఆరునెలల తలుచుకోవలెను.

అరచేతికి పండ్లుచ్చినవాడు మమ్ము కరతువులే.

అరచేత వెన్న పెట్టుకొని, నేతికి ఏడ్చినట్లు.

అరిచేకుక్క కఱవదు.

అరగని కూడు, జరగని మాట.

అరగడియ భోగం, అరునెలల రోగం

అరకాసుపనికి ముప్పాతిక బాడుగ

అరకాలిలో కన్ను విచ్చినట్లు

అరక అరిగితే గరిసె విరుగుతుంది.

అరవై ఊళ్ళకు అములుదారుగూడ ఆలికి దాసుడు

అరవై ఆరు పిండివంటలూ ఆవుచంటిలోనే ఉన్నాయి.

అరవై ఆరు కూరగాయలు అంచుకు మిరియపుపొడి

అరవలేని దేశం కాకిలేని ఊరు లేవు

అరవల పొట్ట తమలపాకుల కట్ట ఎప్పడూ తడుపుతూనే ఉండాల.

అరవ చెవులకేల అరిది వజ్రపు కమ్మలు.

అరవ చెరచు పాము కరచు

అరవ అత్తగారు, ప్రథమశాఖ మామగారు.

అరవం అధ్వాన్నం, తెనుగుతేట,కన్నడం కస్తూరి.

అరయతిండ్లు వేరు ఆకటి ఒకటే.

అరయగ చెరసాలగును సంసారము.

అరమనిషి సత్తువ, ఆర్గురి ఆక్రోశము

అరపులగొడ్డు పితుకునా

అరనిమిషం తీరికాలేదు, అరకాసు సంపాదనా లేదు

అరితి దుఃఖం ఆరునెలలు, కడుపుదుఃఖం కలకాలం

అరణంకంటే మరణమే మగవానికి శరణం

అరటిపండ్లు తినే బికారీ తోళ్ళక్కడ పెట్టిపో.

అరువులసొమ్ములు అరుపులవాళ్ళెత్తుకపోతే పెండ్లికొండుకుముఖాన పేడనీళ్ళు చల్లినట్లయిందట.

అరువు అంటే, ఆరు ఏనుగులు కట్టివేయమన్నట్లు.

అరువుసొమ్ములు బరువులచేటు, తీయాబెట్ట తీపులచేటు, అందులో ఒకటి పోతే అప్పలచేటు.

అరువు సత్రంగాదు, పందిరి ఇల్లు గాదు.

అరుంధతీ గిరుంధతీ కనపడుట లేదు కాని, ఆరువందల అప్పు మాత్రం కనపడు తున్నది.

అరిసె ఆరునెలల రోగం బయటేస్తుంది.

అరిష్టానికి అంగారకుడు, పాపాలకు భైరవుడు.

అరిగిన కంచు, మురిగిన చారు

అరికాలి ముల్లు సరిలేని గొల్లు

అరసుణ్ణి నమ్ముకొని, పురుషుణ్ణి పోగొట్టుకున్నట్టు

అరసుకి అంకెలేదు, దేవునికి కాటకములేదు

అరవైవరహాలు ఇచ్చినా అత్తవంటి బానిస దొరకదు.

అరవైఏళ్ళు వచ్చిన తరువాత అన్నంభట్లు అటక ఎక్కాడట.

అర్వై ఏళ్ళయినవి చదువుకోక మట్టి కొట్టుకుంటానా.

అరవైఏళ్ళ అన్నంభట్టు అద్దం చూచి బిద్దంబిద్దం అంటే, అదీ వాళ్ళమ్మకు ఆశ్చర్యం వేసింది.

అరవై ఏండ్లైతే అర్లుమర్లు.

అరవై ఏండ్లు నిండిన వాడికి ఆలోచన అడక్కు ఇరవై ఏండ్లు నిండని వానికి పెత్తన మీయకు.

అరవై ఏండ్లకు అడ్డగోడ పట్టుకొని నడిస్తే, అమ్మా అబ్బకు ఆశ్చర్యమైందట.

అరవై ఏండ్లకు అగ్గిగండం అన్నట్లు.

అలబడి వాని ఆలైతే మాత్రం అందరికి చులకనౌతుందా

అలకాపురం కొల్లగొట్టినా అదృష్టహీనుడికేమీ దక్కదు

అలంకారం కంటే అయిదవతనం మేలు

అట్టోబుట్టో ఆయన ఆర్కగడ్ల మొదుల్తడు.

అట్టున్న మనిషీ, బొట్టున్న చెట్టూ ఒకటే.

అట్టు కడిగి వదిలివేసిన ఎద్దు

అర్వాలు తీయమంటే పూర్వాలు దీస్తవి.

అర్జీలకు పనులు కావు, ఆశీర్వచనాలకు బిడ్డలు పుట్టరు.

అర్ధాంగి అలుక, బోనులో ఎలుక

అర్ధశేరు బియ్యం తింటావురా, అంటే మూడు మెతుకులు విడిచి పెడతానన్నాడట.

అర్ధరూపాయి పెండ్లి, అందులో బిరుసు బాణాలు

అర్ధరాత్రివేళ మద్దెల దరువులు

అర్ధరాత్రివేళ అంకమ్మసివాలు

అర్ధబలముకంటే అంగబలమెక్కువ

అర్ధం ప్రాణం ఆచార్యాధీనం, తాళం దేహం నా అధీనం

అర్ధంకానిమాట అల్లిబిల్లిమాట

అర్తి కాకలవాడు అరక్షణం ఓపలేడు.

అలువుడిని బలువుడు కోడితే, బలువుడిని బ్రహ్మదేవుడు కొడతాడు

అలుకపాన్పు మీద అల్లుడలిగితే, అత్త కంగారుపడ్డట్లు

అలిగి నలుగిరిలో కూర్చుంటే అలుకతీర్చే అయ్య ఎవరు

అలిగిన ఆలు తడిసిన మంచము బిగుసుకొంటవి

అలిగి తన్నిన పరుపుపై బడినట్లు.

అలిగి అల్లుడు చెడ్డాడట, కుడువక కూతురు చెడ్డదట.

అలిగి అత్తవారింటికి, చెడి చెల్లెలింటికి పోరాదు.

అలికి పూసినతావున గువ్వ గుడ్డు పెట్టిందట.

అలిగే బిడ్డతో చెలిగే గొడ్డుతో ఏగేది కష్టం.

అలికిన ఇంట ఒలికినా అందమే.

అలసిసొలసి అక్కపక్కలోకి వస్తే, అక్క ఎత్తుకపోయి బావపక్కన వేసిందట.

అలవిమీరితే అమృతమైనా విషమే

అలవికాని ఆలిని కట్టుకొని మురిగిచచ్చెరా ముండాకొడుకు.

అలవాలకు దోవెక్కడ అంటే, ఉలవలకు దున్నుతున్నాను అన్నాడట.

అలవాటులేని రెడ్డి గుఱ్ఱమెక్కితే అటో ఇటో అయినది.

అలవాటులేని రెడ్డి అందలమెక్కితే అటు ఇటు అయిందట.

అలవాటుపడిన ముండ అట్లేతిరిగితే ఆపేదెవరు

అలవాటుపడిన పసరం పాత గాటిచుట్టు తిరిగినట్లు

అలవాటులేని ఔపాసనంచేస్తే,మూతిమీసాలు తెగకాలినవి.

అలవాటులేని అగ్నిహోత్రాలుచేస్తే మూతిమీసాలు తెగ కాలినవట.

అలలు నిలిచేదెప్పుడు, స్నానం చేసేదెప్పుడు.

అల్లుడిని చూసి 'యీయన నా కూతురుమొగుడు' తోడి పెండ్లికొడుకునుజూసి 'యీయన నా మొగుడు, ఆరునెలల నుంచి ఉన్నాడు' అన్నాడట.

అల్లుడికి వండిన అన్నం కొడుకుకు పెట్టి కొట్టుకొన్నదట

అల్లుడికి పెట్టిన  పెట్టు కొడుకు పెట్టి కోలుపోయిందట

అల్లుడికి పెట్టినట్లు కొడుకుకు పెట్టితే ఇల్లు గుల్ల అయింది

అల్లుడికి నెయ్యిలేదు. అల్లుని వెంటవచ్చినవానికి నూనెలేదు.

అల్లుడికి చేసినపప్పు, అతిథికి గూడ పనికివచ్చినట్లు.

అల్లుడి కత్తికి రెండువైపులా పదునైతే, అతని అప్పకు ఆరువైపులా  పదును.

అల్లుడా ఎప్పుడు వచ్చావంటే, రాత్రి వండిన గారెల సంగతి చెప్పనా అన్నాడట.

అల్లుడని పేరుపెట్టి పుల్ల విఱిచివేస్తే, ఎగిరి పడిందట.

అల్లికాయల సందటిని పెళ్ళి మరచిపోయినట్లు

అల్లి అడిగింది, ఇల్లి ఇచ్చింది, మల్లి మాయం చేసింది

అల్లరిలేని కాపురం చిల్లిగవ్వకుకూడాగాదు.

అల్లమంటే తెలియదా బెల్లం మాదిరి పుల్లగా ఉంటుంది అన్నాడట.

అల్పుని చేర్చిన అధిక ప్రసంగము, కుక్కను ముద్దుజేసిన మూతినాకుడు.

అల్పుడెపుడు బల్కు ఆడంబరముగాను.

అల్పుడికి ఐశ్వర్యం వస్తే అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట.

అల్పనరులకెల్ల నతివలపై చింత.

అల్పజాతి కుక్క యధికుల నెరుగునా.

అల్పవిద్వాంసుడు ఆక్షేపణకు పెద్ద.

అల్పజాతిమెప్ప అధికము నెరుగునా.

అలుసైనవాని ఇల్లాలు నాక్రమింపజూచు, తనకు ఈడైన పాదములబట్టు.

అవ్వ అరకాసు, తలగొరగను మూడుకాసులు.

అవివేకి చెలిమికంటే వివేకి విరోధం మేలు

అవసరగాడికి ఆకులోపెడితే, నాకు బోకులో పెట్టమన్నట్టు.

అవవలసింది అయింది ఆదెమ్మా అంటే, కోకసద్దుకోవే గుబ్బాలమ్మా అన్నదట.

అవలక్షణవంతుడికి అక్షతలిస్తే, అవతలికెళ్ళి నోట్లో వేసుకొన్నాడట.

అవతల వీధిలో అల్లరిఏమిటి; అంటే అవరల ఏకాంతం అన్నట్టు.

అల్లూరమ్మ జాతరకు తల్లీమాడ, పిల్లామాడ

అల్లుని మంచితనము, పొల్లున దంచిన బియ్యములేవు

అల్లునిగుడ్డి తెల్లారినాక తెలుస్తుంది.

అల్లునికే నూనె లేకపోతే, తోడిపెండ్లికొడుకుకు నేయి అట.

అల్లునికి బెట్టు, ఇల్లాలికి గుట్టు.

అల్లునికి ఆరేళ్ళు,ఆరేడ్లబిడ్డకు పన్నెండేండ్లు అన్నట్లుంటుంది.

అల్లునికి అత్తాశ, గొడ్డుకు దూడాశ.

అల్లుడే అర్ధబియ్యం.

అల్లుడు వచ్చిందీ అపుడే, ఆశగాడు వచ్చిందీ అపుడే

అల్లుడు నా కూతురు మొగుడైతే, అల్లుడితో  గూడ  వచ్చిన గిల్లుడు నా మొగుడ న్నాడట.

అల్లుడు చుట్టము గాదు, ఆముదము చెట్టు నీడ నీడ కాదు.

అల్లుడు అలిగితే కూతురుని తీసుకుపోతాడు- అంతేనా.

అల్లుడు అంటే వంకరతాడే లేచి నిలుచుంటుంది.

అల్లుడి పాయసం అతిథికి ఉపయోగపడినట్లు.

అల్లుడితో భోజనము, కొడుకుతో చదువు

అల్లుడితోగూడ గిల్లుడన్నట్లు.

అట్టైనా గోదానమే, ఇట్టైనా గోదానమే

అష్టభాగ్యాలు అక్క కుడిస్తే, అంబటి రకాలు బావుకు.

అష్టభాగ్యమున్నా అత్తగారిల్లే, పురిటికూర తిన్నా పుట్టినిల్లే.

అశోకుని రాజ్యంలో పశువైతే మాత్రమేమి?

అశుద్ధము మీద రాయి వేస్తే ముఖమంతా చిందుతుంది.

అశ్విని కురిస్తే ఆరుకార్తెలు విడుపు.

అశ్విని కురిస్తే అంతా నష్టం.

అశ్వమేధయాగం చేయవచ్చుగాని, ఆడపిల్ల పెళ్ళిచేయలేము.

అశ్వత్థ ప్రదక్షిణం చేసి, కడుపుపట్టి చూచుకొన్నట్లు

అశ్రద్ధ పితాళ్ళకు ఏతాం తర్పణం

అశ్రద్ధ పితాళ్ళకు ఆకతాయి తోరణాలు

అవ్వాకావాలి, బువ్వా కావాలి.

అవ్వను పట్టుకొని వసంతా లాడినట్లు

అవ్వకోడి, కుంపటి లేకుంటే తెల్లవారదా ఊరికి నిప్ప దొరకదా.

అవ్వకు మనుమడు ఆవులింత నేర్పినట్లు.

అస్సిలేదు, గిస్సిలేదు, చచ్చినట్లు తొంగోసి,

అస్తమానం అరచేపిల్లి ఎలుకపట్టలేదు

అసూయ ముందు, ఆడది వెనుక

అసూయ పొరుగింటి గుఱ్ఱాన్ని గాడిద అనిపిస్తుంది.

అసూయకు కావలసింది బలంకాదు దౌర్బల్యం

అసురులకు మద్యపానం, సురలకు మద్యమావతి

అసిమిలో దొకటి, అమ్మేదొకటి

అసాధ్యమనేమాట సత్యహీనులది

అసహనం ఒక విధమైన హింస.

అసలే సోమిదేవమ్మ అందులో వేవిళ్ళు

అసలే కోతి, దానికితోడు కల్లుతాగింది, పైన తేలుకుట్టింది

అసలే అయోమయం, అందుకుతోడు అంధకారం

అసలులేదు శ్రీరామా అంటే, మొలతాడు లేని గోచి అన్నట్లు

అసలు లేనిదానికన్నా పెసరపుడక నయం

అసలు మూడపాళ్ళు, వడ్డీ ఆరుపాళ్ళు

అసలు మినహా కన్యాదానం

అసలు పిసలాయె, గొంగడి లాభమాయె

అసలు పసలేక దొంగని అరచినట్లు

అసలు దేవుడు మూలబడితే, హనుమంతరాయనికి తెప్పతిరునాళ్ళట.

అసలుకు గతిలేకుంటే కొసరడిగినట్లు

అసలుకంటే వడ్డీ ముద్దు

అసలిది లేకపోతే, అహంకారమెక్కువ

అసత్యమాడుట పిరికిపందల గుణం

అసత్యం సంపాదించుకొన్న పలుకుబడి సత్యం బయట పడునంత వరకే నిలిచి యుండును.

## ఆ

ఆకలికాకుండా నీకు మందు చెబుతా, ముందు నాకు కాస్త గంజి నీళ్ళు పోయమన్నట్లు.

ఆకలి ఎత్తుతున్నది అత్తగారూ అంటే, రోకలి మ్రింగవే కోడలా అన్నదట

ఆకలి ఆకాశమంత నోరు సూది బెజ్జమంత.

ఆకాశ పంచాంగము

ఆకలి అరకవ లేనివాడికి ఆత్రమే లేదు.

ఆకలి అయినవాడు ధర చెడకొడతాడు.

ఆకలని రెండు చేతులతో తింటారా.

ఆకాశ వర్తకుడు

ఆకటివానికి అన్నమే బ్రహ్మం

ఆకటికొలదే ఆహారం

ఆకటికి గుక్కిళ్ళే ఆశ

ఆకాశానికి నిచ్చెన వేసేవాడు

ఆ ఊరిదొర ఈ ఊరికి తలారి

ఆ ఊరికి ఈ ఊరు ఎంతదూరమో, ఈ ఊరికా ఆ ఊరు అంతే దూరం

ఆగ్రహాన ఆశపెట్టుకున్నట్టు

ఆ ఉరుముకు ఈ చినుకులేనా.

ఆ ఇంట్లో తారాడే బాల వితంతువు మీ భార్యా లేక మీ అన్న భార్యా? అని అడిగినాడట.

ఆ ఇంటికి దడిలేదు, ఈ ఇంటికి గడి లేదు.

ఆచారమునకు అంతమూ లేదు, అనాచారానికి ఆదీ లేదు

ఆ ఇంటికి తలుపులేదు, ఈ ఇంటికి ద్వారబంధము లేదు

ఆ అగస్త్య భ్రాత ఎవడంటే, హనుమాయమ్మ మొగుడన్నాడట.

'ఆ' అంటే అలిసిపోతుంది, 'ఊ' అంటే ఊపిరిపోతుంది.

ఆచార్యుని తలచి నిప్పులో చెయ్యిపెడితే కాలదా.

'ఆఁ' అంటే ఆరునెలలు

'ఆఁ' అంటే అపరాధము, 'ఊఁ' అంటే ఉపరాధము, నారాయణ అంటే బూతు మాట.

ఆకు నీదే, పొగాకు నీదే పటేలా ఇంగలం కట్టుకో

ఆతురగానికి తెలివిమట్టు

ఆకు నలిపినప్పడే అసలువాసన బయటపడేది.

ఆకు చుట్టను, ఆడదాన్ని నమ్మరాదు

ఆకుకు అందక, పోకకు పొందక

ఆతుష్టికీ యీనష్టికీ సరి.

ఆకు ఇస్తే, అన్నం పెట్టినంత పుణ్యం

ఆ కాస్తా ఉంటే ఆలినే కట్టుకోనా

ఆకాశానికి వెంట్రుక ముడివేసినట్లు

ఆదాయము లేకనే శెట్టి వరదబోడు

ఆకాశానికి నిచ్చెన వేసినట్లు.

ఆకాశరామన్న చదివేది ఆకాశ పంచాంగం.

ఆపతిమొక్కులు సంపతికుంట్లు

ఆకాశంలో ఆగడప వేసిందే అత్తా అంటే, నా చేతిలో అబక ఉన్నదిలే కోడలా అన్నదట.

ఆకాశంలో గొట్టెత్రొక్కుడుపడితే, అతిసమీపంలో వర్షం.

ఆకాశంలో ఎగిరేపక్షి క్రిందనీటికి భయపడినట్లు.

ఆ బుర్రలో విత్తనాలే

ఆకాశం పొడవు ఆకాశమే ఎరుగు.

ఆకారపుష్టి, నైవేద్య నష్టి.

ఆకారంచూచి ఆశపడ్డానేగాని, అయ్యకు అందులో పసలేదు.

ఆకారం ఉంటే శ్రీకారం ఉండదు.

ఆమడలు దూరమయితే అంతఃకరణలు దూరమా.

ఆకలి రుచి ఎఱుగదు, వలపుసిగ్గెఱుగదు.

ఆకలి రుచి ఎఱుగదు, నిద్ర సుఖమెఱుగదు.

ఆకలిగొన్నవానికి అనుష్టుప్ప శ్లోకాలతో కడుపునిండుతుందా.

ఆకలిగొన్నమ్మ ఎంగిలికి రోయదు.

ఆయం తప్పితే గాయమంత సుఖము లేదు

ఆకలిగొన్న కరణము పాతకవిలె బయటికి తీశాడట.

ఆకలికత్తులు నూరితే ఆలితో అలుక తీరుతుంది.

ఆగభోగాలు అంకమ్మవి, పొలికేకలు పోలేరమ్మవి.

ఆముదములో ముంచినా మేకువలె వున్నాడు.

ఆయంతప్పితే గాయమంత సుఖములేదు

ఆ గడపలు వేస్తే ఆవస్యం కురుస్తుంది.

ఆగడపలు వేసినవి అత్తా అంటే, చేరెడు వెనక్కు కోడలా అన్నదట.

ఆరగించగా లేనిది అడిగితే వస్తున్నదా.

ఆగడపలు వేసినవి అత్తా అంటే, అట్లకు బియ్యం నానబొయ్యి కోడలా అన్నదట.

ఆగం అడివప్పా అంటే మడిగ తెరువప్పా అన్నదంట.

ఆకొన్న సింహానికి ఏనుగు దొరికినట్లు.

ఆవుచేనులో మేస్తే దూడ గట్టున మేయునా

ఆకొన్న కూడె అమృతము, తాకొంకక ఇచ్చువాడె దాత.

ఆకు సత్తువ ఉంటే, అడుగు పండుతుంది.

ఆశ బోధిస్తున్నది అవమానము బాధిస్తున్నది.

ఆకువేసి, నేలమీద వడ్డించినట్లు.

ఆకులు ఎత్తరా అంటే, విస్తళ్ళు లెక్కపెట్టినట్లు.

ఆహారమందూ, వ్యవహారమందూ సిగ్గుపడకూడదు.

ఆకులు చేబూని పోకలు నములుచు సున్నమడుగువాడు శుద్ధవెధవ.

ఆకులకు బోయినవాడు, అవిసెలలో ఇరుక్కొన్నాడు-అన్నట్లు.

ఆకుల ఎటువుకు ఆకాశమంత రాసి

ఆత్మస్తుతీ, పరనిందా, అర్థాపేక్షా లేని మహానుభావుడైన నాకూ డబ్బు, శుద్ధశుంఠకు వాడికీ డబ్బా

ఆకుపోయి నూతబడితే, వెతుకబోయి ఏడుగురు పడ్డారట.

ఆచారిగుట్టం బహుదొడ్డగుట్టం, నామాలసంచి మోయలేక చచ్చె.

ఆయన ముందర పోవలె.

ఆచారపు అచ్చమ్మలు, చేదస్తపు చెల్లెమ్మలు.

ఆచారం ముందు, అనాచారం వెనుక.

ఆచారం చెప్పిన పెద్దమనిషీ ఆకూటికే.

ఆశాపాతక బాపడు గోచిపాతలో తూమెడు కట్టుకొన్నాడట.

ఆచారం ఆరుబారలు, గోచిపాత మూడు బారలు.

ఆసోది మాటలకు అర్థమూలేదు, గుడ్డి కంటికి చూపూలేదు.

ఆచారం ఆచారం అన్నం బొట్లూ అంటే , పెద్ద చెరువును కుక్క ముట్టు కొన్నది అన్నాడట.
అచారం అదరిపడ్డది, ధూపార్తి త్రుళ్ళిపడ్డది, కొత్తకుండా తేరా నెత్తాళ్ళు వండు కుందాం.
ఆగ్రహాన ఆనపెట్టుకొన్నట్లు.
ఆగొడ్డు మంచిదయితే, ఆ ఊళ్ళోనే అమ్ముడు పోతుంది
ఆవు ముసలిదైనా పాల రుచి తగ్గుతుందా.
ఆగుదోట సేద్యం అన్ని అవసరాలు తీరుస్తుంది.
ఆ గుటకాపోయే అనంతప్పా.
ఆవు మేతలేక చెడింది,పైరు చూడకుంటే చెడింది.
ఆగానికి భోగమే సాక్షి.
ఆగ మన్నాయ, శీలం శిష్టాయ, గోగా కటిక తేరా గోక్క తాగుదాము.
ఆగబోగాలు అక్కవి- అంబట్లో గింజలు బావవి.
ఆగభోగాలు అక్కకుడిస్తే, అంబటి పరకలు బావకుడిచినాడు.
ఆకులున్న చెట్టుకి నీడ వుంటుంది, పిల్ల తల్లికి పాలుంటాయి.
ఆగభోగాలు- అంకమ్మ శివాలు.
ఆడదానిబుద్ధి అపరబుద్ధి.
ఆడింది ఆట పాడింది పాట.
ఆడదానికి పురిటి పురిటికీ గండం; మగవాడికి దినదినము గండం.
ఆడదానికీ ఆయనకూ ఆమడదూరం
ఆడదానినోటిలో నువ్వుగింజ నానదు.
ఆచార్యుడికి ద్రోహం చేసినా ఆత్మకు ద్రోహం చేసుకోరాదు
ఆడదాని చేతి అర్థం, మగవాడిచేతి బిడ్డ మనవు.
ఆడదానికి మగవాడు, అప్పలవాడికి షావుకారు మొగుళ్ళు.
ఆమాటకూ ఈ మాటకూ పెద్దకోడలు, ఆ చేతి పెట్టుకు ఈ చేతి పెట్టుకు అడ్డుగోడ.
ఆడదానికి అలుసిస్తే తలకెక్కుతుంది.
ఆడచెత్త, మగ బంగారం
ఆడకాడక సమర్తాడితే, చాకలోడు కోక ఎత్తుకొని పోయినాడట.

ఆడ ఇంత, ఈడ ఇంత ఉంటే, నాకు మించినవాళ్ళు లేరు.

ఆడంగులలో పెదబావగారు.

ఆడదై పుట్టేకంటే అడవిలో మానై పుట్టేది మేలు.

ఆటుపోటులు మనిషిమాటకు అణగిఉంటవా.

ఆటా పాటా మాయింట, మాపటి భోజనం మీ యింట.

ఆటాతీరె, పాటాతీరె, కోటలో రామరాజ్యం.

ఆడబిడ్డ అర్ధమొగుడు.

ఆచార్యుల కొడుకువైయుండీ, పౌరాణికుని అల్లుడవైయుండీ, ఘృతమంటే బఱ్ఱె పేడ అని తెలియదా.

ఆచార్యుని తలచి నిప్పులో చెయ్యి పెట్టితే కాలదా.

ఆపదలో మ్రొక్కులు సంపదరాగానే మరపులు

ఆచారిగుఱ్ఱం అతి పొగరుగుఱ్ఱం, గడ్డింత లేక ముడ్డంత ఎండె, ఆచార్యులవారిని మరి మోసి మోసి, వేంచేసెనయ్యా వైకుంఠపురికి.

ఆడపెత్తనం తంబళ్ళ దొరతనం.

ఆడపిల్ల పెళ్ళి, అడుగుదొరకని బావి అంతం చూసేవే.

ఆమెకు అన్నీ వున్నాయి కాని అయిదోతనమే లేదు

అడపిల్ల పుట్టినప్పడే ఆదరవు పుడుతుంది.

ఆడపిల్ల ఆశ, మూలవాసం గుంజుకపోయేవఱకు తీరదు.

ఆడితప్పితే కడకపకీర్తి.

ఆడపడుచు కొరతా, అడ్డగోడకొరతా తీరదు.

ఆమె పేరు కేశసుందరి, తలచూస్తే బోడి

ఆడపడుచు ఉసూరుమంటే, ఆరుతరాలు అరిష్టం.

ఆడదై పుట్టేకంటే, అడవిలో మానై పుట్టేది మేలు.

ఆడదే అమృతం, ఆడదే హాలాహలం.

ఆయనే వుంటే మంగలాయన ఎందుకు

ఆడదిలేనిది అడివి, మగవాడులేనిది మఠము.

ఆడదిమెచ్చిందే అందం, మగవాడికన్ను మసక.

ఆడది బొంకితే గోడబెట్టినట్లు. మగవాడు బొంకితే తడిక బెట్టినట్లు.

ఆడది తిరిగి చెడితే, గుఱ్ఱం తిరుగక చెడును.

ఆడది తిరిగి చెడును, మగవాడు తిరుగక చెడును.

ఆరంభశూరుడికి ఆర్భాటమెక్కువ

ఆడది చూచిన చేపలగుంటకు, మగవాడు చూచిన కందుల కళ్ళానికి పోరాదు.

ఆడదాన్ని నోరుపెట్టుకుని బ్రతుకమన్నారు.

ఆడదాన్ని చూచినా, అర్థాన్ని చూచినా బ్రహ్మకైనా పుట్టుతిమ్మ తెగులు.

ఆడదానిమాట నీళ్ళమూట.

ఆలు బెల్లమాయె తల్లి విషమాయె.

ఆడదానిమాట ఆపదలకు మూలం

ఆడదానిబ్రతుకు అపద బ్రతుకు.

ఆడదాని బ్రతుకు అరిటాకు బ్రతుకు వంటిది.

ఆరునెలలు సాము చేసి మూలనున్న ముసలమ్మను పొడిచినట్లు

ఆడుబుద్ధికంటే అపరబుద్ధి మరేది

ఆడుది నీతితప్పిన తరువాత, అంతేమిటి ఇంతేమిటి.

ఆడుదనం అంగడివేయదగునా.

ఆడుకుయిని ఆలకుయిని అరయవలయు

ఆడీడి ధర్మాన అబ్బాయి పుడితే, ఎందోడి ధర్మాన కడియాలు దొరికినవి

ఆడినెలలో ఆకులు రాలినట్లు

ఆడినవాడు అబద్ధమాడితే, కూడినవాడు కుడువవలసిందే

ఆడింది ఆట, పాడింది పాట

ఆడా, పాడా, మద్దెలగొట్టా, మంగలి బజారులో అడుక్కుతినా.

ఆకు ఇస్తే అన్నం పెట్టినంత

ఆడశోకం, మగరాగం ఒకటే.

ఆడలేని బోగముది మద్దెలపైబడి కొట్టుకొన్నట్లు

ఆడలేనమ్మ మద్దెల ఓడన్నట్లు.

ఆకొన్న సింహానికి ఏనుగు దొరికినట్లు

ఆడలేక మద్దెలవానిపై గోడు పోసుకున్నట్లు

ఆడలేక పాతగజ్జెలు అన్నట్లు.

ఆడలేక అంగణం వంకర అన్నట్లు.

ఆడది మేడిపండు లాంటిది

ఆడవారికి ఆవకాయి, మగవారికి బోడి టెంకాయి.

ఆడబోయిన తీర్థమెదురైనట్లు.

ఆడబోతే చూడబుద్ధి, చూడబోతే ఆడబుద్ధి.

ఆడుదాని మాటలకు అర్థాలే వేరు

ఆడబిడ్డమ్మా! అంత్రపిశాచమ్మా! వండే ఇంటిలోనికి తీసికెళ్ళి, మండే కొఱకంచు పెట్టు.

ఆడబిడ్డ అర్థమొగుడు

ఆడబాయె కోల, ఈడబాయె కోల, మద్దూరి గట్లల్ల మాయమాయే కోల.

ఆత్రానికి భోగోణిలో కూడా చేయిపట్టదు.

ఆత్రానికి పోతే ఆడపిల్ల పుట్టిందట.

ఆత్రానికి అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి

ఆనందమే బ్రహ్మానందం.

ఆత్రగానికి బుద్ధి మట్టు.

ఆత్రగానికి అవతల పెట్టుదువుగాని, నాకు ఒళ్ళోపెట్ట.

ఆత్రగాడు, ఒళ్ళో పెట్టేదా? దళ్ళో పెట్టేదా అన్నట్లు.

ఆత్మా రావే, నూతనుపడుదాము అంటే, ఆదివార మందరమూ పడదాము అన్నదట.

ఆత్మ సంతోషానికి రోకటిబండ తంబురా.

ఆత్మకానని యోగి కద్వైతములు మెండు.

ఆ తుష్టికీ ఈ నష్టికీ సరి.

ఆతుగాడి క్రింద జీతగాడు.

ఆ తాడి లోనిదే యీ పేడు.

ఆ తానులోదే ఈ పీలిక.

ఆతుగొంచుపోయి అబ్ధిలోముంచిన దర్భయగునె యజ్ఞతంత్రమునకు.

ఆ తండ్రి కొడుకు కాడా.

ఆదేరంటే తెలియదా, తోడేరువలె రెండుకొమ్ములుండు అన్నట్లు.

ఆడేది అడ్డనామాలు తీసుకుంటే, పాడేది పంగనామాలు తీసుకొన్నదట.

ఆడేటందుకు నేను ఆడదాన్ని కాను, ఆడితే చూచేదాన్నే.

ఆడేకాలు, పాడేనోరు ఊరకుండవు.

ఆపస్తంబులా, అశ్వలాయనులా అంటే ఆపస్తంబులమూ కాము. అశ్వలాయనుల మూకాము, అప్పారావుగారి హర్కారాలము అన్నారట.

ఆపదలోఆదుకోవాలి, అస్తిలో పంచుకోవాలి.

ఆపదలో అడ్డుపడేవాడే చుట్టము.

ఆపదలైనా, సంపదలైనా ఒంటరిగా రావు.

ఆపదలు కాపురాలుండవు.

ఆపద మ్రొక్కులు, సంపద మఱపులు.

ఆపదకు పాపం లేదు

ఆనవాలు లేనిది అద్దం చూచుకుంటే బహుముఖ మయింది.

ఆనందమహారాజును ఎఱిగినవాడికి అగ్రహారం ఉండబోదు.

ఆదివారం అందల మెక్కనూ లేదు, సోమవారం జోలె ఎత్తనూ లేదు.

ఆదిలోనే హంసపాదు

ఆదిలోనాట అంతంలో సురటవలె

ఆ దారి ఎక్కడికి పోతుంది అని అంటే, ఎక్కడికీ పోదు, నేను పుట్టింది మొదలు యిక్కడనే ఉంది అన్నట్లు.

ఆదాయంలేనిదే శెట్టి వరదను బోడు.

ఆదర్శాలు శిఖరమెక్కి కూర్చుంటే, అవసరాలు ఆగాధంలోకి ఈడుస్తాయి.

ఆ మొద్దులోదే యీ పేడు.

ఆముదాలబేరం, కామెర్లరోగం నమ్మరానివి

ఆముదమున్నచోటే నీళ్ళాడినట్లు.

ఆముదము కొలిచే తవ్వ ఎప్పుడూ జిడ్డే

ఆముదపు విత్తులు ఆణిముత్యాలగునా

ఆముదపుచేటేకాని, బిడ్డ బ్రతుకదు

ఆ ముఖానికి కేల అర్ధశేరు పసుపు

ఆ మాటా అనిపింతామా మామగారూ.

ఆమరతానికిబోయి, కుక్కచావు చచ్చిందట.

ఆమనిలో లంజకాడువలె తగులుకొన్నాడు.

ఆమడ నడిచినా, ఆరికకూడు తప్పలేదు.

ఆమంట, ఈ మంట బ్రాహ్మణార్థం కడుపుమంట.

ఆబోతు పేదలయశము గోరు

ఆబోతుతో దుక్కిటెద్దు పోలుతుందా

ఆబోతుకు బందె లేదు

ఆబోతు కండలకు పెద్ద

ఆపాటి మగడవా చెవులుతడవేవు.

ఆరవకాన్పు ఆడపిల్ల అత్తవారింటికి లక్ష్మి.

ఆరగించగా లేనిది, అడిగితే వచ్చిందా

ఆయెనమ్మా పెండ్లి, అవిసెనమ్మా కన్ను.

అయుష్షు తీరినవాడు ఆరునెలలకు చస్తే, అనుమాన పడినవాడు అప్పడే చస్తాడు.

ఆయుష్షు లేక చస్తారుగాని, ఔషధం లేకగాదు.

ఆయుష్యం ఆరుపాళ్ళు, యాతన ఏడుపాళ్ళు.

అయువు గట్టిదయితే అన్నీ పోతవి.

అయాసం ఒకరిది అనుభవం ఇంకొకరిది.

ఆయన పెట్టినది అరచేతి గుంతెడు గోకి నోట్లో వేసుకోరా గోవిందుగా.

ఆయన లేనికూర అరటికాయ కూర.

ఆయన కేమున్నది- అంకమ్మ ఆతులు, పోలేరమ్మ బొచ్చు.

ఆయన ఉంటే మంగలినైనా పిలుచుకొచ్చేవాడు కదా అని వాపోయినట్లు.

ఆయన అన్ని దేవళాలమీద రెట్టవేసిన పిట్టే.

ఆయం తప్పితే గాయమంత సుఖం లేదు.

ఆమాయక కళానిధికి ఆదిలోనే హంసపాదు.

ఆరుద్రలో అడ్డెడు చల్లితే, పునాసకు పుట్టెడు పండుతుంది.

ఆరుద్రతో అదనుసరి.

ఆరుద్ర మొదటిపాదాన ఎత్తితే, ఆరంభాలుచెడుతాయి.

ఆరుద్ర కురిస్తే దారిద్ర్యము లేదు.

ఆరుద్ర కురిస్తే, ఆరుకార్తెలు కురుస్తాయి.

ఆరుద్రకార్తె విత్తనానికీ, అన్నము పెట్టిన ఇంటికీ సేగిలేదు.

ఆరుగురు బిడ్డలతల్లికి ముగ్గురు బిడ్డలతల్లికి ముక్క నేర్పిందట.

ఆరుగురు బంట్లు,మూడుఫౌజులు

ఆరుగురి బత్తెం ముగ్గురు తిన్నారు, అమ్మ వచ్చి అందలంలో కూర్చున్నది, ఎవరు మోస్తారో మోయండి.

ఆరుకార్తెలకు పోతు ఆరుద్రకార్తె.

ఆరుపళ్ళ అబ్బాయి 'అమ్మా' అంటే వాడి అమ్మ అబ్బురపడిందట.

ఆరు ఈతల నక్కకు మూడు ఈతల నక్క ముక్క నేర్పిందట.

ఆరు ఆవులమ్మ, మూడావులమ్మ ఇంటికి నేతికి వెళ్ళిందట.

ఆరిపోయెడి దివ్వె కధిక దీప్తి.

ఆరితీరె, అల్లము శొంఠి అయె.

ఆరిక చల్లిన రెడ్డికి, ఆలుమగలకు ఒకటే చీర

ఆరికకోస్తే ఇల్లంతా గింజలు, దంచితే దొడ్డి అంతా పొట్టు

ఆరికకోసిన చేతితోనే కందికోసినట్లు

ఆరికకు చిత్త గండం, ఆడదానికి పిల్ల గండం.

ఆరాటమేగానీ, పోరాటం లేదు

ఆరాటపు పెండ్లికొడుకు పేరంటాళ్ళ వెంటపడ్డాడట.

ఆరాటపు కదురు ఏరాటాన పెట్టినా నిలువదు.

ఆరెలమాను క్రింద బూరెల మాను విరగబడ్డట్లు.

ఆరెపుల్లకు పూరిపుల్లతోడు

ఆరుద్ర చిందిస్తే, ఆరవైదినాలు వఱపు.

ఆరురాజ్యాలు జయించవచ్చునుగాని అల్లుడిని జయించలేము

ఆరునెలలు సాముచేసి, మూలనున్న ముసలమ్మను పొడిచినట్లు

ఆరునెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు

ఆరునెలలు వాయించిన మద్దెల ఓటెదా, గట్టిదా అన్నట్లు.

ఆరునెలలు పుట్టింట ఉంటే ఆడపాపకంటే అన్యాయం

ఆరునెలలకే అల్లుని నోటికి వస్తుంది.

ఆరునెలలదుమ్ము గూట్లో ఉన్నదేమిరాంటే, నేను పనిలో చేరి నెలే అయిందన్నాడట.

ఆరునెలలకు చస్తాడనగా అసలుగుణం మారుతుంది.

ఆరునెలలకు చచ్చేవాడికి అరుంధతి కనపడదు.

ఆరునెలలకు చచ్చేవాడికి అల్పబుద్ధి పుడుతుంది.

ఆరుగాలం చేసినమాల,వాగునబడ్డట్టు.

ఆరుద్రవానకు ఆమములు పండును.

ఆరుద్రవాన అదను వాన.

ఆరుద్రలో వేసిన ఆరికా, ఆకులో పెట్టిన అన్నము ఒకటే.

ఆరుద్రలోతడిస్తే ఆడది మగవాడగును.

ఆలితో కలహించి ఆకలికాదని పస్తుఉండెడువాడు పంజువిధవ.

ఆలికి లొంగినవాడు, అరగాణిలో పడినవాడు అటిటు అవుతాడు.

ఆలికి గంజిపోయనివాడు ఆచారము చెప్పె, తల్లికి గంజిపోయని వాడు తగవు చెప్పె.

ఆలికి అన్నంపెట్టి, ఊరును ఉద్ధరించి నట్లనుకొంటాడు.

ఆలికి అన్నంపెట్టడం ఊరికి ఉపకారమా.

ఆలికి అదుపు ఇంటికి పొదుపు.

ఆలి అలుక అరవైపండ్లు, మగని అలుక ముప్పయిపండ్లు,బాలప్రాయం పదేండ్లు.

ఆలస్యమైనా అంటుబొడ్డుదాన్నే కనాలి.

ఆలపాటి కవిత్వం అందులో పైత్యం

ఆలగోడు బాలగోడు.

ఆర్చేవారేగాని తీర్చేవారు లేరు.

అర్చేవా, తీర్చేవా అడుగునపడితే లేవదీసేవా

ఆర్చేవా, తీర్చేవా అక్కర వస్తే మునిగేవా

ఆర్భాటానికి ఆరు కుంపట్లు, ఒక దుంపదాలి.

ఆర్భాట రసికుడొకడు, అనుభవ రసికు డింకొకడు, ఆలింగన రసికుడు మఱొకడు.

ఆర్భాటరసికుడు పాతకోకలన్నీ చించినాడట.

ఆర్భాటపు అత్తగారికి ఆరుగురు మొగుళ్ళు.

ఆర్యయైనది అంబటివేళ లేచినా, గూదమాలినది కోళ్ళు కూయాగాలేచినా ఒకటే

ఆరేండ్ల పిల్లవాడు అద్దలో గిద్దవేస్తే అదీ అపురూపమే.

ఆరేకులోదే యీ పాత.

ఆలుమగల కలహం, ఆరికకూడు వండినంతసేపే.

ఆలుమగల కలహం, అన్నం తినేదాకానే.

ఆలుమగల కలహం అద్దంమీద పెసరగింజ ఉన్నంతసేపే.

ఆలు బెల్లమాయె, తల్లి విషమాయె.

ఆలును అమ్మినవానికి ఇల్లమ్ముటెంత

ఆలు చచ్చినవానికి మనుముపోరాదు, వండుకొని తినేవానికి వండిపెట్టరాదు

ఆలు చచ్చినవాడికి ఆలు బంగారం

ఆలు కుదురైతే చేను కుదురు

ఆలు ఒల్లక అరవైఏళ్ళు మొగుడు ఒల్లక ముప్పైఏళ్లు,బాల ప్రాయంపదేళ్ళు.

ఆలు ఏడ్చిన ఇల్లు, ఎద్దు ఏడ్చిన సేద్యం ముందుకురావు.

ఆలు ఆత్మకూరిలో, మొగుడు బోయన పల్లెలో, కుండా చట్టి కుణుతూరులో తలబ్రాలు తాడిపత్రిలో.

ఆలి శుచి ఇల్లు చెబుతుంది.

ఆలివంక వారు ఆత్మబంధువులు, తల్లి వంక వారు తగిన వారు, తండ్రివంక వారు దాయాదులు.

ఆలిమాట విన్నవాడు, అడవిలో పడ్డవాడు ఒకటే.

ఆలి పంచాయితీ రామాయణం, పాలి పంచాయితీ భారతం.

ఆలిని విడిస్తే హరిదాసు, సంసారము విడిస్తే సన్యాసి.

ఆలిని ఒల్లనివాడు ఈలకూరలో ఉప్పులేదన్నట్లు.

ఆలిని అదుపులో పెట్టలేనివాడు, అందరినీ అదుపులో పెట్టునా.

ఆవుచేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా

ఆవు ఎక్కడ తిరిగితేనేమి ఇంటికివచ్చి కడివేస్తే చాలు

ఆవిలాటలో పడినవాడూ అగడ్తలో పడినవాడూ ఒకటే

ఆవాహన లేదు, విసర్జనా లేదు

ఆవాలు ముద్ద చేసినట్లు

ఆవాలు తిన్నమ్మకు యావ, ఉలవలు తిన్నమ్మకు ఉలుకు

ఆవటించే సూర్యుడికి అంధకారం ఎదురా.

ఆవగింజంత బూదిమైనలదెనేని గుమ్మడికాయంత వెట్టిబట్టు.

ఆవగింజకు సందు ఉంటే, అరవైగాతెలు అప్పడే తిననా

ఆవగింజ అట్టెదాచి,గుమ్మడికాయ కుప్పమీద వేసినట్లు.

ఆళ్ళు కొత్తవైతే తిరగళ్ళు కొత్తవా.

ఆలు సొత్తు అత్తతొత్తు

ఆలులేనివానికి హనుమంతరాయని గుడి, బిడియమిడిచినవాడికి వీరప్పగుడి శరణ్యం

ఆలులేనివానికి ఆత్మకూరు

ఆలులేని బడాయి నీళ్ళు తోడమన్నట్లు.

ఆలులేదు, చూలులేదు, కొడుకుపేరు సోమలింగం.

ఆలులేత, నారు ముదురు కావాల.

ఆలుమగని సందు ఆరామడల దూరం

ఆలుమగ లొక్కటయ్యేవఱకే అందటితో అవసరము.

ఆవులించిన నోటికి అప్పళించినట్లు.

ఆవుల సాధుత్వము, బ్రాహ్మణుల పేదరికము లేదు

ఆవులలో ఆబోతై తినాలి, అత్తవారి ఇంట్లో అల్లుడై తినాలి.

ఆవుల మళ్ళించినవాడే అర్జునుడు.

ఆవులన్నీ యిచ్చి ఒక్క బక్కావు యివ్వకపోతే పాడికి కొరవా.

ఆవు రంగు పాలని బట్టి తెలుస్తుందా.

ఆవు మరగిన దూడ మరగదు, దూడమరగిన ఆవు మరగదు.

ఆవు పొదుగులోనే అరవై ఆరు పిండివంటలున్నాయి.

ఆవుపావలా, బట్టే ముప్పావలా.

ఆవుపాడి ఎన్నాళ్ళు ఐశ్వర్యమెన్నాళ్ళు బఱ్ఱెపాడి ఎన్నాళ్ళు భాగ్యమెన్నాళ్ళు

ఆవుని విడిచి, గాడిదపాలు పితికినట్లు

ఆవుని చంపి చెప్పలు దానం చేసినట్లు

ఆవుని చంపి గోరోజనం రోగార్తులకిచ్చిన పుణ్యాత్ముడగునా.

ఆవునొకిన తలుగకు లోగినట్లు

ఆవునుకొంటే దూడను గూడా కొన్నట్లే

ఆవును అమ్మినవాడు కన్నెతాడు ఇవ్వడా

ఆవునిచ్చి పలుపు దాచినట్లు

ఆవు నలుపైతే పాలు నలుపా

ఆవుదూడను బఱ్ఱెకు, బఱ్ఱెదూడను ఆవుకు మరగవేసినట్లు

ఆవుదూడ వుండగా గుంజ అరచినట్లు

ఆవుదూడ ఉండగా గుంజకు వచ్చెరా గురకరోగం

ఆవుతొలిచూలు, గేదె మలిచూలు

ఆవుతల ఎద్దు.

ఆశపడి వెల్లుల్లి తిన్నా, రోగం అల్లాగే ఉన్నది.

ఆశపడి పాసి అన్నం తింటే, పదిలంఖనాలు చేసినట్లు.

ఆశపడి ఆరు ఉపోష్యాలుంటే, ఆరోజునగూడా ఆరిక మెతుకులేనా

ఆశగలిగినచోట ఆడినదే సరసం.

ఆశగలమ్మదోష మెఱుగదు, పూటకూళ్ళమ్మ పుణ్యమెఱుగదు.

ఆశకూ దరిద్రానికీ లంకె.

ఆశకు ముదిమిలేదు, ఆర్థికి సౌఖ్యంలేదు.

ఆశకు మించిన దూరం వడ్డికి మించిన వేగం లేవు.

ఆశకుపోతే, గోచి ఊడిందట.

ఆశకు అంతులేదు నిరాశకు చింతలేదు.

ఆశకు అంతులేదు, నిద్రకు సుఖంలేదు

ఆశకు అంతులేదు, గోచికి దరిద్రములేదు

ఆశ ఆలిమీద పడక చాపమీద

ఆశ అరవైనాళ్ళు, మోహం ముప్పైనాళ్ళు.

ఆవో, అంటే అర్థంగాకా అగోరిస్తుంటే, ఖడో అనే దాన్ని అంటగట్టావా.

ఆవేళటికి ఆడ్డదిడ్డంగా తిరిగితే, సంకురాత్రికి చంకనాకి పోతారు

ఆ వేలుకు, ఇంకొక వేలుకు ఎడం

ఆవూరి వారి అంబలి తాగి, దూవూరి వారి దూడలు కాచినట్లు

ఆవులేనింట అన్నమే తినరాదు.

ఆవులు చస్తూ దూడలకు మేత పెట్టిపోయినవా.

ఆవులు కోరినచోట పూరి మొలిచినట్లు

ఆవులు ఆవులు పోట్లాడుకొని, లేగదూడలకాళ్ళు విరగగొట్టినట్లు.

ఆవులిస్తే పేగులు లెక్కపెట్టినట్లు

ఆవులింతకు అన్నలున్నారుగాని, తుమ్ముకు తమ్ముడు లేడు.

అసలు విడిస్తే, అటమట లేదు

ఆసనాలు వేస్తే, పాసనాలు పుట్టినట్లు

ఆసనంలో పుండు, అల్లుని వైద్యం

ఆసత్తకు బోసత్తా, బోసత్తకు బోడిమొగుడు

ఆషాఢానికి పిషాణాలు బద్దలగును

ఆషాఢానికి ఆకుపోతలు

ఆషాఢమాసంలో అరిసెలు వండను పొద్దుండదు

ఆశ్లేష వర్షం అందరికీ లాభం

ఆశ్లేషలో పూచిన, అంతులేని పంట

ఆశ్లేషలో తడిస్తే, ఆడది మొగోడౌతాడు

ఆశ్లేషలో ఊడ్చినట్లయితే అడిగినంత పంట

ఆశ్లేషలో అడ్డెడు చల్లుట మేలు

ఆశ్లేషలో అడుగుకొక చినుకైనా, అడిగినన్ని వడ్లు

ఆశ్లేష ముసలికార్తె, ఆగి ఆగి తుంపర కురియును

ఆశ్లేషలో ముసలి ఎద్దుగూడ ఱంకె వేస్తుంది

ఆశ్లేష ఊడ్పు ఆరుగురి ఊడ్పు

ఆశ సిగ్గెఱుగదు, నిద్రసుఖమెఱుగదు

ఆశలేనికూటికి ఆరళ్లులేవు

ఆశలుడిగినట్టి అయ్యలు గలరొకో

ఆశ బోధిస్తున్నది అవమానం బాధిస్తున్నది

ఆశబోతు బాపడు గోచిపాతలో ముప్పందుం మూటగట్టుకున్నాడట

ఆళ్ళు జల్లిన రెడ్డికి ఆలూమగలకు ఒక చీరె

ఆహారం పట్లా వ్యవహారం పట్ల మొగమాటం పడరాదు

ఆస్తికొక పుత్రుడు, ప్రేమ కొక పుత్రిక

ఆస్తికొక కొడుకు ఆశకొక కూతురు

ఆస్థిగలిగిన అన్నంభట్టు ఆలి ప్రక్కనపడుకొని ఆరుణం చదివెనట

ఆసుబోసినట్లు తిరుగుట

ఆసాది కూతలకు అర్థమూ లేదు గుడ్డి కంటికి చూపూలేదు.

## ఇ

ఇంటికి ఒక గుప్పెడు బియ్యం, ఇల్లాలికి పదిపుట్లు

ఇంటికి ఏబ్రాసి, పొరుగుకు శ్రీమహాలక్ష్మి

ఇంటికి ఈలకత్తి, పొరుగుకు బంగారు కత్తి

ఇంటికి జ్యేష్ఠాదేవి, పొరుగుకు లక్ష్మీదేవి.

ఇంటికి ఇల్లాలుకాదు, దొంతికి కుండకాదు

ఇంటికి ఇత్తడి చిలుక, బయటికి బంగారు చిలుక

ఇంటికి ఆడుబిడ్డ చేటు, మిద్దెకు పూరిపంచచేటు.

ఇంటిదొంగను ఈశ్వరుడు పట్టలేడు.

ఇంటికి ఆడపిల్ల ముప్పు, దొడ్డికి వారసప్రం ముప్పు

ఇంటికిఅవ్వ కొలతకు తవ్వ అవసరము

ఇంటికళ ఇల్లాలే చెబుతుంది

ఇప్పపూలకు వాసన వెతుకవలెనా

ఇంటికన్నా గుడి పదిలం

ఇంటి ఎద్దుకు బాడుగ ఏమిటి

ఇంటింటా ఒక ఇటుక పొయ్యి, మా ఇంట ఒక మట్టి పొయ్యి

ఇస్తే పెండ్లి ఇవ్వకపోతే పెటాకులు

ఇంటలేనిది గోచిలోపెడతావురా కొడుకా

ఇంట లింగాకారం, బయట చక్రాకారం, ఇక్కడికి వచ్చావా జడలుదాల్చి

ఇంటగెల్చి రచ్చగెలువు

ఇంట్లో పెండ్లి అయితే వూళ్ళో కుక్కలకు హడావుడి.

ఇంట కుడిచి, ఇంటివాసాలు లెక్కించినట్లు

ఇంట ఆచారత్వం బయట బడాచోరత్వం

ఇంగువ కట్టిన గుడ్డ, బెల్లం వండిన పొయ్యి

ఇది చలమో ఫలమో

ఇంగిత మెరుగని ఇందుపూరు

ఇంకే చెరువు చేపలకు కొంగను కాపుంచినట్లు

ఇత్యర్థలు యిగురు, యితిభావలు పులుసు

ఇంటి చిలుకను బోయకిచ్చినట్లు

ఇంటిగుట్టు లంకకు చేటు

ఇంటి గుట్టు పొరుగిండ్లలో చెప్పే ఆడు బిడ్డ తో పాటు దొంగిలించే కోడలు దొరికినట్లు

ఇన్నాళ్ళు బ్రతికి ఇంటి వెనుక చచ్చినట్టు

ఇంటిగుట్టు పెరుమాళ్ళ కెరుక

ఇంటికోడళ్ళు తిన్నా, కోళ్ళు తిన్నా వృథాగాపోదు

ఇంటికూడు తిని, అంకు మొగుళ్ళ వెంటబడినట్లు

ఇల్లెల్లా కొట్టితే, తట్టెడు పెంకులు లేవు.

ఇంటికూటికి, దోవకూటికి రెంటికీ చెడినట్లు

ఇంటికుక్క ఇంటికుక్కను ముట్టనీదు

ఇంటికి హేళనైతే బంటుకు హేళన, బంటుకు హేళనైతే బాంచకూ హేళన

ఇవ్వని మొండికి విడవని చండి.

ఇంటికి వెన్నుపోటు, మనిషికి పైపోటు

ఇంటికి ముసలికీడు, ఏటికి మొసలికీడు

ఇంటికిపేరు, తలకుజుట్టు, మొలకు మొలతాడు లేని తురకను నమ్మరాదు

ఇల్లు ఎక్కి కోక విప్పినట్లు

ఇంటికి చుట్టం వస్తే, పొట్టగంజి వాడికి దుఃఖం

ఇంటింటికి గుట్టు, మడికి గట్టు

ఇంటికి ఒక వెంట్రుకయితే ఇల్లాలి కొక కంబళి
ఇల్లుకాలి ఇల్లాలు ఏడుస్తుంటే రంకు మొగుడొచ్చి రాళ్ళేశాడట
ఇంటికి ఒక పువ్వు, ఈశ్వరుడికి కొకదండ.
ఇంటిలో ఏదు ముల్లయ్యే
ఇంటిలో చేరకమునుపే ఎలుకలదాడి.
ఇల్లుకాలి ఇల్లాలు ఏడుస్తుంటే బొగ్గుల వ్యాపారి బేరానికి వచ్చాడట.
ఇంటిలో కొక్కును దెచ్చి పెట్టుకుంటే గోడల గుద్దలించక మానుతుందా
ఇంటిలక్ష్మిని వాకిలి చెబుతుంది
ఇంటి మొగుడు మట్టిగబ్బు, పొరుగింటిమొగుడు పూలవాసన
ఇద్దరే సత్పురుషులు- పుట్టనివాడు, గిట్టివాడు.
ఇంటిమొగుడు కుంటెనకాడైతే అంకుకు రామేశ్వరం పోవాలనా
ఇంటిమీదరాయివేసి వీపు ఒగ్గినట్లు
ఇంటిమగనికి ఎడ్లబండి, బయటిమగనికి గుఱ్ఱాలబండి
ఇంటి మగనికి ఈచకట్లు, బయటి మగనికి తాటికట్లు
ఇంటిపేరు క్షీరసాగరం వారు, ఇంట్లో మజ్జిగచుక్కకు గతిలేదు
ఇంటిపేరు కస్తూరివారు, ఇంట్లో గబ్బిలాల కంపు.
ఇంటికి పెద్దకొడుకు, పెద్ద అల్లుడే లెక్కబడేది
ఇంటికి పెద్దకొడుకై పుట్టేకన్నా, అడవిలోతుమ్మదుబ్బై పుట్టేది మేలు
ఇంటినుండి వెళ్ళగొట్టగా, దొంతులు సవరించినట్లు
ఇంటినిండా కోళ్ళున్నా, పక్కింటికోడే కూయాల్సి వచ్చింది.
ఇంటిద్వావర ఇగిలిస్తే, గూడిద్వావర గుగ్గిలానికి ఏడ్చినాడట
ఇంటిదేవర ఈగిచస్తే, పొలందేవర గంపజాతర అడిగినాడట.
ఇంటిదేవత యీడిగలబడితే, పొరుగుదేవతకు జాతరట.
ఇంటిదీపమని ముద్దు పెట్టుకుంటే, మీసాలన్ని తెగకాలినవట.
ఇంత చక్కని పెళ్ళికి బాగా వాయించరా సన్నాయి
ఇంట్లో యిత్తులు లేవు, విడగొట్టి సంకటి చేయమన్నట్లు
ఇంట్లో యిత్తులు లేవు, ఈరిళ్ళకు సంబరమట

ఇంట్లో మొగుడు కొడితే, వీధిలో మాదాకవళంవాడు కొడతాడు

ఇంట్లోపుష్టి, ఒంటిలోపుష్టి

ఇంట్లో పిల్లి, బయట పులి

ఇంట్లో పస్తు, వీధిలో దస్తు

ఇంట్లోనుంచి తోసివేస్తూంటే, చూరుపట్టుకొని వ్రేలాడినట్లు

ఇంట్లో దేవుణ్ణి వదలి, వీధిలో దేవుణ్ణి మొక్కినట్లు

ఇంట్లో కందిరీగల తెట్టెలు పడితే ఇల్లాండ్రు గర్భవతులౌతారట

ఇంట్లో ఈగలమోత, బయట పల్లకీల మోత

ఇంట్లో ఈగపులి బయట పులి

ఇంట్లో ఇల్లాలు లేదంటే పెళ్ళామా అని పిలిచాడట

ఇంట్లో ఇల్లాలిపోరు, బయట బాకీలపోరు

ఇంట్లో ఇత్తులు లేవు ఇద్దటికీ మాటలులేవు

ఇంటిఎద్దుకు బాడుగలేదు

ఇంటిసొమ్ము విప్పపిండి, పొరుగింటి సొమ్ము పాడిబెల్లం

ఇంటివారు వేలుచూపితే బయటివారు కాలుచూపుతారు

ఇంటివారు 'ఒసే' అంటే బయటివారు 'తసే' అంటారు

ఇంటివానికి చులకనైతే, బయటవానికీ చులకన, బానిసవానికీ చులకన.

ఇంటివాణ్ణిలేపి, దొంగచేతికి కట్టె ఇచ్చినట్లు.

ఇంటివాడు లేచేది, కుండివాడిమీదికే

ఇంటివాడుగొడ్డు గేదంటే పొరుగువాడు పాడిగేదె అన్నట్లు

ఇంటివాడు ఈకన కొడితే, పొరుగువాడు పోకన కొడతాడు

ఇంటివాడు 'ఇలో' అంటే పొరుగువాడు 'పొలో' అన్నాడట.

ఇంటివాడివలె చేసేవాడు లేడు, బయటివాడివలె తినేవాడూ లేడు.

ఇగురం తప్పినదాని ఇంటివెనుకచూడు ఓగెం, తప్పినదాని వంట ఇల్లుచూడు

ఇగురం ఇల్లు అలికితే, పిట్టలు ముగ్గు పెట్టినాయట.

ఇగురం ఇల్లలికితే, నెత్తి పొయ్యిలుకుతుంది.

ఇక్కా, ఇక్కాఎక్కడుంటావురా అంటే అమ్మా ఇక్కడుంటా, అక్కడా ఉంటా నన్నాడట.

ఇగిరిపోయిన చెంపలకు ఇప్ప నూనె పెడితే, సాని దాని ముఖం నవనవలాడిందట.

ఇక్కడా అక్కడా ఉంటే ఈడేరిపోతావు, నా ఇంటికి రావే నవసి పోదువుగాని

ఇక్కడ మునిగి, అక్కడ తేలేవాడు

ఇంద్రద్యుమ్నుడికి మహాకూర్మం దొరికినట్లు

ఇందమ్మా తియ్యకూర అంటే ఇందమ్మ పుల్లకూర అన్నట్లు

ఇంతేనా బుద్ధులు కుట్టువాడా అంటే కదమవి కావిళ్ళతో వస్తున్నవి అన్నాడట.

ఇంత మీనువచ్చి అంతమీనును మింగెనట

ఇంత మంది దొరలు చావక పోతే నేను మాత్రం చస్తానా, నాకూ అక్కఱలేదు అన్నాడట.

ఇచ్చిపుచ్చుకొని మొగుడి వీపెల్లా తడివినట్లు

ఇచ్చిపుచ్చుకుంటూ ఉంటే వ్యవహారం, వచ్చిపోతూ ఉంటే బాంధవ్యం

ఇచ్చినవాడు ఇంట పీనుగువెళ్ళినట్లు, పుచ్చుకున్నవాడు పుత్రకామేష్టి.

ఇచ్చినవాడే నచ్చినవాడు, చచ్చినవాడే అచ్చినవాడు

ఇచ్చినవాడు దాత, ఇవ్వనివాడు రోత

ఇచ్చినవాడు తలమీద, ఇవ్వనివాడు నేలమీద

ఇచ్చినమ్మ ఈగ, పుచ్చుకొన్నమ్మ పులి

ఇచ్చిన నిష్ఠూరం కంటే ఇవ్వని నిష్ఠూరమే మేలు

ఇచ్చిత్రపు పచ్చిపులుసు, ఇస్తర మింగిందట.

ఇచ్చి తిరిగేది కోమటి, తీసుకొని తిప్పేది కంసాలి.

ఇచ్చితినమ్మా వాయనం అంటే, పుచ్చుకుంటినమ్మా వాయనం అన్నట్టు

ఇచ్చింది ఇస్తే, కరణాన్ని కాదు అన్నాడట

ఇచ్చకాలవారు, బుచ్చకాలవారు పొట్టలకొరకు పొక్కులు గోకుతారు

ఇచ్చకాలకు ఉచ్చతాగితే, గత్తు కంపు కొట్టిందట

ఇచిత్రాల పెండ్లికొడుకి అక్షంతలు పెడితే నొసలు గులగుల అని నోట్లేసుకున్నడంట.

ఇగులుపండ్లవాడు ఇంటికిచేటు, పంగలబట్టె పందిరికిచేటు

ఇగురం తప్పిన పనికి ఊరటలేదు

ఇది ఇట్లా, మొగుడట్లా సేద్యగాడికి సంకటెట్లా

ఇత్యర్థుల ఇగురు, ఇతిభావల పులుసు

ఇత్తు యిసరి ఇరస అంబలి కాచి, ఇంటికి నలుగురిని పిలిచి ఇందు చేసినట్లు

ఇత్తడి పుత్తడికాదు, తొత్తు దొరసానికాదు

ఇతరులెరగకున్న ఈశ్వరుడెరుగడా

ఇడుపులకచ్చెకువిడెముపెడితే, గుడిసెలో కుట్టకు పెట్టినాడు

ఇడిసినగుడ్డ వీధికి పెద్ద

ఇట్లయితే వైద్యకట్నం, అట్లయితే వైతరణీగోదానం

ఇటువేస్తే హనుమంతుడు అటువేస్తే వీరభద్రుడు

ఇటుకులాడికి రవిక పెటితే, కంపకుపెట్టి చింపుకున్నదట

ఇటిటు రమ్మంటే ఇల్లంతా నాదే నన్నట్లు

ఇచ్చేవానికి పత్రము వద్దు, చచ్చేవానికి మందు వద్దు

ఇచ్చేవాణ్ణి చూస్తే, చచ్చేవాడైనా లేస్తాడు

ఇచ్చేవాడు తీసుకునేవాడికి లోకువ

ఇచ్చేటప్పుడు కాముని పండుగ, పుచ్చుకునేటప్పటు దీపావళి పండుగ

ఇచ్చేగొడ్డునే పితికేది

ఇచ్చెనా ఏనుగుపాడి

ఇచ్చుడువాడు కాడు, చచ్చుడువాడూ కాడూ, పూటపూటకీ వచ్చుడువాడు గాడు.

ఇచ్చిపుచ్చుకోనివాడు గిచ్చిగిచ్చి చంపె.

ఇనుమును జేరి అగ్గి ఇమిడిన చందమౌ

ఇనుముకు తగిలిన పీడ ఇంగలానికి తగిలింది

ఇనుము కరిగేచోట ఈగలకు ఏం పని

ఇనుము అడచేవానిని తగరమడవ మనుట

ఇనుపగుగ్గిళ్ళుకాని, మినుపగుగ్గిళ్ళుకావు

ఇనుపకుండ పగిలితే అతుకవచ్చునుగాని, మట్టికుండ పగిలితే అతుకలేదు

ఇద్దఱు పెద్దమనుషులు ఎదురుపడితే మూడుదారులు, ఒక పెద్దమనిషి ఇంకొక మూర్ఖుడు ఎదురుపడితే రెండుదార్లు, ఇద్దరూ మూర్ఖులైతే ఒకేదారి.

ఇద్దఱు పెండ్లాలమగడు, ఇఱుకునపడి చచ్చెనట

ఇద్దుం చల్లితే ముత్తుము పండినట్లు.

ఇద్దఱు దెబ్బలాడితే మూడవవాడికి లాభం

ఇద్దఱు కూడితే ఇంగలం లేకుండానే మంట మండుతుంది

ఇద్దఱు నొకచోట ఏకాంత మాడంగ వద్ద చేరేవాడు వట్టి విధవ

ఇద్దఱికి సివము వస్తే ఇల్లేమి కాను అంటే, తడికేసి గుసిపెట్టినాను దానికేమి పరవాలేదు అందట.

ఇదిగో పాము అంటే అదిగో పడగ అన్నట్లు

ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్లు

ఇదిగో పసుపు ఇదిగో ముసుగు

ఇదిగో నున్న అంటే ఇదిగో వెన్న అంటారు.

ఇలను నమ్మి చెడినవాడు కలికానికి కానరాడు

ఇఱికొమ్ము అంటే బఱ్ఱెకొమ్ము అన్నట్లు

ఇఱుకులో సరుకు మంత్రం

ఇఱుకులో సరుకు దించినట్లు

ఇరుసున కందెనపెట్టక పరమేశ్వరుడి బండి అయినా పారదు

ఇరుగూరి వ్యవసాయం, ఇద్దరు భార్యల సంసారం ఒకటే.

ఇరుగునుచూచి పొరుగు వాతపెట్టుకొన్నట్లు

ఇరుగుగుడ్డి, పొరుగుగుడ్డి ఇంటి ఇల్లాలుగుడ్డి

ఇరుగుకాదు, పొరుగుకాదు, పెరుగుపోసిన గురిగెకాదు

ఇరుగు ఇంగలం, పొరుగు మంగలం

ఇరుగింటమ్మ, పొరుగింటమ్మా మా ఇంటాయన గోడు చూడండమ్మా అన్నట్లు

ఇరిగింటమ్మ బక్షీలకు పొరిగింటమ్మ నెయ్యి గాసుకొన్నదట

ఇరాటపర్వం ఇంటాయనకొచ్చు, భాగోతం మా బావకొచ్చు ఆండ్ల దోనుడుగుఈండ్ల దోనుడుగు నాకింతొచ్చు.

ఇరకటు వల్ల ఇల్లు చెడె, వాయాపు నొప్పలవల్ల ఒళ్ళు చెడె

ఇయ్యగల ఇప్పించంగల అయ్యలకేగాక మూతిమీసం బన్యలకేలా

ఇమ్ముగ జదువనినోరు కుమ్మరి మనుద్రవ్వినట్టి గుంట.

ఇప్పుడు వచ్చినవానికేమో ఇరస, అప్పుడు వచ్చినవానికి అడ్డెడు

ఇప్ప పూలకు వాసన వెదుకవలెనా

ఇన్ని కంతులు కోశానుగాని, నాకంతి అంతనొప్పి మరేదీలేదు

ఇనుము విరిగితే అతకవచ్చును, మనసు విరిగితే అతుకలేము.

ఇల్లుఎక్కి కోక విప్పినట్టు

ఇల్లు ఎక్కి కొరవి తిప్పినట్టు

ఇల్లు ఉండగా ఇడుపున పెట్టుక తినవలెనా

ఇల్లు ఈడుమాను, పందిరి పట్టిమంచం

ఇల్లు ఈగలపెంట, దొడ్డి దోమల పెంట

ఇల్లు ఈగలపాలు, దొడ్డి దోమలపాలు

ఇల్లు ఇరకటం, ఆలి మరకటం

ఇల్లు ఇచ్చినవానికి మజ్జిగ పోసినవానికి మంచిలేదు

ఇల్లు ఇందువారం, పొయ్యి బుధవారం

ఇల్లిటపుటల్లుడు ఇల్లెలపాదికి మొగుడు

ఇల్లాలి శుచి ఇల్లు చూడగానేతెలుస్తుంది

ఇల్లాలు గుడ్డిదయితే, ఇంటి కుండలకు చేటు

ఇల్లాలా, ఇల్లాలా మగలెందరే అంటే తోలాటకాయతో తొంభైమంది అన్నదట

ఇల్లాముల్లకి ఇందునా రెండు, అందునా రెండు

ఇల్లలుకగానే పండు గౌతుందా

ఇల్లరికముకన్నా మూలరికం మేలు

ఇల్లనారాయణమ్మా అంటే వెళ్ళు గోవిందా అన్నట్టు

ఇల్లిటపుటల్లుడు ఇంటికిచేటు, కొమ్ములబట్టె కొట్టానికి చేటు

ఇలమంచి ఎరుగని తలమంచి గ్రామము

ఇల్లు విడిచిన తరువాత ఇల్లాలవుతుందా

ఇల్లులేనమ్మ హీనము చూడు మగడులేనమ్మ మానము చూడు

ఇల్లు మ్రింగే అత్తకు యుగంమ్రింగే కోడలు

ఇల్లు పీకి పందిరి వేసినట్లు

ఇల్లు తిరిగి రమ్మంటే, ఇలారం తిరిగి వచ్చినట్లు

ఇల్లు దాటిన ఆడుది లోకానికి లోకువ

ఇలుచూచి పిల్లి సమర్తాడిందట.

ఇల్లుచూచి, ఇల్లాలును చూడమన్నారు

ఇల్లు కాలుతుండగా వాసాలు దూసుకొన్నట్లు

ఇల్లు కాలుతుంటే బావి తవ్వించినట్టు

ఇల్లుకాలి యేడుస్తుంటే చుట్టకు నిప్పివ్వమన్నట్లు

ఇల్లు కాలిపోతుంది ఈర్రాజా, అంటే నాదేమిపోతుంది సరసరాజా అన్నాడట.

ఇల్లుకాలి ఒకడేడిస్తే ఇంగిలీకాలకు ఇంకో డేడ్చిందట.

ఇల్లుకాలి ఒకడేడ్చె, ఒళ్ళుకాలి ఒకడేడ్చె

ఇల్లు కాలింది జంగమయ్యా అంటే నా జోలె కప్పెర నా వద్దనే ఉన్నవిలే అన్నాడట

ఇల్లు కాలబెట్టి, జల్లెడతోనీళ్ళుపోసినట్లు

ఇల్లుకట్టిచూడు పెళ్ళిచేసిచూడు

ఇల్లు కట్టగనే ఎలుకల రావిడి

ఇల్లు ఏడ్చే అమావాస్య, ఇరుగుపొరుగు ఏడ్చే తద్దినం, ఊరుఏడ్చే పెండ్లి లేవు

ఇల్లు ఎక్కి గంతులేస్తూ చూసేవానిమీద తుపాకీ పేలుస్తానందట.

ఇసుంటా రమ్మంటే ఇల్లంతా అన్నట్లు

ఇష్టమైన వస్తువు ఇంగువతో సమానము

ఇష్టంలేని మొగుణ్ణిజూసి, కొనవేళ్ళతో మొత్తుకున్నట్లు

ఇష్టంలేని పెళ్ళాన్ని 'ఒసే' అన్నా తప్పే 'అమ్మా' అన్నా తప్పే

ఇష్టంతో ఇచ్చిందే ఈవి

ఇవ్వాళ గుఱ్ఱాన్ని ఎక్కడమెందుకు రేపు గాడిద నెక్కడమెందుకు

ఇవ్వాల అందల మెక్కడ మెందుకు, రేపు జోలె పట్టడమెందుకు

ఇవ్వని మొండికి విడువని చండి

ఇవతల చెఱ, అవతల సొర, నడుమ రాజ్యం

ఇలో నారాయణమ్మా ఇల్లెక్కడంటె గోవిందరాజుల గోడల్లో ఉంది అన్నట్లు

ఇల్లే ఇంకితేనేమి కొల్లేరు పొంగితేనేమి

ఇల్లే తీర్థం, వాకిలే వారణాసి, కడుపే కైలాసం

ఇల్లెక్కి కొరివి ద్రిప్పినట్లు

ఇల్లు వెళ్ళగొట్టగా ఇడుపుల శృంగారం, మొగుడు వెళ్లగొట్టగా మొత్తం శృంగారం

ఇల్లు విడిస్తే పిల్ల కురుస్తుంది.

ఇల్లువిడిచిపోరా నంబి అంటే నా మాన్యమెక్కడ? అన్నాడట

ఇల్లు విడ్చిన ఆడది చెట్టు ఈడ్చిన కోతి.

ఇహము పరము లేని మొగుడుంటేనేమి పోతేనేమి

ఇహం మన్ను, పరం పైడి

ఇహం పరం లేనమ్మా, ఇచ్చినచోటే ఉండమ్మా

ఇస్తే హిరణ్యదానం, ఇవ్వకపోతే కన్యాదానం

ఇస్తే వరం, పెడితే శాపం

ఇస్తేచెడేది లేదు చస్తే వచ్చేదిలేదు

ఇసుక బావి త్రవ్వ ఎవరి వశము

ఇసుకతో తాడు పేనినట్లు

ఇసుక తక్కెడ, పేడ తక్కెడ.

ఇంటివారు అన్నం పెట్టుదురు, ఇక ఇష్టం వచ్చిన గుడ్డ కట్టుకోవచ్చు

## ఈ

ఈగవ్రణం కోరు, నక్క పీనుగకోరు.

ఈగ పుండుమీద గంటు పెట్టునుగాని గట్టి ఒంటిపై వ్రాలలేదు

ఈగకు ఇలిలేదు, పాముకు బలిలేదు

ఈచేత చేసి ఆ చేత అనుభవించినట్టు.

ఈ కొట్టకూటికా ఈ ఘోషశాంతి

ఈ కీలు మళ్ళితేనే ఆ కీలు మళ్ళుతుంది

ఈ కష్టాలకన్నా మా అత్త పెట్టే కష్టాలే బాగున్నాయి అన్నదట

ఈతకంటే మించిన లోతు లేదు

ఈకలు లేవుగాని వింజమూరి పుంజే

ఈకలు తోకలు దులిపి, నూకలలో కలిపినట్లు

ఈకలుతీసిన కోడి ఈనలు తీసినమాల

ఈనగాచి నక్కల పాలు జేసెను.

ఈ కంటికి రెప్పదూరమా.

ఈ ఏటి పక్షులకుగా నిరుటి గూళ్ళలో వెదకినట్లు.

ఈ ఎల్ల ఎరుకులమ్మ ఏరూరికి చుట్టమా.

ఈ వేళ పనిని రేపటికి వాయిదావేయకు.

ఈ ఎద్దు ఆ ఎద్దు జోడు, ఈ చేను ఆ చేను బీడు.

ఈ ఊళ్ళో పెద్ద లెవరంటే తాళ్ళు, దాత లెవరంటే చాకళ్ళు.

ఈ ఊరికావూరెంత దూరమో ఆ ఊరికి ఈ ఊరూ అంతే.

ఈ ఇంట ఆచారమా, మా గ్రహచారమా.

ఈ అన్నది ఈ ఇంటలేదు. 'తే' అన్నది తరతరాలుగా వస్తున్నది.

ఈ అంబటికేనా ఇరవైనాలుగు నామాలు.

ఈదులకుపోయినవాడు, ఇల్లుకాలినవాడు, తాళ్ళకుపోయినవాడు తండ్రి చచ్చినా రాడు.

ఈదాడన్నను మదనుడు కోదాడనువాడు.

ఈదాడంటే కోదాడన్నట్లు.

ఈదబోతే తాగనీళ్ళే లేవు.

ఈతవచ్చినపుడు లోతనిపించునా.

ఈతనేర్చిన వానికే జలగండం.

ఈతనీళ్ళు పడితే, పాతజోళ్ళు వెళ్ళుతవి, ఇప్పనీళ్ళు పడితే, ఎప్పటి జోళ్ళయినా వెళ్ళుతువి.

ఈతచెట్టుకింద పాలు తాగినా కల్లే అంటారు.

ఈతచెట్టు ఇల్లుకాదు, తాటిచెట్టు తల్లికాదు.

ఈతగింజ ఇచ్చి, తాటిగింజ లాగినట్లు.

ఈతకుమించిన లోతులేదు, గోచికి మించిన దారిద్ర్యము లేదు.

ఈతకట్టెల నిప్ప ఇంటికిరాదు, ఈడిగవాని పెండ్లాము చేతికిరాదు.

ఈడ్పుకాళ్ళవానికి ఇద్దరుభార్యలు, ఒకతె ఈడవ, ఇంకొకతె ఏడువ.

ఈడ్పుకాళ్ళు, ఈడ్పుచేతులు ఇతడేనమ్మా ఇల్లిటపుటల్లుడు.

ఈడుచూచి పిల్లనియ్యి, పిడిచూచి కొడవలియ్యి.

ఈడిగవాని ఇంట్లో పాలుతాగినా కల్లే అంటారు.

ఈటెపోటు మానుతుందిగాని మాటపోటు మానదు.

ఈ జొన్నకూటికా ఈ స్తోత్రపాఠం

ఈచేత చేస్తారు ఆచేత అనుభవిస్తారు.

ఈగుడి నేను కట్టించలేదు, ఆ గుడి ఎవరు కట్టించారో ఎఱుగను అన్నాడట.

ఈగను కప్ప మ్రింగితే కప్పను పాము మ్రింగును.

ఈసు దెబ్బదీయను కనిపెట్టుకొనే ఉండును.

ఈ సంబరానికేనా ఇంత వగిరింపు.

ఈ సంబడానికేనా యింత ఆర్భాటం.

ఈవేళ చస్తే, రేపటికి రెండు.

ఈలోకములో ధర్మముంటే,పరలోకంలో బంధువవుతుంది.

ఈలగద్దమూకలో కోడిపిల్లలకు తలారి తనమా.

ఈల ఒకచోట, చాకిరేవు ఇంకొకచోట.

ఈవలిగట్టున ఉండే ఆవకు ఆవలి గట్టు పచ్చన.

ఈరుతీస్తే పేను రాదా.

ఈరక్క పెండ్లిలో, పేరక్క గర్భాదానం.

ఈ మొద్దు మొగానికా ఆ గరుడ సేవ.

ఈ మొగానికా సేరు పసుపు.

ఈ పొడుము పీల్చనీవే, నీ పాడె బిగిస్తానన్నాడట.

ఈపిలేని తావున పేలు వెతికినట్లు.

ఈ నెలలో వడ్డీలేదు, వచ్చేనెలలో అసలూ లేదు.

ఈనాడుఇంటిలో రేపు మట్టి

ఈనిన పులి పైన బడినట్లు.

ఈనిన పులికి ఆకలెక్కువ.

ఈనిన పిల్లికి ఇల్లూ వాకిలీ తెలియనంత ఆకలి.

ఈనగాచి నక్కలపాలు చేసినట్లు.

# ఉ

ఉండేదానికి స్థలమిస్తే, పండుకోను మంచం అడిగినట్లు.

ఉండే కర్మచాలక, ఉపాకర్మ ఇంకొకదానిని తెచ్చుకొన్నట్లు.

ఉండే ఒక బిడ్డా బసివి అయినట్లు.

ఉంగరాల చేతితో మొట్టితే నెప్పి ఉండదు.

ఉండూరు వాడికి కాటిభయం, పొరుగూరువాడికి నీటిభయం.

ఉండిచూడు ఊరు అందము, నానాటికి చూడు నా అందము.

ఉండి ఉండి ఉప్పరవానిని కట్టుకొంటే, తట్ట తట్టకు తలపోతలే.

ఉండి ఉండి ఉప్పరవానినిపోతే, చచ్చేదాక తట్టలమోతే.

ఉండి యియ్యనిలోభి, రండ కొంపలో శ్రార్ధమైననేమి, శుభమైననేమి.

ఉండలేకపోతే, బొండను వేయుమన్నట్లు.

ఉండమనలేక ఊదర, పొమ్మనలేక పొగబెట్టినట్లు.

ఉండేది గట్టి, పోయినది పొట్టు.

ఉండనిస్తే పండుతుంది, ఊడదీస్తే ఎండుతుంది.

ఉండ ఇల్లులేదు, పండ మంచము లేదు.

ఉంటే లిక్కి, పోతే కొడవలి.

ఉడముకు రెండు నాలికలు.

ఉంటే ఆమీరు సాహెబు, లేకుంటే ఫకీరుసాహెబు, చస్తేపీరుసాహెబు.

ఉంటే ఊరు, పోతే పాడు.

ఉంటే ఉగాది, లేకుంటే శివరాత్రి.

ఉడుమును చంక పెట్టుకొని ఊళ్ళో ప్రవేశించినట్టు.

ఉంచుకున్నవాడు మగడుకాడు, పెంచుకొన్నవాడు కొడుకుకాడు.

ఉంగరాలచేతితో మొట్టేవాడు చెబితేనే వింటారు.

ఉత్తర కుమార ప్రజ్ఞలు.

ఉంగరం చెడిపి బొంగరం, బొంగరం చెడిపి ఉంగరం చేసినట్లు.

ఉడత కేలరా ఊరిలో పెత్తనం.

ఉడతకు ఉడుత భక్తి.

ఉత్తచేతులు మూరవేసినట్టు.

ఉడకేసుకుని తిని, తడకేసుకుని పడుకొన్నట్టు.

ఉడకవే ఉడకవే ఓ ఉల్లిగడ్డా నీ వెంత ఉడికినా నీ కంపు పోదే.

ఉట్టిమీద వెన్న పెట్టుకుని ఊరంతా నేతికి దేవులాడినట్లు.

ఉత్తర చూచి యెత్తర గంప.

ఉట్టిమీద కూడు, ఊరిమీద నిద్ర.

ఉట్టిపై పెట్టమన్న జుట్టుపై పెట్టు.

ఉట్టికి నాలుగు చేరులు తెగినట్టు.

ఉద్యోగం పురుషలక్షణం, అది పోతే అవలక్షణం.

ఉట్టికి, చట్టికి రెంటికీ చెడ్డట్టు.

ఉట్టికి ఎగురలేనివాడు స్వర్గానికి ఎగురుతానన్నట్లు.

ఉన్నమాట చెప్పితే వూరు అచ్చిరాదు.

ఉత్తకుండ ఉట్టికెత్తి నేతికుండ నేలను బెట్టినట్లు.

ఉపాధ్యాయుడు యేమి చెప్తున్నాడు అంటే, అబద్ధాలు వ్రాసి దిద్దుకొంటున్నాడు అన్నాడట.

ఉచితానికి ఊళ్ళు, లెక్కకు కాసులు.

ఉగ్గుతో చేర్చిన గుణం నుగ్గులతో గాని పోదు.

ఉండ్రాళ్ళమీద భక్తా, విఘ్నేశ్వరుడిమీద భక్తా.

ఉభయభ్రష్టుత్వం, వుప్పరసన్యాసిత్వం.

ఉండ్రాళ్ళు పిండివంటాకాదు, ఊదర ధాన్యమూ కాదు.

ఉండ్రాళ్ళు ఒక పిండి వంటేనా, మేనత్తకొడుకూ ఒక మొగుడేనా.

ఉండే వెల్ల ఉండగా, ఉపాధ్యాయుల భార్యకు ఉప్పుడు బియ్యం.

ఉప్పుతిన్నవాడు నీళ్ళు తాగుతాడు.

ఉండేవి ఉలవవిత్తులైతే, వచ్చేవి పలవవిత్తులు.

ఉండేవాడు ఉలవ, వెళ్ళేవాడు నువ్వు.

ఉండేది గట్టి, పోయింది పొట్టు.

ఉసురువుంటే వుప్పు అమ్ముకుని బ్రతుకవచ్చును.

ఉండేది ఒక పిల్ల ఊరంతా మేనరికం.

ఉత్త పుణ్యానికి మొత్తుక సచ్చిందట.

ఉత్త చేతులతో మూరవేసినట్టు.

ఉత్తచెవికన్నా చెవ్వాకుచెవి మేలు.

ఉత్తదొడ్డుకు అరపులు మెండు.

ఉత్తకుండకు ఊపులెక్కువ.

ఉన్నవాడు ఊరికి పెద్ద చచ్చినవాడు కాటికి పెద్ద.

ఉడుములలో తల, పాములలో తోక.

ఉడుము పోతేపోయింది నా చేయి వస్తే చాలు.

ఉడుమునుచంకలో పెట్టుకుని ఊళ్ళో ప్రవేశించినట్టు.

ఉడుము కొవ్వి పోలేరమ్మను పట్టుకొన్నదట.

ఉడుత ఊపులకు ఏపులు ఊగునా.

ఉడుత ఊపులకు మాకులు ఊగునా.

ఉడుత ఊపులకు కాయలు రాలునా.

ఉడుకవే కూరా, ఉగాదిదాకా అంటే నాకేమి పనిలేదు ఏరువాకదాకా అన్నట్టు.

ఉడిగి ఉత్తరంచేరును.

ఉడికినా తంతా, ఉడకకపోయినా తంతా అన్నట్లు.

ఉడికిన మెతుకులు తిని, ఉబ్బరపోయినాడు అన్నట్లు.

ఉడికిన మెతుకులు తిని, ఊళ్ళో ఉండేవాణ్ణి నాకు ఎవరితో ఏమిపని ఉన్నది.

ఉడికించని అన్నం, వడుకని బట్ట.

ఉద్యోగం గట్టి పడుతుంది ఉన్న పుస్తె తేవే.

ఉద్ధరిణెడు నీళ్ళు, ఉంగరపు వ్రేలు దర్భ.

ఉద్ధరసొమ్ము నిద్దురచేటు.

ఉద్ధరసొమ్ము దుడ్డుకు పంచేరు.

ఉద్ధర అయితే నాకిద్దరు అన్నాడట.

ఉద్ధర అయితే ఊళ్ళు కొంటారు, నగదు అయితే నశ్యం గూడ గొనరు.

ఉద్ధతులమధ్య పేదల కుండతరమె.

ఉత్తరాయణం వచ్చింది, ఊరిపెట్టుకోమన్నట్లు.

ఉత్తరాన మబ్బు ఏలితే ఊరకే పోదు.

ఉత్తరలో చల్లిన పైరు, కత్తెరలో నరికిన కొయ్య.

ఉత్తరలో చల్లితే ఊల తగులును.

ఉత్తరలో ఊడ్చేకంటే, గట్లుమీద కూర్చొని ఏడ్చేదిమేలు.

ఉత్తరపువాకిలి యిల్లు ఊరకే ఇచ్చినా వద్దు.

ఉత్తర పదను ఉలవకు అదను.

ఉత్తర జూచి ఎత్తర గంప,విశాఖ జూచి విడువర కొంప.

ఉత్తర ఉరిమి తప్పినా, రాజు పాడితప్పినా చెదల పురుగుకు టెక్కలు వచ్చినా కష్టం

ఉత్తర ఉరిమినా, త్రాచు తరిమినా కురువకు- కరవక మానవు.

ఉత్తముల మహిమ నీరుకొలది తామర.

ఉత్తమమైన ఇల్లాలు ఊరేగి వెళితే, ఉత్తరేణి కాలి ఊళ్ళన్నీ కాలిపోయినవట.

ఉన్నమ్మ ఉన్నమ్మకే పెట్టె, లేనమ్మా ఉన్నమ్మకే పెట్టె.

ఉన్నమాట అంటే ఊరికి నాకు ఐరాదు.

ఉన్నమాట అంటే ఉలుకెక్కువ.

ఉన్నమాట అంటే ఉండూరు అచ్చిరాదు.

ఉన్ననాడు ఉగాదిపండుగ లేనినాడు కాముని పండుగ.

ఉన్నదీపోయె, ఉంచుకొన్నదీ పోయె.

ఉన్నదే మనిషికి పుష్టి, తిన్నదే పసరానికి పుష్టి.

ఉన్నదిపోదు,లేనిది రాదు.

ఉన్నదున్నట్లు చెప్పమంటే తిన్న దేమిచేసేన అన్నదట.

ఉన్న ఒక్కమెతుకుకాస్త గంజిలో పోయినట్లు.

ఉన్నది ఒక బిడ్డ, ఊరెల్లా మొగుళ్ళు.

ఉన్నది ఒక కూతురు, ఊరంతా అల్లుండ్లు.

ఉన్నది ఉలవకట్టె, పోయినది పాలికట్టె.

ఉన్నది ఉండగా, ఉయ్యూరుమీద మేడూరు వచ్చిపడ్డట్లు.

ఉన్నది అంతా ఉండగా, ఉపాధ్యాయులవారి భార్య సమర్తాడిందట.

ఉన్న ఊరు కన్నతల్లి వంటిది.

ఉన్న ఊరివాడికి వెలుతురు భయం, పొరుగూరి వాడికి నీడ భయం.

ఉన్నఊరిలో ముష్టి అయినా పుట్టదు.

ఉన్నఅమ్మ గాదె తీసేసరికి, లేని అమ్మప్రాణంలేచిపోయింది.

ఉద్యోగికి దూరభూమి లేదు.

ఉద్యోగికి ఒక ఊరనిలేదు, ముష్టివానికి ఒక ఇల్లనిలేదు.

ఉద్యోగం పురుషలక్షణం, గొడ్డలితేరా నిట్రాడు తెగనరుకుదాము.

ఉద్యోగం పురుషలక్షణం, అదిపోతే అవలక్షణం.

ఉప్పుతో తొమ్మిది, పప్పుతో పది.

ఉప్పుతిన్నవాడు నీరు త్రాగక తప్పదు.

ఉప్పుతిన్న ప్రాణ మూరుకోదు.

ఉప్పుతిన్న కోడె ఊరిపోయింది, పప్పుతిన్న కోడె పాలిపోయింది.

ఉప్పుతిని ఉపతాప మందనేల.

ఉప్పుకు నిప్పువలె.

ఉప్పు ఊరగాయకాదు.

ఉప్పురసన్యాసం ఉభయభ్రష్టత్వం.

ఉపాయవంతుడు ఊరికి ఉరవడి.

ఉపాయమెరుగని దాసరయ్యా, ఊళ్ళఉపాసం ఉండయ్య.

ఉపాయమున్నవాడు ఊరిమీద బ్రతుకుతాడు.

ఉపాయము చెప్పవయ్యా అంటే, ఉరిత్రాడు తెచ్చుకొమ్మన్నాడట.

ఉపాయము లేనివాణ్ణి ఊళ్ళోనుంచి వెళ్ళగొట్టమన్నారు.

ఉపాయం లేనివాడు ఉపవాసంతో చచ్చాడు.

ఉపనయనము నాటిమాట ఉన్నది సుమతీ.

ఉపకారానికి పోతే అపకారం వెంటవచ్చినట్లు.

ఉన్నశాంతం ఊడ్చకపోయిందిగాని, కోపమే లేదు.

ఉన్నవాడు ఖర్చుబెట్టకుంటే అంటారు, లేనివాడు ఖర్చుబెట్టితే అంటారు.

ఉన్నవాడు ఉన్నవాడికే పెట్టును, లేనివాడూ ఉన్నవాడికే పెట్టును.

ఉమ్మడిగొడ్డె పుచ్చి చస్తుంది.

ఉమ్మడిగా తిని, ఒంటరిగా బలవాలి.

ఉమ్మడికి బడుగు, సొంతానికి పిడుగు.

ఉభయభ్రష్టత్వం, ఉపరి సన్యాసం.

ఉభయపవిత్రాలు తిని, ఉద్ధరిణెడు నీళ్ళుతాగి 'ఉహూ' అంటావా ఉత్తమాశ్వమా.

ఉబ్బుమొగమువాడు ఊరు వెడదామంటే రెప్పలేనివాడు రేపువెడదామన్నాడు.

ఉబుస పోకకు పిండిబొమ్మను చేసి, పీట మీద కూర్చుండ బెడితే, ఆడ బిడ్డ తనాన అదరి అదరి పడిందట.

ఉపోద్ఘదుపపోద్ఘడు ఊరకుంటే, టెంకాయలవాడు పొర్లి పొర్లి ఏడ్చినాడంట.

ఉప్పువేసి పొత్తు కలిపినట్లు.

ఉప్పువాడు చెడె, పప్పువాడూ చెడె, తమలపాకులవాడు తమాము చెడె.

ఉప్పువాడు ఏడిశాడు పప్పువాడు ఏడిశాడు, బొండాపు కాయల వాడు పొర్లి పొర్లి ఏడిశాడు.

ఉప్పులేని పప్పు, ఊరగాయలేని సద్ది.

ఉప్పులేదు, కారమూలదు, అమ్మతోడు కమ్మగుంది.

ఉప్పుముల్లెను నీటిలో ముంచినట్లు.

ఉప్పు మిరపకాయ ఊరకేరాగా, ఆలినిగొట్ట చేతుల తీటనా.

ఉప్పు, పులుసు, కారము తినే శరీరానికి ఊపిరి ఉన్నంతవరకు ఉండనే వుంటుంది కామము.

ఉలిపీ, ఉలిపీ ఎక్కడ కెడుతున్నావంటే, ఉలవచేలో పరిగెడబోతున్నాను అన్నట్లు.

ఉలవ లెత్తమంటే ఊళ్ళడిగినట్లు.

ఉలవలు మూలజ్యేష్ఠలలో విత్తినట్లు.

ఉలవలు తిన్నమ్మకు ఉలుకు, సజ్జలు తిన్నమ్మకు సలుకు.

ఉలవలు తింటావా బసవన్నా అంటే ఊ అన్నట్లు.

ఉలవలచేను పెట్టిన మగ డూరకుండక, పత్తి చేనుపెట్టి ప్రాణం మీదికి తెచ్చినాడు.

ఉలవకాని పొలం ఊసర క్షేత్రం.

ఉర్సులకుపోతే కర్సులకు కావాలి.

ఉరుకుతొత్తుకు విటుడుండనేల.

ఉరుకు ఉరుకుమనే సవతేగాని, తోడు ఉరికే నా సవతే లేదు.

ఉరిసిన పుండుపై ఉప్పు చల్లినట్లు.

ఉరిసినచోట ఉడుకులు చల్లినట్లు.

ఉరిమి మొరుగుకుక్క యోగినే మెరుగురా.

ఉరిమిన మబ్బు తరిమిన పాము ఊరకేపోవు.

ఉరిమిన  మబ్బు కురవక మానదు.

ఉరికి ఉరికి ఊరిపిడుగు పోలిశెట్టి బుడ్డమీద పడ్డట్లు.

ఉరికి ఉరికి పసులుకాస్తే, ఎన్నాళ్ళు కాస్తావు.

ఉరక కరకుదనము చూపనోర్తురె తజ్ఞుల్.

ఉయ్యాలలో బిడ్డను పెట్టి ఊరంతా వెదికినట్లు.

ఉమ్మడిబేరం, ఉమ్మడి సేద్యం ఇద్దరికీ చేటు.

ఉవిదలబుద్ధి పెడతల నుండుగాదె.

ఉల్లి ముట్టనిదే వాసన రాదు.

ఉల్లి మల్లికాదు, కాకి కోకిలకాదు.

ఉల్లి మల్లి అవుతుందా, ఉంచుకున్నది పెళ్ళాము అవుతుందా.

ఉల్లిపూవు ఉల్లిపూవే, మల్లెపూవు మల్లెపూవే.

ఉల్లిపాయ పెట్టనికోమటి ఊరంతా ధారపోసినట్లు.

ఉల్లిపాయంత బలిజ ఉంటే, ఊరంతా చెడుస్తాడు.

ఉల్లి పదితల్లుల పెట్టు.

ఉల్లినినమ్మి, తల్లినినమ్మి  చెడ్డవాడు లేడు.

ఉల్లితోట బెరుగు మల్లెమొక్క కరణి.

ఉల్లితిన్న కోమటి ఊరకున్నట్లు.

ఉల్లి చేసిన మేలు తల్లి అయినా చేయదు.

ఉల్లిగడ్డంత కోడలువస్తే,వలికలో ఉన్న అత్త ఉలికి ఉలికి పడ్డదట.

ఉల్లికాడలు నిట్రాళ్ళగునా.

ఉల్లిఊరినా, మల్లెపూసినా మంచినేలలోనే.

ఉల్లి ఉంటే, మల్లిగూడా వంటలక్కే.

ఉలుకున్నమ్మకు అలుకెక్కువ, గూద ఉన్నమ్మకు బాధ ఎక్కువ.

ఉలిపికట్టె కేలరా ఊళ్ళో పెత్తనాలు.

ఉస్తికాయ ఈర నెంత, నంజ పెట్టనంత.

ఉసురుతప్పదు, ఉండేలుదెబ్బ తప్పదు.

ఉసురు ఉంటే, ఉప్పుకల్లు అమ్ముకొని బ్రతుకవచ్చు.

## ఊ

ఊరంతా ఒక త్రోవ, ఊడుదోకది ఇంకొకదోవ.

ఊరంతా ఒక త్రోవ, ఉలిపికట్టెది ఇంకొక త్రోవ.

ఊరంతా ఒకటైతే, చేనంతా ఒక మేర.

ఊడుగ విత్తనము వంటివాడు.

ఊరంతా ఊరిముఖం, దాసరి తాళ్ళముఖము.

ఊరంతా ఉల్లిపూస్తే, మాలపల్లి మల్లెపూసె.

ఊరంతా ఉల్లి, నీవెందుకే తల్లి.

ఊదకూడు ఎన్నాళ్ళు ఉద్యోగము యెన్నాళ్ళు.

ఊరంతా ఉత్తరం చూస్తే, దాసరి పుల్లయ్య దక్షిణం చూచెనట.

ఊబ నా మగడు ఉండీ ఒకటే లేకా ఒకటి.

ఊబ నామొగుడు,ఊళ్ళో ఉన్నా ఒకటే, దండులో ఉన్నా ఒకటే.

ఊపిరిపట్టితే బొజ్జనిండునా.

ఊరకుంటు అడవిలేడి.

ఊపిరి ఉంటే ఉప్పుకల్లు అమ్ముకొని బ్రతుకవచ్చు.

ఊదువేయనిదే పీరు లేవదు.

ఊదర ఒక ధాన్యమా ఉండ్రాళ్ళూ ఒక పిండివంటా.

ఊరి పిడుగు వచ్చి వీరిశెట్టిని కొట్టుకొని పోయినది.

ఊదర కూడెన్నాళ్ళూ, ఉద్యోగమెన్నాళ్ళు.

ఊడుపులు ఉద్దర కగునా.

ఊట వేసిన ముడి వాతవేసిన పసుపు.

ఊరి మీద నూరు పడ్డా, కరణము మీద కాసుపడదు.

ఊటగ తింటే బూకలవాడు, కొంచెం తింటే ఏతలవాడు.

ఊచుగల మగవాడు ఊరికిపోతే, పెసరచేపు అడ్డమాయె నట.

ఊగిఊగి ఉయ్యేల, మొదట ఉన్నచోటకే వస్తుంది.

ఊరక ఉండటం కంటే, ఊగులాడటం ఆరోగ్యం

ఊక ఊకే, నూక నూకే.

ఊ అంటే తప్పు, ఆ అంటే తప్పు, నారాయణ అంటే బూతు.

ఊరంతా నాన్నకు లోకువ- నాన్న అమ్మకు లోకువ.

ఊరకే చేసేవాడు ఊళ్లో ఉంటే, అప్పకు చేసేవాడు ఆరామడ నుండి వచ్చినాడట.

ఊరకే ఉండి నాచేతులేమిచేస్తవని దండం పెట్టినా.

ఊరకున్నవాడకి ఉల్లిమిరియం పెట్టినట్లు.

ఊరకున్నవాడికి ఊహలు లావు.

ఊరకున్నవాడికి ఊరేమి చేయలేదు.

ఊరకున్నవాడే ఉత్తమయోగి.

ఊరకున్నప్రాణానికి, ఉరిపోసుకున్నట్లు.

ఊరకున్న ప్రాణానికి ఉచ్చుత్రాళ్ళు తెచ్చుకొన్నట్లు.

ఊరకున్న దేవుడికి ఉపారాధన లెట్లు వస్తాయి.

ఊరకుండలేక ఒళ్ళు ఉమ్మెత్తాకుతో రుద్దుకొన్నట్లు.

ఊరకుండలేక ఉప్పరిని తగులుకుంటే, తట్టకొక తన్ను తగిలిస్తున్నాడు.

ఊరకుండడంకంటే ఊగులాడడం మేలు.

ఊరకరారు మహానుభావులు.

ఊరక 'మామ' అనక, 'పెళ్ళాంతండ్రీ' అన్నట్లు.

ఊరంతా వడ్లెండబెట్టుకొంటే, నక్క తోక ఎండబెట్టుకొన్నదట.

ఊరంతా నాన్నకు లోకువ, నాన్న అమ్మకు లోకువ.

ఊరంతా తిరిగి ఇంటి ముందుకు వచ్చి పెళ్ళాం బిడ్డలను తలచుకొని కాళ్ళు విరగబడినాడట.

ఊరంతా చుట్టాలు, ఉట్టికట్టుకొనుచోటులేదు.

ఊరినిండా అప్పులు, తలనిండా బొప్పులు.

ఊరిన పుండుమీద ఉప్పకారం చల్లినట్లు.

ఊరిదగ్గటి చేనుకు అందఋూ దొంగలే.

ఊరిజబ్బు చాకలి ఎఋగును, ఉద్యోగిజబ్బు బంట్రోతు ఎఋగును.

ఊరికొకవాన, ఊదర కింకొకవాన కురుస్తుందా.

ఊరికే వస్తే, మావాడు ఇంకొకడు ఉన్నాడు అన్నట్లు.

ఊరికే పెట్టే అమ్మను నీ మొగుడితో పెట్టమన్నట్లు.

ఊరికే ఉండక ఉల్లంకలు పెట్టి చెప్పదెబ్బలు సేవకులకు ఇప్పించారట.

ఊరికే ఉంటే ఊరా పేరా, కట్టదేరా కలిబెట్టుతాను అన్నాడట.

ఊరకుక్క సింగ మొక్కటి యగునా.

ఊరికివచ్చినమ్మ నీరుకురాదా.

ఊరికి పోయే వానికి లేక పోయినా బహిర్భూమికి పోయే వానికి భత్యం కట్టమన్నట్లు

ఊరికి ఉపకారంగా ఆలికి కోక కొనిపెడతాను,ఇంటింటికొక డబ్బివ్వండి అన్నట్లు

ఊరికి అమాసే లేదు అన్నట్లు.

ఊరికళ గోడలే తెలుపుతాయి.

ఊరికంతా ఒక బోగముదైతే, ఆబోగముది ఎవరివద్ద ఆడును.

ఊరించి ఊరించి ఉగాదినాడు బూరె ఇచ్చెనట.

ఊరపిచ్చుకమీద వాడి చంద్రాయుధమా.

ఊరపిచ్చుకమీద తాటికాయ పడినట్లు.

ఊరపిచ్చుకకుగుమ్మడికాయంత గూద.

ఊరి శనివచ్చి వీరిశెట్టిని కొట్టినదట.

ఊరివారి బిడ్డను రాజుగారు కొడితే, రాజుగారి బిడ్డను దేవుడు కొట్టును.

ఊరివారిబిడ్డను నగరివారు కొడితే, నగరివారి బిడ్డను నారాయణుడు కొడుతాడు

ఊరివారి పసుపు, ఊరివారి కుంకుమ ఎవరిదేమిపోయె.

ఊరివరకు వచ్చి ఊరిగమినిముందు పరుగెత్తినట్లు.

ఊరిలో కుంటి, అడవిలో లేడి.

ఊరిముందు ఉరుకులాట, మగనిమందు గంతులాట.

ఊరి ముందరి సేద్యం, మద్ది కాడి, బద్దెల పలుపు వుంటే, ఆరేండ్లు సేద్యం చేస్తానన్నదట ఎద్దు.

ఊరిముందరి చేనైనా, ఉలవ కట్టయినా, ఇంటి మనిషి అయినా, బద్దపలుగైనా, బట్టకలిమివాడైనా, మరోకొండ్ర దున్నుతాను అంటుదట ఎద్దు.

ఊరిముందర చేను, ఊరపిచ్చుకల పాలు.

ఊరిముందర చేను, ఊళ్ళో వియ్యము కొఱగావు.

ఊరిముందరికి వచ్చి నా పెళ్ళాం పిల్లా ఎట్లున్నారని అడిగినాడట.

ఊరిమీద ఊరుపడ్డా, కరణంమీద కాసుపడదు.

ఊరినిండా అప్పులు నోటినిండా పళ్ళు.

ఊళ్ళేలే కొడుకుకన్నా, ఉపాదానమెత్తే పెనిమిటి మేలు.

ఊళ్ళేలనివారు రాజ్యాలేలుతారా.

ఊళ్ళుచేసిన బాకీ, కూళ్ళు చేస్తే తీరుతుందా.

ఊళవేసిన మడిలో నీరు.

ఊరేలినా తా పండుటకు మూడుమూర తావే.

ఊరువిడిచి పొరుగూరికి పోయినా పూనిన కర్మపోదు.

ఊరువిడిచినా, ఉలవ అడుగు విడువరాదు.

ఊరులేక పొలిమేర ఉండునా.

ఊరుమాసినా పేరు మాయదు.

ఊరు పొమ్మంటున్నది, కాడు రమ్మంటున్నది.

ఊరు పుట్టినప్పటినుండి ఉగాదులెన్ని రాలేదు పోలేదు.

ఊరు పుట్టినప్పడే ఉగాది పుట్టినది.

ఊరు పండితే ఊకైనా దొరుకుతుంది.

ఊరున్నది,చిప్ప ఉన్నది, నాకేమన్నట్లు.

ఊరు దూరము, కాడు దగ్గర.

ఊరు తిరిగిరమ్మంటే, రోలు తిరిగి వచ్చినట్లు.

ఊరుకొమ్మని ఉరిపెట్టుకొన్నదట.

ఊరు ఉస్తికాయంత, సిద్ధాంతం తాటికాయంత.

ఊరుంటే మాలపల్లి ఉండదా.

ఊహలు ఊళ్ళేలుతుంటే,కర్మం కట్టెలు మోస్తున్నది.

ఊహ ఊళ్ళేలమంటే వ్రాత రాళ్ళు మోయమన్నది.

ఊసరక్షేత్రంలో పైరు, నీరులేని చెరువు క్రింద సేద్యము.

ఊసరక్షేత్రంలో దూసరితీగ.

ఊసరక్షేత్రంలో అలికితే ఉల్లికోపుల పంట.

ఊసరవిల్లివలె రంగులుమార్చేవాడు.

ఊళ్ళోవాళ్ళకు పనిచేసి ఒళ్ళంతా దుమ్ము చేసుకొన్నట్లు.

ఊళ్ళోవాళ్ళ ఉసురుబోసుకుని నూరేండ్లు బ్రతకమన్నట్లు.

ఊళ్లోముద్ద గుళ్ళోనిద్ర.

ఊళ్ళో పెళ్ళయితే కుక్కలకు హడావుడి.

ఊళ్ళో చుట్టరికము ఊరిముందరిచేనుపనికిరావు.

ఊళ్ళోకి రావద్దు రౌతా అంటే గుఱ్ఱాన్ని ఎక్కడ కట్టేసేది అన్నాడట.

ఊళ్ళోకి రాజుగారు వస్తున్నారంటే, పెండ్లాము వంక అనుమానంగా చూచినట్లు

ఊళ్లో పెండ్లయితే అంకుముండలకు రాగిసంకటి దిగదు.

ఊళ్ళో ఇల్లులేదు, పొలం చేను లేదు.

ఊళ్ళో ఉండేది ఉలవవిత్తయితే పైరావచ్చేది పలవవిత్తు.

ఊళ్ళో అధికారమైనా ఉండాల, ఊరంచు పొలమైనా ఉండాల.

## ఋ

ఋషిమూలం, నదీమూలం, స్త్రీ మూలం విచారించరాదు.

ఋణశేషం, వ్రణశేషం, శత్రుశేషం ఉంచరాదు.

ఋణము, రణము ఒకటే.

ఋణానుబంధ రూపేణా-పశుపత్ని సుతాలయ.

## ఎ

ఎండకు బెట్టిన టోపీ వడగండ్ల కాగునా.

ఎండకాచిననాడు ఏకులు వడికి, వానకురిసిననాడు పత్తి పట్టుకున్నట్లు.

ఎంతప్రొద్దు ఉండగా లేచినా, తుమ్మగుంట వద్దనే తెల్లవారినది.

ఎండ్రకాయ కొవ్వినా, యానాది కొవ్వినా కలుగులో ఉండరు.

ఎండ్రకాయ కొవ్వితే కలుగులో నిలువదు.

ఎంచివేస్తే ఆరి తరుగుతుందా.

ఎంచిన ఎరువేదిరా అంటే యజమాని పాదమే.

ఎంచబోతే మంచమంతా కంతలే.

ఎంచకురా పంచుకుంటావు.

ఎంత మంచి పంది అయినా అమేధ్యము తినకమానదు.

ఎంగిలిబూరెను కడిగినట్లు.

ఎంగిలితిండికి ఆపోశనం ఎత్తాలనా.

ఎంగిలిచేత కాకిని తోలనివాడు భిక్షం పెట్టునా.

ఎదుటిపొయ్యి మండితే తన పొయ్యిలో నీళ్ళు పోసుకొన్నట్టు.

ఎంగిలికి ఎగ్గులేదు తాగుబోతుకు సిగ్గులేదు.

ఎంగిలాకులు ఎత్తమంటే వచ్చినవాళ్ళను లెక్కబెట్టినాడట.

ఎంతచేసినా ఎడమచేతి కడియం కుదవే.

ఎద్దు దున్నగా పిఱుజు వెగిరించినది.

ఎంతచెట్టు కంత పాటు.

ఎంతచెట్టు కంత గాలి.

ఎంత కఱవు అయినా పులి పూరి మేస్తుందా.

ఎద్దుపుండు కాకికి ముద్దా.

ఎంత ఉప్పదింటే అంత దాహం.

ఎంత ఉన్నవాడైనా ఒకసారి ఒకే ముద్ద మింగగలడు.

ఎండ్లూ-మైనంపాడూ.

ఎద్దుయీనెనంటే కొట్టానకట్టమన్నట్టు.

ఎండుమామిడి టెంకలు ఒడిలో పెట్టుకొని, ఎవరితాడు తెంపవచ్చావోయి వీరన్నా న్నదట.

ఎండు పండు లేకుండా ఉంటుందా.

ఎండునేలమీద ఎండ్రకాయ కనపడితే వాన తప్పదు.

ఎద్దు యెండకులాగ, దున్నపోతు నీడకులాగ.

ఎండిన మోడుకు ఎట్టిని పూలు తగిలించినట్లు.

ఎండిన ఊళ్ళగోడు ఎవడికి కావాలి, వండిన ఊళ్ళకు అందఱూ ప్రభువులే.

ఎండితే తరుగుతుందని పచ్చిదే తినేవాడు.

ఎద్దును అడిగా గంత కట్టడము.

ఎండి ఏదుము పండేకంటే, మురిగి ముత్తుము పండేదిమేలు.

ఎండావానా వస్తే నక్కల పెళ్ళి.

ఎండావానా కలిసివస్తే కుక్కలకు, నక్కలకు పెండ్లి.

ఎద్దువలె తిని మొద్దువలె నిద్రపోయినట్టు.

ఎండా చింతా తీర్చుకుని ఎండ మధ్యాహ్నం వచ్చిందట.

ఎండకాలంలో ఏకులు వడికి, వానాకాలంలో వడ్లు దంచినట్లు.

ఎండ మిడిసికాసినా చీకట్లకు గుహలుండనే ఉండును.

ఎద్దేమి యెరుగురా అటుకులచవి, గాడ్దేమి యెరుగురా గంధపొడివాసన

ఎండమావులలో నీరు ఎందు కెక్కినట్లు.

ఎండబడితే ఉండ బడుతుంది, ఉండబడితే వండ బడుతుంది, వండబడితే తిండి పడుతుంది, తిండిబడితే పండపడుతుంది.

ఎండచే నీడ మెఱయును.

ఎన్నో రణాలు కోసినానుగాని నా రణమంతసేపు లేదన్నట్టు.

ఎండగాచినచోటే వెన్నెలగూడ కాసేది.

ఎంత సంపదో అంత ఆపద.

ఎంత వెలుగుకు అంత చీకటి.

ఎప్పటిమేలు అప్పటికే.

ఎంతవారికైన నింతియె బల్లాతి.

ఎంత వారలయినా కాంత దాసులే.

ఎంతవానికైనా వేపుడు మంగలమైనా ఎరువు కావాలి.

ఎరుక పిడికెడు ధనము.

ఎంత లావు మొగవాడైనా ఆడదానికి లోకువే.

ఎంతయ్యా ఇవ్వాళ బేరంలో లాభమంటే, ఎటిగినవాడు వెట్టివాడు రాలేదన్నాడట.

ఎరువుల సొమ్ములు బరువుకుచేటు, తియ్యాపెట్టా తీవుంచేయి, వాటిలో వొకటీ పోతే అప్పలచేటు.

ఎంత మంచి గొల్ల కయినా వేపకాయంత వెట్టి లేకపోలేదు.

ఎంత మంచి కత్తి అయినా, తన పిడిని గంటు చేయదు.

ఎంత ప్రాప్తో అంత ఫలము.

ఎంత పోట్లాడుకున్న కల్లు దుకాణం కాడ ఒకటే.

ఎర్రనుచూపి చేపను పట్టినట్టు.

ఎంత పొద్దుకాడ లేచినా, చింత గుంట పాలెం దగ్గతే తెల్లారుతుంది.

ఎంత పెరిగినా గొట్టెకు బెత్తెడే తోక.

ఎలుక యెంతయేడ్చినా పిల్లి తన పట్టు వదలదు.

ఎంత పండినా కూటికే, ఎంత ఉండినా కాటికే.

ఎంత నేర్చినా ఎంతజూచినా ఎంతవారలైనా కాంతదాసులే.

ఎలుకకు పిల్లి పొంచువేసినట్టు.

ఎంత దయో నరకడికి, చేతాండు వెతుకుతున్నాడు.

ఎంత దయోదాసులపై అన్నాడు.

ఎంత తొండమున్నా దోమ ఏనుగుకాదు.

ఎలుకకు పిల్లి సాక్షి.

ఎంత దరిగిన మిరియాలు జొన్నలు సరిపోవే.

ఎవ్వడూ లేకపోతే అక్క మొగుడే దిక్కు.

ఎలుకచావుకు పిల్లిమూర్ఛపోనా.

ఎక్కడ మేసినా మనయింట్లో పాలిస్తే చాలు.

ఎక్కడ నుంచి వస్తున్నావోయ్ నత్తాయనా అంటే రెడ్డోరి రింటినుండి నుంచో చోయ్ ననంగాయన అన్నాడట.

ఎలుకమీద కోపాన యింటికి చిచ్చుపెట్టుకొన్నట్టు.

ఎక్కడయినా బావ అనుగాని, వంగతోటలో బావ అనకు.

ఎక్కడ కొట్టినా కుక్క కాలు కుంటుతుంది.

ఎలుగుమంటికి తండశముతీసినట్టు.

ఎక్కడ కట్టితేనేమి మన మందలో ఈనితే సరి.

ఎక్కడ ఉన్నావే కంబళీ అంటే వేసినచోటనే గొంగళీ అన్నదట.

ఎక్కగా ఎక్కగా పొడవు.

ఎందులో పెట్టినా ఎడారే.

ఎందులో పుట్టిన పురుగు, అందులోనే చస్తుంది.

ఎందుకొచ్చినావే ఎల్లమ్మా అంటే అందుకు కాదులే అగ్గికొచ్చాను అన్నదట.

ఎవరి అబ్బసొమ్మురా యెక్కెక్కి యేడ్చేవు.

ఎందునైనా ముఖరాసి బాగుండాలన్నారు.

ఎందుకు పుట్టినావు వక్రమా అంటే సక్రమమైన వాళ్ళను వెక్కిరించను అన్నదట.

ఎందుకు పుట్టావు ఏకా అంటే ఎదుటివాళ్ళను ఎక్కిరించడానికి అందట.

ఎవరి నీళ్ళలో వారు మునగవలె.

ఎందుకు ఏడుస్తావురా పిల్లవాడా అంటే ఎల్లుండి మా అమ్మ కొడుతుంది అన్నాడట.

ఎందరో మహానుభావులు వారందరికీ వందనమన్నారు.

ఎవరిపయిగుడ్డ వారికి బరువే.

ఎంత స్వామి ప్రసాద మైతే మాత్రం ఇంతచేదా.

ఎగిరెగిరి దంచినా అంతేకూలి, ఎగరక దంచినా అంతే కూలి.

ఎగిరిన దూది గాలిలో ఎంతసేపో ఉండదు.

ఎగవేసేవాడి యిల్లెక్కడా అంటే ఊరికడపట అన్నట్లు.

ఎవరి ప్రాణము వారికి తీపి.

ఎగదీస్తే బ్రహ్మహత్య, దిగదీస్తే గోహత్య.

ఎగతాళి జేసేవారిముందు జారిపడినట్లు.

ఎగతాళి అంటే ఏడువవస్తాడు, కోడిగమంటేకొట్టవస్తాడు.

ఎవరివెర్రి వారికి ఆనందము.

ఎక్కువయిన సొమ్ము బ్రహ్మలకిత్తునా, బట్లకిత్తునా.

ఎక్కువ తెలివి ఏడ్పుల కారణం, తక్కువ తెలివి తన్నుల కారణం.

ఎక్కువగా తిన్నపొట్ట, ఏకుల పెట్టిన బుట్టి చిరుగవు.

ఎత్తుపడ్డ గొడ్డు పులికి జడుస్తున్నదా.

ఎక్కిరించబోయి వెలకిల్లా పడ్డట్లు.

ఎక్కినవానికి ఏనుగు లొజ్జు.

ఎక్కికాయపట్టిచూచి, దిగివచ్చి రాళ్ళు రువ్వినట్లు.

ఎక్కితే గుఱ్ఱపు రౌతు, దిగితే కాలిబంటు.

ఎక్కమంటేఎద్దుకు కోపం, దిగమంటే కుంటికి కోపం.

ఎక్కడి నీరు పల్లానికే చేరుతుంది.

ఎక్కడిదిరా ఈ పెత్తనం, అంటే మూలనుంటే నెత్తిన వేసుకున్నానన్నాడట.

ఎక్కడి దక్కడేఉంచి, ఎల్లమ్మ ఇల్లలికినట్లు.

ఎక్కడికి వెళ్ళినా తెడ్డు ఏగానే.

ఎన్ని బూతులయినా పిడికెడు కొర్రలు కావు.

ఎక్కడికి పోయినా, కర్మం ఎదురుగుండానే వస్తుంది.

ఎక్కడికిపోయినా, ఏలినాటి శని తప్పదు.

ఎక్కడికిపోతావు విధవమ్మా అంటే వెంటవస్తాను పదవమ్మా అన్నదట.

ఎత్తుక తిన్నవాణ్ణి పొత్తులో పెట్టుకుంటే, అంతా తీసి బొంతలో పెట్టుకున్నాడట.

ఎత్తుకున్న చంకనుండదు,దించిన దిగువ నుండదు.

ఎవరికి వారే యమునాతీరే.

ఎత్తివచ్చిన కాపురానికి ఏ కాలూనినా  ఒకటే.

ఎతలున్నమ్మకు కతలు కావు.

ఎవరివల్ల చెడ్డావోయ్ అంటే నోటి వల్ల చెడ్డానన్నట్లు.

ఎంగిలాకులు ఎత్తమంటే వచ్చినవాళ్ళను లెక్కబెట్టినాడట.

ఎతలకు ఏరుపడితే, నెత్తికుంపటి అయిందట.

ఎలుక నోట్లోంచి ఏనుగు దంతాలు రావు.

ఎడ్డెమంటే, తెడ్డెమన్నట్లు.

ఎంత పెద్ద గుమ్మడికాయ అయినా కత్తిపీటకు లోకువే.

ఎడమచేత్తో చేసింది కుడిచేత్తో అనుభవించవలె.

ఎడపిల్ల ఏరాలితో సమానం.

ఎవరివీపు వారికిగపడనట్లు.

ఎడదిడ్డమంటే, పెడదిడ్డమన్నట్లు.

ఎముక లేని నాలుక ఏమయినా పలుకుతుంది.

ఎల్లపాములు తలెత్తితే ఏలికపాము తలెత్తినట్లు.

ఎట్లావచ్చిందో అట్లే పోతుంది, తేలికగా వచ్చింది తేలికగానే పోతుంది.

ఎట్లా చిగురుబోణికైనా, వేపకాయంత వెఱ్ఱుంటుంది.

ఎటిగి ఎటిగి చేసినపాపం ఏడ్చి ఏడ్చి పోగొట్టుకోవాలి.

ఎవరు తవ్వుకున్న గోతిలోవారే పడుతారు.

ఎలుకతోలు ఎంత తోమినా నలుపే.

ఎచ్చులకు యామారంపోతే తన్ని తలగుడ్డ పెరుక్కున్నారట.

ఎన్నడూ కానని మొగానికి ఇప్పపూత బెల్లమంట.

ఎంచివేస్తే ఆరి తరుగునా.

ఎద్దయినా ఏడాదికి నేర్చును, మొద్దు ముప్పైఏళ్ళకయనా నేర్వదు.

ఎవడి నోటికంపు వాడికి తెలియదు.

ఎచ్చులకు వేటపాలెం పోతే, తన్ని తలగుడ్డ తీసుకున్నారట.

ఎండగాచిన చోటే వెన్నెలగూడా కాసేది.

ఎచ్చులకు ఏలేశ్వరం పోతే, పక్కతోలు కుక్క లెత్తుకుపోయినవి.

ఎచ్చులకు ఏటపోతును కోస్తే ఒళ్ళంతా బొచ్చు అయింది.

ఎగతాళికి ధరలేదు, కథకు మోకాళ్ళులేవు.

ఎచ్చడి ఎగబలికితే, కల్లు గుగ్గిళ్ళు కలబలికినవి.

ఎవరిజానతో వారు ఎనిమిది జానలే.

ఎగ్గును అనక వినక కనక కవి కావ్యమును వ్రాయలేడు.

ఎడ్డెమంటేతెడ్డె మన్నట్లు.

ఎగువా దాసంగం దిగువా దాసంగం.

ఎద్దుతో వ్యవసాయం ఆలితో సంసారం.

ఎదురుగుండా అద్దముంటే ఎక్కిరించుకో బుద్ధవుతుంది.

ఎగురబోయి బోర్లపడి, ఊరు అచ్చివచ్చిందికాదు అన్నాడట.

ఎద్దు పొడుస్తుందని తన్నే గుఱ్ఱం చాటు చేరినట్లు.

ఎగిరే గద్దే గంత మోసేది.

ఎరవుల సొమ్ములు బరువుల చేటు, తియ్యను పెట్టను తీపుల చేటు, దానిలో ఒకటిపోతే అప్పులచేటు.

ఎరువు ఉంటే, వెట్టివాడూ సేద్యగాడే.

ఎరువుల కంచమని, ఏదో పెట్టుక తిన్నట్లు.

ఎముకలేని నాలుక ఎట్లాతిప్పినా తిరుగుతుంది.

ఎముక కొఱికేకుక్క ఇనుము కొఱుకునా.

ఎప్పడూ యోచిస్తుండేవాడు అభాగ్యుడు, ఎన్నడూ యోచించనివాడు అవివేకి.

ఎప్పడుబెట్టే నాలుగుబెట్టి కొఱ్ఱలచేట బయటపెట్టు అన్నాడట.

ఎప్పడు ఎరగనోడు ఏతాము తొక్కితే ఏటా ఆరుబారల అప్ప.

ఎన్ని సూదులైనా ఒక గడ్డపార కాదు.

ఎన్ని విద్యలైనా కులవిద్యకుసాటిరావు.

ఎన్నిబూతులైనా పిడికెడు కొఱ్ఱలతో సరికావు.

ఎన్ని పుటాలువేసినా పుట్టుబుద్ధి పోదు.

ఎన్ని పుటాలేసినా ఇత్తడి ఇత్తడే , పుత్తడిపుత్తడే.

ఎన్నడూ నా మగడు 'ఎల్లీ ఎల్లీ' అనలేదుగాని, ఇల్లుకాలిన్నాడు ఎల్లీ ఎల్లీఅన్నాడు.

ఎన్నడూ దొరకనమ్మకు ఏగాని దొరికితే ఏడు ముళ్లు వేసిందట

ఎన్నడూ ఎఱుగనివాన్ని ఎద్దులబేరానికంపితే, ఎఱ్ఱెద్దుకు ఎనబై, నల్లెద్దుకు నలబై అన్నాడట.

ఎలుక ఎట్లో పోతేనేమి పులి బోనున పడితేనేమి.

ఎలుక ఎప్పడూ తనదిక్కుకే తవ్వుకుంటుంది.

ఎలమఱ్ఱుకు ఎద్దు నివ్వరాదు, పామఱ్ఱుకు పడుచునివ్వరాదు.

ఎఱ్ఱనేలపంట ఒకనాటి వంట.

ఎఱ్ఱ వేసి చేపను పట్టినట్లు.

ఎఱ్ఱని ఆకాశానికి బఱ్ఱున వానలు.

ఎఱుక పిడికెడు ధనము.

ఎఱుక తేలిన ఏడు ఘడియల వాన.

ఎరువూ వెంపలిచేస్తే ఎదిగిందే పైరు.

ఎరువు స్థిరంకాదు, బరువు తేలికకాదు.

ఎరువు సతముకాదు, వాగు జోడూకాదు.

ఎరువు వేయగానే క్షేత్రం ఫలించునా.

ఎరువులేని సేద్యం, కరువుదేవతకు వాద్యం.

ఎరువులేని పొలము, వేగంలేని ఏరు.

ఎరువులేని పైరు, పరువులేనిరైతు.

ఎరువు పెట్టిన పొలము ఏలుబడి అయిన కోడలు.

ఎరువును అమ్మి, బొంతను పొయ్యిలో పెట్టుకొన్నట్లు.

ఎవరి ఇంటి దోసెకైనా తూట్లే.

ఎవడు తవ్వుకున్న గోతిలో వాడే పడతాడు.

ఎవడి జందెం వాడికి ముప్పు.

ఎల్లిసెట్టి లెక్కఏకలెక్క

ఎల్లిమీద పుల్లి, పుల్లిమీద మల్లి.

ఎల్లిని మల్లిచేయు మల్లిని ఎల్లిచేయు.

ఎల్లినదానికి ఏగాని, తార్చినదానికి టంకం.

ఎల్లవారమ్మల బ్రతుకు తెల్లవారితే తెలుస్తుంది.

ఎలలయ్యకెడ్లులేవు, మల్లయ్యకు బండిలేదు, తెల్లవార్లు బాడుగే.

ఎల్లయ్యకు ఎడ్లులేవు, మల్లయ్యకు మనుష్యులు లేరు.

ఎల్లమ్మ బ్రతుకు తెల్లవారితే తెలుస్తుంది.

ఎల్లమ్మ పెళ్ళిలో పుల్లమ్మ శోభనం.

ఎలుగొడ్డుకు రోమాలేవి సెప్పాలేవి.

ఎలుక సంసారం చూచి పిల్లి మూర్ఛబోయిందట.

ఎసటిలో మెతుకులన్నీ పట్టి చూడాలనా.

ఎవరేలితే నేమి వడ్లు దంచక బియ్యం రావు.

ఎవరు ఏమిచేసినా ఇంటికి ఆలి అవుతుందా దొంతికి కడవ అవుతుందా.

ఎవరు ఇచ్చింది ఈమాన్యం అంటే, నేనే ఇచ్చుకున్నాను అన్నాడట.

ఎవరిబిడ్డ వారికి ముద్దు.

ఎవరి పాపాన వాళ్ళు పోతారు.

ఎవరికో బుట్టిన బిడ్డను తన బిడ్డను ఎగిరెగిరి ముద్దుబెట్టుకొన్నట్లు.

ఎవరిపిచ్చి వారికి ఆనందం.

ఎవరికి పెట్టావే దండము? అంటే, మీలో బుద్ధిహీనుడికి అన్నదట ఒకసాని.

ఎవరి కంతి కోస్తే వారికి నొప్పి.

ఎవరి ఏడుపు వాళ్ళకేఎదురు తగులుతుంది.

ఎదుటివారి సొమ్ము ఎల్లవారికి తీపు.

ఎదుట లేకుంటే, ఎదలో ఉండదు.

ఎదుట బ్రాహ్మడు లేకపోతే వెయ్యి యజ్ఞాలు చేయవచ్చు.

ఎదుట అన్నదిమాట, ఎదాన పెట్టినది వాత.

ఎదిగినదానిని వెంటేసుకుని తిరిగినట్లు.

ఎదగొడ్డుకు బెదురుండదు.

ఎదలో కత్తెర నాలుకలో బెల్లం.

ఎత్తెత్తి పోసినా ఇత్తడి బంగారమగునె.

ఎత్తెత్తి అడుగువేస్తే పుల్లాకుమీద పడిందట.

ఎత్తువారిచేతిబిడ్డ.

ఎత్తుమరిగినబిడ్డ, వెలుగుదాటే గొడ్డు ఏమిచేసినా మానవు.

ఎత్తుబారం మొత్తుకోళ్ళూ.

ఎత్తుబారపు పెండ్లికి ఏకాలు పెట్టినా ఒకటే.

ఎత్తుబారంసంజచీకటి.

ఎత్తుబడిన గొడ్డు, పులికి జడుస్తుందా.

ఎత్తుకొని తిన్న బోలె ఎదురుగా వస్తే, చంకనున్న బోలె సలాం చేసిందట.

ఎత్తుకున్న బిడ్డ మొత్తుకున్నాదిగదు.

ఎద్దు కెగవేయు, బట్టెకు సగవేయ.

ఎద్దుకు తూలాలని ఉంది, గంతకు పడాలనీ ఉంది.

ఎద్దుకుచొప్పవేసి ఆవునుపాలీయమన్నట్లు.

ఎద్దుకు కొబ్బరికాయ ఇస్తే ఏం చేస్తుంది.

ఎద్దుకు ఎనబోతుకు లంకె వేసినట్లు.

ఎద్దుకాలిలో ముల్లంత లేకపోయినా, ఏడూళ్ళ పెత్తనానికి తక్కువలేదు.

ఎద్దు ఓగలేదు, పై బాగలేదు.

ఎద్దు ఏమెఱుగురా అటుకులరుచి, గాడిదేమెఱుగునా గంధపుపొడి వాసన.

ఎద్దు ఎక్కినవాడే లింగడు, గద్దె నెక్కినవాడే రంగడు.

ఎద్దు ఎక్కిన తీరుకాదు, సద్ది తిన్న నోరుకాదు.

ఎద్దు ఎండకులాగ, ఎనుబోతు నీడకులాగ.

ఎద్దు ఉన్నవాడికి బుద్ధి ఉండదు, బుద్ధున్న వాడికి ఎద్దుండదు.

ఎద్దు ఈనిందంటే గాట కట్టివేయమన్నట్లు.

ఎద్దు అడుగులో ఏడు చావిడములుంటే పట్టుకోబోతే పది పాటిపోయే.

ఎద్దు అడుగులో ఏడుగింజలుపడితే పైరు పంట పలుచన.

ఎద్దు అంత కుప్పయితే ఏడుపుట్ల చోళ్ళు.

ఎదురుపెట్టి చదరంగ మాడినట్లు.

ఎదురుపెట్టి కుదురుకొట్టించుకున్నట్లు.

ఎదురుపడినవాడే నా మొగుడన్నట్లు.

ఎదురు తిరిగిన కుక్క ఏదుపంది ఒకటి.

ఎదురు తిరిగిన కుక్కను ఏదీ కరవలేదు.

ఎద్దుల వెంబడే తాళ్ళు.

ఎద్దు ఱొమ్ములో ముల్లుకట్ట పొడిచినట్లు.

ఎద్దుమోసినంత,గోనె పట్టినంత.

ఎద్దు మంచిదయితే వేరూరికి పోతుందా.

ఎద్దు బీడయితే చేను బీద.

ఎద్దుబలం ఏదు బలం.

ఎద్దుపుండు కాకికి రుచి.

ఎద్దున్నవాడి వ్యవసాయంచూడు, మంది ఉన్నవాడిమారుబలం చూడు.

ఎద్దునోటికి చొప్ప అందించినట్లు.

ఎద్దును ముద్దు పెట్టుకోబోతే ఎడమకాలితో తన్నింది.

ఎద్దును చూస్తే ముద్దు వస్తుంది. ఈడ్పు చూస్తే ఏడ్పువస్తుంది.

ఎద్దును కొద్దిలో కొనరాదు, బట్టను భారీలో కొనరాదు.

ఎద్దు తంతుందని గాడిదకాళ్ళు పట్టుకున్నట్లు.

ఎద్దు చేను మేసిపోతే,గాడిదకు చెవులు కోసినట్లు.

ఎద్దు చచ్చినా వాత బాగా పడింది.

ఎద్దుగా ఏడాది బ్రతికేకంటే, ఆబోతుగా ఆరునెలలే చాలు.

ఆబోతుపై అంకె వేసినట్లు.

ఎద్దుకొద్దీసేద్యం సద్దికొద్ది పయనం.

ఎద్దుకేమి తెలుసు, అటుకుల చవి.

ఎన్నడులేని కల్మిగల్గినా వెన్నునకద్దమడుగు, కొనవేళ్ళకు ముచ్చెలు దొడుగు.

ఎన్నడుగానని మొగానికి ఇప్పపూత బెల్లమంట.

ఎనుముకు మేతవేసి ఆవును పితికినట్లు.

ఎనుము ముసలి ఏనాది ముసలి లేవు.

ఎనుము గొప్పదయినా ఏనుగు బోలునా.

ఎనుబోతుతో ఎద్దును ఏరుకొట్టినట్లు.

ఎనుబోతు మీద వాన కురిసినట్లు.

ఎనుబోతు బలిసి ఏనుగువలెనున్న భ్రమరంబులకు మదప్రాప్తిలేదు.

ఎనుబోతు పేదల యశముగోరు.

ఎనిసినతెడ్డు చవులే మెరుంగు.

ఎద్దో అంటే గిద్దెడు పాలు అన్నట్లు.

ఎద్దుతిని మ్రెద్దువలె నిద్రపోయినట్లు..

ఎద్దయినా ఏడాదికి నేర్చును,మొద్దుముప్పై ఏళ్ళకయినా నేర్వడు.

ఎద్దువలె కుక్కను పెంచి, రెడ్డి తానే మొరిగినాడట.

ఎద్దువలె ఉన్నావే, తేలుమంత్రం తెలియదా.

ఎద్దులెప్పటివేగాని గోనెలు మాత్రం కొత్తవి.

ఎద్దులుచెయ్యను, గుబ్బాలు మొయ్యను.

ఎద్దులు కాసినందుకు ముద్దలుమింగినందుకు సరిపోయిందిపో అన్నాడట.

ఎద్దులా కష్టపడినా ఎంగిలి గంజే గతి.

## ఏ

ఏకుదారము, ఏగాని పుస్తె.

ఏకుతో తాకితో, మేకుతో మోదుతారు.

ఏకాలుజారినా మోపుకే మోసము.

ఏ కాలుజారినా పిల్లకే మోసం.

ఏకాల వచ్చి మేకాల తేలినట్లు.

ఏకానికి బెల్లం ఏకానికి ఉప్పు అని అడిగినాడట ఒక శిష్యుడు.

ఏ గాలికి ఆ చాప యెత్తినట్టు.

ఏకాదశి మరణమని, ఈతకొయ్యలలో పడతానా.

ఏకాదశినాడు పేలపిండి తినకపోతే రాకాసులై పుడుతారు.

ఏటి దరిమానికియెప్పుడుచలనము.

ఏకాదశినాడు తల అంటుకుంటావేమి అంటే, అది నిత్యవ్రతము, నేడే ఆరంభించాను అన్నాడట, మర్నాడు తల ఎందుకు అంటుకోలేదంటే నిన్నటితో వ్రతము సమాప్తి అయినది అన్నాడట.

ఏకాదశి ఇంటికి శివరాత్రి పోయినట్లు.

ఏకాదశా బ్రాహ్మడా అంటే ఆపదలు కాపురాలు చేస్తాయా అన్నాడట.

ఏకట్టున నిప్పంటే ఆ కట్టేకాలును.

ఏటియీతకు లంకమేతకూ సరి.

ఏకదంతుండిచ్చు నీకింతబొచ్చు.

ఏకచక్రంబుగా ఏలినరాజైనా, కడకేడుజేనల కాటికే.

ఏఎండకు ఆ గొడుగు పట్టినట్లు.

ఏటి ఒడ్డు చేను.

ఏ ఊరు ఏతామా అంటే దువ్వూరే దూలామా అన్నదట.

ఏ ఆకు రాలినా ఈతాకు రాలదు.

ఏట్లో పడ్డవానికి యెన్నూ యెన్నికలు.

ఏ అన్నమైతే ఏం వరి అన్నమే ఒడ్డించ మన్నాడట.

ఏటి అవుతలి మిరియాలు మా తాటికాయ అంతేసి అంటే మా ఇడుమాకులే పట్టలేదన్నదట.

ఏటి ఇవతల ఇచ్చే కన్న ఏట్లో పడేస్తే నయం.

ఏట్లో వంకాయలు కాస్తవా అంటే కాస్తవి అన్నట్టు.

ఏ జన్మమున పాత్రమెరిగి దానంబీక పూజించమరని వేల్పునాడుకోనేల.

ఏ చెట్టూ లేనిచోట వెంపలి చెట్టు మహావృక్షము.

ఏ చంకనాకినా ఏమిలేదుగాని, ఏకుచంకనాకితే ఏగాని ఉంది.

ఏ గ్రహముపట్టినా ఆగ్రహము పట్టరాదు.

ఏదుకు పెడతలబుద్ధి.

ఏగూటి పక్షి ఆ గూటికే చేరును.

ఏగూటి చిలుకకు ఆ గూటి పలుకు.

ఏ గుఱ్ఱానికి తోక ఉంటే, ఆ గుఱ్ఱమే ఊపుకొంటుంది.

ఏనుగుకు కాలవిరగడమూ, దోమకు రెక్కవిరగడమూ సమము.

ఏ గుంటలోనీరు ఆ గుంటలోనే ఇంకుతుంది.

ఏగిలి దున్నితే వెట్టిమాలకైనా పండుతుంది.

ఏగిలిచేస్తే ఏలనివానికైనా పండుతుంది.

ఏమీ లేనమ్మకు యేడ్పుల శృంగారము, కలిగినమ్మకు కడుపుల శృంగారము.

ఏగాలికి ఆచాప ఎత్తినట్లు.

ఏగాలి కాఊగు ఊగినట్లు.

ఏగాని ముండకు డబ్బున్నర క్షవరం.

ఏమిాలేని ఆకులుయెగసిపడితే, అన్నీ వున్న ఆకులు అణిగి వుండినవి.

ఏకైకరథులు ప్రత్యేకపు పాలెగాండ్రు.

ఏకులు వడికినట్టూ కాదు, మొగుడిదగ్గఱ తొంగున్నట్టూకాదు.

ఏకులులేని రాటము మొగుడులేని పోరాటము.

ఏకులు పెడితే బుట్టలు చిరుగునా.

ఏకులవంటి మెతుకులు చేసుకొని, ఎనుము పెరుగు పోసుకుని, యమరాలిని గనుక తింటున్నానుగాని, దగ్గరికిరాకండి పిల్లల్లారా దడుసుకునేరు అన్నదట. ఏట్లో వేసినా ఎంచి వేయవలెను.

ఏరు నిద్రపోయినట్టు.

ఏట్లో పారేనీరు ఎవరు తాగితే ఏమి.

ఏట్లో పడ్డవానికి ఎన్నోఎన్నికలు.

ఏట్లో కలిపిన చింతపండువలె.

ఏరు మూరెడు తీస్తే కయ్య బారెడు తీస్తుంది.

ఏటుకు ఏటు, మాటకు మాట.

ఏటివరద, నోటి దురద.

ఏటివంక లెవరుతీరుస్తారు కుక్కతోక ఎవరు చక్కజేస్తారు.

ఏలేవానికి యెద్దుపోతేనేమి, కాచేవాని కన్నుపోతేనేమి.

ఏటిమీద దేవరకు కూటిమీదే చింత.

ఏటిమంటికి బీటమన్ను తోడయినట్టు.

ఏతి అంటే ప్రేతి అంటాడు.

ఏటిదరి మ్రానుకు ఎప్పుడూ గండమే.

ఏటిగట్టున,కూటిగట్టున ఓపిక పట్టలేరు.

ఏటికి లాగితే కోటికీ, కోటికి లాగితే ఏటికి అన్నట్లు.

ఏదుకు పెడతల బుద్ధి.

ఏటికిబోయి జారిపడి, ఊరు అచ్చిరాలేదన్నట్లు.

ఏటికి ఎన్ని నీళ్ళు వచ్చినా, కుక్కకు గతుకునీళ్ళే.

ఏటికి ఎదురీదినట్లు.

ఏనుగ మింగిన వెలగ పండు వత్తు.

ఏటికాల్వజూడ ఎక్కి తగ్గెడిరీతి.

ఏటికి ఎప్పుడుపోయినావు  ఇసుక తెచ్చావు అంటే, ఆడవారు తలిస్తే అదెంతసేపు అన్నదట, మగవారు తలిస్తే ఇదెంతసేపు అని, నాలుగు బాదినాడ.

ఏటికాడ నక్కకు పాటిరేవేమి తెలుసు.

ఏనుగుమీద పోయేవాణ్ణి సున్నము అడిగినట్టు.

ఏటి ఒడ్డుచేను, ఏరు పొంగితే నిలుస్తుందా.

ఏటి ఈతకు బీటిమేతకుసరి.

ఏడుస్తున్నావెందుకు బ్రాహ్మడాంటే ఒకనాడు నామొగనవ్వి చచ్చిందాఅన్నాడట.

ఏడుస్తున్నవాణ్ణి దాని(వ)మ్మకాయలు కావాల అంటే దాని కాయలే నాకు కావాలి అన్నాడట.

ఏడుస్తావు ఏమి ఎలుకా అంటే నా బాధ నీకే మెఱుక అన్నదట.

ఏనుగులు తినేవాడికి పీనుగలు పిండివంట వత్తు.

ఏడుసార్లు పాసిన చేలో వండిన కంకితో ఏడుగుర్ని చంపొచ్చు.

ఏడు మెతుకులు తింటే ఏనుగంత సత్తువ.

ఏడుమాసికల చీర, ఎదరు బాసింగాల రవిక, జరుగుతూ జటరుగుతూ నేను సారె కట్టుక వచ్చినాను.

ఏడుమారినా, ఈడుముదిరినా ఏమీ మారదు ఈ లోకంలో.

ఏ పుట్టలో ఏ పాము ఉన్నదో తెలియదు.

ఏడుమాటలు మాట్లాడినా, ఏడు అడుగులువేసినా గుణం తెలుస్తుంది.

ఏడమనువులు పెళ్ళైనా ఏకులరాట్నం తప్పలేదు.

ఏడుపులో ఏడుపు, ఎడమచేయి చూపెట్టు అన్నట్టు.

ఏడుపుపడింటి కనర్థం

ఏమి అప్పాజీ అంటే కాలం కొద్దీ రాయజీ అన్నాడట.

ఏడునెలలకు ఎందుకు నడకలు అన్నట్లు.

ఏడుగురిని మారిస్తే పెద్ద గౌడసాని.

ఏడు కాన్పులమ్మకు మూడుకాన్పులమ్మ ముక్క నేర్పినట్లు.

ఏరుకొని తినే పక్షి ముక్కున ముల్లు విరిగినట్టు.

ఏడుకాండ్ల ఎద్దుల నిలేశనోయ్ మాలపోతాయి.

ఏడు కరువులు వస్తున్నాయిరా అంటే, తొలికరవులోనే పోతే, మిగత ఆరు ఏం చేస్తాయి అన్నాడట.

ఏడు ఎండల విత్తనాలు ఎంత వరపుకైనా ఆగుతాయి.

ఏడాటం మొగుడికి ఎత్తుబారం పెండ్లాము.

ఏడ్చినా ఆమేగా బిడ్డని కనాలి.

ఏడవ గలిగితే ఏడ్చిన కొద్దీ వ్యవసాయం.

ఏనుగ నెక్కినవాడు దిడ్డికంత దూరగలడా.

ఏనుగంత తండ్రిఉండేకంటే, ఏకంత తల్లిఉండేది మేలు.

ఏదారి అంటే గోదారి అన్నట్టు.

ఏనాడులేదు ఎట్టిగడ్డచారు.

ఏ దేవుడు వరమిచ్చినా, పెనిమిటి లేనిదే పిల్లలు పుట్టరు.

ఏదుకు పెడతల బుద్ధి.

ఏడుస్తూ ఏరువాక సాగితే కాడిమోకులు దొంగలెత్తుకొని పోయారట.

ఏదుందిన్నా ఏకాదశి పందుందిన్నా పరగడుపు.

ఏదీ కానివేళ గేదె ఈనినట్లు.

ఏదిపట్టినా దయ్యము పట్టినట్లు.

ఏమీలేని విస్తరి ఎగిరెగిరి పడితే, అన్నీ వున్న విస్తరి అణిగిమణిగి ఉంటుంది.

ఏదారి అంటే, గోదారి అన్నట్లు.

ఏతాము నేలకు వంగడం లోతునీళ్ళు తేనేగదా.

ఏతాము పాటకు ఎదురు పాటలేదు.

ఏ ఆకు రాలినా ఈతాకు రాలదు.

ఏతాము ఎంతవంగినా తిరిగి లేచేదానికే కదా.

ఏ తానులో పీలిక ఆ తానుకు చెందినట్లు.

ఏడ్చేదాని మొగుడువస్తే, నా మొగుడూ వస్తాడు.

ఏనుగు మీద ఎండవేసినట్లు.

ఏడ్చేదాని మొగుడు వస్తే, ఏకు వడికేదాని మొగుడూ వస్తాడు.

ఏడ్చేదాని బిడ్డకు అరటిపండ్లు చూపినట్లు.

ఏడ్చేదాని ఎడమచేతికిందా, కుట్టేవాని కుడిచేతికిందా కూర్చోరాదు.

ఏ రోటి దగ్గర ఆ పాట పాడాలి.

ఏడ్చి మొహం కడుగుకొన్నట్లు.

ఏడ్చి తద్దినం పెట్టించుకొన్నట్లు.

ఏడ్చి వెంకటస్వామి అనిపించుకొన్నట్లు.

ఏడుపు- ఏడింటి కనర్థం.

ఏడూళ్ళూ తిరిగినా, ఎట్టికత్త్రిదాన్ని కొనమన్నారు.

ఏడుస్తూ ఏరువాక సాగిస్తే, కాడిమోకు దొంగలు దోచుకుపోయారట.

ఏనుగుపడియున్న ఎత్తునామశకంబు.

ఏరూరి న్యాయస్థుడికన్న- ఉండూరి గుండగొయ్య మేలు.

ఏనుగునెక్కి రంకుకుపోయినట్లు.

ఏనుగునుతెచ్చి, ఏకులబుట్టలో ఉంచి అది తన నెత్తినబెట్టి తన్ను ఎత్తుకోమన్నట్లు

ఏటు వచ్చినా ఎద్దడి నీరే-మొగుడు వచ్చినా మొండి మెడే.

ఏనుగునుచూచి కుక్కలు మొరిగినట్టు.

ఏనుగును ఎక్కినవాడు కుక్క కూతకు జడియడు.

ఏనుగును యిచ్చి అంకుశం దాచినట్లు.

ఏనుగునయినా ఎంటితో కట్టవచ్చు.

ఏనుగు దాహానికి చూరునీళ్ళా.

ఏనుగుదొండము, యావబట్టిన ముండ ఊరుకోవు.

ఏనుగు తన నెత్తిన తానే మన్ను పోసుకున్నట్లు.

ఏనుగుకు సిళ్ళు చూపినట్లు.

ఏనుగుకు కాలు విరగడం, దోమకు రెక్కవిరగడం సమము.

ఏనుగుకు ఒకసీమ, గుఱ్ఱానికి ఒక వూరు, బట్టెకొక బానిస.

ఏనుగుకు ఎలక్కాయలు లొటలొట.

ఏనుగుబళ్ళు ఏనుగుకు బరువు, చీమ ఒళ్ళు చీమకు బరువు.

ఏనుగు ఎత్తుబడితే, దోమ దొరికించుకొన్నదట

ఏనుగు ఎత్తుబడ్డా గుఱ్ఱమంత ఎత్తు.

ఏనుగు ఎత్తుపడితే ఏనుగే లేవాలి కాని, ఎవరు లేవదీయగలరు.

ఏపాటు తప్పినా సాపాటు తప్పదు.

ఏపట్లా చావకపోతే బాపట్లకు పంపండి.

ఏనుగులు మ్రింగిన ఎల్లమ్మకు పీనుగులు పిప్పళ్ళు.

ఏనుగులు ఏట గ్రుంకితే పాటిరేవు అడుగవచ్చిందట నక్క.

ఏనుగులు ఏట గొట్టుకొని పోతుంటే, పిల్లి పాటిరేవడిగిందట.

ఏనుగులుఎగిరిపోతూంటే, దోమ లొకలెక్కా.

ఏనుగుల పోట్లాటకు ఏట్రింత రాయబారము.

ఏనుగులను అప్పగా యిస్తున్నారంటే, రెండు తోలుకొని వచ్చి కట్టివేయమన్నాడట.

ఏనుగు రొంపిలో కూరుకుపోతే, కాకికిగూడ లోకువే.

ఏనుగుమోత, ఏనుగు మేత.

ఏనుగుమీద పొయ్యేవానిని సున్నమడిగినట్లు.

ఏనుగుమీద దోమ వాలినట్లు.

ఏనుగుమీద ఎండకాచినట్లు.

ఏనుగు మింగిన వెలగపండువలె.

ఏనుగు మదిస్తే నెత్తిన మన్ను పోసుకుంటుంది.

ఏనుగు బ్రతికినా వెయ్యి, చచ్చినా వెయ్యి.

ఏనుగు పోయేదారి ఎఱుగడు కాని, దోమలు పోయే దారిలో తొంగున్నాడు.

ఏనుగు పోతూనే ఉంటుంది, కుక్కలు మొరుగుతూనే ఉంటవి.

ఏనుగు పడుకొన్నా గుఱ్ఱమంత ఎత్తు.

ఏమిపోలి సెట్టి అంటే ఎప్పటి మొత్తుకోళ్ళే అన్నాడట.

ఏమిరా వెట్టిమొగమా అంటే, ఏమి చిన్నాయనా అన్నాడంట.

ఏమి పెట్టుక తిన్నావంటే, ఆకలెట్టుక తిన్నానందట.

ఏమిటి కేమీలేదు, మూడింటి కెసరు.

ఏమి చేస్తున్నావురా, అంటే ఒలుకపోసి ఎత్తుకుంటున్నాను అన్నట్లు.

ఏమిచేసి బ్రతుకుదునమ్మా అంటే, నోరుచేసుకు బ్రతుకుబిడ్డా అన్నదట.

ఏమి ఎరుగనమ్మా ఎసర్లు లావమ్మా.

ఏమి అప్పాజీ అంటే కాలం కొద్ది రాయజీ అన్నట్లు.

ఏమయ్యా మావారు బాగున్నారా అంటే అమ్మా, బాగానే ఉన్నారు, విత్తనాలు, వడ్లు తింటున్నారు. దాపుడు బట్టలు కడుతున్నారు అన్నాడట.

ఏమండీ కరణంగారూ గోతిలో పడ్డారే అంటే కాదు, మషాకత్తు చేస్తున్నాను అన్నట్లు

ఏబ్రాసి పెళ్ళికెడుతూ ఉంటే, ఏకులరాట్నం ఎదురయిందట.

ఏబ్రాసికి పనిఎక్కువ, లోభికి ఖర్చెక్కువ.

ఏబ్రాసికి పని ఎక్కువ, దేబిరాసికి తిండి ఎక్కువ.

ఏ పూజ తప్పినా పొట్ట పూజ తప్పదు.

ఏ పుట్టలో ఏ పామో, ఏగుళ్ళో ఏ మాహాత్మ్యమో.

ఏపులేని తీగ వెట్టితీగలు బెట్టు.

ఏమే వాడి దగ్గర పండుకొన్నావంటే, అంత పెద్దమనిషి చేయిపట్టుకుంటే కాదనేదెట్లా అన్నదట.

ఏమే గురుగాక అంటే ఎవరికేమి స్థిరమే బద్దాకా అన్నదట.

ఏమిలేనివాడికి ఏతులు లావు, స్వాములవారికి జడలులావు.

ఏమి లేనమ్మకు ఏతులు లావు, ఉన్నమ్మకు ఆశలు లావు.

ఏమీ లేనమ్మకు ఏడ్పులు శృంగారం.

ఏమీదొరకనమ్మకు ఏగాని దొరికితే, ఎందులో బెడుదునే ఎంకటమ్మా అన్నదట.

ఏమీ లేదంటగాని ఎల్లుండి పెండ్లంట.

ఏమీ తోచనమ్మ తోడికోడలి పుట్టింటికి వెళ్లిందట.

ఏమీ తోచకపోతే ఎక్కిరించాడట.

ఏమీ ఎఱుగని పిల్ల, మామను మఱిగిందట.

ఏమీ ఎఱుగని ఎల్లిపాయె, దొంతులేస్తే దొల్లిపోయె.

ఏమీ ఎఱుగనివాడు ఏకాసి నాడు చస్తే అన్నీతెలిసి నోడు అమావాస్యనాడు చచ్చినాడట

ఏమి సొచ్చాలు అని వెక్కిరిస్తే, దొందూ దొందే అన్నాడట ఇంకోకాయన.

ఏమిరా కోటా అంటే ఎప్పటిదే ఆట అన్నాడట.

ఏఱుదాటే వరకు ఎంగన్న, ఏఱుదాటినాక సింగన్న.

ఏఱుదాటి తెప్ప తగులబెట్టినట్లు.

ఏఱు నిండిపారినా పాత్రకు తగురీతి నీరు వచ్చు.

ఏఱు ఏడామడ వుండగానే చీర విప్పి చంకబెట్టుకొన్నదట.

ఏఱు ఎన్నివంకలు పోయినా సముద్రములోనే పడుతుంది.

ఏఱు ఎంత పారినా కుక్కకు గతుకునీళ్ళే.

ఏఱు అయినా మూడు నేరాలులే కాస్తుంది.

ఏ రేవుకు వెళ్ళినా ముళ్ళపరిగే దొరికింది.

ఏరు వస్తే వాన వెలుస్తుంది.

ఏరూరి వ్యవసాయం ఉండూరి వైద్యం.

ఏరుకొని తినే పక్షికి, ముక్కున ముల్లు విరిగినట్టు.

ఏరుకు తినేవాడి వెంబడి గీరుక తినేవాడు పడ్డాడట.

ఏరికోరి వ్యవసాయం చేస్తే, కాడిమేడి దొంగలెత్తుకపోయినట్లు.

ఏరాలి కేడూ, నాకు మూడా.

ఏరితే మరిగండ్లు ఎందులోలేవు.

ఏ రాయి అయితేనేమి పండ్లూడగొట్టుకొనడానికి.

ఏరాజ్యానికి ఏ రాజో అన్నట్లు.

ఏయెద్దు దాటినా, ఆవు మన గాట యీనితే చాలు.

ఏయెండ కాగొడుగుపట్టినట్లు.

ఏయువాడుండ అమ్మేమిసేయు.

ఏ యీకలపక్షి ఆ గుంపులోనే చేరుతుంది.

ఏమోయీ నారాయణా విధవగమనా అంటే, అది చిన్ననాటి సంగతి ఊరుకోమన్నాడట.

ఏవన్నె సులోచనం పెట్టుకొంటే ఆవన్నె కనుపించేది.

ఏవాడ చిలుక ఆవాడ పలుకు పలుకుతుంది.

ఏళ్ళు ఎగసన, బుద్ధి దిగసన.

ఏలేవానికి ఎద్దు పోతేనేమి, కాచేవానికి కన్ను పోతేనేమి.

ఏలేటి పురుషునికి ఏడ్గురు భార్యలు.

ఏలుమీద గోరు మెలిచింది, ఏంజేతు మొగుడా అన్నదట.

ఏలికపాము అన్నదట విషపురుగులం మాజోలికివస్తే కరిచి చంపమా అని.

ఏలాపు వెట్టిపట్టినా, అంకమ్మ సివమెత్తినా అడ్డు ఉండదు.

ఏలడానికి ఊళ్ళు లేకపోవు కాని, ఎత్తుక తినడానికి ఊళ్ళులేవా.

ఏఱువచ్చినా ఎద్దది నీరే, మొగుడు వచ్చినా మొండిమేడే.

ఏఱు మూరెడు తీస్తే, కొలను బారెడు తీస్తుంది.

ఏఱు ముందా, ఏఱువాకా పున్నమి ముందా.

ఏఱు ముందా ఏకాదశి ముందా.

ఏఱు పోయిందే పోక, ఏలిక చెప్పిందే తీర్పు.

## ఐ

ఐశ్వర్యానికి అంతంలేదు, దారిద్ర్యానికి మొదలూ లేదు.

ఐశ్వర్యదేవత హలంలోనే ఉంది.

ఐసా పయిసా.

ఐదో ఏట అప్పంబొట్లు అడ్డగోడ పట్టుకొని అబ్బా అంటే అరుచోద్య పోయినారట.

ఐకమత్యమే మహాబలం.

ఐదుశిఖలకంటే మూడుకొప్పులు చేరితేనే మొదటికి మోసం.

ఐతే ఆసురాలు- కాకుంటే దాసురాలు.

## ఒ

ఒక ఊరి రాజు ఇంకొక ఊరికి రైతు.

ఒక ఊరి కాపు ఇంకొక ఊరి మాల.

ఒక ఈగ బండి చక్రం మీద వాలి "నేనెంతదుమ్ము రేగగొట్టుచున్నానబ్బా" అని ఉప్పొంగి పోయినదట.

ఒక ఇంచుక ముల్లయినను బాదతలముననున్న నడువనగునే.

ఒంటేలికిపోయి ఇంతసేపేమిరా అంటే, రెండేళ్ళకు వచ్చింది అన్నాడు.

ఒక కంచాన తిని ఒక మంచాన పడుకునేవారు.

ఒంటిచేతిదాహం, ఒకనాలి పొందు తనివితీరవు.

ఒంటికిలేని వ్యాధిపాటు, ఒరగబెట్టుకున్నట్టు.

ఒంటికి ఓర్వలేనమ్మ, రెంటికి ఓర్చునా.

ఒకటే దెబ్బ రెండు ముక్కలు.

ఒంటి కంటే జంట మేలు.

ఒంటి ఎద్దు సేద్యం- ఒరు కాలినొప్పి.

ఒంటి ఎద్దు దాసుడా వలపల ఉంటావా, దాపల ఉంటవా అన్నట్లు.

ఒకనాటి భాగవతముతో మూతిమీసాలన్నీ తెగకాలినవి.

ఒంటరివాని పాటు ఇంటికి రాదు.

ఒకనాటి భోగం, ఆరునెలల రోగం.

ఒక ఊరికి వెయ్యి దోవలు.

ఒకనాటి పెళ్ళికి, ముఖమంతా కాటుక.

ఒకనాటి అదను, ఏడాది బ్రతుకు.

ఒకదొడ్డి గొడ్లు పొడుచుకోవా.

ఒక్కొక్కరాయి తీస్తూ వుంటే కొండయినా తరుగుతుంది.

ఒక తీగ లాగితే పొదంతా కదిలినట్లు.

ఒకడు పినతల్లికి తప్పినవాడు, ఇంకొకడు తల్లికి తప్పినవాడు.

ఒకడు తిమి, ఇంకొకడు తిమింగలము.

ఒంటికి లేని వ్యాధి కొని తెచ్చుకొన్నట్టు.

ఒకడు ఇల్వలుడు, ఇంకొకడు వాతాపి.

ఒకడు అహిరావణుడు, ఇంకొకడు మహిరావణుడు.

ఒకడు అగ్గిరాముడు, ఇంకొకడు మైరావణుడు.

ఒకడిపాటు, పదిమంది సాపాటు.

ఒకడిని చూస్తే పెట్టబుద్ధి, ఇంకొకడిని చూస్తే మొట్టబుద్ధి.

ఒకటొకటిగా నూరా, ఒకటేమారు నూరా.

ఒకనాడు విందు ఒకనాడు మందు.

ఒకటే దెబ్బతో రెండు కాయలు కొట్టినట్లు.

ఒకటి తరక, ఇంకొకటి తాలు.

ఒకచేతి వ్రేళ్ళే ఒకటిగా లేవు.

ఒకచేత పసుపు, ఒక చేత ముసుగు.

ఒక చెయ్యి తట్టితే చప్పడవునా.

ఒరగబెట్టి తాగేది చెరిచెరా కంచరవాడు.

ఒక చెంప కొడితే పాలు, ఇంకొక చెంప కొడతే తేనె.

ఒక చంట పాలు, ఒక చంట నెత్తురు.

ఒక కొడుకు కొడుకుకాదు, ఒకచెట్టు తోపూకాదు

ఒక కలగనగానే తెల్లవారుతుందా.

ఒక కన్ను కన్నూకాదు, ఒక కొడుకు కొడుకూ కాదు.

ఒక కంటిలోసున్నం, ఇంకొక కంటిలో వెన్న.

ఒట్టి గొడ్డుకు అరుపులెక్కువ.

ఒక ఒరలో రెండు కత్తులిముడునా.

ఒకలింగడు పోయినా పోయినట్లు, బాగా నమిలి మ్రింగమన్నాడట.

ఒకరేం పెట్ట మనమే తిన వండుకుందేదాకా ఉండవే మనసా.

ఒకరు ఏటికి తీస్తే, ఇంకొకరు కాటికి తీసినట్లు.

ఒకరిని కోస్తే పాలు, ఇంకొకరిని కోస్తే నెత్తురు వస్తుందా.

ఒకరిద్దరిని చంపితేగాని వైద్యుడుగాడు.

ఒకరిదైతే ఓపినంత, తనదైతే తగరమంత.

ఒకరితో ఊరు పావనం, ఒకరితో గౌరి పావనం.

ఒకరికి ఇగురుకూర ఇష్టం, ఒకరికి పులుసుకూర ఇష్టం.

ఒకరి కలిమికి ఏడిస్తే ఒక కన్ను పోయింది, తన లేమికి ఏడిస్తే రెండో కన్ను పోయింది.

ఒకరి కలిమి ఇంకొకరి ఏడుపుకు కారణం.

ఒకరి అమృతం ఇంకొకరికి హాలాహలం.

ఒకరాజుకు ముగ్గురు సేవకులు- ఒకడు పిలిస్తే పలుకనివాడు, ఇంకొకడు స్తంభం చాటు గాడు, మరొకడు అదే పోతగాడు.

ఒకపూట తిన్నమ్మ ఓర్చుకుని ఉంటే, ముప్పూట తిన్నమ్మ మూర్ఛబోయిందట.

ఒక పుట్టలో పెడితో వెయ్యిపుట్టల్లో ఎల్లకొచ్చేవాడు.

ఒక పాముచేత రెండుసార్లు కఱపించుకుంటామా.

ఒకని సంపాదన పదిమంది పాలు.

ఒకనికి ఇగురుకూర ఇష్టం, ఇంకొకనికి పులుసుకూర ఇష్టం.

ఒకని ఆలి ఒకని కన్నతల్లి.

ఒకనాడు ధారణ, ఒకనాడుపారణ.

ఒకనాటి సుఖం ఒక ఏటి కష్టం.

ఒకనాటి సుఖం ఆరునెలల కష్టం.

ఒకనాటి వేషానికి మూతి మీసాలు గొరిగించుకొన్నట్లు.

ఒడుపు చేత కడుపు చేసుకొనట్లు.

ఒడిలో బెట్టుదునా, దడిలో బెట్టుదునా అన్నట్లు.

ఒట్టుపోయి గట్టెక్కె తానుపోయి చెట్టెక్కె.

ఒజ్జలే కంకులతో కాలం గడుపుతూంటే,శిష్యులకు ఊచబియ్యమా.

ఒజ్జల పుచ్చకాయవలె.

ఒగిచేవారే కాని, ఓదార్చేవారుండరు.

ఒక్కొక్కరాయి తీస్తూంటే, కొండయినా తరుగుతుంది.

ఒక్కొక్క చినుకే వాన అవుతుంది.

ఒక్కరున్న దేవులాట,ఇద్దరున్న తన్నులాట.

ఒక బిడ్డ పుట్టిన తర్వాత వడ్డెనాగుగూడ ఒల్లడు.

ఒక్క దెబ్బకు రెండు పిట్టలు.

ఒక్కడే కొడుకని వరికూడు పెడితే, మీట్రిచ్చి మిండగాడయినాడట.

ఒక్కడంటూ చెప్పనా, ఓరుగంటి సింగనా.

ఒక్కగ్రుడ్డు మురిగిపోగానే పొదుగు గుడ్లన్నీ పాడగునా.

ఒకే మద్దెలను చెరి ఒక ప్రక్క- వాయించుకున్నట్లు.

ఒకే మద్దెను చెరికాసేపు వాయించుకొన్నట్లు.

ఒక చెట్టుకాయలే ఒక్కలా ఉండవు.

ఒకే తొడిమకు రెండు కాయలు.

ఒకే చెప్పలజోడు అందఱికీ సరిపోతుందా.

ఒకే కోకిల వసంతాన్ని కొనిరాదు.

ఒకూరికి వేయిదోవలు.

ఒక వ్యక్తి క్రీనీడే ఒక సంస్థ.

ఒళ్ళు వంగనివారికి ఊరు అచ్చి రాదు.

ఒళ్ళు వంగనివాడు దొంగలతో కలిసినాడట.

ఒళ్ళు వంగనమ్మ కాలిమెట్టెలకు కందిపోయిందట.

ఒళ్ళు బలసిన గంగానమ్మ పేడ కుడుము లడిగిందట.

ఒళ్ళు ఎఱుగని శివము, మనసెఱుగని కల్ల ఉందా.

ఒళ్ళారితే లేడివలె.

ఒళ్ళంతా తడిసినా వెనుక ఓపలేనివారికైనా చలిలేదు.

ఒల్లీ ఒల్లని చుట్టం వచ్చాడు, ఉడుకే ఉలవపప్పా ఉగాది దాకా.

ఒల్లీ ఒల్లనమ్మ తలంబ్రాలు పోసినట్లు.

ఒల్లనివానికి పెరుగులో రాయి.

ఒల్లని మగనికి తలంబ్రాలు పోసినట్లు.

ఒరపు కోరుస్తారుగాని తడుపుకోర్వరు.

ఒరగబెట్టి తాగేది చెఱిచెరా కంచరవాడు.

ఒత్తు వాములు కోరును, పలుచన పాతర కోరును.

ఒత్తు పొత్తును చెఱచును.

ఒత్తి పలకవే వసనాభిపిల్లీ అంటే, మ్ర్యావ్,మ్ర్యావ్ అన్నదట.

ఒత్తాసి పలికిన నోరు ఎత్తుక తినవలసిందే.

ఒడ్డెక్కి మోచేయి చూసినట్లు.

ఒడ్డున నిలబడే సముద్రాన్ని పొగడాల.

## ఓ

ఓపని వానికి వద్దన్నవారే తల్లిదండ్రులు.

ఓపనివాడు కోరనిదీ, ఓల్లనివాడు ఆడనిదీ లేదు.

ఓనమాలే బుక్కులు ఒకటిరెండే లెక్కలు.

ఓకారము లేనివాడు వడ్లు గుణించినట్టు.

ఓనమాలు చదివేవారేకాని, ఆనవాలు చూపించలేరు.

ఓదెకట్టె దొంగ పరిగ ఏరేవానిని బెదిరించి నట్లు.

ఓదార్చేకొద్ది ఏడ్చే బిడ్డ వంటివి కష్టాలు.

ఓపనివారికి వద్దన్నవారే తల్లితండ్రులు.

ఓడుఓడు అంటే కంచమంతా ఓడన్నట్లు.

ఓడిన గుఱ్ఱం జీనుపై సొడ్డుబెట్టిందట.

ఓర్చలేనమ్మ ఒడిన నిప్పలు కట్టుకుంటే వడీ దడీ కూడా కాలినది.

ఓడలు బండ్లవ వచ్చు బండ్లు ఓడలవచ్చు.

ఓడను విడిచి వరద ఊరికివచ్చునా.

ఓడ విడిచి వదరు పట్టినట్లు.

ఓలి తక్కువ అని గుడ్డిదాన్ని పెండ్లాడితే నెలకు మూడు ఆవాలు.

ఓడ ఎక్కేదాక ఓడమల్లయ్య, ఓడదిగ్గానే బోడిమల్లయ్య.

ఓటితెప్పను నమ్ముకొని ఏట్లో దిగినట్లు.

ఓటికుండలోన ఉండునా నీరంబు.

ఓహెూ కనుక్కోలేక పోతిరిగదా అన్నట్టు.

ఓటికుండలోన వఱడు పలికితే వచ్చిందే వాన.

ఓటికుండలో నీరు పోసినట్లు.

ఓగును ఓగే మెచ్చును అజ్ఞానిని అజ్ఞానే మెచ్చును.

ఓర్పుగలవారే భూమినేలగలరు.

ఓగు కడుపున వజ్రం పుట్టినట్లు.

ఓగల ముసలిది దొంగను కట్టుక ఏడ్చిందట.

ఓకు ఎన్ని వంకలో తెలియనాయనే ఒరుకులు చూపేది.

ఓలో సగం చెప్పు నాయనా అన్నాడట.

"ఓ"నమాలు రానివాడు వడ్డీలు గుణించినట్లు.

"ఓ"కు ఎన్ని వంకరలో తెలియనివానికే ఒయ్యారము.

ఓకన్ను పూవు కన్ను, ఇంకో కన్ను కాయకన్ను.

ఓంకారము లేని మంత్రము, అధికారము లేని ప్రజ్ఞ.

ఓలి తక్కువని గుడ్డిదానిని పెళ్ళాడితే, నెలకు ముప్పై కుండలు నీళ్ళాడుతాయి.

ఓలి తక్కువని గుడ్డిదాన్ని పెండ్లాడితే, దొంతికుండలన్నీ పగులగొట్టినట్లు.

ఓలి ఇచ్చిన మొగుడికంటే కూలి ఇచ్చిన మొగుడెక్కువ.

ఓర్చిన పసరానికి తేట నీరు.

ఓర్చితే కోడిగుడ్డు చట్టెడు.

ఓర్చితే ఓరుగల్లే పట్టణమవుతుంది.

ఓర్చలేని రెడ్డి ఉండీ చెఱచెను, చచ్చీ చెఱచెను.

ఓర్చలేనమ్మ ఒడిని నిప్పలుకట్టుకుంటే ఒడీ దడీ కాలిందట.

ఓరీ రజక చక్రవర్తి, అంటే ఇంతపెద్దపేరు మాకెందుకు దొరా మీకే ఉండనీయండి అన్నాడట.

ఓబీ ఓబీ నీవు వడ్లుదంచు నేను పక్క లెగరేస్తాను అన్నట్లు.

ఓపలేని అత్తకు వంగలేని కోడలు.

## ఔ

ఔషధానికి అపథ్యానికి చెల్లు, రోగం పైపెచ్చు.

ఔషధం కానిది అవనిలో లేదు.

ఔను-కాదు అనే మాట లెంత చిన్నవో, వాటిని అనడం అంతకష్టం.

"ఔ"ననటానికి కాదనటానికి అత్త కధికారంగాని కోడలికేముంది.

## క

కంచె లేనిచేను, కన్నతల్లి లేని బిడ్డ ఒకటి.

కంచె మంచిది కాకపోతే, కయ్య కొల్లబోతుంది.

కంకణముల చెయ్యి ఆడితే, కడియముల చెయ్యిఆడును.

కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా.

కంచుమెట్టె, మట్టిగాజు ఉంటే కావలసిందేముంది.

కంచిలో దొంగలించేదానికి, కాళహస్తి నుంచి ఒంగిపోయినట్లు.

కంఠగత ప్రాణముగా ఉన్నది.

కంచి మేకకు వలె కడుపెడు బిడ్డలు.

కంచి అంత కాపురం గడ్డలైనట్లు.

కందకులేని దురద బచ్చలికేమి.

కంచానికి ఒక్కడు, మంచానికి ఇద్దఱు.

కంచరి వానింటి పిల్లలు తాటాకు చప్పళ్ళకు బెదరరు.

కంచరి కటుకు, దంచితే లొటుకు.

కంచంలోకూడు కుడువనేగాని కాలదన్ననుగాదు.

కంచం పొత్తేగాని, మంచం పొత్తులేదు.

కంచంత బలగమున్నా, కంచంలో కూడువేసే దిక్కులేదు.

కట్టిన యింటికి పణుకులు చెప్పేవారు వెయ్యిమంది.

కంచంచెంబు బయటపారవేసి, రాయి, రప్పలోన వేసుకొన్నట్లు.

కంచం ఇచ్చి మెట్టె పెట్టించుకొన్నా కానలేదు మొగుడు.

కంచం అమ్మి మట్టెలు చేయించినట్లు.

కట్టినవానికి ఒకయిల్లు అయితే కట్టనివానికి వెయ్యిండ్లు.

కంకి ఎట్టినయితే కన్నెట్టినవుతుంది.

కంకణాలచెయ్యి, ఆడితే, కడియాల చెయ్యి ఆడుతుంది.

కంతి బలపుకాదు, చింత తీరికకాదు.

కట్టెవంక పొయ్యితీరుస్తున్నది.

కండ్లేరు కారితే కరువు, పారితే పండుగ.

కండెవంటి బిడ్డ అమ్మా అంటే కండెతెచ్చి పెట్టమని ఏడ్చాడట.

కండ్లు మూయించవచ్చునుగాని, కలలు గనేటట్లు చేయగలమా.

కడి అంటే నోరు తెరచి, కళ్ళెమంటే నోరుమూసినట్టు.

కండ్లుపోయిన తర్వాత సూర్యనమస్కారాలు.

కండ్లు పోగొట్టిన దేవుడు ఇండ్లు చూపక మానడు.

కండ్లు పెద్దవి, కడుపు చిన్నది.

కడిగండము కాచును.

కండ్లు చెడిపిన దేవుడు మతిని ఇచ్చినట్లు.

కండ్లు కావాలంటది, కడుపు వద్దంటుంది.

కండ్లు ఉంటేనే కాటుక.

కండ్లు ఆర్చినమ్మ ఇండ్లు ఆర్చును.

కడుపునిండా గారెలు తింటే, వంటినిండా జ్వరము.

కంది కొండవుతుంది.

కంటే సుంకం కానకుంటే  బింకం.

కంటివంటి ప్రకాశం లేదు, మంటివంటి ఆధారంలేదు.

కడుపు నిండిన బేరము.

కంటికి రెప్పలు పోయాక, కాటుక పూలు ఉంటే ఏమాయె.

కంటికి రెప్పాసరా, పులికి మలాసర.

కంటికి రెప్ప, కాలికి చెప్ప.

కడుపులోని మాట అంటే  వూరంతా అవుతున్నది.

కంటికి మేను గురువై తోచుట, ఆజ్య ప్రవాహంలో అన్న మిడుట వంటిది.

కంటికి తగిలే పుల్లను కనిపెట్టి తిరుగుమన్నారు.

కంటికి ఇంపైతే, కడుపుకూ ఇంపు.

కడుపులో బిడ్డ కడుపులో ఉండగానే కొడుకు పేరు సోమలింగం అన్నాడుట.

కంచే చేనుమేస్తే, కాపేమి చేయగలడు.

కంచె వేసినదే కమతము.

కంబారికి పశువులు పోయినా, మారటతల్లికి బిడ్డలు పోయినా బాధలేదు. కంభం చెరువు చూచి, దున్నపోతు ఆ నీళ్ళన్నీ తానే దున్నాలను కొని గుండె పగిలి చచ్చిందట.

కంబళిలో తింటూ వెంట్రుకలు ఏరినట్లు.

కడుపు వస్తే కనే తీరవలెను.

కంపు పెట్టుకొని గంపెడు తిన్నట్లు.

కంపునోటివాడు కూడబెడితే మంచినోటివాడు మాయం చేసినట్లు.

కత్తితీసి కంపలోవేశి యేకుతీశి పొడుచుకొంటాననన్నట్టు.

కంపునోటికి అల్లం పచ్చడా.

కంపలో పడ్డ ఈగలవలె.

కత్తవానా, కలంవాణా.

కంపతొడుగు ఈడ్చినట్లు.

కందెనవేయని బండికి కావలసినంత సంగీతం.

కందెన పెట్టనిదే పరమేశ్వరు బండియైనా పారదు.

కథకు కాళ్ళులేవు, ముంతకు చెవులు లేవు.

కంది పండితే కఱవు తీరును.

కందిచేలో కర్రు పోగొట్టుకొని, పప్పచట్టిలో వెదికినట్లు.

కందిగింజను, కాపువానిని వేచనిదే చవిగావు.

కందకులేని నస బచ్చలికేల.

కనిగుడ్డి వినిచెవుడు.

కందకులేని దూల చేమకెందుకు.

కందకులేని దురద కత్తి పీటకా.

కన్నతల్లికయినా కనుమరుగుండవలెను.

కందకులేదు, చేమకులేదు, తోటకూరకు దురద ఎందుకు.

కందం చెప్పినవాడు కవి, పందిని పొడిచినవాడు బంటు.

కంతి తలగడగాదు, కల నిజంగాదు.

కన్నుతగిలే పుల్లను కనిపెట్టవద్దా.

కటకట ఉన్న ఇంట కలిమి ఉండదు.

కచ్చితానికి కాసులు, ఉచితానికి ఊళ్ళు.

కచ్చల్లో కందులు వేయించినట్లు.

కన్ను యెరుగకున్నా కడుపు యెరుగుతుంది.

కక్కుర్తిపడ్డా సుఖం దక్కాలి.

కక్కుర్తిపడ్డా కడుపునిండాల.

కక్కుర్తి మొగుడు కడుపునొప్పి బాధ ఎఱుగడు.

కక్కిన బిడ్డ దక్కుతుంది.

కక్కిన కూటికి ఆశించినట్లు.

కక్కిన కుక్కవద్దకు, కన్న కుక్కవద్దకు కానివాణ్ణయినా పంపరాదు.

కర్రికుక్క కపిలగోవు అవునా.

కక్కదింటె, గారెలు చేదంట.

కలిమిలేములు కావటి కుండలు.

కల్లపయిడికి గరుకులు మెండు.

కట్టెలు ఆడని ఇంట్లో కనకముగూడ ఆడదు.

కట్టెనా కంపనా కాలనివాడు.

కల్లపసిడికి కాంతి మెండు.

కట్టె గొడ్డలిలో దూరి, కులానికి చేటు దెచ్చు.

కట్టులేని ఊరు, గట్టులేని చెరువు.

కష్టసుఖాలు రెండూ కావటికుండలవంటివి.

కట్టుచీర లేనినాడు పట్టుచీర బయటకు వస్తుంది.

కట్టుకోలు ఏకాదశి కట్టె కంప కొట్టుకొస్తుంది.

కట్టుకొన్న వాడి మీదకంటే పెట్టుకొన్న వాడిమీదనే ప్రేమ.

కాకికర్రుమంటే గుండె ఝల్లుమంటుంది.

కాకిని తెచ్చి పంజరములో పెటితే చిలుకవలె పలుకునా.

కట్టుకొన్న ఆపె, పెట్టుకొన్న ఆపెఉండగా, ఎదురుపడ్డ ఆపె ఎండిపోయిందట.

కట్టవేసిన బట్టెకు కావలి కాచినట్లు.

కట్టినవారు ఒకరైతే, కాపురం చేసేది ఇంకొకరు.

కాకిపిల్ల కాకికి ముద్దు.

కట్టినవాని కొక ఇల్లయితే అద్దెకున్నవాని ఎన్నో ఇండ్లే.

కట్టిన ఇంటికి కణుకులు మెండు.

కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి.

కాకి పుట్టీ నలుపే పెరిగీ నలుపే.

కట్టిన ఇంటికి వంకరలు చెప్పేవారు వెయ్యిమంది.

కట్టనిలువని చెరువు గడియలోపలనిండు, బ్రతుక లేనిబిడ్డ బారెడుండు.

కట్టకు ఒక కంకి లేత దయితే పుట్టికి ఏదుంతరుగు.

కాకి ముక్కున దొండపండు కుచునున్నట్టు.

కటికవానికి కత్తి అందించినట్లు.

కటకటా అనే ఇంటా కట్టబట్టా తినతిండీ ఉండవు.

కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు.

కడవేరు మిగిలినా గరిక చిగుర్చక మానదు.

కడివెడు పాలకు ఒక మజ్జిగబొట్టు.

కడవ వెళ్ళి కడముంతలో దూరినట్లు.

కాగలకార్యములు గంధర్వులే తీరుస్తారు.

కడవంత గుమ్మడికాయ అయినా కత్తిపీటకు లోకువే.

కడలిలో ఉప్పుకు అడవిలో ఉసిరికకు కొరతా.

కడపటి మడివాని కటారిపోటు కంటె, ఎదుటి మడివాని ఏకుపోటు మేలు.

కాచిన చెట్టుకు రాళ్ళదెబ్బలు.

కడనున్న గొడ్డలిని కాలిమీదకు నెట్టకొన్నట్లు.

కడజాతి కానీ, కాసుల కలవాడె రాజు.

కడచిన దానికి వగచిన లాభమేమి.

కాటికి కాళ్ళు చాచుకుని తిండికి చెయ్యి చాచేవాడు.

కడచి బ్రతికినామని గంతులు వేయరాదు.

కడచి బ్రతికినదెవరు.

కడగా పోయే శనేశ్వరుడా, మాయింటిదాకా వచ్చి మరీ పొమ్మన్నట్లు.

కడగా ఉన్నగొడ్డలిని కాలిమీద వేసుకున్నట్లు.

కాని కాలమునకు కర్రే పాము అవుతుంది.

కఠినమైన కన్నతల్లి, వట్టిదైనా వరికూడు.

కఠినచిత్తు మనసు కరగింపగారాదు.

కట్టేవి కాషాయాలు, దూరేవి దొమ్మరి గుడిసెలు.

కాని కాలమునకు పయిబట్ట పక్షులు యెత్తుకుపోయినది.

కట్టేవాడు అవివేకి, ఇంట్లో బాడుగకు ఉండేవాడు వివేకి.

కట్టేలేదు కంపాలేదు, కాచీపోయా నీళ్ళులేవు, పదవోయిఅల్లుడా బావిగట్టుకు.

కట్టేయస్వాహా, కంపాయస్వాహా, నీకూ నాకూ చెరిసగాయస్వాహా.

కానిమందం కోటి దుఃఖం.

కట్టె వంక పొయ్యే తీరుస్తుంది.

కట్టెలోన నగ్ని పుట్టిన విధమున.

కట్టెలు తేరా తిమ్మా అంటే కడుపు నొస్తదే అమ్మా అన్నట్టు.

కాని వేళకు కందులుగుగ్గిళ్ళు అయినట్టు.

కడుపులో కాపాడిన వాడు కాలాన కాపాడడా.

కడుపు నిండినవానికి గారెలు చేదు.

కడుపునిండితే కడవలుమోయ, లేకపోతే పగులవేయ.

కడుపున పుట్టిన బిడ్డ- కొంగున గట్టిన రూక.

కారణము లేకనే కార్యము పుట్టదు.

కడుపున పుట్టిన బిడ్డకన్న, కంటను కన్నబిడ్డ ఎక్కువ.

కడుపుతో ఉన్నమ్మ కనకమానదు, వండినమ్మ తినక మానదు.

కడుపు చేసినవాడే కాయము, పిపళ్ళు తెస్తాడు.

కార్తెముందర పురిమినా,కార్యముముందర పదిరినా చెడుతుంది.

కడుపుచించుకున్నా గారడీవిద్యే అన్నట్లు.

కడుపు చించుకుంటే పేగులు కాళ్ళమీద పడును.

కడుపు కూటికేడిస్తే, ఇంకొకతె కొప్పుపూల కేడ్చిందట.

కాలము పోవును,  మాట నిలుచును.

కడుపుకు పెట్టిందే కన్నతల్లి.

కడుపుకాలి ఏడుస్తుంటే, మనవర్తి ఏమిస్తావు అన్నదట.

కడుపా, చెరువా.

కడుపా, కొల్లేరు మడుగా.

కడుపా, కళ్ళేపల్లి చెరువా.

కడుగుద్రాగు కాకి కట్టని కూయదా.

కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి.

కడుగు త్రాగినవాని కడుపేమి నిండురా.

కడియాలవారు వచ్చారు అంటే కడియాలు కావాల అన్నాడట.

కడిగిన మొగముంటే ఎందుకైనా మంచిది.

కాలితోచూపితే తలతో చెయ్యవలెను.

కడిగిన నోరు, అడిగిన పిల్ల.

కడి గండం కాచును, వత్తి మిత్తి కాచును.

కడి అంటే నోరు తెరిచి కళ్ళెమంటే మూసినట్లు.

కాలీ కాలని మొండికట్టె.

కదళి మ్రింగువాడు గరళంబు మ్రింగునా.

కదనభీతుజూచి కాలుడునవ్వురా.

కథకు కాళ్ళు లేవు, ముంతకు చెవులు లేవు.

కాలుకాలిన పిల్లివలె తిరుగుతాడు.

కథ కంచికి, మనమింటికి.

కథ అడ్డంగా తిరిగింది.

కత్తేస్తావా, బద్దేస్తావా అన్నట్లు.

కాలుజారితే తీసుకోవచ్చునుగాని, నోరుజారితే తీసుకోకూడదు.

కత్తెరలో వాన కనకపు పంట.

కత్తు కలిస్తే, పొత్తు కలుస్తుంది.

కాలేకడుపుకు మండేగంజి.

కత్తిమీద సాము, కొత్తిమీద కూడు.

కత్తిమీద సాము, కానివాడికైనా తగదు.

కత్తిమీదసాము కడతేరబోదయా.

కత్తిపోటు తప్పినా కలంపోటు తప్పదు.

కాళ్ళను చుట్టుకొన్నపాము కరవక మానునా.

కత్తితీసి కంపలో వేసి, ఏకుతీసి పొడుచుకుంటానన్నాడట.

కలతమారి మొగుడు కమ్మలుచేయిస్తే, అప్పలకూటి మొగుడు అమ్ముకతిన్నాడు.

కతకు కాళ్ళు, ముంతకు చెవులు కల్పించినట్లు.

కావడి ఎన్ని వంకలుపోతేనేమి యిల్లుచేరితేసరి.

కడుపే కైలాసం, ఇల్లే వైకుంఠం.

కడుపు వస్తే కనే తీరవలెను.

కడుపులో లేని ప్రేమ కావాలంటే వస్తుందా.

కాశికిపోగానే కర్రికుక్క గంగిగోవు అవునా.

కడుపులోని మంట కానరాని మంట.

కడుపులో చల్ల కదలకుండా.

కాశికిపోయి కుక్కబొచ్చు తెచ్చినట్టు.

కడుపులో ఎట్లా ఉంటే,కాపుర మట్లా ఉంటుంది.

కన్నామేగాని, కడుపులో పెట్టుకొని వుంటామా.

కన్నపుదొంగ వాడలేదని ముంత ఇంటివానిని వదలిపోవునా.

కాశీకివెళ్ళి గాడిదగుడ్డు తెచ్చినట్టు.

కన్నతల్లికైనా కనుమరుగుండాల.

కన్నతల్లికి కడుపుకాలితే పిన్నతల్లికి పిల్ల కాలిందట.

కనుసైగకురాని కాంతను బలిమిడి కరమిడ వశమగునా.

కాసుకుగతిలేదు, కోటికి కోడివేసినాడట.

కనుమునాడు కాకికూడా మునుగుతుంది.

కనుమకు కాకర, భోగికి పొట్ల.

కనుమలమీద మొయిలు మేస్తే కళ్ళముందర వాన.

కాసుకుదోవలేదు, నూటికిపరవాలేదు.

కనుమనాడు మినుమకొరకాల.

కనుమనాడు కాకిని అయినా కదలనీయరు.

కనుక్కొన్నాడోయ్ కంబట్లో వెంట్రుకలు అన్నట్లు.

కాసుగొడ్డుకు రూకబందె.

కనిపెంచిననాడు కొడుకులుగాని, కోడళ్లు వచ్చాక కొడుకులా?.

కనిపెంచినవాడు కాలు జాటినట్లు.

కనిగ్రుడ్డి, విని చెవుడు.

కనికని కొట్టివ్వడింటి కంబము చేసెన్.

కిం అంటే కం అనలేడు.

కనబడినప్పడంతా దండాలు పెట్టుతా వెందుకంటే - చేతులు ఊరకే ఉండి ఏమి చేస్తవిలే అన్నాడట.

కనకతరుణు లాసలేని సంసారులు కలలోనైనా కలరా.

కదురు కవ్వం ఆడితే కాలం చల్లంగా ఉంటుంది.

కీడెంచి మేలెంచవలెను.

కదురూ కవ్వమూ ఆడితే కఱవే లేదు.

కదుటిలో పడదు, దిండులోనూ పడదు.

కుంచములో కుదుళ్ళు పోసినట్టు.

కదిపితే కందిరీగలతెట్టు.

కుంచెడు గింజలు కూలికిపోతే, తూమెడు గింజలు దూడ తిన్నట్టు.

కన్నొక్కటి లేదుకాని, కవాటం వంటి బిడ్డ.

కన్నొక్కటి లేదుకాని కాకంతుడు కాడా.

కన్నెరుగకున్న కడుపెరుగు.

కుంటికులాసం యింటికి మోసం.

కన్నువంటి ప్రకాశం లేదు, మన్ను వంటి ఆధారం లేదు.

కన్ను లెంత పెద్దవైనా కలిమే, చన్ను లెంద పెద్దవైనా జవ్వనమే.

కన్నేల పోయెనోయి కనకలింగమా అంటే చేసుకున్న కర్మమోయి శంభులింగమా అన్నాడట.

కుంటిగాడిదెకు జారినదె సాకు.

కన్నులు పెద్దవైతే కనుపాపలు పెద్దవౌతవా.

కన్నులు కంచాలమీద, నోరు రామః రామౌ రామా.

కన్ను మనదే, వేలూ మనదే నని, పొడుచుకుంటామా.

కుండలోకూడు కూడుగానే ఉండవలె, పిల్లలు మొద్దులలాగున ఉండవలె.

కన్ను పోయేటంత కాటుక పెట్టుకుంటారా.

కన్నుచూచినదానిని నమ్మితే చెవి విన్న దానిని నమ్మును.

కన్నుచూచి కాటుక, పిఱ్ఱచూచి పీట.

కుండల్లో గుర్రాలు తోలేవాడు.

కన్ను గుడ్డిదైనా నిద్రకేం లోటు.

కన్ను గుడ్డిదైతే కడుపు గుడ్డిదా.

కన్ను కైకలూరులో కాపురం డోకిపఱ్ఱులో.

కుంపట్లో తామర మొలిచినట్టు.

కన్ను ఎఱ్ఱబడ్డా, మిన్ను ఎఱ్ఱబడ్డా కారకమానదు.

కన్ను ఎరుగకున్నా కడుపు ఎరుగుతుంది.

కన్ను ఉండ, కంటిపాపను గొన్నట్లు.

కుక్క కాటుకు చెప్పదెబ్బ మందు.

కన్నీరు కందికి కారుతుంది, పన్నీరు పైకి చిమ్ముతుంది.

కన్నెనిచ్చినవానినీ, కన్నిచ్చినవానినీ కడవరకు మరువరాదు.

కన్నెటికానికి కాసులేని ఆయన కలకాలం కాపాడుతాడా.

కుక్కకు వచ్చేవి అన్నీ గొగ్గిపండ్లు.

కయ్యానికైనా వియ్యానికైనా, నెయ్యానికైనా సమత ఉండాలి.

కమ్ముల దుప్పటికి కొమ్ముల బట్టె.

కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదవచ్చునా.

కుక్కను అందలములో కూర్చుండబెట్టితే అమేధ్యముచూచి దిగవురికినది.

కమ్మని రోగాలు, తియ్యని మందులు.

కుక్కను గొట్ట బచ్చెన కొయ్య కావలెనా.

కుక్కను చంపిన పాపము గుడికట్టినా పోదు.

కమలాసనుని కలహంసకు తూటికాడలే తిండి.

కుక్కను పెంచితే గండాయె, కూటికుండెలకెల్లా చేటాయె.

కప్పి పెట్టేస్తే కంపుకొట్టకుండా ఉంటుందా.

కప్పలు కూస్తే వర్షము పడినట్లు.

కప్పలు ఎఱుగునా కడలిలోతు.

కతికితే అతకదు.

కప్పలు అరుస్తూనే ఉంటవి, దరులేమో పడుతూనే ఉంటవి.

కప్పల తక్కెడ గాండ్రు.

కప్పకూతలు గూయు కాలభుజంగము.

కనుక్కోని రారా అంటే కాల్చి వచ్చేవాడు.

కప్ప కాటు లేదు, బాపన పోటు లేదు.

కపటము బయట దేవుడు, ఇంట దయ్యము.

కరిగుట్టులో కాలుపెట్టదు, అంబటిలో వేలు పెట్టదు.

కన్నతండ్రి గొప్పతనం కన్నుమూస్తే తెలుస్తుంది.

కరికి ప్రాణము తొండము, సిరికి ప్రాణము మగువ.

కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం.

కరవమంటే పామైనా కరవదు.

కన్నతల్లి బంగారమైనా కంసాలి వదలడు.

కరవగ వచ్చునే బలిమి గాడిదకు పులితోలు కప్పిన.

కళ్ళు రెండున్నా కనిపించేది ఒక్కటే.

కరణముల ననుసరింపక విరసంబున తిన్నతిండి వికటించును.

కళ్ళు లేనివాడికి మతిఎక్కువ.

కల్తీ విత్తనం వెల్తి గాదెలు.

కలిసి వుంటే కలదుసుఖం.

కరడికాటు పడినవాడు, కంబళిచూచినా భయపడును.

కరచీ కాటుబడనట్లు.

కరక్కాయ కన్నతల్లి.

కరక తురక రెండూ భేదికారులే; ఒకటి లోపలికి పోవాల; ఇంకొకటి దగ్గఱకు వస్తేనే చాలు.

కర్ణునితో భారతం సరి కార్తీకమాసంతో వానలు సరి.

కర్ణునితోఉందమ్మా, భారతయుద్ధం అంతా అన్నట్లు.

కర్ణుని తల భారతమన్నట్లు.

కర్ణుడు లేని భారతం, శొంఠిలేని కషాయం ఒకటే.

కర్కాటకం వర్షిస్తే, కాడిమోకు తడవదు.

కర్కాటకం బిందిస్తే కాటక ముండదు.

కర్మంగాలి మొగుణ్ణి కంబట్లో కట్టి, భుజంమీద వేసుకుంటే జారి వీధిలో పడ్డట్టు.

కర్మ చండాలుని కంటె, జాతి చండాలుడు మేలు.

కర్మ కంతం లేదు, కాలానికి నిశ్చయంలేదు.

కరువు వస్తుందని సద్ది కట్టిపెట్టినట్లు.

కరువులో బిడ్డను అమ్ముకొన్నట్లు.

కరువులో అరువు.

కరువులో అధిక మాసం.

కరువునాటి కష్టాలుండవుగాని, కష్టాలనాటి మాటలుంటాయి.

కరువుకు మామిళ్ళు, కాలానికి నేరేళ్ళు.

కరువుకు దాసరులైతే, పదాలెక్కడ వస్తాయి.

కరువుకుతోడు ఆవపంట కలిగినట్లు.

కరువుకు చింతలు, కాలానికి మామిళ్ళు.

కరువుకు గ్రహణాలు ఎక్కువ.

కరువు కాలంలో ఒల్లని మొగుడు, పంటకాలంలో పంపమని వచ్చాడట.

కరిని గాంచిన కుక్క మొరిగిన సామ్యమౌ.

కలబంద ఎండు, కోడలి కొత్తా లేదు.

కలగన్న చోటికి గంప ఎత్తినట్లు.

కలగక ఆడుమాట లయకాలునినైన శమింపజేయు.

కలకాలపు దొంగ ఒకనాడు దొరకును.

కలకాలం బ్రతికే బ్రతుకులు, కుడికాలు పెట్టవే కూతురా అన్నట్లు.

కలకాలం బ్రతికినా కాటికి పోక తప్పదు.

కలకవేసిన చేప వలకు రాకుండా పోతుందా.

కల నిజంగాదు, కణితి దిండుగాదు.

కఱ్ఱు కందిచేలోపోగొట్టుకొని, పప్పచట్టిలో వెదకినట్లు.

కఱ్ఱుగొట్టిన గంపెడు సూదులు.

కళ్ళు అరిగితేగాని, గరిసె విఱగదు.

కట్టిది కస్తూరి, ఎట్టిది ఎట్టిమన్ను.

కట్టికుక్క కపిలగోవు అవుతుందా.

కట్టి విరగకుండా పాము చావకుండా కొట్టు.

కట్టిచేత లేనివాణ్ణి గొట్టెకూడా కఱుస్తుంది.

కట్టికుపెట్టినా, గొట్టెకుపెట్టినా చెడదు.

కఱచేది చెఱుకు, పట్టేది అనుము.

కఱచే కుక్కకు కట్టి అడ్డము.

కఱకులకళ్ళెం కల్యాణికిగాక గాడిదకేల.

కలిపికొట్టరా కావేటిరంగా.

కలిగెరా కయ్యం, దింపరా గంప.

కలిగినవారి కోడలు కులుకుమానదు.

కలిగిన వారింటి కడగొట్టు కోడలయ్యే కంటే, పేదవారింట పెద్దకోడలయ్యేది మేలు.

కలిగినవాని కందఱూ చుట్టాలే.

కలిగినయ్య కలిగినవానికే పెడుతాడు, లేనయ్యా కలిగినవారికే పెడుతాడు.

కలిగినమ్మ ఱంకు కాషాయిబొంకు.

కలిగినమ్మ గాడిదతోపోతే, అదొకవ్రతం, లేనమ్మ మొగుడితోపోతే మోహం.

కలిగినమ్మ గాదెతీసెటప్పటికి లేనివాని ప్రాణంపోయింది.

కలిగినది చెబితే కంటిలో పుల్ల పెట్టినట్లు.

కలిగితే కాళ్ళుముయ్య, లేకపోతే మోకాళ్ళు ముయ్య.

కలిగి తిననేర నివ్వదు గంపకమ్మ.

కలిగి ఉన్నవాడు రాజ్యాన్ని సున్నానికి తీసుకుంటానన్నట్లు.

కలిగి ఉంటేనే కామిత ఫలములు కలిగేది.

కలిగింది తినేసి, కట్టుకున్నది విప్పేసి వెళ్ళమన్నట్లు.

కలవారింటికి ఆడపడుచుకు కాకరకాయ కానరాదు.

కలలో భోగం కలతోటే సరి.

కలలోని కౌగిలికి కడుపు లొస్తాయా.

కలలోజరిగింది ఇలలో జరుగదు.

కలలో కాంత, నీటిలోనీడతో సమానం.

కలలో కనుపించిన లంకె బిందెలు రాక పోయినా పెరికి పెరికి పరుపంతా నీళ్ళచాయ మాత్రం అయింది.

కల్యాణానికి ఒకరు వస్తే, కన్నం వేసేదానికి ఇంకొకరు వస్తారు.

కల్యాణం వచ్చినా, కక్కొచ్చినా ఆగవు.

కల్పవృక్షమెంచి కలివి చెట్లెంచుట.

కల్పవృక్షం దగ్గఱకు వెళ్ళి కాయలడిగినట్లు.

కల్పవృక్షం క్రింద గచ్చపొద ఉన్నట్లు.

కల్పతరువు క్రింద గచ్చ చెట్లున్నట్లు.

కలుపు తీసేనాడు కండ్లకు రానీ, కోత కోసేవాడు గోటికి రానీ, అంతలో మా అమ్మ అంప మని రానీ.

కలుపు తీయనివానికి కసవే మిగులును.

కలుపు తీయనివాడు కోత కోయడు.

కలుపు తీయని మడి, దేవుడు లేని గుడి.

కలుపు తీయని పైరు, కట్టి చేయదు.

కలుపు తీతకు తిల్లిక కావాలనా.

కలిసివచ్చే కాలానికి నడిచివచ్చే పిల్లలు.

కలిసివచ్చే కాలానికి కుందేలు వంట ఇంటికి వస్తుంది.

కలిసివచ్చే కాలానికి నట్టింటికే కుందేలు వస్తుంది.

కలివిపళ్ళు పండితే, కాలం తీరుతుంది.

కలియుగం రెండు దినాలు పోవాలి.

కలిమి వచ్చిన తలుపు మూయునట్లు.

కలిమి లేములు కావడి కుండలు.

కలిమి లేకుంటే కులం గవ్వ చేయదు.

కలిమి కులాల మిండడు.

కలిమి గలిగెనేమి కాముగా జూతురు.

కలిమికి పొంగరాదు, లేమికి కుంగరాదు.

కలిమి ఉన్నంతసేపు బలగము, కండ ఉన్నంతసేపు మిండడు.

కలిపోసి పెట్టినా ఉట్టి వంకే చూపు.

కవికి కంసాలికి సీసం తేలిక.

కళ్ళు వచ్చినప్పడే చళ్ళు వస్తే, మదపు టేనుగును మంచానికి కట్టేద్దును నీదాకా రానిద్దునా, అన్నదట.

కళ్ళు కావాలంటాయి, కడుపు ఒద్దంటుంది.

కళ్ళు కానని పెళ్ళికూతురు, కమతగాని వెంట పోయిందట.

కళ్ళెం వెళ్ళిన తర్వాత కంది గుగ్గిళ్ళు.

కళ్ళం పళ్ళెం పెద్దదిగా వుండాలి.

కళాసు బ్రతుకు గాలివానతో సరి.

కళపెళయ్య గారు కస్తూరి అడుగుతున్నారు నాన్నా, అంటే మూల గురిగెలో ముత్యాల సరాలున్నవి తీసుకెళ్ళమను అన్నాడట.

కల్తీవిత్తనం వెల్తిగాదెలు.

కల్లరికి మంచి జ్ఞాపకశక్తి అవసరం.

కల్లులొట్టెడుదాగి కైపెక్కి వదరిన శాస్త్రవాది కాదు.

కల్లుకుండ కాడిదే కయ్యం, జుట్టు ఊడిపోయేదే దయ్యం.

కల్లలాడి కడుపు పల్లము నింపుకొన నేల.

కల్లరి నాలుక కోడెత్రాచు కోరవంటిది.

కల్లమున్నచోటికే కంకి పోవును.

కల్లపైడికి కళుకులు మెండు.

కల్లపసిడికి కాంతి మెండు.

కల్లాకపటం లేని వారికి కష్టాలు తప్పవు.

కల్లందగ్గఱ కరణీకం, కంచందగ్గఱ రెడ్డిరికం.

కస్తూరీ నలుపే, తెలిగపిండీ నలుపే.

కసాయివాడికి కత్తి అందించినట్లు.

కసిపోనమ్మ మసి పూసుకొన్నదట.

కసికింత దొరతనం వచ్చింది, కిసికింత పప్ప వేయమన్నాడట.

కసవులో పనసకాయ తరిగినట్లు.

కష్టాలు మానవులకు గాక మాకులకా.

కష్టాలు నిన్ను కష్టపెట్టేవరకు నీవుగా వాటిని కలియబెట్టవద్దు.

కష్టాలు కలకాలం కాపురముండవు.

కష్ట సంపాదనము, ఇష్టభోజనము.

కష్టపడి సుఖపడమన్నారు.

కష్టపడి ఇల్లుకట్టి, కల్లుతాగి తగులబెట్టినట్లు.

కవ్వం కదురు తిరిగిన ఇంట కరువులేదు.

కవిలి చెట్లు వండితే కఱవు తప్పదు.

కవిలి చెట్లు కాస్తే కారు వరి పండుతుంది.

కవిత్వం గడ్డి అనుకోని గాడిదలన్నీ పడి మేయసాగినవట.

కవితనేర్పు యతికూర్పే తెలుపుతుంది.

కవియను నామంబు నీరుకాకికిలేదా.

కవితకు మెప్పు, కాంతకు కొప్పు.

## కా

కాకి చిక్కినగొడ్డు డొక్క చీల్చునుగాని, బలిసిన పసరం పొంతపోగలదా.

కాకి గూడుపెడితే కడపటి వర్షం.

కాకి గూటిలో కోకిల పిల్లవలె.

కాదు అంటే అరవవాడి చెవ్వి.

కాకి కూయగాలేచి, కాటుకమాదిరి అన్నం కాకరకాయమిరియం చేసి, పసుమ లొచ్చే వేళకు పరుగెత్తి పరుగెత్తి వడ్డించిందట.

కాకికూత బోలు కర్మబంధుల కూత.

కాకికి కాని పాలనెమ్ములు కాస్తేనేమి, పూస్తేనేమి.

కాకికి కంకెడు లేదు, పిట్టకు పిడికెడు లేదు.

కాకి కావుమంటే, కాంతుని కౌగిలించుకొన్నట్లు.

కాకి కట్టుమంటే, మొగుణ్ణి అప్పా అనెనట.

కాలనేమి జపము.

కాకి కట్టుమన్న కడుపాయె వదినా కత్తవబావికిపోతే కరిగిపోయె వదినా.

కాలబెట్టి నేలరాచినట్టు.

కాకరబీకర కాకు జాతారే అంటే దూబగుంటకు దూదేకను జాతారే అన్నాడట, ఇంకొక దూదేకుల సాహెబు.

కాకరకాయకు కంతలు ఎన్ని, అంటే ములగకాయకు ముండ్లెన్ని అన్నాడట.

కాంతా కనకం కాశ్యపులే కయ్యాలకు మూలం.

కాంతల భ్రమలు కన్నుగట్టు మాయలు.

కాంచీపురం ఉపచారం లాగ.

కాలమొక్క రీతి గడపవలెను.

కాంచనం కర్మ విమోచనం.

కాచిన చెట్టుకే కఱ్ఱ దెబ్బలు.

కాచిన చెట్టుకు కఱకురాళ్ళదెబ్బలు.

కాగెడు జొన్నలు బొక్కినా కౌజుకు మొండికాలే.

కాగలకార్యం గంధర్వులే తీరుస్తారు.

కాకై కలకాల ముండే కంటే, హంసై ఆరునెలలున్నా చాలు.

కాకులు రోకళ్ళెత్తుక పోయినవి అన్నట్లు.

కాకుల మధ్య కోకిల.

కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు.

కాకులు అరుస్తూనే ఉంటవి, కరవాడ ఎండుతూనే ఉంటుంది.

కాకిసోమాల కూతురు- అంకమ్మ కళల అల్లుడు.

కాకి ముక్కర తన్నుకొని పోయి దొంకపాల్జేయ గలదు కాని తినగలదా.

కాకి ముక్కుకి దొండపండువలె.

కాకి పిల్ల కాకికి ముద్దు.

కాకిని కొడితే గద్ద చచ్చిందట.

కాకి కూడుతిన్నా కడుపు నిండవలెను.

కాకికి టెంకాయ ఇస్తారని కాశికి వెళ్లినట్లు.

కాని కాలానికి కట్టే పామై కఱుస్తుంది.

కాని కాలానికి కంది అయినా కాయదు.

కాని కాలాన ఆలే పెండ్లామైంది.

కానవచ్చే కొండలను గట్టెక్కి- చూడడం ఎందుకు.

కాననివారి పాయసం గంపలాది.

కానని ముఖానికిగంధము అక్షతలు.

కానకుండా కట్టె ఇచ్చెనుగాని, వినకుండా వీరణాలు వాయించగలవా.

కాదు అంటే కళ తక్కువ, అవును అంటే ఆయుష్షెక్కువ.

కాడు కాలుతూ ఉంటే, కన్నె ఎదుగుతూ ఉంటుంది.

కాడీమేడీ కడగాబెట్టి కప్పతోపొయ్యే కాపోడా.

కాడిన పోట్లలో కత్తితో గోకినట్లు.

కాడికిందకు వచ్చిన గొడ్డు, చేతికిందకు వచ్చిన బిడ్డ.

కాటిలో పండినవీ కాకులు తిన్నవీ ఒకటే.

కాటి దగ్గతి మాటలు కూటి దగ్గర ఉండవు.

కాటికిపోయిన పీనుగు, కట్టెల పాల్గాక ఇంటికి వస్తుందా.

కాటికి పోయినా కాసు తప్పదు.

కానున్నది కాకమానదు,రానున్నది రాకమానదు.

కానుగనీడ- కన్నతల్లినీడ.

కానివేళకు కందులే గుగ్గిళ్ళయినట్లు.

కానివాని కొంప కాచి చెఱచవలెను.

కానివాడు లేనివానితో జత.

కానిదానికి కష్టం మెండు, చెల్లని కాసుకు గీతలు మెండు.

కాని పనులు సేయ ఘను లాసపడుదురా.

కానిదానికి కలతలు మెండు.

కానిచోట కందయినా కాయదు.

కాయ కొడవలి నీచేతికిచ్చినా, నీ యిష్టం వచ్చినట్లు చేసుకో.

కామెర్లరోగికి కనపడేదంతా పచ్చనే.

కామిని వేషధారికి సాధ్వినడత లేమి తెలియును.

కామిగాక మోక్షగామి గాడు.

కామానికి కండ్లులేవు గుడిసేటికి గుణం లేదు.

కామాతురుడు అర్థకాంక్ష వీడడు.

కామాతురాణాం నభయం నలజ్జా.

కామరాజు గాదెలు, భీమరాజు పాదులు.

కామమ్మమొగుడు కామోసంటే, కామోసన్నాను, కాకపోతే నాకట్టాబుట్టా ఇట్టా పారెయ్య మన్నాడట.

కామము కాలమెరుగదు.

కాపురానికి కడగంట్లు, మగనికి రేజీకట్లు.

కాపురం చేసేకళ, కాలుతొక్కేటప్పడే కనపడుతుంది.

కాపురం గుట్టు, రోగం రట్టు.

కార్తీకం రాని, కమ్మలూ కడియాలూ చేయిస్తానన్నాడట వైద్యుడు.

కార్తీకం కలశాక, వైశాఖం పులకాశ.

కార్యంనాడు తలవంచుకొని కలకాలం తలెత్తి తిరుగవచ్చును.

కార్యం అయ్యేదాకా గాడిద కాళ్ళయినా పట్టాలి.

కారువరికి గొట్టెలమంద, పిషాణాలకు రొట్ట ఎరువు.

కారుజొన్న మేసే కోడెకు కైలాసం కావాలా.

కారుచిచ్చుకు గాడ్పుతోడయినట్లు.

కారాని కాలానికి కప్ప దయ్య మవుతుంది.

కారాని కాలానిని రారానిపాట్లు.

కారాకువలె కర్మం కాలిపోతుంది.

కారము లేని కూర, ఉపకారము లేని మనుష్యుడు.

కాయలో పత్తి కాయలో ఉండగానే, కామన్న కారుమూళ్ళు నాకు మూడుముళ్ళు.

కాయని కడుపు-కాయని చెట్టు.

కాయతిన్నా కంపే, గడ్డితిన్నా కంపే.

కాలంలో విత్తనాలు కలలోనైనా చల్లాలి.

కాలం మూడినవ్యక్తికి కాశీకిపోయినా సేగితప్పదు.

కాలం మారి కంచు పెంకయినట్లు.

కాలం పోతుంది మాట నిలుస్తుంది.

కాలంనాటికందిగింజ, పెద్దలనాటి పెసరగింజ.

కాలం తీరిందంటే పమిట చెఱగే పామై కరుస్తుంది.

కాలం గడిచిపోవును, మాట నిలిచిపోవును.

కాలం కానప్పడు ఆలే తేలై కరుస్తుంది.

కాలం కర్మం కలిసిరాకుంటే కమలబాంధవునికైనా కష్టాలు తప్పవు.

కాలంతో కరువులేదు, మగనితో దరిద్రం లేదు.

కార్తెమూల మబ్బు కారక మానదు.

కార్తెమూల మెరుపు కార్తెకుబలం.

కార్తెముందు ఉరిమినా కార్యం ముందు వదిరినా చెడుతుంది.

కార్తీకానికి కరుగుమోపుతుంది.

కార్తీక మాసానికి కుదురంత ఉందునా, మాఘ మాసానికి నా మహిమ చూపిస్తాను.

కార్తీక మాసాన కడవలు కడుగ ప్రొద్దుండదు.

కార్తీకమాసానికి కాకులుతొక్కుతాయి.

కార్తీక పున్నానికి కలక పంటలు.

కార్తీకంలో కలవారి అమ్మాయి, కడవనీళ్ళు తెచ్చే పొద్దుగూడ ఉండదు.

కాలిదితీసి, నెత్తికి రాచుకొన్నట్లు.

కాలితో నడిస్తే కాశీకి పోవచ్చునుగాని, తలతో నడిస్తే తనవాకిలి దాటవచ్చునా.

కాలితో కదుపుకోవడం చేతితో జుట్టుకోవడం.

కాలినట్టి మ్రాకు కడురమ్యమై యుండును.

కాలికోసం చెప్పలుబళ్ళో పెట్టుకోవాలి.

కాలికిరాని చెప్ప కడగా ఉంచు.

కాలికిరాని చెప్పను కంచెలో వేయమన్నారు.

కాలికి బలపం కట్టుకొని, కడపముగ్గులు బెట్టుతాడు.

కాలికివేస్తే మెడకు, మెడకు వేస్తేకాలికి.

కాలికి దూరమతే కంటికి దూరమా.

కాలికి చుట్టుకొన్న పాము కఱవక మానదు.

కాలానికి కడగండ్లు దేశానికి తిప్పలు.

కాల మొక్కరీతి గడిపినవాడే గడచి బ్రతికినవాడు.

కాలమా,యాలమా కడకుచూడె పెళ్ళమా.

కాలమందు చేస్తే దేవతలకు ప్రీతి, అకాలమందు చేస్తే అసురులకు ప్రీతి, ఇద్దరివాత మన్ను కొడతాను అన్నట్లు.

కాలను పాతకొయ్య తాగనుపాతకొల్లు నమ్మను పాత స్నేహితుడు చదువనుపాత పుస్తకాలు శ్రేష్ఠములు.

కాల తంతే పెరిగేది పుచ్చకాయ, కుళ్ళేది గుమ్మడికాయ.

కాలక్షేపం లేకపోతే కంచిమేకను కొనుక్కోమన్నారు.

కాల కర్మగతుల కనిపెట్టవలెనయా.

కాలం వస్తే గాడిదకాళ్ళు తిన్నన.

కావడి ఎన్ని వంకలు తిరిగితేనే ఇల్లు చేరితే సరి.

కాళ్ళదగ్గఱకు వచ్చిన బేరం, కాశీకి వెళ్ళినా దొరకదు.

కాళ్ళకు మ్రొక్కేవాడు పోయి, కంఠాన్ని పట్టుకొనేవాడు వచ్చినట్లు.

కాళిదాసు కవిత్వం కొంత, నా పైత్యం కొంత.

కాల్చిన పందికొక్కులకు కొట్లాట పెట్టేవాడు.

కాలువిరిగిన ఎద్దే గట్టెక్కితే, కొమ్ము విరిగిన ఎద్దెక్కదా.

కాలువ దాటలేనివాడు, కడలి దాటగలడా.

కాలు వంగినగాని, గంగానమ్మయినా పట్టదు.

కాలుబట్టిన ఎద్దు- ఆలు చచ్చిన పురుషుడు.

కాలు పట్టుకొని లాగితే చూరు పట్టుకునివేళ్ళాడినట్లు.

కాలుత్రొక్కిన మొగుడేనుగంత, కనిపెంచని బిడ్డ బారెడంత.

కాలు త్రొక్కిన వేళ కంకణం కట్టిన వేళ.

కాలు జారినా, మాటసాగినా పడమన్నారు.

కాలుజారితే పడి, నేల అచ్చి వచ్చిందికాదు అన్నట్లు.

కాలు జారితే తీసుకోగలంకాని, నోరుజారితే తీసుకోగలమా.

కాలు జారితే గంగానమ్మదే మహిమ అన్నట్టు.

కాలు చెయ్యి ఉన్నంతకాలం కాలం గడుస్తుంది.

కాలు కాలిన పిల్లివలె.

కాలు కడుగ ముంతలేదు, కల్లుకు కళాయిగిన్నె.

కాలిమెట్లు తలకెక్కినట్లు.

కాలిన మన్నూ,కాలనిమన్నూ,అంటవు.

కాలిన గుడిసెకు పీకిన వాసమే లాభం.

కాసును వెతుకగా రత్నమును గన్నరీతి.

కాసుగొడ్డుకు రూకబందె.

కాసుగలమ్మ కట్టావిప్పా వీసంగలమ్మ విడవా మడవా.

కాసుకు గతిలేదు, కోటికి కొడి ఎత్తినాడు.

కాసు కుండకు రువ్వలక్క.

కాసీ పూసే చింతా, గన్నారపు సంతా, నీళ్ళకడవకాడ ముంతా, నిద్రకేమి పుచ్చు కొంటావే.

కాసిచ్చేదే గొప్ప కలిలో రాజులకు.

కాశ్మీరపు గాడిదవలె.

కాశీవాసులైన కనలేరు మోక్షంబు.

కాశిలో కన్నుమూసినా రాని పుణ్యం కాళహస్తిలో కాలుపెడితే వస్తుంది.

కాశీకిపోయినా కావడి బరువు తప్పలేదు.

కాశీకి పోయినా కర్మం తప్పలేదు.

కాశీకిపోయి కొంగరెట్ట తెచ్చినట్టు.

కాశీకిపోయి కుక్కపిల్లను దెచ్చినట్లు.

కాశీకిపోయి కుక్క సెప్పాలు తెచ్చినట్లు.

కాశీకిపోగానే కర్రికుక్క గంగగోవు అవుతుందా.

కాస్త కాస్తపెత్తనం వస్తోంది, వేయవే బారెడు మాక అన్నట్లు.

కాస్త ఓడంటే అంచంతా ఓడన్నట్లు.

కాసులేనివాడు కడుబ్రహ్మచారియౌ.

కాసులకును దిరుగు కలుగునా మోక్షంబు.

కాసు గొడ్డుకు రూక బందె.

కాసుకుమూతి నాకనుబోతే, మూడునూర్ల ముంగరపోయిందట.

## కి

కిట్టులో కిట్టు కలిస్తే కంపేడకు పోతుంది.

కిందిమట్ట కాలుతుంటే, పైమట్ట నవవేస్తుంది.

కిందపడ్డా పైచేయి నాదే అన్నట్లు.

కిందపెట్టిన వంటెలుండవు, పైన పెట్టిన బానలుండవు.

కిందపెట్టిన పంటలుండవు, పైన పెట్టిన వానలుండవు.

కింద పడ్డా పీటికి మన్ను కాలేదు.

కింద పడినా, మీసాలకు మన్ను కాలేదన్నట్లు.

కింద ఒక బొంత, మీద ఒక బొంత నాకేమి చింత.

## కీ

కీ లెటిగి వాత పెట్టాల.

కీలూడిన యంత్రము- తొండము లేని ఏనుగు.

కీడెంచి మేలెంచవలెను.

కీటులేనిగోడ, కొండ్రలేని దుక్కి.

కీటు విడిచి గోడ పెట్టలేము.

## కు

కుంటి ఎద్దు రానిదేదూల మెత్తరు.

కుంజరాశియున్న గుహప్రవేశించునే సత్యహీనమైన జంబుకంబు.

కుంజరయూథము దోమ కుత్తుక చొచ్చినట్లు.

కుప్పలో మాణిక్యం.

కుంచెడున్నమ్మకు కూర్కు పట్టదు.

కుంచెడు గింజలకు కూలికిపోతే, తూమెడు గింజలు దూడలు తిని పోయినవట.

కుంచెడుంటే కుడికొప్పు, అడ్డెడుంటే ఎడమకొప్పు.

కులమింటి కోతి అయినా మేలు.

కుంచాలమ్మ కూడువేస్తే, మంచాలమ్మ మాయం చేసిందట.

కుంచంలో కదుళ్ళు పోసినట్లు.

కుంచమంత కూతురుంటే మంచంమీదే కూడు.

కుండలో గుఱ్ఱాలు తోలినట్లు.

కుండలోకూడుమాత్రం కుండలో ఉండాల. బిడ్డ గుండ్రాయి మాదిరి కావాల.

కుండలో కూడు కదలకుండా ఉండాల, బిడ్డలు మాత్రం పెరగాల.

కుండలో కూడుంటే, ముండకు నిద్రరాదు.

కుండలు దాచినా, కండలు దాచలేము.

కుండలు, చేటలు లేవని వండుక తినడం మానుకుంటామా.

కుండల దుమ్ము రోకళ్ళతో దులిపినట్లు.

కూన అని పెంచితే, గండు అయి కరవవచ్చినది.

కుండను మూయను మూకుడున్నదిగాని, లోకుల నోరు మూయనేమున్నది.

కుండమార్పు మనువులు కూడైనావస్తవి, కుమ్మయినా అవుతవి.

కుండ ఎప్పుడు వేటో, కుదురు అప్పడే వేఱు.

కుంటోడైనా ఇంటోడు మేలు.

కుంటిసాకులు-కొంటె మాటలు.

కుంటివాని పారుపత్తెము ఇంటిముందటే.

కుంటివాని తిప్పలు కుంటివానికి, గూనివాని తిప్పలు గూనివానికి.

కుంటివానికి కుయుక్తులెక్కువ.

కుంటి చేతులవాడు నువ్వులు తినని, బెదిరించినట్లు.

కుంటి గుఱ్ఱాలు తోలు కత్తులు.

కుంటిగుఱ్ఱానికి జారిందే సాకు.

కుంటి కులాసం, ఇంటికి మోసం.

కుంటి గాడిదకు జారిందే సాకు.

కుక్కకు జరికుచ్చులు కట్టినట్లు.

కుక్కకు కూడువేస్తే కూటికుండకు ముప్పు.

కుక్కకు గూడా కలిసివచ్చే కాలమని ఉంటుంది.

కుక్కకు ఏ వేషం వేసినా, మొరగక మానదు.

కుక్కకు ఏమి తెలుసు మొక్కజొన్న రుచి.

కుక్క కాటుకు చెప్పదెబ్బ.

కుక్కగోవుకాదు, కుందేలు పులికాదు.

కుక్క ఎక్కలేక కాదు చచ్చేది పెరుక్కోలేక.

కుక్క ఉట్టిచేర్లు తెంచగలదు గాని, పాలకుండ పడకుండా పట్టగలదా.

కుక్క, అతిమూత్రవ్యాధి బంధువైరం లేకుంటే గంటకు ఆమడదూరం పోతానన్నదట

కుక్క ఇల్లు సొచ్చి కుండలు వెదకదా.

కుంభకర్ణుని నోటికి అరకాసు మజ్జిగా.

కుంపట్లో తామర మొలిచినట్లు.

కుందేళ్ళతో గూడ పరుగెత్తి, కుక్కలతో గూడ వేటాడినట్లు.

కుందేలు దొరికేవేళకు, కుక్కకు బయటికి వచ్చిందట.

కుందేలు కాలు నాకుకొన్నట్లు.

కుందేటి కొమ్ము సాధించినట్లు.

కుండ వేరైతే, కులం వేరా.

కుండవెళ్ళి బిందెకు తగిలినా, బిందెవచ్చి కుండకు తగిలినా కుండకే నష్టం.

కుండలోలేనిది నా సిండలోనుండి తెచ్చిపెట్టనా- అన్నదట.

కుండలో మెతుకులన్నీ పట్టి చూడవలెనా.

కుక్కను గుట్టంవలెసాకి దొంగవస్తే రెడ్డి మొరిగినాడంట.

కుక్కను తెచ్చి అందలంలో కూర్చోబెడితే, కుచ్చులన్నీ తెగగొరికిందట.

కుక్కను కొట్ట బచ్చెనకోల కావలెనా.

కుక్కను ఎక్కితే సుఖమూలేదు, కూలబడితే దుఃఖమూ లేదు.

కుక్కను అమ్మితే డబ్బు మొఱుగుతుందా.

కుక్క దాటలేక గాదు, పెరుక్కోలేక బాధపడేది.

కుక్కదానం పట్టి అయినా కుటుంబాన్ని పోషించాలి.

కుక్క తోకపట్టుకుని గోదావరి ఈదినట్లు.

కుక్క తోక వంకర దీర్చలేనివారు ఏటివంక దీర్చగలరా.

కుక్క కూయనేమి గుట్టమునకు లెక్క.

కుక్క తీసిన గొయ్యా నక్కతీసిన గొయ్యా.

కుక్క చింపిన విస్తరైనట్లు.

కుక్కకు పెత్తనమిస్తే, చెప్పులన్నీ కొరివి పెట్టినదట.

కుక్కకు పెత్తనమిస్తే కుండలు కెలకదా.

కుక్కకు పుట్టేదంతా గొక్కిరి పండ్లే.

కుక్కకు పులితోలు కప్పగానే కరవడం మానుతుందా.

కుక్కకున్న గుణము, గుఱ్ఱమునకు లేదయా.

కుక్కకు నేయికూడు బెట్టడం, చెడ్డజాతికి విద్య చెప్పినట్లు.

కుక్కక జలతారు టోపి బెట్టినట్లు.

కుక్కవస్తే రాయి దొరకదు, రాయిదొరికితే కుక్కరాదు.

కుక్కవంటి మనసు కూర్చుండనిచ్చునా.

కుక్కలు మొరుగుతుంటవీ, సాతు సాగి పోతూనే ఉంటుంది.

కుక్కలు కుక్కలూ పోట్లాడుకుని, కూట్లో దుమ్ము పోసుకున్నాయట.

కుక్కలు ఏకులు వడికితే, గుఱ్ఱాలు చీరలు కడతాయి.

కుక్కలకు కులం పంచాయతా.

కుక్కల రంది ఏమిటంటే, చిత్తకార్తె పెట్టిందేమో చూడమన్నాడట.

కుక్కరపు ఊరిదారి చూపితే, నక్కరపు కాటిదారి చూపును.

కుక్క మొరిగితే జంగం పరపతి పోతుందా.

కుక్క ముట్టినకుండ అక్కఱకు వస్తుందా.

కుక్క బుద్ధి దాలికుంటలో ఉన్నంతసేపే.

కుక్క బలిస్తే గోనెలు మోస్తుందా.

కుక్క బతుకు- నక్కచావు.

కుక్కపైన కంబళి వేయగానే గంగిరెద్దు అవుతుందా.

కుక్కనోటికి టెంకాయ అబ్బునా.

కుక్కను ముద్దుచేస్తే, మూతెల్లా నాకుతుంది.

కుక్కను సింహాసనమున కూర్చుండబెట్టినా వెనుకటి గుణం మానదు.

కుక్కను పందివలె పెంచి దొంగవస్తే ఆలుమగలే మొరిగినారట.

కుక్కను పెంచితే గండాయె, కూటికుండకు చేటాయె.

కుట్లుమొయ్యతిని కుప్పకావలి పొమ్మంటే, అగులు బుగులు కాలమత్తా అరలో పండు కుంటా నన్నాడట.

కుట్టినమ్మ కుదుట్లో ఉంటే, కూసినమ్మ గయ్యాళి.

కుట్టినతేలు గుణవంతురాలు, కూసినమ్మ కుక్కముండ.

కుట్టిన చెవికి బుడగలు లేవు, మధ్యాహ్నాం సద్దికి ఉప్పలేదు.

కుట్టిన ఏడు కుట్టెండ, మరోఏడు మట్టెండ, మూడో ఏడు మొదలెండె.

కుట్టితే తేలు, కుట్టకుంటే కుమ్మరిపురుగు.

కుట్టి కుట్టి గుంజగానికి దుప్పటి నేయించినట్లు.

కుట్టని రవిక చేతులో వున్నాసరే, ఏలని మొగుడు ఊరిలో ఉన్నాసరే.

కుటిల మానవులకు గుణమేల కలుగురా.

కుజనుడౌ వైద్యుండు ప్రజకు రోగముగోరు, సామాన్య విప్రుండు చావు గోరు

కుచ్చెలక్రింద త్రాచువలె.

కుచ్చి కుదుటిలో పెడితే, విచ్చుకొని వీధిలోకి వచ్చినట్లు.

కుక్కి చక్రమే గోల చేసేది.

కుక్కస్వారీకి కుచ్చులజీనా.

కుక్కసింహమగునె గోదావరికి బోవ.

కుక్క సంతకుపోయి వచ్చినట్లు.

కుడువబోతు కూరలరుచి అడగడమెందుకు.

కుడువబెట్ట కంచ మారడి గొనినట్లు.

కుడువకూడు, తినగుగ్గిళ్ళు తలకు చమురు తరుణిగల నంబితనమే మేలు.

కుడుమువలె దాచిందిఅంటే, అమ్మా కుడుములు వండమన్నట్లు.

కుడుముల వండని ఆడుదీ, కూనిరాగం తీయని మగవాడూ ఉండరు.

కుడుములు తిన్ననాడే కుట్టువెళ్ళదు.

కుడుము మింగేవానికి అప్పడాలు ఒక లెక్కా.

కుడుము చేతికివస్తే పండుగనేవాడు.

కుడుము మంచిదైనా కడుపు మంచిదికాదు.

కుడితి మరుగు బట్టి విడినీరు త్రాగునా.

కుడితి మరుగు బట్టె కూసిన చేపునా.

కుడితి పులుపే బట్టె బలుపు.

కుడితి కుండలో పడ్డ ఎలుకవలె.

కుడిచేతితో ఇచ్చి ఎడమచేత్తో తీసుకున్నట్లు.

కుడిచేతికున్న మన్నన ఎడమచేతికేది.

కుడిచెయ్యి చేసేదానం, ఎడమచెయ్యి ఎఱుగరాదు.

కుడికాలు పెడితేకులక్షయం, ఎడమకాలు పెడితే వంశక్షయం.

కుడికన్ను కుదెయ్యడం, ఎడమకన్ను ఎగురెయ్యడం.

కుట్టేవారు కుడితే చెవులు నొప్పెట్టవు.

కుక్క మొఱిగితే జంగం పరువుపోతుందా.

కుట్టేవాడికి కుడితట్టు చీదేవాడికి ఎడమతట్టు ఉండరాదు.

కుప్ప విత్తనాలు చప్పనారు.

కుక్కపని గాడిద చేసినట్లు.

కుప్పలో ధాన్య మున్నట్లు

కుప్పలో కేడిగింజ- కులంలో కులాల కోడలు.

కుప్పపై పండుకుని- ఉప్పరిగ కలకన్నట్లు.

కుప్ప పీకేదొంగ, పరిగి ఏరుకొనేవానిని బెదిరించినట్లు.

కుప్ప తగులబెట్టి, పేలాలు వేయించుకున్నట్లు.

కునుకుబట్టి చుట్టు దవాగ్ని

కునికిపాట్లు పడేవానికి కూలబడి తన్నే వాడే తండ్రి

కుక్క సంతకుపోయినట్లు

కనప్పండుగనాడు కంచంలో ఎముక ఘల్లుమంటే కాశీలో గంట మ్రోగించి నంత పుణ్యం.

కుదురు పడ్డ కాపురము కూలగొట్టకపోతే నీకు ఱంకు మొగుడినే కాదన్నాడట.

కుదవ సొమ్ముకు కొంత హాని

కుక్కలు కూసినంత మాత్రాన ఏనుగు పరువుపోతుందా

కుదిరెకు గుఱ్ఱమంటే, పూనెకు పుఱ్ఱమన్నాడట

కుదిర్చినదే వైద్యం, మాన్పినదే మందు

కుమ్మర ఆవములోయిత్తడి ముంత దొరుకునా

కుత్సితునకు నేల గురుదేవతా భక్తి

కుత్తుకలబంటి తామరతూండ్లకు

కుడువమంటే పొడువ వచ్చినట్లు

కుడవబోతూ కూరాకు రుచి అడిగినట్లు

కురూపీ ఏమి చేస్తున్నావంటే, సురూపాల వెక్కిరిస్తున్నాను అన్నట్టు

కురూపి పొత్తుకంటే సురూపి తిట్టుమేల

కురవోళ్ళపిల్ల బాయిల పడితే, ఎలగోల్లపిల్ల ఎక్కి ఎక్కి ఏడ్చిందట

కుయుక్తుల మాయల విట్టవీగు నియ్యోగులు అనాథయోగు లవయోగులు.

కుక్కను కొట్టితే యిల్లంతా పారుతున్నది

కుమ్మిమిటే కూతురా అంటే అవ్వకు ఆంకుమొగుడే అన్నదట.

కుమ్మెతక్క పూలుగుచ్చితే కురిమెళ్ళ కామాక్షమ్మ కులికివస్తుంది.

కుంపట్లో తామర మొలిచినట్లు

కుండల్లో గుర్రాలు తోలేవాడు

కుంటి కులాసం యింటికి మోసం

కుమ్మరావంలో రాగిముంత లేరగలమా

కుమ్మరావంలో గచ్చకాయ వేసినట్లు

కులవిద్యకు సాటిరావు గువ్వలచెన్నా

కులమెఱిగి చుట్టము, స్థలమెఱిగి వాసము

కులమెఱిగి కోడలిని, ఆణెమెరిగి ఆవును తీసుకోవాలి

కులము వాళ్ళను చూస్తే కుక్కకు కోపం గుఱ్ఱానికి సంతోషం

కులము మొదలే చెడ్డ కూలేపోమానంబు

కులము తప్పినవాడు బంతికిముందు, కూరగాయలవాడు సంతకుముందు

కులము తక్కువవానికి నీటు ఎక్కువ

కులము తక్కువవాడు కూటికి ముందు

కులము చెఱిచే వారేగాని కూడు పెట్టేవారు లేరు

కులము చెడ్డా, సుఖం దక్కవలె

కులముకాదు, స్థలముకాదు, కుమ్మరివారిపిల్ల కోరి, దయ్యమైపట్టింది

కులముకన్న నెన్న కలిమి ప్రధానంబు

కులమింటి కోతి అయినా మేలు

కులనాశకుడైన కొడుకు దీర్ఘాయువైన నేమి లేకున్న నేమి.

కులటబిడ్డ కొడుకగునా, మెఱపు దీప మగునా

కులంలో ఒద్దికుండి, నీరుడురోగం లేకుంటే, కుక్క ఆమడపోయి వస్తానన్నదట.

కులంగాదు తలంగాదు, కురవోళ్ళ పిల్ల దయ్యమై పట్టిందట.

కులంకొద్దీ గుణం

కులంకన్నా గుణం ప్రధానం

కుఱ్ఱవాడి గుణగణాలు తెలుసునుగాని, చెవులకమ్మల సంగతి మాత్రం తెలీదు అన్నట్లు

కుసివెళ్ళి గొడ్డలిలో దూరి, కులానికే చేటు తెచ్చినట్లు

కుళ్ళేవాళ్ళ ఎదుటే కులకమన్నారు

కుళ్ళేవాని ముందు గునిసినట్లు

కుళ్ళుబోతువాడు గుడిసె కట్టితే, కూలినదాకా ఒకటే పోరు

కుళ్ళి కుళ్ళి కాయనష్టి, కాలికాలి కట్టెనష్టి

కులికేదాన్ని ఒలికిలో పెడితే, ఒలికంతా చెడ కులికిందట

కులానికి సొద్దు అంటే, చిన్నప్పడేవేటుపడ్డాను అన్నట్లు

కులానికి కులం తెగులు, నీటికి పాచి తెగులు

కులానికి ఇంత అంటే తలా గోరంత అన్నట్లు

కులహీనమైనా వరహీనం కారాదు.

## కూ

కూచుంటే లేవలేదు, కూరచట్టి దించలేదు మాబావ కొట్టొస్తడే నాకు నవ్వొస్తదే

కూచుంటే లేవలేదు, కూరకట్ట లమ్మలేదు, కొట్టొస్తడమ్మా నాకు నవ్వొస్తది

కూచిపూడిలో కుక్క మొరిగినా సంగీతమే

కూటికి పేదయితే కులానికి పేదా.

కూచిపూడి దొంగతనానికి కట్టా చెప్పలు కావలెనా

కూచమ్మ కూడబెడితే, మాచమ్మ మాయం చేసిందట

కూచం ఇంటికి బరువైతే, మీసం రోషానికి బరువౌతుందా

కూడూగుడ్డా అడగకపోతే, బిడ్డనుసాకినట్టు సాకుతాను అన్నాడట.

కూకున్న కూతురు కూలిపోయింది చేసిన కోడలు చేవ దేలింది.

కూడు ఉడకలేదని కుండట్టుక కొట్టాడట

కూడు ఉంటే కులగోత్రాలెందుకు

కూడుఅయితే కద్దుగాని, కులస్థులకు వెరచి వచ్చినాను

కూడుండగానే కులాలవాళ్ళ కుడిపైట మారదు

కూతలా భాటాలేగాని కుప్పలో గింజలేదు

కూడినకొద్దీ కుండలమ్ముకొని తిన్నట్లు

కూడా తిని కుల మెంచినట్లు

కూడలి కాపురం కుతకుతలు, వేరడి కాపురం వెతవెతలు

కూతురను కుంచెడిస్తే తల్లియని కంచెడు బెట్టినదట.

కూడబెట్టిన సొమ్ము కుడువనురాదు

కూడబెట్టినవాడు కుడువ నేర్చునా

కూన అని పెంచితే గండు అయి కరవవచ్చినది

కూటిలోని రాయి తీయలేనివాడు ఏటిలోని రాయి తీయగలడా

కూటిమీదా ఆశ, మీసంమీదా ఆశ.

కూటిపేద తోడు పోగొట్టుకొంటాడు

కూనపులికి లేడితీటా

కూటికుండ కుక్క ముట్టినట్లు

కూటికుంటే కోటి కున్నట్లు

కూటికి లేకున్నా కాటుక చుక్క మానదు

కూటి కియ్యని విటకాని పోటుమెందు

కూటికి పేదయితే కులానికిపేదా

కూర్చుండి లేవలేడుగానియెగసి తాటికాయలు తన్నుతానన్నాడట.

కూటికి జరిగితే కోటికి జరిగినట్లు

కూటికి గింజలు పనికి కొరముటులేక చేసేసేద్యం రోత

కూర్చుండి లేవలేడుగాని వంగుండి తీర్థం వెళ్ళుతానన్నాడట.

కూటికి గతిలేదుగాని, కుంటెనలకు ముత్యాలు.

కూతురు కనకలేకపోతే, అల్లుడుమీదపడి ఏడ్చినట్లు

కూతురి పురుడుకుండల్లో కోడలి పురుడు కొండల్లో

కూలికి వచ్చి పాలికి మాట్లాడినట్లు

కూతురికి మంగళవారం శుక్రవారం కోడలికి దివ్వెలు దివ్వెలు

కూతురికి దొరికేదంతా కుళ్ళాయి మిండగాళ్ళే

కూటికి గతిలేదుగాని, మీసాలకు సంపెంగ నూనె

కూత లార్భాటమేగాని, కుప్పలోయిత్తులులేవు

కూడు, గుడ్డా అడక్కపోతే, బిడ్డను సాకినట్టు సాకుతానన్నాడట.

కూడువేడైతే కూరాకు నంజినట్లు

కూడు వండుట గంజి కొరకా

కూతురి తప్పు గూట్లోనూ, కోడలు తప్పు కొలువులోను

కూడు వండని ఆడది, మంచం అల్లని మగవాడూ ఉండరు

కూడు లేనమ్మకు గుడ్డలేనివాడు జతపడ్డట్లు

కూడులేక కూరదిన్న ఆకలి దీరునా

కూడు పెట్టినామెను తొడవిందు అడిగినట్లు

కూడు పెట్టడు, గుడ్డ ఇవ్వడు, నామీద ప్రాణమే అన్నట్లు

కూడు పారవేసి, కొప్పెర నాకినట్లు

కూడు చీర లేని చోటు కొరగానిది

కూడు గుండెకాయ, మెతుకు మేనమామ

కూడు కలుగగానే కులం మరచిపోతారు

కూడు గుడ్డ తాను గోరునా దైవంబు

కూడు ఒల్లనమ్మను కఱవేమి చేస్తుంది

కూడుఎక్కువైతే కువ్వాడ మెక్కువ

కూడు ఉడికిన వెనుక పొయ్యిమండును, కులం చెడ్డ వెనుక బుద్ధి వచ్చును.

కూర్చుంటే మరామేకు, నుంచుంటే మరామేకు

కూర్చుంటే కుక్కయినా కఱవదు

కూర్చుంటే కుంటి, లేస్తే లేడి

కూరిమి విరసంబైనను నేరములేతోచుచుండు

కూరిమిగల దినములలోనేరము లెన్నడును కలుగనేరవు

కూరలో కసవేరినట్లు

కూరలేని తిండి కుక్క తిండి

కూరకు తాలింపు, చీరకు జాడింపు

కూర ఎంతైనా కూడుకాదు

కూనా మొగుడూ కూటికేడిస్తే, అవ్వ అంకుమొగడి కేడ్చిందట

కూనలు కూటి కేడిస్తే, అవ్వ అంకు మొగుడి కేడ్చిందట

కూనలమ్మ సంగీతంవింటే పుణ్యమూ లేదు, వినకుంటే పాపమూలేదు

కూన పులికి లేడి దేటా

కేన అని పెంచితే, గండ్రై కరవ వచ్చిందట

కూతుళ్ళు కన్నమ్మ కుశలేసులలో, కొడుకులు కన్నమ్మ లబ్బీసులో

కూతుళ్ల కన్నమ్మకు కుర్చీపీటలు, కొడుకులు కన్నమ్మకు గోడపంచలు

కూతురు బిడ్డవని కోరి తెచ్చుకొంటే నాకై కొరివైనావా నామనమరాలా

కూతురు చెడితే తప్పు తల్లిది.

కూసికూసి గుంటనక్క గూదెల్లి చచ్చిందట.

కూసి, కుక్క దువ్వునం తెచ్చుకొన్నట్లు

కూశమ్మ కూడబెట్టితే మాశమ్మ మాయంచేసిందంట

కూలివాడి ప్రొద్దా, క్రుంకవేప్రొద్దా

కూలినాలిచేసి కుదురాల ఉండక, మొగుణ్ణి కట్టుకొని సగమైపోతినే అందట.

కూలిబంటు కొకమాలబంటు, మాలబంటు కొక మద్దెలకాడు

కూలిచ్చినవాడు, పనిగొనక మానునా

కూలిచేస్తే కుండకాలె, లేకుంటే పొట్టకాలె

కూలి కూటికిరాదు, లేకిచేతికిరాదు

కూలి కుండకురాదు అంకు పన్నుకురాదు

కూలికి వచ్చి పాలికి మాట్లాడినట్టు

కూలికి ఏడిస్తే కొలుకులు తడౌతవా

కూలబడిన కుండ  కుదురుట అరుదయా

కూర్చోమంటే గుద్దకు, తినమంటే నోటికి తెగులు

కూర్చున్నవానికి కుప్పలు తిరిగినవానికి తిప్పలు

కూర్చుండి లేవలేనమ్మ వంగుని శివరాత్రికి వస్తానన్నదట

కూర్చుండి లేవలేడుగాని, ఎగసి తాటికాయతంతానంటాడు

కూర్చుండి తింటే, గుళ్ళుగోపురాలు ఆగవు

కూర్చుండి తింటూ ఉంటే, కొండయినా కరిగిపోతుంది

కూర్చుండి చేసిన పాపం గుడి కట్టినా పోదు

కూర్చుండి కూడు వండలేను వంగుండి తీర్థం వస్తాను అన్నట్లు.

కూసేగాడిద వచ్చి మేసేగాడిదను చెఱచిందట

కూసుముండ నోరు కుట్టుపెట్టితే, అయ్యవారా, ఏం టెంకాయకు పసుపు పూయ లేదు అన్నదట

కూసి కూలిమాల కుక్కయై పోయెరా.

## కృ

కృష్ణా స్నానానికి కొండు భొట్లాజ్ఞా

కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు

కృతఘ్నునికి చేసిన మేలు

కృత్తికలో కుతికె పిసుకుడు

కృతమెఱుంగని వానికి మిత్ర ద్రోహమెంత

కృషితో నాస్తి దుర్భిక్షం- జపతో నాస్తి పాతకం

కృతఘ్నుత ప్రతిదేశంలో ప్రతివాతావరణంలో మొలిచే కలుపు మొక్క

## కె

కెంపు నేనెఱుగునా కోతికివలెరెండుకొమ్మలుండు

## కై

కైకపుట్టి చెరచెగా రాము పట్టంబు

## కొ

కొండంతరాగం తీసి, పిచ్చికుంట్ల పాట పాడినట్లు.

కొండంత రాగం తీసి తుంబదీలో అన్నట్లు.

కొండంత మదపుటేనుగు తొండము లేకుంటే జంత్రము కీలూడినట్లు.

కొండంత దేవుడికి గోరంత బెల్లం నైవేద్యం.

కొండంత దేవుడికి కొండంత పత్రి పెట్టగలమా.

కొండ తలకింద బెట్టుకుని రాళ్ళు వెతికినట్టు.

కొండంత దూదికి కొండెంత నిప్పెందుకు.

కొండంత తెలివికంటే గోరంత కలిమి మేలు.

కొండంత తన తప్పు గోరంత, గోరంత ఒరుతప్పు కొండంత.

కొంటె రానిది కొసరితే వస్తుందా.

కొంటిమి, తింటిమి, కోలాట మెందుకు.

కొంచెపు నరుసంగతి అంచితముగ కీడుదెచ్చు.

కొంగు తడిస్తే వగపుగాని, కోకంతా తడిస్తే వగపేమి

కొండతో తగురు పోట్లాడినట్టు.

కొంగు తడిస్తేచలిగాని, కోకంతా తడిస్తే ఏం చలి.

కొంచెమైనను పంచి కుడువ మేలు.

కొంగు తాకితే కోటి వరహాలు.

కొండనాలికకు మందు వేస్తే వున్న నాలుక ఊడిపోయినట్టు.

కొంగు తగిలినా కొంత మేలే.

కొంగవంటి ధ్యానముచే తన కోర్కెలు నెరవేరునా.

కొంగలు గూమికూడి కొరకవాబోదెలు.

కొండమంగలి గొరిగినట్టు.

కొంగ జపము చేపల కొఱకే.

కొంగ కన్నులు మూసుకొనగానే దేవతల ధ్యానమగునా.

కొండ మింగేవానికి గోపురము అడ్డమా.

కొండమిరపకాయకు కారం జాస్తి, పొట్టివాడికి బుద్దులు జాస్తి.

కొండలు మింగేవానికి గోపురాలడ్డమా, గుడి మింగేవానికి లింగమడ్డమా

కొండమంగలి గొరిగినట్లు.

కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు.

కొండమీద నుంచి బండ దొర్లించినట్టు.

కొండను తల క్రింద పెట్టుకుని రాళ్ళకు వెదికినట్లు.

కొండను చదరపెట్టి ఉలవ జల్లినట్లు.

కొండతో తగరు ఢీకొన్నట్లు.

కొండకు ఒక వెంట్రుక ముడివేస్తే, వస్తే కొండే వస్తుంది. పోతే వెంట్రుకే పోతుంది

కొండకింద మెరక తూము కింద మెరక మంచిది.

కొబ్బరి చెట్టు యెందుకు యెక్కుతావురా అంటే దూడగడ్డి కోసరము యెక్కుతా నన్నట్టు

కొండకు కట్టెలు, కోనేటికి నీళ్ళు మోసినట్లు.

కొండ అద్దమందు కొంచమై ఉండదా.

కొండంత మొగుడే పోగా, పిడికెడు బొచ్చుకు ఏడ్పెందుకు.

కొలిచేవాడు గుడ్డి, కొలిపించుకొనేవాడూ గుడ్డి.

కొంప చెరుపకురా సుపుత్రా.

కొంప అంటుక పోతూ ఉంటే నీళ్ళబాన నిప్ప దగ్గఱ పెట్టిందట

కొప్పన్నామె ఎటు తిప్పినా అందమే

కొందఱిని కొంతకాలం ఏమర్చవచ్చునుగాని, అందఱిని అంతకాలమూ ఏమరించ లేము

కొండ్రను నమ్మినవారికి కొదువలేదు

కొండూరు జంగాలు, తరుణాయి సన్నాసులు

కొయ్యబొమ్మతెచ్చి కొట్టినా పలుకునా

కొండీ కొండీ కొడవలిటు తేవే అంటే, చస్తి నీ కాళ్ళకు మ్రొక్కుత , దీపమిటుతే అందిట.

కొండవీటి దండుముండా, కుండలిటు తేవే

కొండవీటి చేంతాడు

కొరివితో తలగోక్కున్నట్లు

కొండవలె వచ్చి, బెండువలె తేలినట్లు

కొండవలెవచ్చి మంచువలె తేలినట్లు

కొండలు పిండి కొట్టినట్లు

కొండలుపడ్డ కొన్నాళ్ళకు కోనలూ పడును

కొండముచ్చు పెండ్లికి కోతి పేరంటాలు

కొండముచ్చునకు కోతియే విందౌను

కొండమీదికి భక్ష్యాలకు పోతే, కొండమీద పాయసం పోయిందట

కొండమీదనెక్కి గుఱుతెఱుంగ వశమె

కొండ మీద నుండి పడ్డవానికి గాయాలెన్ని- అన్నట్లు

కొడుకు బిడ్డకు, కూతురు బిడ్డకు తాత ఒకడే

కొడుకు బాగుండాల కోడలు ముండమొయ్యాల

కొడుకు పెండ్లి సంగతి యోచించేటప్పడు మనమళ్ళ మనవర్తి సంగతి గూడ మనసులో బెట్టుకోవాల

కొడుకు కలిగినంత కులముద్ధరించునా

కొడుకు ఏడ్చిన ఏడ్పుకు అబ్బ బందారాకు మోయలేక చచ్చినాడట

కొడితే కొట్టాడుగాని కొత్త కోకెట్టాడు

కొట్టినా వంగని కొడుకు, తిప్పినా తిరగని మీసం

కొట్టావద్దు, తిట్టావద్దు, వట్టలుపిసికితే వాడే చస్తాడు

కొట్టక ముందే ఏడుస్తావేమంటే, ముందు కొట్టబోతావని ఏడుస్తున్నానన్నట్లు

కొటిపి దిన్నెలో గుడిసె వేసినట్లు

కొటారు కొల్లపోతున్నది అంటే, పాలివాడు లేకుండ చూడరా అన్నాడట

కక్కోకశాస్త్రవిదులు నరసన్నుతు లందుదురు గాని, భక్తి శాస్త్రసంవిదులు కారు.

కొక్కుబోనులోన చిక్కి చచ్చినరీతి

కొక్కొరొకో అనగానే తెల్లవారినట్లా

కొక్కు తిండియాశజిక్కిచచ్చినకైవడి

కొక్కిరాయుళ్ళలో కొంగ ఘనము

కొక్కిరాయి కొక్కిరాయి ఎందుకు పుట్టావే, అంటే చక్కని వాళ్ళని వెక్కిరించటానికి అన్నదట.

కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు

కొత్తనీళ్ళకు చేప లెదురెళ్ళినట్లు

కొత్తదొాక వింత, కోడీకల బొంత

కొత్తది నేర్వలేదు, పాతది మరువలేదు

కొత్తది గొట్టెల మడుగు పాతది బట్టెల మడుగు

కొత్త జవ్వనమునకు గురుతలేదు

కొత్త చీపురు బాగా ఊడ్చు

కొత్త చింతకాయతొక్కు కొత్త చుట్టరికము రుచి

కొత్తగుడ్డకు రంగు పట్టినట్లు పాతగుడ్డకు పట్టదు

కొత్తగిత్తల నాగలి-కొత్తసాగు ఏగిలి

కొత్తగా సిరివస్తే అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట

కొత్త గదరా కొమ్మా అంటే మరగనీరా ఇరగ తందాం అన్నట్లు

కొత్త కృషికి పాత తరినేల

కొత్త కలిమిసేవ కత్తిమీద సాము

కొత్త ఒకవింత, పాత ఒక రోత

కొత్త ఎద్దు పేడ ఇంటిల్లపాది ఎత్తినట్లు

కొత్త ఆవకాయ, కొత్త పెళ్ళాము రుచి

కొత్త అప్పకుపోతే, పాత అప్ప పైన పడ్డదట

కొడుకు ముద్దు, కోడలుమొద్దు

కొడుకు మర్మం కన్న తల్లి కెరుకగాక, అడవిలో తిరిగే అయ్యకేమి తెలుసు

కొడుకు మనవాడైతే కోడలు మనదౌతుందా

కొన్నది వంకాయ, కొసరింది గుమ్మడికాయ

కొన్న దగ్గఱ కొసరుగాని, కోరినదగ్గఱ కొసరా

కొన్న కాంతలు వన్నె చీరలు దైవలోకమగునా

కొన్న అంగడిలోనే మారుబేరమా

కొనైనా కొసకు నూనే రాయాలి

కొనేవాడికి కోటికళ్ళయితే అమ్మేవాడికి అవిటి దొకటేచాలు

కొనేది కొయ్యగూర, తినేది చెంచలకూర

కొని తింటూ ఉంటే కోమటినేస్తం ఇచ్చి తీసుకుంటా ఉంటే ఈడిగ నేస్తం

కొనలేదు అనలేదు కొడుకుపేరు సోమలింగం

కొనజాలకు కోతిపుడితే, కులమువాళ్ళంతా, కుంటికుక్క అని పేరు పెట్టారు

కొనగా తీరనిది, కొసరితే తీరునా

కొద్దివానలకే ఔక్కల పురుగులు

కొద్ది కొద్దిగా తీస్తే కొండయినా కరిగిపోతుంది

కొత్త సేద్యగాడు ప్రొద్దెరుగడు

కొత్తశింగంపై నాశనము

కొత్తవైద్యునికంటె పాత రోగిమేలు

కొత్త మురిపెము కొమ్మన్నా తెల్లగ కొట్టరా మడేలా

కొత్త భక్తురాలు ఉడుకు ఊబిది పూసుకొని, నొసలుకాలేనే పేరమ్మా అన్నదట.

కొలిమి వీధిలో సూదులమ్మినట్లు

కొలను లెండినంత కొక్కెర లుండునా

కొలని హంసలకడ కొక్కెరలన్నట్లు

కొఱ్ఱు ఇంటికంబమగునా

కొఱ్ఱల సేవ్యం కూటికైనా రాదు

కొఱ్ఱ గింజంత కోడలిని చూస్తే, కొండంత జ్వరం వచ్చిందట

కొఱ్ఱకు నక్క కొఱ్ఱ

కొఱవి పెట్టేవాడు కొడుకు, కూడుపెట్టేది కూతురు

కొఱివితో తల గోకుకొన్నట్లు

కొఱతనపడేవాడు ఒకడు, కూర్పులు లెక్కపెట్టేవాడొకడు

కొఱకబోతే పడికట్లు ఉరికిమీద పడ్డట్లు

కొరగామికి మేర ఎద్ది

కొయ్యరా కొయ్యరా పోలిగా అంటే, టంగుటూరి మిరియాలు తాటి కాయలంతేసి అన్నాడట

కొయ్యబొమ్మ దెచ్చి కొట్టినా పలుకునా

కొమ్ములు చూచి బేరమాడినట్లు

కొమ్ము మాడ కూలుస్తుంది

కొప్పున్నామె ఎటు తిప్పినా అందమే

కొప్పకు సగరం అందము, చెప్పకు తగులం అందము

కొన్నాళ్ళు చీకటి, కొన్నాళ్ళు వెన్నెల

కొన్నాక తినక మానడు

కొన్నవాడికన్నా తిన్నవాడే మేలు

కొసరిన కూరలోగాని పస ఉండదు

కొసరకాబోతు నాబోతు క్రుమ్ములాడ, నడిమి లేబెయ్యగతి

కొవ్విన ఎండ్రకాయ కలుగులో నిలువనట్లు

కొల్లేటి వ్యవసాయం గొడ్ల వినాశనం

కొల్లేటి వ్యవసాయానికి కోతకూలి దండుగ

కొల్లేటిలో పండే పంటలో లెక్కేగాని చచ్చే దున్నపోతులకు  లెక్కేలేదు

కొల్లేటి పంట కూటికే చాలదు

కొల్లుమునిగినా కొన్నాళ్ళకు కోనా మునుగుతుంది

కొల్లకుపోయి పైచీర కోల్పోయినట్లు

కొలువుకన్న గోపాలనేనయం

కొలుచుదంచుట పొట్టుకొరకా

## కో

"కో"అంటే కోటిమంది

కోకకు బెట్టిన గంజి కూడిరాదు

కోకడాపుతో కోరిక లీడేరేనా

కోతిచేతి పాముపలె

కోకలు వెయ్యున్నా, కట్టుకొనుట ఒకటే

కోటగోడల ఇల్లు, తాటాకుల పందిరి

కోటచక్కదనము గమిడి చెప్పినట్లు

కోతికి జల్తారుకుళ్ళాయిపెట్టినట్లు

కోటలో కొల్లవంక ధారలో పోయినట్లు

కోటలో పాగా వేసినట్లు

కోటి అడుగులో కోటివర్ణాల భూమి

కోతిచేతి పూలదండ

కోడలు వచ్చినవేళ కోడెలు వచ్చిన వేళ

కోడలు నలుపైతే కులమంతా నలుపగునా

కోడలు గృహప్రవేశం, అత్త గంగా ప్రవేశం

కోపం పాపకారణం

కోడలు కొడుకును కంటాను అంటే, వద్దనే అత్త ఉన్నదా

కోడలు కొట్టిన కుండ కొత్తకుండ, అత్త కొట్టిన కుండ అడుగోడు కుండ

కోడలిదాని మొగుడు కొట్టం పట్టుకొని ఏడ్చినాడట

కోడలికి బుద్ధిచెప్పి అత్తే ఱంకుపోయిందట

కోడలికి బుద్ధిచెప్పి అత్త తెడ్డునాకిందట

కోడలా నీ భోగమెంతసేపే అంటే, మా అత్త మాలవాడకుపోయివచ్చిందాక అన్నదట

కోడలా కోడలా కొడుకు కోడూరుకపోయనే, నీకు కోకెక్కడదే అంటే, అత్తా అత్తా మామ మడమనూరు పోయెనేనీకు మెట్టెలెక్కడివే అన్నదట

కోటివిద్యలు నేర్చినా, కొల అచ్చితే కొలవలె కాదు

కోటి విద్యలు కొంఢ్రకు లోకువ

కోటివిద్యలు కూటికొరకే

కోటివిద్యలకంటే కోరుకు పొలం దున్నడం మేలు

కోటిపల్లి గుళ్ళు ఎవరు కట్టించారో తెలియదుకాని,అంతర్వేది గుళ్ళు నేను కట్టించ లేదు అన్నాడట

కోటికి లాగితే బిళ్ళకు బిళ్ళకు లాగితే కోటికి

కోటికి పడగెత్తువాణ్ణి, పదివేల కాపవై బ్రతుకుమన్నట్లు

కోటవఱకు ఏటివఱకు సాగనంపవలెను.

కోడు ఒకడు తీస్తే కొమ్ము ఒకడు తీస్తాడు.

కోడి ఱెక్కార వేస్తే, గొప్పవాన

కోడిపెట్ట ఎక్కడున్నా మనసు గుడ్లమీదే

కోడిపిల్లకు గొట్టెపిల్లను బలాదూరు తీసినట్లు

కోడిని తిట్టినతిట్టు కోడలి కెఱుక

కోల ఆడితే కోతి ఆడును

కోడిని కోసే ఇంట్లో కొరకొర తప్పదు

కోడిని కోసి, గోత్రానికంతా పగ ఐనట్లు

కోడిని అడిగి మసాలా నూరుతారా

కోలలేని పెట్టు, తాడులేని కట్టు

కోడి నలుపైనా గుడ్డు తెలుపే

కోడి తొక్కొడు, గాడిద ఎక్కుడు

కోడిగుడ్డుతో కొండలు బద్దలు కొట్టగలడా

కోతి పిడికిలి

కోడిగుడ్డు కొట్టను గుండ్రాయి కావాలా

కోడిగుడ్డుకు ఈకలు తీసినట్లు

కోడిగుడ్డంత సంసారంలో కోరిక లేలా

కోతిపుండు బ్రహ్మారాక్షసి

కోడి కొత్త అప్పులు, వండి పాత అప్పులు తీర్చును

కోడికూత, కాడి పూత

కోడి, కుంపటి లేకపోతే తెల్లవారదా

కోతీ గురువింద సామ్యము

కోడి కుళ్ళగించేది అంతా పెంటకుప్పలే

కోడికి పుట్టిన పిల్ల కొక్కొరొకో అనక ఏమంటుంది

కోడికి గజ్జెలు కడితే కుప్ప కుళ్ళగించదా

కోలలేని పెట్టు, తాడులేని కట్టు

కోడికి ఉన్న కోర్కెలతో పిల్లి కేమి అక్కఱ.

కోతిచేతి పూలదండ

కోతిచేతిపాముపలె

కోళ్ళకు రెక్కలూ తాళ్ళకు చండ్లూ వున్నట్లు

కోతిచావు-కోమటి ఱంకు

కోతిగుంపులు పాడు కొడవలూరు

కోతి గెంతడం సాయబు సంపాదించడం

కోర్టు చుట్టు తిరిగి కొల్లబోయినట్లు

కోతికి బెల్లం చూపరాదు, కోమటికి ధనం చూపరాదు

కోతికి పెత్తనమిస్తే, గోదావరి కడ్డంగా ఈదిందట

కోతికి పుండైతే, గోకా నాకా

కోడిపోయి కొమ్మ ఎక్కినట్లు

కోతికి జల్తారు కులాయి పెట్టినట్లు

కోతికి తేలు కుట్టినట్లు

కోతి చెట్టు కొనకొమ్మకు నెక్కిన, క్రింద మత్తవేదండ మహోగ్రసింహములు తాలిమి నొందవా.

కోతిచస్తే గోడఅవతల పారేసినట్లు

కోతికి టెంకాయ దొరికినట్లు

కోతికి కల్లు తాగించినట్లు

కోతికి అద్దం చూపినట్లు

కోతల్లో కూడదీసుకుంటే కూటికి కొఱత ఉండదు

కోతల్లో కునికిపాట్లుపడి, కొత్త అమావాస్యకు కొంపగోడి సంగతి అనుకున్నట్లు

కోతలు ఉన్నన్నాళ్ళు కోతీ బతికింది, తరువాత బతికిందే బతుకు

కోతలకు ఉత్తర కుమారుడు

కోడెలు కోడెలు పోట్లాడి, దూడల కాళ్ళు విరుగగొట్టినట్లు

కోతలకాలంలో ఎలుకన్నకు ఏడుపెండ్లాలుంటే మాత్రం ఏమి

కోడెల పోట్లాట మధ్యలేగలకాళ్ళు విరిగినట్లు

కోరికలు కొండలెక్కుతుంటే అదృష్టాలు అడుగంటుతుంటవి

కోరి అడిగితే కొమ్మెక్కుతారు

కోమలి విశ్వాసము పాములతో చెలిమివంటిది

కోపానికి పోయినముక్కు, శాంతానికి రాదు

కోపంరాను కారం తిన్నట్లు

కోపం పొంగు క్రుంగు కొన్నాళ్ళే

కోపం పాపమునకు పొత్తు

కోపం గొప్పకు ముప్పు, అల్లరికి హంగు ముప్ప

కోనింగి చెట్టుపై కొక్కెర, ఎక్కమన్న చెట్టు ఎక్కెర

కోతిముండకైనా గీతబాగుండవలె

కోతిపుండు బ్రహ్మాండమైనట్లు

కోతి పిల్లులకు రొట్టె పంచి నట్లు

కోతి పంచాయతీ కొంప లారుస్తుంది

కోతి టెంకాయ త్రుంచగలదు కానీ నీరు తాగగలదా.

కోర్టు కెక్కినవారు, ఒకరు ఆవుకొమ్మును, ఇంకొకరు తోకను పట్టుకొంటే, వ కీలు పాదుగు దగ్గర కూర్చుంటాడు

కోర్టుకెక్కి గెలిచినవాడు ఇంట్లో ఏడిస్తే, ఓడినవాడు వీధుల్లో ఏడుస్తాడు

కోళ్ళుసాకిన పొంతలో రెట్టవేసినట్లు కొద్ది తొత్తులపొందు రచ్చకీడ్చును

కోళ్ళు కూయగాలేచినా, కాళ్ళు కాలేవఅకే అవుతుంది

కోళ్ళబేరాని కెళ్ళి, కోటలో కబుర్లాడినట్లు

కోళ్ళను తింటారా, అంటే బొచ్చు పారేస్తాము అన్నట్లు

కోలలేని పెట్టు తాడులేని కట్టు

కోల ఆడితే, కోతి ఆడును

కోరుగింజలు కొంగులోకే సరి

కోరుకొండ తీర్థానికి కోడుగుడ్డంత మామిడిపిందెలు అగును

కోరుకున్న కోడలు వస్తే, కొప్పులో చెప్ప పెడుతుంది

కోరి,వీగి కొడుకును కంటే, మూగ చెవుడు ముంచక వచ్చినవట

కోరి పిల్లను ఇస్తామంటే, కులం తక్కువ అన్నట్లు

కోరినంత పెట్టెనమ్మకోతికి శివుడు

కోరికోరి బావతో పోతే, కుంటివాడు పుట్టాడట.

## ఖా

ఖానాకు నహీ, ఎల్లీకి బులావ్ అన్నట్లు

ఖాజీని ఫాజీగాను, ఫాజీని భాజీగాను మార్చినట్లు

ఖాజా మొగుడు ఒడిలో ఉంటేనేమి, దడిలో ఉంటేనేమి.

# గ

గంజాయి తోటలో తులిసి మొక్కవలె

గంగిరెద్దును బండికికడితే వాడవాడ, గంగిరావును బండికి కడితే ఇల్లిల్లు

గంగాస్నానం, తుంగాపానం

గంపశిడికాదు గాలపుశిడి.

గంగలో మునిగినా కాకి హంస అవుతుందా

గంగలోని ఓడను నమ్మితే భవసాగరమీదగవచ్చునా

గంగమ్మ గయ్యాళైతే, సింగరాజేమి చేస్తాడు

గజకచ్ఛపపోరుచందము

గంగను పడ్డకాపురం గట్టున పడుతుందా

గంగగోవుపాలు గంటెడైనా చాలు, కడవెడైన నేమి ఖరముపాలు

గంగకు, సొంగకు పంగకు తప్పలేదు

గంగ కిద్దరిమేలు, అద్దరికీడునుంగలదె

గట్టివాడేగాని కడుపుమాత్రం గుల్ల

గంగ ఈతకు, గరిక మేతకు సరి

గంపదింపులు ఘనమాయె, పూర్వాలు బుగ్గాయె

గంపదింపుడు ఘనమాయె పూర్వపు బుద్ధులు పోవాయె

గంధమలద మేని కంపు దగ్గినయట్లు

గంధపు పొడిలో బూరగ పట్టినట్లు

గంధం సమర్పయామి అంటే గొడ్డలి నూరరా అన్నాడట

గంధంలో కూసు కల్పినట్లు

గంధ ద్రవ్యాలు మోసినా గాడిద గాడిదే

గంజాయి తోటలోతులసి మొక్కవలె

గంధం అమ్మినచోటే కట్టెలమ్ముట

గంధపు చెక్కలు మోసినా గాడిద వాటి వాసన అనుభవించలేదు

గంగగోవుపాలు గరిటెడైననుచాలు, కడవడైననేమి ఖరముపాలు

గంతా బొంతా కలిసి గాడిత మోతైనట్లు

గంతలో బావ ఉన్నాడని, సంతలో కాల్మొడిచిందట

గంతకు పడాలని ఉంది, ఎద్దుకు తూలాలనీ ఉంది

గంపదింపుడు ఘనమాయె పూర్వపు బుద్ధులు పోవాయె

గంతకు తగిన బొంత దొరకనే దొరుకుతుంది

గంత కట్టేదా, బసవన్నా అంటే ఉహూ అని, గుగ్గిళ్ళు తింటావా అంటే, ఆహా అన్నదట

గండం గడిచి, పిండం బయటపడినట్లు

గంట్టైనా బలవాలి, గాడ్దైనా తిరగాలి

గజం మిధ్య పలాయనం మిధ్య

గంటలు పండిన ఇంట కణుజుపండిన ఇంట కలువులేదు

గంజిలోకి ఉప్ప లేకుంటే, పాలలోకి పంచదారట

గంజి తాగేవానికి మీసాలు ఎగబెట్టేవాడొకడు

గట్టుమీద వానికి గప్పాలెక్కువ

గంజి తాగినా, లంజ కావాలి

గంజాయి పీకకు, కల్లు రేకకు అంటులేదు

గడించే వాడొకడు, గుణించేవాడొకడు

గడించేది ఒకడు అనుభవించే దింకొకడు

గడనుడుగు మగనిజూచిన నడపీనుగ వచ్చినట్లు నగుదురు

గడ ఎక్కుతిమ్మన్నా గంతులు వేయి తిమ్మన్నా

గట్టెక్కితి, పుట్టెక్కితి, మేడి మెట్టెక్కితి అన్నట్లు

గట్టుమీద వానికి గప్పాలెక్కువ

గట్టుచేరిన వెనుక పుట్టినవానితో పోట్లాడినట్లు

గట్టి గింజలు విడిచి పొట్టుకు పోరాడినట్లు

గట్టిగా తిట్టినా గాలికిపోవును

గట్టిగా ఆయుష్యముంటే, గటిక నూరి పోసినా బతుకుతాడు

గజ్జి ఉన్నవాడికి లజ్జ ఉండదు

గజశాస్త్రవేత్తలకు గజారోహణం వస్తుందా

గజమూ మిథ్య, పలాయనమూ మిథ్య అన్నట్లు

గజముపై చౌడోలు గాడిదకెత్తిన కూయునేగాని మోయదు

గచ్చముండ్ల మీద తగులుకొన్న బట్ట గ్రక్కున తీవశమా

గచ్చపొద మీద ఇసుకవేసి, కయ్యానికి నిలిచినట్లు

గచ్చపొద పట్టుకొని నట్లు

గచ్చకాయలకు కొన్న గుఱ్ఱం, కందకం దాటునా

గచ్చకాయల కుండవలె

గచ్చకాయంత బెల్లానికైనా గానుగ కట్టాలి

గంపసిడి కాదు, గాలపు సిడి

గంపలాభం, చిల్లి తీసినట్లు

గడ్డివేయ పోట్ల గొడ్డు కొమ్మాడించు

గడ్డివెంటిబట్టి కట్టరే యేనుంగు

గడ్డివామిలో సూది వెదికినట్లు

గడ్డిపారలకు పగులని బండలు, చెట్లవేళ్ళకు చెప్పకుండా పగులుతాయి

గడ్డపారలు గాలికి కొట్టుకొని పోతూంటే, పుల్లాకు నాగతి ఏమి అన్నదట.

గడ్డపార తినేవాడికి శొంఠికషాయం ఏమి చేస్తుంది

గడ్డపార గాలికి పోతుంటే ఉల్లిపాయనా జంబులీకంచూడమన్నదట

గడ్డపలుగులు మింగి శొంఠి కషాయం తాగినట్లు

గడ్డ తిన్నా కంపే పాయ తిన్నా కంపే

గడ్డగడ్డకు గ్రుక్కెడు నీళ్ళు తాగినా, రెడ్డే వ్యవసాయం చెయ్యాల

గడ్డం కాలి ఏడుస్తుంటే, చుట్టకు నిప్పిమ్మని వెంటపడ్డాట.

గడెము కట్టిన, గొడెము విడుస్తుంది

గడుసువాడు, మూడందాల చెడును

గడుసురాలు మగని గంపతో నమ్మురా

గడియారం చూచి గడాలు కట్టిస్తారా

గడియ పురసత్తు లేదు, గవ్వ ఆదాయం లేదు

గడియ గడిచినా గడిసిందే గంగీ సిద్దలో నిప్ప పెట్టు

గడి ఎక్కా నేనే, గంతులు వేయా నేనే.

గబ్బిలమువలెఅటు పక్షీకాదు, ఇటు జంతువూ కాదు

గబ్బిలము  ఆకాశాన్ని పడకుండా పట్టుకొని ఉన్నానన్నట్టు

గబ్బరీదుకార్తె వర్షాలకు దిబ్బలు కూడా కరుగుతాయి

గబగబా అరచేవాడి పంచచేరవచ్చునుగాని, నేలముచ్చోడి కడపతొక్కురాదు

గద్దెకుపోయిన సుద్దులు తక్కువా

గద్దించే అత్త, మర్దించే మామ

గద్దకు సంక్రాంతిముందు సంకెళ్ళు

గదిసి తామరందు కప్పకూర్చున్నట్లు

గదరింటిలో పెండ్లి, గడియ కింత తిండి

గతుకులకుపోతే, బతుకులు పోయినవి

గతిలేనివానికి కనబడిందే కూడు

గతిలేనివాడు గాడిదకాళ్ళు పట్టుకొన్నట్లు

గతిలేనివాడు గంగానమ్మా నీవే గతి

గతిలేనమ్మకు, మతిలేని మొగుడు

గతిలేనమ్మకు గంజే పానకం

గతిమాలిన వానికి కుతిలావు

గతి చెడినా, మతి చెడరాదు

గతికితే అతకదు

గతజల సేతుబంధనము

గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్

గణనాయకుని చేయ కోరగా కడు వానరుడైన తీరు

గణకు లొప్పియున్న గవ్వలు చెల్లవా

గహనమున కోతులుండగానే ఘన వనవాసమగునా

గవ్వన్నరకు గడ్డం గొరుగుతా నంటే, వెంట్రుకన్నరకు ఎంత, అన్నాడట

గర్భాదానానికి రమ్మని జాబువ్రాస్తే రాను తీరికలేదు నేనున్నట్లే పని జరిపించండి అని వ్రాసినాడట.

గర్భాదానం నాటి ముచ్చట్లు లంఘణాలలో తలచుకొన్నట్లు

గరుత్మంతుణ్ణి చూచిన పాములవలె
గరుడాయ లెస్సా అంటే శేషాయ లెస్సా అన్నాడట
గణిక మేసిన గాడిద చస్తుందిగాని గటిక చావదు
గటిక చేను గాడిద పాలు
గరిసె విత్తనాలు పోసి, గంపెడు విత్తనాలు తెచ్చుకొన్నట్లు
గరిబడ్డ గింజ ఇక ఉడకబోతుందా
గయ్యాళి రచ్చకెక్కితే, సంసారిదొంతుల సందున దాగుతుంది
గయ్యాళి, గచ్చపొద ఒకటి
గబ్బువాడు, గదరువాడు వియ్యమందితే, మురికివాడు వచ్చి ముద్దాడినాడట
గబ్బుకు గంపె డీగలు
గబ్బిలాయి మొగం నవ్వినాఒకటే, ఏడ్చినా ఒకటే.

## గా

గాడిద చంటిలో కడివెడుపాలు
గాడిద గుడ్డు గంధపు సాన
గాడిద గుడ్డు గరుడ స్తంభం
గాడిద గత్తెర
గాడిద గుడ్డు  గరుడ భంగం
గాడిద గుడ్డు కప్పతలకాయ
గాడిద కొడకా అంటే తమరు తండ్రులు మేము బిడ్డలము అన్నాడట
గాడిదెపుండుకు బూడిదె మందు
గాడిదకేమి తెలుసు గంధపు పొడి వాసన
గాడిదకు భోగినీళ్ళు పోస్తే, బూడిదలో పొర్లాడిందట
గాడిదకు పులితోలు కప్పితే కఱవగలదా
గాలికిపుట్టి ధూళికి పెరిగినట్లు
గాడిదకు తన కూత కమ్మగానే ఉంటుంది
గాడిదకు గడ్డివేసి, ఆవును పాలిమ్మన్నట్లు
గాడితప్పిన బండివలె
గాలికిపోయిన పేలపిండి భగవదర్పితమన్నట్టు

గాటిలో కుక్క గడ్డి తినదు, తిన నీయదు

గాటిపిచ్చి గూటిపిచ్చి లేగితే అణగేది కష్టం

గాటాలు తిన్న కోడె గాటికి రానట్లు

గాలివచ్చినప్పుడు గదా తూర్పారపట్టుకోవలెను

గాజులు చెయ్యి గలగలలాడితే ఇల్లు కళకళలాడుతుంది

గాజులబేరం భోజనానికే సరి

గాజుపూసల గనిలో మణిదొరుకునా

గాజుకుప్పెలో దీపంవలె

గాండ్లవాని ఆశ గోతం పట్టదు.

గాదెడు దోసకాయలలో చేటడు కొట్టులు పట్టవా

గుండ్లుతేలి బెండ్లు మునిగినట్టు

గాదెడు కొట్టులు తిన్నా కౌజు మూడేకానులు

గాదెకింద పందికొక్కువలె

గాదెకిందె ఎలుక గాదెకిందే బతకాలి

గాడుపుకు గడ్డపార కొట్టుకపోగా, ఉల్లిపొట్టు నా గతిఏమి అన్నదట

గాఢాలింగన సౌఖ్యము ప్రాఢాంగన ఎరుగుగాక బాలేమెరుగున్

గాడుపట్టిన గంగానమ్మ పూజారితో పోయినట్లు

గాడిదాల పరుగెత్తినా వేమంటే, గుంపులో చేరబట్టి, బెదురుతీరింది అన్నాడట

గాడిత సంగీతానికి ఒంటె ఆశ్చర్య పడితే, ఒంటె అందానికి, గాడిద మూర్ఛ పోయిందట

గాడిదలే దున్నితే, దొమ్మరులు పంటకాపులుకారా

గాడిదలెన్ని మేసినా గరికతరుగుతుందా

గాడిదలమోత గుఱ్ఱాల మేత

గాడిదలకునేల గడ్డముల్ మీసముల్

గాడిద మోయదా గంధపుచెక్కలు

గాడిదముండా ఏటేటా కంటావేలనే అంటే నాకు కోపమొస్తే నడుమన కూడా కంటాను అన్నదట.

గాడిద పూర్వవంశగౌరవంగాని, భవిష్యత్సంతతిపై ఆశగాని లేని ప్రాణి

గాడిద పుండుకు బూడిద మందు

గాడిదపిల్ల కోమలం

గాడిదతో స్నేహం కాలి తాపులకే

గాడిదలతో సేద్యం చేస్తూ కాలి తన్నులకు దడిస్తే ఎలా

గాలికి పుట్టి, దూళికి పెరిగినట్లు

గాలి చిన్నదీపాన్ని ఆర్పి మంటను పెద్దచేస్తుంది

గాలి ఉన్నప్పడే తూర్పాన పట్టాల

గాలి ఇరవుగాలికే తెలుసు

గారెలు వండాలె పెళ్ళామా అంటే వేలు చూపినట్లు

గారువాల బిడ్డకు గడ్డపారతో చెవులుగుట్టి సలికెపారలు తీగలేసిందట

గారాలబిడ్డ పుడితే, గడ్డపారతో చెవులు కుట్టినట్లు

గారాము గజ్జెల కేడిస్తే వీపు దెబ్బల కేడ్చిందట

గారాబం గారెలకు ఏడిస్తే, వీపు దెబ్బలకు ఏడ్చిందట

గారాబం గంజికేడిస్తే, ముసలివాడు ముండకేడ్చాడట

గాము సోకినట్లు

గానుగాపే, గానుగాపే, నీవు కూర్చున్న పనేగా నూనెపోయడం

గానుగల నూగులు పోసి గానుగకింద సిద్ది పట్టిందట

గానుగరోలు సెద్దె కుడుపెడయింది

గానుగ రోట్లో చెయ్యి పెట్టి పెరుమాళ్ళ కృప అన్నట్లు

గానుగ ఎద్దు  ఒక్కసారిగా దుక్కిటెద్దు అవుతుందా

గాదెలో గింజలు గాదెలోనే ఉండాలి, బిడ్డలు గారకాయలులా ఉండాలి

గాదెనిండా బియ్యముంటే, కఱవునా కాలానా నా భార్యనుపిల్లలనునేనే రక్షిస్తాను అన్నాడట.

గాలివాన వస్తే కథమాసింది

గాలిలోమేడలు కట్టినట్లు

గాలిలో దీపంపెట్టి దేవుడా నీ మహిమ అన్నట్లు

గాలిలేనిదే దుమారం లేచునా

గాలిమేడలు  గురివెందసామ్యం

గాలిపాటు, కలిమితేట

గాలిని మూటకట్టినా గయ్యాళి నోరు కట్టలేడు

గాలితో తాడు పేనినట్లు

గాలి కుంటు అయితే, కురము అన్నట్లు

గాలివాటం చూచి తూర్పార పట్టాల

గాలికి పొయ్యేదానిని కాలిమీదకు దోచుకున్నట్లు

గాలికిపోయే పేలపిండి రామార్పణమన్నట్లు

గాలికిపోయిన పేలాలు కృష్ణార్పణం

గాలికిపోయిన కంపను కాలికి తగిలించుకొన్నట్లు

## గి

గిరాకి కొననివ్వదు, మందం అమ్మ నివ్వదు

గిరిపూను భారము కరిపూనగలదా

గింజలు ముత్తుము పిట్టలుపన్నిద్దుము

## గు

గుడిచుట్టూ తిరిగి, బొడ్డులో వేలు పెట్టుకొన్నట్లు

గుడి చిన్నదైనా గుళ్ళో దేవుని మహిమ మిన్న

గుడిగొట్టి ఇటికల తులసి తిన్నెల గట్టిన ధర్మాత్ము డగునా

గుడి కట్టే వాడొకడు, గూట్లో దూపం పెట్టే వాడొకడు

గుడి ఉమ్మడి గంటలకు గుట్టు ఉంటుందా

గుడి అంతా దేవుడైతే గుదమెక్కడ బెట్టేది

గుడారంలో గూని బతుకు

గుడగుడ శబ్దం కుండకు నష్టం

గుడ గుడ ఆలోచన గుడిసెకు చేటు

గంధం పొడిలో బూరగ పట్టినట్టు.

గుట్టు మీరు వారు గురునకు గురువురా

గుట్టకు మొరిగినా కుక్క గ్రుడ్లు వెళ్ళి చచ్చిందట

గుగ్గిళ్ళకు నోరు తెరచి, కళ్యానికి నోరు మూసినట్టు

గుగ్గిళ్ళకు కొన్న గుఱ్ఱాలు అగడ్తలు దాటగలవా

గంపశిడికాదు, గాలవు శిడి

గుంతకు వస్తే మరదలు మిట్టకు వస్తే వదిన

గుండ్లు తేలి బెండ్లు మునిగినట్లు

గుండ్లకమ్మ నిండి దరి జేరనీయదు గంపకమ్మ కలిగి తిన నీయదు

గచ్చ పొదమీద యిసుక వేసి కయ్యానికి పిలుస్తున్నది.

గుండ్రాయి దాస్తే  కూతురి పెండ్లి ఆగునా

గుండి మింగేవాడికి తలుపులు అప్పడాలు

గుంటూరు పొగాకు గూట్లో ఉన్నా ఒకటే, నోట్లో ఉన్నా  ఒకటే

గుంటలో బిడ్డ, కడుపులో బిడ్డ

గుంటకాకి వింటిదెబ్బ ఎఱుగదు

గుంటక పురాణం గంప శతకం

గుడ్డి కంటికి కుంచెడు కాటుక?

గుడ్డికంటికి కాటుకపెట్టినట్లు.

గుడ్డి ఎద్దు చేలో పడ్డట్టు. (మేపు మంచిచెడ్డలు చూడలేక నోటికి తగిలిన దానినే తినును)

గుడ్లమీది కోడిపెట్టవలె. (వదలక కనిపెట్టుకొనే యుండును)

గుడ్డకు జాడింపు, కూరకుతాలింపు, కోడలికి సాధింపులేకున్న ఇంపు లేదు.

గుడిసెకు చాందిని, గుడ్డికి అద్దము ఏల.

గుడిలో లింగంపోతే, నడుమ నంబికేం నష్టం.

గుడిలో లింగంపోతే, 'నంబి శంఠం పోయినట్లు.

గుడిలో దేవునికి గుడ్డ లేకుంటే వాకిట్లో దేవునికి వన్నె చీరె అట.

గుడిలో ఉండి,గుడిరాళ్లు దీసిందట.

గుడిమేళం ఎరుగని దాసరి గుడివెనక దండం పెట్టినాడట.

గుడిమీద నుండి పడినా, గుండాములో పడినా ఒకేట (చావుకు)

గుడి మింగేవానికి నంది పిండిమిరియం.

గుడి మింగేవాడొకడయితే, గుడినీ లింగాన్ని మింగేవాడింకొకడు, గుడిని గోపురాన్ని మ్రింగేది మరియొకడు.

గుడి మింగేవాడికి గుడిలో లింగం ఉత్తరవడియం.

గుడి మింగేవానికి తలుపులు అప్పడాలు.

గుడిమణియము చేయబోకు.

గుడిపాము కఱచినట్లు, గంగిగోవు పొడిచినట్లు.

గుడినుండి గుడిరాళ్లు తీసేవారు.

గుడి దగ్గరైతే గురుత్వం దూరమౌతుంది.

గుడ్డివాడి ఉపాయం గుడ్డివాడిది, గూనివాడి ఉపాయం గూనివాడిది.

గుడ్డివాడెరుగునా గురుతైన రత్నంబు

గుడ్డి మొగుడికి రేజీకటి పెండ్లాం

గుడ్డిమామగారు! నమస్కారమయ్యా! అంటే రంధి(ది)కి మూలమా అంకుకోడలా అన్నాడట.

గుడ్డిపెండ్లానికి చెవిటి మగడైనట్లు.

గుడ్డినక్క ఊరిన పడినట్లు.

గుడ్డిది నీళ్ళకుపోతే ముగ్గురికి చేటు

గుడ్డిది బెదిరిస్తే, బిత్తరపోయి బావిలో పడినాడంట?

గుడ్డిదానితోపోతే, గుడిసెదాకా సాగనంపాల.

గుడ్డిగుఱ్ఱానికి దారి ఒకటే.

గట్టి విడిచి పెట్టి పొట్టుకు పోరాడినట్టు.

గుడ్డిగుఱ్ఱానికి గుగ్గిళ్ళు చేటు.

గుడ్డి గుఱ్ఱమెక్కి గుడి చుట్ట నగునా.

గుడ్డిగుఱ్ఱము తట్ట గుగ్గిళ్ళు దినపెద్ద.

గుడ్డిగుణమెఱుగదు, వడ్డి మొదలెఱుగదు.

గుడ్డికేమి కుందనపుచ్ఛాయ?

గుడ్డికుక్క(కొక్కి) రాళ్లకు కొంగరాజు.

గుడ్డి కన్ను మూసినా ఒకటే, తెరచినా ఒకటే?

గట్టు చేరిన వెనక పుట్టివానితో పోట్లాడినట్లు.

గుడ్డికన్ను చారెడైతేనేమి, చిన్నదైతే నేమి.

గుడ్డికన్న మెల్లమేలు.

గుడ్డికంటికి రెండు గూటాలు, మెల్లకంటికి రెండు మేళాలు.

గుడ్డికంటికి పగలైతే నేమి? రాత్రయితే నేమి?

గుణము కొఱకా? గునుగుకొఱకా వచ్చింది.

గుణము మానవే గూటాలపోలీ! (బుఱ్ఱా) అంటే, నా మనువైనా మానుతానుగాని, నా గుణం మానన్నదట!

గడ్డం వపనముచ్యతే

గుడ్లు దిన్నదిగాక గూడెక్కి కూసినట్లు.

గుడ్లగూబను చంకలో బెట్టుకుని బయలుదేరినట్లు.

గుడ్డెద్దు చేలో (గడ్డిలో) పడినట్లు.

గడ్డతిన్నా కంపే, పాయ తిన్నా కంపే.

గుడ్డువచ్చి, పిల్లను వెక్కిరించినట్లు.

గుడ్డువచ్చి పిల్లను గోరడాలాడినవిధము.

గుడ్డుపెట్టలేక పెట్ట చస్తుంటే తొక్కను పుంజు చూస్తుండినట్లు.

గుడ్డపెట్టబొయ్యే కోడిపెట్ట కేరినట్లు.

గడ్డపలుగులు గాలికి కొట్టుకొనిపోతూ ఉంటే, పుల్లాకు నా పని యేమి అన్నదట.

గుడ్డీ! రావే, గడ్డికి పోదాము అన్నట్లు.

గుడ్డివేటు గువ్వకు తగిలినట్లు.

గుడ్డివాళ్లు ఏనుగును అంగాలు పట్టుకుని ఒక్కొక్క విధంగా వర్ణించినట్లు.

గుడ్డివాళ్ళ రాజ్యంలో ఒంటికంటివాడే రాజు.

గడ్డపలుగులు మింగి శొంఠి కషాయాలు తాగినట్టు.

గుడ్డివాడు కోల కోల్పోయినట్లు.

గుడ్డివాడు ఎటు రువ్వినా గురే?

గుడ్డివాడు అలావు తొక్కినట్లు.

గుడ్డివాడి చేతి నూలు కదుట్లో పడుతుందో దిండులో పడుతుందో.

గుడ్డివాడి కాలు కుంటివాడి కాధారమైనట్లు.

గడ్డము కాలి ఒకడు యేడుస్తూ ఉంటే, చుట్టకు నిప్పు యిమ్మని ఒకడు వెంబడించినట్టు.

గుడ్డివాడి కన్ను రాగోరునా? పోగోరునా?

గురుగింజకు ఎన్ని వన్నెలున్నా గొప్పలేదు.

గురి కుదిరితే, గుణం కుదురుతుంది.

గురికాడు నక్కను కొడుతాడా.

గతిలేనమ్మకు గంజే పానకము.

గుమ్మళ్లు కుళ్ళినవి, ఆవాలు అల్లినవి.

గుమ్మలో గింజలు గుమ్మలో ఉండాలి. పిల్లలు పిడుకల్లాగ ఉండాలి.

గుమ్మడికాయలో ఆవగింజంత (జరిగినపనిని గూర్చి చెప్పట)

గతిలేనమ్మకు మతిలేని మొగుడు

గుమ్మడికాయల దొంగ అంటే, భుజాలు తడుముకున్నట్లు.

గబ్బిలము ఆకాశము పడకుండా పట్టుకొంటాననుకొన్నట్టు.

గుమ్మడికాయ పోయేదారి తెలియక ఆవగింజకు అల్లాడినట్లు.

గుడ్డువచ్చి పిల్లను యెక్కిరించినది.

గుమ్మడికాయ పోయిన తావు గుర్తులేదుగాని, ఆవగింజపోతే అద్దుక తిన్నదంట.

గరుడాయ లెస్సా అంటే, శేషాయ లెస్సా అన్నట్టు.

గుమ్మడికాయ దొరికిననాడు తర్పణం వదలినట్లు.

గుమ్మడికాయంత తెలివికంటే, గురిగింజంత అదృష్టం మేలు.

గుడ్డివాడెరుగునా కుందనపు చాయ.

గుమ్మగట్టు జోగులు అమ్మ కిల్లుకట్టినట్లు.

గుప్పిడి(లి) మూసి ఉన్నంతవఱకే, తెరిస్తే అంతా హుళక్కి.

గుద్దులాడిన ఇంట్లో గుప్పెడు గింజలు నిలువవు.

గాండ్లవాని ఆశ గోతమున్ను పట్టదు.

గుత్తికిపోయి గూటం తెచ్చుకొన్నట్లు.

గుణపూరు జంగాలు అమ్మకిల్లు కట్టినట్లు.

గుడ్డియెద్దు జొన్నచేనపడ్డట్టు.

గుణమేమి చేసిందే గునకకడ్డీ! అంటే, ఎప్పటి నా పేరు పంగలకడ్డీ అందట!

గుణములేకయున్న కుదురునా యూహలు.

గాజుల గుదికి రోకలి పూనినట్లు.

గుణములేకయున్న గుణహీనురాలయా.

గుబలకమ్మ చళ్లు చూసి సన్న్యాసిగాడు సంబరపడినాడు.

గుఱ్ఱం పడద్రోసిందిగాక గుంట త్రవ్వినట్లు.

గంతకే తగిన బొంత

గుఱ్ఱం తన తోకతో తానే విసురుకొంటుందిగాని, చావడిలో గుర్రాలకన్నిటికీ విసరుతుందా?

గురువే చిల్లగింజ.

గుఱ్ఱం చవలం, జీను ముచ్చవలం.

గుఱ్ఱం గాడిదను ఒకటిగా చూచినట్లు

గుఱ్ఱం ఎక్కవాడే పడేది.

గుమ్మడికాయపొయ్యేదారి యెరగడు, ఆవగింజపొయ్యేదారి అట్టెపట్టిచూస్తాడు.

గుర్రము గుడ్డిదయినా దాణాలోతక్కువ ఉండదు

గుఱ్ఱం ఎక్కి మూటనెత్తిన పెట్టుకున్నట్లు. (గుఱ్ఱానికి బరువు తగ్గుతుందని)

గుఱ్ఱం ఎక్కిన తీరుకాదు, సద్దితిన్న నోరుకాదు.

గురువులేని విద్య గుడ్డివిద్య.

గాడిదె గంపెడు ఊక తిన్నది అన్నట్టు.

గుర్రమువలె కుక్కనుపెంచి రెడ్డితానే మొరిగినాడట.

గురువులు వస్తున్నారంటే, గోచులిప్పి తోరణాలు కట్టమన్నారట.

గురువుమాట మీరరాదు గడ్డపార మింగరాదు.

గాడిదె గత్తర.

గురువు నిలుచుండి తాగితే, శిష్యుడు పరుగెత్తుతూ తాగుతాడు.

గురువు కెగ్గుజేసినవానికి కృతఘ్నుత్వమెంత.

గురువుకు రేగినా గుఱ్ఱానికి రేగినా పట్టేది కష్టం.

గాడిదెపిల్ల కోమలము.

గుర్రానికి గుగ్గిళ్లు తిననేర్పవలెనా?

గురువుకు తిరుమంత్రం చెప్పినట్లు.

గురువుకు తగిన శిష్యుడు.

గురువుకు కంకే దొరకకపోతే శిష్యుడికి ఊచబియ్యమా.

గురువుకన్నా గుడ్డు మించింది.

గురితప్పిన ములికి, బరి తెగిన కలికి.

గుడి పాము కరిచినట్టు. గంగిగోవు పొడిచినట్టు.

గూనివాడుపడుకొనేవల్ల గూనివానికే తెలుసును.

గురిగింజ తన కింద నలుపెఱుగదు.

గుళ్ళో దేవుడికి నైవేద్యం లేకుంటే పూజారి పులిహోర కేడ్చాడట.

గుళ్ళో దేవుడికి అంగట్లో బెల్లం నైవేద్యం.

గుడిమింగే వానికి గుళ్లో లింగము పుట్రవడియము.

గుఱ్ఱాన్ని తొట్టి దగ్గరకు ఈడ్చుకుని పోగలమేగాని త్రాగించలేము.

గుఱ్ఱాన్ని చూస్తే కాళ్ళు నొప్పి.

గొడారివానివద్ద తోలుకున్నట్టు.

గుఱ్ఱాన్ని చూచి కుంట నారంభించనట్లు.

గుడిలో గంటపోతే నంబికేమి లోటు.

గుఱ్ఱాన్ని గుగ్గిళ్ళకు అమ్మినట్లు.

గుఱ్ఱానికీ సన్యాసికీ, విధవకు బ్రహ్మచారికీ ఎప్పుడూ మైథున చింతే గతి.

గుఱ్ఱానికి సకిలింత సంగీతానికి ఇకిలింత ఉండాలి.

గుడి వచ్చి మీద పట్టడ్డు.

గుఱ్ఱానికి గుగ్గిళ్లు తిన నేర్పాలనా?

గొడ్డువాడు గొడ్డుకు యేడిస్తే, గొడారివాడు తోలుకు యేడ్చినాడు.

గుడ్డి గుర్రానికి పండ్లు తోముతున్నాడు.

గుఱ్ఱానికి కొమ్ములు మొలిస్తే ఒకరినీ ఉండనీయదు.

గుఱ్ఱమూ అశ్వమూ కలిసి గుశ్వమైనట్లు.

గుడ్డి నక్క ఊరిన పడ్డట్టు.

గుఱ్ఱము పోతూ గూటము పీకుకొని పోయినట్లు.

గొడ్డుపోతు యేమి యెరుగరా బిడ్డచవి.

గుఱ్ఱము పేరు గోడ అయితే, గోడ పేరు గుర్రం గదా, ఇక నాకు ఉరుదు అంతా తెలుసు అన్నాట!

గుఱ్ఱము చచ్చిందిగాక, గుంట త(తొ)వ్వను ఒకరూక.

గుఱ్ఱము గుడ్డిదైనా దాణాకు తక్కువలేదు.

గుఱ్ఱము గుగ్గిళ్లు తింటూంటే, గాడిదకు కడుపునొక్కి వచ్చిందట.

గుఱ్ఱము కడుపులో గాడిదపిల్ల పుట్టునా?

గొరగగా మిగిలినది జుట్టు.

గువ్వకూర్చున్న టెంకాయ, గూబకూర్చున్న కొంప కొరగావు.

గువ్వ గూడెక్కెను, అవ్వ మంచమెక్కెను (మునిమాపున)

గుణము మానవే గూటాల పోలీ అంటే, నా మనువయినా మానుతానుగాని నా గుణము మానను అన్నదట.

గువ్వ గూడెక్కె, రాజు మేడెక్కె

గురువుతో గుద్దులాటా

గురువుకు పంగనామాలు పెట్టినట్లు.

గుసగుసలు వచ్చి గుడిసెకు దాడితెచ్చె.

గుసగుస యోచనలు గుడిసెలు తీయటానికి కారణం.

## గూ

గూటి గూటంతో గుండెలు గుద్దుకొన్నట్లు.

గూబఎక్కిన గృహము కూలు.

గూబ ఎక్కిన కొంప చెడును.

గూనువీపు కుదురు అవుతుందా?

గూనివాని ఒడుపు పడుకొన్నప్పడు చూడాలి.

గూనిదున్నకంటె, గుడ్డిదున్నమేలు.

గూనిగుగ్గిరిచ్చె, దండు దగ్గరొచ్చె.

గూనికితోడు దొబ్బుడు వాయువు.

గూదదిగిన పేరంటాలు అత్తగారింట ఉన్నా ఒకటే, అమ్మగారింట ఉన్నా ఒకటే!

గూట్లో మిరపకాయ చూస్తూ అన్నం తినమన్నట్లు.

గూట్లో మిరపకాయ గుంటలో బువ్వ.

గూట్లో దీపం, నోట్లో ముద్ద. (దీపం పెట్టడంతోనే భోజనం చేయుట అనుట)

గూటి గూటంతో గుండెలు గుద్దుకొన్నట్టు.

గువ్వ గూడెక్కెను, అవ్వ మంచమెక్కెను.

గూనికి తోడు గుర్రపు వాయువు.

## గృ

గృహ ప్రవేశమునకు వెళ్లుతూ గుడ్ల గూబను తోడుతీసుకుని పోయినట్లు.

## గె

గెలువని రాజుకు గప్పాలు మెండు

## గే

గేదె ఉండగా, దూడ ఉండగా, గుంజకు వచ్చెరా గుఱకవాయువు అన్నట్లు.

గేదె దూడ ఉండగా గుంజ అరచిందట.

## గొ

గొంతులో పుస్తెబొట్టు, గుంటనక్కంత మొగుడు

గొంతు చిన్నది గోలెము పెద్దది

గొంతుకలో పచ్చి వెలక్కాయ పడ్డట్లు.

గొంతు కోశేవాడు కత్తి ఏమరునా.

గొంగట్లో గుద్దులాట, (ముసుగులో గుద్దులాట)

గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరినట్లు.

గొడ్డుకాచేవాడ్ని కొట్టనివాడున్ను, గొర్రెల కాచేవాణ్ణి తిట్టని వాడున్న లేడు.

గొంతెమ్మ కోరికలు ఎండమావుల నీళ్లు.

గొంతెమ్మ కోరికలకు గాలిమేడలు కట్టడం ఒక లెక్కా పక్కా.

గొడారిబేరం గొడ్డుకు లాభం.

గొడారివాని వద్ద తోలు కొన్నట్లు.

గొడుగు పట్టితే పిడుగుకు అడ్డమా?

గొడెము తెగిన గ్రాసం పట్టదు.

గొడ్డలి ఎక్కడ పెట్టినావురా? అంటే, కొట్టేచెట్టుదగ్గఱ: కొట్టే చెట్టెక్కడుందిరా? అంటే గొడ్డలి దగ్గర అన్నాడట.

గొడ్డువాడు గొడ్డుకు యేడిస్తే, గొడారివాడు తోలుకు యేడ్చినాడు.

గొరగగా మిగిలినది జుట్టు.

గొర్రె కొవ్వితే గొల్లవాడికే లాభము.

గొంతెమ్మ కోరికలు - ఎండమావుల నీళ్లు.

గొర్రెకోశేవాణ్ణిగాని నమ్ముతుంది.

గొడ్డువాడు గొడ్డుకేడిస్తే, గొడారివాడు తోలుకేడ్చెను.

గొడ్డు వచ్చినవేళ, బిడ్డ (కోడలు) వచ్చినవేళ

గొడ్డులేనివాడు బిడ్డలేనివాడు ఒకటి.

గొడ్డురైతుబిడ్డ.

గొడ్డుబోతు ఆవు గోకితే పాలిస్తుందా?

గొడ్డు బలిస్తే పాటుకి, మనిషి బలిస్తే కాటికి.

గొడ్డుపోతేమి ఎఱుగురా బిడ్డచలి.

గొడ్డునుకొని తలుగుకు (పలుపుకు) ఏడుస్తాడు.

గొడ్డుటావు గోకిన చేపునా.

గొడ్డుటాపు (గొడ్డుపోతు) పాలు పితికినట్లు.

గొడ్డు కొఱికిన కొయ్యకాలు గొట్టెకు చాలు.

గొడ్డుకు తిన్నది పుష్టి, మనిషికి ఉన్నదే పుష్టి.

గొడ్డుకు ఒక దెబ్బ, మనిషికి ఒకమాట.

గొడ్డుకు ఎక్కువ డబ్బు, గుడ్డకు తక్కువడబ్బు పెట్టాలి

గొడ్డావుపాలు గొడ్రాలి బిడ్డ కిచ్చినట్టు.

గొడ్డలిలో దూరినకట్టె కులాన్నంతా కొట్టివేస్తుంది.

గొడెము తెగిన గ్రాసం పట్టదు.

గొడుగు పడితే పిడుగుకు అడ్డమా?

గొంతెమ్మ కోరికలకు గాలిమేడలు కట్టడం ఒక లెక్కా పక్కా.

గొడారి బేరం గొడ్డుకు లాభం

గొడారివానివద్ద తోలుకొన్నట్లు.

గొర్రెల మందకంటె లోతు దుక్కి మేలు.

గొర్రెబలసి, చింత కొరికినట్లు.

గొర్రె పడుకున్నచోట బొచ్చెంత రాలిందని చూచినట్లు.

గొర్రెను తినేవాడు పోతే బర్రెను తినేవాడు వచ్చినట్టు.

గొర్రె యేడిస్తే తోడేలుకు విచారమా.

గొర్రెను అడిగి గొంతు కోస్తారా?

గొర్రెదాటు, ఏలంవెట్టి (కండ్లు మూసుకుని అనుసరించుట)

గొర్రె కొవ్వదంతా (బలిసేదంతా) గొల్లవానికే లాభం.

గోచికీపెద్ద, అంగవస్త్రముకు చిన్న.

గొర్రె కొవ్విసెలకట్టె (జాటి) కొరికిందట.

గొర్రె ఏడిస్తే తోడేలుకు కనికరమా?

గొర్రె ఎంత ఎదిగినా తోక బెత్తెడే.

గోచిపాతరాయుడు దొంగలమిండడు

గొర్రె గుచ్చిన నేలకు కొఱత ఉండదు.

గొరిగించి గోపినామం బెట్టినట్లు. (తిరుపతిలోవలె)

గోట మీటితే పొయ్యేపనికి గొడ్డలి యెందుకు.

గొర్రెను తినేవాడు పోతే, బర్రెను తినేవాడు వచ్చినట్టు.

గొప్పగ తెలిసినవారే గోతిలో పడుతారు.

గొద్దెకుపెత్తనమిస్తే గోదావరంతా తేలియాడిందట (పారికాడిందట)

గోరంత ఉంటే, కొండంత చేస్తాడు.

గొర్రెలలో తోడేలు జొరబడ్డట్టు.

గొడ్డు కాచేవాణ్ణి కొట్టనివాడు, గొర్రెలు కాచేవాణ్ణి తిట్టనివాడు లేడు.

గొడ్రాలి ముండకు గొంతుపెద్ద.

గొర్రెల మందలో తోడేలు పడ్డట్లు.

గోరుచుట్టుపైన రోకటిపోటు.

గొళ్ళెంలేని తలుపు, కళ్ళెంలేని గుఱ్ఱము.

గోంగూరలో చింతకాయ వేసినట్టు.

గ్రామశాంతికి బోడితల.

గ్రాసములేని కొలువు.

గొట్టెలు గుంపు కూడితే, (కట్టితే) గొప్పవాన.

గొడ్రాలి ముండకు- గొంతు పెద్ద

గొట్టె బలిసి-చింత కొతికినట్లు!

గొట్టెలు కాచినందుకు, లొడుగు తాగినందుకు సరి.

## గో

గోచి పాతల రాయుడు దొంగల మిండడు.

గోవే తల్లి! ఎద్దే తండ్రి!!

గోవులేనివూళ్ళో గొడ్డుగేదె శ్రీమహలక్ష్మీ.

గోదావరి పారినా, కుక్కకు గతుకునీళ్లే!

గోతిని త్రవ్వినవాడే అందులో పడేది.

గోడలకు చెవులుంటాయి, నీడలకు నోళ్లుంటాయి.

గోడ పట్టుకో, కూలి అడిగివస్తాను.

గోడపెట్టూ, చెంప పెట్టూ,

గోడనుపెట్టి త(డి)డక తన్నాలిగాని, తడకగట్టి గోడను తన్నరాదు.

గోడదూకిన వాడెవడంటే, ఆలుచచ్చిన వాడన్నట్లు.

గోడమీది సున్నము విడయములోకి పనికి వచ్చునా.

గోడపై సున్నం గోకితే రాదు.

గోడకు పూసిన సున్నము విడెములోనికి వచ్చునా?

గోడ ఉంటే చిత్రము వ్రాయవచ్చును.

గోటితే పోయే పనికి(త్రుంచేదానికి) గొడ్డలి ఎందుకు?

గోచివిప్పేసి, పాగా చుట్టినట్లు.

గోచిలో గొంగడి చించుతాడు.

గోనెలకంటే గోతాలు మెండు

గోచిపాతల రాయుడు దొంగలకు మిండడు.

గోచికి మించిన దరిద్రం లేదు, ఈతకు మించిన లోతులేదు.

గోచికిపెద్ద, కోకకు చిన్న

గోచికిపెద్ద, గావంచాకు చిన్న,

గోరంత ఉంటే, కొండంత చేస్తాడు.

గోచికి పెళు(డు)సు, గొల్లబిరుసు

గోగులాష్టమికీ పీర్ల తిరునాళ్ళకు (పండుగకు) సంబంధమేమి?

గోకుడుకు గీకుడే మందు.

గోరీకాడి నక్కవత్తు.

గోకి దురద తెచ్చుకొన్నట్లు.

గోవులను కోసి చెప్పలు దానము చేసినట్టు.

గోవులను కోసి, చెప్పలను దానం చేసినట్లు.

గోవును గోలెం దగ్గఱికి తీసుకెళ్ళగలం గాని, కుడితి తాగించగలమా?

గోవధ గావించి గోరోజనము రోగార్తుల కిచ్చిన పుణ్యాత్ముడగునా.

గోలుకొండ ఉద్యోగం, గొట్టెతోక ఒకటి.

గోల గోవిందుడిది, అనుభవం వేంకటేశ్వరునిది?

గోరు వాచిన వేలంత, వేలు వాచిన కాలంత, కాలు వాచిన రోలంత, రోలు వాచిన ఎంత?

గోరుచుట్టుపై రోకలి పోటు.

గోతికాడ నక్కవలె.

గోరంతను కొండంత చేయటం.

గోరంత నీరైనా గోతులు చేస్తుంది.

గోదావరీ పారింది గొద్దెలేరూ పారింది.

గోధుమలు వేస్తే, బాదములు పండునా?

గోనెల కంటె గోతులు మెండు.

గోనేలే కొత్తవి. కోడె లెప్పటివే!

గోప్రదక్షిణము భూప్రదక్షిణ ఫల మిచ్చినట్లు.

గోముఖ వ్యాఘ్రం.

గోరంత ఆలస్యం కొండంత నష్టం.

## గ్ర

గ్రహచారం చాలకపోతే, వసుదేవుడు గాడిద కాళ్లు పట్టుకొన్నాడట!

గ్రహచారం జాలక! రాచాలకుబోతే, జన్మనక్షత్రం జూచినెత్తిగొరిగిరట.

గ్రామశాంతికి బోడితల

గ్రాసము లేని కొలువు

## గ్రా

గ్రామ మిచ్చినదాత ఇల్లు కట్టించి యివ్వలేడా?

గ్రామశాంతికి బోడితల.

గ్రాసం లేని కొలువు-మీసం లేని బ్రతుకు.

గ్రాసం లేని కొలువు- రసం లేని కావ్యం.

గ్రాసం లేని బంటుకు రోసం ఎక్కువ.

## ఘ

ఘడియ తీరుబాటు లేదు, దమ్మిడి ఆదాయంలేదు.

ఘనమగు పులి గోరూపము కాగానే బిడ్డకు (శిశువుకు) పాలుకల్గునా.

ఘడియ పురుసత్తు లేదు, గవ్వ సంపాదన లేదు.

ఘడియ తీరుబాటు లేదు, దమ్మిడీ ఆదాయం లేదు.

ఘడియకు హాజీ, ఘడియకు ఫాజీ.

ఘటము లెన్నియైన గగనంబదేకమౌ

ఘంటాకర్ణునికి అష్టాక్షరి ఉపదేశం చేయబోయినట్లు.

## చ

చంకన పిల్ల కడుపులో పిల్ల

చంకదద్దు శరణార్థి

చంక దుడ్డుకు దండం అన్నట్లు.

చంకజోలె చిల్లి పోలేదు, చందలూరు కాలిపోలేదు.

చదివేది రామాయణము పడగొట్టేవి దేవస్థలాలు

చంకకు ఎక్కిన పిల్ల చచ్చినా దిగదు.

చక్కెర దినునోరు చవిగొనునే చేదు.

చక్కెర తిని చేదు అన్నట్లు.

చన్నీళ్ళయినా చల్లార్చుకొని తాగవలెను

చక్కిలాలు తింటావా చల్ది తింటావా? అంటే, చక్కిలాలూ తింటాను, చలిదీ తింటాను, అయ్యతోగూడ అవతల అన్నమూ తింటాను అన్నదట.

చక్కిలాన్ని చూచి, జంతిక నవ్విందట?

చల్లకు వచ్చి ముంతదాచుకొన్నట్లు

చక్కనివాళ్ళు చిక్కినా బాగుంటారు, సన్నచీర మాసినా బాగుంటుంది.

చక్కని రాజమార్గముండగా సందులు దూరనేల.

చక్కనమ్మ చిక్కినా చక్కనే (అందమే)

చక్కదనానికి లొట్టపిట్ట, సంగీతానికి గాడిద.

చలిపందిటికుండలకు తూట్లు పొడిచినట్లు

చంద్రునికి ఒక నూలపోగు!

చవకదూబర దిండికి కారణము

చంద్రునిచూచి కుక్కలు మొఱిగినట్లు.

చంద్రుడు క్రుంకిన వెన్నెల నిలుచునా!

చంద్ర పరివేషము వర్షయోగము.

చందమామకు తోకవచ్చి, 'ఈ'కుఇఅకటమైనట్లు.

చవక వస్తే బజారుకు వస్తున్నది

చండామార్కులవిద్య చేతులుకావు. కాళ్లు!

చంటిలో ఎముకలు ఏరినట్లు.

చంకలో పిల్లను పట్టుకుని, లంకలన్నీ వెదికినట్లు.

చంకలో పిల్లనుంచుకుని ఊరంతా గాలించినట్లు.

చంకలోతుకు దిగిన వాడికి చలేమిటి?

చచ్చినోడు చాటడంత

చచ్చినోడి గద్ద తక్కెడో బిక్కెడో

చచ్చినా పైకం తప్పదు అచ్చమ్మా ఇక తిట్టకు

చచ్చినవారు వత్తురె యేడ్చినంత

చచ్చినవాని పెండ్లికి వచ్చినంతే కట్నం

చచ్చినవాని పెండ్లికి వచ్చిందే లాభం

చచ్చినవాని తల తూర్పున నుంటేనేమి పటమట నుంటేనేమి

చచ్చినవాని కండ్లు చారడేసి

చచ్చినవాడి కండ్లు పత్తికాయలంత

చచ్చినమొగుడు చనుబాలమీద, బతికినమొగుడు మంచంమీద

చచ్చినబిడ్డకు చేరెడు కండ్లు

చచ్చినపామును చావగొట్టినట్లు

చచ్చినపామును కొట్టడానికి అందరూ బంట్లే

చచ్చిననాటి దుఃఖం మరునాడు ఉంటుందా

చచ్చినట్లు కలవచ్చినా మేలుకోక తప్పదు

చచ్చినదాని పిల్లలు వచ్చినదాని కాళ్ళకింద

చచ్చిన తరువాతనే తెలుస్తుంది సెట్టి భండారం

చచ్చిన చారమేక పాలు, పోయిన బోసిముంతెడు

చచ్చిన గొడ్డుకు బోరవలు, పుండుకు ఈగలు కనిపెట్టుకొని ఉంటవి.

చచ్చిన ఆవుమీద చెప్పలుంచినట్లు

చక్కెరతిన్న నోటితో తవుడు బొక్కినట్లు

చక్కెర పూసిన విషమువలె

చక్కెర పందిట్లో తేనెవాన కురిసినట్లు

చదువక ముందు పెసలంటూ, చదివేస్తే పిసలన్నట్లు

చదువక ముందు కాకరకాయ, చదివిన వెనుక కీకరకాయ

చదివినవాడికన్న చాకలివాడు మేలు

చదివినతనికన్నా చాకలి సతిమేలు

చదివిన కూతలుంటే ఉణ్ణీగాని, సంచులుమాత్రం ముట్టవద్దు

చదివింది. చదువనిది ఒకటిగా ఉండటమే పండిత లక్షణం

చనువిచ్చిన ఆలు చంకకెక్కు

చతురతకు జాణగాడేగాని, చేతిలో చిల్లిగవ్వలేదు

చట్రాతిలో నీరు ఛండాలవాటికలో బ్రాహ్మణగృహం ఉంటవా

చట్రాతిన నారు తీసినట్లు

చట్టుబొమ్మకు గిలిగింత పెట్టినట్లు

చట్టిలో వుంటే ఆబకకు వస్తుంది

చచ్చేవానికి సముద్రము మోకాలిబంటి

చచ్చేరోగికి మందు పట్టదు

చచ్చే పెళ్ళాన్ని అమ్మా అంటే బతుకుతుందా

చచ్చేదాకా వైద్యుడు వదలడు, చచ్చినా పంచాంగబ్రాహ్మడు వదలడు

చచ్చేదాకా బతికితే పెళ్ళి చేస్తానన్నట్లు

చచ్చేటప్పుడు సారెకావళ్ళు

చచ్చేటప్పుడు సంధ్య మంత్రమా

చచ్చేకాలానికి సత్యభామవేషం వేసినట్లు

చచ్చిపోయిన బఱ్ఱె పగిలిపోయిన ముంతెడు పాలిచ్చేది

చద్ది కూడు తిన్నమ్మ మగని ఆకలి ఎఱుగదు

చద్దికంటే ఊరగాయ ఘనం

చదువూ లేదు, సంధ్యాలేదు, సంతానం మాత్రం మెండు

చదువు సన్నమయ్యే అయ్య లావయ్యే

చదువు చదివెడి యయ్యలు పదవిని పొందంగలేరు

చదువుల చెట్టుకు వేళ్ళు చేదుగాని పండ్లు తీపు

చదువురాని మొద్దు- కదలలేని ఎద్దు

చదువు మా ఇంట లేదు, సంధ్య మా వంశాన లేదు

చదువు చేరెడు, బలపాలు దోసెడు

చదువు, చన్నువిడిచి చన్నుపట్టుకొనే లోపలే రావాల

చదువు కోనన్నాళ్ళు పసులు పసులు అని, చదువుకున్నాక పచులు పచులు అన్నాడట.

చదువుకు ముదురు, సాముకు లేత

చదువుకున్న వాడికీ సేద్యగాడే అన్నం పెట్టవలె

చదువా లేదు, మరువా లేదు

చదువేస్తే ఉన్నమతి పోయినట్లు

చదువరి మతికన్న చాకలిమతి మేలు

చదువ నేర్తువా వ్రాయనేర్తువా అంటే- చదువ నేరను, చించ నేర్తును అన్నాడట

చదువ నేర్చిన ఆడువారితోను, వండనేర్చిన మగవారితో ఓపలేము

చదువకముందు వరవర అంటే, చదివిన వెనుక వడవడ అన్నాడట.

చల్లయు బాలును గలిసిన చల్లకు దోడంటినట్లు

చల్లకేంగాని, గొల్లది బాగుందన్నాడట

చల్లకు వచ్చి ముంత దాచనేల

చల్లకుండకు, చంటిబిడ్డకుచాటుండాలి

చలివేంద్ర కుండలకు తూట్లు పొడచినట్లు

చలిబడనేల సీతుగాయనేల

చలిదూరందే బీర పూయదు

చలికి జడిసి కుంప టెత్తుకొన్నట్లు

చలాకిగా లేకపోయినా సలాకిలా ఉండాలి

చరిత్ర వివేకులకు దారిచూపి, అవివేకులను వెంట ఈడ్చుకొని పోవును

చరిత్ర పునరావృత్తి నొందును

చమురున్న పెంకు ఎప్పడూ పేలదు

చమురు నష్టియేగాని, పిల్ల బ్రతుకదు

చమురు దండుగ భాగవతం

చనువు చేసిన ఆలు చంకకెక్కు

చనవిస్తే, చంకకెక్కినట్లు

చద్దెన్నం మీద వెన్న చంద్రుడౌతుందా

చద్దిమూటలో సారం చాకలి ఎఱుగును

చద్ది పురిసెడు, ఊరగాయ దోసెడు

చద్ది నాకుపెట్టమ్మా, ఆకలిగాకుండా నీకు మందిస్తానన్నాడట

చద్ది తెచ్చుకొన్న బ్రాహ్మణుడా భోజనం చెయ్యి.

చస్తేనేగాని బట్టెపాడి బయటపడదు

చస్తే చచ్చాడు గాని, చలిజ్వరం చప్పగా వదిలింది

చస్తూ ఉంటే సంధ్యమంత్రం చెప్పమన్నట్లు

చస్తానని చద్దన్నం తింటే చల్లగా నిద్రవచ్చిందట

చవుక కొననివ్వదు, ప్రియము అమ్మనీయదు

చవీసారం లేనివాడు సంచారంపోతే, ముసలినక్కలన్నీ గుసగుసలాడినవట

చవిసారంలేనికూర చట్టినిండా, ఆగంపాగం లేని మొగుడు మంచం నిండా

చవిలేని కూడు కుడిచినట్లు

చవిటిఉప్పు కండచక్కెరవలెనున్నా అనుభవ సుఖము లేదు

చవితి చంక నాకినట్టే ఉంది ఏకాదశీ అన్నాడట

చవి ఎఱిగిన కుక్క చావగొట్టినా పోదు

చళ్ళు జారిన ముండకు,వట్టలు జారిన విటకాడు

చళ్ళు చూచుకొని సంబరపడితేనే సరా, ముందరి పాటు చూచుకో అన్నాడట.

## చా

చావడిముందఱి కొంప కదపాపుల్లకు సరి

చాల్తీలు శకణ్ణాలు చెడేస్తే, పైత్యం పడేసే వయస్సు

చాలులో చాలుపోతే నాపాలెక్కడికిపోతుంది

చా అంటే తూ అనలేదు

చాలుపై చాలుదున్నితే చచ్చుచేనైనా పండుతుంది

చాలీచాలని దానికి చాకలి సంతు అన్నట్లు

చాలమ్మా నీ ఇరుస రాగుల గద్దె

చాలని బట్టకొంటే చినిగేవరకు దుఃఖము, చాలనిమగని చేసుకుంటే చచ్చేవరకు దుఃఖము

చాలకపోతే బలాదూరు అన్నట్లు

చామచేలకు పరిగకుపోయినట్లు

చామలుచల్లి చేనువిడవాల

చాపచిరిగినా చదరంతకాదు

చావా చావనివ్వడు, బ్రతకానివ్వడు

చాదస్తపు మొగుడు చెపితే వినడు, చెప్పకుంటే కరుస్తాడు

చాదస్తం మొగుడా నీ చారెడు వేరే వండుకో అన్నట్లు

చాదస్తం అంటే చెరిసగం అన్నట్లు

చాదను చూచి, బొక్కెనబాయిలో ఏసిందట

చాటెడుతిని చెడితి, వాకిలిదాటి పడితి

చాకిరేవు ఒకచోట, ఏలపాట ఇంకొకచోట

చావుకు మళ్ళీ చావు వస్తుందా

చాకిరిచేసే చాకలికిలేదుగాని, గొరిగే కొండయ్యకిస్తారు

చావు తప్పి, కన్నులొట్ట పోయినట్లు

చావు కెరచి చాటుకుబోతే, మిత్తి వచ్చి ముందర కూర్చున్నదట

చావుకు ముదురు-లేత ఉందా

చావుకు పెడితేగాని లంఖణాలకు తేలదు

చావుకు చావు ఉన్నదా

చావుకాలానికి సమర్త కట్నాలు

చావు కబురు చల్లగా చెప్పమన్నారు

చావుకంటే గండంలేదు, గోసికంటే దరిద్రం లేదు

చావాలని సన్యాసం తీసుకుంటే గంత బొంత గాడిదమోత అయినదట

చావా చావడు, చాపా ఇవ్వడు

చావ దీరినంత పని అయినా, చారెడు గంజికి దోవలేదు

## చి

చింతజిక్కిన మనసు అగ్గిపొంత వెన్న

చింత చచ్చినా పులుపుచావలేదు

చింతకాయలు బేరంచేస్తూ, వంకరటింకర కాయలేమి అన్నట్లు

చికిలింత ఐశ్వర్యం

చింతకాయలు తిన్న నోర కొట్టలు తిననగునా

చింతకాయలు ఎరుగని దొరసాని, చింతకాయలను చూచి కొడవళ్ళా అన్నదట

చింతకాయలు అమ్మేదానికి సిరిమానం వస్తే, ఆ వంకరటింకరవి ఏమి కాయలు అన్నదట

చింతకాయలు కాజ్ఞగాని, గ్రుక్కిళ్ళ కాజ్ఞా.

చినపేరితాడు తెగితే, పెదపేరితాడు తెగుతుంది

చిక్కుదీసి, కొప్పుబెట్టినట్లయింది

చిక్కుడుతీగకు బీరకాయ కాస్తుందా

చిక్కుడు గింజకు తన పాదే తెలియదు

చిన్నపామయినా పెద్దకర్రతో కొట్టవలెను

చిక్కిన సింహాన్ని బక్క కుక్క గూడ కఱుస్తుంది

చిక్కినవాడు సిగ్గెఱుగడు, బలసినవాడు వావి ఎఱుగడు

చిక్కిన తగువా, చిక్కని తగువా

చిలక ముక్కున దొండపండు వున్నట్లు

చిక్కితే దొంగ, చిక్కకుంటే దొర

చిక్కి చికిలించేకన్న, వెళ్ళి వెక్కిరించేది మేలు

చిక్కానికి చేరులు తీసినట్లు

చిక్కనిపాలు మీగడలుండగా ఛీయను గంగాసాగరమేల

చింతలుపూస్తే సిరులు, మామిళ్ళు పూస్తే మరణాలు

చింతపులుసుకన్న చిక్కగ, పచ్చిపులుసుకన్న పలుచగ

చింతా చిగిరింత ఏపు

చిల్లిపేరే తూటు

చింతాకంత బంగారం-మెడచుట్టూ తీగె కావాలన్నట్లు

చింతలేనమ్మ సంతలో నిద్రపోయిందట

చిత్త వర్షం చిత్తం వచ్చినచోట పడుతుంది

చింతలేని అంబలి చారెడే చాలు

చింతలేదు, చింతలేకపోతే పులుసులేదు

చింతపడితే, జీడి పండదు

చితికిన మనసు అతకదు

చింతదూత తూతిందే అన్నదట ఒకతె, తూతేకాలం వస్తే తూతదా అన్నాడట ఇంకొకాయన, దొందూ దొందే అన్నాడట మూడో ఆయన.

చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి, విశాఖ విసరకుంటే, అనూరాధలో అడిగినంత వండుతాను అన్నదట వరి

చిత్తకురిస్తే చింతలు కాయును

చిత్తకు చిఱుపొట్ట

చిత్తకార్తె కుక్కల్లాగా

చిత్త ఎండకు పిట్టల తల పగులును

చిత్తం శివునిమీద, భక్తి పెరుమాళ్ళు మీద

చిత్తం శివుడిమీద, భక్తి చెప్పులమీద

చిత్తం మంచిదయితే చేదూ మంచి దవుతుంది

చిత్తం చెప్పుల మీద ధ్యానం దేవునిమీద

చితి చచ్చిన వానిని, చింత బ్రతికినవానిని కాలుస్తుంది

చిట్టెడు నూనెతెచ్చి చిన్నింట్లో దీపం, పెద్దింటిలో దీపం, వత్తికి వదిన నెత్తిక మంగలి వాడి కత్తికి మాబావ జుత్తుకు.

చిటికిలో పందిరి వేసినట్లు

చిచ్చును కౌగలించుకుంటే చిమిడించు

చిచ్చును ఒడిగట్టి తెచ్చినట్లు

చిచ్చుగలవారి కోడలు చిత్రాంగి, బావిగలవారి కోడలు పనిమంతురాలు

చిచ్చుకు తోడు కరువలి

చిచ్చు ఉఱుకంగపోతూ, చీరకొంగు సంవరించుకొన్న దానివలె

చిచ్చు అంటుకొంటే, చేతులతో ఆర్పగలమా

చిచ్చాయ చిచ్చాయ అంటే, సందాయ సందాయ అన్నట్లు

చిగురించే కోరిక చేతిలో దాగదు

చిగిరింత మొక్క చింతచెట్టుతో ఢీకొన్నదట

చిక్కుల గుఱ్ఱానికి కక్కుల కళ్లెము.

చిత్రప్రబంధము లల్లగలిగినవాడే కవి, అనిలో నరుక గలిగినవాడే అవనీశుడు.

చిత్రం చూడండి, చీమ గుడ్డుపెట్టింది, బూటకం చూడండి బురక గుడ్లు పెట్టింది

చిత్త స్వాతుల చిత్తగించి, విశాఖ ఒక్క విసరు విసిరితే, మొదలు తంతే ఏడు గింజలు రాలుతాయి.

చిత్త స్వాతులు కురవకపోతే చీమకు కూడా నాంబ్రం

చిత్త స్వాతి సంధించినట్లు

చిత్తశుద్ధిలేని శివపూజ లేలరా

చిత్తశుద్ధి కలిగి చేసినపుణ్యంబు కొంచమైన నదియు కొదువగాదు

చిత్తలో బుట్టి స్వాతిలోచచ్చినట్లు

చిత్తలో చల్లితే చిత్తుగా పండును ఉలవ

చిత్తలో చల్లితే చిట్టెడు కావు

చిత్తరువును జీవం వచ్చినట్లు

చిత్తము చెడియుండరిత్త ఒడలన్చవిచేరునా

చిత్తరమయిన మొగుడు ఉత్తరం వేస్తే, చింతల తోపులోకి వెళ్ళి చదివించుకుంటే ఇంకా చిత్తరంగా ఉందట

చిత్త జల్లు- స్వాతి వాన

చిత్త జల్లు చిత్త ఉబ్బ

చిత్త చినుకు తన చిత్తమున్న చోట పడుతుంది.

చిత్త చిత్తగించి స్వాతి చల్లగ చూచి, విశాఖ విసరకుంటే, వీసానికి పుట్టెడు పండుతాను అన్నదట జొన్న.

చిన్న పుల్లయినా పల్లుగుచ్చ పనికి వస్తుంది

చిన్న పునర్వసు కార్తెలో చిట్టెడు విత్తితే గరిసెడు పండును

చిన్నపామైనా పెద్ద కట్టతో  కొట్టవలె

చిన్నన్న గుట్టం చిట్లికిపోయి, పెద్దన్న గుట్టం పెండ్లికిపోయె

చిన్ననోటికి పెద్దమాట

చిన్ననాడులేవు, చంద్రశేఖరుడి నాడు చెవుల పోగులా

చిన్న చేపను పెద్దచేప మింగితే, పెద్ద చేపను బెస్తవాడు మింగుతాడు

చిన్న ఇల్లు కట్టుకొని, పెద్ద కాపురం చేయవలె

చిన్న అక్కను పెద్దక్కను, పెద్దక్కను చిన్నక్కను చేసినట్లు

చినుకులకు చెఱువు నిండునా

చినిగిన తట్ట బరువుకు వెరుస్తుందా

చినికి చినికి గాలివాన అయినట్లు

చిన పేరితాడు తెగితే, పెదపేరి తాడు అప్పుడే తెగుతుంది

చిదికి చిదికి చిన్న వాని పెండ్లి చేసే వఱకు, పెద్ద వాని పెండ్లాము పెద్దల లోకి పోయిందట

చిదంబర రహస్యం

చిత్రినెలలో దుక్కి, పుటం పెట్టిన పుత్తడి

చిలుక పంజరములో గూబనుపెట్టిన ఉలుకుగాని పలుకునా

చిలుకను పెంచి,బావురుగానికి అప్పచెప్పినట్లు

చిలుక తన ముద్దేగాని, ఎదుటిముద్దు కోరదు

చిలుకకూన బ్రహ్మాస్త్రమునకు తగునా

చిలుకకు చక్కెర చీమకు పంచదార

చిలుం వదిలితే, చిద్రం వదులుతుంది.

చిలుం వదిలితే ఫలం దక్కదు

చిలుం పట్టలేనివాడికి చిత్తం కుదరదు

చిఱుతపులి కడుపున పెద్దపులి పుట్టినట్లు

చియ్యోడొచ్చి బువ్వోడిని తీసుకొని పోయినట్లు

చియ్యబువ్వ చీకులాట, గొల్లాడువస్తేగోగులాట

చిమడకే, చిమడకే ఓ చింతకాయా, నీవెంతచిమిడినా నీపులుసుపోదు

చిమటసింగమా గాజు రత్నమా

చిమటను చీరేమి చేసింది చీడపురుగునుచేనేమి చేసింది.

చిప్పతెచ్చుకోరా తిమ్మా అంటే అట్లా చెప్ప మాయమ్మ అన్నాడట

చిన్న నా పొట్టకు శ్రీరామరక్ష

చిన్నవాళ్ళు తింటే చిఱుతిండి, పెద్దవాళ్ళు తింటే ఫలహారం

చిన్నమ్మ సింహద్వారాన వస్తే, పెద్దమ్మ పెరటిద్వారానా పోతుంది

చిన్నమ్మ సిందేస్తే చీరదారి చీరది, సింగారం దారి సింగారానిది

చిన్నమ్మకు మీసాలుంటే చిన్నాయన

చిన్నమూకావలె, చిదరా కావలె మేలిమికావలె, మెడా తిరగవలె.

చివుకుపోవ, చేవ దొరికినట్లు

చిల్లి బాగాలేదని, బెజ్జం వేశాడట

చిల్లిపేరే తూటు

చిల్లర దేవతలకు మొక్కి, చిత్తం చెడగొట్టుకున్నట్లు

చిలుకముక్కున దొండపండు ఉన్నట్లు

చిలుకబోయిన పంజర మేమిచేయు.

## చీ

చీద్రానికి చీరపేలు, దరిద్రానికి తలపేలు

చీదితే ఊడేముక్కు ఎన్నాళ్ళు నిలుస్తుంది

చీడ సిగ్గెఱుగదు

చీకట్లో జీవరత్నము

చీడ అంటుతుందేగాని సిరి అంటదు

చీటికి ప్రాణం వ్రాలు

చీకు లావుకం త్రొక్కినట్లు

చీకితే లేనిది, నాకితే వస్తుంది

చీరపిట్టకు దొమ్మ తెగులు

చీకటి లేకుంటే దీపమేమిటికి

చీకటిలోనే తాంబూలం

చీకటి తన నల్లదుప్పటితో అందరినీ సమానంగా కప్పను

చీకటిచేత వెలుతురు రాణిస్తుంది

చీకటి కొన్నాళ్ళు వెన్నెల కొన్నాళ్లు

చీకటింట్లో సివాలాడినట్లు

చీకటింటికి పోతే సిగ్గయితదిఅంటే, అట్లయితే సంసార మెట్లైతది.

చీలమడిమలదాకా చీర ఉంటే, మోకాలుదాకా సిరి ఉంటుందను కొన్నట్లు

చీరే స్త్రీకి శృంగారం

చీర సింగారించేసరికి ఊరు మాటుమణిగింది

చీర సింగారించేటప్పటికి పట్నమంతా చూర పోయిందట

చీరపోతులేరివేయటం కన్నా, బొంతను కాల్చివేయటం నిమ్మళం

చీరపోతుకు సిరివస్తే, గోలకొండకాడికి గొడుగు తెమ్మన్నదట

చీరపోగా నాకో మొగుడు

చీరపేల బొంత ఎప్పుడైనా కాలవేసేదే

చీర చిరుగును, పెయ్యి పెరుగును

చీరచిత్తారు, రవిక జల్తారు

చీరగట్టినమ్మ సింగారం ఏమిచూస్తావు. ఏలికలు గట్టినమ్మ ఎగిరింతలు చూడు

చీరకు కండెమొదలు, చిన్నవాడికి ఉపనయనం మొదలు

చీర కట్టినమ్మ శృంగారంచూడు, గుడ్డకట్టినమ్మ కులుకుచూడు

చీమలు పెట్టిన పుట్టలు పాములు కిరవగును

చీమలు పాకిన రాళ్ళరుగునా

చీమలు చెట్టెక్కితే భూములు పండును

చీమ ఒళ్ళు చీమకు బరువు, ఏనుగు ఒళ్ళు ఏనుగుకు బరువు

చీపురుకట్టకు సిరివస్తే, కోడిఈక గొడుగుపట్టెనట

చీపురుకట్టకు పట్టుకుచ్చు కట్టినట్లు.

## చు

చుట్టూరా శ్రీ వైష్ణవులే చూస్తే కల్లుకుండ లేదు

చుట్టూ సుడిమంగలం, నడుమ జయమంగళం

చుట్టూ చూరుమంగళం, నడుమ జయమంగళం

చుట్టుడు చాప, విసురుడు తలుపు, పెడసరపు పెండ్లాము

చుట్టుకపోయే చాప, మూసుకుపోయే తలుపు, అలిగిపోయే పెండ్లాము

చుట్టుఅయిన సుళువుదారి మేలు

చుట్టు అయినా సుఖంగా పోయేది మేలు

చుట్టు అయినా మెట్టదారి మేలు

చుట్టాలకు పెట్టినిల్లు చూఅపోయింది, వేల్పులకు పెట్టినిల్లు హెచ్చిపోయింది

చుట్టమని చూడవస్తే ఇల్లాంతా దయ్యాలై పట్టుకొన్నారట

చుట్టరికం, పేరంటం కలిసివచ్చినట్లు

చుట్టమైచూడవస్తే, దెయ్యమై పట్టుకున్నాడట

చుట్టము చేవ మూన్నాళ్ళకు, మురుగుకంపు కొట్టును

చుట్టు ఐనా సుఖంగా పోయేది మేలు

చుట్టతాగి చూరులో పెడితే, ఇల్లుకాలి వెళ్ళవలసి వచ్చిందట

చుట్టం వచ్చాడంట చెప్పులు ఎక్కడ వదిలాడో చూచిరా అన్నట్లు

చుట్టకాలిస్తే, మాట్లాడనీయదు,

చుట్టుడుచాప, విసురుడుతలుపు, పెడసరపు పెండ్లాము

చుట్టంగా వచ్చి దయ్యమై పట్టుకొన్నాడట

చుట్టం ఆకలి మందాని కెరుక

చుక్కలూళ్ళో చక్కిలాలు

## చూ

చూపులకు గుఱ్ఱమేకాని, మఱుకుతనంలేదు

చూపితే మానం పోయె, చూపకపోతే ప్రాణం పోయె

చూపనిదే చూపెనయ్య నూరపరాజా

చూచినదెల్లా సుంకము, పాశినదెల్లా పంకము

చూడవమ్మా సుతారాం ఇంటి ఆవిడ అవతారం

చూడవచ్చినవారికి శుక్రవారమేమి

చూడబోతే వెండిగిన్నె, తాగబోతే వెలితిగిన్నె

చూడగా చూడగా గుర్రము గాడిదె అయింది

చూడబోతే చుండెలుక, తెంచేదేమో తోలుమోకులు

చూడబోతేచుట్టాలు, రమ్మంటే కోపాలు

చూడను చుంచెలుక, గోడలు త్రవ్వను పందికొక్కు

చూడ చుంచెలుక, గోడలు తవ్వ పందికొక్కు

చూడగా చూడగా గుఱ్ఱం గాడిద అయిందట

చూడగాచుట్టములేదు, మ్రొక్క దైవము లేదు

చూచేవారుంటే, సొమ్ములు పెట్టాలి చేసేవారుంటే పిల్లలుకనాలి

చూడచుట్టము, మొక్క దైవమూలేదు

చూచి రమ్మంటే పెండ్లాడి వచ్చినట్లు

చూచి రమ్మంటే, కాల్చివచ్చినాడట

చూచి మురుసుకుని, చెప్పి ఏడ్చుకొని

చూచినమ్మ కళ్ళు శూలాలు, మా అమ్మ కళ్ళు పేలాలు

చూడబోతే చుట్టాలు రమ్మంటే కోపాలు

చూచిగాని త్రాగవలదు, చదివిగాని వ్రాలుంచవలదు

చూచిందెల్లా సుంకము, పాసిందెల్లా పంకము

చూచింది పాము, కఱచింది మామిడిటెంక

చూస్తే నీది చూడకపోతే నాది

చూరుకత్తి తెగుతుందిగాని, చూపుడుకత్తి తెగుతుందా

చూపులకు గుర్రమేగాని, చురుకుదనానికి దున్న

చూస్తే సూదిమాదిరి ఉంది, లేస్తే గాలికి మాదిరి ఉంది

చూస్తే సుంకం, చూడకుంటే బింకం

చూస్తే పొరపాటు, చూడకుంటే సాపాటు

చూస్తే నీది, చూడకుంటే నాది

చూస్తే చుక్క లేస్తే కుక్క

చూస్తూఊరకుంటే, మేస్తూ పోయిందట

చూరులో నిప్పపెట్టి, కొప్పులో పెట్టనా అన్నట్లు

చూపుల వసేగాని, చెవుల వసేలేదు

చూపులకు మగడే కాని, సుఖానికి మగడు కాదు

## చె

చెంబు ఎక్కడ బెట్టి మరచి పోయినావురా, అంటే నీళ్ళచాయ కూర్చున్నచోటికి ఇటు అన్నాడు. నీళ్ళ చాయ ఎక్కడ కూర్చున్నావంటే చెంబు బెట్టిన దానికి అటు అన్నాడట.

చెంబు అమ్మి తప్పేలా, తప్పేలా అమ్మి చెంబు

చెంపలు నెరసిన వెనుక, చామ పతివ్రత

చెట్టు అయి వంగనిది మాను అయి వంగునా

చెంత దీపమిడక చీకటిపోవునా

చెట్టుపేరు చెప్పకొని కాయ లమ్ముకొన్నట్లు

చెట్టు పెరగడం మొదలు నరుకుడికే

చెట్టు పట్టించి చేతులువదలినట్లు

చెట్టును తేరా అంటే, గుట్టను తెచ్చినట్లు

చెట్టుకొట్టి పయికి తెచ్చుకొన్నట్టు

చెట్లు నీడకు పోతే కొమ్మ విటిగి పడ్డట్లు

చెట్టునాటే దొకడు, ఫల మనుభవించేదొకడు

చెట్టునాటి పెట్టినవాడు, నీళ్ళు పోయడా

చెట్టు నరికి పండ్లు దానము చేయగానే సుకృతి అగునా

చెట్టు చెడేకాలానికి కుక్కమూతి పిందెలు పుట్టును

చెట్టు చచ్చినా, చేవ చావదు

చెట్టుకు విస్తళ్ళు కట్టినట్లు

చెట్టుకు మడిగుడ్డ కట్టి వున్నదిలే, దొంగ చెట్టెక్కడు అన్నదట సోమిదేవమ్మ

చెట్టుకు పుట్టకు వరుసగాని, మనిషికేమి వరుసరా మాల నాయాల.

చెట్టుకు తగిన గాలి

చెట్టుకు చావ నలుపను, మనిషికి చావ తెలుపు

చెట్టుకు కరువు, కోమటికి బరువు లేవు.

చెట్టు ఎక్కువాణ్ణి ఎంతదాకా ఎక్కుడు పెట్టగలము.

చెట్టు ఎక్కి కాయ పట్టిచూచి, దిగివచ్చి రాళ్ళు రువ్వినట్లు.

చెట్టు ముందా విత్తు ముందా అన్నట్టు.

చెట్టడచిన చేటెడన్ని, నిటలాంబక మూర్తులు.

చెట్ట బట్టని నా భీతి, బొట్టు గట్టని కన్యరీతి.

చెంబు కంచం పోతే, ముఖంమీద కొట్టినట్లు ముంతా మూకుడూ తెచ్చుకోలేనా.

చెట్టు యెక్కించి నిచ్చెనతీసినట్టు.

చెడిన చేను జూచి యెడయుడు మెచ్చునా.

చెడిన చేనుకు ముప్పేమిటి, మొండికాలికి చెప్పేమిటి.

చెడిన చేనుకు ఇంటివడ్లు పొంగలా.

చెడిన చేను చెరుకు, రాజనాలు పండునా.

చెడిన కాపురానికి ముప్పేమిటి, చంద్రకాంతలు వండే పెండ్లమా అంటే అయిన అప్పకి అంతేమిటి. అవే వండుతాను మగడా అన్నదట.

చెడి చెన్నపట్నం చేరు.

చెడిందిరా పిల్ల అంటే, చేరిందిరా తెనాలి అన్నట్లు.

చెడదున్ని సెనగలు చల్లమన్నారు.

చెట్టెఱుగువానికి ఆకులు చిదుమీనేల.

చెట్టెక్కి చేతులు విడిచినట్లు.

చెట్టు మొండి అయితే, చేలికలో వాన.

చెట్టు ముదరనిచ్చి చిదిమిన పోవునా.

చెట్టులేనిచోట ఆముదపుచెట్టే మహావృక్షము.

చెట్టులేని చేను, చుట్టములేని ఊరు.

చెట్టుమీది విరులైనా చేతుల గోయకరావు.

చెట్టుమీదివాడు జుట్టుమీది కెక్కె.

చెట్టుమీదిది చేతికి వచ్చినట్లేగాని, ఇక తొమ్మిదయితే పదవుతాయి.

చెట్టుమీదనుండి పడ్డవానికి గాయాలెన్నేమిటి.

చెట్టును బట్టే కాయ.

చెదలు కాళ్ళవాడు క్షణ మొకచోట నిలుపడు.

చెడ్డాపడ్డా శ్రీకాకుళమే గతి.

చెడ్డాపడ్డా చేబ్రోలే గతి.

చెడ్డసొమ్ము చెరి సగం.

చెప్పినబుద్ధీ కట్టిన చద్దీ నిలువదు.

చెడ్డచేనుకు ఇంట్లో పొంగళ్ళా.

చెడ్డచేనుకు ఇన్ని మంచెలా.

చెడ్డవాడు వెనకయ్య చేతికి వెసలిచ్చినట్లు.

చెప్పలుచిన్నవి అని కాలు తెగకోసుకోవచ్చునా.

చెడేవాడు చెన్నుగాడు చెడుతాడు, ఇంకా చారెడు ఎగెయ్యవమ్మా.

చెడేవాడు అబ్బడున్నాడు, మరీ పిడికెడు తేరా దానం చేస్తాం.

చెడు చెడు మనేవారేగాని, చేతిలో పెట్టేవారు లేరు.

చెడు చెడు అనగానే, చెడేవారు లేరు.

చెడుకాలమైన ఎవ్వరి దెస నే వికారము వచ్చునో.

చెడుకాలానికి చెడు బుద్ధులు.

చెడి స్నేహితునింటికి పోవచ్చునుగాని, చుట్టాలింటికి పోరాదు.

చెడిబ్రతికి వాని చెంపలుచూడు, బ్రతికి చెడినవాని బట్టలు చూడు.

చెడి బ్రతికిన వాని శౌర్యమెక్కువ, బ్రతికి చెడినవానికి బదవలు ఎక్కువ.

చెడిన బ్రతికినవాడు చెప్పమీద కుచ్చువలె త్రుళ్ళిపడును.

చెడి బతికినమ్మ చేతులు జూడు, బతికి చెడ్డమ్మ చెవులు జూడు.

చెడినా సెట్టి సెట్టే చిటిగినా పట్టు పట్టే.

చెడినా పడినా, చేసుకున్న మొగుడు తప్పడు.

చెప్పలు ఉన్నవాడితోను, అప్పలున్న వాడితోను పోరాదు.

చెప్పలవానికి చేనంతాతోలుతో కప్పినట్లుంటుంది.

చెప్ప పట్టుగుడ్డలో చుట్టి కొట్టినట్లు.

చెప్ప దినెడికుక్క చెఱకు తీపెరుగునా.

చెప్పతో కొట్టి, శఠగోపం పెట్టినట్లు.

చెప్పడు మాటలకన్నా, తప్పడు మాటలు నయం.

చెప్పట కంటే చేయడం మేలు.

చెప్ప కొరికినామని సిద్ధి కొరుకుతామా.

చెప్ప కింద తేలు వలె.

చెప్పకాలు నెత్తినబెట్టి శఠగోపురమంటాడు.

చెప్పినమాట విని వచ్చేవాడిని చెవుబట్టుకొని లాక్కొని వచ్చి, ఎదురుతిరిగిన వాడికి సాక్ష్యం బెట్టి వచ్చినా.

చెప్పినబుద్దీ, కట్టిన సద్దీ ఎంత కాలం నిలుచును.

చెప్పిన కొద్దీ చెవుడు పడిపోతారు.

చెప్పినంత చేసేవారు శివునికన్న వేరే లేరు.

చెప్పితే సిగ్గు, దాస్తే దుఃఖం.

చెప్పితే పాపంగాని, తిరగేసి పొడిస్తే చస్తుంది అన్నట్లు.

చెప్పి చెప్పి చెప్పుతో తన్నించుకో, మళ్ళీ వచ్చి మాతోతన్నించుకో.

చెప్పింది చేయబోకురా, చేసేది చెప్పబోకురా.

చెప్పనేర్చిన మాట సెబాస్ మాట.

చెప్పటం తేలిక, చేయటం కష్టం.

చెప్పకపోయినా చప్పికొమ్ముల ఎద్దునే కొను.

చెప్పంత పొలము చెప్పినట్లు కొనాలి.

చెన్నంపల్లి పంచాయితీ చెరిసగం.

చెరుకు వంకరబోతే, తీపి చెడుతుందా.

చెరుకు పిప్పికి ఈగలు మూగినట్లు.

చెరుకు నమలడానికి కూలి అడిగినట్లు.

చెరుకుతోటలో ఏనుగు పడినట్లు.

చెరుకు తియ్యనని వేళ్ళతో గూడ తిన్నట్లు.

చెరుకు కొన ఏమి మొదలేమి.

చెరుకుకు చెఱుపు సూలంగి.

చెరుకు ఉండేచోటికి చీమలు తామే వస్తవి.

చెరుకు అని వేళ్ళతో పెరకకూడదు.

చెరుకా బెల్లం అంటే పెడుతుందా.

చెయ్యి పుచ్చుకొని లాగితే రాలేదుగాని, ఇంటికి చీటి వ్రాశాడట.

చెయ్యి దాచుకుంటాముగాని, కులం దాచుకుంటామా.

చెయ్యిచాపి అవలక్షణమనిపించుకొన్నట్లు.

చెయ్యి కాలినప్పడల్లా కుండ వదలిపెడతామా.

చెయ్యిఅలసినవేళ తెప్ప దొరుకురీతి.

చెయ్యగానని వారికి మాటలు మెండు, చెల్లని రూపాయకి గీతలు మెండు.

చెప్పేవి శ్రీరంగనీతులు, దూరేవి దొమ్మరి గుడిసెలు.

చెప్పలు తొడుగుకొన్నవానికి లోకమంతా తోలుతో కప్పబడ్డట్టు తోస్తున్నది.

చెప్పేవి నీతులు, చేసేవి గోతులు.

చెప్పేవానికి చేసేవాడు లోకువ.

చెప్పేవానికి చాదస్తమయితే, వినేవానికి వివేకం వద్దా.

చెప్పేది చెవిదగ్గఱ, వినేది రోటిదగ్గఱ.

చెప్పడు మాటలు చేటు.

చెప్పలోని రాయి- చెవిలోని జోరీగ-ఇంటిలోనిపోరు.

చెప్పలు ఉన్నా, చెప్పలు తెగినా చుట్టరికం తప్పదు.

చెలిమిని చేదు తినిపించవచ్చుగాని, బలిమిని పాలు త్రాగించలేము.

చెప్పేవాడికి సిగ్గులేకపోతే, వినేవాడికి వివేకము వద్దా.

చెలిమాట చెఱకు ఊట.

చెలమకు పిట్టలు చేరినట్లు.

చెఱువులో వున్న బఱ్ఱెను, కొమ్ములు జూచి బేరం చేసినట్లు.

చెఱువులు తెంచి, చేపలు పంచినట్లు.

చెరుకుతీపి అని వేళ్ళతో నమలవచ్చునా.

చెఱువుముందు చలివేంద్రమా.

చెఱువుమీద కొంగ అలిగినట్లు.

చెరువువుండేచోటికిచీమలు తామే వస్తవి.

చెఱువును విడిచి వరవను పొగిడినట్లు.

చెఱువును విడిచి కాలువను పొడిగినట్లు.

చెవ్వాకుపోయినమ్మకు యెంతవ్యసనమో, దొరికినమ్మకు అంత సంతోషము.

చెఱువును మూకుడుతో మూయనగునా.

చెఱువునుచూడబోయిన తూటితీగ తిరిగివచ్చునా.

చెఱువు నిండితే కప్పలు చేరవా.

చెఱువు తెగగొట్టి చేపలు వండిపెట్టగానే మాన్యుడగునా.

చెఱువుకు నీటి ఆశ, నీటికి చెఱువుఆశ.

చెఱువుకుచేరువగాను, చుట్టాలకు దూరముగాను ఉండవలె.

చెట్టు యెక్కేవాణ్ణి ఎందాకా తొయ్యవచ్చును.

చెఱువుఓడు, ఊరు పాడు.

చెఱువు ఎండిపోయి చేను బీడైతే, కరణం పెండ్లానికి కాసులదండట.

చెప్పకింది తేలు.

చెఱువు ఎండితే చేపలు బయటపడతాయి.

చెఱపడానికిచేతులు వస్తాయిగాని, నిలపడానికి మతులురావు.

చెఱపడానికి చేటపెయ్య చాలును.

చెఱపకురా చెడేవు, ఉరకకురా పడేవు.

చెల్లీ చెల్లడములకు శెట్టిగారు వున్నారు.

చెఱకువిల్తుడు విరహిణుల పాలిటి పచ్చితురక.

చెఱకురసముకన్న చెలిమాట తీపురా.

చెఱకుదిన్న నోరుచేదారగించునా.

చెవిటి పెద్దమ్మా చేంత్రాడు తేవే అంటే, చెవుల పోగులు నా జన్మానా యెరగ నన్నదట.

చెఱకుతోటలోన చెత్తకుప్పుండిన కొంచమైన దాని గుణము చెడదు.

చెవుడు చెవుడూ అంటే, తవుడు తవుడూ అన్నట్లు.

చెవిదగ్గఱ కందురీగ వలె.

చెవిటివానికి వినిపించాలంటే శంఖచక్రాలవాడు దిగిరావాలి.

చెడిన నీళ్ళు నదిని చేరి తీర్థంబగు.

చెవిలో చెప్పిన మాటగాని, అరచి చెప్పిన మాటగాని వినదగి యుండవు.

చెవిటి వాని ఎదుట శంఖం ఊదితే, అది కొరకడానికి నీ తండ్రి తాతల తరము కాదన్నాడట.

చెవిటివానికి శంఖమూదినట్లు, మూగవానికి ముక్కు గీరుకున్నట్లు.

'చెడు అనకు' 'చెడు వినకు' 'చెడు కనకు.'

చెవిటిపెద్దమ్మ చేంతాడు తేవే అంటే, చెవుల పోగుల నా జన్మలో ఎఱుగనన్నదట.

చెవిటి చెన్నారమా అంటే చెనిగలు పదకొండు అందిట.

చెప్పింది చేయబోకురా చేసేది చెప్పబోకురా.

చెవిటి చెన్నప్పా అంటే సెనగల మల్లప్పా అన్నాడట.

చెవి గోసిన మేకవలె అరుస్తాడు.

చెవిగోసినమేక, కరింపాకు గోసే ఎరుకలవాడు ఊరకుండరు.

చెల్లెలి వరుస చెడి చేసుకోవాలి. తల్లివరుస తప్పి చేసుకోవాలి.

చెఱపటానికి చేట పెయ్యచాలు.

చెల్లెలి మగని చూచుకొని చేయి విఱుగ బట్టదట.

చెల్లీ చెల్లడములకు సెట్టిగారున్నారు.

చెల్లనిదాన్ని చేనుకాడ బెడితే, అయిన కంకులన్నీ అమ్మగారింటికి పంపింది.

చెల్లని కాసు- వల్లని మొగుడు.

చెల్లని కాసుకు గరుకులు మెండు.

చెవ్వాకు పోయినమ్మకు దుఃఖమూలేదు, దొరికినమ్మకు సంతోషమూ లేదు.

చెవులో గుబిలికి ఏ పుల్ల ఐతేనేమి గెలుక్కోను.

చెవులపిల్లి ఎదురైతే చేటు వస్తుంది.

చెవుల కోసుక పోతుంటే, కుట్టుకాడలకు ఏడ్చినట్లు .

## చే

చేతకానమ్మకు శౌర్య మెక్కువ.

చేతకానమ్మకు చేష్టలు మెండు, చెల్లని రూకకు గీతలు మెండు.

చేటెడు తిని చెడితి, వాకిలి దాటి పడితి.

చేనిలో పుట్టిన బీడు ఎక్కడికి పోను.

చేటూపాటూ ఎఱుగనమ్మ మగని పెళ్ళి కెళ్ళిందట.

చేటూపాటూ ఎఱుగనమ్మ ఇల్లెక్కి పిండి కొట్టిందట.

చేటు మూడినపుడు మాటలో దోపవు.

చేనూ కొడవలీ నీ చేత యిచ్చినాను.

చేటుకాలానికి చెడ్డ బుద్ధులు.

చేటు కాలమైన చెరుప నల్పుడెచాలు.

చేటు ఎరుగని చేడె మొగుడికి పెళ్ళి చేసిందట.

చేపపిల్లలకు ఈత నేర్పవలెనా.

చేటలో వెలగకాయలవలె.

చేట భారతము- కంప రామాయణము.

చేటను కొట్టి పిల్లిని బెదరించినట్లు.

చేనికి గట్టు, ఊరికి కట్టు ఉండాలి.

చేలోపత్తి చేలోవుండగానే పోలికిమూడుముళ్ళు, నాకు ఆరుముళ్ళు అన్నట్టు.

చేనికి ఎరువు, మడికి మంద.

చేదు తింటారా, చెట్టు కొడతారా.

చేదతాడు కురుచైతే బావి పూడ్చుకుంటారా.

చేదు తింటారా చెట్లు కొట్టుతారా.

చేతులు పొడుగని మూతులు పొడుస్తారా.

చేతులు చేయవు, నోరు తినదు.

చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్నట్లు.

చేతలను బట్టే రాతలుంటాయి.

చేతిసొమ్ము ఇచ్చి చెప్పతో కొట్టించుకొన్నట్లు.

చేతివేళ్ళు అయిదు ఒక రీతిగాఉంటాయా.

చేతిలో వెన్న పెట్టుకొని, నేతి కోసం ఊరంతా వెదకినట్లు.

చేతిలో ఉంటే అర్థం, చేరువలో ఉంటే పెళ్ళాం.

చేతిలోలేనిది చేలోకి ఎలా వస్తుంది.

చేతిలోకి అన్నం చెరువులోకి విసరి, చేయినాకి చెరువునీళ్ళు తాగినట్లు.

చేతిలోది లేత, చేలోది ముదురు.

చేతిలో కట్టిచేదోడు, వాదోడు.

చేనుకుదురు- ఆట కుదురు ఉండాలి.

చేతిమల్లెపూవు గుండ్రాతికి ఓర్వజాలునా.

చేతిచమురు భాగవతం చెప్పకొన్నట్లు.

చేతికిబట్టిన జిడ్డు లెక్కకురాదు.

చేయమనేదానికి చేతులు రావుగాని, వద్దనేదాన్ని వదలమంటారు.

చేతికి  దొరికిన రత్నం నాచుకపోయినట్లు.

చేతికి అందనది వాతి కందదు.

చేతికలుపు-వైద్యునిచేతి  తళుకు.

చేత వెన్న యుండ నేతి కేడ్చెడివారే.

చేతనైన మగోడు చాలాపొద్దున లేచి ఊడ్చుకొని, చల్లుకొని, ఇంకొకచోట పండు కొన్నాడట.

చేయిచేసుకోనా,  చేతులు  దులుపుకోనా.

చేవలేని చేను- లేవలేని ఆవు.

చేయలేనమ్మకు చేష్టలు మెండు, వండలేనమ్మకు వగపులు మెండు.

చేయలేనమ్మకు  చేతినిండాపని.

చేయమనేదానికి చేతులు రావుగాని, వద్దనేదాన్ని వదలమంటారు.

చేయని శృంగారం మాయని మడత.

చేయని రెక్కలు చెదలు పడతాయి. చేసిన రెక్కలు సెగలు వారుతాయి.

చేయనిచేతులు, కుడువని నోరు.

చేపపిల్లకు ఈత నేర్పాలా.

చేపపిండు పెద్ద చేపల చంపు.

చేప అని మొసలి నోట్లో చేయి బెట్టినట్లయింది.

చేనూ, కొడవలీ నీచేత ఇచ్చినాను.

చేను బొందుపోయినా కూలి బొందుపోదు.

చేను వండాలి, ఇల్లు నిండాలి.

చేను పండినా చేట అప్పే, మొగుడుండినా మొండిమెడే.

చేనుచేసి చెడలేదు, చెడ్డచేసి బ్రతకలేదు.

చేనుచేసి చెడినవాడు, మడిచేసి మనినవాడులేదు.

చేను ఇద్దుము పిట్టలు నల్తుము.

చేనిలో చేను కలిసినా, స్థలంలో స్థలం కలిసినా పోనియ్యరాదు.

చేనిపంట చేరడైనా చాలు.

చేనిపంట చెయ్యగానే తెలుస్తుంది.

చేనిపంటను కొయ్యగాలే చెప్పతుంది.

చేనికుదురు ఆలికుదురు ఉండాల.

చేనికి వాక రేనికి మూక.

చేసిన పాపం గోచిలో పెట్టుకొని కాశీకిపోయినా తీరదు, కాటికిపోయినా తీరదు

చేసినది జపము, వేసినది గాలము.

చేసినచేష్టలు ఎవరూ చూడరు కాని, కోసినముక్కూ అందఱూ చూచినారట.

చేసినంతా అనుభవించాలి.

చేసినంతా కుడుపురా మహాదేవ.

చేసిందిపోదు, చేయంది రాదు.

చేవ లేనిచేను లేవలేని ఆవు.

చేవ దూలంలో వెదురు మ్రోత పుట్టునా.

చేలో లేనిది చేతిలోకెలా వస్తుంది.

చేలో మానుడు, ఇంట్లో పుట్టెడు.

చేలో పొత్తు కళ్ళంతో సరి.

చేలో పుట్టిన మొక్కచేలో చచ్చినట్లు.

చేలో పుట్టిన బీడు ఎక్కడికి పోను.

చేలోపత్తి చేలో ఉండగానే, పోతికి మూడు మూరలు, నాకు నాలుగు మూరలు అన్నట్లు

చేలోచెంచిలాకు లేదు, ఇంటికొస్తే ఇరసెడు అనుము లిస్తానన్నట్లు.

చేరెడు విత్తులు గోనెడయినట్లు.

చేరువపగ, దూరపునేస్తము కార్యహాని.

చేరడేసి గుడ్డికన్నులు బాగుగ తెరచి ఏమి, తెరువక ఏమి.

చేసేవి శివపూజలు చెప్పేవి అబద్ధాలు.

చేసేవి లోపాలు, చెప్పితే కోపాలు.

చేసేవి మాఘస్నానాలు, దూరేవి దొమ్మరి గుడిసెలు.

చేసేవి నాయకాలు, అడిగేవి తిరిపాలు, పెట్టకుంటే కోపాలు.

చేసేపని వదలి, నేసేవాని వెంట పోయినట్లు.

చేసేది శివపూజ, దూరేది దొమ్మరి గుడిసె.

చేసేది బీదకాపురం, వచ్చేవి రాజరోగాలు.

చేసుకున్న కడుపు దించుకోక తప్పదు.

చేసుకున్నదానికి మూసుకోనులేదు, ఉంచుకున్న దానికి ఉభయరాగాల చీర

చేసుకున్న తరువాత వండిపెట్టక తప్పతుందా

చేసుకున్న కర్మమోయి శంభులింగమా అంటే, అనుభవించక తీరదోయి అబ్బు లింగమ్మా అన్నాడట.

చేసిపోయిన కాపురం చూచిపోను వచ్చినట్లు.

చేసినవారికి చేసినంత మహాదేవ.

చేసినవాడు చేసిపోగా, నిలుచున్నోడికి నీళ్ళు కారిపోయినట్లు.

చేసినమ్మ చేప చేయనమ్మ చెదలు.

చేసిన పానాలకు పెట్టిన దీపాలకు సరి.

చేసిన పాపం చెఱగున కట్టుకొని, కాశీకిపోతే కడతేరుతుందా.

చేసిన పాపం చెబితే తీరుతుంది.

చేసిన పాపం గోచిలోపెట్టుకొని కాశికిపోయి, హరహరా అన్నాడట.

## చై

చైత్రవైశాఖలలో పెండ్లి కావిళ్ళు శ్రావణ భాద్రపదాలలో దినం కావిళ్లు.

## చొ

చొల్లంగి తీర్థానికి చోడిగింజలంతేసి.

చొప్పవామిలో నిప్ప దాచుకొన్నట్లు.

## చో

చోళ్ళు విసిరే తిరుగలి ఆళ్ళు విసురునా.

చోళ్ళు విసరే తిరగలి, జొన్నలు విసురునా.

చోళ్ళు చల్లితే జొన్నలుపండునా.

చోద్యాల సోమిదేవమ్మకు వాద్యార్థి మొగుడు.

చోద్యం సొరకాయ గుడ్డు పెట్టిందట.

చోటేలేదంటే, మూల ఎక్కడవెదకుదును అన్నాడట.

## చౌ

చౌదంతి నెక్కగానే చక్రవర్తి అగునా.

చౌడోలు గాడిదపై గట్టినట్లు.

చౌటి నేలవల్ల జలమెల్ల చెడిపోయె.

చౌక దూబరతిండికి కారణం.

## ఛీ

ఛీ ఛీ అనేది ఈ నోరే, శివశివా అనేది ఈనోరే.

ఛీ కుక్కా అంటే, ఏమక్కా అన్నదట..

## జ

జడరాశిలో దాగని ముండమొట్ట.

జగమెటిగిన బ్రాహ్మడికి జందె మెందుకు.

జగబిరుదు, ముండమొట్ట.

జగడమెట్లా వస్తాది లింగమయ్యా అంటే, బిచ్చంపెట్టవే బొచ్చుముండా అన్నాడట.

జయము ఉండే వరకు భయములేదు.

జంగాలపాలు, దేవాంగుల విత్తము, కాపువిత్తం పంజుగానిపాలు.

జంగానికి బిడ్డలు ఊరికి ఉపాధి.

జన్మదుఃఖం జరాదుఃఖం వ్యాధి దుఃఖం సర్వం దుఃఖం.

జంగమైన వెనుక జాతినెంచగరాదు.

జ్వర జిహ్వాకు పంచదార చేదు.

జవ్వాది పూసుకొని చంక లెత్తినట్లు.

జలుబు విచారణలేని జబ్బు.

జలుబు మందుతింటే వారం దినాలుంటుంది, తినకపోతే ఏడు దినాలుంటుంది.

జరుగుబాటు తక్కువ, అదరిపాటు ఎక్కువ.

జరుగుబాటుంటే, జ్వరమంత సుఖం లేదు.

జరిగేమట్టుకు జయభేరి, జరక్కపోతే రణభేరి.

జరిగితే జల్లెడతో నీళ్ళు మోస్తారు.

జయాపజయంబు లెవరిసొమ్ము.

జయముండే వఅకు భయములేదు.

జమ్మి ఆకుతో విస్తర గుట్టినట్లు.

జబ్బబలిమిమీద బలాత్కార గానవినోదమన్నట్లు.

జపంవదలి, లొట్టల్లో పడ్డట్లు.

జన్నె రోగికి బట్టెజున్ను పెట్టినట్లు, పిల్లినెత్తినవెన్న బెట్టినట్లు.

జన్మానికంతా శివరాత్రి అన్నట్లు.

జనుములో పాము పోతే పాతిక నష్టం.

జనవాక్యం కర్తవ్యం.

జనమర్లు జాతర మర్లు.

జడ్డిములోనే మిడతపోటు.

## జా

జారితే పడమన్నారు, జరిగితే పడమన్నారు.

జారతోడి పొందు చావునకేయగు.

జామాత దశమగ్రహః.

జాబు వ్రాసి పెట్టమంటే, కాళ్ళు నొప్పలంటే, వాటితో పనేమంటే, నేను రాసింది నేనే చదవాలన్నాడట..

జాతినాగుల చంపుతూ, ప్రతిమనాగులకు పాలుపోసినట్లు.

జాతికొద్దీబుద్ధి, కులంకొద్దీ ఆచారం.

జాణలకు పురాణాగమశాస్త్రవేదజప ప్రసంగ త్రాణకల్గి ప్రయోజనమేమి.

జాణకు మూడుతావు లంటును.

## జి

జిహ్వాచేత నరులు చిక్కినొచ్చిరిగదా.

జిహ్వాకొకరుచి, పుట్టెకొకబుద్ధి.

జివ తక్కువ, జీతమెక్కువ.

జిల్లేళ్ళకు మల్లెలు పూయునా.

జిల్లేడు పూలకు తుమ్మెద లాశించినట్లు.

జిలిబిలి పలుకుల వెలది నకారగుళ్ళ పాలైనట్లు.
జింకకు కొమ్ములు బరువా.
జింక కన్నీరు వేటగానికి ముద్దాజ.

## జీ

జీవితమొక వ్యాధి, నిద్రావస్థ ఉపశమనము, మరణమే ఆరోగ్యము.
జీవరత్నాన్ని ఇత్తడిలో పొదిగితే రత్నానికేమి లోటు.
జీలుగు బెండ్లు చెవుల పెంచుతాయి గాని, కుండలా లిస్తాయా.
జీలుగు పెటిగిన మాలెకు కంబము కాదు.
జీలకట్టులో కట్టులేదు, నేతిబీరలో నేయిలేదు.
జీలకట్టు సింగినాదం.
జీతగాడు అతగాడైనట్లు.
జీతగాడికి నేతగాడికి చావులేదు.
జీతంలేని నౌకరు, కోపంలోని దొర.
జీతంబత్తె లేకుండా తోడేలు గొర్రెలను కాస్తానన్నదట.

## జు

జున్ను రుచి వెన్న కబ్బునా.
జుట్టువున్న అమ్మ ఏ కొప్పయినా పెట్టవచ్చు.
జుట్టుకాలి ఏడుస్తుంటే, చుట్టకి నిప్పడిగినట్లు.
జుట్టుంటే ఎన్ని జడలైనా వేయవచ్చును..

## జె

జెముడు కంచెకు శ్రేష్ఠం, రెగడ చేనికి శ్రేష్ఠం.
జెముడుకు కాయలూ లేవు, నిలువ నీడా లేదు.

## జే

జ్యేష్ఠ చెడకురియును, మూల మురుగ కురియును.
జేనెడు పిట్టకు మూరెడు తోక.
జేనెడు దొరకు మూరెడు బంటు.
జేనెడుఇంట్లో మూరెడు కట్టె.

## జై

జైనవాని చేతి పేనువలె.

## జొ

జొన్న పెరిగితే జాడు, వరి పెరిగితే వడ్లు.

## జో

జోలి పల్కులు తీసేలోగా భిక్షపువేళ పోయిందట.

జోరీగల గొడ్డుకు, గోరోజనం మెండు.

జోడులేని బ్రతుకు త్రాడులేని బొంగరము.

జోగి జోగి రాసుకుంటే, బూడిద రాలిందట.

## ట

టంకం పెట్టిన గుడిసె దెబ్బ కొడితే వడిసె.

## టా

టాటోటుగాడికి దధ్యన్నం, విశ్వాసపాత్రుడికి సద్దెన్నం.

## టె

టెంకాయ చెట్టుకు మడిగుడ్డ కట్టగానే దొంగకడ్డమా.

గడ్డి చెట్టుపైన ఉంటుందా అంటే లేదు కాబట్టే దిగివస్తున్నా నన్నాడట కాయల దొంగ

టెంకాయ చెట్టెందుకు ఎక్కినావురా అంటే దూడగడ్డి కన్నాడట.

## డ

డబ్బు ఉంటే కొండమీద కోతిగూడా దిగివస్తుంది.

డబ్బు ఇవ్వనివాడు పడవ ముందర ఎక్కును.

డబ్బు ఇచ్చి తేలు కుట్టించుకొన్నట్లు.

డబ్బుకు లోకం దాసోహం.

డబ్బిచ్చి చెప్పుతో కొట్టించుకొన్నట్లు.

డంబము ఎప్పడూ పూవులు పూయుచుండునేగాని కాయలు కాయదు.

డబ్బు డబ్బు డాలుకత్తి చూరులోన చురుకత్తి.

డబ్బు సభ కట్టును, ముద్ద నోరు కట్టును.

డబ్బులేనివాడికి బోగముది తల్లి వరుస

డబ్బులేనివాడు డబ్బుకు కొరగాడు.

డబ్బురాని విద్య దారిద్ర్యానికే.

డబ్బు పాపిష్టిది.

డబ్బు దస్కంలేదుగాని, డవాలు బంట్రోతు.

డబ్బుకు వచ్చిన చెయ్యే వరహాకు వస్తుంది.

డబ్బుకు ప్రాణానికి లంకె.

## డా

డాబుసరి బావా అంటే డబ్బులేదు మరదలా అన్నాడట.

డాగుపడిన పండు బాగులేదందురు.

## డి

డిందుపడినవాని నెందును లెక్కింపరు.

## డూ

డూడూ బసవన్నా అంటే, తలూపినట్లు.

## డొం

డొంకలో షరాబున్నాడు, నాణెము చూపుకోవచ్చును అన్నాడట దొంగలచే జిక్కిన వాడు

డొంకలో దాగితే, పిడుగుపాటు తప్పతుందా.

## డౌ

డౌలు చూపితే, దరిద్రం పోతుందా.

డౌలు దస్తు, పెండ్లాము పస్తు.

## ఢి

ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే.

ఢిల్లికిపోయి ఉల్లిగడ్డ తెచ్చినట్లు.

ఢిల్లీపాచ్చా కూతురైనా పెండ్లికొడుకు లోకువే.

ఢిల్లీకి ఢిల్లే, పల్లెకు పల్లే..

## త

తక్కువవానికి నిక్కులు లావు.

తక్కువవాడికి నిక్కెక్కువ, తవ్వెడు బియ్యానికిపొంగెక్కువ.

తక్కువనోములు నోచి, ఎక్కువ ఫలం రమ్మంటే వస్తుందా.

తనవారు లోతుకు తీతురు,కానివారు కడకు తీతురు.

తక్కువజాతికి ఎక్కువ కూడైతే తిక్క తెగులు.

తంబళ్ళ అక్కయ్య మోదుమూడి వెళ్ళనూ వెళ్ళాడు, తిరిగి రానూ వచ్చాడు.

తంబళి తన లొటలోటేగాని, ఎదుటి లొటలొట ఎఱుగడు.

తలలు బోడులయితే తలపులు బోడులా.

తంబళి అనుమానం తలతిక్కతో సరి.

తంతేబూర్ల గంపలో పడ్డట్లు.

తంతే దూదిపరుపుమీద పడ్డట్లు.

తలాతోకాలేని కథ, ముక్కూ ముఖములేనిపిల్ల.

తండ్రి సేద్యం కొడుకువైద్యం కూడు మధ్యం.

తండ్రి వంకవారు దాయాదివర్గమే.

తండ్రిని చంపబోయిన పాపం, అత్తవారింటికి పోయి, అంబటి కట్ట తెగే వఱకు ఉంటే పోవును

తండ్రి తవ్విన నుయ్యి అని దానిలో దూకవచ్చునా.

తల్లి బంగారు అయినా కంసలవాడు దొంగిలికమానడు.

తండ్రి చస్తే పెత్తనం తెలుస్తుంది, తల్లి చస్తే కాపురంతెలుస్తుంది.

తండ్రి గదా అని తలాటి కిడ్చీనట్లు.

తండ్రి ఓర్వని బిడ్డను తల్లి ఓరుస్తుంది.

తంటాలమారి గుఱ్ఱానికి తాటిపట్ట గొఱపము.

తడిక దాసరివలె, తడిక - చిత్తూరు జిల్లాలో ఒక గ్రామము, ఇందు పూర్వమొక యోగి ఉండి మహిమ జూపినాడట, వ్యంగ్యార్థంలో గూడ ఉపయోగింతురు, డస్సుకోటన్ అన్నట్లు.

తడవకుండా తెంచే అచ్చనకంటే తడిపితెంచే బుచ్చన కొంత మేలు.

తడక తీసినవాడిదే తప్పు.

తడిశి ముప్పందం మోశినట్టు.

తడిక గట్టి గోడను తన్నరాదు.

తడిక కొంపలో దీపాలు వెలుగవా.

తడిక కుక్కకు అడ్డంగాని మనిషికి అడ్డమా.

తట్టెడు గుల్లల కొక దుడ్డుపెట్టు.

తణుకుపోయి మాచవరం వెళ్ళినట్టు.

తట్టుకు తగాడినట్లు.

తట్టలో కాపురం బుట్టలోకివచ్చె బుట్టలో కాపురం బూడిదలో కలిసె.

తగులుకొన్న మొగుడు తాటిచెట్టునీడ నిలుకడ లేనివి.

తగునే కఱకుట్లును జంక పొత్తమున్.

తనను పొడిచిన గంగిగోవునయినా పొడిస్తే పాపము లేదు.

తంగేడు పూచినట్లు.

తంగేటి జుంటిని దాప ఎందుకు.

తగిలిన కాలికే తగులను, నొగిలిన కొంపే నొగులును.

తగిలించుకోవడం సులభం, వదిలించుకోవడం కష్టం.

తగినట్లు కూర్చెరా తాకట్లమారి బ్రహ్మ.

తలకు మించిన ఆజ్ఞ లేదు.

తగవునా ఓడినా, ముదిమిని చచ్చినా బందిలేదు.

తగవు ఎట్లావస్తుంది జంగందేవరా అంటే, బిచ్చంపెట్టవే బొచ్చు ముండా అన్నాడట

తగవుచెప్ప ధర్మరాజా అంటూ దూడా, బఱ్ఱె నాదే అన్నాడట.

తగపండిన పండు తనంతతానే పడుతుంది.

తనకంపు తనకింపు, పెఱకంపు తనుజంపు.

తవ్వి మీద పోసుకున్నట్టు.

తన కంట్లో దూలం బెట్టుకొని, పరులకంట్లో నలుసులెంచినట్లు.

తన అన్నం తాను తింటూ, తన గుడ్డ తాను కట్టుతూ ఊరికి భయపడవలెనా

తద్దినానికి భోజనానికి పిలిస్తే, రోజూ మీ ఇంట ఇట్లాగే జరగాలని దీవించాడట.

తద్దినానికి తక్కువ, మాసికానికి ఎక్కువ.

తద్దినం పెట్టేవాని తమ్మునివలె.

తద్దినంనాటి జందెం వలె.

తద్దినంకొని తెచ్చుకొన్నట్లు.

తత్సమయానికి తడియిసుకే సరి- అని పలుదోమినట్లు.

తత్కబళచాతురి తాళఫల ప్రమాణముల్.

తణుకుపోయి మాచారం వెళ్లినట్లు చుట్టదారిన పోవుటకు.

తడిసి ముప్పందుము మోసేకంటే, తడవకపందుం మోసేదిమేలు.

తడిసి ముప్పందుము మోసినట్లు.

తడిసినకుక్కి బిగిసినట్లు.

తడిసిల తక్కేడ, ఎండిన ధడా.

తడిసిగాని గుడిసె వేయడు, తగిలికాని ఎత్తుచేయడు.

తడిసిగాని, గుడిసెకట్టడు, తాగిగాని మొగ్గడు.

తడిగుడ్డలతో గొంతు కోసినట్లు.

తడికలేని ఇంట్లో కుక్క దూరినట్లు.

తడిక దొబ్బింది ఎవరంటే ఆలులేనివాడు అన్నట్లు..

తనచల్ల పుల్లనిదని తానే జెప్పకుంటాడా.

తన గుణము మంచిదయితే, సానివాడలో గూడ కాపురం చేయవచ్చును.

తనకోపమే తన శత్రువు.

తన కొంగున కట్టినరూక, తన కడుపున పుట్టిన బిడ్డ.

తనకు లేదని ఏడ్చి ఒక కన్ను పోతే, ఎదుటి వారి కున్నదని ఏడ్చి ఇంకొక కన్ను పోయిందట.

తనకులేక తంటాలు పడుతూంటే, తొంటికాళ్ళ పిల్లి వెంటపడ్డట్లు.

తనకు రొట్టె, ఇతరులకు ముక్క

తనకు ముక్తిలేదు తలపులు మెండైన.

తనకుమాలిన ధర్మం మొదలుచెడ్డబేరం.

తనకు బుట్టినిల్లు తనరు కైలాసంబు.

తనకు పాసిన వెంట్రుకలు ఏరేవులో పోతేనేమి.

తనకు తోచకున్న మోకాటుతోనైనా ఆలోచించమన్నారు.

తనకుచెప్ప తడికల చాటు, ఒకరికి చెప్ప ఒప్పలకుప్ప.

తనకు గాని ఆలు దానవురాలురా.

తనకు కానిరాజ్యం పండితేనేమి మండితే నేమి.

తనకు అని తవ్వెడు ఉంటే, ఆకటివేళకు ఆరగించవచ్చు.

తనకాళ్ళకు తానే మొక్కుకొన్నట్లు.

తన కలిమి ఇంద్రభోగం, తన లేమి స్వర్గలోక దారిద్ర్యం తన చావు జలప్రళయం అనుకొన్నట్లు.

తనపుట్టి పిచ్చిగా ఉంటే, పొరుగుపందుంతో అపరాలుకొలచినాడట.

తన పిల్ల గంజికేడిస్తే, లంజపిల్ల దాని రేక కేడ్చిందట.

తననోటికి తవుడులేదు, లంజనోటికి పంచదారట.

తనను కట్ట త్రాళ్ళు తానే తెచ్చుకొన్నట్లు.

తననీడ తానేతొక్కుకున్నట్లు.

తననీడ తనవెంటే ఉంటుంది..

తననీడ తప్పితే, తరుగునొకవన్నె.

తనదు మేలుకీడు తనతోడ నుండురా.

తనదుకాలిగోయ తనతమ్ముడేడ్చునా.

తన దీపమని ముద్దుపెట్టుకుంటే మూతిమీసాలన్నీ కాలినాయట.

తనది తాటాకు, ఇవతలవాళ్ళది ఈతాకు.

తనదాకావస్తే తగవే లేదు.

తన దూడ పొదుగు కుమ్మి, పాలుదాగితే ఊరుకుంటుందిగాని, పరాయి దూడ పాలు తాగితే ఊరుకుంటుందా.

తనదాకా వస్తేగాని, తలనొప్పి బాధ తెలియదు.

తనదని తవ్వెడు తవుడున్నా ఆకటివేళ తినవచ్చు.

తన తలుపుతీసి పొరుగింటికి పెట్టి, రాత్రంతా కుక్కలను తోలుతూ కూర్చున్నట్లు

తనతప్పు తప్పకాదు, తనబిడ్డ దుడుకు కాదు.

తనతనయ ప్రసవవేదనకోర్వలేకుంటే, తనయల్లునిపై అహంకారపడనేల.

తనచేయి కాలుతుందని, సవతిబిడ్డ చేతితో కలియబెట్టిందట.

తనచావు జలప్రళయము.

తనువు వెళ్ళినా దినము వెళ్ళదు.

తనువులు నిత్యంకావు మావారిని ఓలిపైకం ఖర్చుపెట్టవద్దని చెప్పమన్నట్లు.

తనువు తాను కాదనువానికి తపసు చేయనేల.

తనుగాక తన కొక పిల్లట.

తనుసొమ్ము సోమవారం, మందిసొమ్ము మంగళవారం.

తనసొమ్ము తను దిని, తన బట్ట తను కట్టి, సావట్లో వానితో చావు దెబ్బలు తిందట.

తన సొమ్ము కాసుబెట్టడుగాని, పరులసొమ్ము హరింప బ్రహ్మకాయ.

తన సొమ్ము అల్లం, పెరవారి సొమ్ము బెల్లం.

తన సొమ్ము అయినా దాపుగా తినవలె.

తన వాసి తప్పితే తన వన్నె తరుగుతుంది.

తనవారు లోతుకు తీతురు, కానివారు కడకు తీతురు.

తనవారిని ఎఋగని మొట్టి తెడ్డున్నదా.

తనవారి కెంతగలిగిన తనభాగ్యమే తనది.

తనయుని పుట్టుక తల్లి యెఋగును..

తనలో తప్పలేకపోతే  గురువుతో గుద్దులాడవచ్చును..

తనభార్య విరహవేదన జారు డెరుగునా.

తనబుద్ధి మంచిదయితే, లంజగేరిలో ఇల్లు కడితేనేమి.

తన బలిమికన్న స్థాన బలిమి మిన్న.

తన పెరటిచెట్టు మందుకు పనికిరానట్లు..

తమాం లేదంటే, తవ్వెడైనా ఇవ్వమన్నట్లు.

తమాం లేకున్న తల్లినిపిల్లలే పరిహాస మాడుకుంటారు.

తమ వంశ గౌరవాన్ని గుర్తించుకొనునవి గాడిదలు మాత్రమే.

తమలంలో నున్న మంతటివాడు- తక్కువైనా ఎక్కువైనా బెడదే.

తమ తమ నెలవులు దప్పిన తన మిత్రులే శత్రులగుట..

తప్పెట కొట్టినా పెండ్లే, చప్పెట కొట్టినా పెండ్లే.

తప్పెట కొట్టినవాడు దాసరి, శంఖ మూదినవాడు జంగము.
తప్పలేనివారు ధరణిలోలేరు.
తప్ప లేనివానిని ఉప్పలో వేయమన్నట్లు.
తప్పలెన్నువారు తమ తప్ప లెరుగరు.
తప్పలెన్నువారు తండోపతండాలు.
తప్పలు వెదకేవాడు, తండ్రి ఒప్పలు వెదకేవాడు ఓర్వలేనివాడు.
తప్పడు దండుగకు తలోయింత.
తప్పచేసినవానికి, అప్పచేసినవానికి ముఖం చెల్లదు.
తప్పించబోయి తగిలించుకొన్నట్లు.
తప్పతాగి కులము మఱచినట్లు
తపము పండినమీద జడలు తాల్చడమెందుకు.
తన్నే కాలికి రోలు అడ్డమైనట్లు.
తన్నుదాపొగుడుకుంటే, తన్నుకొని చచ్చినట్లుంటది.
తన్ను తప్పించి, ఆకాశమంత పిడుగుపడమన్నట్లు.
తన్ను గట్ట తాళ్ళు తానేదెచ్చుకొన్నట్లు.
తన్నితే పోయి బూరెల గంపలో పడినట్లు.
తన్నితే తల బగులుతుందంటే, కొడితే కొప్పెర పగలాలి అంటాడు.
తన్ని తల్లే గుంజుకుపోతే, చెప్పన కొట్టి చిప్ప తెచ్చుకోవాలి.
తల గొట్టేవానికైనా మూడు మనవులుంటాయి.
తలగడ తిరుగవేస్తే, తలనొప్పితీరునా.
తలగడ క్రింద త్రాచుపాము వలె..
తల కోసుకుపోగా తమ్మపోగుల కేడ్చినట్లు.
తలకోసి ముందర పెట్టినా, గారడివిద్యే అన్నట్లు.
తలకోసిఇచ్చినా పుచ్చకాయ అనేవాడు.
తలకు వచ్చిన బాధను తలపాగ మోసినట్లు.
తలకు మించిన శిక్ష,గోచికి మించిన దారిద్ర్యం లేవు.
తలకు దారి లేదు, బుడ్డకు అటకలి.

తలకు దాకకున్న తనకేమి తెలియదు.

తలకు చెప్ప లడిగినట్లు.

తలకింది కొఱవి వలె.

తలకాయ లోపలికి దూర్చిన తాబేలు వలె.

తల ఊపినందుకు తంబూర బుఱ్ఱయిచ్చి పొమ్మన్నట్లు.

తలంత బలగమే గాని, తలలో పెట్టువారు లేరు.

తటిమి చల్లితే తవ్వెడే.

తరి మెడకు ఉరి.

తరి పట్టిన కఱ్ఱ, చెరపట్టిన కుఱ్ఱ.

తరి అంటే వరి అంటారు.

తరవాణి తల్లి.

తమ్ముడు తనవాడైనా, ధర్మం సరిగా చెప్పవలె.

తములము వేయని నోరు, కమలము లేని కోనేరు.

తములపాకుతో తానిట్లంటేతలుపు చెక్కతో నేనిట్లంటి.

తలవంచుకొంటే ఏడు గోడల చాటు.

తలలోనాలుక, పూసలలో దారము వలె.

తలలు బోడులైనా దక్కునా తత్త్వంబు.

తలలు బోడులైన తలపులు బోడులా.

తలరాతేగాని, తనరాత ఎక్కదు.

తలరాత తప్పించుకో రానిది.

తలమాసిన వాడెవడంటే, ఆలి చచ్చినవాడు అన్నట్లు.

తలబ్రాలనాటి త్రాడు తాను పోయిననాడే పోతుంది.

తలబ్రాలకూ తద్దినాలకూ ఒకే మంత్రమా.

తలప్రాణం తోకకు వచ్చినట్లు.

తలపాగా చుట్టలేక తల వంకర అన్నట్లు.

తల పడేచోటికి కాళ్ళు యీడ్చుకుపోవును.

తలనొప్పి తగిలిందని తలగడ మార్చినట్లు.

తల నరుకువానికి తలవారిచ్చినట్లు.

తల నరకడంలో, మొల నరకడంలో తారతమ్యమేమిటి.

తలదాచుకొన చోటిచ్చిన వానికే తావు లేకుండా చేసినట్లు.

తల దన్నేవాడు పోతే, తాడి తన్నేవాడు వస్తాడు.

తల తిరిగి ముద్దనోటికి వచ్చినట్లు.

తల తడిపిన మట్టుకు గొరికి తీరవలె..

తలతడవి బాసచేసినా వెలయాలిని నమ్మరాదు.

తల చుట్టం, తోక పగ.

తలచినప్పుడే తాత పెళ్ళి.

తల గొరిగించుకొన్న తర్వాత తిథి, నక్షత్రం చూచినట్లు.

తల్లి కడుపు చూచును, పెళ్ళాం వీపు చూచును.

తల్లి ఓర్చనిది దాది ఓర్చునా.

తల్లి అయినా ఏడవందే పాలివ్వదు.

తలుము-తక్కువవాడు పనికిముందు వంగి, పనికాగానే నిగుడు కొంటాడు.

తలుపేల చాపగుడిసెకు.

తలుపాకరింటికి దీసిపెట్టి తా కుక్కలుదోలినట్లు.

తలుపులు మింగేవానికి అప్పడాలు లొటలొట.

తలుపుపెట్టి చెబుతుంటే కొలువుపెట్టి అడుగుతారు.

తలుచుకొన్నపుడే తలంబ్రాలు కావాలంటే ఏలాగు.

తలుగుపెట్టి తంతూ ఉంటే, కొలువు పెట్టి కొలచినట్లు.

తలుగు దొఱకిందని ఎనుమును కొన్నట్లు.

తలుగు తెంచుకున్న బట్టె, తాడు తెంచుకున్న గుఱ్ఱం.

తలారి పగ తలతో తీరును.

తలా తోకా లేనికత, ముక్కూమొగమూ లేని పిల్ల.

తల వెంట్రుకలున్నమ్మ ఏ కొప్పు అయినా పెట్టవచ్చు.

తల వెంట్రుకలంత బలగమున్నా తలకొఱవి బెట్టే దిక్కు లేదు.

తల విడిచి మోకాలికి బాసికం కట్టినట్లు.

తలవరిదగు పొందు తలతోడ తీరురా..

తల్లి చస్తే కడుపు పెద్ద, తలలు మూస్తే కొప్పు పెద్ద.

తల్లి చనిపోతే తండ్రి పినతండ్రితో సమానము.

తల్లి చచ్చినా మేనమామముంటే చాలు.

తల్లి గుణము కూతురే బయట పెట్టుతుంది.

తల్లి గూనిదైతే తల్లి ప్రేమ గూనిదౌతుందా.

తల్లిగారింటినుంచి వచ్చిందని కుక్కమూతికి సద్దికట్టి పంపుతారా.

తల్లి గండము పిల్లగండం ఉన్నదికాని, మధ్యన మంత్రసానికి గండమున్నదా.

తల్లికొద్ది బొల్లి కోడె.

తల్లికి వంచ గలిగిన పిల్లకు బొక్క కలుగుతుంది.

తల్లికి లేని ముద్దు దాదికి కలుగునా.

తల్లికి బొల్లి ఉంటే, పిల్లకు చుక్కయినా ఉంటుందా.

తల్లికి తగినబిడ్డ, ఇంటికి తగిన పందిరి.

తల్లికి కొట్టరా వసంతం అన్నట్లు.

తల్లికి కూడుపెట్టనివాడు పినతల్లికి చీరపెట్టేడట.

తల్లికి కూడు పెట్టనివాడు తగవు చెప్పేడు, పెళ్ళానికి చాలనివాడు పెత్తనం చేసేడు.

తల్లికి కూడు పెట్టనివాడు తగుదునని తగవు తీర్చ వచ్చాడట.

తల్లికికానివాడు దాదికవునా.

తల్లికి కాకపోతే తిళ్ళికకు దణ్ణం పెట్టుమన్నారు.

తల్లి కడుపులో చొరకముందు దయ్యాల దేవత, భూమిలో పుట్టిన తరువాత యమ దేవత.

తల్లి పుట్టిల్లు మేనమామ వద్ద పొగడినట్లు.

తల్లి పిల్లవన్నెకాదు, వండిపెట్ట దిక్కులేదు.

తల్లిపాలుదూడ చెప్పను.

తల్లినిబట్టి బిడ్డ, నూలునుబట్టి గుడ్డ.

తల్లిని బట్టి పిల్ల, విత్తును బట్టి పంట.

తల్లిని నమ్మినవాడు, ధరణిని నమ్మినవాడుచెడడు.

తల్లిని తిట్టకురా నీయమ్మా నాయాల అన్నట్లు.

తల్లినిచూచి పిల్లను, పాడినిచూచి బఱ్ఱెను.

తల్లినిచూచి పిల్లను, పల్లును చూచి పశువును కొనవలె.

తల్లి దైవము తండ్రి ధనము.

తల్లిదే వలపక్షం, ధరణిదే వలపక్షం.

తల్లితండ్రులు అన్నదమ్ములున్నా పొలతికి పురుషుడు కొరవే.

తల్లితండ్రిలేని బాల తన నాథునే కోరును.

తల్లి తర్పణానికే తక్కువైతే, పినతల్లికి పిండప్రదానమట.

తల్లి చేలోమేస్తుంటే, దూడ గట్టున మేస్తుందా.

తల్లి చేనుమేస్తే, పిల్ల మేర మేస్తుందా.

తల్లి చెవులు తెంపినవానికి పినతల్లి చెవులు బీరపువ్వులు.

తల్లి చెవులో మద్దికాయలు దండుగలకు, భార్యమెడలో పూసలు బందుగులకు.

తల్లి చాలు పిల్లకు తప్పతుందా.

తల్లి చేస్తేనాలుక చచ్చినట్లు తండ్రి చస్తే కళ్ళు పోయినట్లు.

తల్లి చస్తే తరంబాసె, తండ్రి జస్తే ఋణంబాసె.

తవుడు నోముపట్టిన అమ్మకు తరగని ఐదవతనము.

తవుడు తిని చచ్చేవానికి విషం పెట్టేవాడు వెఱ్ఱి.

తవుడు తింటూ ఒయ్యారమా.

తవుడు తాతా అంటే నూకలా ముసలమ్మా అన్నట్లు.

తవుటికి ఱంకాడబోగా కూటితపిలె కోతిగొంపోయినట్లు.

తవిటికి వచ్చినచెయ్యేధనానికి వస్తుంది.

తల్లేరోసిన, దాది రోయదా.

తల్లికొట్టినా పెండ్లే, తప్పెట కొట్టినాపెండ్లే.

తల్లీ బిడ్డా ఒకటయినా, నోరు కడుపు వేరు.

తల్లిలేని పిల్ల దయ్యాల పాలు.

తల్లిసారం పిల్ల, దాకసారం సక్కు.

తల్లివెనుక మేనమామ అన్నారు.

తల్లి విషం,పెండ్లాం బెల్లం.

తల్లిలేని పుట్టిల్లు, ఉల్లిలేని కూర.

తల్లిలేని పిల్లలు, అల్లులేని తీగలు.

తల్లిలేనిపిల్ల- ఉల్లిలేని కూర.

తల్లిలేక పెరిగి ధాత్రి నెట్లేలెరా.

తల్లిమీది కోపం పిల్లమీద పోతుంది.

తల్లి ముఖం చూడని బిడ్డ వానముఖం చూడని పైరు.

తల్లి మాటలేగాని పెట్టుమాత్రం పినతల్లిది.

తల్లిపైచేయిజాచు తగు పంటలల్లూరు.

తల్లి పెంచవలె, ధరణి పెంచవలెగాని, పెరవారు పెంచుతారా.

తల్లి పుస్తె బంగారమైనా, అగసాలి దొంగిలించకుండలేడు.

తవ్వి మీద తోసుకున్నట్లు.

తవ్వగా తవ్వగా తథ్యం తేలుతుంది.

తవుడు బొక్కినంతవరకే దక్కినట్లు.

తవుడు బొక్క తహసీల్దారుడు, మీసా లెగబట్ట మాసూలుదారుడు.

## తా

తాగనేరని పిల్లి బోర్ల పోసుకున్నట్లు.

తాగటానికి దప్పిక లేదుగాని,గుంటడికి గుండుజోడు.

తాకిమ్రొగ్గిన తనువంత ఒకటి, దీపమును నులిపిన దినుసంత ఒకటి.

తాగనేరనిపిల్లి బోర్లదోసుకొన్నదట.

తాకి మొగ్గి తడిసి గుడిసె కప్ప.

తాకి నేలకు తడిబట్టుకానీదు, వంగి నేలకు ఇంగువ కానీదు.

తాకితే తగరు, ఈనితే గొట్టె.

తాకిన వ్రేలుకే తట్టు తగులుతుంది.

తాకిన కాలికే బుడుసు తెగిన తాటికే ముడుసు.

తాకబోతే తగులకొన్నట్లు.

తాటోటుగానికి దధ్యన్నము, విశ్వాసము కలవానికి వేణ్ణీళ్ళు అన్నము.

తాకట్ల మొగుడా తంటాల మొగుడా నీ తనువుండగానే నన్ను మనువిచ్చి పోరా.

తాటిచెట్టు ఎక్కాలేవు, తాటిగొల కొయ్యాలేవు, తాతా నీకెందుకోయ్ పెండ్లాము.

తాటికాయవన్నె తప్పడిది.

తాడు చాలకపోతే నుయ్యి పూడ్చుమన్నట్టు.

తాటికాయ తింటావా, తలకొట్లు పడతావా.

తాటాకు చప్పళ్ళకు కుందేళ్ళు బెదరునా.

తాటంత వానిని తలదన్ను వాడుంటాడు..

తాతాచార్యులముద్ర భుజముతప్పినా వీపు తప్పదు.

తాజెడ్డ ధర్మం మొదలు చెడ్డబేరం.

తాజెడ్డకోతి వనమెల్ల చెఱచె.

తాచుపాము, తామసము, జెట్టిపోతు, పిరికితనము గలవాడు.

తాగేది గంజైనా స్నానమాడితాగు, కట్టేది చింపైనా ఉతికికట్టు.

తాదిన తవుడు లేదు వారానికి ఒక పందిపిల్ల.

తాగేవాడే తాళ్ళపన్ను కట్టుతాడు.

తాగేది దమ్మిడి గంజాయి, ఇల్లంతా చెడ ఉమ్ములు.

తాగుబోతు తోడు కోరుతాడు.

తానుండేది దాలిగుంటపట్టు, తలచేవి మేడామాళిగెలు.

తాగుటకు ముందు, వ్రాతకు వెనుక చూడవలె.

తాగిన రొమ్మే గుద్దినట్లు.

తాగినవాని మాట దబ్బరగాదు.

తాను పట్టిన కోడికి నాలుగు కాళ్ళు.

తాగిన వానిదే పాట, సాగిన వానిదే ఆట.

తాగినవాడు తప్పినవాడు ఒకటే.

తాగినవాడి తప్పకు తగవులేదు.

తాగినదుక్కి తప్పక పండును.

తాటిచెట్లలో ప్రొద్దుగూకినట్టు.

తాగితేగాని మొగ్గడు, తడిస్తేగాని కప్పడు.

తాగబోతే మజ్జిగ లేదంటే, పెరుగుకు చీటి వ్రాయమన్నాడట.

తాగబోతే దప్పికకు లేదు, తలకు అటకలి.

తాళం వేశాను గొళ్ళెం మరచాను.

తాతలనాడు నేతులు తాగాం, మూతులు వాసన చూడు.

తాతలనాటి మూకుడు తరతరాలు మనాల అన్నట్లు.

తాతలనాటి బొచ్చే తరతరాలకు.

తాతనుచూపుతావా, తద్దినం పెడతావా.

తాడులేకుండా, బొంగరం ఆడించేవాడు.

తాడు తెగిన గాలిపటం.

తాతపోతే బొంత నాది.

తాత దిన్న బొచ్చె తరతరాలుంతురా.

తాతతాత తంగేడుపుల్ల ధుసినీయక్క కుందేలుపిల్ల.

తాతకు దగ్గులు నేర్పినట్లు.

తాత కట్టిన చెరువని దూకుతారా.

తాడు లేకుండా బొంగరం తిప్పేవారు.

తాడూ లేదు, బొంగరమూ లేదు.

తాడుతో దబ్బనము.

తాడు తెంచను ముహూర్త మెందుకు.

తాడుకు పట్టలేదు, తలుగుకు పట్టలేదు, గుంజ కెందుకమ్మా గుంజలాట.

తాడుఅని ఎత్తి పారేయకూడదు, పాము అని దాటనూ కూడదు.

తాడి తన్ను వానిని తలతన్నే వాడుకూడా ఉంటాడు.

తాడికి తలబంటి అయితే, ఎంపలికి ఎంత బంటి? అన్నట్లు.

తాడి ఎక్కేవాడిని ఎంతదాక ఎగసనదోత్తారు.

తాటిఎత్తు ఎగిరినానంటే, తారాజువ్వెత్తు ఎగురు అన్నట్లు.

తాటోటుగాడికి దధ్యన్నం, విశ్వాసపాత్రుడికి గంజన్నము.

తాటిచెట్లకు గంధం పూసినట్లు.

తాటిచెట్టు నీడ నీడకాదు, తగులుకున్నవాడుమొగుడుకాడు.

తాటిచెట్టు నీడ నీడగాదు, తగులుకొన్నముండ పెండ్లాముకాదు.

తాటిచెట్టుకింద పాలుతాగినా కల్లే అంటారు.

తాను దొంగై, ఇంటిపై అనుమాన పడినట్లు.

తాను దూరనేకంత లేదు, మెడ కొక డోలా.

తాను చొక్కమైనట్లు, తడక భద్రమైనట్లు.

తాను చేసిన పాపం తనువుతోతల్లిచేసిన పాపం ధరణితో.

తాను చావడం జగం క్రుంగడ మనుకొన్నదట ఒక నక్క

తాను గాక పిల్లి కూడానా.

తాను ఒకటి తలిస్తే దైవ మింకొకటి తలచినట్లు.

తాను ఎఱుగని కల్లలేదు, తల్లి ఎఱుగని కులం లేదు.

తాను ఉండేది దాలిగుంట పట్టు, తలచేవి మేడమాళిగలు.

తాను ఆడుదై నానాబ్రాలు కేడ్వవలెనా.

తా దిన తవుడులేదు, వారాంగనకు వడియాలట.

తా త్రవ్విన గోతిలో తానే పడతాడు.

తాతా సంధ్యవచ్చునా అంటే, ఇప్పడు చదువుకొన్న నీకే రాకపోతే, అరవైఏళ్ళ క్రింద చదువుకొన్న నాకు వచ్చునా అన్నాడట.

తాతా సంక్రాంతి పట్టు పట్టు.

తాతా పెండ్లాడుతావా అంటే, నా కెవరిస్తారురా అబ్బాయి అన్నాడట.

తాతాచార్యులేం జేస్తున్నారంటే తప్పలు చేసి దిద్దుకొంటున్నారు.

తాతాచార్యులవారి ముద్రభుజం తప్పినా వీపు తప్పదు.

తాతాచార్య తద్దినానికి పీర్ల పండుగకు ఏమి సంబంధం.

తామసంబు నెంచు ధరలోన నధముండు.

తామరాకుపై నీటిబొట్టువలె.

తాబోతే మజ్జిగ చుక్కకు గతిలేదు, చీటివస్తే పెరుగు పంపుతారన్నట్లు.

తా బోతే తౌడు దొరకదు కాని, రాయరా సన్నాలకు చీటి అన్నాడట.

తా బోతూ బొల్లెద్దుకు కుడితి అన్నట్లు.

తా బెట్టుకోనిది భిక్షమా.

తాపుల గొడ్డుకు  రోలడ్డమా.

తానొకటి తలచిన దైవ మొకటె తలచు.

తానై మాగని కాయ, తంతే మాగునా.

తానే సెట్టి అంటే, మూడే సోలలు అమ్మినాడట.

తానే సెట్టి అంటూ మూడే గిద్దలంటాడు.

తానే తుమ్మి తానే శతాయుస్సు అనుకొన్నట్లు.

తానే తుమ్మి, తానే దీవించుకొన్నట్లు.

తాను మెచ్చింది రంభ, తాను మునిగింది గంగ.

తాను మెచ్చ తినాలి, ఒకరు మెచ్చ నడవాలి.

తాను మింగేదాన్ని, తన్ను మింగేదాన్ని చూచుకోవలె.

తాను బట్టిన కుందేటికి మూడేకాళ్ళు.

తాను పెంచిన పొట్టేలు తన్నే తటిమి పొడిచినట్లు.

తాను పెంచిన  పొట్టేలు తనచేతనే చచ్చినట్లు.

తాను పతివ్రత అయితే, సాని ఇంట కాపురముంటే మాత్రమేమి.

తాను దొంగైతే, పరులను నమ్మడు.

తాను దొంగైతే,ఇరుగు పొరుగును నమ్మడు.

తాళ్ళపాక వారి కవిత్వం కొంత, తన పైత్యం కొంత.

తాళ్ళపాక చిన్నన్న రోమములు కాగానే తంబురా దండెకు తంతులగునా.

తాళ్ళకు తలను చండ్లు, మేకలకు మెడను చండ్లు.

తాళ్ళకు తలబంటి అంటే వెంపలికి ఎంతబంటి అన్నట్లు.

తాళిబొట్టు బలం వల్ల తలంబ్రాలు వరకు బ్రతికినాడు.

తాళము పోయినంత మాత్రాన పెట్టె తెరువలేమా.

తాళము నీవద్ద, చెవి నావద్ద.

తాళపు చెవి లేక తలుపెట్టు లూడురా.

తాలువడ్లకు నీళ్ళ కల్లుకుసరి.

తాలుకంకి గింజలోయిదాసరీ. అంటే, రాలినవటికే గోవిందా అన్నాడట.

తార్చినదానికి టంకము, వెళ్ళినదానికి ఏగాని.

తాయితులకే పిల్లలు పుడితే తానెందుకు.

## తి

తింత్రిణీక మహిమ తినువాడెరుంగును.

తిండిబోతు సంగతి పెండ్ల మెరుగు.

తిండి చింత, దండి చింత.

తింటే కదలలేను, తినకపోతే మెదలలేను.

తిండికి వచ్చినట్టా, తీర్థానికి వచ్చినట్టా.

తిండికి లేకపోయినా తిక్కకేమిలోటు.

తిండికి ముందెత్తు, పనికి వెనకెత్తు.

తిండికి చేటూ నేలకు బరువూ.

తిండికిముందు, దండుకు వెనుక.

తిండికి ముందు, కోపు, వనికి వెనుక కోపు.

తిండికి పిడుగు, పనికి బడుగు.

తిండికి తీటకు మేరలేదు.

తిండికి తిమ్మరాజు, పనికి పోతురాజు.

తిండికి రికానాలేదు, ముండకు బులాకీ ఆట.

తిండికి చేటు, నేలకు బరువు.

తిండికి ఏనుగ పనికి పీనుగ.

తిట్టి చచ్చినవాడూలేడు, దీవించి బ్రతికినవాడూ లేడు.

తింటే మీగడే తినాల, వింటే బేగడ వినాల.

తింటే నారసం తీనకపోతే నీరసం.

తింటేభుక్తాయాసం, నడిస్తే మార్గాయాసం.

తింటే బఠాణ, వింటే అఠాణ.

తింటే గారెలు తినవలె, వింటే భారతం వినవలె.

తింటేగాని రుచి తెలియదు, దిగితేగాని లోతు తెలియదు.

తింటే కదలలేను, తినకపోతే మెదలలేను.

తిరుపతి మంగలవాడివత్తు.

తింటే ఆయాసం, తినకుంటే నీరసం.

తిన నేర్చినమ్మ పెట్ట నేరుస్తుంది.

తినబోతూ రుచులడిగినట్లు.

తినబెట్ట మంటే వినబెట్టమన్నట్లు.

తినగా తినగా గారెలు చేదు.

తిరిపపు మజ్జిగకు వచ్చి పాడిబర్రెను బేరము చేసినట్టు.

తినగలఅమ్మ తిండి తీర్థాలలో బయట పడుతుంది.

తినగతినగా వేము తియ్యనై యుండు.

తినకూటికి దారిలేదుగాని, తనవారికి తద్దినాలట.

తినకుండరుచులు, దిగకుండ లోతులు తెలియవు.

తిలాః పాపహరా నిత్యం తలా పిడికెడు పిడికెడు.

తినక చవి, చొరక లోతు తెలియవు.

తిత్తికాసులు జెల్లె, తిడునాళ్ళ జెల్లె.

తిట్టే నోరు, తినే నోరు తిరిగే కాలు ఊరకుండవు.

తిట్టే నోరు కొట్టినా ఊరకుండదు.

తిన్నవాడే మన్నవాడు, మన్నవాడే మహారాజు.

తిట్టు కొక శృంగారమా.

తిట్టితే గాలికిపోతవి, తింటే లోనికి పోతవి.

తిట్టితే కోపం, కొట్టితే నొప్పి.

తిట్టితే చచ్చినవాడు లేడు, దీవించితే బ్రతికినవాడూలేడు.

తిట్టబోతే అక్కబిడ్డ, కొట్టబోతే వేకటి మనిషి.

తిట్టకురా తొత్తుకొడుకా అన్నట్లు.

తిక్కలవాడు తిరునాళ్ళకు పోతే, ఎక్కాదిగా ఏడునాళ్ళు పట్టిందట.

తిక్క పిల్లా తిక్క పిల్లా మా అక్కపిల్లను చూస్తివా అంటే చూస్తి శుక్రవారమని కావలించుకొంటి, మాటలాడుదామంటే మఱచిపోతి అన్నదట.

తిక్కపిల్ల తీర్థంపోతూ అక్కమగని వెంటబెట్టుకుపోయిందట.

తిండిలేనమ్మ తిరునాళ్ళకుపోతే ఎక్కాదిగా సరిపోయింది.

తిన్న ఇల్లు గుద్దలించావేమిరా అంటే, తిననిఇంట్లోకి రానిస్తారా అన్నాడట.

తిన్న ఇంటి వాసాలు ఎంచు తావేమిరా అంటే, పొరుగింటి సంగతి నాకేమి తెలుసు అన్నాడట.

తినేవి తిప్పకాయలు, వేళ్ళగ్రక్కేవి వెలగకాయలు.

తినేవరకు ఆకలికుట్టు, తిన్న తర్వాత దండికుట్టు.

తినేది గొడ్డుమాంసం, చేసేది దేవతార్చన.

తినేకూటిలో మన్ను పోసుకున్నట్లు.

తినికుడువవలె, ఋణాలు పోవలె, పనిజేయ పెండ్లికిపోవలె.

తిని ఉండలేక, తాగి బొందను పడినట్లు.

తిని ఉండలేను, తీసి బొందవెట్టు.

తినాలేదు పట్టాలేదు బొట్టన్నా పెట్టుకో.

తినా కుడువా తీర్థం పోవాలి. తిండికి మాడ పెండ్లికిపోవాలి.

తిన మరిగినమ్మ వరిమడిదోవ పట్టినట్లు.

తిన మరిగిన ప్రాణం అల్లాడి చచ్చిందట.

తిన మరిగిన కోడి ఇల్లెక్కి కూసిందట.

తిన మరిగిన కోడి అలమరిగినదట.

తిన మరిగిన కుక్క అలమరిగి చచ్చిందట.

తిన మరిగిన కుక్క రేవు కాసిందట.

తినమంటే పులివల్లదు.

తిరిప మెత్తేవానికి పెఱుగన్నం కరవా.

తిరివపు మజ్జిగకు వచ్చి, పాడిగేదెను బేరమాడినట్లు.

తిరివపుకూడు బర్కుతులేదు, తిన్నవఱకు నమ్మికలేదు.

తిరిపం పెట్టే అమ్మను మగనితోపాటు పెట్టమన్నట్లు.

తిరిగేకాలు తిట్టే నోరు ఊరుకోవు.

తిరిగివచ్చిన భార్య తిరుగుబోత వేసిన కూర బహురుచి.

తిరిగి రైతు, తిరుగక బైరాగి చెడుతారు.

తిరిగితే వరిపొలం, తిరుగకపోతే అడవిపొలం.

తిరిగి ఆడది తిరుగక మగవాడు చెడుదురు.

తియ్యటి తేనెనిండిన నోటితోనే తేనెటీగ కుట్టేది.

తియ్యగా తియ్యగా రాగం, మూల్గగా మూల్గగా రోగం.

తిమ్మిని బ్రహ్మి, బ్రహ్మిని తిమ్మి చేసినట్లు.

తిమ్మన్నా తిమ్మన్నా నమస్కారమంటే, నాపేరు నీకెలా తెలిసింది అంటే, నీముఖం చూడగానే తెలిసింది అన్నాడట.

తిమ్మన్న బంతికి రమ్మంటారు కాబోలు.

తిమ్మన్న బంతికి తియ్యని చారు అన్నము.

తిప్పలాడీ మాఅవ్వనుచూచినావా అంటే తీర్థంలో మాబావను చూచినావా అన్నదట.

తినోడికి తిండిబెట్టడం, బోడిగుండోడికి తలకుబోయడం సులభం.

తిన్నవాడే మన్నవాడు మన్నవాడే మహరాజు.

తిన్న కుక్క తినిపోతే, కన్నకుక్కకు కాలు విరుగ గొట్టినట్లు.

తిన్న కుక్క తినిపోతే, కన్న కుక్కను కట్టేసినారంట.

తిలాపాపం తలో పిడికెడు.

తిరుమలయ్య సలహా, తిరుపతి వెంకన్న మ్రొక్కు.

తిరుమణి పెట్ట నేరిస్తే తీర్థాలు గడచినట్లు.

తిరుపతికి పుట్టగానే దున్నగోవింద అంటుందా.

తిరునాళ్ళకుపోయివచ్చిన మెగంమాదిరి.

తిరుగ మరిగన కాలు, తినమరిగిన నోరు ఊరుకోవు.

తిరుగనేర్చినవాడు ధీరుడై యుండురా.

తిరునాళ్ళకు పోతూ తీసి పొమ్మన్నారు. పెండ్లికిపోతూ పెట్టుకో పొమ్మన్నారు.

తిరిపెమున లేమి తీరుతుందా.

తిరిపెపు తిండి తింటే, మిట్టచేనుకు ఒడ్డు వేసినట్లుండాల.

తిరిపెపు అనుభవం తమి దీరదు.

## తీ

తీటబట్టినవాడే గోక్కుంటాడు.

తీటగలవానికి, తోటగలవానికి తీరిక ఉండదు.

తీగై వంగనిది, మానై వంగుతుందా.

తీగ పెట్టినమ్మ మాట తీయగా, కమ్మపెట్టినమ్మ మాట కమ్మగా, విచ్చుటాకులున్నమ్మా

నీ మాట విన సహించదు అన్నదట.

తీగకు కాయ బరువా.

తీగ కదిలిస్తే పొదంతా కదులుతుంది.

తీగంటి బిడ్డంటే, తెగ తెమ్మని ఏడ్చినదట.

తీసినవారు బాగానే ఉంటారు, తీయించుకున్నవారు బాగానే ఉంటారు, ఎదురైన వారికి తగులుతుంది ఎదురుమిత్తి.

తీర్థయాత్రతోడ దివ్యండు కాడయా.

తీర్థము స్వార్థము కలిసివచ్చినట్లు.

తీరోటి మొగమని తిరిపానికి బోతే, తడివి చూశాడట.

తీరుతీరు గుడ్డలు కట్టుకొని, తిరునాళ్ళకు బోతే, ఊరికొకగుడ్డ ఊసిపోయిందట.

తీయనినోర చేదు మేసినట్లు.

తీయడం పెట్టడం తీపులచేటు కనడం కూచోవడం నొప్పలచేటు.

తీపుల మాటలకు వీపులు గుంజుతవి.

తీపునంటి ఈగ తెగువతో నీల్గును.

తీపి ఏదంటే-ప్రాణం.

తీతువపిట్ట రాయబారం.

తీతువపిట్ట కాళ్ళు తలక్రిందులుగ పెట్టి, ఆకాశం పడకుండా చూస్తానన్నాదంట

తీట సిగ్గెరుగదు.

తీటమ్మ తీటమ్మ నీనొస లేమయ్యింది అంటే, తిరుమణి పెడితే పొక్కింది అందిట.

## తు

తుమ్మెద లాడితే వాన తప్పదు.

తుమ్ము తమ్ముడై చెప్పు.

తుమ్ముకు తమ్ముడు లేడుగాని, ఆవిలింతకు అన్న ఉన్నాడు.

తుంటి మీద కొట్టితే పండ్లు రాలినవట.

తుమ్మితే ఊడిపోయే ముక్కు ఎన్నాళ్ళుంటుంది?

తుమ్మ దుడ్డువలె, కాపు కదురువలె.

తుమ్మ తోపుల్లో కొత్త కోలాటం.

తుడుం తుడుం అంటే, దురాయి దురాయి అన్నట్లు.

తుమ్మగుంటలో యిచ్చి పోగొట్టుకొన్నవాడు, దండిగుంటలో యిచ్చి రాబట్టు కొన్న వాడు లేడు. (నెల్లూరు జిల్లాలో ద్రావిడ బ్రాహ్మణులుండే గ్రామాలు)

తుప్పర్ల పసేగాని, మంత్రాల పసే లేదు.

తుపాకి కడుపున ఫిరంగి పుట్టినట్లు.

తుది దాకునె లోక విరుద్ధ వృత్తముల్.

తుదను దండుగనిడి మొదలు చెడు నరుండు.

తుమ్మితె పొయ్యేముక్కు యెన్నాళ్లు ఉండును.

తుడుము మొదలు దేవతార్చనదాకా ఒకే మాట (మంత్రం)

తుడుము కాడి(డ) నుంచి దేవతార్చనదాకా ఒకేటమాట.

తుట్టెపురుగుకు రెక్కలు వచ్చినా, ముసలివాడికి ప్రాయం వచ్చినా పట్టపగ్గాలుండవు.

తుప్పరల పసేగాని, మంత్రాల పసలేదు.

తురకలు గొట్టగా చుక్క కెదురా.

తుంటిమీద కొడితే నోటిపళ్లు రాలాయట?

తుంగభద్రలో మునుగను తాతం భట్టాజ్ఞా?

తులము నాలుకకు తొంబై రుచులు.

తురాయి పెట్టినవాడి కొలువు, పరాయివాడి పాన్పు.

తులసి కోటలో ఉమ్మేశినా వేమిరా అంటే, యజ్ఞవేదిక అనుకొన్నాను అన్నాడట.

తులసి వనములో గంజాయి మొక్క మొలిచినట్టు.

తుళ్లే యెద్దే గోనె మోశేది.

తూమెడు వడ్లు తూర్పారపెట్టేటప్పటికి యేదుము వడ్లు యెలుకలు తిని పోయినవి.

తురక కొట్టవస్తే చుక్కెదురని కదలకుంటారా?

తులవ నోటికి ఉలవపప్పు.

తులసి కడుపున దురదగొండి పుట్టినట్లు.

## తూ

'తూ' అంటే, బలా అన్నదంట.

తూగి ముందుకు పడడు, తాగి వెనకకు పడడు.

తూట్లు మూసి, తూములు తెఱచినట్లు.

తూనీగలాడితే తూమోడు వర్షం (వాన)

తూమెడు వడ్లు తూర్పార(న) బట్టేటప్పటికి ఏదుమువడ్లు ఎలుకలు తినిపోయినవి.

తూరిన డేగేటు (వేటు) విడిచిన కోలేటు (కోల) తప్పవు.

తూరిన గద్ద దెబ్బ, నీటిపట్టు పులి దెబ్బ తప్పవు.

తూరుపు తలాపి (తలదాపి) దున్నపోతు గూడా పెట్టదు.

తూరుపు తొమ్మిది, పడమట పది.

తూర్పున ఇంద్రధనుస్సు, దూరాన వర్షం.

తూర్పున వరదగూడు వేస్తే తుంగపోచయినా తడవదు.

తూర్పున ధనుస్సు వేస్తే, తుంగగడ్డ గూడ తడవదు, వరమట వేస్తే, పల్లాలన్నీ (పెంటగుంటలన్నీ) నిండుతవి.

తూర్పున తెరవేసింది, తుంగభద్రలో దొడ్డికట్టరా గొల్లడా.

తూర్పున కొఱ్ఱువేస్తే, దుక్కిటెద్దు ఱంకె వేస్తుంది.

తూర్పున ఇంద్రధనుస్సు వేస్తే తుంగమడిలోను, పడమర ఇంద్రధనుస్సు వేస్తే బండ మీదను పశువులను కట్టాలి.

తూమోడు వడ్లు తూర్పారపెట్టేటప్పటికి యేదుము వడ్లు యెలుకలు తినిపోయినవి.

## తృ

తృణము మేరువు, మేరువు తృణము.

## తె

తెగిన చేను తేమ నోర్చును.

తెగితే లింగడు ఱాయి, (శివలింగముస్థానభ్రష్టమైతే రాయితో సమానమనుట)

తెగించినవాడికి తెడ్డేలింగం, విడిచినదానికి వీరేశలింగం.

తెగువ దేవేంద్రపదవి.

తెగించినదానికి సగుడు మోకాలిబంటి.

తెగించి దానం చేస్తాను తేరా పిడికె డాళ్లు అన్నట్లు.

తెడ్డునాకి ఉపవాసములు మాన్పినట్లు.

తెగబలిసిన ఆబోతెద్దు తానెక్కదు, ఇంకొకదానిని ఎక్కనీయదు.

తెంపులతాళ్లు, చిల్లుల కడవ.

తెలివి మూలం, తెచ్చెర ఘోరం.

తెచ్చుకొంటే భోంచెయి జగన్నాయకా, లేకుంటే ఊరకుండు జగన్నాయకా.

తెలివికి తల లేకపోయినా, భోజనానికి పొట్ట ఉంది.

తెలివి ఒకరిసొమ్మా గొల్ల గురవమ్మా?

తెలిసినవారెదురైతే మనిషి పండ్లికిలిస్తాడు, గుఱ్ఱం సకిలిస్తుంది.

తెలియని దయ్యముకన్న, తెలిసినదయ్యం మేలు.

తెడ్డు ఉండగా చెయ్యి కాల్చుకొన్నట్లు.

తెలగాణ్యపు టెక్కు, నియోగపునిక్కు (నియోగినిక్కు)

తెలకపిండి తిన్నా కుక్కతోకాడించక మానదు.

తెలివి తక్కువ, ఆకలి యెక్కువ.

తెర్లు వదలిన జీడలు వదులుతాయి.

తెర వాటుగాడు కట్టిన బట్టలాగి మానభంగమని మానునా.

తెనుగు తేట, అరవం అధ్వాన్నం.

తెలిశేవరకు బ్రహ్మావిద్య, తెలిస్తే కూనువిద్య.

తెడ్డునాకి, వ్రతం చెడగొట్టు కొనినట్లు.

తెడ్డు కేమి తెలుసు కూరల రుచి?

తెనుగుతేట- అరవం అధ్వాన్నం!

తెడ్డు ఏదీ? అంటే కొయ్య ఏదీ అన్నట్లు.

తెడ్డు ఉండగా చేతితో తాకనేల.

తెడ్డుండగా చేయి కాల్చుకున్నట్లు.

తెలివి-ఎవడబ్బ సొమ్ము ఎల్లమా!

తెల్లవారితే చూడు ఎల్లాయి బతుకు.

తెల్లవార్లు సరసాలాడినా గొల్లవాడే పుట్టె.

తేనె అంతా ఒక చోట! తెట్టె అంతా ఇంకొకచోట!

తెల్లవార్లు (తెల్లవాద్రులు) సరసాలాడి తేరకంటే, నా మొగుడను కొంటాను పో అన్నదట (అంకుటాలు)

తెల్లవారి లేచినందుకు దోవ తప్పినందుకూ సరి.

తేరకు వచ్చింది! ఊరకే పోతుంది!

తెల్లవారితే ఎల్లవారమ్మల బ్రతుకు ఒకటే.

తెల్లవారి లేచినందుకు - దోవ తప్పినందుకు సరి!

తెల్లబియ్యము, పాటి మానిక.

తెల్లనివన్నీ పాలా? నల్లనివన్నీ నీళ్లా?

తెల్లగుఱ్ఱాన్ని పల్లనం చేసినట్లు.

తెల్లగుఱ్ఱపు శాదవ, నగిరికొలువు కష్టము.

తెలిసేవఱకు బ్రహ్మవిద్య, తెలిసిన తరువాత కూసువిద్య.

తెలిసినవారికి ముందరనే ఉన్నది మోక్షం.

తెలిసినవానికి తెలికపిండి, తెలియనివానికి గానుగపిండి.

తెలిసి తెలిసి బొందను పడ్డట్టు.

తెలివిలేని పట్టుదల, పొయ్యిలో ఇమడని నిప్పు, కళ్ళెంలేని గుఱ్ఱం.

తెలివితక్కువ, ఆకలి ఎక్కువ.

తెలివిగలిగినవాళ్ళను తెలివిగలవాళ్ల దగ్గరకు పంపి నన్ను నీ దగ్గరకు పంపినారు.

తెలివిగలిగిన పెండ్లాం తెల్లవారిన తరువాత ఏడ్చిందట.

## తే

తేలుకుట్టిన దొంగవలె.

తేలుకు ఎవరు అపకారం చేసినారు?

తేరుతీసిననాటి తీర్థంవలె.

తేనెఉన్నచోట యీగలు పోగవుతవి.

తేరుండేదాకానే తిరునాళ్లు.

తేరకు వచ్చింది ఊరకే పోతుంది.

తేర గుఱ్ఱం, తంగెడు బఱికె.

తేరగా వచ్చింది తినితిని, మా తమ్ముడూ ఒకడున్నాడు అన్నట్లు.

తేరగాడి కేమి తెలుసు తెల్లజొన్న నూగు.

తేరకు దొబ్బరా బూరగబుచ్చన్నా.

తేనెలో బడ్డ ఈగవలె.

తేనెబోసి పెంచినా ముష్టి చెట్టుకు విషము పోదు.

తేనె తెట్టెనురేపి తియ్యని తేనెను వదలిపోదురా?

తేరసొమ్ము బీరపీచు.

తేనెతుట్టె పున్నానికి పూజ, అమావాస్యకు ఆరగింపు.

తేనె తీసినవాడు చేయి నాకకపోవునా?

తేనెటీగలకు తీరుబడి లేనిపని.

తేనెటీగ తేనె తెరవరి పాలు.

తేలుకు పుట్టి చలి పురుగు అయినట్టు.

తేనెగూర్చియీగ తెరువరులకు నీదె.

తేనె అంతా ఒకచోట తెట్టెఅంతా ఇంకొకచోట.

తేలుకు పెత్తనమిస్తే, తెల్లవార్లూ అంటపొడిచినదట.

తేభ్య మెక్కడ తెత్తునయ్యా? తెల్లవారింది.

తేళ్లలో కొండి, పాములలో పడగ (విషం)

తేలేనమ్మకు తీపులు మెండు.

తేలువలె కుట్టిపోయినాడు, (కొండెములుచెప్పి)

తేలుమంత్రమైనా రాకున్నా, పాముపడగపై చెయి పెట్టినట్లు.

తేలుకు యెవరు అపకారము చేసినారు.

తేలు తేలండి! అని అరిస్తే, మొగవాళ్లను పిలవ్వే అన్నాడట! మీరు మొగవారుకారా! అని పెండ్లామంటే, సమయానికి జ్ఞాపకం చేశావు, కట్టె తెమ్మన్నాడట.

తేలుచూడు మోసి, (పిల్లలగని) చచ్చినట్లు.

తేలుకు పుట్టి చలిపురుగయినట్లు.

తేలుకు వెరచి వరుగెత్తి, పాముపై బడినట్లు.

తేలుకు పెత్తనంఇస్తే, తెల్లవార్లు తెగకుట్టిందట!

## తై

తైమాసం(రేయి) తెగబారెడు.

## తొ

తొందరగా రమ్మంటే, తిరుగమాత వేసి వస్తానన్నట్లు.

తొందరకు ఆలస్యం మొగుడు.

తొండ ముదిరితే ఊసరవెల్లి, గొల్ల ముదిరితే పిళ్ళ.

తొండ పరుగు కంప దాకానే.

తొంబై తొమ్మండ్రుగురు పోగయి తోలు చిరగ పొడిచినారు.

తొండకు వెలుగుసాక్షి.

తొంగున్న సుంకరీ తలమూట దింపుమన్నట్లు.

తొలి ఏకాదశికి తొలి తాటిపండు,

తొలకరి వానలు మొలకలకు తల్లి.

తొక్కలేనమ్మ తొక్కులో నీళ్ళు పోశినదట.

తొలకరిలో చెరువునిండినా, తొలిచూలు కొడుకుపుట్టినా మేలు.

తొట్టోడు మెచ్చేది ఊరిబిండి.

తొట్టి మెచ్చేది ఉప్పపిండి.

తొడరి యాలినమ్మి లొత్తును గొన్నట్లు.

తొత్తువలె పాటుపడి, దొరవలె తిరుగవలె (తినవలె)

తొత్తును ఇంటబెట్టి దొరసానిని చెరగొందురా?

తొత్తుది నగ లెన్నిఇడిన దొరసా నగునా?

తొంగున్న నుంకరీ తలమూటదింపు అన్నట్లు.

తొత్తుక్క బొల్లిమేక, (తొత్తుకొక బొల్లిమేకా)

తొత్తుకో మాఋతొత్తంట.

తొత్తుకు సివమెత్తినా మ్రొక్కక తీరుతుందా?

తొత్తు కింద బడితొత్తు.

తొత్తుకొంద తొత్తు. దొప్పకింద దొప్ప.

తొంటపలచన దానికి తూటు పెద్ద.

తొడిమ ఊడినపండు బడకుండా ఉంటుందా?

తొడ గిల్లి తొట్ల సూచినట్లు.

తొడబలం ఉంటే తొంబై మంది ఉన్నట్లు.

తొలి పెండ్లాం తోటకూర! మలిపెండ్లాం మామిడిపండు!! మూడో పెండ్లాం ముంత మామిడిపండు!!

తొడ పలుచనగు నింతికి నడిగండిగలు పెద్ద.

తొక్కినా కఱవకపోతే, బురదతొస్సురా అన్నట్లు (పామును)

తొక్క లేనమ్మ తొక్కులో నీళ్లు పోసిందట?

తొత్తుది నగలెన్ని పెట్టినా - దొరసానౌతుందా?

తొంబై తొమ్మండుగురు పోగై తోలు తెగగోసినారట.

తొలి సమర్త గూద దిగినట్లు.

తొలిపిల్లకు తొంబై అంగీలు మలిపిల్లకు మారుదొడగలేదు.

తొలిచేసిందానికి తల ఎత్తుకోలేకుంటే, వావిలిచెట్టు క్రింద వాడెవడమ్మా?

## తో

తోటకూర నాడైనా చెప్పవైతివిరా కొడుకా! అన్నట్లు.

తోటకూరకు చంద్రహారము దెత్తురా?

తోచీ తోచనమ్మ తోడికోడలి పుట్టినింటికి వెడితే చూచీ చూడనట్లు చూశారట?

తోచీ  తోచనమ్మ  తోడికోడలు పుట్టింటికెడితే, అదీ తోచనమ్మ ఆడబిడ్డ అత్తగారి ఇంటికి వెళ్ళిందట?

తోచీ తోచనమ్మ తోడికోడలు చెల్లెలి పెండ్లికి పోయిందట.

తోకవెంబడి నారాయణా అన్నట్లు.

తోకవడ్లు వంటకు వెన్నుకోత నేస్తం.

తోకలేని గాలిపటం వలె.

తోకలేదుగాని హనుమంతునంత బంటు.

తోక ముడుచుకొన్నట్లు (భయంతో కుక్క మొదలగునవి చేసేపని)

తోక తెగిన నక్కవలె. (నక్క హితోపదేశం)

తోకకు తొంబై, నాకు నలబై అన్నట్లు.

తోలు కొరికేవాడు పోతే, బొమికలు నమిలేవాడు వస్తాడు.

తోలు తొబక దిని, కుక్క పెద్దపులైందట.

తోలు తీయకుండానే తొనలు మింగినట్లు.

తోరణము లేని వీరణము లేని పెండ్లి బాజాలు.

తోడెటిని గొర్రెల కాయపెట్టినట్టు.

తోరణం కట్టగానే పెండ్లి పూర్తి అయినట్లా?

తోడులేక వెళ్ళదు రాచపీనుగ, (రాచపీనుగ తోడులేనిదే పోదు)

తోడేలును గొఱ్ఱెలను కాయబెట్టినట్లు.

తోడున్న తొంబదితడవలు.

తోడిపిల్లను తోడేలు వేసుకపోతే, ఆమడపిల్ల కచ్చివచ్చినదట.

తోడంగ తోడంగ తోడెంగ దొరికె.

తోటలమీద వారికి, పే(పీ)టలమీద వారికి మొగమాట ముండదు.

తోట మూడు బారలు, కాయ ఆరుబారలు.

## తౌ

తౌడు తినేవానికి మీసా లెగబట్టే వాడొకడు.

తౌడుతిన్నా మూతి తుడుచుకున్నట్లుండాలి.

తౌడు తింటూ ఒయ్యారమా?

## త్రా

త్రాడు చాలదని బావి పూడ్చుకొంటారా?

త్రాగను గంజిలేదు తలకు అటికలి.

త్రాగనేరని పిల్లి ఒలకబోసుకొన్నదట.

## త్రో

తోయనేర్చుకుక్క దొంతులు చేర్చునా (పేర్చునా)

త్రోవ దొరతన మెఱుగదు. నిద్ర సుఖమెఱుగదు.

త్రోవలో పెట్టి తొక్కేవేరా జాణా అన్నట్లు.

## త్యా

త్యాగి గాని వాని ధర్మ మడుగచచ్చు.

## ద

దంచేదొకరు, పక్కలెగరేసే దింకొకరు.

దంచినమ్మకు బొక్కిందే దక్కినట్లు.

దంచినమ్మకు బొక్కిందే కూలి.

దంచలేనమ్మ ఊదూది చూచిందట.

దండుకు పోయినవాడి పెళ్లాం- ఎక్కడ ఉన్నా ముండే!

దత్తతమీది ప్రేమ-దాయాదిమీద ప్రేమ.

దగ్గేవానిదగ్గర డొక్కలు ఎగురవేసినట్లు.

దగ్గు,సిగ్గు దాచినా దాగవు.

దగ్గఱకు వస్తే - ఎగ్గులెంచినట్లు!

దగ్గుతూ పోతే శొంఠిగూడ ప్రియము.

దగ్గితే నిలువని ముక్కు, తుమ్మితే నిలుస్తుందా?

దగ్గఱవాళ్ళకే దగ్గు లెక్కువ.

దగ్గఱకు వస్తే ఎగ్గు లెంచినట్లు.

దగ్గఱకుపోతే, దొగ్గలకూరకైనా కొరకాదు.

దమ్మిడీ ఆదాలేదు! క్షణం తీరిక లేదు!!

దగ్గఱకు పిలిచి దాసరీ! నీకన్ను లొట్ట అన్నట్టు.

దంభోళిహతికి తరువొకయెదురా?

దంపుళ్ళ పాటకు దరిద్రం లేదు.

దండువెడదాము అంటే, పండుకతిని వెడదాము అన్నట్టు.

దరిద్రుడు మరణం కోరుకుంటాడు - భాగ్యవంతుడు భాగ్యాన్ని కోరుకుంటాడు.

దశకొద్దీ పురుషుడు! దానంకొద్ది బిడ్డలు.

దండులోనికిపోతే రెంటిలో ఒకటి. (చావో, బ్రతుకో)

దండులో గంతు పడితే ఎవనాలి ముండ మోస్తుందో,

దండుగైనపెట్టు (ఈవి) ధర్మానికోర్వదు.

దండుగలో పండుగ.

దండుగకు రూపాయలు, తద్దినానికి కూరలూ దొరకకుండా పోవు.

దండుగకు ఒప్పదురుగాని, పండుగ కొప్పరు.

దండుకు మంచాలు వాల్చగలమా?

దండులోకిపోతే, రెంట్లో ఒకటి.

దండుకుపోయినవాడి పెళ్లాం ఎక్కడ ఉన్నాముండే? (ఏనాటికైనా ముండే)

దండిపైరు పంటకురాదు.

దండించే దాత లేకుంటే, తమ్ముడు చండప్రచండుడు.

దగ్గితే నిలవనిముక్కు తుమ్మితే నిలుచునా.

దండి అమావాస్యకు వాన తాడు తెంపుకునిపోతుంది.

దరిద్రాన్నయినా ఏడేండ్లు దాచిపెట్టితే అక్కరకురావచ్చు.

దయ్యాల ముందర బిడ్డలు బ్రతుకుతారా?

దయ్యాలతో నెయ్యాలు చేసినట్లు.

దయ్యము పట్టినప్పడే చెప్పతో కొట్టాలి.

దయగలమొగుడుదండుకుపోతూ, రోలుతీశి రొమ్మున వేలవేశిపోయినాడట.

దయ్యము కొట్టనూ, బిడ్డ బ్రతకనూనా?

దయ్యపు కంటికి పేలగింజ పెద్ద.

దయ్యం బెదిరికి వరమిచ్చు.

దయలేని అత్తకు దండం పెట్టినా తప్పే, ఊరకున్నా తప్పే.

దయ దండిది, గుణం మొండిది.

దాగపోయినచోట దయ్యాలుపట్టుకొన్నట్టు.

దయతో దండాలు పెడితే, పడవేసి బందాలు పెట్టినట్లు.

దయ తుట్టుమంటే, నెత్తి చుట్టుమంటుంది.

దయ తలచి దాహమిస్తే, ఊళ్ళో కెళ్ళి ఉడుకు అన్నట్లు.

దాసరి తప్ప దండముతోసరి.

దయగల మొగుడు దండుకు పోతూ రోలుతీసి రొమ్మున వేలాడవేసి పోయాడట.

దయగల దేవరా! నామగని వెదకి, వానిని పట్టు, నన్ను పట్టకు.

దమ్మిడీ ముండకు ఏగాని క్షవరం.

దమ్మిడీ పెళ్ళికి రూపాయి బాణసంచా.

దాసరిపాటకు ముష్టిముజరా.

దమ్మిడీ పెళ్ళికి ఏగాని భోగం మేళం.

దమ్మిడీ కల్లుకు (తాగి) ఊరంతా గంతులు.

దమ్మిడీ ఆదాలేదు, క్షణం తీరికలేదు.

దమ్మన దాడి పొమ్మన్న పోదు.

దబ్బర పాటకు తలత్రిప్పటలు మెండు.

దప్పికి నీళ్ళకి తరిమి నాతడు ఇష్టాన్న మివ్వగలడా?

దప్పిగొన్నప్పడు బావి త్రవ్వనిట్టు.

దప్పికి నేయి ద్రాగినట్లు.

దశా! దశా! రావే అంటే, దరిద్రాన్ని పిలవమన్నదట?

దశవస్తే దిశకుదురుతుంది (వాస్తు)

దవదానాలకు తోటకూర కట్ట. (మట్ట)

దశకొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలు.

దశకొద్దీ దొరికాడు పుసికళ్ళ మొగుడు!

దశకొద్దీ దొరికాడు దిసమెల మొగుడు.

దలాలుకోరు వాడు కందూరు చేస్తే, తిన్నవరకు నమ్మకం ఉండదు.

దలారికి దండుగ భయం- మశీదుకు చొంగ భయం లేదు.

దర్జీవానిని చూస్తే సాలెవానికి కోపం.

దర్శనంబులు వేరు దైవమొనొక్కటి.

దర్శనంబు లారు దైవంబు ఒకటి.

దరిలేని బావి, వితరణలేని ఈవి.

దరిలేనిబావి దాపులేని కొంప.

దరిద్రునికి దైవమే తోడు.

దరిద్రుడు తల గడుగబోతే వడగండ్లవాన వచ్చిందట? (కురిసిందట)

దరిద్రుడి సంగీతానికి భూమ్యాకాశాలే తాళపుచిప్పలు.

దరిద్రుడి చేనికి వడగండ్ల వాన.

దరిద్రుడికి సద్ది కట్టియిస్తే, ఊరివెలుపల కుంటకాడనే భోంచేసి పోయినాడట.

దరిద్రుడికి పిల్ల లెక్కువ.

దరిద్రుడికి ఏరేవు వెళ్ళినా ముళ్ళపరిగే.

దరిద్రానికి మాట లెచ్చు, తద్దినానికి కూర లెచ్చు.

దరిద్రానికి దైవ కొండాటకం.

దక్షిణపు కొమ్ము హెచ్చు అయితే ధాన్యపు ధర హెచ్చు. ఉత్తరపు కొమ్ము హెచ్చు అయితే ఉప్పధర హెచ్చు. (నెలవంకకు)

దవడ రేగినా దడ్డురేగినా ఆపేదికష్టం.

దండుగకు రూపాయిలూ, తద్దినానకు కూరలూ పోగు కాకుండా పోవు.

దవడ రేగినా, దబ్బర రేగినా నిలువపు.

దగ్గరికి పిలిచి దాసరీ నీ కన్ను లొట్ట అన్నట్టు.

దత్త పుత్ర శోకము.

దయ దర్రుమంటే, నెత్తి చుర్రుమంటుంది.

దయ్యముల ముందర బిడ్డ బ్రతుకునా.

దర్యా మే కష్ కష్.

దశ దానాలకూ తోటకూర కట్ట.

## దా

దానమీనివాడు ధన్యుండు కాడయా.

దానము చేసిన ఆవుకు దవడ పళ్లు ఎంచబోకు.

దానం చేయని చేయి - కాయలు గాయని చెట్టు.

దానం చేయకున్నా దక్షినం తలచేసి పండాలి.

దారి తొమ్ము దూది పొన్నుగ.

దాగబోయి తలారి యింట్లో దూరినాడట.

దాత లేని యూరు దయ్యాల పేటరా.

దాతలు లేక గాదు, మాకు వ్రాత లేక.

దాత లిచ్చిన పాలుకంటె ధరణి(ధారుణి) ఇచ్చిన పాలు మేలు.

దానా దండుగే గాని, దమ్మిడీ పనికాదు.

దాణా కొద్దీ లద్ది.

దాణాకు నోరు తెరిచి, కళ్ళానికి (కళ్ళెమునకు) నోరు మూసినట్లు.

దాడిగుట్టం మాదిరి దౌడు దీసి, దడిలో దూరినాడట!

దాచినాను మగడా! వేరుండ మన్నట్లు.

దాసరిపాట్లు పెరుమాళ్ళకు ఎరుక.

దాగబోయిన చోట దయ్యాలు పట్టుకొన్నట్లు.

దాగబోయి, తలారి ఎదుట దూరిట్లు.

దాగబోయి, తలారి ఇంట్లో దూరినట్లు.

దాలిగుంట వారు తామర గుంటకు, తామరగుంట వారు దాలిగుంటకు వచ్చినట్లు.

దారిలో దొరికింది. ధర్మానికి పోయింది.

దారినపోయ్యే శనేశ్వరాన్ని కొనక్కొచ్చుకొన్నట్లు.

దారినపోయ్యే శనిని నా నెత్తిమీదుగా పొమ్మనట్లు.

దారినపోయే మారెమ్మా! మా ఇంటిదాకా వచ్చిపో అన్నట్లు.

దాసీకొడుకయినా కాసుగలవాడు రాజు.

దారినపోయే తద్దినమా! (దరిద్రమా) మా యింటికి రా అన్నట్లు.

దారినపోయే తగులాటాన్ని దాపుకు కొనితెచ్చుకొన్నట్లు.

దారిద్ర్యానికి సానువు పంట.

దిక్కులేనివారికి దేవుడే దిక్కు.

దారిద్ర్యముననుండి తన పూర్వ సంపద లూరక తలచువాడుత్తవిధవ.

దారిద్ర్యము నాగకరికత సృష్టించినదే.

దినగండము వెయ్యేండల్ల ఆయస్సు.

దారద్ర్యము ఐశ్వర్యము తరతమ భేదములు గల కలుషములు.

దారిద్ర్యము ఆరవ యింద్రియము.

దారికి సుంకం చెల్లించమన్నట్లు.

దినము మంచిదని తెల్లవార్లూ దొంగిలినట్టు.

దాయాది ఉంటే, నిప్పెందుకు?

దాయ కట్టని ఆవు తన్నక మానదు.

దాపున గుడి కట్టితే దూరాన వర్షం.

దివిటీకింది దీపము.

దాన్ని నమ్ముకుని ధర్మవరం పోతే, అదిపోయి బుక్కపట్టణం చేరిందట.

దానాలలో కెల్ల నిదానం శ్రేష్ఠం.

దానాలలో కెల్ల గర్భాదా(దా)నం పుణ్యం.

దిసమొలవాడా కాళ్లకట్టువానికి కప్పమన్నట్టు.

దాక్షా రామం భీమన్నలా ఎంతపొడుగు (భీమేశ్వరాలయమున లింగము పొడవైనది, రెండు అంతస్తుల ఆలయము)

దిసమొలవాడిదగ్గరకు దిగంబరుడు వచ్చి బట్ట అడిగినట్టు.

దాసుని తప్పు దండముతో సరి,

దాస్యం ప్రతి ఆత్మలో పెరిగే కలుపుమొక్క.

దాసికి శిక్ష తలగొరిగింపు, భార్యకు దండన పడక వెలివేత.

దాసి కొడుకైనా, కాసులు కలవాడే రాజచంద్రుడు.

దాసరి పాట్లు దైవాని కెఱుక.

దాసరి తిప్పలు పెరుమాళ్ళ కెఱుక.

దాస్తిని వేరుండు మొగుడా.

దాసరయ్య తప్పు దండంతో సరి.

దాష్టీకానికి ధర్మంలేదు, కాయకంటికి చూపులేదు.

దాష్టీకపు ముష్టి (నియోగిది)

దాలిగుంటలో కుక్కమాదిరి.

## ది

దివిటీ ముందు దీపం పెట్టినట్లు.

దివాణంలో దిక్కులేదు. అంబటిలో ఉప్పు లేదు.

దిమాకి ఎక్కినవాడు దిక్కులు చూస్తే, పలాకి ఎక్కినవాడు ప్రక్క చూచినాడట!

దిక్కులేని దివాణముగా ఉన్నది.

దివిటీకింది దీపము.

దిబ్బాలమ్మకి దీపం పెడితే, పందిమగడు వచ్చిపడదోసిపోయె.

దినవెచ్చం దివిటీ వెలుగు - పూటబత్తెం పుల్ల వెలుగు.

దినమూ ప్రయాణం చద్దన్నం చేటు, (తినుటేగాని ప్రయాణం సాగుటలేదు)

దినమూ చచ్చేవాడికి ఏడ్చే దెవరు?

దినము మంచిదని తెల్లవార్లు దోచినట్లు.

దినదినగండం నూరేండ్లాయుస్సు.

దిగుదిగు మనే నాసవితే గాని, దిగే నా సవితేలేదు.(ఒక సవితీలేదు)

దిగితే గాని లోతు తెలియదు.

దిక్కులేనివాడు -ఊరికి నక్కే పోతురాజు!

దిగంబర సన్యాసికి చాకలితో అవసరమేమి?

దిక్కులేని నాడు ఊరికి నక్కే పోతురాజు.

దిక్కులేని ఇంట్లో దయ్యాల కాపురం.

దిక్కులన్నీ ఒక దిక్కుకు దెచ్చినట్లు.

దింపుడు కళ్ళమాశ (పీనుగు మరల బ్రతుకు నేమో అని శ్మశానానికి దగ్గర ఒక చోట దింపి, మరల ఎత్తుకొందురు, కడపటి ఆశఅని)

దీపావళికి దీపమంత చలి!

దిసమొలవాణ్ణి గోచిపాతగాడు బట్ట అడిగినట్లు.

దిసమొల వానికి దిగంబరుడు బట్ట కట్టినట్లు.

దినము మంచిదని తెల్లవార్లూ దొంగిలినట్టు.

దిసమొలవాడా! కాళ్ళ కట్టువాని కప్ప మన్నట్లు.

దివ్వె తీసిన గూడు వలె.

దిక్కులేని యింట్లో దయ్యాలు కాపురము చేస్తవి.దాస్తిని వేరుండు మొగుడా.

దిగులు పడితే, వెతలు తీరునా.

## దీ

దీవించువారు ఏండ్లేల ఇస్తారు.

దీప్తభానుని గని తిమిరంబు నిలుచునా.

దీపావళి వర్షాలు ద్వీపాంతరాలు దాటుతాయి.

దీపావళికి దీపమంత చలి.

దీపాన వెలిగించిన దివిటీ పెద్దదైనట్లు.

దీపం పేరు చెబితే చీకటి పోతుందా?

దీప ముండగానే నిప్పకు దేవులాడినట్లు.

దీప ముండగానే ఇల్లు చక్కబెట్టుకోవలె.

దీపము ఆరిన తరువాత దినుసంతా ఒకటే.

## దు

దుత్తకు పాలరుచి తెలుసునా.

దుడ్డు దుగ్గానిలేని నా బట్ట దువ్వింది దువ్విందే.

దుడ్డుకు ఒక్కడైనా దూదేకులవాణ్ణి జీతాని కుంచుకోకు.

దుడ్డుకట్ట అనగానే బుట్ట బద్ధలవుతుందా?

దుక్కిటెద్దు దేశాంతరము వెళ్లినట్టు.

దుక్కి నాగలి చెక్కే వడ్రంగికి మేడలుకట్టు నేర్పుందునా.

దుడ్డుకట్టా, దుడ్డుకట్టా ఎవరి మాట వింటావే అంటే - ఎవరిచేతిలో ఉంటే వారి మాట అన్నదట. (ఎత్తువారి చేతి బిడ్డవలె)

దుక్కిటెద్లు పోట్లాడి, దూడల కాళ్లు విరిచినట్లు?

దుక్కిటెద్దు దేశాంతరం వెళ్శితే పట్టిదున్నించారట.

దున్నపోతు యీనిదంటే, దూడను కట్టివేయమన్నట్టు.

దుక్కిటెద్దు బుట్టమేపువేళ గాటికి లాగినట్లు.

దుక్కిటెద్దు దేశాంతరం పోయినట్లు.

దుక్కిటెద్దు చావు పక్కలో పెళ్లాంచావు వంటిది.

దున్నకచల్లితే, కొయ్యకపండినది.

దుక్కిటెద్దుకు పంచదార అటుకులు కావాలనా.

దుక్కి చలువే చలువ - తల్లిపాలే పాలు.

దుక్కిగలభూమి, దిక్కుగల మనుజుడు చెడడు.

దుక్కి కొద్దీ పంట - బుద్ధికొద్దీ సుఖం.

దున్నబోతే దూడలలోనూ, మేయబోతే ఆవులలోనూ.

దుక్కి ఉంటే దిక్కు ఉంది.

దుక్కంగ పోయి దులుపంగ వచ్చు.

దుక్కం (దుఃఖం) లేనోడు దూడను గడిచ్చుకొన్నాడట.

దుంగ దించి బండ నెత్తుకొన్నట్లు.

దుర్మార్గముకు తండ్రి బద్ధకము.

దుర్గంధ కుసుమాని కంటె, నిర్గంధ కుసుమం మేలు.

దురదృష్టం పదనువాదరగల కత్తి వంటిది. పిడిని పట్టుకొనిన ఉపయోగపడును, వాదరను పట్టుకొనిన తెగును.

దురదృష్టము ననుభవింప లేనివాడు అదృష్టమును అనుభవించలేడు.

దుప్పి కాలంగాక చిక్కునుగాని, కాళ్లు లేకగాదు.

దూడకుడిచినట్టా దుత్తలో పడ్డట్టా.

దున్నేవాళ్ళకు వేళ్లు (లేళ్లు) చూపించినట్లు.

దున్నేవాడు లెక్కచూస్తే,నాగలికూడా మిగులదు.

దున్నే ఎద్దునే పాడిచేది. (ములుకర్రతో)

దున్నే అదనులో దూరదేశం పోయి, కోతలకాలంలో కొడవలి పట్టవచ్చి నాడట?

దున్నిన పొలానికి, తాగిన గంజికి సరి.

దున్నలా కష్టపడి, దొరలాగున తినవలె.

దూడ కుడిస్తేగాని, ఆవు చేపదు.

దున్నబోతే దూడలలోను, మేయబోతే పోతులలోను.

దున్నపోతు లాగున్నావు తేలుమంత్రం తెలియదా? అన్నాడట.

దున్నపోతు మీద వానకురిసినట్లు.

దుష్టునికి దూరముగా ఉండ వలసినది.

దున్నపోతు యీనిందంటే, చెంబుతేరా పాలుపితుకుదామన్నట్లు.

దున్నపోతు తన వీపు తోముకోలేదు, వాడుతోముకోగలడు అంతే భేదం.

దున్న దగ్గర వీణ వాయించినట్లు.

దున్నే వాండ్లకు లేళ్లు చూపించినట్టు.

దున్న తగిలితే మన్ను ముట్టవలెను.

దున్నక వేసిన ఆముదాలు, ఆసాది కిచ్చిన అప్ప తిరిగిరావు.

దున్ననివానికి గుడ్డ ఎందుకు? ఏలనివానికి పెళ్లామెందుకు?

దున్నక చల్లితే కొయ్యక పండును.

దురాశ-దుఃఖమునకు చేటు!

దున్న ఈనినదంటే, దూడను గాట కట్టి వేయమన్నట్లు.

దున్నంగ పోయి దులపంగవచ్చు.

దుత్తకు - పాల రుచి తెలుసునా?

దుఃఖము సుఖమును వెన్నుదన్నే వెన్నాడుచుండును.

దుఃఖమును అణచుకోగలిగిన వానికంటె సంతోషాన్ని అణచుకోగలిగిన వాడే ఘనుడు.

దుష్టుని చూచి దూరంగా ఉండమన్నారు.

దున్నే అదనులో దూరదేశంపోయి, కోతల కాలంలో- కొడవలిపట్ట వచ్చినాడట!

దుష్టుడు కలహించడమంతా శిష్టులకే మేలు.

దువ్వును చూచి, నక్క వాతలు బెట్టుకొన్నట్లు.

## దూ

దూదేకుల వాడికి తుంబ తెగులు.

దూడ వగచునె భువి తోడేలె సచ్చిన

దూడలేని పాడి దుఃఖపు పాడి.

దూడ మేసి గంటసేపైనా దురిసెండ్ల నడత మాత్రం పోలేదు.

దూడ పొదుగును కుమ్మితేగాని ఆవు చేపదు.

దూడపాలు దుత్తకే సరిపోయె.

దూడ- తల్లి ఉండగా గుంజ అరచిందన్నట్లు.

దూడ కుడిస్తేగాని దుత్తనానదు (తడవదు)

దూడ కుడిస్తేగాని ఆవు చేపదు.

దూడ కుడిచినట్టా దుత్తలో పడ్డట్టా.

దూడ కుడిచినట్టా? దుత్తలో పడ్డట్టా?

దూడ అంత దుఃఖము, పాడి అంత సుఖము లేదు.

దూకుదూకు మనేవాళ్లేగాని, దూకే వాడు ఒక్కడూ లేడు.

దూస్తే దోసెడు, ఊడితే హుళక్కి.

దూడా బర్రే ఉండగా గుంజ అరిచినదన్నట్టు.

దూల పెట్టేచోట దుడ్డుకోల పెట్టినట్లు.

దూరపు దండం కోటి లాభం.

దూరపు కొండలు నునుపు.

దూరపు కొండలు నునుపు, దగ్గరికిపోతే రాళ్లూ గుండ్లు.

దూరదర్శినితో చూచినకొండ చిన్నదిగా కన్పించును. భూతద్ధముతో చూచిన పెద్దదిగా కన్పించును (మారినది దృష్టిగాని కొండగాదు)

దూరం గుడికట్టితే (చంద్రునిచుట్టు) దగ్గరవాన, దగ్గర కడితే దూరపువాన.

దూబరతిండికి దూండ్లు బతకవు ఆణిమొద్దుకు ఆండ్లు బతకవు.

దూబరతిండికి తూమోడు. మానవతికి మానెడు.

దూదేకుల సిద్ధప్పకు దూదేకను రాదంటే లోటా.

## దె

దెసెబత్తలవానికి బరిబత్తలవాడు బావమరిది.

దెబ్బకు దేవేంద్రలోకం కనపడుతుంది.

దెబ్బకు దయ్యము సహా హడలుతుంది.

దెబ్బకు దయ్యం వెరుస్తుంది.

దెప్పె ఎక్కినట్లు, దేవుడికి మొక్కినట్లు.

## దే

దేహము గొడవల కాపురము.

దేసూరు రెడ్ల పొందు దయ్యపు పొందు.

దేశమెవరు ఏలుతున్నా, ధాన్యం దంచితేనే బియ్యమవుతాయి.

దేవుని తేరు యీడ్వలేకున్న ధర్మకర్త-నంబినాయాలు బరువైనాడు గానీ దేవుడే అయితే నా వెంట్రుకకు గట్టి లాగనా అన్నాడట.

దేవునికి చూపులు, మనకు మేపులు.

దేవుడిచ్చునేగాని తినిపించునా.

దేవుడు వరమిచ్చినా, పూజారి వరమీయడు.

దేవుడులేని ఊళ్ళో మంచపుకోడే పోతురాజు.

దేవుడు తలిస్తే దెబ్బలకు కొదువా.

దేవుడు చెఱుపని ఇల్లు దేవాంగి చెరుపుతాడు.

దేవుడు పెండ్లికి అందరూ పెద్దలే.

దేవుడు కాయగూరలిస్తే దయ్యం వంటవాని నిచ్చింది.

దేవుడిస్తాడుగాని, వండి వార్చి వాత కొడతాడా.

దేవుడి పెళ్ళి కందఱూ పెత్తనగాండ్లే.

దేవుడి పట్టుకంటే దయ్యపు పట్టు ఎక్కువ.

దేవుడికి ముడుపు, దెయ్యానికి మంత్రం.

దేవుడని మొక్కితే, దయ్యమై పట్టుకొన్నట్లు.

దేవియున్న గృహము దేవార్చన గృహంబు.

దేవాంగులలో వాదించరాదు.

దేవళం మింగేవాడికి ధ్వజస్తంభం లొటలొట.

దేవర సవాశేరు, లింగం శేరు.

దేవరచిత్తం దీనుడి భాగ్యం.

దేవర చిత్తం, దాసుడి భాగ్యం.

దేవతలకు దుమ్ము, రాక్షసులకు మన్ను.

## దై

దైవబలము కలుగని వేళ కలహించి గొట్టకరచు.

## దొ

దొంగచేయి దోపన బెడితే, అమావాస్యనాడు అల్లల లాడినట్లు.

దొంగచేతికి తాళమిచ్చినట్లు.

దొంగగొడ్లకు గుదికట్టలు కట్టినట్లు.

దొంగ గొడ్డు మెడను దుడ్డుగట్టినయట్లు.

దొంగగొడ్డుకు గుడి కట్టినట్లు.

దొంగతో కూడా దయ్యము వెంబడి వచ్చును.

దొంగకు భయము, లంజకు సిగ్గు పనికిరావు.

దొంగకు దొరికిందే చాలు.

దొంగకు దొంగబుద్ధి, దొరకు దొరబుద్ధి.

దొంగకు దొంగ తోడు.

దొంగకుతోడు దొరకు సాక్షి.

దొంగతనం చేసి భాగ్యవంతుడైతే ఎక్కువకాలం అనుభవించలేడు.

దొంగకు తేలు కుట్టినట్లు.

దొంగకు తలుపుతీసి గొరను లేపినట్లు.

దొంగకు చేను పచ్చి అయితే మాత్రమేమి.

దొంగకుక్కను పుట్టించిననాడే యతిమతం ముండను పుట్టించినాడు.

దొర్లుతే బండి దొర్లకుంటే గుండు.

దొంగ కందరిమీద అనుమానం.

దొంగ అండీ అంటే, ముక్కు కరుస్తాడేమో జాగ్రత్త అన్నట్లు.

దొంతులజేరి నాయి దోర్చుగాని కూర్చునా.

దొంతుల కోపని గుదియలుండునా.

దొంగిలించేటంత దొరతన ముందుగా, అడుక్కతినే టంత అదవతనమేల.

దొంగిలబోతే మంగలం దొరికిందట.

దొంగ సంగతి దొంగ ఎఱుగును.

దొంగవాడి పెండ్లాం ఏనాటికైనా ముండమోపే.

దొంగవాడి దృష్టి మూటమీదనే.

దొంగవాకిట మంచం వేసినట్లు.

దొంగ వస్తాడని ముందు చెప్పి ఉంటే, సాక్షులను సంపాదించి ఉందునే అన్నాడట.

దొంగలూ దొంగలూ కలిసి ఊళ్ళు పంచుకొన్నట్లు.

దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినవట.

దొంగలుతోలిన గొడ్డు ఏరేవున దాటినా ఒకటే.

దొంగల సొమ్ము దొరల పాలు.

దొంగ మగని భక్తిమీర భజించగానే మంచి త్రోవ చూపగలడా.

దొంగపోయి తలారివాని ఎదుట దాగినట్లు.

దొంగను దోస్తే దాదులేరు, ఫిర్యాదులేదు.

దొంగతో కూడ దయ్యం వెంబడే వచ్చును.

దొంగ తల్లికి ఏడువ భయం.

దొంగ తనానికి పోతూ, డోలు చంకనపెట్టుకొని పోయినట్లు.

దొరసానికి దుప్పటిలేదు, తొత్తుకు తొగరు చీరట.

దొరలు ఇచ్చిన పాలుకన్నా, ధరణి ఇచ్చిన పాలుమేలు.

దొరల చిత్తం, చెట్ల నీడ నిలకడ లేనివి.

దొరబిడ్డ అయినా ఒకని ఆలే.

దొరను పేద అనరాదు, ఎద్దును సాధువు అనరాదు.

దొరకు తొంగోను మంచంలేదు, బంటుకు పట్టుపరుపట.

దొరికిన సొమ్ముకు దొంగవుతాడా.

దొరికితే దొంగ, దొరకకపోతే దొర.

దొరసానికి వల్లే దొరకకపోతే తొత్తుకు తొగరు చీరా.

దొరకు పండుకొనే మంచంలేకపోతే దాసి దానికి పట్టుపరుపా.

దొరకని పూలు దేవుని కర్పణం.

దొమ్మదగిలి మన పశువులు రెండు చచ్చిన వంటే, మనవాళ్ళవి ఎన్ని చచ్చినవని అడిగినాడట.

దొమ్మలన్నిటిలో మిడిదొమ్మ మిండడు.

దొబ్బనేర్చుకుక్క దుత్తలుమోచునా.

దొబ్బను దేవుడంతటివాడు.

దొడ్డెడు గొడ్లను దొంగలు తోలుకపోతే, గొడ్డు గేదే శ్రీ మహాలక్ష్మి.

దొడ్డివాకిట దయ్యాన్ని తరిమివేస్తే, తలవాకిట వచ్చి నిలబడిందట.

దొడ్డిలో కామధేను వుంటే, గొడ్డును పితుకను కుండను గొంపోయినట్లు.

దొడ్డినిండా గొడ్లు, ఇంటినిండా బిడ్డలు, ఇంకేమి కావలె ఇరకటానికి.

దొలుపుడు ముద్దకు నలుపుడు కారం.

దొరే దొంగయితే బంట్రోతు కన్నగాడగును.

దొరువులో ఉన్న బట్టెకు, కొమ్ములుజూపి బేరమాడినట్లు.

దొరాల తగులుకొంటున్నావు , ఏమిస్తావో దొరా, అంటే నీ మనస్సు మెప్పించి తలకేదో పాత సంపాదించుకోవాలను కొన్నానమ్మా అన్నాడట.

## దో

దోసకాయలు తిన్న కడుపు, దొంగలు పడ్డ ఇల్లు ఒకటే.

దోవలో కూర్చుండి దొబ్బులు తిన్నట్టు.

దోవను పోయే దొకడు, దొబ్బులు తినేదొకడు.

దోవను పోయేదెవరయ్యా అంటే దొబ్బులుతినే నేనయ్యా అన్నట్లు.

దోర కజ్జం, రామానుజం పొడి.

దోమలు తగ్గితే చేమలు ఊరును.

దోనె చేయబోయి సోల చేశాడట.

దోత్రం పెద్దదయితే గోత్రం పెద్దదగునా.

దోచుకొనిపోయినవాడు దొర, దొరికినవాడు దొంగ.

దోచపండు నెట్టుబ్రోచు ఇనుపకట్టు.

## దౌ

దౌర్భాగ్య దామోదరుడు.

దౌలత్తున దిరిగినా గులాము గులామే.

## ద్ర

ద్వారపూడి పచ్చెపువాడు.

ద్రావిడ ప్రాణాయామం.

ద్రవ్యం దాచినవాడికి తెలుసు లెక్క వ్రాసినవాడికీ తెలుసు.

## ద్వి

ద్విపదకావ్యంబు ముదిలంజె దిడ్డికంత.

## ధ

ధనానికి దాపరికము సేద్యానికి వెల్లడి.

ధనపతి సఖుడైనా శివుడు భిక్షమెత్తవలసి వచ్చింది.

ధనము లెచటికేగు, దానేగు నెచటికి.

ధనమేరా అన్నిటికి మూలం.

ధసిం మాట్లాడుతుంటే సత్యం ఊరకుండిపోవును.

ధర్మోదకాలలో రాని పితరుడు తర్పణాలలో వచ్చినట్లు.

ధర్మానికిబోతే,కర్మం చుట్టుకొన్నదట.

ధర్మానికీ దట్టీ ఇస్తే, ఇంటి వెనకలకు పోయి, మూరవేసిందట.

ధర్మార్థ కామమోక్షాలను ఇచ్చేది విద్య.

ధర్మానికి దండుగలేదు, వెట్టికి పైసా లేదు.
ధర్మపురిలో దొంగిలించబోతూ, ధార్వాడనుండి వంగుని పోయాడట.
ధర్మం దరబేసి నడిగితే ఇచ్చునా తన్నుక చచ్చుగాని.
ధరించేదే శాటి వరించేదే బోటి.
ధర తక్కువ బంగారానికి దాటి ఎక్కువ.
ధరకు దొర ఎవడు.
ధనియాల జాతి.
ధనికుని చెలకు పంట, దరిద్రునికి నువ్వుపంట.

## ధా

ధారోష్ణం, అమృతోత్తమం, దాచిన మగడా, వేరుండుమన్నట్లు.
ధార్ష్టికానికి ధర్మము లేదు, గుడ్డి కంటికి చూపు లేదు.
ధారలేని తిండి దయ్యపు తిండిరా.

## ధీ

ధీరుడయినా కావాలి, దీనుడయినా కావాలి.

## ధూ

ధూపం వేస్తే పాపం పోతుంది.

## ధై

ధైర్యంలేని రాజు, యోచనలేని మంత్రి.
ధైర్యలక్ష్మీ, ధనలక్ష్మీ.

## ధ్వ

ధ్వంస పారాయణం దంటు మంట.
ధ్వంసం నారాయణుడు కమతం చేస్తే, పాలికి పందుం- పల్లేరు కాయలు.

## న

నంగనాచి- తుంగబుట్ట.
నంగనాచి చీర నడివీధిలో ఊడిందట.
నంగతుంత నీళ్లకు పోతే, నీళ్ళన్నీ ఒక రేవుకు వచ్చాయట.

నంబీ,నంబీ, నీ పుణ్యాన పెండ్లయిందంటే, నేనేమి చేసినా ననగా తరలిపొయ్యేవేళ తమరు ఎదురుపడకపోవడమే అన్నాడట.

నంబీ, నంబీ నా పెండ్లి కేమి సహాయం చేస్తావంటే, నీ పెండ్లికి నేను ఎదురు రాను పో అన్నాడట.

నంబి వారికి, తంబళి వారికి ఒకటే కుంచకోల అన్నట్లు.

నంబివాడు ఎదురైనా నాగుబాము ఎదురైనా కలిసిరాదు.

నంబి పెట్టినదే ప్రసాదం.

నవ్వు నాలుగందాల నష్టకారి.

నంబి కవిత్వం, తంబళ్ళ జోస్యం.

నంద్యాలవారి కవిత్వంకొంత, నా పైత్యం కొంత.

నంది వంగలు మేస్తే, నారికేళాలు దూడలు మేయవా.

నందిని పంది, పందిని నందిని చేయగలిగినవాడు.

నందినిచెయ్యబోతే పందిఅయినట్లు.

నవ్వే ఆడదాన్ని యేడ్చే మొగవాణ్ణి నమ్మరాదు.

నంది అంటే నందే, పంది అంటే పందే.

నందానమ్మలుబాగా పడితే నారాయణుని చూచినట్లే.

నందరాయని భాగ్యమూ, నక్కలకూ, కుక్కలకూ.

నరుని కంట నల్లరాయి పగులును.

నందనవనములో నాగుబాముండటం మృగనాభికి పిప్పతగిలినట్లు.

నందనవనములో కుందుగడ్డి పెరుగవచ్చు.

నంగీ నమలక మింగవే అంటే, ఉడికిన చేపలు కరుస్తవి అన్నదట.

నవిలేవాని కన్నా మింగేవాడు ఘనుడు.

నంగి వంగలుమేస్తుంటే, నారికేళాలు దూడలు మేసినవట.

నంగనాచులు శరణనగానే అనంగుడు జ్ఞానోపదేశం చేయునా.

నంగనాచి- వంగముల్లు.

నక్కలలో నక్కగా నటించవలె.

నక్క రేలకాయ తినినట్లు.

నవ్విన నాపచేనే పండుతుంది.

నక్క ముదిరితే వఱదు, తొండముదిరితే ఊసరవెల్లి.

నక్క బోయిన వెనుక బొక్క కొట్టుకొన్నట్లు.

నక్క పుట్టి నాలుగు వారాలు కాలేదు, ఇంత గాలి వానా ఎన్నడూ చూడ లేదు అన్నదట.

నక్క పీనుగును పీకునుగాని, బ్రతికిన జంతువు పైకి పోదు.

నక్కను చూచిన వాడెల్లా వేటకాడే.

నవ్వుతూ తిట్టితెవూ, నరకాన పడితివూ.

నక్క నారాయణు డెక్కడనో, తోక నారాయణు డక్కడనే.

నక్కనారాయణునికైనా నామం పెట్టుతుంది.

నక్క నడుము తొక్కి వచ్చినాడు.

నక్క వినయాలు కొంగ జపాలు.

నక్కతోక పట్టుకొని నాకలోక మెక్కినట్లు.

నక్కజిత్తులు నారాయణుడెఱుగు.

నక్కజిత్తులన్నీ నావద్దఉండగా తప్పించుకు పోయెరా తాబేటి బుఱ్ఱ అన్నదట.

నక్క చావ గొట్టె లేడ్చునా.

నడమంత్రపు సిరి నెత్తిమీద కండ్లు.

నక్క కొమ్ము తొక్కి వచ్చినాడు.

నక్కకూసి పిల్లలకు దోవచూపు.

నక్కకూసి, నాశం దెచ్చు.

నక్కకూత నాగ లోకం ముట్టునా.

నక్కకు నవ్వు- ఎండ్రకాయకు గండం.

నక్క కడుపున సింగము పుట్టునా.

నడిస్తే ఊరంతా మిత్రులు, పడుకుంటే చాపకూడా శత్రువే.

నక్క ఒక చోట ఊలవేసి, ఇంకొకచోట గౌరీకళ్యాణము పాడునా.

నక్క ఎక్కడ నాగలోకమెక్కడ.

నడమంత్రపు సిరికి నెత్తిమీద కండ్లు.

నడమంత్రపు వైష్ణవానికి నామాలు మెండు.

నంగకు నాలుగట్లు ఇస్తే నమలకుండా మింగినట్లు.

నడమంత్రపు దాసరి పొద్దుమాన మెఱుగడు.

నడచేవాడే పడేది.

నడిచే దారిలో గడ్డి మొలవదు.

నడచే కొద్దీ డొంక, పెట్టేకొద్దీ కుదురు.

నవగ్రహాలు వక్రించినట్లు.

నట్టేటిలో పడ్డ సొమ్ము నట్టింటికి వచ్చినట్లు.

నట్టేటిలో చేయి విడిచినట్లు.

నట్టేట పుట్టిముంచినట్లు.

నట్టింట ఉండి నాభాగ్యమంటే, ఉట్టిమీద నుంచి ఊడిపడుతుందా.

నలుగు ముదిరితే తెగులు.

నగుబాట్ల పెండ్లికి నాడే నాగవల్లి.

నగిరికి ఎంతైనా పెడతాడు కాని, పెదకోడలికి కూడు బెట్టను ఏడుస్తాడు.

నక్షత్రాలు శాశ్వత జ్యోతులైనా చీకటిపడినప్పుడే వెలిగేది.

నగరి పేదా ఉప్ప చేదా.

నక్కా నక్కా నా నామంచూడు, తిరిగిచూస్తే తిరుమణి చూడు.

నక్క వినయము, కొంగ జపము.

నక్కవాత మన్ను గొట్టినాడు.

నక్కవచ్చి కుక్కతోక సవరించినట్లు.

నక్క లెరుగని బొక్కలు, నాగులెరగని కోవలు గలవా.

నక్కలు మరవలు పాటితే, కుక్కలు కూటికొల్లవు.

నమిలేవాడికన్నా మింగేవాడే ఘనుడు.

నమాజు చేయబోతే మసీదుమీద పడ్డట్లు.

నమలక, మింగక నానవేసినట్లు.

నపుంసకుని చేతికి రంభ దొరికినట్లు.

నపుంసకుని చెంతనా నవలా సరసం.

నన్ను ముట్టుకోకు నా మాలకాకి.

నన్ను పెంచితే నిన్ను ముంచుతా.

నన్ను నేనే ఎఱుగను, నిన్ను నేనేమి ఎఱుగుదును.

నన్ను చూస్తే, నిన్ను కాస్తా.

నన్ను కొడితే కొట్టావుగాని, మా బావను కొట్టు చూస్తాం అన్నట్లు.

నన్ను ఎఱిగినవాడు లేకపోతే, నా బడాయి చూడమన్నట్లు.

ననకూడి నార తలకెక్కినట్లు.

నది నాల్గామడ ఉండగా, చీరవిప్పి చేతపట్టుకున్నదట.

నత్తి నాలిగింటి కర్థం.

నత్త గుల్లలో ముత్యాలు పుట్టునా.

నత్త గుల్లలన్నీ ఒక రేవున, ముత్యపు చిప్పలన్నీ ఒక రేవున.

నడుము  మునిగేదాకానే చలి- నలుగురు వినేదాకానే సిగ్గు.

నడుము దిరిగే కుంటెనగాడికి కందూరు, కషాయి సార.

నడుమ దిరిగే కుంటెనగాడికి చెన్నపట్నం రైలుబండి.

నడిస్తే మార్గాయాసం, తింటే భుక్తాయాసం తిమ్మావధానికి.

నడవలేనమ్మకు నాలుగు పక్కలా సవారి.

నడవడికలు చక్కబెట్టేది నాటకము.

నడవంగా నడవంగాపైగుడ్డే బరువైనట్లు.

నడమంత్రాన సిరివస్తే, నడిరేయి గొడుగుపట్టమన్నాడట.

నడమంత్రపుసిరి, నరంమీది పుండు భరింపరానివి.

నలసారము, సంసారము.

నలపాకము, భీమపాకము.

నర్మదలో మునిగినా కర్మం తప్పదు.

నరునికి సుద్ధంబద్ధంలేదు, గుంజు గుంజు నడేటిలోనికి- అన్నదట మొసలి.

నరునికి నాలు గంశలు.

నరునకు నరుడు, తరువుకు వేరు సహాయం.

నరుకలేని బంటు, కత్తి చుఱుకు లేదన్నట్లు.

నరాలు లేని నాలుక నానావిధాల పలుకుతుంది.

నరకానికి నవద్వారాలు, నాకానికి ఒకటే.

నరకములో  నారాయణడుండునా.

నరకములో కరుణలేదు, నాకంలో మరణం లేదు.

నరం వంటి వాడికి జ్వరం వస్తే, చేయి జూచినవాడు బ్రతుకడు.

నయాన కానిపని, భయాన అవుతుంది..

నయాన పాలుతాగరు భయాన విషమైన తాగుతారు.

నయము నష్టకారి, భయము భాగ్యకారి.

నయమంటే భయమేమి.

నమ్మినానబోస్తే పులిసి బూరటిల్లిందట.

నమ్మి నడివీధిలో వేసిన వారెవరు.

నమ్మిన ఎనుము పోతు అయ్యిందట.

నమ్మిన ఇమ్ము నమ్ముకున్న అమ్ము.

నమ్మితి రామన్నా అంటే నా అంతవాణ్ని చేస్తానన్నట్లు.

నమ్మితిరామన్నా అంటే, నట్టేట ముంచుతాను లక్ష్మన్నా అన్నట్లు.

నమ్మించి గొంతు కోసినట్లు.

నల్లరేగడలో చల్లినా తెల్లజొన్నలే పండేది.

నల్లనివాడికి నాభిలో విషం.

నల్లనేలకు నువ్వులు, ఎఱ్ఱనేలకు కందులు.

నల్లనివన్నీ, నీళ్ళు, తెల్లనివన్నీ పాలు.

నల్లచీరకట్టిన వాళ్ళంతా నా పెళ్ళాలే అన్నట్లు.

నల్లకోడికైనా తెల్లగుడ్డే.

నల్లావు పాలైనా తెల్లనే.

నల్లంబి దురాయి పెట్టితే నిలుస్తుందా.

నలుపు సరుకులో నాణ్యము లేదా.

నలుపు నారాయణమూర్తి.

నలుపునాలుగు వంకరలు తెలుపుతుంది, ఎఱుపు ఏడు వంకరలు దాస్తుంది.

నలుగురు నవ్వినట్లే ఉంది, నా మాట కుదిరినట్లే ఉంది.

నలుగురు నడిచిందే బాట, పలువురు పలికిందే మాట.

నలుగురు నడిచేదారిన నాచుగూడ మొలవదు

నలుగురి తర్వాత పుట్టితే నట్టిల్లుబంగారమవుతుంది. ముగ్గురి తర్వాత పుట్టితే ముయ్యి మూకుండదు

నలుగురితోపాటు నారాయణా, కులముతో పాటు గోవిందా

నలుగురితోచావు పెండ్లితోసమానం.

నలిగి ఉండినప్పడు తొలగి ఉండమన్నారు.

నష్టపడినా భ్రష్టుకారాదు

నవ్వేవారిముందు జారిపడ్డట్టు.

నవ్వే ఆడుదాన్ని, ఏడ్చే మగవాణ్ణి నమ్మరాదు.

నవ్వుల తోటలో నాగులు తిరుగును.

నవ్వు నాలుగందాల ఎరుపు.

నవ్వుతూ కోసిన ముక్కు ఏడ్చినా రాదు.

నవ్విన నాపచేనే పండుతుంది.

నవ్విన ఊళ్ళే నగరాలౌతాయి.

నవ్వితే ఊడే ముక్కు తుమ్మితే ఉంటుందా.

నవ్వలేనివారిని నమ్మరాదు.

నవాబెంత దరిద్రుడో, పులి అంత సాధువు.

నవాబు పొట్టా, తమలపాకుల కట్టా తడుపుతూ ఉండవలె.

నవాబు తలబోడి అయితే, నా తలగూడ బోడి అని వితంతు విఱ్ఱవీగినదట.

నవరత్నాలన్నీ ఒకచోట, నల్లగుత్తలన్నీ ఒకచోట.

నవరత్నములున్నా, నరరత్న ముండవలె.

నల్లేరుమీద బండి పోయినట్లు.

నల్లులకు వెఱచి ఇల్లు విడిచినట్లు.

నల్లినిగూర్చి మంచానికి పెట్లు.

నల్లికాటు, నారిపోటు.

## నా

నాగలి ఉన్న ఊళ్ళో, ఆకలి చేరదు

నాగరికం లేని మాట, నాలుకపై తీట

నా కోడికుంపటీ లేకపోతే, ఎట్లాతెల్లవారుతుందో ఎట్లా నిప్ప దొరుకుతుందో చూస్తాను అందిట ఒక అవ్వ

నాకే కుక్కకు లింగమేమి పానవట్టమేమి

నాకూ సిగ్గులేదు, రేపు వచ్చే అమావాస్యకూ సిగ్గులేదు

నాకూలేదు, నీకూలేదు ఊరుకో దేవరా

నాకూ, నా పిల్లలకూ నూరేండ్లాయుస్సు, నా పెనిమిటికి లోకంతోపాటు

నాకు లేక నాకుతుంటే, మూతులు నాకను వచ్చావా

నాకు లేక నాకుతుంటే, నీకెక్కడ దెత్తునే దేకులాడి

నాకు లేక నాకుతుంటే, నీకు నైవేద్యమా

నాకులకు లోక భయమేల

నాకు బెబ్బెబ్బే అంటే నీకు బెబ్బెబ్బే నీ అబ్బకు బెబ్బెబ్బే అన్నాడట

నాకు పరీక్షా, నా రాగిచెంబుకు పరీక్షా

నాకు తెలియకుండా నంబికిష్టయ్యకు కనికెడుజుట్టా

నాకు అయుష్యమస్తు, నీకు ఆరోగ్యమస్తు అని దీవించుకొన్నట్లు

నాకిన్ని గంజిమెతుకులు పోస్తావా, నీ కాకలికాకుండా మందిస్తానన్నాడట

నా ఇంటికి నేను పెద్దను, పిల్లికిబెట్టరా పంగనామాలు అన్నట్టు

నాంచారమ్మ వంట, నక్షత్ర దర్శనము ఒక్కమారే

నాదికాదు, నా అత్తసొమ్ము అన్నట్లు

నాదయతో నీ గంజి త్రాగు అన్నట్లు

నాదముంటే గంట, వాదముంటే తంట

నాదగ్గర ధనమున్నంతవరకు నన్ను అందరూ 'అన్నా' అని పిలిచినారు

నాథుడులేని రాజ్యం నానాదారులు

నాతిబలము నాలుకపైన

నాడు వ్రాసినవాడు నేడు చెఱపి మళ్ళీ వ్రాస్తాడా

నా శిరికన్నా అక్కశిరి ఘనము, అక్కశిరికన్నా నా శిరి ఘనము

నాడు లెంచేవారేగాని, గోడు చూచేవారు లేరు

నాడుపోయి, నేడొస్తివే మగడా నా తప్పేమి చెప్ప

నాడు నిలువబడాలేదు, నేడు ఎత్తుబడా లేదు

నాడు కట్టాలేదు, నేడు చింతాలేదు

నా ముందర బానెడు గంజాట

నాట్యం త్రొక్కినకాలు, రోసిరోటిక్రింద పెట్టినా ఊరుకోదట.

నా పాదమే గతి అన్నట్టు

నాజూకు నక్కలు దేకితే, నెరసినగడ్డం కుక్కలు పీకినవి

నాచేతిమాత్ర వైకుంఠయాత్ర అన్నాడట వైద్యుడు

నా చెవులూ కంసాలే కుట్టాడు

నాగవల్లి నిష్ఠూరము

నాచెయ్యి నొస్తున్నది, నీచేతితో మొత్తుకో అన్నట్లు

నాగుబాము చిన్నదనవద్దు, పాలినవాడు సన్న మనవద్దు

నాగసముద్రం పిల్ల, నగారుమీద పుల్ల

నాగర్భాదానం నేనున్నట్లే జరపండి, నాకురాను తీరిక లేదన్నాడట

నాగలి మంచిది కాకపోతే ఎడ్లేమి చేస్తాయి.

నామనుము నమ్మకంలేదు మా అమ్మను రాట్నం అమ్మబాకమను

నామము నియమము చేటు

నాగవల్లి తీరినట్టు

నాభిలో పుట్టిన పురుగు నాభిలోనే పెరుగును

నాపెండ్లి సగమైన దంటే, ఎట్లనయ్యా అంటే, నేను పెండ్లి కొడుకుగా సిద్ధంగా ఉన్నాను, మిగతా సగానికి పెండ్లికూతురే కావాలన్నాడట.

నా పెండ్లాన్ని లేవ దీసుకొని పోతే పోయి నాడు గాని, పది మందిలో ఒసే అంటాడేమో అని భయంగా ఉన్నదన్నాడట.

నాపాపము నాతోనుంటే, శ్రీపతి బిరుదమునకేమి బ్రతుకు

నా పాతివ్రత్యం నా మొదటి పెనిమిటికి తెలుసు

నా పప్పు కలిసిందంతా నేనే తింటాను

నాన్పుడుగాడు నా పెండ్లికి నేనూ వెళ్లాలా అన్నట్టు.

నాన్చి నాన్చి వేస్తివో, నాకొంప తీస్తివో

నానోట్లో వేలుపెట్టు, నీకంట్లో వేలు పెడతానన్నట్లు

నానిన భూమిలో నవధాన్యాలు పండును

నానారుచులు పారితే నాలుకమీద కొటివి పెట్టుకొన్నట్లుంటుంది

నానాటికి తీసికట్టు నాగంభొట్లు

నానాకూళ్ళవాళ్ళు నాయుళ్ళు అయినట్లు

నానబాలు పట్టమ్మా అంటే ఏచేని సజ్జలు అన్నదట

నాదెబ్బ, గోలకొండ అబ్బా అన్నట్లు

నాదెంత గడ్డం ఉమ్మివూసి గొరగమన్నాడట.

నాలుకతేనె, మనస్సు విషము

నాలుక తీపి, లోన విషము

నాలుక కటువు, ఎద మెత్తన

నాలుక ఉన్నవాడు నాలుగు దిక్కులు తిరుగగలడు

నాలిముచ్చువాణ్ణి, నీళ్ళు నమిలేవాణ్ణి నమ్మరాదు

నారే నరునకు రత్నము

నాదమంటే గంట వాదముంటే తంట

నారు పోసినవాడు నీరు పోయక మానడు

నారు, నీరు, నోరు ఉంటే ఏ రాజ్యంలో ఉన్నా ఒకటే

నారికి రెండెల్లలు, తల్లికి రెండు పిల్లలు

నారతడప అని పారవేస్తే, నాగుబామై కఱచిందట.

నాయారాలంటే, ఏకులోడికి పోషిస్తాను అన్నదట.

నాయనమ్మ ఏం జేస్తుంది అంటే ఒలుకబోసి ఎత్తుకొంటోంది అన్నట్లు

నాయనకు పెండ్లి సంబరము, అమ్మకు సవతి సంకటము

నా మొగుడికి నిలకడలేదంటే, మాయమ్మ ఏకులరాట్నం అమ్మవద్దని చెప్పి పంపింది అన్నది.

నామొగనికి నాపైని ప్రాణం, నాకు తెచ్చెర మెడకు ఊనం

నాముందఱ బానెడు గంజా

నాగ సముద్రం పిల్ల నగారు మీద పుల్ల

నామాలవారేగాని నీమాల వారు గారు

నా మాట నమ్మకోకు, నాలుగెడ్లమ్ముకోకు

నామాట నమ్మిందినల్లకుక్క, ఏమాటిపోయింది ఎఱ్ఱికుక్క

నామముహెచ్చిన కామము తగ్గునా

నా సద్ది తెచ్చి నీ ఇడుపున పెట్టుకొని తినడమెందుకు

నాశనం- నల్ల బొగ్గులు

నావ్రేలుతో నా కన్నే పొడిచినాడు

నా అనుభవం అంత లేదు నీ వయస్సు

నావీపు నీవుగీరు, నీవీపు నేను గీరుతా నన్నట్లు

నాళ్ళలో కెల్లా చిన్ననాడే మేలు

నాలుగేళ్ళు నంజుకొని, నడిమేలు గుంజుకో

నాలుగువర్షాలు కురిస్తే, నత్తకాయ నాయకురాలు

నాలుగుకాళ్ళ జీవాలలో మేకమెత్తన, రెండుకాళ్ళ జీవాలలో కోమటి మెత్తన

నాలుగుపర్లు కుక్కకు తడుపు తడుపే

నాలుకలోనే ఉన్నాయి లాభనష్టాలు

నాలుగు ఈతల పీత పాతాళగంగ అయింది

నాలుగు ఈతలు ఈనేసరికి నక్క నాంచారి అయింది

నాలుకా నాలుకా వీపుకు దెబ్బలు తేకే

నాలుకలోనారాయణ, చంకలో చురకత్తి

నాలుక దాటితో నరకము.

## ని

నిండిన కడుపు నిక్కి మాట్లాడును

నిండిన కడుపుకు అన్నం, బట్టతలకు నూనె

నిండి దరిజేర నీయదు గుండ్లకమ్మ, కలిగి తిననీయదు గంపకమ్మ.

నిండా మునిగిన వానికి చలేమి, గాలేమి

నిన్న కుప్పా నేడు ఆళ్ళు

నిత్యదుఃఖికి నిమిత్తాలుండవు

నిత్య దరిద్రుడు- నిశ్చింత పురుషుడు

నిత్యకల్యాణం పచ్చతోరణమన్నట్లు

నిన్న ఉన్నవారు నేడు లేరు

నిట్రాళ్ళ యిల్లయినా నిర్వంశంగా ఉండరాదు

నిట్టలు ద్రొక్కకు పిల్లా అంటే నా మగనికి నేను రెండో సంబంధం అన్నదట.

నిజమైన అంకులాడికి నిష్ఠలు బహుమెండు

నిజమైన బంగారు నిప్పుకు వెరువదు

నిప్పుకూ, నీళ్ళకూ ఉండే స్నేహము

నిజము నిలకడమీద తెలుస్తుంది

నిజమునకు నింద వచ్చునుగాని, అవమానము రాదు

నిజము దేవుడెఱుగు, నీరు పల్లమెఱుగు

నిజము చెప్పేది పసిబిడ్డలు, తప్పతాగినవాళ్ళు

నిజము కుఱచ, బొంకు పొడవు

నిప్పుకొట్టితే రెండు అవునుగాని, నీళ్ళుకొడితే రెండు అవునా

నిజమాడితే నిష్ఠూరం

నిజమాడితే ఉండూరు అచ్చిరాదు

నిగాదారుని పెళ్ళాం నీళ్ళకొస్తుంది, సావిట్లోవాళ్ళు చాటుకు జరగండి అన్నదట.

నిక్కు నీలపల్లెలో, బ్రతుకు మాలపల్లెలో

నింద లేనిదే బొందెపోదు

నిప్పు ముట్టనిదే చెయ్యి కాలదు

నిండుబండికి చేటగూడ బరువే

నిండుటేరునిలచి పాఱును

నిప్పుకు చెదలంటునా

నిండుకుండ తొణకదు

నిండిన కడుపు నీతి వినదు.

నిప్పుపై నీరుజల్లి, పొయ్యి రాజజేసినట్లు

నిప్పుల బుర్రకు నీళ్ళ బుర్ర

నిప్పును కొడితే రెండగునుగాని, నీరును కొడితే రెండగునా

నిప్పు నడుమ బెట్టిన పూరి కాలకుండునా

నిప్పుకోడి తల ఇసుకలో దాచి వేటకానికి తాను కనబడననుకొన్నట్లు

నిప్పు త్రొక్కిన కోతివలె

నిమ్మకు నీరెత్తినట్టు

నిప్పకూ, నీళ్ళకూ ఉన్నంత స్నేహం

నిప్పకు చెదలంటునా

నిప్పకు నిప్పకు ఉన్నంత స్నేహం

నిన్నా మొన్నా వచ్చిన అల్లుని తలపగిలినందుకు కాదు, నాళ్ళ నాళ్ళ రోకలి విరిగి నందుకు ఏడుస్తున్నాను అన్నదట.

నిన్నటి పరమమిత్రుడే నేటి పరమశత్రువు

నిన్న చస్తే రేపటికి మూడు, నేడుచస్తే రేపటికి రెండు

నిన్న కుప్పా, నేడు ఆళ్ళు, రేపు కూడు.

నిజము నిలకడ మీద తెలుసును

నిన్న ఉన్నవాడు నేడు లేడు

నిధి సుఖమా, రాముని సన్నిధి సుఖమా

నిధి అబద్ధం, బుడ్డ నిబద్దం

నిప్పు తొక్కిన కోతివలె

నిద్రసుఖమెఋుగదు- ఆకలి రుచి ఎఋుగదు

నిద్రపొయ్యేవాడిది కుడిచినంత వఱకే దక్కుట

నిద్రపోయిన వానిని లేపవచ్చునుగాని, మేలుకొన్న వానిని ఎవడు లేపగలడు.

నిప్పకు నెయ్యి తోడయినట్లు

నిద్రపోయేవాడి గోచిపెట్టుకుంటే, వాడు లేచినంత వరకే దక్కినట్లు

నిద్ర చెడుతుందని నల్లి కుట్టకుండునా

నిత్యమూ చచ్చేవాడికి ఏడ్చేదెవరు

నిత్యము లేనిమగడు నిత్యము బాస చేశాడట.

నిలబడ్డమ్మా నీకేమమ్మ కుందనపుబొమ్మా కూర్చోవమ్మా

నిర్వాహకానికి నిమిషాలు చాలవుగాని, చెర్వాకమునకు క్షణం పట్టదు

నిర్భాగ్యునకు నిద్ర, అభాగ్యునకు ఆకలి ఎక్కువ

నిర్భాగ్య దామోదరుడికి, అభాగ్యపు అల్లుడు

నిర్ధనుడు మనుపీనుగ

నిరక్షరకుక్షి విరూపాక్ష దీక్షితులవారికి, ఇరువది యొక్క భక్ష్యమొక లక్ష్యమా

నియ్యతెంతో బర్కతంత

నిమ్మకు నీరెత్తినట్లు

నిప్పలో మొలిచింది ఎండకు చస్తుందా

నిప్పలో నెయ్యి పోసినట్లు

నిప్పలో ఉప్ప వేసినట్లు

నిప్పలేనిదో పొగ రాజదు

నిప్పల బుట్టకు నీళ్ళ బుట్ట

నిప్ప రాజినా, మొగము రాజినా మండక మానవు

నిప్ప రగిలించి నీళ్ళకు వెదకినట్లు

నిప్ప బంగారును పరీక్షించుచు, దౌర్భాగ్యము ధీరచిత్తుల పరీక్షించును.

నిప్ప ముట్టనిదే చేయికాలదు.

నిష్ఠనీళ్లపాలు, మంత్రం మాలపాలు

నిశ్చితార్ధము నాడే నీల్గ వలసింది, నాగవల్లి దాకా ఉండడం నా అదృష్టం కాదా అన్నదట.

నివురకప్పిన నిప్పవలె

నివాళిపళ్లాలు పట్టేవాళ్లాంతా నిషేక ముహూర్తపు పెండ్లికూతుళ్ళవుతారా

నిలువనీడలేదు, పట్ట కొమ్మా లేదు

నిలువదగనిచోట నలువ నిందలు వచ్చు.

నిలువడానికి చోటు దొరికితే కూర్చోను దొరకినట్లే

నిలకడలేని మాట నీళ్ళమూట

నిలుకడ నీళ్ళకే నాచుబట్టేది.

## నీ

నీకు నాకు పడదు రోలెక్కి తలంబ్రాలు పోయి

నీకు ఓపిక ఉండాలగాని, నేను కనలేకపోతానా- అన్నదట

నీకు ఒకదండం, నీ బువ్వ కొకదండం

నీ పేరంటమే అక్కరలేదంటే, కరకంచు చీరకట్టుకు వస్తానన్నదట.

నీకు ఎక్కడ సంశయమో, నాకు అక్కడే సందేహం

నీకెక్కడ అనుమానమో నాకు అక్కడనే సందేహం

నీకు ఆయన ఏమికావలె అని అడిగితే త్రోవలోపోతే వారు కావలె అన్నదట.

నీ కత్తికి రెండు ప్రక్కలా పదును

నీ ముష్టి లేకపోతే మానెగాని, నీ కుక్కను కట్టివెయ్యి

నీకంట నుండే దూలం మరచి ఎదుటివానికంట నలుసు ఎన్నకు

నీ ఎడమచెయ్యి తియ్యి, నా పుట్టిచెయ్యి పెడతాను అన్నట్లు

నీటిలో కప్పనీరు త్రాగకుండా ఉంటుందా

నీటిలో జాడలు వెదకినట్లు

నీలి నీళ్ళకుపోతే బావి లోతుకు పోయింది

నీటిపైన గుండునిలుచునా మునగక

నీటికొలది తామరతూడు

నీటికి పాచితెవులు, మాటకు మాట తెవులు, కులానికికులం తెగులు

నీటికి నాచు తెగులు, నాతికి రంగు తెగులు

నీవుకాకపోతే నీ అబ్బ మరివకడాయెను

నీటికి కలువ, మాటకు చలువ

నీటకాకి మీనుమునుగ నిరతము దయ స్నానమగునా

నీచుకాడ చూడరా పాచుగాడి గుణం

నీకేమి తేరగాడవు నూకేవేగాని కడుపు నొప్పెరుగవు.

నీచెవులకు రాగిపోగులే అంటే, అవి నీకు లేవే అన్నట్లు

నీకులానికి సొడ్డంటే, చిన్నప్పడే వదిలివేసినా అన్నదట.

నీవు చచ్చిన రోజూలేదు, నేను యేడ్చిన రోజూ లేదు

నీచంక నేమిటోయీ అంటే, నా చంక నాకయ్యా అన్నాడట.

నీ కూడుతిని, నీ గుడ్డకట్టి, నాకు కాపురం చేయమన్నాడట.

నీకు సిగ్గూలేదు, నాకు ఎగ్గూలేదు, ఎప్పటిమాదిరే వచ్చిపోతుండమన్నదట.

నీవు చస్తే లోకమెల్లా బోకెలా

నీకు రానిది, నేను వినినిది, లోకములో లేనిది చెప్పమన్నట్లు

నీకు మూతికి మీసాలుంటేనాకు ముంజేతికి వెంట్రుకలున్నవన్నదట

నీకు బెబ్బెబ్బే నీయబ్బకూ బెబ్బెబ్బే.

నీ బట్టగొడ్డును ఎవరు కాస్తారు చూస్తాము అంటే నాతిత్తిలోని డబ్బే కాస్తుంది అన్నాడట.

నీపై ఎసలేదు, నాపై పసలేదు, ఏడుసేర్ల తప్పేల కెసరుపెట్టమను

నీ పేరంటమే అక్కఅలేదంటే, కరకంచుచీరకట్టుకుని వస్తానందట.

నీ పెండ్లి పాసుగాలిందిలే, నా పెండ్లికి దివిటీలు పట్టమన్నాడట

నీ పెండ్లి పాసుగాల, నా తద్దినం చూడమన్నట్లు

నీ పెండ్లి పాడైంది నా పెండ్లికితాంబూలానికి రమ్మన్నాడట.

నీ పెండ్లి పాడాలావుంది, నా పెండ్లికివచ్చి కాగడా వెయ్యి అన్నట్లు

నీ పెండ్లాం ముండమోస్తే నీకు ఎవరు అన్నం వండిపెడతారు అని అడిగినాడట.

నీ పప్పూ, నా పొట్టూకలిసి ఊదుక తిందాం అన్నట్లు

నీ పత్తుపణం పాడుగాను, నా ఒరువణం కుప్పలు పెట్టు

నీ దున్నడంలో ఏముంది. ఉండేదంతా నా చల్లడంలోఉంది

నీదుండే తీరుకు చూపాలనా, బట్ట బాగేసుకో

నీతిహీనునొద్ద నిర్భాగ్యులుందురు

నీతివర్తనమును, కీర్తి దాని క్రీనీడవలె వెన్నాడుచుండును

నీతిలేనివాడు కోతికంటే బీడు

నీ తలమీద తేలు ఉన్నదంటే, నీ చేతితోనే కాస్త తీసివేయమన్నాడట.

నీరులేని పైరు,నూనెలేని ఒత్తి

నీరులేని తావున మెట్ట అని, ఇల్లు కట్టుకున్నట్లు

నీరు పల్లమెఱుగు, నిజము దేవుడెఱుగు

నీరూ నూనె కలుస్తాయా

నీరు నీరు వంకకే పాఱునుగాని, మిట్టల కెక్కునా

నీరు కట్టవాడు తన మడి ఎండబెట్టుకోడు

నీరు ఉన్నచోటునే బురద

నీరు ఉంటే పల్లె, నారి ఉంటే ఇల్లు

నీరు ఉంటే నారు ఉండవలె

నీరు ఉంటే ఊరులేదు, ఊరు ఉంటే నీరులేదు

నీ పత్తుపణం పాడుగానూ, నా పురుపణం కుప్పలు కుప్పలు పెట్టు

నీరుండేదాకా మీను మిట్టిపడుతుంది

నీరధికి నీరు మోసినట్లు

నీ నొసటనే ప్రొద్దు పొడచినట్లు

నీర మోటికుండ నిలువని చందాన

నీ మొగాన పొద్దు పొడిచినట్లు నిక్కుతావు

నీ ముక్కన చీమిడేమమ్మా అంటే నీ చేతితోనే తుడిచి పొమ్మన్నదట

నీ మాలకత్తెనిష్ఠతో మడిగుడ్డ ఆరవేయబోతే, మడత వీడి మాదిగ వాడి కుక్కమీద పడిందట.

నీ మగనికి రాగిపోగులే అంటే, నీమగనికి అవీ లేవ అందట.

నీమం కోసం నామంపెడితే నామం నా కొంప తీసింది

నీ బిచ్చానికి తోడుపడుజోలెలా

నీ బిచ్చానికి ఒక దండము కాని, నీ బేపిని కట్టెయ్యి.

నీవు దంచు, నేను పక్కలెగుర వేస్తాను

నీవు చస్తే లోకమంతా ఎముకలా

నీవు క్షుద్రకీటకమువలె ప్రవర్తిస్తూ ఇతరులు కాళ్ళ క్రింద తొక్కినా రనుట ఎందుకు

నీవుకాదు, నీతల్లో పేనుగూడ మాటవింటుంది

నీవు ఒకందుకు పోస్తే, నేను మరొకందుకు తాగుతున్నాను

నీ వగలమాటలకు నామగని చంపుకుంటి

నీళ్ళు తాగేవానికి నిలుకడలేదు

నీళ్ళాటని ఇంట నిధానాలాటావు

నీళ్ళు మూటకట్టినట్లు

నీళ్ళాడని చేతికి విధానాలాటవు

నీళ్ళలో మునిగి ఉన్న వానికి నిప్ప భయం లేదు

నీళ్ళలో నిమ్మలు బ్రతికినవి, అడవిలో తుమ్మలు బ్రతికినవి

నీళ్ళలో నిప్పుపెట్టి, కాలకుంటే కడుపుకొట్టుకొన్నట్లు

నీళ్ళమూట, వంచకుడి మాట ఒక్కరీతి

నీళ్ళపట్టున నేయి మందా

నీలి మాటలు , గాలి మూటలు

నీలి నీళ్ళకుపోతే, నీరు లోతుకుపోయింది

నీఱు గప్పిన నిప్ప

నీరెంతపోసి పెంచినా నేలవేము కూరకాదు

నీరు సొరక లోతు నికరము తెలియదు

నీరు విడచిన మొసలి- నీరు విడిచిన చేప

నీరుల్లి నీటిలో కడిగితే కంపేడ పోతుంది

నీసోకే సొఆకు, నీ ముఖమే బీరాకు, నావంక చూడబోకు నా కసలే చిరాకు

నీ సోకు చట్టుబండలు కాను, నాలుగు బేకులు బేక మన్నాడట

నీసరి వేల్పులు లేరు, నాసరి దాసులు లేరు

నీవెక్కు-నీవెక్కు అన్న మర్యాదలు జరిగే లోపల బండి వెళ్ళిపోయిందట.

నీవు వెడితే బూతులు తిట్టివస్తావు, నేను వెడితే అమ్మను ఆలిని తిట్టివస్తాను.

నీవు పెట్టకపోయినా పెట్టే ఇల్లు చూపు

నీవు పాడినదానికి నేను విన్నదానికి సరిపోయింది తలూపినదానికి తంబూరా పెట్టిపో

నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష.

## ను

నువ్వులు వేసి, ఆవాలు వండమన్నట్లు

నువ్వులూ నూనె ఒకటి, నూనె గమళ్ళవాడే వేఱు

నువ్వులకు తగిన నూనె

నువ్వే దిక్కంటే- మూడే గిద్దలు అన్నట్లు

నువ్వులకు ఏడుదుక్కులు , ఉలవలకు ఒకే దుక్కి

నువ్వు చస్తే బొబ్బర్లు

నువ్వుకు నూరు రోగాలు

నుయ్యి దాటేవానికి చింతకంత ఎడమైనా ఎడమైనట్లే
నుయ్యి తియ్యబోతే దయ్యం బయటపడినట్లు
నుదురు బత్తుడు, నోరు తోడేలు
నుదుట వ్రాయనిదే నోట పలుకదు
నుచ్చు గట్టిన రొమ్ము- కంపలో గాచిన కాయ ఒకటే.

## నూ

నూటికి పెట్టి, కోటికి గొరగించినట్లు
నూటికి నూలిపోగు, కోటికి గోవుతోక
నూకల సంకటికి నూనెధార
నూలిపోగు అతుకు
నూకల కేడ్చియేడ్చి తవుడు కేడ్చినాడట.
నూరు గుఱ్ఱాలకు అధికారి, ఇంటభార్యకు ఎండుపూరి
నూరుగుడ్లు తిన్న రాబందుకైనా ఒకటే గాలిపెట్టు
నూరు కొరడా దెబ్బలైనా ఒక బొబ్బట్టుకు సరిరావు
నూరు కాకులలో ఒక కోకిల
నూరు కల్లలాడి అయినా, ఒక ఇల్లు నిలువమన్నారు
నూరు ఆవులలో ఒక ఆవు ఈచుకపోతే లెక్కేమిటి
నూరు అప్పడాలకే ఒకటే సొడ్డు
నూరి భరించలేనమ్మ తాగి భరిస్తుందా
నూనెలేని వత్తి, ఎగదోస్తే నేమి,దిగదోస్తేనేమి
నూనెతోమండే దీపం, నువ్వులతోమండునా
నూనె కొలిచిన గిద్దకు జిడ్డు కాదా
నూనె అన్నం తిని, నూతికి కాళ్ళు జాపిందట
నూతిలో పడబోయి తావ వెదకినట్లు
నూతిలో నీరు తోడుకోవాలిగాని, తనంతటతానేపైకి వస్తుందా
నూతి దరిచేరి, నోట గొణిగితే ఈత వస్తుందా
నూతి కప్పకు సముద్రం సంగతేమి తెలుసును

నూతి కప్పల విధానం

నూత పడెదవా పాతర పడెదవా

నూటివఅకు నన్ను కాపాడితే, ఆ తరువాత నిన్ను కాపాడుతా

నూటిని పొడిచి సెలగ అనినట్లు

నూలుబట్ట నూరేండ్లు కడతామా

నూరేండ్లు చింతించినా నొసటి వ్రాలేగతి

నూరు వరహాలకు నూలుపోగన్నట్లు

నూరుమాటలు ఒక వ్రాతకు ఈడుకావు

నూరుమందిలో నూనెబిడ్డ ముద్దు

నూరుమంది మొండిచేతలవాళ్ళుపోగై గొడ్డుగేదె పాలు పితికినట్లు

నూరుమంది గుడ్డివాళ్ళునూతిన బడితే, కన్నున్న వాడొకడు గడ్డకు ఎత్తును

నూరు భక్షణములున్నా నోటి కబ్బినంతే

నూరు వూసలకు ఒకే కొలికి

నూరు నోములు ఒకఅంకుతో సరి

నూరు తిట్టినా ఒక గుమ్మడికాయ ఇస్తే సరి

నూరు గోవిందలు పెట్టవచ్చుకాని, ఒక్కదాసరికి పెట్టడం కష్టం

## నె

నెమలిని చూచి నక్క నాట్యమాడినట్లు

నెమలి కూసినట్లు పికిలి కూయబోయి పిత్తుక చచ్చిందట

నెమలి కంటినీరు వేటకానికి ముద్దా

నెప్పరగత్తి పిప్ప లొండితే, వడిగలమ్మ ఒళ్ళో బెట్టుకొని పోయిందట

నెత్తిన మూటకు సుంక మడిగినట్లు

నెత్తిన నోరుంటే పెత్తనం సాగుతుంది

నెత్తి కాలనిదే జోలె నిండదు

నెగడాశే గాని,మొగుడాశ లేదు

నెలవు దొంగ ప్రాణం చుట్టు

నెల బాలుడికి నూలుపోగు

నెల తక్కువైనా మగపిల్లవాడే మేలు

నెల తక్కువైనా రాజు ఇంట పుట్టమన్నారు

నెఱ అంకులాడికి నిష్ఠమెండు

నెఱజాణ నేరననును, నేర్తు ననువాడునింద పాలగును

నెరిధనమును దాయల కిచ్చితే నెనరు మాటలు కలుగునా

నెయ్యిఅని అరిచి, నూనెఅమ్మినట్లు

నెయ్యానికైనా, కయ్యానికైనా సమత ఉండాలి.

## నే

నేను పుట్టకపోతే నీకు పెండ్లామే లేకపోవునే అంటే, నీవు పుట్టకపోతే నీ తల్లినే పెళ్ళాడి ఉందునన్నాడట.

నే నాడేదే బండిసిడి ఆట మా పెదబావ చూస్తాడంటే ఎలా

నేతిబీరకాయ విభూతిపండు, జీలకర్ర

నేతిగూన చేతబూని, నిచ్చెన ఎక్కినట్లు

నేతికుండ నేలనుబెట్టి ఉత్తికుండను ఉట్టిమీద పెట్టినట్లు

నేడునిప్పు రేపు నీఱు

నేడు నవ్వు, రేపు ఏడ్పు

నేడు గంత వేసి రేపు ఎక్కినట్లు

నేటి విత్తే రేపటి చెట్టు

నేటి బిడ్డే రేపటి తండ్రి

నేటి కవులు సిరాలో ఎక్కువ నీళ్ళు కలిపి వ్రాస్తున్నారు.

నేలమీద వ్రాసినబూరెను ఇంత తింటావా, అంత తింటావా అన్నట్లు

నేలమీద యీత నేర్చుకొన్నట్లు

నేలది తీసి, నెత్తికి రుద్దుకొన్నట్లు

నేర్పులేనివాని నేరయోధుడందురా

నేర్చుబో చంకల బిడ్డలాడిపడ సారసలోచన మాటలాడగన్

నేర్పుగలమ్మ నేతితో అతిరసాలు కాలిస్తే, ఓర్పుగలమ్మ ఒడిలోగట్టుకొని పోయిందట.

నేర్చిబ్రతికినవాడు,నేర్వకచెడ్డవాడులేడు

నేర్చిన బుద్ధి ఏర్చినా పోదు

నేర్చినమ్మ ఏడ్చినా బాగుంటుంది

నేర్చి చెప్పిన మాట నెరవాది మాట

నేరేళ్ళు పండితే నేలలు పండును

నేరేళ్ళు నెగ్గేది, మారేళ్ళు మగ్గేది- మంచి కాలానికి లక్షణం

నేరము కలిగిన చోటనే కారుణ్యము

నేరక నేరక నేరేళ్ళు తినబోతే, నేరాలు ఒడిగట్టినట్లు

నేయిచేడి నూనెచెడి పొగమాత్రం మిగిలింది (హోమం)

నేములుకాచిన భూములు పండును

నేనూ ఒక్క పొద్దే, నా మగడూ ఒక్కపొద్దే, పిండి బియ్యం లేక పిల్లలూ ఒక్కపొద్దే

నేను లేకపోతే ఎవణ్ణి పెళ్లాడుదువ అంటే, నీ అబ్బంటోడు ఇంకొకడుపుట్టి వుంటాడన్నదట.

నేను మందుతింటా, నీవు పథ్య ముండు అన్నట్లు

నేను పోతే మజ్జిగ నీళ్ళకు దోవలేదుగాని, నాపేర చీటిపోతే పెరుగు పంపుతారు అన్నాడట.

నేసేవాణ్ణినమ్ముకొని పొలిమేరజగడం ఒప్పకొన్నట్లు

నేల విడిచిన సాము, మతి విడిచిన మాట

నేల విడచిన పాము- నీరు విడిచి ఈత

నేల విడిచిస సాము- తాళం విడిచిన పాట

నేల మెత్తనిదని మోచేత త్రవ్వినట్లు

నేలమునగకు నిచ్చెన వేసేవాడు.

## నై

నైజ గుణానికీ గుడ్డి కంటికీ మందులేదు

## నొ

నొసలు భక్తుడు నోరు తోడేలయా

నొసట వ్రాసిన వ్రాలుకన్నా కలదా వేయేండ్లు చింతించిన

నొసట వ్రాసిన వ్రాలు చెటిపే దెవరు

నొసట వ్రాసిన వ్రాత నులిమితే చెడదు

నొసటమీద వ్రాతనులిమిన బోవునా

నొసట నామాలు, నోట బండబూతులు

నొసట పళ్ళు లేవు, నోట్లో కళ్ళు లేవు

నొయ్యకుండా చేస్తే కొయ్యకుండా పండును

నొప్పు లెత్తుకున్నప్పడే మంత్రాసానికి దెప్ప సందు

నొప్పించక తానొవ్వక, తప్పించుక తిరుగువాడె ధన్యుడు

నొచ్చి నొసట పలుకదు, వచ్చినవాని విడువదు

నొచ్చినవాడా నువ్వులు చల్లుమన్నట్లు.

## నో

నోరు ఉన్న వాడిదే రాజ్యం

నోరు ఉన్న, తల గాచును

నోరు ఉంటే పోరు గెలుస్తుంది

నోరు ఉంటే, ఊరు ఉంటుంది

నోరు అంబాలపు పండు చెయ్యి బులుసు ముల్లు

నోరంతా పళ్ళు, ఊరంతా అప్పలు

నోట్లోవేలుపెట్టితే కరవనేరని నంగనాచి

నోట్లో ముద్ద, గూట్లోదీపం

నోట్లో నూవుగింజ నానదు

నోటిలోచక్కెర, కడుపులోకత్తెర

నోటివట్టం, గంజి పెడపూట

నోటి వక్రం గంజి పెడమూట

నోటిమీద కొడితే పెడతల వాసిందట

నోటితోలేదనేది చేతితో లేదంటే సరి

నోటి జిగటేకాని, చేతికి జిగట లేదు

నోటికీ చేతికీ ఎంగిలిలేదు

నోటికి చేతికి చీకటి లేదు

నోటి ఆయి రొమ్ముకు తగులుతుంది

నోచిన వారి సొమ్ములు నోమని వారికి వచ్చునా.

నోరులేని దయ్యం ఊరు ఆర్పిందట.

నోరు మూస్తే పెడతల మాట్లాడినట్లు

నోటి ముత్యాలు రాలిపోతవా

నోరుమూస్తే నొసలు మాట్లాడినట్లు

నోరుమూస్తే మూగ, నోరు తెఱిస్తే ఱాగ

నోరు మాట్లాడుతుంటే, నొసలు వెక్కిరించినట్లు

నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంది

నోరు ఉన్నవాడిదే రాజ్యం

నోరు పెట్టుకొని గెలవవే ఊర గంగానమ్మా

నోరు నవ్వడం, నొసలు వెక్కిరించడం

నోరు కల్లలపుట్ట, పేరు హరిశ్చంద్రుడు

## న్యా

న్యాయము తప్పినవానికి ఆచార్యకటాక్ష మెందుకు

న్యాయముచెప్ప నాగిరెడ్డీ అంటే నాకూ ఇద్దఱు పెళ్ళాలే అన్నాడట

న్యాయ మమ్మువాడు దోవలు చూచువాడు ఒకటి.

## ప

పండాకు రాలుతుంటే, పసరాకు నల్లబడుతుంది

పండాకు రాలుతుంటే, కొత్తాకు నన వేస్తుంటుంది

పండాకును చూచి పసరాకు నవ్వినట్లు

పంచాంగములు పోతే నక్షత్రాలు పోవునా

పండని నేల పుట్టెడు కంటే, పండేనేల పందుం చాలు

పండని నేల పందుం కంటే పండేనేల కుంచెడే చాలు

పండని కోర్కెల బొంకులు

పండు జారి పాలల్లో పడ్డట్టు

పండని ఏడు పాటు ఎక్కువ

పంటి పాచి పోయిన, యింటిహీనం పోతుంది

పంట పెంటలో ఉన్నది, పాడి పూరిలో ఉన్నది

పందికి యేలరా పన్నీరు గిండి.

పంటచేను విడివచి పరగ ఏరినయట్లు

పంటకురాని చేలు, పరిభావ మెరుంగగలేని ఆలు

పరువిచ్చి పరువుతెచ్చుకో

పంజరంలోకాకినిపెట్టగానే పంచమస్వర మాలపిస్తుందా

పంజరం అందంగా వుంటే, పక్షికి సంతోషమా

పంజకు ధైర్యము, కల్లుముంతకు ఎంగిలిలేవు

పంచ కేలరా పత్తి ధర

పంచినవాళ్ళకు పళ్ళు నోరు

పక్షిమీదగురిపెట్టి మృగమును వేసినట్టు

పంచాగ్ని మధ్య మందున్నట్లు

పంచాంగం పోగానే నక్షత్రాలు ఊడిపోతాయా

పంచశుభం పంచాశుభం

పంచమినాడు పల్లకి ఎక్కనూలేదు, అష్టమినాడుజోలి పట్టనూ లేదు

పంచపాండవు లంటే నాకు తెలియదా, మంచపుకోళ్లవలె ముగ్గురు అని రెండు వ్రేళ్ళు చూపించాడట.

పంతులు గింతులు పావుశేరు మెంతులు, ఎగరేసి కొడితే ఏడు గంతులు

పంతులకు కట్నాలు, మాకు పట్నాలు

పంచాగ్ని మధ్యమందు వున్నట్లు

పండ్లూడిన కుక్కను పసరమైన కరచును.

పండ్లూడిన కుక్క పసరాన్ని కరువదా

పండ్లూడగొట్టుకోను ఏరాయైతే నేమి

పక్క పుండు పెంచుతావేమి

పండ్లు చెట్లకు భారమా

పండ్లు ఉన్నవానికి పప్పులు లేవు, పప్పులున్న వానికి పండ్లులేవు

పండ్ల చెట్టు కింద ముండ్ల కంప ఉన్నట్టు

పండేపంట పైరులోనే తెలుస్తుంది

పక్కలో కత్తి

పండుపడిన చెట్టు పట్టంగ నేర్చునా

పండు పడకకు చెప్పకుండా పోయినాడు

పండు జారి పాలలో పడ్డట్టు

పగలు చస్తే వాతికి లేదు, రాత్రి చస్తే దీపము లేదు

పండుగ పైన దండుగ

పండుగనాడు గూడ పాత పెళ్ళామేనా

పండుగనాడు కూడా పాత మొగుడేనా అన్నదట.

పండుగ తొలినాడు గుడ్డల కఱవు, పండుగనాడు కూటికఱవు, పండుగ మరునాడు మజ్జిక కఱువు

పండుగ కాయుండగా, కసుగాయ తెంచినట్లు

పగలెల్లా బారెడు నేశినాను, దివ్వెతేవె దిగనేస్తాను

పండియు పొల్లు బోయిన పంట

పండినా, ఎండినా పని తప్పదు

పండిన దినమే పండుగ

పండితమ్మన్యునకు పాదుకాభిషేకం

పగవానింట పది బిచ్చాలు పోయినా పోయినవేను

పండిత పుత్రుడు శుంఠ

పండించేవాడు వస్తుంటే, పరమాత్మకూ పస్తే.

పకపక నవ్వేవాడు, గబగబ అరచేవాడు కపట మెఱుగరు.

పందుము తిన్నా పరగడుపే, ఏదుంతిన్నా ఏకాదశే

పచ్చిగడ్డి వేస్తే భగ్గుమని మండుతున్నది

పందులు తినేవాని పక్కనే ఏనుగులు గుటకేసేవాడుంటాడు.

పందిళ్ళు పైన పరువు లెత్తనా

పందిలాగ కని, పరగళ్లమ్మ పాలు చేసినట్లు

పందిరే పర్వతము, ఇల్లే ఇంద్రలోకము

పచ్చి వెలగకాయ గొంతున పడ్డట్టు

పందిరి పడి చచ్చినవారు, ఇల్లుపడి బతికినవారు లేరు

పందిరి ఇల్లుకాదు, పరదేశి మొగుడు కాదు.

పందిమాదిరి కుక్కను మేపి దొంగలొస్తే ఆలుమగలే అరచినారట.

పట్టపగలుచుక్కలు పొడిపిస్తాడు

పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా

పందిపై ఎక్కి పీతికి రోస్తే ఎట్లా

పంది పాత అప్పులు తీరుస్తుంది, కోడి కొత్త అప్పలు తీరుస్తుంది.

పట్టింది చింత కొమ్మ గాని ములగకొమ్మ కాదు

పంది పందిగూడి పడుగదా రొంపిలో

పందిని పొడిచనవాడే బంటు

పందిగా పదేండ్లు బ్రతికేకన్నా నందిగా నాలుగేండ్లు బతికితే చాలు

పందికొక్కుమీద బండికల్లు

పందికొక్కును పాతరలో పెడితే ఊరుకుంటుందా

పంది కేలరా పన్నీరు బుడ్డి

పంది కేమి తెలుసురా పన్నీరు వాసన

పటమట కొరడు వేస్తే, పాడుగుంటన్నీ నిండును

పందికి పొరులేదు, తవిదకు తప్పలేదు

పంది ఎంత బలిసినా నంది కాదు

పంతులుపెండ్లాము మెంతులు లేక గంతులు వేసిందట.

పగలు నిద్ర పనిచేటు, మాపు జాగరణ పై చేటు

పగలు దాని గుణం చూచి, రాత్రి దాని వెంట వెళ్ళాలి

పడుచుల కాపురం చితుకుల మంట

పగలు చూస్తే రాత్రి కలలో వస్తుంది అన్నట్లు

పగలు చెయ్యూపితే రానిది రాత్రి కన్ను గీటితే వస్తుందా.

పగలు చస్తే వాతికి లేదు వాత్రి చస్తే దీపానికి లేదు

పప్పన్నమంటే పది ఆమడ అయినా పరుగెత్త వలెను

పగలు కొంగులాగితే చీ అంటే రాత్రి చీకటిలో కన్ను గీటాడట.

పగలు ఎండు, రేయి చీకటి ఎప్పడు దున్నుతావే దున్నపోతా.

పగబట్టిన త్రాచు కాటువేయక మానుతుందా

పప్పతో పది కబళాలు తింటే, పులుసు యెందుకు బుగ్గిలోకా

పగతో పొరుగిల్లు కాల్చవచ్చునుగాని, తన యిల్లు కాపాడ తరముగాదు

పగడములేని ఇల్లు, జగడము లేని ఇల్లు ఉండవు

పగటి మాషాజికి అనుమతి ఎవరిచ్చారు అంటే నా ఆముదపు చేనుఇచ్చిందన్నాడట.

పప్పలేని పెండ్లి పప్పలేని కూరా వున్నదా

పగ గలిగి బ్రతకడం, పామున్న ఇంట్లో బ్రతకడం ఒకటే

పక్కలో బల్లెము

పక్కవాటుగా నడచే ఎండ్రకాయను చక్కగా నడిచేటట్లు ఎవరుచేయగలరు

పక్క ఇంటిపోరు పండుగంత వేడుక

పయికము లేనివాడు పరస్త్రీ వర్జితుడు

పకీర్లను కొట్టి, పఠానులకు పెట్టినట్లు.

పచ్చికాయ తుంచినా పండవుతుందా

పచ్చికంకులోయీ దాసరీ అంటే, రాలినవరకే రామార్పణం అన్నాడట.

పచ్చికంకులే దాసరీ అంటే, రాలినవాడికే గోవిందా అన్నాట్ట

పయిపడ్డ మాట, మడిపడ్డ నీళ్ళూ పోతవా

పచ్చని వరహాకంటే పుచ్చిన గింజ మేలు

పచ్చని పైకము గుట్టం చచ్చినదాకానే

పచ్చని పందిట్లో పట్టుకున్న పిశాచి ఎక్కడికీ పోదు

పచ్చడ మున్నంత కాళ్ళు చాచు

పరద్రవ్యాణి బెల్లవత్

పచ్చగా ఉన్న దగ్గఱ మేసి, వెచ్చగా ఉన్న దగ్గఱ పండు

పచ్చగా ఉన్నవాళ్ళకు ఎదుటువాళ్ళ వెచ్చన తెలియదు

పచ్చగా ఉంటే పారాడేది, వెచ్చగా ఉంటే వెళ్ళిపోయేది.

పలకనివాళ్ళతో పదివూళ్ళ వాండ్లూ గెలవ లేరు

పగవారిని చెరబట్టక ముద్దాడ వత్తురా

పగవానియింట పదిబిచ్చాలు పోయినా పోయినవేను

పగవాణ్ణి పంచాంగ మడిగితే, మధ్యాహ్నానికి మరణమన్నాడట.

పసుపు కొమ్ము యివ్వని కోమటి పసారమంతా కొల్ల యిచ్చినాడు

పగలెల్లా బారెడు నేసినాను, దివ్వెతేవే దిగనేస్తాను అన్నదట.

పగలు చత్వారి, రాత్రి రేజీకటి.

పగలే బట్టలు కన్పించకున్న, మారుగొట్టెలు కన్పిస్తాయా.

పగలు ఉపస్థ వెడల్పు, రాత్రి నీళ్ళు వెడల్పు

పగలు పాతర లుండవు

పగలు పప్పేసిన వయ్యేందుకు పగులు పెండ్లామా? నిత్య బూరెలుచేస్తే నిన్నెందుకు కొడుదు పెండ్లామా

పదమొక బానిస రాగమొక రంభ

పగలు పక్క చూచి మాట్లాడు, రాత్రి అదీ మాట్లాడవద్దు.

పట్టిసం తీర్థానికి పత్తిగింజలంత- మామిడిపిందెలు

పట్టి విడుచుటకంటే, ప్రాణం విడుచుట మేలు

పట్టి విడిచిన ముండ, మబ్బు విడిచిన ఎండ

పండిత పుత్రుడు పరమశుంఠ

పట్టివిడిచిన ముండకు పటాటోపం జాస్తి.

పట్టిపట్టి పంగనామం పెడితే, గోడచాటుకెళ్ళి గోకేసుకున్నాడట.

పట్టినవాడు మట్టగుడిసె అంటే, ఒడ్డున ఉన్నవాడు జెల్లపిల్ల అన్నట్లు

పట్టినవాడు పరిగపిల్ల అంటే, పట్టనివాడు మట్టపిల్ల అన్నాడట.

పట్టినవాడు పక్కి అంటే, గట్టునున్నవాడు జెల్ల అన్నట్లు

పట్టినవాడు తాబేలు అంటే, గట్టున ఉన్నవాడు కుందేలు అన్నట్లు

పట్టినదెల్లా బంగారం ముట్టినదెల్లా ముత్యం

పండిన దినమే పండుగ

పట్టపురాజు చేపట్టగానే గుడిసేటి ముండకు గుణము రాదు

పట్టపగలు కన్నం వేస్తా వేమిరా అంటే, నా కడుకు కక్కుర్తి నీకేమి తెలుసును అన్నాడట.

పట్టణానికి పోయిన గాడిద, పల్లెకుపోయిన గాడిదను కఱచిందట.

పచ్చి వెలగకాయ గొంతులో పడ్డట్లు

పండుగనాడు కూడా పాత చీరేనా/ మొగుడేనా

పచ్చిపేడను తంతే, పదహారు వక్కలయ్యే ప్రాయం

పచ్చికుండలో నీళ్ళుపోయి, నీ పాతివ్రత్యం తెలుస్తుంది అన్నట్లు.

పటమట కొట్టువేస్తే పాడిఆవు అంకెవేస్తుంది

పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనపడుతుంది

పటమట కొట్టుఒడ్డితే పందిళ్ళమీద రాజనాలు పండుతాయి

పటమట కొఱడువేస్తే, పాడుగుంటలన్నీ నిండును, తూర్పున వేస్తే తుంగగడ్డ కూడా తడవదు.

పటమట క్రుంకిన ప్రొద్దు తూర్పున లేవదా

పడబోయి పూపాన్పుపై బడినట్లు

పట్టు పట్టరాదు పట్టి విడువరాదు

పడతుక, వంకాయ సమూల మధురములు

పడతులకు బుద్ధి, పెడతల నుండు.

పడుచువాని పెండ్లాము ప్రణయిని, నడిప్రాయం వాని భార్య సహధర్మచారిణి, ముసలి వాని ఇల్లాలు దాసి.

పట్టుకురా నా మహిమ చూపిస్తాను అన్నాడట.

పఠానులకు నేను బాకీ, ఫక్కీరులునాకు బాకి

పట్నంపోయి పుట్నంగింజ తెచ్చాడన్నట్లు

పట్నం దగ్గరకు వచ్చి, పల్లెలో రత్నపరీక్ష చేయించినట్లు

పట్టెడు బొట్టుంటే పదిలక్షలు

పటుపుట్టము తొత్తుకు కట్టబెట్టిన పేడమరకలతో పాడు చేయు

పట్టు పట్టు మనేవాళ్ళుగాని, పట్టేవాళ్ళు ఒక్కరూ లేరు

పట్టు పట్టరాదు, పట్టి విడువరాదు

పడ్డవారెప్పడూ చెడ్డవారు కారు.

పట్టుచీర ఎరవిచ్చి, పీటపట్టుక వెంట తిరిగినట్లు

పట్టుగుడ్డకు భ్రష్ఠముండకు అంటులేదు

పట్టుకొమ్మను నరుకుకొన్నట్లు

పట్టుకత్తిరించినట్లు మాట్లాడినా మనసేమో పలుగురాయి.

పడ్డవారు చెడ్డవారుకాదు

పడ్డకు పడుచుకు పలుపు కడితే వెంట పడుతారు

పడుచుసేద్యం పాకానికిరాదు

పతికి మించిన దైవం లేదు

పడుచుల కాపురం- చిదుగుల మంట

పడుచు పొందుఫలం లేదు

పడుచుతో సయ్యాట, పాముతో చెలగాట

పడుచు పశువులు ఉంటేనే సేద్యం

పడుచుగుంట కడుపుమంట

పడుచుకొన్న ఇల్లు తుడుచుక పోతుంది

పడుగూ పేకా గుడ్డకూ, మంచి చెడ్డా మనిషికి

పడుకోవడం పాతగోడలలో, కలవరింతలు మిద్దెటిండ్లలో

పడిశము పదిరోగాల పెట్టు

పడిలేస్తే పాతరలోతుతెలుస్తుంది.

పడిన గోడలు పడ్డట్లుండవు, చెడిన కాపురం చెడి నట్లుండదు.

పడవ ఒడ్డు చేరితే పడవవానిమీద ఒక సొడ్డు

పడమటి వీధి అమ్మసరిగ పెట్టుకొంటే, ఉత్తరవీధి అమ్మ ఉరిపెట్టుకుందట.

పటమట మెరిస్తే, పంది అయినా నీళ్ళకు దిగదు.

పటమట పావురాపిట్టంత మబ్బు నడిస్తే, పాతాళం దాకా వాన.

పదిమంది నడిచింది బాట, పదిమంది పలికింది మాట.

పదిమందితో చావు పెళ్లితో సమానం.

పదిమంది చేరిన పని పాడు.

పదిమంది కలవానిదే పాటు

పదిమందికలవాడు పంద అయినా సేద్యం చేస్తాడు.

పది భక్ష్యాలుతినే లక్ష్మయ్యకు ఒక భక్ష్యము లక్ష్యమా

పది పణాల కన్న పది ఎకరాలు మేలు

పది ఆమడల వర్షంతో పరగడ గుట్టం పరుగెత్తలేదు

పదలం నూలుపాగాలేనిది పంతులుకాడు.

పద మొకబానిస, రాగ మొక రంభ.

పదము తప్పినా ప్రాస తప్పరాదు

పదనుపోయిన కత్తి, అదును పోయిన సేద్యం

పదను తప్పినా, అదను తప్పినా పన్నుదండుగే

పథ్యం చెడరాదు, సత్యం తప్పరాదు

పత్రిలేనిపూజ, పత్రంలేని అప్పు

పత్రి దేవునిమీద, భక్తి చెప్పుల మీద

పత్తిగింజలు తింటావా, బసవన్నా అంటే ఆహా అన్నాడట,

పత్తి గింజల గంత కట్టనా బసవన్నా అంటే ఊహూ అన్నాడట.

పత్తికి పదిచాళ్ళు, జొన్నకు ఏడు.

పత్తికి పదిచాళ్ళు ఆముదాలకు ఆరుచాళ్ళు

పతిభక్తి చూపిస్తానుమగడా  చెప్పులుతే, నిప్పలు తొక్కుతాను

పతికి మోహము లేని జవ్వనము, పరిమళించని సుమము.

పణ్యారం పట్టు దాసప్పా అంటే ఏ పని సజ్జలు అన్నాడట.

పని చేయనివాడు ఇంటికి దొంగ, పన్నివ్వనివాడు దివాణానికి దొంగ.

పని గలవారింట్లో పైసల ఏట్లాట, పనిలేనివారింట్లో పాపోసుల  ఏట్లాట.

పని గలవాడుపందిరివేస్తే, కుక్కతోక పగిలి కూలిపోయిందట.

పనికి బడుగు, తిండికి పిడుగు

పనికిమాలు తొత్తు బత్తెంబు చేటయా

పనికి పీనుగు, తిండికి ఏనుగు

పనికి వరాకు తిండికి హుషారు

పని అంటే నా ఒళ్ళు భారకిస్తుంది. బువ్వ అంటే నా ఒళ్ళు పొంగివస్తుంది.

పనాపాటా పెండ్లామా అంటే పండుకొందాం రమ్మన్నదట.

పనాపాటా పండుకో మొగుడా అన్నదట.

పనస పండ్లలో మామిడిపండ్ల రస ముండునా

పసనపండుతెచ్చి పళ్ళెంలో పెడితే, తినలేని బ్రాహ్మణుడు దిక్కుదిక్కులు చూశాడట.

పనసకాయ దొరికినప్పడే తద్దినం పెట్టమన్నట్లు

పద్మినీరతివేడ్క పాంచాలుడుగాక షండుడు తెలియగలడా

పద్మాసనం వేసి కూర్చుండగానే పరమాన్నం వడ్డిస్తారా

పద్మరాగాల గనిలో గాజుపెంకులుంటాయా

పదును తప్పినా అదను తప్పినా పన్నుదండుగ

పదుగురాడుమాట పాడియై ధర చెల్లు, ఒక్కడాడుమాట ఎక్కదెందు

పది వేస్తే పచ్చిపులుసు. లేకపోతే పాడుపులుసు

పదిరాళ్ళు వేస్తే ఒకరాయైనా తగులదా

బదియవనాటి ముత్తైదు వలె

పదిమందిలో పడ్డపాము చావకపోతుందా.

పన్నెండు ఆమడల మధ్య బ్రాహ్మణుడు లేకపోతే యజ్ఞం చేయిస్తానన్నాడట.

పన్నులు లేక బెన్నులు పెట్టినారు, పన్నులుంటే పందుంతిననా అన్నట్లు.

పన్నీరు పువ్వును ఏపేర బిలిచినా సువాసనలనే వెదజల్లుచుండును

పనివాడు పందిరివేస్తే, పిచ్చుకలు వచ్చి పడతోసిన వట

పనిలేని మాచకమ్మ పిల్లిపాలు పితికిందట.

పనిలేని మంగలి పిల్లితల గొరిగినాడట.

పనిలేని పాపరాజు ఏం చేస్తున్నాడంటే, కుందేటికొమ్ముకు రేకలు తీస్తున్నాడు అన్నట్లు.

పనీలేదు, పాటాలేదు పట్టత్త, నీ కాళ్ళకైనా మొక్కుతాను అన్నట్లు

పనీలేదు పాటాలేదు ఇట్లన్నా మళ్ళు నీ వెంట్రుకలు సరిదీస్తానన్నట్లు

పనిలేకుంటే పంటోళ్ళయింటికిపోతే, పందిటిగుంజలుగూడ పని చెప్పతవి.

పనిలేకుంటే పంటకాపింటికి పో, పందిటి గుంజకు గూడ పని చెప్పతారు.

పనిలేక, పటేలు ఇంటికిపోతే, పాతగోడకు పూత పెట్టమన్నాడట.

పని ముద్దా, పాటు ముద్దా

పని పాతరబెట్టి, గంపజాతరకు పోయినట్లు

పనితక్కువ, ప్రాకులాట ఎక్కువ

పనిచేయనివానికి ప్రగల్భాలెక్కువ.

పరచుగుల్లపు తోకబట్టి యీడ్వగ వచ్చుగాని తప్పించుకోరాదుదాని తన్ను

పరకాంత లెందరైనను కులకాంతకు సాటిరారు.

పయోముఖ విషకుంభము

పయిసా యిచ్చి, పాపం కొనుక్కొన్నట్లు

పయిబడ్డమాట, మడిబడ్డనీళ్ళు పోవు

పప్పే పస బాపలకును, ఉప్పే వసరుచులకెల్ల ఉవిదలకెల్లన్ కొప్పేపస

పప్పవంటకత్తెను బండిమీద తెస్తే, ఎసురుకు ఎన్ని ముంతలు పెట్టేది అన్నదట.

పప్పులో ఉప్ప వేసేటప్పుడు చెప్పేయ మంటే, చెప్పవేసి తీసి అత్తకు అంచుకు పెట్టిందట

పప్పులేని పెండ్లి, ఉప్పలేని కూర

పప్పులేని పులగం, ఉప్పలేని దప్పళం

పప్పులుపెట్టి పోరు మాన్పినట్లు

పప్పులబానలమీద బడబాగ్నులారా, పిండివంట మీది పిడుగు లార, ఏలబుట్టిరి వెలనాటి స్వాములార.

పప్పపైత్యం, చారుశైత్యం

పప్ప దప్పళానికి నీవు, పాపోసు దెబ్బలకు నేనా

పప్పతో పదికబళాలు తింటే, పులుసెందుకు బుగ్గిలోకా

పప్పచారు అడుగడుగుది-పరమాన్నం పైపైది రుచి

పప్పకూటికి ముందు, వెట్టిమూటకు వెనుక వెళ్ళమన్నారు.

పప్పుకూటికి పది ఆమడలైనా వెళ్ళమన్నారు.

పన్నెండూండ్ల పారుపత్తెంగాడికి పనితీరికే ఉండదు.

పరులసొమ్ము పాపిష్టి సొమ్ము

పరుగెత్తేవాణ్ణి చూస్తే తరిమేవాడికి లోకువ

పరుగెత్తే ఎద్దునే తరిమేది

పరుగెత్తే పాముకు పాదములు కల్పించుట, అల్లనేరేడు పండ్లనుతెల్లచేయుట వంటిది.

పరుగెత్తు పందకు కాంతలతోడి చింతయా.

పరుగెత్తి పసులుకాస్తే, పొద్దు కూకుతుందా

పరుగెత్తి పాలు తాగేకన్నా నిలబడి నీళ్ళు తాగేది మేలు

పరిహాసం పైన వేసుకొని, జాణతనం చేతపట్టుకొని జాతరకు పోయినాడట.

పరిచయానికీ, ప్రథమ చుంబనానికి మధ్య నున్న కాలాన్ని ఆదర్శ ప్రేమ అంటారు.

పరిగేరిన గింజలు కరువు కడ్డం రావు

పరిగనేరిన పాతట్లోకి అగునా

పరుగేరుకొనేదానికి ఓదె దొరికినట్లు

పరాయిపిల్ల గాజులు పెడితే పైకానికి చేటు

పరమానందయ్యగారి శిష్యుడు

పరసతి గమనంబు ప్రత్యక్ష నరకంబు

పరమవంధ్యకు పాలు పెరుగు పోయగానే చంటిపాలు కలుగనేర్చునా

పరనింద గృహక్షయం యతినింద కులక్షయం.

పలువురు నడిచిన తెరువున పులుమొలువదు, మొలచెనేని పొదలదు

పలువురు నడిచిన తెరువే పదిలమైనది

పలువతో సరసము ప్రాణహాని.

పలుపు దీసుకొని కొట్టరా మొగుడా, పదాలు పాడుతా నన్నదట.

పలుచని పైరు పాతరలు నింపు

పలుచని గొడ్డు పాలెక్కువ, పిండని ఆవుకు పొదుగెక్కువ

పలుచన పాతళ్ళు కోరు, ఒత్తు వాములు గోరు

పలుచన పంట వేడుక, ఒత్తు చూపుల వేడుక

పలుగులు కాల్చి పక్కలోవేసినట్లు

పలుగాకులకు మేలులేదు, పంజగొడ్డుకు పాలులేవు

పలుగాకులకు తల్లి పార్లపల్లి

పలుకులు బంగారము,గుణము పాలకన్నా పలుచదనము

పలుకులేమో పంచదార, నిలువెల్లా బొంకుల పుట్ట

పలుకు తేనెపట్టు, పిడకలి కోతిపట్టు

పలుకని వాళ్ళతో పదిఊళ్ళ వాళ్ళయినా గెలువలేరు

పలకమ్మ పున్నానికి పడుగులు పడతాయి

పలకమ్మ పున్నానికి పడమటి కొమ్మ పూస్తుంది

పరువులేని నడపీనుగకు ఊరేమి, పాడేమి

పరువుదప్పిన బ్రతుకు రోత, సతికి చాలని పురుషుని బ్రతుకు రోత

పరువుకీ, కరువుకీ డబ్బు

పరువిచ్చి, పరువు తెచ్చుకో

పరుల సొమ్ము పేలపిండి, తన సొమ్ము దేవుడిసొమ్ము.

పసిరికలవాని కండ్లకు లోకమంతా పచ్చనే

పసిపిల్లలకూ పాలకుండకూ దృష్టి తగలకుండా చూడాలి.

పసరం లేత, పైరు ముదురు

పసిమిరోగపు తొత్తుకు మిసిమి మెండు

పసిపిల్లలు, త్రాగుబోతులు నిజం చెబుతారు

పసరం పంజైతే పసులకాపరి తప్పు

పసరం ఒంటిపూట పడ్డా, బ్రాహ్మణుడు ఒంటిపూట పడ్డా మానెడు

పస చెడి అత్తింటి పడియుండుట రోత

పశువు వచ్చిన వేళ, పడుచు వచ్చినవేళ

పశువులు శిశువులు, గానరసం బెరిగినట్లు

పశువులు జస్తే, బోరగలు వాలినట్లు

పశువులు కాచేవాడు పనిబాట కక్కఱకు రాడు.

పశువుల రొచ్చుగుంత, పంటకాపు గుచ్చు పాతర.

పశువుల పాలు మేపును బట్టి

పల్లెదాని దగ్గర పాలుసుకంపు అన్నట్లు

పల్లె తిరిగినా ఏడేచీరలు, పట్నం తిరిగినా ఏడేచీరలు

పల్లెటూరికి పదిదారులు

పల్లికమ్మ గడిస్తే, తల్లితోకలుస్తాను

పల్లానపోయినా ఏనుగే, మిట్టన పోయినా ఏనుగే

పల్లమునకు ఏడు దులుక్కు, మెఱకకు నాలుగు దుక్కులు

పల్లము దున్నినవాడు, పల్లకి ఎక్కుతాడు

పల్లంవైపుకే నీళ్ళు పారేది

పల్నాటిలో పోకకు పుట్టెడు దొరికితే, ఆ పోక దొరకక పొర్లి పొర్లి ఏడ్చిందట.

పక్షిమీద గురిపెట్టి పందిని ఏసినట్లు

పసు పేమే అంటే పెండ్లి, ముసేగేమే అంటే ముండ అన్నట్లు

పసుపూ బొట్టూ పెట్టి పెళ్ళికి పిలిస్తే వెళ్ళక, పెంకు పట్టుకొని పులుసుకు వెళ్ళిందట.

పసుపు కుంకుమ కోసం పదామడైనా పరుగెత్తా

పసుపు ఇదిగో, అంటే ముసుగు ఇదిగో అన్నట్లు.

## పా

పాచిపండ్ల దాసరికి కూటిమీదనే ఆలాపన

పాచికూట్లో కలిపోస్తే పదునుకు వచ్చునా

పాగా, పంచకట్టు చూచి, భద్రిరాజు వనుకున్నానే, వీర్రాజువటోయి పేర్రాజా.

పాకీదానితో సరసం కంటే, అత్తరుసాహెబుతో కలహం మేలు

పాచి పండ్లవాడు తెచ్చి పెడితే బంగారు పండ్ల వాడు తినేశాడట.

పాకాల చెరువను జూచి, ఆ నీళ్ళన్నీ తానే దున్నాలని దున్నబోతు గుండె పగిలి చచ్చిందట.

పాకాల పాటివారి రణకొమ్మువలె

పాకనాటి పతివ్రత లాగ

పాచిమొహంతో తింటే పర్వత మెక్కినంత ఫలితం

పాండిత్యానికి తనకంతా తెలుసునన్న అహంకారమున్నది. వివేకానికి తనకేమీ తెలియదన్న వినమ్రత ఉన్నది.

పాడిదాచవలె, పంట పొగడవలె

పాడితో పంట ఓపదు

పాదుషా కూతురైనా పెండ్లి కొడుక్కే పెండ్లామే.

పాడి గుట్టు- పంట రట్టు

పాడికుండ పగులగొట్టు కొనినట్లు

పాడికీ పసిబిడ్డలకూ దిష్టి లేదు

పాడికి పంట తమ్ముడు

పాడి ఆవును దానంచేసి, పాలు తాను పితుకుకొన్నట్లు

పాడిందే పాడరా, పాచిపండ్ల దాసరీ.

పాడగా పాడగా పాట, మూల్గగా మూల్గగా రోగం

పాట్లెల్లా పట్టెడు కూటికే.

పాటుచేతకాని వాడు మాటలకు మొనగాడు.

పాటుకు కోడెదూడ, కూటికి పాడిదూడ.

పాటు కలిగితే కూటికి కొదువా

పాటిమీద వ్యవసాయం కూటికైనా రాదు

పాటిమీద దేవరకు కూటిమీదనే ఆలాపన

పాటిమీద గంగానమ్మకు కూటిమీదే లోకం

పాచ్ఛాసాహెబు కూతురైనా, పెండ్లికొడుక్కి పెండ్లామే

పాచిముఖాన ఎప్పడైతేనేం భూపాళాలు చదవడానికి

పాచిముండ పర్వతం బోతే ఎక్కనూ దిగనూ దప్పఏమీ మిగలలేదట.

పాచిపెత్తనం పల్లెలో పది గడియలు

పాచిపండ్లవాడు పేర్చిపెడితే, బంగారుపండ్ల వాడు బరుక్కతిన్నాడట.

పాతముండ కలవరిస్తే కొత్త ముండకు దయ్యం పట్టినట్లు

పాతబావినీరు, మేకలపాడి రోత, మేకలపాడియును రోత

పాతపని పట్టకురా, పల్లెకు దొంగవు కాకురా

పాతది పనికిరాదు, కొత్తదికొరగాదు

పాతతంగేడు పూవు పండుగనాటికైనా పనికివస్తుంది.

పాతచేటకు పూత అందం

పాసిపండ్లమ్మ సంపాదిస్తే బంగారు పండ్లమ్మ ఖర్చుపెట్టినట్లు

పాత చుట్టం- పాత చింతకాయ పచ్చడి

పాతగోడకు పూత చక్కన, పాతముండకు కోక చక్కన

పాతగుడ్డ కుట్టు నూలు చేటు

పాత ఒక రోత కొత్త ఒక వింత

పావలాకు పడుకుంటే పందుం బియ్యం గేదెతిని పోయిందట.

పాణి యాహార కబళంబు పారవైచి, కర్పూరము నాకు పినవెర్రికూన

పాడుబడిన ఇంట్లో పంజులు ఎత్తినట్లు

పాడుబడిన ఊరికి నక్క తలారి

పాలుపోసి పామును పెంచవచ్చును కాని పడతిని నమ్మరాదు

పాడు గోడకైనా పూత చక్కన, కోతి ముండకైనా రాత చక్కన

పాడు ఊరికి మంచపుకోడే పోతురాజు

పాడు ఊరిలో పొగడేవారు లేరు, నాకు నేనే పొగుడుకుంటానని అనుకున్నట్లు.

పాడిలేని గొడ్డు, బిడ్డలేని ఆలు

పాడిలేని ఇల్లు, పేడలేని చేను

పాలముంచినా నీటముంచినా మీదే భారం

పాడిలేని ఇల్లు, పాడుబడ్డ నీరు

పాడి పసరము, పసిబిడ్డ ఒకటి.

పాపటకాయ కొఱక నెంత, యాకపెట్ట నెంత

పారవేసుకొన్న చోటనే వెతుక్కోవలసినది

పాపటం పది సేద్యాల పట్టు

పాన్పు సెబ్బరైతే, పసరానికీ సెబ్బరే

పాన్పుచూచి పసరాన్ని కట్టు

పానెం పాడైపోయినా, ప్రాణం కుదుట పడదు.

పానకంలో పుడక, పంచదారలో కట్టె

పానకంలో పుడక వలె

పాదపానికి పండ్లు బరువా

పాత్రమెరిగి దానము క్షేత్రమెరిగి విత్తనము

పాత్ర మెఱిగి దానము, గోత్రమెఱిగి బిడ్డను ఇవ్వవలె.

పాతూరు బుల్లివెంకమ్మ, మొగుడు అన్నట్లు

పాతి వట్టం, పరక లాభం

పాతరలో పడ్డ కుక్క తియ్యబోతే కరవవచ్చినట్లు

పాతిక గల అమ్మకు పాతిపెట్ట లేవదీయ

పాతిక కోతి ముప్పాతిక బెల్లం తిన్నదట

పాత రోత కొత్త వింత

పాత దొంగ దొరకకుపోడు

పాతరలో వడ్డ కుక్క తీయబోతేకరవ వచ్చినట్లు

పాతముండ లందరూ పోగై, కొత్తముండ తాడు తెంపినట్లు.

పాము చుట్టము పడగ

పాత అప్పులోడిముందు బట్టెదూడముందు ఉండకూడదు.

పాముకు విషం పండ్లలో జ్ఞాతికి విషం కండ్లలో

పాముకు బదనిక చూపినట్లు

పాముకాళ్ళు పాముకే ఎఱుక

పాముకాటు చీరతో తుడిచిన పోవునా

పాడి, పసరం, పసిబిడ్డ ఒకటి

పాము కరచును, అరవ చెరచును.

పాముకన్నా లేదు పాపిష్టి దగుజీవి

పామరజనానికి ఎన్నో తలలున్నవిగాని, ఒకమెదైనా లేదు.

పామనగా వేరే పర దేశమున లేదు

పాట్లనీ పట్టెడు కూటికే

పాపిసొమ్ము పరులపాలు, ద్రోహిసొమ్ము దొరలపాలు

పాపి సముద్రానికి పోతే, అరికాలు తేమ కాలేదట.

పాపి పర్వతం బోతె, దీపాలన్నీ పెద్దవైనవట.

పాపి చిరాయువు, సుకృతికి గతాయువు

పాపజాతి నరుడు పరసతి గోరు

పాలకు వచ్చి ముంత దాచినట్టు

పాపాలకు భైరవుడు పాపన్న

పాపలేని ఇంట్లో, తాత తడి వేళ్ళాడినట్లు

పాపమని పాలుపోస్తే, వద్దని వలకబోసినాడట

పాపమని పాలుపోస్తే, పలుచనని పారబోసినాడట.

పాపమని పాలుపోస్తే ఉడుకని ఉఱుకులాడినాడట.

పామును చావనివ్వడు, బడితే విరగనివ్వడు

పాపమని పాతచీర ఇస్తే, గోడచాటుకు పోయి మూరవేసిందట.

పాపమని పట్టెడంబలి పోస్తే ఉప్పలేదని అలిగి పోయినాడట.

పాపమని పక్కటెముక ఇస్తే, పీక్కోలేక ఫిర్యాదు చేసినట్లు

పానకములో పుడక

పాపభీతికంటే ప్రజాభీతికే వెరుస్తారు

పాపదోషానికి పోతే, పట్టి చూచినట్లు

పాపటలో వెంట్రుక నెరిస్తే పత్తిత్తు.

పాడు ఊరికి నక్క తలారి

పాలపొంగు- పడుచుపొంగు

పాలను చూడనా భాండాన్ని చూడనా

పాలతో గూడ విషము పెట్టినట్లు

పాలకడలి లంకలో బుట్టినా కొంగకు తిండి నత్తగుల్లలే

పాలకు కాపలా, పిల్లికి తోడు

పాటు పడితే భాగ్యము కలుగును

పాలకోసం పొదుగుకోసినట్లు

పాలకంకు లోయి దాసరీ అంటే రాలినమటుకే గోవింద అన్నాడు.

పారేబండ్లకు కాళ్ళు చాచిన నిలుచునా

పారేనీటికి పాటినలేదు.

పాటు కలిగితే కూటికి కొదువా

పారుబోతు గొడ్డుకు వగ్గం చాటైతే చాలు

పారినవాని పౌరుషం ఎన్నాలనా

పారిజాతముతో ప్రబ్బిళ్ళు సరితూగునా

పారవేసిన పుల్లాకు బండి కల్లైనట్లు

పాయసంలో నెయ్యి ఒలికినట్లు

పాటిమీద గంగానమ్మకు కూటిమీదనేలోకము

పామూ చావకుండా, బడితె విరగకుండా

పాము వరటకపోతే, దాని విషం వరటకపోతుందా

పాము వంటిదానికే విరుగుడుంటే, పంతుల కుండదా

పాములు లేనివాడు, వానపామును పట్టుకొన్నట్లు

పాములతో మెలగవచ్చునుగాని, సాములతో మెలగడం కష్టం

పాము ముదిరి కడకు గామైనట్లు

పాగావంటి బంధువుడూ లేడు, అంగరకావంటి హరాంఖోరూ లేడు

పాము పడగకింద కప్ప ఉన్నట్లు

పాము పగ, తోక చుట్టము

పాముతో చెలిమి కత్తితో సాము వంటిది

పాముచెలిమి, రాజు చెలిమి ఒకటే.

పాకాలపాటి వారి రణకొమ్ము

పాలేరువానికి పశువుపోయినా, మారుతల్లికి బిడ్డపోయినా దిగులులేదు

పాలేరు దున్నినవాడు అప్పులపాలు

పాలుమాలితివో, ఆర్చుకొంటివో

పాలు బోసి పెంచినా వేపకు చేదుపోదు

పాలుబోసి పెంచినా ముష్టి చెట్టుకు విషము పోదు

పాలు బోసి పెంచినా పాముకు విషం పోదు

పాలు బోసి పెంచినా పాము కఱవక మానదు

పాలు పొంగడమంతా పొయ్యి పాలుకే.

పాలు పిండని బఱ్ఱెపలు మేతలకు పెద్ద

పాలు పిండని గొడ్డు బఱ్ఱెల కదుపులు మెండు

పాలు పిండగలముగాని, తిరిగి చంటిలోకి ఎక్కించగలమా

పాలు చిక్కనైతే వెన్న వెక్కసము

పాలు కుడిచి ఱొమ్ము గ్రుద్దినట్లు

పాలేచూడనా భాండాన్ని చూడనా

పాలు ఒల్లని పిల్లి ఉన్నదా

పాలు ఇచ్చే బఱ్ఱెను అమ్మి, పైన ఎక్కే దున్నను తెచ్చుకొన్నట్లు

పాలివారిని చెఱచితివో, పాడైతివో

పాలివానికి చేసిన మేలు- పీనుగుకు చేసిన శృంగారము

పాలివాడు చస్తే పారెడు మన్నెక్కువ

పాలికివచ్చింది పంచామృతము

పాలసముద్రంలోని హంస పడియనీటి కానపడుతుందా

పాలలో పడ్డ బల్లివలె

పాలలో పంచదార ఒలికినట్లు

పాలపొంగు-మీలపొంగు.

పాసుముండా అంటే పట్టుతల్లీ అన్నట్టు

పాసిన కూట్లో కలిపోస్తే పదునుకు వస్తుందా

పారే చీమ చప్పడు వినేవాడు

పాసిన కూడు పక్వానికి వస్తుందా

పావలా సంపాదనగాడికి వరహా లంజవరుస గాదు

పావలాకు పడుకుంటే, పందుం బియ్యం బేపి తినిపోయిందట.

పాళ్ళు పన్నెండు, దెబ్బలు చెరిసగం.

# పి

పిండి బొమ్మను చేసి పీటమీద కూర్చుండ బెడితే, ఆడబిడ్డతనాన అదిరదిరి పడ్డదట.

పిండి బెల్లంఇచ్చి, పిన్నమా నీ ప్రసాదమన్నట్లు

పిండిగొన్నవాని వద్ద రొట్టె గొన్నట్టు

పిండి ఎంతో నిప్పటి అంతే

పిండికొద్దీ రొట్టె, తిండికొద్దీ పసరం.

పిండికొద్దీ నిప్పటి

పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా

పిండికి తగ్గ పిడచ

పిండానికి గతిలేక పోయినా, పెగ్గెలకు లోటులేదు

పింజారి పీకులాట కురువ గుద్దులాట

పింజారిముందు లంజ పొందు

పింగు తెరచిన ఈగలదాడి.

పిరికి బంటుకు తుమ్మాస్థ

పిట్టపిడుగున మీ ంఇంటిలో విందుకు చస్తావు, బిల్లపిడుగున మాయింటిలో చావకు

పిట్టకొంచెము, కూత ఘనము

పిట్టకు పట్టేదెంత

పిచ్చుగుంటలవాని పెండ్లి ఎంత, వైభవమెంత

పిచ్చుకకుంటుమీద భాగీరథి వచ్చినట్లు

పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం

పిల్లాకాయలకూ, పీటకోళ్ళకూచలి లేదు

పిచ్చివాని చేతిరాయి తగిల్తే తగులుతుంది, తప్పితే తప్పతుంది

పిచ్చివానికి పింగుమీదనే ఆలాపన

పిచ్చివాడికి లోకమంతా పిచ్చే

పిల్లికి చెలగాటము ఎలికకు ప్రాణ సంకటము

పిచ్చి కుదిరితేగాని పెళ్ళికాదు, పెళ్ళి అయితేనేగాని పిచ్చికుదరదు

పిచ్చి కుదిరింది రోకలి తలకు చుట్టమన్నాడట

పిక్కలెగయబలిసినా దున్న ఏనుగుకాదు

పిందెలో పండిన పండు

పిండేవాడు పిండితే, పిటుకురాయైనా పాలిస్తుంది

పిండి, ప్రోలు లేనిదే పెండ్లవునా.

పిల్లి బ్రహ్మహంత

పిందెలోపడిన పండు

పిడుగు పడితే తలనొప్పి యాగునే

పిడుగు బాటిన డొంకవలె పెంపడగి.

పిడుగుపాటుకుటొప్పి యాగునా

పిడుగు పడినవాని కొఱవిని చూసినట్లు

పిడుగుకు వారశూలా

పితికే బర్రెను యిచ్చి పొడిచే దున్నను తెచ్చినట్టు

పిడుగు దాకిన పిదప కొరవిచూసినట్లు

పిడుగుకు బుడ్డకు ఒకే మంత్రమా

పిడుగుకు, బియ్యానికి ఒకటే మంత్రమా

పిడుగుకు, గొడు గడ్డమా

పిల్లి బ్రాహ్మణుడు, పీట ముత్తైదువ

పిడికెడు బిచ్చం పెట్టలే నాతడు అడిగినదంతా యిచ్చునా

పిడతలో నూనె పిడతలోనే ఉండాలి, బిడ్డలు బీరగింజల్లా ఉండాలి.

పిడకలు తీసుకురారాసివ్వా అంటే, నా పిక్కలు నొచ్చె అవ్వా

పిడక పొగకే సిగమెక్కితే, గుగ్గిలం పొగ కెట్లాగవలె

పిల్లలున్నవారికీ, పన్నులున్న వాడికీ సిగ్గుండరాదు

పిఠాపురం వెళ్ళి, పిడతెడు నీళ్ళు తెచ్చినట్లు

పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్లు.

పిల్లకాకి కేమి తెలుసును ఉండేలుదబ్బ దెబ్బ

పిల్ల ఉన్నమ్మకు పిడికెడు చోటెక్కువ

పిలువని పేరంటము, వలపని చెలిమి వంటిది

పిల్లవాడని పక్కలో వేసుకుంటే రాత్రంతా నిద్ర చెడకొట్టాడట.

పిలిస్తే బిగిస్తే సరికాని, వస్తే వాడి అబ్బతరమా

పిలిస్తే పలుకుతుంది  కరవు - రాయల సీమలో,  పిలవకుండానే  పలుకుతుంది అనంత పురములో

పిలిచేవారంటే బిగిశేవారు శానామంది

పిందెలో పండిన పండు

పిలిచి పెద్దపులికి పేరంటం పెట్టినట్లు

పిలిచి పిల్లనిస్తా మంటే, కులం లేత అన్నట్లు

పిలవని పేరంటానికి వెళ్ళితే పీటకోళ్లదెబ్బ

పిలవని పేరంటము, చెప్పని ఒక్క పొద్దు

పిలవకుండా పోయినప్పుడు గెంటకుండా పొమ్మనడమే కట్నం

పిట్టలు జూచి పీటవేయి ముఖం చూచి బొట్టు పెట్టు

పిట్టలు చూచి పీటవేసినట్లు

పిట్టల చప్పడేగాని, దారి జరుగలేదు

పిట్టమీద కొడితే ఫిర్యాదు లేదు

పిటికివారికే పిడికెడంత మీసాలు

పిటికివాని బింకం పిసరులో ఇంకు

పిడుగుకు గొడ్డు అడ్డమా

పిటికి బంటుకు తుమ్మాస్తి

పినతల్లి పెట్టు పిచ్చిదాని ఒట్టు

పిన్నమ్మ పెట్టకపోయినా- పోయకపోయినా నామీద బలే ప్రాణం

పిన్నచేతిదివ్వె పెద్దగా వెలుగదా

పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా

పినతండ్రి పెండ్లాము పినతల్లికాదు, మేనమామ పెండ్లాము మేనత్తకాదు.

పిల్లలు లేని యింట్లో ముసలోడు దోగాడిండట.

పిల్లలు లేనిఇంట్లో తాత తడుము లాడినట్లు

పిల్లలున్నవాడికి పసులున్న వాడికి సిగ్గుండరాదు

పిల్లినక్కుకు అన్నీచెప్పి చెట్టెక్కడం చెప్పలేదట

పిల్ల ముడ్డి గిల్లి జోలపాడినట్లు

పిల్ల పిచ్చుకంత, పింగు మద్దెలంత

పిల్లను గిల్లి పైన పప్పర గొట్టినట్లు

పిల్లబావిలో పడ్డదిరా అంటే, ఉండు అంబలి తాగి వస్తానన్నట్లు

పిల్ల పెత్తనం, పల్లెటూరి సావాసం

పిల్ల పుట్టగానే పాలు పడ్డట్లు

పిల్ల పుట్టకముందే కుల్లగుట్టినట్లు

పల్లపిడికెడు, గూను గంపెడు

పిల్ల నిచ్చినవాడుఈగ, పుచ్చుకున్న వాడు పులి

పిల్ల చచ్చినా పురుటికంపు పోలేదు

పిల్లగలవాడు పిల్లకేడిస్తే, కాటివాడు కాసుకేడ్చాడట.

పిల్లకుసొమ్ము పెట్టిచూడు, గోడకు సున్నము కొట్టిచూడు

పిల్ల కుదిరినా కుదరకపోయినా, వచ్చే నెలలో పెండ్లి నిజమన్నాడట.

పిల్లకు ఏమిపెట్టి పంపినారు శాస్త్రిగారు అంటే పేదవాళ్ళము ఏమి పెట్టగలము, మీబోటి మహారాజులైతే వేలుబెట్టి పంపుతారు అన్నాడట.

పిల్లకాయలకూ, పీటకోళ్ళకు చలిలేదు

పిల్లకాకి కేమి తెలుసు వింటిలిదబ్బ యేటు.

పిల్లికి మెడలో రొయ్యలు గట్టినట్లు

పిల్లికి రొయ్యల మొలతాడు కట్టినట్లు

పిల్లినెత్తిన వెన్న బెట్టినట్లు

పిల్లికిగూడ భిక్షం పెట్టదు

పిల్లికి ఎలుక సాక్షి

పిల్లి కండ్లు మూసుకొని పాలుతాగుతూ, ఎవరూ తన్ను చూడలేదని ఎంచు కొన్నదట.

పిల్లి కండ్లు పోగోరును, కుక్క పిల్లలు రాగోరును.

పిల్లి ఉట్టిచేరులు తెంచగలదుగాని, పాలకుండ పడకుండా చేయగలదా.

పిల్లా నీదేమి పోతుంది, మా యమ్మకు కాసేపు కోడలు కాలేవా అన్నాడట.

పిల్లా పిల్లా పెట్టనిస్తావా అని రావూరు రసికుడడిగితే, నీకు అమ్మనయ్యా అన్నదట నెల్లూరు నెరజాణ.

పిల్లా పిల్లా నువ్వుల  చెట్టుకు నూనె ఎక్కడిదంటే,  మా అమ్మతొలి సమర్తికి, మలి సమర్తికి ఎక్కడున్నావు అందిట.

పిల్లవానికి పీటవేసి పిల్లకుచేట వేసినట్లు

పిల్లవాడు మూలానక్షత్రంలో పుడితే, మూల పీకివేసుకపోతాడట

పిల్లవాడని పక్కలో వేసుకుంటే పెద్దోడు కొట్టినట్లు కొట్టినాడని

పిల్లలులేనిది ఇల్లుకాదు, పిట్టలు లేనిది తోపుకాదు.

పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా

పిల్లి వలస త్రిప్పినట్లు

పిల్లిలేని పిసిని, వానలేని వరద

పిల్లిలేనప్పడే కలుగులోనుండి ఎలుకలు బయటికి వచ్చి గంతులేసేది

పిల్లి బ్రాహ్మణుడు,పీట ముత్తైదువ

పిల్లి పట్టిన ఈరువు వలె

పిల్లిని చంపిన పాపంనీకు, బెల్లమీయని పాపం నాకు

పిల్లిని చంపిన పాపం నీది, బెల్లం తిన్న పాపం నాది

పిల్లినిచంకలో పెట్టుకొని పెళ్ళికి వెళ్లినట్లు

పిల్లితోక బట్టెతొక్కితే, ఎలుకమీద మీసాలు దువ్వింద‌ట

పిల్లితోక ఎద్దు మట్టితే, ఎలుక దిక్క ఎట్టిగించి చూచిందట

పిల్లి తిన్న కోడి పిలిచినా పలుకదు

పిల్లి గుడ్డిది అని, ఎలుక ముడ్డి చూపిందట.

## పీ

పీర్ల పండుగకు గోకులాష్టమికి ఏమి సంబంధము

పీతాంబరము యెరువిచ్చినమ్మ పీట వెంబడి పట్టుకొని తిరగవలసినది.

పీనుగమీద పిండాకూడు అన్నట్లు

పీనుగకు చేసిన జాతర

పీనుగను పొడిచిన బల్లెమువాడు

పీనుగుకు చేసిన శృంగారం నగిరికి చేసిన కొలువు

పీనుగుకు చేసిన జాగారం- గొడ్డావుకు వేసిన ఆహారం

పీనుగ ఎక్కడో గద్దలూ అక్కడే

పీట పగిలేటట్లు మొలతాడు తెగేటట్లు తింటేనే ప్రీతైన తిండి

పీటకోడుకు పసిపిల్లలకు చలిలేదు

పీకులాట పెండ్లికిపోయి పిల్లా, నేను సగమై వచ్చినా మన్నదట

పీకుడుగానికి బియ్యపురొట్టె, మూతి కడుగ నేతిబొట్టు

## పు

పుక్కిటి పురాణాలతో ప్రొద్దుపుచ్చే వాడు పురాణాలు చెప్పగలడా

పుండుమీదికి నూనె లేదంటే, బూరెలొండే పెళ్ళామా అన్నట్లు

పుండుమీద కొరవి బెట్టినట్లు

పుంటికూర తిన్నాపుట్టిల్లు, పాయసం తిన్నా పరాయిగడ్డ

పుండుమీదకారం చల్లినట్లు

పుండు మానినా బెండు మానదు

పుండును పొడిచే కాకికి ఎద్దు నొప్పి తెలుస్తుందా

పుండున్న వ్రేలికే పుల్ల తగులుతుంది

పుండుకు పుల్ల మొగుడు

పుట్టమీద తేలుకుట్టినా నాగుబాము కఱచినట్లే

పుండు ఒకచోట మందు ఇంకొకచోట

పుండంత మానింది చేటంత ఉంది

పుంటికూరలో పుడక రుచి, మాంసములో ఎముక రుచి

పుంజులూరు శ్రోత్రియందారు

పుట్టని బిడ్డకు పూసలు గట్టినట్లు

పుంజు కూతనుండి ప్రొద్దెరింగిన యట్లు

పుంజం పెట్టితే బట్ట, లంచం పెట్టితే పని.

పుంగనూరు సంస్థానం

పుట్టడం చావడం కొరకే

పుట్టిననాటి గుణం పుడకలతోగాని పోదు

పుట్టినదానికి పెట్టిందే సాక్షి

పుట్టి చచ్చినా పుత్రుడే మేలు

పుట్టని బిడ్డకు పేరు పెడతాడు

పుట్టించినవాడు పూరి మేపడా

పుట్టల్లో తారికాడేది ఎవరంటే, అంజీకివచ్చిన అంకడు అన్నాడట.

పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా

పుట్టలో చేయి పెట్టితే కుట్టక మానుతుందా

పుడుతూ పుత్రులు, పెరుగుతూ శత్రువులు

పుట్టమీద గొట్ట భుజగంబు చచ్చునా

పుట్టమీద తేలు కుట్టినా నాగుబాము కరిచినట్లే

పుట్టమన్ను ఎరువైతే పుట్టకొద్దీ పంట

పుట్టనివాడు గిట్టనివాడు గోడబొమ్మలో ఉన్నవాడే

పుట్టపై బాదిన పాముచస్తుందా

పుట్టిన నాటినుండే పుల్లిగాడే మొగుడా

పుట్టని బిడ్డకుపూసలు కుట్టినట్లు

పుట్టకు ధ్వనెత్తితే పుట్టెడు, మొగుడికి ధ్యాసెత్తితే పుట్టెడు

పుట్టంగ పురుడు, పెరగంగ పెళ్ళి

పుచ్చు వంకాయలు, బాపని బయ్యాలు

పుచ్చుకున్నప్పడు పుత్రుడు పుట్టినంత సంతోషం, ఇచ్చేటప్పడు ఇంటాయన పోయి నంత దుఃఖం

పుట్టువాసన పెట్టువాసనా

పుచ్చిన విత్తులు చచ్చినా మొలువవు

పుచ్చిన మిరియాలకైనా జొన్నలు సరిరావు

పుచ్చకాయల దొంగా అంటే, భుజాలు తడుముకున్నాడట.

పుట్టెడు అప్పయినా కాయవచ్చునుగాని, పుప్పిమాటలు ఎవడు పడతాడు

పుట్టెడు అప్ప గడ్డపార మింగినట్లు

పుట్టు శాస్త్రాలా పెట్టు శాస్త్రాలు

పుట్టు శాగలేనిది, పెట్టు శాగ ఏం ప్రయోజనం

పుట్టువాసనా, పెట్టువాసనా

పుట్టునత్తా, పెట్టునత్తా

పుణ్యానికి పుట్టెడిస్తే పిచ్చికుంచమని పోట్లాడినట్లు

పుట్టుట గిట్టుటకొఱకే, పెఱుగుట విఱుగుట కొఱకే, ధర తగ్గుట ఎచ్చుట కొఱకే.

పుట్టుచాయేగాని, పెట్టుచాయ వచ్చునా

పుట్టుకతో వచ్చినబుద్ధి పుడకలతోగాని పోదు

పుబ్బరేగినా బూతురేగినా నిలువదు

పుట్టుకచూస్తే గరుత్మంతుడు, గుణం చూస్తే పీతిరిగద్ద

పుట్టుక కోగుణము, పుట్టెకోబుద్ధి

పుట్టినిల్లు పుణ్యలోకం, మెట్టినిల్లు ఆరళ్ళలోకం

పురిట్లోనే సంధికొట్టింది

పుట్టినిల్లు ఏకాదశి, మెట్టినిల్లు గోకులాష్టమి

పుట్టిని చిట్టితో గొలిచినట్లు

పుట్టినవానికి తమ్ముడు, పుట్టేవానికి అన్న

పుట్టినవాడు గిట్టకపోడు

పురుషులందు పుణ్యపురుషులు వేరయా

పుట్టినబిడ్డల్లా చచ్చేదానికంటే మగడే చచ్చేది మేలు

పుట్టినబిడ్డ బువ్వ కేడుస్తుంటే కడుపులో బిడ్డ శనగలు కావాలన్నదట.

పుట్టిన పిల్లలు బువ్వకేడిస్తే, అవ్వ మొగుడికేడ్చిందట.

పుట్టినప్పడే గిట్టే వ్రాత వ్రాసినాడు

పుట్టిననాటి పుల్లిగాడే మొగుడా

పులికి ఆకలైతే గడ్డి తింటుందా

పుట్టిననాటిగుణం పులిఆకులలో వేసినా పోదు

పున్నమనాటి పురుషుడు, అమావాస్యనాటి ఆడబడుచు

పునుగుచట్టము పిండినట్లు

పునశ్చరణమే అపవాదానికి పెంపు

పునర్వసు పుష్యాలకు పూరేడు అడుగైనా తడవదు.

పుదుచ్చేరిలో వీధులు సక్రమమేగాని, బుద్ధులు వక్రం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది

పుత్రుడైనా వేధింతునా, శత్రుడనై వేధింతునా, పేరులేని దయ్యమునై వేధింతునా

పుత్రసంతతిలేని పురుషుని కలిమి కలహంసలేని కొలను వంటిది.

పుతపుతల మారెమ్మకుపోడి కూడేగాని, గడ్డకూడు రాదు

పుణ్యానికిపోతే, పాప మెదురు వచ్చిందట

పుణ్యానికి పుట్టినదే సాక్షి, బావికి నీళ్ళే సాక్షి

పుణ్యానికి పట్టెడేస్తే పిచ్చకుంచమని పారబోసినాడట.

పుణ్యానికంటే మా చిన్నాయనను తోలుకొస్తాను అన్నట్లు

పుణ్యం పుట్టెడు, పురుగులు తట్టెడు

పుణ్యం కొద్దీ పురుషుడు, విత్తం కొద్దీ వైభవము

పుణ్యం కొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డ

పుణ్యం కలిగిన మగని చేసుకొంటే, పూసలలోనికొక రుబ్బుడురాయి

పుడుతూ సోదరులు, పెరుగుతూ దాయాదులు

పూజకన్నా బుద్ధి, మాటకాన్న మనసు ప్రధానం

పుట్టెడు నువ్వుల్లో పడ్డా అతికేవే అతుకుతవి.

పుట్టెడు ఆముదము రాసుకొని పొర్లాడినా, అంటేదే అంటుతుంది, అంటంది అంటదు.

పురుగుచేరిన పన్ను పలవింపజేయదా

పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గది వంటిది

పురిటిపిల్లకు చమురులేదు, పూర్ణంబూరెలు వండుకుందామా అన్నట్లు

పురిటిలోనే కాటేరి సంధించినట్లు

పుంగనూరు సంస్థానము

పురిటాలికి పుట్టెడైనా చాలదు

పురాణం విన్నప్పుడు పుట్టెడు బుద్ధులు, అవతలపోతే అదవ బుద్ధులు

పురాణంలోని వంకాయలు పులుసులోకి రావు

పుచ్చిన మిరియాలయినా, జొన్నలకు సరితూగకపోవు.

పురాణంలో ఏమి చెప్పినా సరే అంటే అక్కడా నీ మొగాననే మొద్దులు బెట్ట మన్నారన్నదట పెండ్లాము

పుబ్బలోపుట్టెడు చల్లేకంటే, ఆశ్లేషలలో అడ్డెడు చల్లేది మేలు

పుబ్బలో పుట్టి, మఖలో మాడినట్లు

పుణ్యానికి పెట్టే అమ్మా నీ మొగుడుతోసమానంగా పెట్టమన్నట్లు

పుబ్బలోచల్లేది మబ్బుతో మొత్తుకొనేది

పుబ్బలో చల్లేదానికంటే దిబ్బలో చల్లేది మేలు

పుబ్బ రేగినా బూతు రేగినా నిలువవు

పునుగు చట్టము పిండినట్టు

పుబ్బ కెరలితే, భూతం కెరలినట్టు

పుబ్బ ఉబ్బుబ్బి కురిసినా, గుబ్బచ్చి చెట్టు కిందనానదు

పున్నెపుచింతల పులుసు, పొగాకిత్తుల పొగుసు

పున్నానికి పూజ, అమావాస్య కారగింపు

పులిమీసముపట్టుకుని ఉయ్యాల ఊగినట్లు

పున్నమ్మ పెళ్ళికి చంద్రుడుదయించినట్లు

పులి నాకి విడుచు దైవము గలవానిని

పులిదాసర్లకు పెట్టుతుందా

పులిచారలు వేశాయి అత్తయ్యా అంటే పుడిసెడు వెనక్కుతీయవే కోడలా అన్నదట.

పులి చచ్చినా పొడలు మాయవు

పులి పక్కన జోరీగ వున్నట్టు

పులి గోకటమూ, అయ్య బతకటమూనా

పులిగొన్న మృగము పెట్టున పడుతుందా

పులిగాడుకంటే, గిలిగాడు గొప్ప

పులిగాడికి గిలిగాడు మగడు

పులికి పారణం పశువుకు మారణం

పులికి తన కాడని, పర కాడని లేదు

పులికి ఏ అడవైతే నేమి

పులి కాకలయితే పూరీ తింటుందా

పులి కడుపున పుట్టి, మేక అరుపు అరచినట్లు

పుట్టని బిడ్డకు పూసలు కట్టినట్టు.

పులి కడుపున మేక పుట్టుతుందా

పులి కడుపున పిల్లులు పుడతాయా

పులి ఎత్తుబడితే, నలుగురు నాలుగురాళ్ళు వేస్తారు

పులి ఆవును చంపడం నక్కను మేపనా

పులగము మీద పప్పు

పులగము తిన్నవాడు పుణ్యాత్ముడు, పాయసం తాగినవాడు పాపాత్ముడు

పుఱ్ఱెకొకబుద్ధి, జిహ్వకొకరుచి

పుఱ్ఱు కారుతూఉంటే, పోతరాజు సివమాడినట్లు

పురోగమనానికి అతృప్తే ప్రథమ సోపానం

పురుషులందు  పుణ్యపురుషులువేరయా

పురుషుని భాగ్యం అనుకూలమైన భార్య

పురుషుడు బలుపైన పుత్రుడు బలుడయా.

పుశాలలో పూరిపిట్ట తడువదు

పువ్వులు వేడుకైన గడివోయిన వాళ్ళుడువంగ వచ్చునే

పువ్వుల వగరే తేనె అయ్యేది

పువ్వు లమ్మిన అంగటే కట్టెలమ్ముట

పుట్టని బిడ్డకు పేరు పెట్టుతాడు.

పువ్వు ముడిచిన పురవీథి భూమియందు కట్టె మోవగ వలసె

పుల్లిశెట్టి పెండ్లి, ఎల్లిశెట్టి చావుకు వచ్చినట్లు

పుల్లావు పాలైనా తెల్లగానే వుంటవి.

పుల్లాకు లెత్తమంటే మందిని లెక్కడిగినాడట.

పుల్లయ్య వేమారం వెళ్ళి వచ్చినట్లు

పుల్లనీళ్ళకే పుణ్యమనేవాడు

పులుసు వచ్చి, మెతుకును కొట్టుకపోయినట్లు

పులివాత పడ్డమేక, అప్పారావు కిచ్చిన అప్ప తిరిగి రావు

పులి మీసాలు కుందేలు మేసినట్లు

పులిమీసల నుయ్యాల నూగనగునా

పులిమీద పుట్ర

పులి మలుకు అండు, మల పులికి అండ

పులిబోను చుట్టూ ఉండే కమ్ములు దాని రక్షణకు కాదని అందరికీ తెలిసిందే.

పులి బక్కచిక్కితే, చారలు బక్కపడునా

పులి పేదవడిన, పసులవాండ్రె యెక్కాడిరను కథ

పులినలిబడితే, పులిచారలు నలిబడతవా

పులిని జూచి నక్క పూత బూసినయట్లు

పులిని చూచినక్క వాతలు పెట్టుకొన్నట్లు

పులిని కోల వేసినట్లు

పుస్తె, పూసా పసుపు పునిస్త్రీకి

పుస్తకములుచదువ పొందునా మోక్షంబు

పుసుకుడా, పుసుకుడా పూవులు తెమ్మంటే, తటకు తటకున పోయి, తంగేడు పువ్వులు తెచ్చినాడంట.

పుష్యమి కురిస్తే పూరిపిట్టగూడా తడువదు.

పుష్యమాసానికి పూసంత వేసంగి

పుష్యమాసంలో పూసలు గ్రుచ్చ పొద్దుండదు

## పూ

పూటకూళ్ళకు వచ్చిన వాళ్ళకు పుట్ల ధర ఎందుకు.

పూజారి బలిసి పోలేరమ్మ చండ్లు పట్టుకొన్నాడట.

పూజ పునస్కారాలు లేక బూజెక్కి ఉన్నాను గాని, నైవేద్యం పెట్టునా మహిమ చూపిస్తాను.

పూజ కొద్దీ బిడ్డలు, అదృష్టంకొద్దీ అడ్డలు

పూజ కన్నా బుద్ధి, మాటలకన్నా మనసు ప్రధానం.

పూజకొద్దీ బిడ్డలు! అదృష్టం కొద్దీ ఆలు!

పూలే పూతను బట్టి కాచే కాపుండును.

పూచిన వెన్నెలంటే పుప్పొడి వెదకమన్నట్లు.

పూచిన పూలెల్లా కాయలైతే చెట్టు మనునా?

పూచిన తంగేడు వేసినా, కాచిన వెంపలి వేసినా, నేను పండుతానన్నదట వరి.

పూచింది పడమంత, కాచింది గంపంత.

పూచింది ఒక ఎత్తు, కాచింది మతొకెత్తు.

పూవులమ్మిన అంగడిలోనే కట్టెలు అమ్మినట్లు.

పురామునిగిన వానికి చలియేమి గాలియేమి!

పూవు పుట్టగానే వాసన!

పూవు పుట్టగానే పరిమళం వెదజల్లుతుంది.

పూలమ్మి బ్రతికిన వారిని పుల్లలమ్మ బిలువరాదు.

పూల వాసన నారకు పట్టినట్లు.

“పూసుకురావే బూరెముక్కా” అంటే - “నేనూ వస్తానే నేతి చుక్కా” అన్నట్లు!

పూజకొద్దీ పురుషుడు, పుణ్యము కొద్దీ పుత్రుడు.

పూలతో గూడ నార తలకెక్కినట్లు.

పూల చేరెత్తినట్లు.

పూర్వోత్తరా లెరిగి పొత్తు చేసికోవలె.

పూటకూళ్లకు వచ్చిన వారికి పుట్ల ధర యెందుకు.

పూటకూళ్లమ్మ పుణ్యమెరగదు.

పూర్వోత్తరమీమాంసలకు బాబూ అమ్మగారు వ్యాఖ్యానం వ్రాసినట్లు.

పూర్వజన్మ కృతముల్ కాబోలు యీ నెయ్యముల్.

పూతకు ముందే పురుగు పట్టినది.

పూర్ణిమ నాడు కొంగుపట్టుక పిలిస్తే రానిది, అమావాస్య నాడు కన్ను గీటితే వస్తుందా?

పూరిగుడిసెకు చాందినీ మంచం కావాలనా?

పూరణం లేని బూరె, వీరణం లేని పెండ్లి వ్యర్థము.

పూరా మునిగిన వానికి చలియేమి గాలి యేమి.

పూబోడి అంటే, ఎవర్రా బోడి? నీ అమ్మబోడి, నీ అక్కబోడి అన్నదట.

పూతకు ముందే పురుగు పట్టినట్లు.

పూడ్చలేనంత గొయ్యి, తీర్చలేనంత అప్పు-చేయరాదు.

పూటలు మూడు, భోజనం ఒకటి.

పూత బత్తెము- పుల్ల వెలుగు.

పూలచేరెత్తినట్టు.

పూట గడుస్తుంది గాని, మాట నిలిచిపోతుంది.

పూటకూళ్లింట పాత్రకు ఎంగిలి లేదు.

పూటకూళ్ళమ్మ పుణ్య మెఱుగదు.

పూస కూర్చిన చందము.

పూసుకు రావే బూరెముక్కా అంటే, నేనూ వస్తానే నేతి చుక్కా అన్నట్లు.

పూసలలో దారము వలె.

పూస పోగు ఉంటే, భుజమెక్క వలెనా.

పూచినపూలెల్లా కాయలయితే, భూమిపై స్థలము ఉండదు.

పూచిన పూవులన్నీ పూజకు నోచుకోవు.

పూజకన్నా బుద్ధి, మాటకన్నా మనసు ప్రధానం.

పూడ్చుకోనంత గొయ్యి, తీర్చుకోనంత అప్పు చేయరాదు.

## పె

పెండ్లి అయిన ఇంటిలో ఆరునెలలు కఱవు.

పెండ్లామేదీ పెరుమాళ్ళు.

పెండ్లాము బెల్లము, తల్లి దయ్యము.

పెండ్లాము (భార్య) పాలిండ్లు రిక్త కుంభములు, రాయి వెలది చనుదోయి పూర్ణ కుంభములు.

పెండ్లాము కొట్టితే చస్తామను కొంటే, చావటం అలవాటు లేక పోయినే అని అఘోరించాడట.

పెండ్లాన్ని కొట్టడం ఎప్పడు మానినావు అని అడిగినట్లు.

పెంటమీద రాయివేస్తే, తనపైనే పడుతుంది.

పెంటమీద చెట్టు ప్రబలం, నీరుపోసిన చెట్టు నిర్మలం.

పెంటదినెడు కాకి పెద్ద యేలాగయ్యె.

పెంటతినే బఱ్ఱెపాలు పనికిరాకుండా పోతున్నవా?

పెంటతినేబఱ్ఱె, కొమ్ములు కోస్తే మానుతుందా?

పెంటకుప్ప పెరిగితే, పేదరైతు పెద్దవాడగును.

పెట్ట కేరితే, పుంజు కూస్తుంది.

పెట్టకపోయినా, పెట్టే ఇల్లు చూపమన్నారు.

పెట్టక కీర్తిరాదు, నలపింపక ఇంతికి నింపురాదు.

పెగ్గెల కోసం పెళ్ళాడాను కాని, కూడు పెట్టడం మా కులాన లేదు.

పెండ్లి సందడిలో పుస్తె కట్ట మరచాడట?

పెండ్లివారికి పెండ్లి సందడి, అడుసుకాళ్ళ వాడికి వేలాడుతుంది.

పెండ్లిని చూస్తూ ఒకడుంటే, పెండ్లాన్ని చూస్తూ ఒకడున్నాడు.

పెండ్లినాడే పరగడుపైతే పైన పిల్లలు గూడానా?

పెండ్లినాటి సౌఖ్యం లంఖణాలనాడు తలచుకున్నట్లు.

పెండ్లికొడుకు మనవాడేగాని, చెవులపోగులు మాత్రం మనవిగావు.

పెండ్లికొడుకు కుంటి కుడికాలు చూచి, అత్త ఏడుస్తుంటే ఏడ్పులో ఏడ్పు ఎడమకాలుగూడ చూపమన్నాడట-తోడిపెండ్లి కొడుకు.

పెండ్లికొచ్చినవారు వారే చేస్తారు. పెండ్లామా? నీ ఒళ్ళు అలిపించు కోకు.

పెండ్లి కొచ్చినమ్మ పెదవు లెండి నాయి అంటే, నీ వెన్నడొచ్చినావమ్మ నిలువకండ్లు పడినాయి అన్నదట.

పెండ్లికి వెడుతూ పిల్లిని చంకన పెట్టుక వెళ్ళినట్లు.

పెండ్లికి వచ్చినవాళ్ళంతా పెళ్ళాలేనా?

పెండ్లికి ముందు బాగా కండ్లు తెరచుకొని చూచి, పెండ్లికాగానే కండ్లు సగం మూసుకుని చూచీ చూడనట్లుండాల.

పెండ్లికి చేసిన పప్ప పేరంటాండ్రు రవిచూడను సరిపోయింది.

పెట్టు చుట్టము, పొగడ్తసిరి.

పెట్టు చుట్టం తిట్టు పగ.

పెట్టుకు ఆయం లేదు, తిట్టుకు సింగారం లేదు.

పెట్టినపోసిననాడే చుట్టాల రాకడ,కమిగలనాడె వారకాంత వలపు.

పెట్టిపోయలేని వట్టి బేరము లేల.

పెట్టిపోయని మొగుడు కుట్లువెడల పొడిచినాడట!

పెట్టిపోయని పెద్దమా! కుట్టుబార గుద్దేవే.

పెట్టిపొయ్యనమ్మ కొట్ట వచ్చిందట!

పెట్టిన దానికి పుట్టిందేసాక్షి.

పెట్టినవానికి తెలియును నిక్షేపము (ఉన్నచోటు)

పెట్టినమ్మ పుణ్యానపోదు, పెట్టనమ్మ పాపాన పోదు.

పెట్టినమ్మకు ప్రాణహాని, పెట్టనమ్మకు జన్మహాని.

పెట్టిన పైరంతా మట్టిపాలైతే, రైతుబ్రతుకు కట్టతెగిన చెఱువు.

పెట్టిన పెళ్ళిగోరు, పెట్టకున్న చావు గోరు.

పెట్టిన దంతా పైరుకాదు, కడుపులన్నీ కాన్పులుగావు.

పెట్టి దెప్పితివో, పెద్దల తిడితివో.

పెట్టితే పెండ్లి, పెట్టకుంటే పెడాకులు (తీరాలు)

పెట్టితే తింటారుగాని, తిడితే పడతారా! (పెట్టితే తినేవారేగాని తిట్టితే పడేవారులేరు)

పెట్టనేరని విభుండు కోపింప పెద్ద.

పెట్టనేరనిరండ పెక్కు నీతులకు పెద్ద.

పెట్టనమ్మా, పెట్టే ఇల్లయినా చూపించు.

పెట్టనమ్మ పెట్టనే పెట్టదు, పెట్టేముండ కేమొచ్చింది పెద్దరోగం?

పెట్టదు పిన్నాం, పోయదు పిన్నాం, పిన్నానికి నాకు పాణం -ప్రాణం.

పెట్టగల బచ్చలిపాదు (ది) కొనగల గేదె మేసి పోయింది.

పెట్టగతులు లేకున్న, పుట్టగతులు ఉండవు.

పెద్దఇంటి అంకు, పెద్దమనిషి బొంకు తెలియవు.

పెద్దయింటి అంకు, పెద్ద చెఱువు కంపు తెలియవు.

పెద్ద ఇంటి బొడ్డి(ట్టె) అయినా కావాల, పెద్ద చెఱువు నీరైనా కావాల.

పెద్దఇంటి బొట్టె(ట్ట) ఎద్దులున్న వ్యవసాయం.

పెదవిపై మందహాసం, ఎదలో చంద్రహాసం.

పెదవిదాటితే పెన్న దాటుతుంది. పెన్నదాటితే పృథ్వి దాటుతుంది.

పెదవికి మించిన పల్లు - ప్రమిదకు మించిన వత్తి.

పెదబావగారు ఆడంగులతో సమము.

పెత్తర అమావాస్యకు పెద్దరొట్టె యిస్తానన్నాడు.

పెత్తనానికి పోతే, దుత్త చేతికివస్తుంది.

పెత్తనం చేసేవాడు, పెంటి సంతానం కలవాడు అందరికీ లోకువే.

పెడితే శాపం, ఇస్తే వరం.

పెడమోము బెట్టుట ప్రీతిలేక

పెడద్రానికీ పెద్దరోగానికీ మందులేదు

పెడతల దురద పేనుకేమి తెలుసు.

పెట్టేవి రెండు పెందలాడే పెట్టు, దూడ గడ్డికి పోవాలన్నాడట.

పెట్టే అమ్మ బుద్ధిలో ఉంటే, ఏ బంతినైనా పెడుతుంది

పెట్టుపోతలు లేని వట్టికూతలు- పూవు పిందె లేని వట్టిచెట్టు

పెట్టాతా నంటే ఆశ, కొట్టుతా నంటే భయము.

పెద్దలతో వాదు, పితరులతో పోరు.

పెద్దలకు పెట్టరా పేచీల తలపాగ

పెద్దల ఉసురు పెనుబామై తగులును

పెద్దరెడ్డి కొంగు పట్టుకుంటే, కాదనే దెట్లా అన్నదట.

పెద్దరికానికి పెద్ద బావ చస్తే, ఇంటిల్లిపాది ఈడ్వలేక చచ్చిందట.

పెద్దమ్మా నీ వెక్కడి కంటే, చిన్నమ్మా నీ వెనుకే వుంటానన్నదట.

పెద్దముత్తైదువు సద్దుచేయదు, చిన్నపిల్లే చిందులు తొక్కేది

పెద్దమనిషి ప్రజాపతి పనికిముందు విజృంభించి, పనికాగానే శాంతిస్తారు.

పెద్దపులిమీద స్వారీ చేసేవాడు, భూమిమీద నడువలేడు అన్నట్లు

పెద్దపులి పేరంటం పెట్టునా

పెద్దపులి తరిమినా, దేవిడిముందుకు పోరాదు

పెద్దపులి తరుముకు వచ్చినా కంసాలి అంగడిలోకి పోరాదు

పెద్దపులిచాటుకు చేరిన ఎలుకకు, నమిలే గండుపిల్లి నల్లితో సమానం

పెద్దపులి ఎదుటయినా పడవచ్చుగాని, నగరివారి ఎదుట పడరాదు

పెద్దతల లేకపోతే పొట్టేలు తలన్నా తెచ్చిపెట్టుకోమన్నారు

పెద్దతల లేకుంటే పెద్దరికం చాలదు

పెద్దచెట్టుకు సుడిగాలి పెనుభూతం వంటిది

పెద్దక్క ఓలి తెగితే, చిన్నక్క ఓలి తెగుతుంది

పెద్దకత్తి పెరుమాళ్ళు.

పెన్నీరు జిల కొట్టి వెన్నదీసినట్లు ఆకాశాన్ని పిడికిట బట్టినట్లు

పెన్నలో మాన్యం కాశిలో దానం చేసినట్లు

పెన్న రావడం వెన్న కరిగేలోపులనే

పెన్న దాటితే పెరుమాళ్ళ సేవ

పెను రంకుబోతు కూతురితో బాటు దుందుడుకు కొడుకు బుట్టినట్లు

పెనుగొండకు పిల్లనివ్వరాదు, రొద్దానికి ఎద్దునివ్వరాదు

పెనుగాలికి, కాచినమామ వెరచునుగాని, పెనుమొద్దు వెరచునా.

పెనమేమెఱుగును పెసరట్టు రుచి.

పెనములో నుంచి పొయ్యిలో పడ్డట్లు

పెద్దిభొట్లూ పెద్దిబొట్లూ సన్యాసం తీసుకుంటావా అంటే, పెండ్లాము చెప్పతో మాడున కొట్టితే తీసుకోక తప్పతుందా అన్నాడట.

పెద్దవాన పెళ పెళా పడితే, చిన్నవాన నానుడు పడుతుంది.

పెద్దలేని ఊరికి పోతురాజే పెద్ద

పెద్దలేకపోతే గొఱ్ఱె తలనైనా తెచ్చుకొమ్మన్నారు

పెద్దలు లేని ఇల్లు, సిద్ధులు లేని మఠము

పెద్దలు లేని ఇల్లు, ఎద్దుల కొటిక

పెద్దలమాట పెఱుగుకూటి మూట

పెద్దల మాట పెన్నిధిమూట

పెద్దలమాట చద్దిమూట

పెసరకు పైరుగాలి, పసరానికి నోటిగాలి ప్రమాదం

పెళ్ళే బాగుంది, పప్పు వండితే మరీ బాగుంటుంది

పెళ్ళికిపోతూ పిల్లిని చంకలో పెట్టుకొని పోయినట్లు

పెళ్ళి కెళ్ళిన యింటిన వలసవెళ్ళ బుద్ధయినదట.

పెళ్ళాం బెల్లం ముక్క, తల్లి మట్టిగడ్డ

పెళ్ళాంపోతే పెండ్లికొడుకు అయినట్లు

పెఱూగూ వడ్లు కలిపినట్లు

పెఱుగు పెత్తనం చెఱచును

పెఱుగుకు పులికడుగుకు పెనకువ అయినట్లు

పెరుగుట విఱుగుట కొఱకే, ధర తగ్గుట ఎచ్చు కొరకే

పెరుమాళ్ళుకైనా పెట్టువాడే చుట్టం

పెరుగగా పెరుగగా, పెదబావ గుఱ్ఱం గాడిదయినట్లు అయినాడట

పెరుగగా పెరుగగా పెదబావగారు కోతి అయినట్లు

పెరటిచెట్టు మందుకురాదు

పెయ్యను పెంచితే పేదరికం లేదు

పెయ్యను కాపాడమని పెద్దపులికి అప్పజెప్పినట్లు

## పే

పేదవాని ఇంట పెండ్లయిన ఎరుగరు.

పేదవానికి పెండ్లామే ఆస్తి

పేరు పల్లకీ మీద, కాలు నేలమీద

పేదవాణ్ణి చూస్తే పేలాలు త్రుళ్ళుతాయి

పేదయింటగాని రాచయింటగాని ఎద్దుతినేది గడ్డే

పేదల బిగువు, సాధుల తగవు

పేడ కుప్పకు దృష్టి మంత్రమా

పేదల కోపం పెదవికి చేటు

పేదలకు చేతనైనది కలల గనుట మాత్రమే

పేదబడ్డ వెనుక పెండ్లము మతిచూడు

పేదతెవులు అంగటి బెట్టకున్న తీరదు

పేరు గంగానమ్మ తాగబోతే నీళ్ళు లేవు

పేదపేద గూడి పెనగొనియుందురు

పేదకు తగిలె బ్రహ్మహత్య అన్నట్లు

పేద కడుపు నింపను అన్నం వెదకును, మహరాజు అన్నం నింపను కడుపు వెదకును.

పేదల బిగువు

పేడు ముదిరి పెండ్లికొడుకగు

పేడా, బెల్లం ఒకటి చేసినట్లు

పేడదిన్న పురుగు బెల్లమేమెరుగురా

పేచీకి పెదబాబు

పేగు చుట్టమా, పెట్టు చుట్టమా

పేరు పెద్ద, ఊరు దిబ్బ

పేరు పెత్తనం చెఱచును

పేరు పెండ్లివాండ్లది, తిండి ఇంటివాండ్లది

పేరు ధర్మరాజు, పెనువేప విత్తయా

పేరు జీలకట్టు- చూడబోతే కట్టులేదు

పేరు గురులింగ మంటే, ఉండే మూడులింగాలుగాక ఇదెక్కడ దన్నాడట.

పేరు గంగాభవాని, తాగబోతే నీటిచుక్కలేదు

పేరుకు మోపురు, పెను లోభులును వారు

పేరు కమలాక్షి, చూపులు కాకిచూపులు

పేరు కమలాక్షి, కండ్లేమో చీపురివి

పేరు ఒకరిది, నోరు ఇంకొకరిది

పేరు ఒకరిది, పెత్తనం ఇంకొకరిది

పేరిశాస్త్రికి కలిగెరా పెదవిపాటు

పేరితే పాలే పెరుగు

పేరంట్రాండ్లు పదిమంది చేరి పాకం చెడగొట్టినట్లు

పేరంటానికి వచ్చి పెండ్లికొడుకు వరస ఏమన్నట్లు

పేనేమెఋగును పెడతల కండూతి

పేనుకు పెత్తనమిస్తే, తలంతా తెగకొరికి పెట్టిందట

పేనుకు పెత్తనమిస్తే, యీపిని యిరవైచోట్ల యీనిందట

పేను కుక్కమంటే చెవి కరచినట్లు

పేదవాని స్నేహం, మహారాజువిరోధం సహింపరానివి

పేదవానివెంట పడెనమ్మా జోరీగ

పేదవానిపైన పడెరా పెద్దపిడుగు

పేదవాని పెళ్ళాం వాడకెల్ల వదిన.

పేలికైనా పిండి కట్టమన్నారు

పేలాలుచల్లి దయ్యాల లేపినట్లు

పేరులేని వ్యాధికి, పెన్నేరుగడ్డ మందు

పేరు నేతిబీరకాయ, చీరిచూస్తే నేతిచుక్కలేదు

పేరు పేరయ్యది, పిల్ల ఉమ్మడిది

పేరు పెరుమాళ్ళది, నోరు తనది

పేరు పెన్న మోసినది, ఒళ్ళు నేల మోసినది

పేరు పెనిమిటిది, అనుభవం మామగారిది

పేరు పెద్దతికం, చెప్పులమోత

## పై

పైన పండ్లు, లోపల పుచ్చుకొమ్మచెట్టు

పైత్యరోగికి పంచదార లేదు

పైత్యం లేదు, శైత్యం లేదు పచ్చడం బట్ట ఇటు పారవేయండి

పైతళ్ళుక్కయితే పడరాని పాట్లు పడవచ్చునుగాని, మొగం ముడతలు పడితే చేసే దేమున్నది

పైడికొండలో బచ్చు బేరాలా

పైచాలు లేని పైరు, ఏగలి అంబలిలేని మనిషి

పై చట్టంలో పరమాన్నం, పాపరా నన్ను లేపరా అన్నట్లు

పైకం భాగవతం వారికి, తిట్లు చాకలి మంగలివాళ్ళకు

పై ఆకు రాలితే, కిందికాకు పైకొచ్చినట్లు

పైసాలో పరమాత్ముడున్నాడు

పైసా లేనివాడు పరస్త్రీ వర్జితుడు

పైసా పైసా ఏం జేస్తావంటే, ప్రాణం వంటి మిత్రుణ్ణి పగ చేస్తానందిట

పైరుకు విత్తితే గాదం మొలచినట్లు

పైరుకు ముదురు, పసరానికి లేత కావాల

పైరు మార్చిన పంట పెంపు

పైరు నిడినవాడు బహుసౌఖ్యవంతుడే.

పైరు పలుచనైతే పాతళ్ళు నిండుతవి, మెండైతే వాములు దండి

పైరుగాలి తగిలితే పంట ఉరవు

పైరకు రాగులు, భాగ్యానికి మేకలు

పైపై నెరిమించు కేసరికి పక్కెర వేయవచ్చునా

పైన మంట, కింద మంట, కడుపులోమంట, కాలు నిలిపితే ఖామందు తంట

పైన పొయ్యే పక్షియీకలు ఎన్ని అన్నట్లు

పైన పడ్డమాట, మడిని పడ్డనీరు

పైన పటారం, లోన లొటారం

## పొ

పొట్టి తోకగల కోడె పొడిచినా నడవదు

పొట్టి గట్టి, పొడుగు లొడుగు

పొట్ట పైరుకు పుట్టెడు నీరు

పొట్ట నిండ చీరికలు- వట్టికాళ్ళ కురుపులు

పొట్టి తిప్పలకు జేరి పోతు లాడించాలి

పొట్టకు పుట్టెడుతిని, అట్లకు ఆదివారం రమ్మన్నట్లు

పొట్టకిచ్చినా, బట్టకిచ్చినా భూదేవే

పొట్ట కరుకులు తిన్నవారికి ఊచబియ్యాలు ఎట్లా వస్తాయి

పొట్టయినా, తిని పుట్టింట కాపురం చేయాల

పొగాకు అడుక్కోవాలి, అందలం బయట పెట్టరా అన్నట్లు

పొగలోనుండి సెగలోకి వచ్చినట్లు

పొగతోటకు పొడినేల

పొగడ్తకు పెరుగరాదు తెగడ్తకు తరుగరాదు

పొగచుట్టకు సతిమోవికి ఎంగిలి లేదంటారు

పొక్కటి రాళ్ళకు పోట్లాడినట్లు

పొంగేపాలు, వెలిగే దీపం ఆర్పరాదు

పొంగేకాలానికి బలుసు, క్రుగ్గే కాలానికి మామిడి

పొంగిన పాలు పొయ్యిపాలు

పొంగినదంతా పొయ్యిపాలే

పొద్దుకలుగ లేచినందుకు, బాట తప్పినందుకు సరిపోయింది

పొదుగెంత జారినా కుక్క గోవుకాదు

పొదుగులో ఉన్నా ఒకటే, దుత్తలో ఉన్నా ఒకటే అన్నట్లు

పొదుగులేని ఆవు పాలిస్తుంటే, నాలిక లేని పిల్లి నాకేసిందట

పొదుగు చింపిన  పసరం పోతు నీనుతుందా

పొదుగు కోసి పాలు తాగినట్లు

పొత్తుల మగడు పుచ్చి చచ్చెను

పొత్తుమాట పొసగని మాట.

పొత్తుకు మళయాళం, సంబంధానికి సాంబారు

పొడువలేని బంటు చేతిది ఈటైతే నేమి, తెడ్డయితే నేమి.

పొడు మెక్కించే ముక్కు, పొగపీల్చే నోరు శుభ్రంగా ఉండవు

పొడుగు గాలికి చేటు, పొట్టి నీటికి చేటు

పొట్లపాదికి పొరుగు గిట్టదు

పొట్లకాయకు రాయికడితే చక్కనగును గాని, కుక్కతోకకు గడితే ఫలమేమి.

పొట్టివాని నెత్తి పొడుగువాడు కొట్టె, పొడవువాని నెత్తి దేవుడు కొట్టె

పొట్టివానికి మితిలేని పొలతి వాంఛ

పొట్టివానికి పుట్టెడు బుద్ధులు

పొట్టిరాజు పోతరాజు కొలువువలె

పొట్టిదాని గట్టితనం పట్టెమంచం ఎక్కినప్పుడు చూడు.

పొరుగింటి అట్లకు నెయ్యి కాచినట్లు

పొరుగింటి అట్లకు తిమ్మనం కాచుకుందట

పొరుగింట చూడరా నా పెద్దచెయ్యి

పొరుగమ్మ సరిపెట్టుకుంటే, ఇరుగమ్మ ఉరిపెట్టుకుందట.

పొయ్యి సెగ పొంతకుండకు తగలకపోదు

పొయ్యిలో పిల్లి ఇంకా లేవలేదు

పొయ్యి ప్రక్క కెన్న ముద్దవలె

పొయ్యి ఊదినమ్మకు బొక్కెడు..... బూడిద

పొయ్యిఊదలేనమ్మ ఏడుమనువులు పోయిందట

పొయ్యి ఊదమంటే కుండ బద్దలు కొట్టాడట.

పొయ్యి అరిస్తే బంధువులరాక- కుక్క అరిస్తే కఱవురాక

పొయ్యిలో చెడ్డదినంలో వేయాలి. పెండ్లిండ్లు మంచిదనంతో చేయాలి

పొయింది పోగా, పిడికల కుచ్చెల బట్టుకొని ఏడ్చినట్లు

పొమ్మనలేక పొగ బెట్టినట్లు

పొద్దేమో గడిచిపోతుందిగాని, మాటమాత్రం నిలిచిపోతుంది

పొద్దు పొడుపున వచ్చిన వాన, పొద్దుగూకి వచ్చిన చుట్టం పోరు

పొద్దు తిరుగు పువ్వు బుద్ధికి- పొద్దుకు నిలకడలేదు

పొద్దు తిరుగుడు, డొంక తిరుగుడు

పొద్దుటిది పొట్టకు, మాపటిది బట్టకు

పొద్దుట లేవని కాపుకి పొలం ఇచ్చేది గడ్డే

పొద్దు పోదు, నిద్రరాదు, పద్మాక్షీ, ఒక పాటయినా పాడవే అన్నట్లు

పొద్దుగాని పొద్దులో పెద్దిగాని పెళ్ళి.

పొల్లు దంచిన బియ్యము, తెల్లని కాకి లేవు

పొల్లుకట్ట దంచి పోగు చేసుకున్నట్లు

పొలములోని ఆబోతును పులిగొన్నట్లు

పొర్లించి పొర్లించి కొట్టినా, మీసాలకు మన్ను కాలేదు అన్నాడట.

పొరుగూరు పోగానే పోవునా దుర్దశ

పొరుగూరి చాకిరి, పొరుగూరి వ్యవసాయం, తనను తినేవే కాని, తాను తినేవి కావు.

పొరుగూరికి పోతే పోతుందా పాపం

పొరుగూరును నమ్ముకోగాక పొద్దుమునగా పండుకోబాక.

పొరుగుది అట్లు పోసితే, యింటిది పోరెలు పోస్తుంది

పొరుగింటి బిడ్డనుదించి, నీటి లోతు జూచినట్లు

పొరుగింటి బాన పాడి కంటె, తన ఇంట గిద్ద పాడి మేలు

పొరుగింటి పొయ్యి మండుచున్నదని తన పొయ్యిలో నీళ్ళు పోసుకొన్నట్లు

పొరుగింటినెయ్యి పెండ్లాము చెయ్యి

పొరుగింటి కలహం విన వేడుక.

## పో

పోయే కాలానికి అపరబుద్ధి

పోయిన మగడు పోయినా, పొన్నకాయలా గుండు కుదిరింది

పోయిన నీళ్ళకు కట్ట బెట్టినట్లు

పోయినది ఒర,ఉండేది కత్తి

పోయిన చోటెల్లా పొగాకే అడిగితే

పోయిన కంటికి మందు వేయబోతే, ఉన్న కన్ను ఊడ్చుక పోయిందట.

పోతున్నానంటే నీయంత పోతుకు మేతేడ తెచ్చేది అన్నాడట.

పోతూ పారవేస్తూ పోయి, వస్తూ ఏరకతినే రకం.

పోతురాజు ఇష్టమా,పొట్టేలుఇష్టమా

పోతా, పోతా అన్నోళ్ళకు పోకడలేదు, చస్తా చస్తా అన్నోళ్ళకు చావులేదు

పోడిమగల నాడె పొరుగింటి పొందు

పోట్లాడే కోళ్ళు పొడిచినా పోవు

పోచమ్మకు, కందూరు పీర్లకు బోనాలు

పోగా పోగా పైమీద బట్ట బరువవుతుంది

పోకిరీకి పోలీసు, చదువురానివాడికి సర్వే

పోకలు నమలుచు ఆకులు చేబూని సున్న మడుగువాడు శుద్ధ విధవ

పోకల కుండ చట్రాతి మీద పగుల గొట్టినట్లు

పోకముడి విప్పుతూ, కోక వెల అడిగినట్లు

పోలేరమ్మ పెండ్లిలో పోతురాజు పెత్తనం

పోలేరమ్మది చినగదు, పోతురాజుది విరుగదు

పోలేరమ్మ దిగివచ్చితే పొలంకాపు కేమిభయం

పోలేరమ్మకు పొయ్యేదిలేదు, పోతురాజుకు వచ్చేదీ లేదు

పోలుగాడి చెయ్యి బొక్కలో పడ్డట్టు

పోలీ పోలీ నీ భోగ మెన్నాళ్ళు అంటే, మా అత్త మాలపల్లి నుంచి వచ్చే దాకా అన్నాడట.

పోలికివచ్చిన భోగానికి, పొట్టేలుకువచ్చిన రోగానికి తిరుగులేదు

పోలనాటిలో పోకకు పుట్టెడు అమ్మితే, ఆ పోకా దొరకక పొర్లి పొర్లి ఏడ్చిందట.

పోరులేని గంజి, పుడిసెడైనా చాలు.

పోరునష్టం, పొందులాభం

పోరుచాలక పొయ్యి దగ్గఱ పండుకొంటే, బొంత కాలిపోయె నారాయణా.

పోరు గాలితో దీపంబెట్టి నా పాతివ్రత్య మహిమ అన్నట్లు

పోలిన పొరుగు, రాచిన కుండలు మనవు

పోరానిచోట్లకు పోతే, రారాని నిందలు రాకమానవు

పోరాని చుట్టము వచ్చాడు, బొడ్డువంచి తమలపాకులు కోయమన్నట్లు

## పౌ

పౌర్ణమికి పూజించి, అమావాస్యకు ఆరగిస్తవి

పౌరుషానికి పాత్రం మెడకు కట్టుకొన్నట్లు

పౌరుషం లేక దైవం అనుకూలించదు.

## ప్ర

ప్రసూతి వైరాగ్యం, పురాణ వైరాగ్యం, శ్మశాన వైరాగ్యం అభావ వైరాగ్యం

ప్రసూతి వైరాగ్యం ఒంటిపచ్చి ఆరినదాకే

ప్రసాదానికిముందు, పనికి వెనుక

ప్రసాదానికి బలిష్టం, పనికి మీ అదృష్టం

ప్రయాణాలు అబద్ధం, ప్రసాదాలు నిబద్ధం

ప్రయాణాల వారి హడావుడి కంటే, పెట్టేలు మోసేవారి హడావుడి ఎక్కువ

ప్రభగిరిపట్నం తాటిచెట్టువలె

ప్రపంచమంతా ధర్మపరాయణమైతే శౌర్యానికే తావుండదు

ప్రదక్షిణాలు చేస్తే బిడ్డలు పుడుతారంటే, చుట్టు చుట్టుకు కడుపు చూచుకొన్నదట.

ప్రథమ చుంబనం-దంత భగ్నం

ప్రథమ కబళంలోనే మక్షికాపాతం

ప్రతిష్ఠకు పెద్దనాయుడు చస్తే, ఈడవలేక ఇంటిల్లపాది చచ్చారట

ప్రజ్ఞలేని శౌర్యం- పదునులేని ఖడ్గం

ప్రజలమాటే ప్రభువు కోట

## ప్రా

ప్రాసకేడ్వానే కూసుముండా అన్నట్లు

ప్రాయానబెట్టిన వంట- ప్రాయాన గన్న కొడుకు

ప్రాయము వస్తే పందిపిల్ల కూడా బాగుంటుంది

ప్రాతబడ్డ బావినీరు, మేకలపాడి రోత

ప్రాతదొంగ పట్టుబడకపోడు

ప్రాణమున్నప్పడే పంతాలు నెరవేఱుతాయి

ప్రాణములేని వానికి బంగారుతలపాగ జుట్టిన ప్రయోజనమేమి, ఆణి వజ్రభూషణ మురమున బెట్టనేమి

ప్రాణం మీదికి వచ్చినప్పుడు, పంచాంగంచూచి మందు పోస్తారా

ప్రాణం పోయేటప్పుడు కూడా త్రాచుపడగ దించదు

ప్రాణం పోయినా మానం దక్కించుకోవలె

ప్రాణముండేవరకు భయం లేదు

ప్రాణముంటే బలుసాకుతిని బ్రతుకవచ్చు

ప్రాణముంటే ఉప్పుగల్లమ్ముకొని బ్రతుకవచ్చు

ప్రాక్టీసులేని ప్లీడరు దేశాభిమాని అయినట్లు

## ప్రి

ప్రియములేని కూడు పిండపు కూడురా

ప్రియం మహాలక్ష్మి, చౌక శనేశ్వరం

## ప్రీ

ప్రీతిలేని కూడు పిండాకూడు

ప్రీతితో పెట్టింది పిడికెడైనా చాలు

## ప్రే

ప్రేమలేని మాట పెదవిపైనే ఉండును

ప్రేమ గుడ్డిది

ప్రేమ అమ్మేదికాదు, కొనేదికాదు, ప్రేమవెల ప్రేమే

## ప్రో

ప్రోలులోనే లేకపోతే, పాడుగునా ఉంటుందా

## ఫ

ఫలానికి తగిన బీజము, నేలకు తగిన నీరు

ఫరవాలేని చుట్టం వచ్చింది, పాతచేట గొడుగు పట్టమన్నట్లు

ఫణివాతబడని ప్రభంజనమా

## ఫా

ఫాల్గునమాసపు వాన పదిపనులకు చెఱుపు

## బ

బంగు తిన్న కోతివలె

బంగారు మనిషి ఊరేగడానికి వెడితే, ఇదే సందని భజంత్రీలు పారిపోయారట.

బగబలమనువాని పంచనుండవచ్చునుగాని, నాలిముచ్చునట్టింటనుండరాదు

బంగారు బాగుగా పది వన్నెగాకుంటె, అంగలార్చుచు బచ్చు వాడుకోనేల.

బంగారు పొల్లునదిగాని, మనిషి పొల్లులేదు

బంగారు చెప్పు లైనా కాళ్ళకే తొడగాలి

బంగారు గాలానికే బంగారు చేపలు పడవు

బంగారుకే రంభ చిక్కుతుందా

బట్టతలలకూ మోకాళ్ళకూ ముడివేసినట్టు

బంగారు కరగను వెలిగారం తప్పనట్లు

బంగారమునకు తావి అబ్బినట్లు

బంగారముంటే, సింగారానికి కేమి తక్కువ

బంగారపు పళ్ళానికైనా  గోడ చేర్పుండవలెను.

బంగారం పట్టితే మన్ను, మన్ను బట్టితే బంగారం అయినట్లు

బంగారం పోయిన తర్వాత బట్ట చుట్టమా

బంగారం కొద్దీ సింగారం

బంక చెక్కలు, జింక తోలు, పాయిల కూర.

బంధువుడను సరేగాని, పైరులో చేయి పెట్టవద్దు

బంధువయితే మాత్రం బంధాలు తొలగిస్తాడా

బందేడు పచ్చీ, కోడలు కొత్తా లేదు

బందెలో పాయసం కంటే బయట సజ్జరొట్టె మేలు

బందెపోటుదొంగ ప్రాణమునో ధనమునో హరిస్తే, పెండ్లి యీ రెంటినీ హరిస్తుంది.

బందిపోటు తరిమినా, గొఱ్ఱెలమందలోనికి పోరాదు

బందుమూల మెరిస్తే, బక్కగొడ్డును అమ్మిస్తుంది

బందరు బడాయి, గుంటూరు లడాయి

బంతిలో చిక్కింది భైరనబోకి

బయట తన్ని ఇంట్లో కాళ్ళు పట్టుకొన్నట్లు

బంతికే రావద్దంటే, విస్తరాకు తెమ్మన్నట్లు

బండెడు ధనమిచ్చినా, బావమరిది లేని చుట్టరికం పనికిరాదు

బండెక్కి సివాలాడుతూ, బావగారు చూస్తారని భయపడ్డట్లు

బండివాడు బడ్డోడు వెట్టోడు

బండవానికి పిండి యోచన ఏమిటి

బండ్రవాండ్రు ముందు దండంబు లిడుదురు

బండన్న పెండ్లికి బడితే బాజా

బంగారు పిచ్చుక

బండతీసి, గుండు పెట్టినట్లు

బండకొయ్యకు బుద్ధి చెప్పినట్లు

బడాయి ఏమి బాపనమ్మా అంటే అమలుదారు నా అల్లుడాయగదా అన్నదట

బట్టా బాతా డౌలేకాని, నా బట్ట దగ్గర బొట్టుకూడా లేదన్నట్లు

బట్టవిప్పి నీళ్ళు పోసుకుంటూ బావగారువచ్చారని నిటారున నిల్చుందట.

బంగారు పోల్లు ఉన్నదిగాని, మనిషి పోల్లు లేదు

బట్టలో పేలాలువేయించినట్లు

బట్టప్ప, పొట్టప్ప నిలువవు

బట్టతలమ్మ పాపట తీయమన్నట్లు

బండి దొంగరికము

బట్టతలకు పేలు పట్టినవన్నట్లు

బట్టచాటు పుండు, బావగారి వైద్యం

బజారులో కొట్లాడాలి, బంతిలో భుజించాలి

బజారు బత్తెం, బావినీళ్లు

బజారున పోయేవాడిని అబ్బా అంటే ఎవరికి పుట్టావురా కొడుకా అన్నట్లు

బచ్చన కోలలు, రిచ్చన గిల్లలు

బగుళ్ళపనికి బరంతులేదు

బగబగమను వాని పంచన నుండవచ్చునుగాని, నాలిముచ్చు నట్టింట నుండరాదు

బక్కవానికి బలిసినవాడు బావ, బలసినవాడికి బక్కవాడు బావ

బక్కప్రాణం కాస్తా బావచేతుల్లో పోయిందట.

బక్కనాగు పయనం బోతే, నక్కలన్నీ గుసగుసలాడె

బంధువులకు దూరం బావికి చేరువ

బంధువులంతా ఒక్కదిక్కు, బావమరిది ఇంకొకదిక్కు

బంధువుతోనైనా పాలి వ్యవసాయంకూడదు.

బతక లేకి బడిపంతులు

బడి విడిచిని ముండ బజారుకు పెద్ద

బడివారపునక్క కుక్కల పాలానికి పోయిందట.

బడి లేని చదువు- వెంబడిలేని సేద్యం

బడితె కలవానిదే బఱ్ఱె

బడికి బెత్తం మడికి గెత్తం

బడాయి బారెడు, పొగచుట్ట మూరెడు

బడాయి బచ్చలికూరకు ధడాచింతపండు

బడాయి బచ్చన్న కూడులేక చచ్చేన్న

బడాయి బండెడు, బత్తెం గిద్దెడు

బడాయి బండెడు, బట్టలు సందెడు

బడాయి బండిమీద పోవడమేగాని బత్తానికి నూకలు లేవు

బడాయి గాలికిపోతే, గుడ్డు నేలకు ఆనిందట

బడాయికోరు బచ్చే, కూటికి లేక చచ్చె

బడాయికి బావగారు చస్తే, ఈడ్వలేక ఇంటివారందరు చచ్చారు

బడాయికిబయటపడుకుంటే, బక్కనరాలు యిక్కలాక్కు వచ్చాయంట

బడాయికి బచ్చలకూర తినకపోతే తోటకూర

బడాయి ఏమిర అన్నయ్యా అంటే పైసా లేదుర తమ్ముయ్యా అన్నాడట.

బదులుమనిషి ఉంటే, పగలు తలనొప్పి

బత్తె మెక్కడో సత్యమక్కడ

బత్తె మున్నన్ని నాళ్ళు బ్రతుకులు

బతుకు లెన్నాళ్ళు భాగ్యాలెన్నాళ్ళు

బతుకు తక్కువైనా బడాయి ఎక్కువ

బతుక లేనమ్మ నీళ్ళు లేని బావిలో నిచ్చెన వేసుకొని దూకిందట

బతుక లేక బాగోతం

బతుక నేరని బిడ్డ బారెడుండు

బతుకంత భాగ్యం లేదు

బతికే బిడ్డయితే పాసికంపు కొడుతుందా

బతికి పట్నం చూడాలి, చచ్చి స్వర్గం చూడాలి

బతికితే వైద్యుడు బ్రతుకుతాడు, చస్తే బ్రాహ్మణుడు బ్రతుకుతాడు

బతికితే భూదానం, చస్తే గోదానం

బతికితే అతిసారం, చస్తే కలరా అన్నట్లు

బతికిన బతుక్కు ఒక పంది సాకుడా

బతికిన బతుక్కి భగవద్గీత పారాయణమా

బతికితే బలిజోడు, లేకపోతే బోగమోడు

బతికి చెడిన వారితో బంధుత్వం చేయవచ్చును గాని చెడిబ్రతికిన వారితో చేయరాదు

బతికి ఉంటేగరిటెడు పాలు వుగాని, చస్తే సమాధిపై అవును కట్టేస్తా అన్నట్లు

బతకలేనివాడు బావిలో పడితే, తియ్యబోయినవాడు కయ్యలో పడ్డాడట

బతక లేనమ్మ బావిలో పడి చచ్చిందట.

బట్టెలు తినని కూరగాయలు బాపలకు దాన మన్నట్లు

బట్టె పిల్లకు బనారసు చీర

బట్టె పిల్లికాలు తొక్కితే, పిల్లి ఎలుకపై మీసాలు దువ్వినదట.

బట్టె పాతిక, బందెముప్పాతిక

బట్టెదూడ వద్ద, పాత అప్పులవాడి వద్ద ఉండరాదు

బఱ్ఱె-దూడ ఉండగా గుఱకు గుంజకు వస్తుందా

బఱ్ఱె చస్తే పాడి బయట పడుతుంది

బఱ్ఱె చవలం, బందె ముచ్చవలం

బఱ్ఱెకో బాంచె, గుఱ్ఱానికోసైసు

బఱ్ఱెకొమ్ము అంటే, ఇఱ్ఱి కొమ్మన్నట్లు

బఱ్ఱెపెంట దిన్నా పాలుకంపుగొట్టవు

బఱక సేద్యం- తురక నేస్తం

బరిగపంట-కడుపుమంట

బయిలలో ఉన్నంత బయ్యన్న గీకె

బయిలున్నంత చదివె బయ్యన్న

బయల చిత్రము వ్రాసినట్లు

బయటివాడు చూడుగేదంటే, ఇంటివాడు గొడ్డుగేదె అంటాడు.

బయటి కొకటి లోపలి కొకటి

బయటికి ఇంపు, లోపలికి కంపు

బయటపులి, ఇంట పిల్లి

బనగానపల్లె ఉరుసు, నావెంట రావే నరసు.

బహు నాయకము, బాలనాయకము స్త్రీ నాయకము

బహుతిండి బహునాశనం అన్నారు

బసవదేవునికి బడితెపూజ

బల్లి పలికిందని బావపక్కలో చేరిందట.

బలుసులేని తద్దినమున్నూ బులుసులేని యజ్ఞమున్ను లేవు

బలుసు పండితే గొలుసుల్లా కంకులు

బలిస్తేగోకి చంపుతారు, చిక్కితే నాకి చంపుతారు

బలిమిలేని వేళలో పంతం చెల్లదు

బలవంతపు బ్రాహ్మణార్థం

బలవంతపు మాఘస్నానం

బలవంతుని చేయిపడితే, బావి అయినా చూచుకోవాలి, చంక అయినా చేరాలి

బలవంతుడి సొమ్ముగాక బాపడి సొమ్మా

బలవంతాన పిల్లి నిస్తామంటే, కులమేమి, గోత్రమేమి అని అడిగినాడట

బలవంతమైన సర్పము చలిచీమల చేతజిక్కి చచ్చినట్లు

బలం ఉడిగినా, పంతముడగదు.

## బా

బాధకొక కాలము, భాగ్యానికొక కాలము

బాదేపల్లి సేట్లు, లెక్కలుచూస్తే తూట్లు

బాదరాయణ సంబంధం

బాతాకానీ వానికి బారనా, నాకూ బారనానేనా

బాడిగ గుఱ్ఱానికి సుడులు పట్టి చూచినట్లు

బాజాల సందడిలో మంగళ సూత్రాన్ని మరిచారట

బజారు రంకుకు పంచాయితీ చెప్ప పాతలంజలు వీరమాతలైరి.

బాగైన సొమ్ము లెన్ని ఉన్నా మంగళసూత్రమగునా

బాగుపడుదామని పోతే, బండచాకిరీ తగులుకొన్నట్లు

బాంచెమ్మను వెంకటమ్మ అనాలి కాలం తప్పినప్పుడు.

బావలేని కోడలు బహుభాగ్యశాలి మరిది లేని కోడలు మరీమంచిది.

బావమరిది బ్రతుకగోరును, దాయాది చావ గోరును

బావమరిదికంటే మించిన బంధువు లేడు

బావకు మరదలుపిల్లపై ఆశ

బాలుర దీవెనలు బ్రహ్మ దీవెనలు

బాల వాక్యం బ్రహ్మ వాక్యం

బాలల తుమ్ము, బాలెంత తుమ్ము మంచిది

బాల పొంగు-పాల పొంగు

బారెడు చుట్టు అయినా బాటన పొమ్మన్నారు

బారు బంగాళా, కొంప దివాళా

బారకావడివలె పడ్డావు, నీవెవడురా, మా ఇంటి దేవరకు మ్రొక్కను

బారకల్ల మీద బట్ట పడ్డట్టు

బాబుకు లేక బట్టెతో ఏడుస్తుంటే, కొడుకు వచ్చి పెళ్ళో అని అఘోరించాడట.

బాపలు తప్పినా వేపలు తప్పవు, వేపలు తప్పినా ఏరువాకా పున్నమి తప్పదు

బాపలలోచిన్న, బెస్తలలో పెద్ద

బాహ్య ధార్మికుడు ఆంతరంగిక పిశాచము

బాస బిస తప్పిలే పట్టరా తంగేళ్ళు

భాషికం మొదలు భజంత్రీలు వరకు బదులుతో పెండ్లి జరిపినట్లు

బావురుపిల్లికి చిలుకపై మొగమాటమా

బావిలోని కప్పకు గానుగ ఎద్దుకు అవే లోకాలు

బావిలోతు చూడగలం కాని, మనిషి మనసు లోతు చూడగలమా

బావి త్రవ్వగా భూతం బయట పడినట్లు

బావితప్పినవాడు, బడిం దిరిగినవాడు ఒకటే

బావికింద దున్ని బ్రతికినవాడు, చెఱువుకుంది దున్ని చెడినవాడు లేడు

బావా బావా అంటే పక్కలోకి రమ్మన్నాడట.

బావా నీ భార్య ముండమోసిన దంటే, మొట్టో అని ఏడ్చాడట.

బావా అని చూడబోతే రావా అని కొంగు పట్టుకున్నాడట.

## బి

బిచ్చానికి పోయినా బిగువు తప్పలేదు, దుప్పటి పోయినా వల్లెవాటు తప్పలేదు

బిచ్చము వేయకున్న మానెగాని, కుక్కను కట్టివేయమన్నట్లు

బిచ్చపుకూటికి శనేశ్వరం అడ్డం పడ్డట్లు

బిచ్చవాణ్ణి చూస్తే బీదవానికి కోపము

బిచ్చపుకూటికి పేదరికమా

బిచ్చగాని గుడిసె, మా అక్క చూచి మురిసె

బిచ్చగాణ్ణి పొమ్మన్నా, అత్త చెప్పాలి కోడలు పంపాలి

బిచ్చం బిడబిడ కుండలు రొడలొడ

బిగువెన ఎద్దుకే బిగువైన సేద్యం

బిగువులేని కచ్చ, బీగము లేని ఇల్లు

బిత్తరి బిడ్డను కంటే, ఎలుక ఎత్తుకపోయి వెన్ను కుప్పలో పెట్టిందట

బిడ్డలు గల తండ్రులెందరో ఉన్నారుగాని, తండ్రిగల బిడ్డలు చాల తక్కువ.

బిడ్డ సంగతి మీగాళ్ళ వాపే తెలుపుతుంది

బిడ్డ వచ్చిన వేళ, గొడ్డు వచ్చినవేళ

బిడ్డలేని ముద్దు- వానలేని వరద

బిడ్డలేని ఇంటికి ఆవుదూడ ముద్దు, ఏమీలేనిఇంటికి ఎనుముదూడ ముద్దు

బిడ్డలను కన్నమ్మా, భిక్షము పెట్టినమ్మా చెడరు

బిడ్డ బావిలో పడ్డాడంటే, చద్దికూడుతిని వస్తానన్నాడట

బిడ్డ పాముకరచి చచ్చి ఏడుస్తుంటే, విషపురుగులము- మా జోలికి వస్తే కరవక మానుతామా అన్నదట, అప్పడే బయటపడిన ఏలికపాము.

బిడ్డను దించిలోతు చూచినట్లు

బిడ్డ చచ్చినా బారసాల బాగా జరిగింది

బిడ్డ చచ్చినా పీతికంపు పోలేదు

బిడ్డ చచ్చినా తొట్లమర్లు ఉడుగలేదు

బిడ్డ ఎదిగితే కుండ ఎదుగుతుంది

బిడ్డయినా పడ్డ అయినా పుట్టాక విడిచి పెడతామా

బిడుగుచెడ్డ ముండ చీటికి ముగ్గు పెట్టిందట

బిచ్చానికి వచ్చినవాడు, అచ్చంగా కాకపోయినా, ఆ పూటకుచుట్టమే.

బియ్యపు బస్తాలు పోతుంటే లేదుగాని, చవిటి చేటలకు వచ్చిందా

బియ్యం దంచినమ్మకు బొక్కిందేకూలి

బియ్యం దంచినదానికి బొక్కిందే దక్కుట.

**బీ**

బీదవానికి మాట ఈరాదు, కలిగినవానికి చోటు ఈరాదు

బీదవాడు బిచ్చపు వాడికి లోకువ

బీర బలిసి బందికాడయినట్లు

బీదమొగంవాడా నీ బిడ్డ పెళ్ళి ఎప్పుడంటే, మొద్దుమొగంవాడా మొన్ననే అయింది అన్నాడట.

బీదలకేల బోగుబడి పెద్దరికము పెట్టబీరము

బీదకూటికి బిక్క దేవుడు

బీడున కురిసినవాన- అడవిని కాచిన వెన్నెల

బు

బుట్టలో పాముపలె

బుగతోరింట్లో పెళ్ళి, బుగ్గల తిప్పకు మల్లి

బుక్కెడు తిన్నమ్మ బూరుగు మ్రాను, చేరెడు తిన్నమ్మ చెక్కపేడు

బుఱ్ఱపిట్ట ఏడుగాండ్ల ఎద్దులను నిలిపేసినట్లు

బలుపు తీరినగాని వలపు తీరదు

బురదలో దిగబడ్డ ఏనుగును బొంతకాకి అయినా పొడుస్తుంది

బురద మెచ్చే పంది పన్నీరు మెచ్చునా

బురదగుంటలో పందివలె

బుద్ధి మరకలకున్న రద్దెకెక్కును

బుద్ధిమంతుడిని సద్ది కడితే, బొండ్రాయి దగ్గఱనే భోంచేసినాడట

బుద్ధి భూములేలుతుంటే, అదృష్టం అడుక్కతింటున్నది

బుద్ధి భూములేలాలంటే, కర్మ గాడిదలను కాస్తానంటుంది

బుద్ధి సెప్పవాడు గుద్దిన మేలయా

బుద్ధిగల జుట్టు భుజాల దాటదట

బుధవారం నాడు పులిగూడా బయలుదేరదు

బుధవారం పుట్టిన దున్న భూమినిదున్నినా, తొక్కినా పొంగి పొంగి పండుతుంది

బుడ్డను నమ్మి ఏటిలో దిగినట్లు

బుడ్డది చిక్కినా కష్టమే, బలిసినా కష్టమే

బుడ్డగోచి కన్న మించిన దారిద్ర్యం లేదు, చావుకన్న మించిన కష్టం లేదు

బుడ్డకూ, భూతానికీ ఒకే మంత్రమా

బుడ్డ ఎంత పెద్దదైనా ముక్కాలుపీటకాదు, బడ్డు ఆయుధం కాదు.

## బూ

బూర్లెగంపకాడ పొర్లుదండాలు

బూరుగ పండును నమ్ముకొనిన చిలుకకు దూదే దక్కినట్లు

బూరెదర్శనం బువ్వకోసరమే

బూరుగుచెట్టెంత పొడవుగా ఎదిగినా చిలుకకు ఫలవృత్తి కలుగబోదు

బూనాచి మాటలు బూడిదకు కూడా రావు

బూతు లేకున్న నీతి లేదు

బూడిదలో పోసిన పన్నీరు బుడ బుడ

బూడిదలో చేసిన హోమంవలె

బూటాలకం దాసరికి బుఱ్ఱనిండా నామాలే

బూటకానికి బుడ్డ దిగితే, ఆవిలిస్తే అవిసి పోయిందట.

బూచీలకు బెదురునా, బుగుడూరు సంత

బూకటికి బుద్ధిలేదు, వేకటికి సిగ్గులేదు.

## బె

బెల్లపు పిళ్ళారికి ముడ్డిగిల్లి నైవేద్యం పెట్టినట్లు

బెల్లమున్నచోటే యీగలు ముసిరేది

బెల్లం అని అరచేత వ్రాసి నాకిన తీపగునా

బెదరించి బెదిరించి బెల్లపు కుండకు తూటు పొడిచిందట

బెదిరించి బెండకాయ పులుసు పోసినట్లు

బెత్తలకు బేడలచారు, మాయింటిలో చింతగుగ్గిళ్ళు

బెడసి ముందుకు పడడు, జడసి వెనక్కు పడడు

బెండ్లు మునిగి, గుండ్లు తేలినట్లు

బెస్త పెగ్గెలు ఊబగమని విరదాళ్ళు

బెల్లము వండినపొయ్యి- ఇంగువ కట్టినగుడ్డ

బెల్లము పారవేసిచేయి నాకినట్లు

బెల్లము కొట్టిన గుండ్రాయివలె

బెల్లము ఉన్నంత సేపే ఈగలు ముసిరేది

బెల్లము ఉందా అంటే, అల్లము ఉంది అన్నట్లు

బెల్లము ఉందని మోచేతిదాకా నాకినట్లు

బెల్లమని అరచేత వ్రాసి నాకితేనోటికి తీపి కలుగుతుందా

బెల్లపు వినాయకుని ముడ్డిగిల్లి నైవేద్యం పెట్టినట్లు

బెల్లపు పొయ్యికి ఈగలే నిదర్శనము

## బే

బేగడరాగం మీగడతో సమానం

## బొ

బొంకరా బొంకరా పోలుగా అంటే, ఎద్దు అడుగులో ఏడు కొరమీనులు అన్నాడట.

బొంకరా, బొంకరా పోలుగా అంటే, ఎద్దు గిట్టలో ఏడు చావిడాలు అన్నాడట.

బొంకరా గురవా అంటే గురజాల దోమలు గురిగింజ లంతేసి అన్నాడట.

బొంక నేర్చి, అంకు నేర్వాల.

బొమ్మకు మొక్కినా నమ్మక ముండవలె

బొద్దాకు తింటే, బుద్ధి పెరుగునన్నట్లు

బొట్ల బొట్లాకొండ, బోనీలకొండ, నెమిలమ్మ గ్రుడ్లయితేనే నెరుగునమ్మ

బొట్టు పసేగాని, బోనం పసలేదు

బొట్టు కట్టితేగాని ముండమొయ్యదు

బొటనవేలికి సున్న మైన దేమయా అంటే బోర్లపడినానులే అన్నాడట.

బొచ్చు కాలిస్తే బొగ్గులగునా

బొగ్గులలో రామచిలుకవలె

బొగ్గులలో మాణిక్యం వలె

బొగ్గులకై కల్పతరువు పొడిచినట్లు

బొగ్గు పాలగడుగ పోవునా నైల్యంబు

బొక్కిసలో కొఱకంచు వలె

బొక్కలో పిల్ల, డొక్కలో పిల్ల

బొక్కలో నిద్రబొయ్యే నక్క కలలో తన వాతబడే కోళ్ళను లెక్కబెట్టుకొన్నట్లు

బొందల కుంటకు నల్లేరు మోసినట్లు

బొంత కుట్టుకున్నవాడు కప్పుకోలేడా

బొండు మల్లెలు బోడిముండ కెందుకు

బొంగు లొట్టయినా, కణుపు గట్టి

బొంగలు తిన్న నోరు, ఆడిపోసుకున్న నోరు ఊరుకోవు

బొంకరా బొంకరా పోలుగా అంటే, టంగుటూరి మిరియాలు తాటికాయలంతేసి.

## బో

బోసిపంటికే దోకెడు నూనె ఎట్లా తెత్తునుగాని

బోసినోటివానికి పేలపిండి ప్రీతి

బోలెడు తిట్లయినా బొక్కెడు కొట్టులు కావు

బోయవాడి కొకడే ప్రభువా, బోగందానికి ఒకడే మగడా

బోనులో పడ్డ సింహం వలె

బోదనం కొట్టితే రాజనం పండును

బోడెద్దుకు పోట్లు మప్పినట్లు

బోడిముండకు తలసుళ్ళు వెదకినట్లు

బోడిమాను గాలికి మిండడు

బోడినెత్తిన టెంకాయ కొట్టినట్లు

బోడిపెత్తనం తంబళ్ళ దొరతనం

బోడిపెత్తనం- కోడికునుకు

బోడితలలకు ముడి వేసేవాడు

బోడితలకు, బొటనవ్రేలికి ముడి పెట్టినట్లు

బోడితలకు బొండు మల్లెలు ముడిచినట్లు

బోటికినీటు- కూటికేచాటు

బోగముదాని వలపు, బొగ్గు తెలుపులేదు

బోగందాని తల్లిచస్తే, అందఱూ పరామర్శించే వాళ్ళేగాని, బోగందే చస్తే తొంగి చూచే వాళ్ళుండరు

బోగందాని చళ్ళకు సంత సొరకాయ గోటిగాట్లు ఎక్కువ

బోగంవీధి కొల్లబోయిందంటే, సన్నాసులు గోచులు విప్పకొని బయలుదేరినారట

## బ్ర

బ్రహ్మ వ్రాసిన వ్రాలుకు ఏడువనా, రాగుల సంకటికి ఏడువనా

బ్రహ్మ వ్రాసిన వ్రాత చెఱిపేవాడు లేడు

బ్రహ్మయాలితాడు పంది రేవునదెంచ

బ్రహ్మ తలిస్తే ఆయుస్సుకు కొదువా, మొగుడు తలిస్తే దెబ్బలకు కొదువా

బ్రహ్మజ్ఞానులవారు వచ్చారు, పట్టుబట్టలు భద్రం

బ్రహ్మచారీ శతమర్కట

బ్రహ్మచారి ముదిరినా, బెండకాయ ముదిరినా, లంజ ముదిరినా పనికిరాదు

బ్రహ్మకైనను పుట్టురిమ్మ తెగులు

బ్రహ్మంవంటి గురువుంటే సిద్దయ్యవంటి శిష్యుడు ఉండనే ఉంటాడు

బ్రమిసి బాపనయ్యను పోతే, శుక్రవారం చూపరాదన్నాడట

బ్రతుకు లెన్నాళ్ళు భాగ్యాలెన్నాళ్ళు

బ్రతుకుటకు తినవలెనుగాని, తినుటకై బ్రతుకరాదు

బ్రతుకలేనివాడు బడిపంతులైనట్లు

బ్రతుకలేని వాడా బడి పెట్టుకోరా

బ్రతికిన బ్రతుక్కు భగవద్గీత పారాయణమా

బ్రతికిన బ్రతుకు చెప్పకొందాము, బయట ఎవరు లేకుండా చూడమన్నాడట.

బ్రతికిన బ్రతుకు చావులో తెలుస్తుంది

బ్రతికి బావగారినీ, చెడి స్నేహితుని చేరాలి

బ్రతికి ఉంటే బలుసాకు ఏరుకొని తినవచ్చు

బ్రతకని బిడ్డ బారెడు

## భ

భగవద్గీత పుచ్చుకుంటారా అంటే, కడుపు నిండింది ఇంక తినలేను అన్నాడట.

భగవంతా నాకేం చింత అంటే, ప్రొద్దున లేస్తే పొట్టదే చింత.

భక్తి వచ్చినా పట్టలేరు, పగ వచ్చినా పట్టలేరు

భక్తిలేనిపూట పత్రిచేటు

భక్తి కలుగు కూడు పట్టెడైననుచాలు

భంగు తాగేవానికి హంగుగాళ్ళు పదిమంది.

భర్తవర్తనంబె సతికి గ్రాహ్యంబు

భర్త లోకం తన లోకం, కొడుకు లోకం పరలోకం

భర్త బడాయి భార్య మీదనే

భరతుడు పట్నం రాముడు రాజ్యం

భరతుడికి పట్టాభిషేకం, రాముడికి రాజ్యము

భరణిలో బండలు పగులును, రోహిణిలో రోళ్ళు పగులును

భరణిలో పుట్టితే ధరణి ఏలును

భరణి కురిస్తే ధరణి పండును

భరణికార్తెలో చల్లినా నువ్వుచేను కాయకు బరిగెడు గింజలు

భరణికార్తెలో చల్లిన కాయకు చిప్పెడు మంట

భయానికి తగినట్లు కోట కట్టుకోవలె

భయమైన ఉండాల, భక్తైనా ఉండాలి

భయపడి పరుగెత్తేవానికి వారశూల అడ్డమా

భయంగల మరదలు బావముందు బుఱ్ఱు మందట.

భజన చేయువాడు భక్తుండు కాడయా

భట్టాచార్యుల వట్టలు కాగానే, తిరుచూర్ణపు బుఱ్ఱలగునా

భటుడు వెంట లేక ప్రభుడు శోభింపడు.

## భా

భాషలెల్లవేరు పరతత్త్వ మొక్కటే

భాషకు తగిన వేష ముండాలి

భాస్కరాచార్యుల వెంట్రుకలైతే మాత్రం, వీణకు తంతు లవతవా

భావయ పున్నమికు పరగళ్ళు పచ్చబడతాయి

భార్యమాట బ్రతుకు బాట

భార్యచేతి పంచభక్ష్య పరమాన్నంకన్నా, తల్లిచేతి తవిటిరొట్టె మేలు

భార్య అనుకూలవతి అయితే సుఖి అగును లేకుంటే వేదాంతి అగును.

భారంపైన బడినప్పడే బరువు దెలిసేది

భారంలేని బావ చస్తే, దూలం పడ్డా దుఃఖం లేదు

భావలవలపు వేముల తియ్యదనములేదు

భానునరయ దివ్వెపట్టివెదకురీతి

భాగ్యహీనునకు ఫలము లభించునా

భాగ్యవశముగాని బ్రతుకులు లేవయా

భాగ్యముంటే, బంగారం తింటారా

భాగీరథి పిచ్చుగుంటమీద పారినట్లు

## భి

భిక్షాధికారి అయినా కావాలి, లక్షాధికారి అయినా కావాలి

భిక్షం బిడబిడా అంటే, దొంతులు లొడాలొడా అన్నాయట.

## భూ

భూములిచ్చినట్లు భూపతు లీయగలరా

భూమినీ రాజునీ కాచుకున్న వాడు చెడడు

భూమిని చూర్ణం చేస్తే, పట్టెడెరువే పుట్టెడు పండిస్తుంది.

భూమి కొత్తదైనా భూమెలు కొత్తవా

భూమి కొత్త అయితే భోక్తలు కొత్తా

భూదేవి అల్ప సంతోషి, కాస్త కట్టుతో గిలిగింత పెట్టగానే నిండుపంటతో కలకల లాడుతుంది.

భూతాలకు బుద్ధిలేదు, నరునకు బద్ధం లేదు.

## భో

భోజునివంటి రాజుంటే, కాళిదాసువంటి కవి ఉండనే ఉంటాడు

భోజనానికి వద్దంటే, పట్టుచీర కట్టుకొని వస్తానన్నట్లు

భోజనానికి వచ్చి, పొయ్యి త్రవ్వినట్లు

భోజనానికి నేనూ, మాబొప్పడు, లెక్క చెప్పను నేనొక్కడనే అన్నాడట

భోజనం చేసిన వానికీ అన్నం పెట్టవేడుక, బోడితలవానికి తలంట వేడుక

భోగాపురం బొల్లి మేఘాలు, అక్షయపాత్ర కనుగ్రహమా

భోగములకెల్లను నెచ్చెలి జవ్వనంబు

## భ్ర

భ్రమరంబు తనరూపు క్రిములకిచ్చిన రీతి

## మ

మంచిగా ఉంటే నేను చేశాననుకో, మంచిగా లేకుంటే మావాడు చేశాడనుకో.

మంచి కొంచెమైనా చాలు, విత్తనం చిన్నదైనా చాలు!

మంచికి పోతే మంచినీళ్లు గూడా పుట్టవు.

మంచికి పోతే చెడ్డ ఎదురయినట్లు.

మంచి పగడాలు చూపి, మాయ పగడాలు అమ్మినట్లు.

మంచి కాలానికి మామిళ్లు, చెడుకాలానికి చింతలు (కాయుట)

మంచి ఉల్లిగడ్డకు మంచి బొడ్డు.

మంచ మెక్కి వావి తడవినట్లు.

మంచమెక్కి వరుస లడిగినట్లు.

మంచమెక్కినమీదట మర్యాదలేల?

మంచముమీద ఉన్నంతసేపు మగడు, కిందికి దిగితే యముడు.

మంచముపై ముసుగులు, మనసులో విసుగులు.

మంచి వానికి మరణమే సాక్షి.

మంచ మున్నదగ్గటే నీళ్ళాడమన్నట్లు.

మంచమున్నంత వరకు కాళ్ళు దాచుకోవాల.

మంచము కోళ్ళకు, మాతామహులకు ముడివేసినట్లు.

మంచము అల్లలేని మగవాడు - మజ్జిగ చిలకలేని ఆడది.

మంగళవారంనాడు మండెలు వేయకూడదు.

మంచివానికి మాట్లాడనిదే మందు.

మంత్రము లేని సంధ్యకు మరి చెంబెడు నీళ్లు.

మంచివాని కొకమాట, మెరకు కొక ప్రే(ప)టు.

మంచివాడైనందుకు మరణమే సాక్షి.

మంచివాడు మంచివాడంటే, మదురెక్కి ఉచ్చ పోశాడట!

మంచివాడు మంచివాడంటే, మంచమెక్కి గంతులు వేశాడటా.

మంచివాడు మంచివాడంటే, మంచమంతా కంతలు చేసినాడు.

మంచిమాటకు మంది అంతా మనవాళ్లే.

మంచి మంచి వారంతా మడుగులో మునిగితే, కోణంగి దాసరి కోనేటలో మునిగెనట?

మంచి మంచి ముహూర్తాలు మీ ఇంట్లోనూనా? మాచకమ్మ సమర్తలు మా ఇంట్లోనూనా?

మంచి ప్రాణానికి మండలం వఱకు భయం లేదు.

మంచి పెంపు చెడ్డలోతు అన్ని దేశాలలో అన్ని జాతులలో సమానం.

మంచి నోరు చేదు మింగినట్లు.

మక్షీకి మక్షీ.

మంచి దున్నపోతయినా మందకొడి ఎద్దుకు సరికాదు.

మంచి చేసిన ముంగికి ముప్ప వచ్చినట్లు.

మంచి చెడ్డలు పడుగు పేకలు.

మంచిచెడ్డలు దేవుని కుడి ఎడమ చేతులు.

మఖలో పుట్టి పుబ్బలో పోయినాడు.

మంచిగొడ్డు కొకదెబ్బ, మంచి మనిషి కొక మాట.

మంత్రసాని పనికి ఒప్పకున్నప్పడు, బిడ్డవచ్చినా పట్టాల, ఏమి వచ్చినా పట్టాలి.

మంత్రసాని దెప్పలు, అత్తగారి సాధింపులు.

మంత్రసాని తనానికి ఒప్పుకున్న తరువాత, ఏది వచ్చినా పట్టాలి.

మంత్రజలముకంటె మంగలి జల మెచ్చు.

మఖ పురిమితే, మదురు మీది కర్ర అయినా పండును.

మంత్రంలో పసలేకపోయినా తుంపర్లకు ఏది వచ్చినా పట్టాలి.

మంత్రజలము కంటె మంగలి జల మెచ్చు.

మంత్రంలో పసలేకపోయినా తుంపర్లకు తక్కువలేదు.

మగడు వల్లనమ్మను మారీ వల్లదు.

మంత్రం లేని తీర్థం మరి బుక్కెడు.

మంత్రం చెప్పను మల్లుభట్లు, తినేదానికి తిప్పంభట్లు

మంటిలో మానెడు, ఇంటిలో పుట్టెడు.

మగ్గానకు వక రాయి మరవకుండా పట్టండి.

మంటపనికైనా ఇంటివాడే వెళ్లాలి.

మంచివాని చావు మరణంలో తెలుస్తుంది(పుణ్యపాలకు సుఖదుర్మరణాలని)

మంచివాని గుణం మాసం దగ్గ, సత్యవంతుడి గుణం చావుదగ్గఱ తెలుస్తుంది.

మంచివానిమాటే మందు.

మంచివారి దగ్గఱకు మంచివారిని పంపినారు, నీ దగ్గరకు నన్ను పంపినారు

మంచు కుంచాల కొలిచినట్లు.

మంచుకుపెట్టిన పందిళ్లు ముసారాకు ఆగునా?

మట్టి తిన్న పాముపలె ఉన్నాడు.

మంచకు వేసిన పందిళ్లు వాన కాగునా?

మంజులాలాపము లేని కావ్యము, విలాసములేని వధూటి.

మంటి ఎద్దయినా మా ఎద్దే గెలవాలి.

మట్టు మీరిన మాటకు మారు లేదు.

మంటిదేవునికి మజ్జనమే సాక్షి (సైకతలింగాలైన ఏకామ్రేశ్వరుడువంటి వారికి అభిషేకాలుండవు)

మకరాంకు కేళికోర్చిన ముకురానన మల్లయుద్ధమున కెట్లు ఓపు.

మకరందపానంబు మధుకరాళికిగాక జోరీగలు జుర్రగలవా.

మంధైనా కావాలి. ముంధైనా కావాలి.

మందూలేదు గుండ లేదు, తుపాకి పట్టుక కాల్చమన్నట్లు.

మందూమాకిడి గండమాల మాన్పగలేదు చక్కచేయగలడె నక్కమోర.

మణులు చెక్కిన సంకెళ్లు.

మందుగాని మాకులేదుగాని, కూర్చువాడొక్కడే కొదువ.

మందుకు పోయినవాడు మాసికానికి వచ్చినట్లు.

మందుకు పథ్యం మాటకు సత్యం.

మంది యెక్కువయితే (మోపయితే) మజ్జిగ పలుచన.

మతిలేని మాట, శ్రుతి లేనిపాట.

మంచి మాటవిని మనువుపోతే, మళ్ళి వచ్చేసరికి ఇల్లు గుల్లయింది.

మంది పలుచనైతే, గంజి చిక్కన అవుతుంది.

మందిని ముంచి మసీదు కట్టినట్లు.

మందికి చెప్పాను కానీ, మనకు చెప్పానా?

మనమెరగని చెవులకు మద్ది కాయలా.

మందలింపు బెడిస్తే ముప్ప.

మందబలం చూచి కుక్క మెరుపుతుంది.

మందగుది ఎద్దు నడక, నత్తిమాటలు మొదట సాగవు.

మంత్రాలు తక్కువ, తుంపరులెక్కువ.

మంత్రాలకు మామిడికాయలు రాలుతాయా?

మంత్రాలబువ్వ కడుపులోనికి పోతే యంత్రాలు చేయిస్తుంది. యంత్రాలబువ్వ కడుపులోనికి పోతే తంత్రాలు చేయిస్తుంది.

మనమడు నేర్చుకొన్నట్టు, అవ్వకు దురతీరినట్టు.

మగ వాని పెండ్లా? ఆడదాని పెండ్లా? అంటే అదేమో నాకు తెలియదు. గాడి పొయ్యి దగ్గర కాస్తవేస్తే గతికి వచ్చినాను అన్నాడట?

మగవాడు తిరుగక చెడును, ఆడది తిరిగి చెడును.

మగబయసి లేని మీసమెందు కంటే, ఎరుపు, నీళ్లు లేకుండా అట్లే ఎదిగే వాటికి నేనేమి చేసేది అన్నాడట.

మగ బయసి లేని మీస మెందు కంటే, ఎరుపు, నీళ్లు లేకుండా అట్లే ఎదిగే వాటికి నేనేమి చేసేది అన్నాడట.

మగనిసొమ్ము తిని, మిండని పాట పాడినట్లు.

మనసు మహమ్మేరు దాటుతున్నది. కాలు కడప దాట లేదు.

మగని తిట్టినాపై. మరిదిని మన్నించునా.

మగని చుట్టాలు చెప్పలు ముంగిట విడిస్తే ఆలిచుట్టాలు అరపరమటింట్లో విడు స్తారు.

మగడు శయ్యకు పిలిచిన రాని మగువ, మిండడు వలుకులమిట్ట కీడ్చినా పోవును.

మగడు చిన్నకాగానే ముండమోపితనం తప్పనా.

మనసు లేని మనువు.

మగడు లేని మనువున్నదా.

మగడు చచ్చిన తరువాత ముండకు బుద్ధివచ్చినట్లు.

మగడు ఒల్లనమ్మను మారీ ఒల్లదు.

మఖపంచకము సదా పంచకము.

మనిషి కాటుకు మందు లేదు.

మగడు విడిచిన ముండ, మబ్బువిడిచిన ఎండ.

మక్కువపడి ముక్కాలిపీట చేయించుకుంటే, దోరియాకోక కత్తిరించుక పోయిం దట.

మట్టు మీరు మాటకు మారులేదు.

మనిషికి రాక మాకుకు వస్తున్నదా.

మట్టిగోడ కడిగితే రొంపే.

మట్టిగుఱ్ఱాన్ని నమ్మి, ఏట్లో దిగినట్లు.

మట్టిగడ్డలో కప్పకూస్తే ఒక జాములో వాన.

మట్టికుండలో ఉండే మనోవ్యాధి, తోలుపొట్టలో ఉండే తోచ ఉంటుంది.

మజ్జిగకు వచ్చి, ముంత దాచినట్లు.

మనిషి పోచికోలు కాదు.

మజ్జిగకు వచ్చి బఱ్ఱెను బేరమాడినట్లు.

మచ్చాలు (మత్స్యాలు) దినే నోట సొచ్చాలు ఎట్లా వస్తవి? అన్నాడట.

మచ్చనాలుక వానికి మాట నిలుకడలేదు.

మఘలో మానెడు, పుబ్బలో పుట్టెడు.

మన్మథుడే పురుషుడయినా, మాయలాడి తన మంకు బుద్ధి మానదు.

మఘలో మానెడు చల్లుటకంటె ఆశ్లేషలో అడ్డెడు చల్లుట మేలు.

మఘలో పుట్టి, పుబ్బలో మాడినట్లు (గిట్టినట్లు)

మఘలో చల్లిన విత్తనాల మచ్చలు కనబడతాయి.

మఘపుబ్బలు వఱపయితే, మీ అన్న సేద్యం, నా సేద్యం మన్నే.

మఘపుబ్బలు వరవయితే మహత్తర క్షామం.

మఘ తిమిరితే మదరుమీద కట్టెనా పండును.

మలప సన్యాసికీ మాచకమ్మకూ జత.

మఘకు మానికంత చెట్టయితే, కార్తీకానికి కడవముతంత గుమ్మడికాయ.

మగ్గాని కొకరాయి మరవకుండా పట్టడండి.

మగ్గం గుంతలో పాముంది, మగాళ్ళుంటే పిలవ్వే అన్నాడట.

మగాళ్ళ మెరుగులు మొగాలపైన్నే కన్పిస్తవి.

మల్లె పట్టిన చేనివలె.

మగవాని బ్రతుకు చిప్పనిండ మెతుకు, ఆడదాని బ్రతుకు గంజిలో మెతుకు.

మణులు చెక్కిన సంకెళ్ళ వలె.

మణుగు సగము, మైలా సగమే.

మణుం గొట్టగా మాసం చిక్కినాడు.

మసి పూసి నేరేడు కాయ చేసినట్టు.

మణిని మణితో కోయవలె. (వజ్రం వజ్రాన్ని భేదిస్తుంది)

మడుగు చీరకు మసి తాకినట్లు.

మళయాలములో చెవులు కుట్టుతారని, మాయ వరములో నుంచి చెవులు మూసుకుని పోయినట్టు.

మడిబీదకాదు, రైతు పేదగాని.

మడిమల్లేసి బిందాణం పీకేసి, సరువ గోకేసి.

మడిన పడ్డనీరు, పైపడ్డ దెబ్బ పోవు.

మడిదున్ని మహారాజయినవాడు చేను దున్నిచెడ్డవాడూ లేడు.

మసి ముఖము వాడూ, చమురుకాళ్ళ వాడూ పోగయినట్టు.

మడి దున్ని మన్నినవాడు చేను చేసి చెడినవాడు లేడు.

మడిచారు మీద మన్నుపోయి అటికెడు చారు బోర్ల పోయెనే.

మడికి మంద, చేనుకు ఎరుపు.

మడికి గట్టు, మాటకు గుట్టు.

మడికి గట్టు, ఇంటికి గుట్టు.

మహామహా వారు మదుళ్ళకింద ఉంటే గోడ చాటు వారికి శరణు, శరణు.

మడతకుడుములు, శేషపాన్పులు.

మట్టెదయినా మా ఏద్దే మంచిది.

మద్యపాయికి అనరాని మాట లేదు.

మద్యపానం చేయను మడిగుడ్డ కావాలనా?

మద్దెలోని ఎలుకవలె.

మద్దెలబోయి రోలుతో మొరబెట్టుకొన్నట్లు.

మద్దెల తాళగతుల దెలియకనే మర్దించుట సుఖమా.

మద్దిమాను చేలో ఎద్దులు మేస్తే, మాముద్దలు మానునా?

మహాలక్ష్మి పరదేశము పోయినట్టు.

మద్దికాయలు మాటిడ్డ మాడ్కి.

మద్దులు మునిగిపార, వెంపళ్లు తమకెంత బంటియన్నట్లు.

మదురు వార మడియైనా కావలె, మాటకారి మగడైనా కావలె.

మదురుమీద పిల్లివాటము, (వలె,మాదిరి) (సమయాను కూలంగా ఆటో ఇటో దూకును)

మాంసము తింటామని బోకెలు గుచ్చి మెడను వేసుకోనా

మదిలోన నొక్కటి, మాటాడు టొకటి.

మదికాశ ఘటింపని మోవి, గుత్తలంజల పరమైన దీవి.

మాంసము మాంసమును పెంచును.

మతులెన్ని చెప్పినా, మామపక్కనే గాని తొంగోనన్నదట? (పండుకొంటానన్నదట)

మతులెన్ని చెప్పినా మంకు బుద్ధిమానదు.

మాట ఘనము, మానిక పిచ్చ.

మతిలేని మాట - శ్రుతిలేని పాట.

మతి లేనమ్మకు గతిలేని మగడు.

మతిమీద మన్నుపోతు, ఉప్పకు పోయి నిప్పలెత్తు.

మతిమరపుతో నీళ్ళలో బడి, ఈదను మరచిపోయి నాడట.

మతిమరుపుల వానికి ముల్లిరుపుల వాడు.

మాటలకు మల్లి, పనికి యెల్లి.

మనసులోని మర్మం నీళ్ళలోని లోతు ఎరుగలేదు.

మనసులోని మర్మం చాటుకునే మానవుడు మాటలు నేర్చినాడు.

మనసులోని వెతకు మందులేదు.

మాటలకు పేదరికము లేదు.

మనసులేని వాని మంత్రంబు లేలయా.

మనసు లేని మనువువలె.

మనసునిల్పశక్తిలేకపోతే మంచి విరుల పూజేమి చేయును.

మాటలు కోటలు దాటుతవి, కాలు కడప దాట లేదు.

మనసున నాటిన మాటలు చెరపలేరు.

మనసు మహామేరువు దాటును కాలు కందకం దాటదు. (గడప దాటలేదు)

మనసు మండిగెలు చేసుకుంటే గోధుమ లెవరిస్తాడు.

మాటలు నేర్చిన కుక్కను వేటకు బంపితే, వుజ్జో అంటే వుజ్జో అన్నట్టు.

మనసు దిద్దరాదు మహిమీద నెవనికి.

మనసుకుదిరితే మల్లి, మనసు కుదరునుకుంటే ఎల్లి.

మనసుంటే మారముంటుంది.

మాదిగ మంచానికు కాళ్లవైపూ, తలవైపూ వక్కటే.

మనసు విరిగితే అతుక్కోవచ్చుగాని కుండపగిలితే అతుకరాదు.

మనసుకు నచ్చినవాడు మగడుకానీ మంగళసూత్రం కట్టగానేమగడుగాడు.

మనసిచ్చీ మనసివ్వక (మనసురాక) మనువుకుబోతే నిలుచున్నట్లే నిద్ర వచ్చిందట.

మన మెఱుగని చెవులకు మద్దికాయలా?

మాధవభొట్లకు పడిశెము యేటా రెండు మార్లు రావడము, వచ్చినప్పడెల్లా ఆరేశి మాసములు ఉండడము.

మన బంగారం మంచిదయితే కంసాలి ఏమి చేయగలడు?

మన నువ్వులలో నూనె లేకపోతే గానుగవాణ్ణి అంటే ఏం లాభం?

మన దీపమని ముద్దులాడితే మూతి కాలకుంటుందా?

మానము పోయిన వెనక ప్రాణమెందుకు.

మనది కాని పట్నం మహాపట్నం.

మన చల్ల మనమే పలుచన చేసుకుంటామా? (అనుకొంటామా?)

మన గుమ్మడికాయలు మంచివైతే, బజార్లో ఎందుకు దొర్లుతుంటామా?

మన చల్ల మనమే పలుచన చేసుకుంటామా? (అనుకొంటామా?)

మానిన రోగానికి మందు వద్దు, యీనిన కుక్కయింట ఉన్నది వైద్యుడా అన్నాడట.

మనకు పులి భయం, పులికి మన భయం.

మనిషి పేదయితే, మాటకు పేదా?

మనిషి తిండిమోయన దున్నపోతు తిండి - దయ్యపు, తిండి మధ్య.

మానిపోయిన పుండు మళ్లీ రేపినట్టు.

మనిషి చస్తే మాట మిగులుతుంది, ఎద్దు చస్తే ఎముక మిగులుతుంది.

మనిషి గబ్బు మారుమారు, నా గబ్బు తీరుతీరు.

మనిషి కొకమాట, గొడ్డుకో దెబ్బ.

మాను పండ్లు మాను కిందనే రాలుతవి.

మనిషి కొక తెగులు మహిలో వేమా అన్నారు.

మనిషికి మాటే అలంకారము.

మాను పేరు చెప్పి పండ్లు అమ్ముకోవచ్చును.

మనిషికి గాక కష్టాలు మాకులకు వస్తావా?

మనిషికి ఒక మాట, పండుకొక రుచి (పశువుకొకదెబ్బ)

మానెడు పిండవచ్చును గాని, చిట్టెడు యెక్కించ కూడు.

మనిషికి  ఉన్నది పుష్టి, వసరానికి తిన్నది పుష్టి.

మనిషి మంచి చెడ్డలు తెలుసుకోవాలంటే అతనిని అధికార పీఠంలో పెట్టాల.

మనిషికోతి అయ్యేదెప్పుడంటే తానద్దం చూచుకొనేటప్పుడు.

మనిషికాటుకు మందు లేదు.

మనిషి ఉన్ననాడు మజ్జిగలేదు. ఒలికమీద కట్టివేయను పాడిఆవు.

మన ఉన్న ప్రాణాన్ని మంటగలిపినట్లు.

మనసు స్వాధీనమైన ఘనునికి మరి మంత్రతంత్రము లేల.

మనస్సులో ఎంత ఉంటే, సోదెలో అంతే వస్తుంది.

మనస్సుకు మనస్సేసాక్షి.

మనసో, మామగారి తద్దినమో అన్నారు.

మాలాయ గారికి కోలాయ గారు గురువు.

మన సెఱుగని కల్లా ఒళ్లెఱుగని సివమా? (ఉండవనుట)

మనసు విరిగెనేని మరియంట నేర్చునా.

మనసులోని మర్మం ముఖమే వెల్లడించును.

మింగమెతుకు లేదు, మీసాల మీదికి సంపెంగనూనె.

మన్ను వెళ్ళకుండా దున్నితే, వెన్ను వెళ్ళకుండా పండును.

మన్ను, మిన్ను మెత్తనయితే మనుష్యులకు బ్రతుకు.

మన్నుపట్టితే బంగారం, బంగారం పట్టితే మన్ను.

మన్నును నమ్మి దున్నినవాడే మన్నీడు.

మింగరాని కడి.

మన్నుతిన్న పాములవలె.

మన్నుతిని మంచినీళ్ళు త్రాగినట్లు.

మంచివానికి మరణమేసాక్షి.

మనోవ్యాధికి మందులేదు.

మనుష్యులు పోయినా మాటలు నిలుస్తాయి.

మంచివారికి ఒక మాట, మంచిగొడ్డుకు ఒక దెబ్బ.

మనుషులందరి తలపైనా మంగలి చెయ్యి!

మనువొకచోట మనసు ఇంకొకచోట చోట.

మనువును నమ్ముకుని, బొంతబోర్ల(పొయ్యిలో) వేసుకున్నట్లు.

మనువు నిత్యంకాదు, ఏకులర్నాటం అమ్మబోకు అన్నట్లు.

మఖపుబ్బలువరపయితే, మహత్తరయిన  క్షామము.

మనవుచెడి ముండ బుద్ధిమంతురాలయింది.

మనుజుడొకటి నాటి మాటలు మనివిన నాడుండవు.

మనుగ(గు)డవు పెండ్లికొడుకువలె.

మనిషిమీద పీడ మహిమీద పోయింది.

మనిషి మర్మము, మాని చేవ బయటికి తెలియవు.

మణి మణితో కొయ్యవలెను.

మనషి మంచిదే కాని, గుణం గుడిసేటిది.

మనిషి బొమ్మ వేసి క్రింద మనిషి అని ఎందుకు వ్రాసినావంటే, లేకుంటే కోతి అనుకుంటారన్నాడట.

మనిషి పోచికోలుకాడు.

మాట ఘనము, మానిక పిచ్చ.

మఱ్ఱిచెట్టుక్రింద మొక్కలు మొలవవు, అయ్యక్రింద ఎవరూ ముందుకు రారు.

మర్యాద రామన్న మాట తప్పినా, నా వేటు తప్పదు.

మర్యాదకు పోతే మానం దక్కదు.

మరువముతోనే పరిమళము.

ముందుర పల్లము, వెనక మిట్ట.

మరులున్నవాడే మగడు.

మరుగుభాషపై మన్నుపొయ్యి, గంజిలో యింత ఉప్పెయ్యి.

మఱచిపోయి మారుబొట్టురో మజ్జిగ పోసినాన్నట్లు.

మఱచిపోయి మజ్జిగలో చేమిరి వేసినట్లు.

మఱచిపోయి మజ్జిగలో చల్లపోశాను అన్నట్లు.

ముగ్గురు ఆడవారు కూడితే, పట్టపగలే చుక్కలు పొడుస్తవి.

మఱచిపోయి చచ్చినాను, ప్రాణమా! రమ్మంటే వస్తుందా?

మరుదండమునకు విలసనములు మెండు.

మరుదండపు మిడిసిపాటు మననీయదు.

మరుగుజ్జు మహామేరువెక్కినా మరుగుజ్జే.

మమత విడువకున్న మానునా మానంబు.

మబ్బులో పొద్దు మగడాలిని చెఱచును.

మబ్బులో పొద్దు మాయమైపోతే, కోడళ్ళ ప్రాణాలు కొలికిళ్ళ కొచ్చె.

మబ్బులు చెదిరిపోయినా వాననీరు నిలిచే ఉంటుంది.

మబ్బును వెదుక్కుంటూ పైరుపోదు, ఆవును వెదకుకొంటూ దూడపోదు.

మన్మథుడే పురుషుడైనా మాయలాడి తన మంకుబుద్ధి మానదు.

మన్మథవేదనకూ, మందబుద్ధికీ మందులేదు.

మహామహావాళ్లు మడుగులో పడుతూంటే, కోణంగి దాసరి కోనేటిలో పడెనంట!

మహాభారతంలో ఆదిపర్వ మన్నట్లు. (ఇట్టి తబ్బిబ్బును స్పూనరిజం అంటారు)

మహాంతమైన లొల్లి మానెడువడ్లు అలుకదు.

మసి మొగమువాడు, చమురు కాళ్ళవాడు పోగయినట్లు.

మసిబొగ్గు కస్తూరిమహిమ దీపించినా పరిమళానంద సౌభాగ్యంమీద.

మసిపూసిమారేడును నేరేడు చేసినట్లు.

మసిపాతలో మాణిక్యమట్లు.

మల్లె పట్టిన చేమవలె.

మల్లీ!మల్లీ! మంచానికి కాళ్ళెన్ని? అంటే, మూడొన్నొకటి అన్నదట.

మల్లిని చేయబోతే, పిల్లి అయినట్లు.

మల్లతెచ్చుకో అయ్యా అంటే, మఱింత బువ్వెట్టు అన్నట్టు.

మలుగులు క్రుంగితే (గుంజితే) మాపటకి ఈనును. (చూడుపసరం)

మలలు మింగే మహాదేవునికి తలుపాక అప్పడం.

మలబారులో చెవులు కుడుతారని మాయ వరం నుంచి చెవులు మూసికొని పోయినట్లు.

మలపసన్యాసికి మాచకమ్మకు జత.

మలప గేదే మానెడు పాలు ఇచ్చును.

మల నల్లబడితే వాన, చన్నునల్లబడితే బిడ్డ.

మహావృక్షం క్రింద మొక్కలు పెఱుగవు.

మహాలక్ష్మి పండుగకు మాడెత్తు చలి.

మహరాజులమే కాని, పొయ్యి రాజదు.

మహారాజు పెంటదింటే మందుకు, పేదవాడుతింటే కూడులేక అన్నట్లు.

మహారాజుకైనా  నమ్మినవాడే అన్నం పెట్టాలి.

మహారాజువారని మనవి చేసుకుంటే, మరి రెండు వడ్డించమన్నాడట.

మహామహావాళ్ళు మన్ను మూకుళ్ళు అయితే, నీవొక జల్లిమూకుడివి.

మహామహావాళ్ళు ముదుళ్ళకింద ఉంటే, గోడచాటువారికి శరణు శరణు.

మహామహావాళ్ళు ముదుళ్ళకింద ఉంటే పుల్లాకునాగతేమి అన్నట్లు.

ముక్కుచొచ్చికంట్లో ప్రవేశించేవాడు.

మగ్గం గుంతలో పాముంది, మగాళ్ళుంటే పిలవ్వే అన్నాడట.

మంచినీటినీ, కన్న తల్లినీ ఎంచడం నేరం.

మతి ఎంతో గతి అంత.

మందూలేదు, గుండూ లేదు తుపాకీ పట్టుక కాల్చమన్నట్లు.

మందుకు పథ్యం, మాటలకు సత్యం.

మందలింపు బెడిస్తే ముప్పు.

## మా

మాగి చెడ్డ గొడ్డు మాదిగింటికైనా తగదు.

మాకు కుడుము, మీకు వక్క (మూకుడు)

మా కాయుష్యమస్తు! మా కారోగ్యమస్తు! అని దీవించినుకొన్నట్టు.

మా ఇంటికొస్తే మాకేం తెస్తావు? మీ ఇంటికొస్తే మాకేమి ఇస్తావు?

మా ఇంటాయనకు మగతనముంటే, పొరుగింటాయన పొందెందుకు

మాంసమంటే సైసుయ్, పైసలంటే కైకుయ్

మాంసం మాంసాన్ని పెంచుతుంది

మాంసం తినేవాడు పోతే, బొమికెలు తినేవాడు వస్తాడు.

మాంసం తింటాడని ప్రేగులు మెడలో వేసుకొంటాడా.

మాంసం తింటామని, ఎముకలు మెడకు కట్టుకుంటామా.

మాటగొప్ప- మానిక పిచ్చ

మాటగొప్ప చెప్ప మాటలు చాలవు

మాటకు సొంపు, పాటకు ఇంపు

మాటకు ముందు ఏడ్చే మగవాణ్ణి, నవ్వే ఆడదాన్ని నమ్మరాదు

మాటకు మాట శృంగారం, పేటకు కోట శృంగారం

మాటకు మాట తెగులు, నీటికి నాచు తెగులు

మాటకు మా ఇంటికి, కూటికి మీ యింటికి

మాటకు ప్రాణముసత్యము, బోటికి ప్రాణము మానము, చీటికి ప్రాణము వ్రాలు

మాటకు పడిచస్తాముకాని, మూటకు పడిచస్తామా

మాటకారి నీటుకాడు

మాటంటే మహారాజుగూడ నిలబడతాడు

మాచెర్ల దొరలకు మీసాలులేవు, పల్నాటి దొరలకు వాసాలులేవు

మా చక్కెరతో మీ పొంగ లెందుకు వండాలి

మాచకమ్మకు ముత్యాలసర మదేల

మాచకమ్మకు సమర్త మఖయితేనేమి, పుబ్బయితేనేమి మఱి పునర్వసైతేనేమి

మాఘమాసములో ప్రాకులు సైతం వణుకును

మాఘమాసపు వాన- మగడు లేని చాన

మాఘమాసపు చలి మంటలో పడ్డా తీరదు

మాగిలి దున్నితే మాలవానికైనా పైరగును

మాగిలి దున్నితే మరింత పంట

మాగి పొద్దు మాటాడ దీరదు

మాటలు నేరకున్న నవమానమున్యము మానభంగము

మాటలు తల్లి మాటలు, పెట్టు సవతితల్లి పెట్టు

మాటలు చెప్పే మొనగాండ్లేగాని, పూట  బత్తెమిచ్చే పుణ్యాత్ములు లేరు

మాటలు ఎప్పుడు నిలుపాలనో తెలియనివాడే వదరుబోతు

మాటలు ఆకులు, చేతలు పండ్లు

మాటల సత్రానికి నాదోపల్లా

మాటలలో పడి మగనిని మఱచినట్లు

మాటలలోనే మనుబోలువారు పిడూరు దాటినట్లు

మాటల పసేగాని, చేతల పసలేదు

మాటలతో మూటలు కొనవచ్చు

మాటలచేత మాన్యాలు సంపాదించవచ్చు

మాటలచేత మహారాజు బిడ్డను మనువు తెచ్చుకోవచ్చు

మాటలచేత మహాకాళిని నవ్వించవచ్చు

మాటలచేత మన్ననలు పొందవచ్చు

మాటలచేత భూపతులు మన్నన లిత్తురు

మాటల తేటలు మా ఇంటికాడ, మాపటి తింటి మీ ఇంటికాడ

మాటలకు ఆ-లకు పేదరికం లేదు

మాటలకు మా యింట్లో, మాపటికి మీ ఇంట్లో

మాటలకు మల్లి, చేతలకు ఎల్లి

మాట మాటకుతప్ప బోడినెత్తిన ముప్ప

మాట చూడనిదే మనసీయ రాదు

మాట చుట్టమేగాని, పూట చుట్టం కాదు.

మాణవా  ధీశర  మణువు  నాలికవాడు- అని సెట్టిగారు పురాణం చదివితే, అబ్బో అంత పెద్ద నాలిక ఎవరికుంది అని

మాడపన్ను కొరకు మహిషంబునమ్మితి, మడమసూరి వృత్తి మాలవృత్తి

మాట్లాడేవానికి వినేవానికి అర్థం కానిదే వేదాంతం

మాట్లాడుతుంటే వచ్చేవి మాటలు, గొరుగుతుంటే వచ్చేవి వెంట్రుకలు

మాట్లాడితే మల్లెలు, కాట్లాడితే కందురీగలు

మాట్లాడితే మరామేకు

మాట్లాడనేరిస్తే పోట్లాడరాదు

మాటే లేకుంటే చోటే లేదు

మాట వెండి, మౌనం బంగారు

మాటలో నీటుంది, మాటలో పోటుంది, మాటలో సూటి ఉంది.

మాటలే మంత్రాలు, మాకులే మందులు

మాటలేగాని చొరనీదు మాచకమ్మ

మాటలు మంచి చేతలుచెడ్డ

మాటలు పోయినాక, మూటలు పనికిరావు

మాటలు నేర్వలేకపోతే, పూటలు గడువవు

మాటలు నేర్చినమ్మ ఏడ్చినా ఒక సొంపే.

మాటలు నేర్చిన కుక్కను వేటకు తీసుకుపోతే, ఇసుకో అంటే ఇసుకో అన్నదట.

మాధ్వులకు భుక్తి, వైష్ణవులకు భక్తి, అద్వైతులకు యుక్తి.

మాధుకరం వానింటికి ఉపాదానం వాడు పోయినట్లు

మా దొబ్బే రెడ్డి వచ్చాడు, కోళ్ళ గూటిలో మంచం వేయి అన్నట్లు

మాదేవుని సత్యం మాకు తెలియదా

మాదాకవళమమ్మా అంటే, మా యింటాయన నీకు కనిపించలేదా అన్నదట.

మాణిక్యానికి మసి పూసినట్లు

మాణిక్యం పోయి, మసిపాత దొరికినట్లు

మాణిక్యం ప్రశ్నించగా 'యినుము యిదర్భదేశమున యీరుడికుండెను' అన్నాడట ఇంకొక శ్రోత.

మానేదానికి మందేలా మనకి దానికి మందేలా

మానెడు మంటిలో పోసుకుంటే యిద్దుము యింటిలో పోసుకుంటారు

మానెడు పిండవచ్చునుగాని, చిట్టెడు తిరిగి ఎక్కించలేము

మానెడు గింజలకు పనికి బోతే కుంచెడు గింజలు దూడతిని పోయిందట.

మానుమాను దిరుగు మహికోతి కైవడి.

మానుపిల్లి అయినా మట్టిపిల్లి అయినా ఎలుకను పట్టిందే పిల్లి

మానుగొట్టి మీద ద్రోసికొన్నట్లు

మానుకొద్దీ చెక్కుతీయాలి

మాన్పిందే మందు, మాన్పినవాడే వెజ్జు

మానిపండ్లు మాని కిందనే పడును

మానిన రోగానికి మందువద్దు, ఈనినకుక్క ఇంట ఉన్నది వైద్యుడా అన్నాడట.

మానిన పుండు మళ్ళీ సెలపోసినట్లు

మానిన పుండును మళ్ళీ రేపినట్లు

మానవులుండరుగాని, మాటలు ఉండి పోతవి

మానవుడు తానుచేసిన పనిముట్టుకే పనిముట్టయిపోతున్నాడు

మానవ జీవితాన్ని పాలించేది విధేగాని విజ్ఞానం కాదు

మానవ సేవే మాధవసేవ

మానం పోయిన వెనుక ప్రాణ మెందుకు

మానంది తిరుణాళ్ళమన్నాయెగాని, ఏట్లో పడుకుంటే నోట్లో చేసిపోయినారు.

మామిళ్ళు కాస్తే మశూచికాలు మెండు

మామిళ్ళకు మరణాలు, చింతలకు సిరులు

మామిళ్ళ కాజ్ఞగాని, గుక్కిళ్ళకు ఆజ్ఞ

మామిడి మగ్గితే సజ్జలు పండును

మామిడికాయలు తరిగితే, కత్తిపీటవాదర పులుస్తుందా

మామా మామా గోచిఊడిందేమి అని వదినెమరదళ్ళు అంటే, మిమ్మల చూచే లేండి, ఊరుకోండి అన్నాడట.

మామా ఒక ఇంట అల్లుడే, అత్తా ఒక ఇంటి కోడలే

మామ బంతికి కూర్చోని, అత్త బంతికి లేస్తాడు.

మామతో గూడ వేడన్నంతిని, అక్కతోగూడ పైటన్నంతిని, అమ్మతో గూడ అంబలి తాగేవాడు

మామతో కూడ మంచమల్లి తాతతోకూడ తడక కట్టడానికి వచ్చిందట.

మాబట్టె చస్తే చచ్చిందిగాని, మా పెదనాయన బట్టె పాలివ్వకపోతేచాలు

మా బావ వామహస్తానికి తోడు చాదస్తం

మా పిల్లవానికి ముప్పైరెండు గుణాలున్నవిగాని, రెండు మాత్రం తక్కువ.

మార్జాలస్వప్నాలు మాంసం మీదనే.

మార్గశిరాన మామిడిపూత

మార్గశిరములో మాట్లాడటానికి పొద్దుండదు

మారులోకానికి వెళ్ళినా, మారుతల్లి వద్దు

మారు లేని తిండి మాలతిండి, దొరలేని తిండి దయ్యపుతిండి

మారు పెట్టించుకోక మరల రారు

మారుమనువు చేసుకొని, మొదటిమగని సుద్దులుచెప్పినట్లు

మారుచీర లేక మేలుచీర కట్టుకొన్నట్లు

మారిన తన యింటికి రమ్మనినవానిని ఏమనాల

మారకం మొన్నటి మాదిరే, తిండి ఎప్పటిమాదిరే.

మాయ సంసారం- మంటి దొంతులు

మా యింట్లో తిని, మీ యింట్లో చేయి కడుక్కో మన్నట్లు

మా యింటిమగవారు మమ్ము దొబ్బుటెగాని, పొరుగింటిపోరుల పొంతబోరు

మా యింటాయన వ్రాసింది మా యింటాయనే చదువాలంటే, మా యింటాయన రాసింది మా యింటాయనే చదవలేడన్నదట ఇంకొకతె.

మాయింటాయన కెంత మతిమరపంటే నీళ్ళలోబడి ఈదనుమరచి పోయినాడు.

మాయలాడువాడు మహితాత్ము సాటియా

మామిళ్ళు నరికి మోదుగలు నాటినట్లు

మామిళ్ళకు మంచు చెఱుపను, కొబ్బరికి కుడితి చెఱుపు

మాలోడికి నాకెందు కింత పెద్ద వాలగ అన్నాడట.

మాలీషు చేసినట్లూ ఉండవలె, కాపు చెడ్డట్లూ ఉండవలె

మాలాయగారికి తోలాయగారు గురువు.

మాట కఱకు మనసు మెతక

మాసేమో పెద్ద మాసి, బుద్దేమో గాడిదబుద్ధి

మాసిన తలకు మల్లెపూల అలంకారమా

మాసికానికిఎక్కువ, తద్దినానికి తక్కువ

మాసిక లేసిన బొంత- లిద్ది వేసిన బండికుండ

మాసిక లేసిన గుడ్డ, దాసిదాని బిడ్డ

మాసయెత్తు బంగారు మనిషిని గాడిద చేస్తుంది

మావి మాకిస్తే, మడిమాన్యాలిచ్చినట్లు

మావాళ్ళు వద్దన్నదానికి, నేను వచ్చినదానికి ఇతణ్ణపుదానికి యిట్లనే కావాల కట్టుకో మన్నాడట.

మావాళ్ళు వద్దన్నందుకు, మంగళగిరి తిరునాళ్ళకు వెళ్ళినందుకు నాపని ఇలాగే కావాలి అన్నదట.

మావాడు దెబ్బల కోరుస్తాడు అంటే, విడిపించే దిక్కులేక అన్నట్లు.

## మి

మిండగాని జూచి గుండములో పడతాను అన్నదట

మింటికి మంటికి ముడివేసినట్లు

మింటికన్నా పొడుగు, నగరికన్నా ధాష్టీకం లేవు

మించినదానికి మంచి లేదు

మింగిన పిడసకు రుచి ఏమన్నట్లు

మింగను మెతుకలేదు, మీసాలకు సంపెంగ నూనె అట.

మింగను మెతుకులేకుంటే, లంజకు లత్తుకట.

మిద్దె ఉన్నవాడు బ్రతికి, గుడిసె ఉన్నవాడు చావడు

మిథునంలో పుట్టినమొక్క, మీసకట్టులో పుట్టిన కొడుకు అక్కరకు వస్తారు.

మితం తప్పితే హితం తప్పుతుంది

మితం తప్పితే అమృతమైనా విషమే

మిడుతంభట్టు రైతుల మిత్తి.

మిడుతంభట్టుజోస్యం వలె (పిడకట దొరికిన మిడతను 'దొరికితి వయ్యామిడతం భట్టు అనగానే దొరికిన మిడత సంగతి చెప్పిన జోస్యంగా భావింపడినదట కాక తాళీయ కంగా సరిపడే సంగతి అని భావము)

మిడగురులకు చీకట్ల నడచునా

మిడిమేలపు మిండని ఉంచుకొనేకంటే గట్టుకు మంచం మోయవచ్చు

మిడికి చచ్చేదాని ముందు కులికి చావాలి.

మిట్లిపడును నరుడుమీది చేటెరుగక

మిట్టానువారి సైతాను, మిద్దెక్కి అదలించినా పోదు

మిగిలిన సున్నాన్ని, మిగిలిన రాజును ఊరకే వదలరాదు.

మిగిలితే మిండడౌతాడు అన్నట్లు

మిండలను మరగినమ్మా, మీగడ తిన్నమ్మా ఊరకుండరు.

మిండల కొడుకుల సంపద దండుగలకే గాక దాన ధర్మములగునా

మిండని నమ్ముకొని జాతరకు పోయినట్లు

మిండగాడు డబ్బివ్వకపోతే, మొగుడితో పోయినట్లునుకొంటాను పొమ్మన్నదట.

మిరపకాయ చిన్నదని మేలమాడరాదు

మిన్ను విఱిగి మీద పడ్డట్లు

మిన్ను విఱిగి మీద పడితే అరచేతితో అడ్డగలమా

మిన్ను పైబడినా మెలపుతో నఱచేతులొగ్గ జాలినవాడు

మిన్ను కలిగినా, కన్ను కలిగినా కారకమానవు

మినుములు తింటూ, అనుములు చేతిలో పెట్టినట్లు

మిద్దెమీద పఱుగు, మీసాలమీద మెఱుగు.

## మీ

మీద మెరుగులు, లోన పురుగులు

మీద మిలమిల, లోన లొటలొట

మీగొడ్డు కింత నున్న అంటే, మా బిడ్డ కింత వెన్న అన్నట్టు

మీగాళ్ళు వాచినమ్మా మీ ఇంట్లో పెండ్లి ఎప్పుడు అంటే, మోకాళ్ళు వాచినమ్మా మొన్ననే అయిపోయింది అన్నదట.

మీగాలి మీద పడిన మెతుకు మిట్టిమిట్టి పడ్డట్లు

మీగడ మింగేవానికి వెన్న ఎట్లా వస్తుంది

మీకు మాట, మాకు మూట

మీ ఊరు మా ఊరి కెంతదూరమో, మా ఊరూ మీ ఊరికి అంతదూరం.

మీ ఇంటి గేదె, మా ఇంటి దూడ తీసుకురా తిమ్మక్కా వీసెడు నెయ్యి

మీసాలెందుకు రాలేదురా అంటే మేనత్త పోలిక అని, గడ్డం వచ్చిందేమిరా అంటే అది మేనమామ పోలిక అన్నాడట.

మీసాలు వడదిరిగివుంటే, బుగ్గలు బటువుగా వుంటవని నమ్మక మేమి

మీసాల పసేగాని, కోస నా బట్ట

మీసం పస మగ మూతికి

మీరలేని చుట్టం వస్తే, మిడకక తెల్లారదు

మీబిడ్డ కింత తవుడుంటే, మీ బిడ్డ కిన్ని పాలు అన్నట్లు

మీను ఘ్రింగిన గ్రుక్కెడుతో మున్నీటికి కొరత ఏర్పడుతుందా

మీన మేషాలు లెక్కబెట్టినట్లు

## ము

ముండ పెంచిన కొడుకు- ముకుదారం లేని కోడె

ముండ చావనూ చావదు, ముట్టు తప్పనూ తప్పదు

ముండ కొడుకే కొడుకు, రాజు కొడుకే కొడుకు

ముండకు దొరికేది మొరటు మొగుడే

ముంజేయి మళ్ళితేనే మోచేయి మళ్ళేది

ముంజేయి ఆడితే, మోచేయి ఆడుతుంది

ముంజేతిలో సత్తువ ఉంటే, మణికట్టులతో వడ్లు మెదుగుతాయి

ముంజేతి కంకణానికి అద్దమెందుకు

ముంజలు తిన్నవానికంటే, మోరులు తిన్నవానికే తంటా.

ముంజ ముదిరినా, లంజ ముదిరినా కొరగావు.

ముందుకుపోతే మురికి ముండ, వెనుకకు పోతే వెట్టిముండ

ముందుగొయ్యి, వెనుకకు పోతే నుయ్యి

ముందు ఆకు వేయించుకుంటే, తరువాత ఎప్పుడైనా తినవచ్చు

ముందు ఆరకకు మొనగాళ్ళను కట్టవలె

ముందరేరుపోతే, ఆరెరే ముందరే రౌతుంది

ముందరికి వచ్చి కాలువిరుగపడ్డట్లు

ముందర కాళ్ళకు బందాలేవేసి, ముండల తాళ్ళు తెంపినట్లు

ముందటివానికి మంతంబలి, వెనుకటి వానికి తెడ్డం బలి

ముంతెడు పాలకు ముత్యమంత చేమిరి. (మజ్జిగ)

ముంతెడు నీళ్ళకు ఉలిక్కిపడితే, బానెడునీళ్ళు నీ బావ పోసుకుంటాడా.

ముంత మూతికట్టు, సంచి సభ కట్టు

ముండాకాదు, ముత్తైదువా కాదు

ముండ్లమీద పడ్డ బట్ట మెల్లిగా తీసుకోవలె

ముండపై వలపుతో మోవి అనగానేజొల్లు, జుంటితేనె గాదు

ముండ కొడుకు మాటికే జెడితే, ముండ నూటికి  జెడుతుంది

ముండమోపి బలుపు- పాండు రోగి తెలుపు

ముండమోపి కేలా ముత్యాల పాట

ముండమోపి కాళ్ళకు మ్రొక్కితే నీవూ నా వెలనే వర్ధిల్లమని దీవించినదట.

ముండమొయ్య వచ్చునుగాని, నింద మొయ్యరాదు

ముండ ముప్పావుకు చెడ్డది, నరకుడు పావుకు చెడ్డాడు

ముందు వచ్చినందుకు మన్నూరు వరహాలు దండుగ, మళ్ళీ ఏలవస్తివే మాయదారి తొొత్తా

ముందు ముల్లు త్రొక్కి వెనుక భద్రం అన్నట్లు

ముందు మురిసినమ్మ పండుగ గుర్తెరుగదు.

ముందు మునుగ, వెనుక వెలగ

ముందు ముచ్చట్లు వెనుక తప్పట్లు

ముందు పోయేది ముండ్లకంప, వెనుకపోయేది వెన్నముక్క

ముందుపోటు, వెనుక తన్ను

ముందు పెళ్ళాం బిడ్డలు ముంతక ఎత్తుక తిరుగుతూ ఉంటే, లంజకు బిడ్డలు లేరని రామేశ్వరం పోయినాడట.

ముందున్నది ముసార్ల పండుగ

ముందున్నది ముసళ్ళ పండుగ

ముందు నడిపించి, కొంకులు కొట్టినట్లు

ముందు నడచే ముతరాచువాణ్ణి, ప్రక్కన వచ్చే పట్రాతివాణ్ణి నమ్మరాదు

ముందునడచే ముతరాచు వాణ్ణి, వెనుకవచ్చే ఏనాదివాణ్ణి నమ్మరాదు.

ముందునడచే తప్ప మూలను ఉంటే, వెనుకచేసిన తప్ప మంచం కాడికి వచ్చినట్లు.

ముందు చచ్చింది ముత్తైదువ, వెనుక వచ్చింది విధవ

ముందువచ్చే చండ్లకు వెనుకకు నెట్టితే పోతదా.

ముక్కు మూసుకుంటే మూడు గడియలు

ముక్కు మూరెడు, సిగ బారెడు

ముక్కు పట్టుకుంటే ప్రాణం పోతుంది.

ముక్కు పట్టిన వానిచేత చీదించినట్లు

ముక్కు పట్టని ముత్యం, చెవి పట్టని కమ్మ

ముక్కు నలిపి దీపం పెట్టమంటే, మొగుడి ముక్కు నలిపిందట.

ముక్కు దాటితే ముక్తికి నాలుక దాటితే నరకం

ముక్కు డుస్సిన పసరం లాగు.

ముక్కుచొచ్చి కంట్లో ప్రవేశించినట్లు.

ముక్కు చిన్నది, ముత్యం పెద్దది.

ముక్కోకోస్తే మూడ్నాళ్ళకొస్తుంది. కొప్పకొయ్యరా కుమ్మరి మగడా.

ముక్కుకోసినా, ముందటి మొగుడే మేలు.

ముక్క ఏదిరా అంటే, తలతిప్పి చూపినాడట.

ముక్కు ఉండే వఅకు పడిశ ముంటుంది

ముక్కిడిదాని పాటకు ముండోడి మెచ్చుకోలు.

ముక్కిడితొత్తుకు ముత్యపు నత్తేల.

ముక్కిడి కిచ్చిన నత్తు, విత్తిన మొలువని విత్తు.

ముక్కిడికి తోడు పడిశము.

ముందే ముక్కడి పైన పడిశం.

ముందు సంతకి అరువు ఏడ్చింది.

ముందువాళ్ళకు మూకిళ్ళు వెనుకు వాళ్ళకు నాకిళ్ళు.

ముందువాగికి ముందోపులు, వెనుకవారికి దొప్పదోపులు.

ముందు వచ్చినదానికిమూగుళ్ళు, వెనుక వచ్చిన దానికి వేగుళ్ళు.

ముందు వచ్చిన చెవులకంటే, వెనుక వచ్చిన కొమ్ములు ఎక్కువ.

ముగ్గురెక్కిన బండి పొలిమేర దాటదు.

ముగ్గురుమూడు లోకాలయితే, ముసలిది యమలోకం.

ముగ్గురు బిడ్డలను కంటే, ముసలివానికైనా కొరగాదు.

ముగ్గురుని కూల్చెరా ముండదైవం.

ముగ్గురికి తెలిస్తే మూడులోకాలకు ప్రాకుతుంది.

ముగ్గుపిండి అట్లకు పనికివచ్చునా.

ముగ్గిరి మధ్య ముంత దాగింది.

ముఖానికి ముక్కాసర, దండకు కొలికాసర.

ముఖస్తుతి చేసిన వానిని చేయించుకొనిన దానిని  ఇద్దరినీ చెరచును.

ముఖములో సుఖంలేదు, మోకాళ్ళలో బిగువు లేదు.

ముఖము  మాడుపు  దీప  మింటికి కొరగాదు, అంకుబోతు పెండ్లాం మొగుడికి కొరగాదు, ఏడ్పుగొట్టు బిడ్డ చంకకు కొరగాదు.

ముఖము బాగోలేదని అద్దం పగుల గొట్టినట్లు.

ముఖము తేట, ముడ్డి తీట.

ముఖము చూస్తే కనపడదా మీగాళ్ళ వాపు.

ముక్కిడి ముక్కకు తక్కెడు బంగారుమంట.

ముక్కులోని వెంట్రుక కొప్పలోనికి వచ్చి మూగవాడు అమ్మా అన్ననాటికి చూతాంలే.

ముక్కులో-చీమిడోయ్అంటే నీ చేతితోనే కాస్త తీసివేయమన్నాడట.

ముక్కులో ఏ వేలు పెట్టినా సరిపోతుంది.

ముక్కు మొగం లేని బిడ్డ, మొదలు తుద లేనిపాట..

ముత్యపుచిప్పలన్నిటికీ ఒకరేవు, నత్తగుల్లలన్నిటికి ఇంకొక రేవు.

ముత్యాలు పగడాలు, ముట్టుకున్నజగడాలు.

ముత్యమంత పదునుంటే, మూల కార్తెలోచల్లినా ఉలవచేనుకాయును.

ముత్తిని విడిచి, సత్తిని తగిలించుకొన్నట్లు.

ముత్తైమంటి ముతరాచకులం చేపలు దిని చెడిపోయినట్లు.

ముతకో సతకో మూడుబట్టలు, కుంటోగుడ్డో ముగ్గురు పిల్లలు.

ముడ్డిలో పుండుకు మేనమామ వైద్యం.

ముడ్డిలో జబ్బో ముద్దలో జబ్బో తేలితేనే మందు.

ముడ్డిలో కారం జల్లి, విసనకఱ్ఱతో విసరినట్లు.

ముడ్డిమీద తన్నితే, మూతి పండ్లు రాలినట్లు.

ముడ్డిగిల్లి జోల పాడినట్లు.

ముడ్డికి పేడ ఉన్నదెల్ల, బండి యెద్దేనా.

ముడ్డికిందికి నీళ్ళు వస్తే లేవక మానరు.

ముడ్డికాల్చి మూతికి వెన్నరాసినట్లు.

ముడుపులు వెంకటేశ్వరుడికి, కేకలు గోవిందుడికి.

ముడివేశాక ముండయినా ముతకయినా తప్పదు.

ముడివాటు సవాలుకు బ్రహ్మావాటుజవాబు.

ముడి మూరెడు సాగదు.

ముడిబియ్యం తింటే, ముప్ప గడుస్తుందా.

ముట్లుడిగిన దానికి మగబిడ్డపుట్టినా డన్నట్లు.

ముట్లుడిగిన తర్వాత సమర్తసారె పెట్టినట్లు.

ముట్టుకున్న మూడు దండుగలు.

ముట్టుకుంటే ముత్యం, పట్టుకుంటే బంగారం.

ముచ్చు ముండకేల ముంజేతి కడియాలు.

ముద్ర ముద్రగానే ఉండగా, ముగ్గురు బిడ్డల తల్లి అయినట్లు.

ముద్దులాడితే ముక్కునొక్కినట్లు.

ముద్దులయ్య పోయి, మొద్దులయ్య అయినాడు.

ముద్దున పేరు చెడె, మురిపాన నడక చెడె.

ముద్దు చేసిన కుక్కమూతి నాకును, చనువు చేసినభార్య చంకలెక్కును.

ముద్ద వేసిన తట్టు, మూతి నాకుడు మాటలు.

ముద్దరాలి మగడు ముదుసలి మెచ్చునా.

ముద్ద ముద్దకీ బిస్మిల్లానా.

ముద్ద తల తిరిగి నోటికి వచ్చినట్లు.

ముదురున వేసినపైరు, ముదిమిని పుట్టిన కొడుకు.

ముదిరి చచ్చినా ఎండి, ఇడిసినా వగపులేదు.

ముదియగా ముదియగా మోహము లావు.

ముదిమికి ముచ్చట్లు లావు.

ముదిముండ పాతివ్రత్యమునకు జొచ్చినట్లు.

ముది మది తప్పిన మూడు గుణాలు.

ముదిముప్పున అంగిటి ముల్లు.

ముదిత చను మెత్తనైన అధికారం మెత్తనైనా రోతురు.

ముదికొమ్మ వంగదు, ముదిగొడ్డు ఈనదు

ముదికొమ్మ వంగదు, ముది కొమ్మ కనదు.

ముదికొమ్మ ముదిమాను చేప.

ముదలియారుకు ఏమున్నదంటే, ఒక గుఱ్ఱపుబండి, ఇద్దరు ముండలు, ఇంత బుడ్డ అన్నాడు.

ముదలియారి జంభం ఆముదానికిచేటు.

మున్నూరు శిఖలైనా కూడవచ్చునుగాని, మూడు కొప్పులు కూడరాదు.

మున్నూరు వరహాలు పోయె, మూతిమీసాలు పోయె, నంబి సోమయాజులుఅన్న మాట తప్పదాయె.

మున్నూరు రూపాయలిచ్చియైనా ముసలిదానిని కొనాల.

మున్నూరు కావత్తకు ముష్టికోడలు.

మున్నూటి కులానికి ముప్పలేదు, మొండికాలికి చెప్పలేదు.

మున్నూటరువదిరోగాలకు మూడుగుప్పిళ్ళు కరక్కాయపొడి.

మున్నూట అరవైనాలుగు శిగములున్నా ఒకటే, ముప్పై ఆరు గుల్లికొప్పులున్నా ఒకటే.

మున్నీరు చేయూత నీదినట్లు.

మునువు చెడ్డ ముత్తెమ్మా, గరిగబుడ్డి సమంగా బెట్టు.

మునిమాపటి మాటలు ముందుకురావు.

మునిగేవానికి తెలుసు నీటి లోతు.

మునిగితే గుండు, తేలితే బెండు.

మునిగింది మురార్ధ, తేలింది హలాలు.
మునగ చెట్టుకు మున్నూరు రోగాలు.
ముద్రలందులేదు మూలమందేగాని (వైష్ణవాది చక్రాంతాదులు).
ముల్లుతీసి గూటం కొట్టుకొన్నట్లు.
ముల్లుతీసి కొఱ్ఱుడచిన చందము.
ముల్లుగట్టి ఏడుగాండ్ల ఎద్దులను నిలిపివేసినట్లు.
ముల్లు తీయను ముల్లే కావలా- దొంగను పట్టను దొంగే కావాల.
ములగచెట్టుమీద కాకి గూటివలె.
ములగ కాయకు తగిన ముండ్లు, కాకర కాయకు తగిన కరకులు.
ములగకాయకు ముండ్లెన్ని అంటే కాకరకాయకు గంట్లెన్ని అన్నట్లు.
మురిపెమునకు మూడు నల్లపూసలు కొలికికి ఒక తిరగలిరాయి.
మురిపెం తిరిపెముచేటు, ముసలి మొగుడు ప్రాణం చేటు.
మురిపెం తిరిపెంచేట, ముసలి మొగుడు దీపం చేటు.
మురికి మురికి ముత్తైదువుకంటే, వెల్లడియైన విధవ మేలు.
మురికిముండ ముచ్చల పేలపిండిచేటు.
మురికి భాండమునకు ముసరు ఈగల రీతి.
ఉమరగన్న సందేహం, నిస్సందేహం.
ముప్పై తట్టలపేడ, మోసే పోలికి, మూడు పుంజాల దండ బరువా.
ముప్పొద్దు తిన్నమ్మ మొగుడి ఆకలి ఎఱుగదు.
ముప్పదియారు జుట్లు కూడుతాయి గాని, మూడుకొప్పులు కూడవు.
ముప్పదిమూడు దున్నపోతులు కడిగేవాడికి, మూడు సాలగ్రామాలు ఒక లెక్కా.
ముప్పది మూడు కోట్ల దేవతలు ముక్కు పట్టించ గలరు గాని, నారాయణా అనిపించగలరా.
ముసలివానికి ముండ ముద్దు.
ముసలిదానికి పెట్టినది, ముండకు పెట్టినదే ఒకటే.
ముసలి ముండకేల ముసిముసి నగవులు.
ముసలికుక్కలు ఊరకే మొరగవు.
ముసలికి ముఱ్ఱాట, బేపికి తొంగురాట.

ముసలి కాలానికి ముప్పతిప్పలు.

ముసలి ఆవు పేడ ముడ్డిలో ఉన్నా ఒకటే, దొడ్లో ఉన్నా ఒకటే.

ముసలాపెతో వసంతా లాడినట్లు.

ముసలాడికి వగలాడి ఆలైనా, ఆత్రపు విటకానికి అతిభాషిలంజైనా వెతలే.

ముసలమ్మా బుట్ట వణికిస్తావేమి అంటే ఊరకుండి నేనేమి చేస్తానన్నదట.

ముష్టిలో ముష్టి, ధర్మముష్టి.

ముష్టి మూడువిధాల సేద్యం.

ముష్టికి మూడు సంచులా.

ముష్టికిపోయి, తుష్టిలేదని ఏడ్చినట్లు.

ముష్టికి నష్టి ఏమి.

ముషిణిచెట్టు అయినా పచ్చనిచెట్టు కొట్టరాదు.

ముల్లు వచ్చి అరిటాకు మీద పడ్డా, అరటాకు వచ్చి ముల్లుమీద పడ్డా ఆకుకే మోసం.

ముల్లు మంటనేగాని పోదు.

ముల్లును ముల్లుతోగాక రోకట దీయుదురా.

ముళ్ళుండగానే పన్నీరు పువ్వు పనికి రాకుండా పోయిందా.

ముహూర్తం మంచిదయితే, ఎట్లా ముండ మోసెరా అన్నట్లు.

ముసుగులో గుద్దులాట.

ముసుగు మూడువేలు, ముసుగులో బొమ్మ మూడు దుగ్గాళ్ళు.

ముసలివానిమాట, ముళ్ళులేని బాట.

ముసలివాడయినా బసిరెడ్డేమేలు.

ముసలి ముప్పున తొలిసమర్త.

ముసలి ముప్పందాన కుసుమరోగం వచ్చినట్లు.

## మూ

మూడు దుగ్గానులకోతి, ఆరుదుగ్గానుల బెల్లం తిన్నట్లు.

మూడు దుగ్గానులకు మూతి మీసం గొరిగించుకొన్నట్లు.

మూడు దినాలుంటే మురికిచుట్టం.

మూడు తరాల దరిద్రుడు ముష్టికి వచ్చినట్లు.

మూడుజన్మల సంగతి చెప్పగలను, పూర్వజన్మలో ఇచ్చి పెట్టుకోలేదు, కనుక ఈ జన్మలో దేవుడు నాకీయలేదు, కనుక ముందు జన్మలో నాకేమి ఉండదు.

మూడు కొప్పులు ఒకటైతే ముల్లోకాలు ఏకమౌతవి.

మూడు కాసుల దానికి ముప్పావలా బాడుగ.

మూటికీ ముడివేస్తే ఏమిలేదు.

మూగవాని ముందర ముక్కు గోకుకొన్నట్లు.

మూరెడు ఇంట్లో బారెడుకట్ట ఎట్లా కొడతావో కొట్టరా మొగుడా.

మూతులు నాకేవాడికి మీసాలెత్తే వాడొకడా.

మూతి ముద్దుల కేడిస్తే, వీపు గుద్దుల కేడ్చిందట.

మూతి పెట్టినవాడు మేత పెట్టడా.

మూడో పెండ్లివాడికి ముహూర్తం కావాలనా.

మూడో తరగతిలో ఎందుకు ప్రయాణం చేశావంటే, నాల్గోతరగతి లేదు కాబట్టి అన్నాడట.

మూడువందలు పెట్టి గేదెను కొని, మూడణాలు పెట్టి తాడు కొనలేనట్లు.

మూడుమూసి ఆరు అతకినట్లు.

మూడు మూరా ఒకచుట్టే, ముప్పైమూరా ఒక చుట్టే.

మూడు మారులు తప్పిన ఏడుదూరాలు.

మూడు మాటలలోఆరు తప్పులు.

మూడు మనువులు వెళ్ళినా, పొయ్యి ఊదమన్నారు.

మూడు బోనాలు సిద్ధమయినవి, దివ్వెకట్టె ముడికి వచ్చినది, దొరగారు సువారు నకు రావచ్చును.

మూడుపుట్ల చెవిటివానికి ఆరుపుట్ల చెవిటివాడు ఆలోచన చెప్పినట్లు.

మూడుపావలాల గుడ్డ ముప్పై రూపాయల కుట్టు.

మూడు నెలలు సాముచేసి, మూలనున్న ముసలిదాన్ని కొట్టినట్లు.

మూడునాళ్ళముత్తైదువతనానికి ఆరుజోళ్ళ లక్కాకులు.

మూడునాళ్ళ భాగవతానికి మూతిమీసాలు గొరిగించుకొన్నట్లు.

మూడునాళ్ళ ముచ్చటకు మురిసేవు ముందుగతి కానవు.

మూడునాళ్ళ ముచ్చటకు ఆరుజోళ్ళ చెప్పలా.

మూడునాకి, ఆరు అతికినట్లు.

మూసిపెట్టితే పాచిపోయిందట.

మూసినవాయనం, ముత్తైదువలె.

మూసిన ముత్యము, పాసిన పగడము.

మూసిన ముత్యం, మాయని పగడము.

మూసిచూడను కాసులేదు, ముండనుచూస్తే ముద్దొస్తుంది.

మూలుగులు మునుపటిలాగే, భోజనాలు మాత్రం ఎప్పటిలాగే.

మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు.

మూలిగిన మూతికేసి రాస్తారు.

మూలవిరాట్టు తిరిపమెత్తుకొంటుంటే ఉత్సవ విగ్రహాలకు తెప్ప తిరునాళ్ళట.

మూలవిగ్రహాలు ముష్టిఎత్తుకుంటూ ఉంటే, ఉత్సవ విగ్రహాలకు దధ్యోదనమట.

మూలవాన ముంచక తీరదు.

మూలలో చల్లిన ఉలవలు మూడుపువ్వులు ఆరుకాయలు.

మూలముంచును, జ్యేష్ఠ చెరచును (కురిసి).

మూలకార్తెలో కురిస్తే, ముంగారు పాడు.

మూలకార్తెకు వరి మూల చేరుతుంది.

మూల ఉండే వాళ్ళనుముంగిట్లోకి లాగినట్లు.

మూర్తి కొంచెమైనా కీర్తి దొడ్డది.

మూర్ఖునకును బుద్ధి ముందుగానే పుట్టు.

మూర్ఖుడెపుడు గోరు ముదితలతో పొందు.

మూర్ఖచిత్తుడు కోపమునకు పెద్ద.

మూరెడు ముందుకు పోనేల, బారెడు వెనక్కు రానేల.

మూరెడెక్కే దెందుకు, బారెడు కుంగేదెందుకు.

మూరెడు పొంగటం ఎందుకు, బారెడు కుంగటం ఎందుకు.

## మృ

మృదుశబ్దానికి మధుశబ్దానికి భేదమేమిరా అంటే, వట్లల్లో సుడి అన్నాడటశిష్యుడు.

మృత్యువు పంచాంగం చూచి పనిచేయదు.

మృతి దగ్గరకు వచ్చినా, సతి దగ్గరకు వచ్చినా మతి ఉండదు.

మృగశిర కురిస్తే, ముంగాలి పండును.

మృగశిర వర్షిస్తే మఖ గర్జిస్తుంది.

మృగశిరలో బెట్టిన పైరు, మీస కట్టున బుట్టిన కొడుకు మేలు.

మృగశిర బిందిస్తే ఇరుకార్తెలు ఎలుగిస్తవి.

మృగశిరతోగూడ ముల్లోకాలుచల్లబడును.

మృగశిర కురిస్తే ముసలి ఎద్దు అంకెవేయును.

మృగశిర కార్తెలో ముంగిళ్ళు చల్లబడును.

## మె

మెట్ల చప్పడేగాని, దోవ జరుగదు.

మెట్లనిండ్లనుండి కాన్పుకు పుట్టినిండ్లు చేరునట్లు.

మెట్టరైతు రొట్టెపిట్ట.

మెట్టను మాత, పల్లానభార్య.

మెట్టనున్నా ఏనుగే, పల్లాన ఉన్నా ఏనుగే.

మెట్ట దున్నినవాడు, లొట్టె త్రాగినవాడు ఒకటే.

మెచ్చి మేకతోలు, కోరి గొట్టెతోలు కప్పతారు.

మెఱుపుదీపంగాదు, మబ్బు గొడుగుకాదు.

మెఱుపు కొద్దీ వర్షం

మెఱుగు వేయనిదే మెరుగురాదు

మెఱుగువేయనిదే మృదువు కాదు.

మెత్తలు ఎండుకువేస్తే, మెడల నొప్పలుపోతాయా.

మెత్తనివాడినిచూస్తే, మొత్తబుద్ధి వేసినట్లు.

మెత్తనిమాట లాడరా అంటే, దూది వెన్నపూస అన్నాడట.

మెత్తని మట్టిని మోచేతితో త్రవ్వినట్లు.

మెత్తని చోటనే గుద్దలి వాడి.

మెత్తనాళ్ళు పోయినవి, చెత్తనాళ్ళు వచ్చినవి.

మెత్తటి పులి ధర్మసూతి.

మెత్తటి పులి, సాధు పలవ.

మెత్తగా ఉంటే మొత్త బుద్ధి వేస్తుంది.

మెతుకులు చల్లితే కాకులకు కొదువా.

మెతుకుపోతే బ్రతుకు పోతుంది.

మెడలో రుద్రాక్షలు, మదిలో మదిరాక్షులు.

మెడబట్టి నెట్టితే చూరుబట్టుకొని వ్రేలాడినట్లు.

మెడపూసలకు సమ్మసరిపోయిన బొమ్మలాట ఆడినట్లు.

మెడనూతుల వారింట్లో పిడిగుద్దుల సమారాధన.

మెడ తడవడం పూసల కొఱకే.

## మే

మేడిసిరి కీడు చేయదు.

మేడిపండు జూడ మేలిమైయుండును పొట్టవిచ్చి చూడ పురుగులుండు.

మేడలు గుడిసెలు కావడం కన్నా, గుడిసెలు మేడలు కావడం మేలు.

మేఘాలు నలుపైతే వాననీళ్ళు నలుపగునా.

మేకశిరం మెత్తగా ఉన్నదని మఱికాస్త లాగాడట.

మేకవన్నె పులి.

మేకలే మడకలు దున్నితే, ఎద్దులు ఎవరికి కావాల.

మేకలు తప్పించుకొంటే తుమ్మలు, మాలలు తప్పించుకుంటే ఈదులు.

మేక మేయని ఆకు ఏదంటే- బండి ఆకు రాట్నపు ఆకు.

మేక మెడచన్నులు.

మేక మెడపన్నులు పిసుకను, పిండను పనికిరావు.

మేక మెడచన్నులకుపాలు, మేడికి పూలు లేవు.

మేక మెడచన్ను కుడిస్తే ఆకలి తీరునా.

మేకబోతు గాంభీర్యం- మాచకొమ్మ సౌందర్యం.

మేక పెంటిక ఎక్కడున్నా ఒకటే.

మేకపిల్లను చంకలో బెట్టుకొని ఊరంతా వెదికినట్లు.

మేకకు మెడచన్నులు, తాళ్లకు తలచన్నులు.

మేకకు తెలిసినదంతా మేత సంగతే.

మేకకు జ్ఞాపకముండేది మేత ప్రసంగమే.

మేక ఆకులు మేయగానే ఉపవాస మగునా.

మేహజాడ్యం, తోట సేద్యం.

మేస్త్రీలు మేడకట్టితే, కుక్కకాలు తగిలి కూలిపోయిందట.

మేసేజన్మలు మేతలు మానినవి, పలుకులు మానండట్టా పంజరాల చీలు కల్లార అన్నట్లు.

మేసే గాడిదను కూసే గాడిద చెఱచిందట.

మేలోర్చలేని అబ్బకుతోడు మూగతల్లి దొరికినట్లు.

మేలు మేలంటే, మెడ విరగబడ్డట్టు.

మేయబోయి మెడకు తగిలించుకొన్నట్లు.

మేయబోతే ఎద్దులలోకి, దున్నబోతే దూడలలోకి.

మేమే అంటే, మేడలెక్కి కూర్చున్నాడట.

మేపే రూపు

మేనమామకైతే ఇవ్వడు, పోలుబొందలలో పెడతాడు.

మేనత్త మూతికి, మీసాలు ఉంటే, చిన్నాయన అవుతాడు

మేనత్తపోలిక, మేనమామ చీలిక.

మేదరసాలదుర్గం మీద మేకకాలంత మొయిలు వేస్తే, తుల్లూరు దొండపాడుకాయ దూడకట్టు అయినా కాదు.

మేతకేగాని చేతకు కొఱగాడు.

మేతకరణమేగాని కూతకరణం గాదు.

మేతకన్న మసలితేనే బలం.

## మై

మైనపుముక్కువాడు.

మైనపుగోడలను గురించి కంచుగోడలు కాలిపోయినవట.

## మొ

మొక్క అయి వంగనిది, మ్రానై వంగునా.

మొండివాడు హితుడు బండవాడు.

మొండివాడు రాజు కంటే బలవంతుడు.

మొండిముక్కున ముక్కర ఉంటే, మూతి తిప్పడమే ముచ్చట అనుకొన్నదట.

మొండిమొగుడు  పెళ్ళికెళ్ళి,  అర్ధరాత్రివేళ అడ్డగోడ చాటునుండి అర్ధరూపాయి కట్నం చదివించిదట.

మొండిదానా నీ మొగుడేమీ చేసినాడంటే, అటుకొట్టి ఇటుకొట్టి వాడే పోయాడు అన్నదట.

మొండితోక గొడ్డు రాగోరును, గుడ్డిగొడ్డు పోగోరును.

మొండిచేతుల పెండ్లానికి మోదకాళ్ళ మొగుడు.

మొండిచేతివానికి నువ్వుల తిననేర్పినట్లు.

మొండిచేతితో మూర వేసినట్లు.

మొండిచేతితో మొత్తుకున్నట్లు.

మొండిచెట్టు గాలికి మిండడు, మొలకులేనివాడు దొంగలకుమిండడు.

మొండి గురువు, బండ శిష్యుడు.

మొండికెత్తితే మొగుడేమి చేస్తాడు,బండకెత్తితే బావేమి చేస్తాడు.

మొండి కెక్కినదాన్ని మొగుడేమి చేయు రచ్చ కెక్కినదాన్ని రాజేమి చేయు.

మొండికీ బండకూ నూరేండ్లాయుస్సు.

మొండికి సిగ్గులేదు, మొరడకు గాలిలేదు.

మొండికి తగ్గ మిండడు.

మొండి ఈతకు మోపుడు జూకలన్నట్లు.

మొగుడు అంటే ఘోష, డబ్బు అంటే ఆశ.

మొగుడి మీద కోపం పొద్దు మునిగే వఱకే.

మొగుడిని చూస్తే పైసాలేదు, ముండను చూస్తే ముచ్చటౌతుంది.

మొగుడిని కొట్టి మొగసాల కెక్కినట్లు.

మొగుడికే మొగతనం ఉంటే, తంబళ్ళవారి తగులాటమేమి.

మొగుడికే మొగతనం ఉంటే, ఆగసాలాయనతో అవసరమేమి.

మొగుడికి మోదుగాకు, అల్లుడికి అరటాకు.

ముగుడంటే మొద్దులుబెట్టి మిండడంటే ముద్దులు బెట్టును.

మొగిళ్ళు చూచి మోట చాలించినట్లు.

మొగవారి కాలుసేయి తాకితే, ఆడువారు పెకల్లుతారట.

మొగవాని మూతిపైఉంటే, నాకు ముంజేతిపై ఉన్నవి వెంట్రుకలు అన్నదట ఒకమగ రాయడు.

మొగుడు మాడ్పుది మొగుడుకిచేటు, ఈడ్పుకాళ్ళది ఇంటికి చేటు.

మొగమాటానికి పోతే, ముండకు కడుపైనట్లు.

మొగమాటమునకు, మోక్షమునకు దూరము.

మొగబుద్ధి మోటుబుద్ధి, ఆడుబుద్ధి అపరబుద్ధి.

మొగపిల్లలున్నయిల్లు, మోదుగలున్న అడవి అందము.

మొగ పిల్ల బంగారు పుల్ల.

మొగం వాచిన మొగుడికి పాచిన కూడు పెటితే, పాయసమని బఱ్ఱుబఱ్ఱున జుఱ్ఱు కొన్నాడట.

మొక్కేవారికి వెఱవనా, మొట్టేవారికి వెఱవనా.

మొక్కుబడే లేదంటే, ఒక్క దాసరికైనా పెట్టమన్నట్లు.

మొక్కబోయిన దేవర ఎదురు వచ్చినట్లు.

మొక్కజొన్న కండె ముక్కలై మీదపడ్డట్లు.

మొగునిమీద కోపంచేత మాదిగవాని వెంట పోయినట్లు.

మొగుని పెత్తనం మొండి మేనత్త.

మొగునితో పెళ్ళికి, పిల్లలతో తీర్థానికి వెళ్ళరాదు.

మొగుడొల్లక ముప్పైయేండ్లు, ఆలొల్లక అరవై ఏండ్లు, బాలప్రాయం పదేండ్లు.

మొగుడే ముండా అంటే ముష్టికి వచ్చినవాడు గూడా ముండా అంటాడు.

మొగుడు లేనిదానికి గూడ మంత్రసాని తప్పదు.

మొగుడు లేకపోతే అప్ప మొగుడు, కూర లేకపోతే పప్పుకూర.

మొగుడు పెళ్ళాం పోట్లాడి, యాయవారం బ్రాహ్మణ్ణి చావకొట్టినట్లు.

మొగుడిని చూచిన దండుగ, మిండని చూచిన పండుగ.

మొగుడు చచ్చి మొత్తుకొంటూంటే, మిండమగడు వచ్చి రాళ్ళు రువ్వాడుట.

మొగుడు చచ్చిన వెనుక ముండకు బుద్ధి వచ్చిందట.

మొగుడు కొద్దీ వన్నెలు, సిరికొద్ది చిన్నెలు.

మొగుడు కొట్టినాడని మొల్లవాని దగ్గఅకుపోతే, మొల్లవాడు తెల్లవార్లూ కొట్టినాడట.

మొగుడు కొట్టితే కొట్టినాడుగాని, ముక్కు చీమిడి బాగా వదిలింది.

మొగుడు కొట్టిన కొట్లుఊరెల్ల రట్లు, మిండడు కొట్టిన కొట్లు ముత్యాలకట్లు.

మొగుడు కొట్టినందుకు కాదుగాని, తోడికోడలు నవ్వినందుకు.

మొగుడు ఒగ్గినా మామ ఒగ్గడు.

మొగుడు ఈయని గౌరము, తల్లి చేయని గారాబము.

మొద్దు ముండకు దొరికేదంతా మోటు శిశినాలు.

మొదలే మన్ను, కఱవు వస్తే గడ్డలు.

మొదలే కోతి, పైగా కల్లు తాగినట్లు.

మొదలే కుంటికాలు, దానికి దోడుపక్షవాతం.

మొదలు విడిచి కొనలకునీరుబోసినట్లు.

మొదళ్ళు మీకు, మోసులు మాకు.

మొదలు లేదు సుబ్బక్కా అంటే ముంతెడీ పెద్దక్కా అన్నదట.

మొదలులేదు సుబ్బక్కా అంటే ఒక్కదేవరకైనా మొక్కక్కా అందిట.

మొదలు లేదు శ్రీరామా అంటే మొలతాడు లేని గోచిపాత అన్నాడట.

మొదలు మోదుగ పూస్తే కొస సంపెంగ పూస్తుందా.

మొదలు చేవలేక తుద నెట్లు కలుగురా.

మొదలు మునిగితే వడ్డి మునుగదా.

మొదలుంటే పిలకలు పెడుతుంది.

మొదటి ముద్దుకే మూతిపండ్లు రాలినట్లు.

మొదటి పెండ్లి అవసరము, రెండోపెండ్లి అవివేకము, మూడోపెండ్లి అపస్మారకము

మొదటిదానికి మొగుడులేడు, కడదానికి కళ్యాణమట.

మొదటిచూపుకే కలిగిన వలపుకు కాలయాపన లేదు.

మొదటికే మోసమైతే, వడ్డీ ముట్టలేదన్నాడట.

మొదటికే మోసమైతే లాభానికి గుద్దులాట.

మొదట మానెడు, దూడ చస్తే దుత్తెడు.

మొట్టేవాడికి వరమిస్తాడుగాని మొక్కేవారికి వరమీయడు.

మొగుళ్ళ పొద్దు మోసపుచ్చె, కోడలి ప్రాణం కొలువులోకి వచ్చె.

మొసలిబావా కడిమిచెట్టు వేరాయెగాని, కాలైనా ఇంతేకదా.

మొలిచేచెట్టు మొలకలోనే తెలుస్తుంది.

మొలబంటి దుఃఖంలో,మోకాలిబంటి సంతోషం.

మొలది విప్ప తలకు చుట్టినట్లు.

మొట్టో మొట్టో వద్దనగా, లింగం కట్టేరుగాని మొక్కచేతులు తేగలరా.

మొట్టలో మొట్ట మొండిచెయ్యి చూపించెయ్యి.

మొఱిగే కుక్క కఱవదు.

మొఱకుకు సివమెత్తిన మ్రొక్కక తప్పదు.

మొయిలు విడిచిన ఎండ, మొగుడు విడిచిన ముండ, పట్టివిడిచిన మండ, ఎత్తి విడిచిన కుండ.

మొయిలునీరు నమ్మి చెఱువు కట్ట తెగగొట్టు కొన్నట్లు.

ముప్పెకు మూరెడునోరు.

మొద్దు మొగానికి తోడు, గరుడసేవా.

## మో

మోచేయిపోయి మొకరానికి తగిలినట్లు.

మోచేతిదెబ్బ మొగుడింటి కాపురం.

మోచేతిదెబ్బ చూడక, ఊచిప్పకు అతుకు పెట్టుబోయినట్లు.

మోచినమోపుకు ఇందరు మోయవలెనా.

మోకాలెత్తు ముందుకు, మోచేతులు వెనక్కు.

మోకాలెత్తు విగ్రహముంటే, మొలలోతు కూడు.

మోకాలు మునిగింది అని ముక్కు కుంటారా.

మోకాటిలో మెడనరం పట్టిందంటే, మీద పట్టి వేయమన్నట్లు.

మోహభ్రమను జిక్కి మొనగాడు నీల్గడా.

మోక్షానికి పోతే మొసలి యీడ్చుక పోయిందట.

మోసేవానికి తెలుసు బరువు.

మోపూరువాళ్ళ మొగుళ్ళు చస్తే, తలమంచివాళ్ళు తాళ్ళు తెంచుకొన్నట్లు.

మోదుగపువ్వు అందము- పసిమిరోగము మనిషి.

మోతనీటిలో యీత యీదినట్లు.

మోతచేటేగానె మోక్షంబు లేదయా.

మోట్లుకొట్టగా మగనితో గూడ లేస్తే, గుడ్డబట్టలు దులిపేవఱకే కూటివేళాయె.

మోటువాడి కేమి తెలుసు మొగలిపూవు వాసన.

మోటువాడికి మొదటిచోట కంపు, వన్నెగాడికి మూడుచోట్ల కంపు.

మోటకు పొమ్మంటే,ఆటకు పెట్టినాడు.

మోటకు కోపం ముక్కు మీద.

## మౌ

మౌన మర్ధాంగీకారం.

మౌనంబు దాల్చుట మనసిచ్చగింపమి.

## మ్రా

మ్రానిపండ్లు మ్రాను క్రిందనే రాలును.

## మ్రు

మ్రుగ్గు వేయరానివారిని యముడు, జాంబవంతుని వెంట్రుకలు పెరక బెడతాడట.

## మ్రొ

మ్రొక్కబోయిన దేవుడెదురైనట్లు.

మ్రొక్కబోయిన గుడి ముక్కలై మీదపడ్డట్లు.

మ్రొక్కిన మ్రొక్కు చక్కనై, మగనికండ్లు రెండూపోతే, ఆరుగాళ్ళ జీవాన్ని దేవునకు అర్పితం జేతు అన్నదట.

## య

యజ్ఞానికి ఏమి యత్నమంటే, కత్తులూ కటార్లు అన్నట్లు.

యజ్ఞం చేసి రంకు తెలుపుకొన్నట్లు.

యజమాని చూడనిచేను ఏడుగాడు.

యజమాని చూడని చేను ఎంత పెరిగినా నష్టమే.

యముడు ఒక్కణ్ణి చంపితే, ఏతాము ముగ్గురిని చంపుతుంది.

యముడికీ శివుడికీ వెరువనివాడు.

యథార్థానికీ  ఏడుచుట్లు తెరలు అక్కఱలేదు.

యథార్థవాది లోకవిరోధి.

యత్రజంగం, తత్ర భిక్షమన్నట్లు.

యతిమతం మగనికి ఎత్తుబారపు పెండ్లాము.

యతికొఱకు పోతే, మతి పోయింది.

యతి అంటే ప్రతి అన్నట్లు.

యజ్ఞానికి ముందేమిటంటే, తలక్షవరం అన్నట్లు.

## యా

యాచనాంతం గౌరవం.

యాచమనాయని త్యాగము గోచులకేగాక కట్టుకోకల కగునా.

యాదవకులంలో ముసలం పుట్టినట్లు.

## యు

యుగయుగాలనాటి యుధిష్టిరుడు వలె.

## యె

యెట్టు గొట్టిన రూక గుట్టు విడిచిన లంజ.

## యో

యోగికీ, రోగికీ, భోగికీ నిద్రలేదు.

యోగమందు గలదె భోగమందున్నట్లు.

## ర

రక్షచాలని మృగేంద్రుని నక్కయు గోలుపుచ్చు.

రక్కసి ఆలుకు అనదమగడు.

రంభయైన తన కుచకుంభముల్ తనచేత తాబట్టుకొనిన సుఖములేదు.

రంభ చెక్కిలి నొక్కి రాట్నం తెచ్చినట్లు.

రంకు సాగితే పెళ్ళెందుకు.

రవుతు కొద్దీ గుఱ్ఱము.

రందిగాడిది రేయింబవలు తెలియదు.

రండరాజునకు గొండడు దళవాయి.

రండరాతకు పెండ సిరా.

రచ్చకెక్కిన సభలోన రాయబారమేల.

రండ తుపాకి కాలిస్తే, గుండు గాలికిపోయిందట.

రండ కొడుకైనా కావలె, రాజు కొడుకైనా కావాలె.

రంగుల దుప్పట్లు నీగొంగడికి సరిపోలవన్న గువ్వల చెన్నా.

రంగము సొమ్ము, అంకుసొమ్ము నిలువదు.

రంగడికీ లింగడికీ స్నేహం, రొట్టెకాడ గిజగిజలు.

రంగడా విభీషణునికి పంగనామ మిడినరీతి.

రక్షించినవాణ్ణి భక్షించినట్లు.

రవుతు మెత్తనయితే గుర్రము మూడు కాళ్ళతో నడుస్తున్నది.

రక్షలు పోతే మచ్చలు పోతాయా.

రహస్యమేమిటంటే, వడ్లగింజలోది బియ్యపు గింజ అన్నట్లు.

రవి కాననిచోటు  కవి కాంచునే.

రసం ముదిరితే రాగం, పాకం ముదిరితే పాట.

రవ్వ రవ్వతో తెగుతుంది కాని, రాతితో తెగుతుందా.

రవి గాననిచో కవిగాంచనేర్చు నెయ్యెడ.

రవికలోనే చీర మిగిలించాలంటే ఎలాగు.

రవిక, పగలు బిడ్డా కడ్డాము, రాత్రి మగని కడ్డాము.

రమ్మన్నారు తిమ్మన్న బంతికి అన్నట్లు.

రమాపతే, సీతాపతే, పొద్దున లేస్తే పొట్టేగతి.

రత్నాలున్న గనిలోనే రాళ్ళుండేది.

రత్నాలు తినే పక్షికి రత్నాలు, రాళ్ళు తినే పక్షికి రాళ్ళు.

రత్నాలన్నీ ఒక చోట నత్తగుల్లలన్నీ ఒక చోట.

రత్నాలన్నీ ఒకచోటికి రాళ్ళన్నీ ఒక చోటికి.

రత్నాన్ని రువ్వి గాజును కోరినట్లు.

రత్నాన్ని బంగారంలో పొదిగితేనే రాణింపు.

రత్నం బోరునిచే నన్వేషింపబడునుగాని, యొరు నన్వేషించునే.

రసం ముదిరితే రాగం, పాకం ముదిరితే పాట.

రతిలో సిగ్గు రణములో భీతి కొరగావు.

రతిలేని నాతి, గతిలేని గుఱ్ఱము రాణించవు.

రక్షించని వాణ్ణి భక్షించినట్లు.

రట్టూ రవ్వా రావిపాటి వారిది, పుస్తే పూసా పూసపాటి వారిది.

రజకుని గానము, రండా ప్రభుత్వము.

రచ్చకెక్కిన సభలో రాయబారమేల.

## రా

రాజమకుటం శిరోవేదనను పోగొట్టలేదు, ఐశ్వర్యం ఆనందమును కొనిపెట్టలేదు

రాచవారి భోగం రైతుల త్యాగం.

రాచవారి పసులకు బందిలేదు.

రాచబిడ్డ స్మరాలయము కాగానే పూజకు దాసాని పువ్వగునా.

రాచపీనుగు తోడులేకుండా పోదు.

రాచపగ- త్రాచు పగ.

రాచతనానిని జందెపు పోచా గుర్తు.

రాఘువా స్వస్తి- రావణా స్వస్తి.

రాగులరాయి తిరుగుతూ ఉంటే రాజ్యమంతా చుట్టాలే.

రాగి రాగోరును.

రాగిపైరులచెంత రమ్యమౌ పరిమొలక రాజిల్ల నేర్చునా.

రాగిపోగులు తగిలించుకున్నావేమిరా అంటే, నీకు అవైనా లేవు కదా అన్నాడట.

రాగిపైసా చల్లగుంటే, రాచబిడ్డ గూడ దిగివస్తుంది.

రాగల శని రామేశ్వరం వెళ్ళినా తప్పదు.

రాగం తీయనివాడు, రోగం రానివాడు లేడు.

రాగంలేని భోగం, త్యాగం లేని ఈవి.

రాకు, పోకు బంగారు చిలక.

రాకుండా చూచి పోకుండా కొట్టినట్లు.

రా  అమ్మేగాని, పో అమ్మలేదు.

రాజు పోతులాగే ఉన్నాడు, రాజు పెళ్ళాం రంభలాగే ఉంది.

రాజు పెద్దకూతురును పెండ్లి చేసికొను నాకేమి అభ్యంతరం లేదన్నట్లు.

రాజపాపం పురోహితుని కొట్టుకపోవును.

రాజుని చూచిన కంటితో మొగుణ్ణి చూస్తే మొట్ట బుద్దయింది.

రాజు నీతి తప్పితే, నేల సారం తప్పతుంది.

రాజు దృష్టికి రాయి పగులును.

రాజు తలస్తే, దెబ్బలకు కొదువా, బ్రహ్మ తలిస్తే ఆయుష్షుకు కొరవా.

రాజు తలిస్తే గాజు కంబాల కేమి కొదువ.

రాజుచేసిన కార్యాలకు, రాముడు జేసిన కార్యాలకు ఎన్నికలేదు.

రాజుగారి పెళ్ళాంమేడ ఎక్కితే, కుమ్మరివాడిపెళ్ళాం అటకెక్కిందట.

రాజుగారి భార్య పతివ్రత అన్నట్లు.

రాజుగారి గుఱ్ఱమైతే మాత్రం తొక్కితే కాలు నొవ్వదా.

రాజు కొడుకైనా కావాలి, సానిదాని తమ్ముడైనా కావాలి.
రాజుకూతురైనా ఒకని ఆలే.
రాజుకు కంటను, పాముకు పంటను విషము.
రాజు కన్నా చిన్న, మంత్రికన్నా పెద్ద.
రాజుకత్తికి రెండువైపులా పదునే.
రాజుకంటే మొండివాడు బలవంతుడు.
రాజు ఎవరైనా రాగులు విసరేతి తప్పదు.
రాజు ఎంతో, ప్రజలూ అంతే.
రాతికట్ట పంట చెరువుకు గాక గండి గుంటకేల.
రాత బొడిచినా చావు లేదు.
రాతకు మించిన లోతు లేదు.
రాణివాసం వచ్చి మూలవాసం పీకిందట.
రాట్నానికి రెండు చెవులు, నాకు రెండుచెవులు.
రాట్నం వచ్చింది బండి అడ్డం తీయరా అన్నాడట.
రాజ్యాలు పోయినా, రాచరికాలు పోలేదు.
రాజ్యాలు ఉడిగినా లక్షణాలు ఉడగలేదు.
రాజ్యము వీరభోజ్యం.
రాజు వలచిన రంభ, రాజు విడిచిన తుంబ.
రాజులేని రాజ్యం, కాపులేని గ్రామం.
రాజులేని ఊళ్ళు, పూజలేని గుళ్ళు.
రాజులు పోతే రాజ్యాలు పోతవా.
రాజుల సొమ్ము ఊళ్ళ పాలు.
రాజుల చనవు ఎన్నాళ్ళు.
రాజులకు పిల్లనిస్తే రాళ్లకిచ్చినట్లే.
రాజురాకడలేదు, నూకుడులేదు.
రాజు మెచ్చింది రంభ, తాను మునిగింది గంగ.
రాజు మెచ్చింది మాట, మొగుడు మెచ్చింది రంభ.
రామాయణ అంటే ఏమోఅనుకున్నాను గాని, మాశిబరువుంది అన్నాడట.

రామాయపట్నం మధ్యస్థం.

రామాండ కతలెల్ల మే మెఱుంగని పనే, కాటమరాజుకు కర్ణుడోడె అన్నట్లు.

రామనామధారి రాక్షసుండు.

రామక్కదేమిపోయె రామన్నదేమిపోయె రాసిలోనిదే దోసెడుపోయె.

రాబందుకు, రాజుకు తేడా లేదు.

రానూవచ్చె, పోనూపోయె, రాగులువిసరి సంకటి చేయమన్నాడట.

రానుర ఆను గుబ్బం గాడిదయిందట.

రాని వానిని పిలువ వేడుక.

రానివాడి మీదఱాయి.

రానిపాట పాడ వేడుక, బోడితల అంట వేడుక.

రాని అప్పు రాతితో సమానమన్నాడట.

రాదన్న పని రాజుపని, వస్తుందన్నపని తొత్తు పని.

రాత్రిపడ్డగోతిలో పగలు పడుతారా.

రాత్రి చీకటిపోతే, పగలు వెలుగువస్తుంది.

రాత్రికి వెన్నెల, పైరుకు వెన్నులు పస.

రాత్రి అంతా రభస అయితే, రక్తి ఎప్పుడు.

రాతిలో కప్ప, రాతిలోనే బ్రతికినట్లు.

రాతి బొమ్మకు చక్కిలిగింతలు పెట్టినట్లు.

రాతి పశువును పూజిస్తారుచేతి పశువును బాదుతారు.

రాతి కుండకు ఇనుపతెడ్డు.

రాళ్ళకోపని గుద్దలిని వాడిచేసే వాళ్ళుందురా.

రాలిన పూవు రెమ్మకు అతుకుకొంటుందా.

రాల రువ్వదగిన వాని పూల రువ్వరు.

రాయుడిది తలది, చాకలిది మొలది.

రాయంగ రాయంగ కరణం- దగ్గంగ దగ్గంగ మరణం.

రామేశ్వరం వెళ్ళినా ఱంకుమొగుడు తప్పలేదట.

రామేశ్వరం పోయినా, శనేశ్వరం తప్పలేదు.

రాముని వంటిరాజు, రావణుని వంటి వైరి లేరు.

రాముని వంటి రాజుంటే, హనుమంతునివంటి బంటూ ఉంటాడు.

రాముని పాదాలు తగిలితే, రాళ్ళు రమణులవుతవి.

రాముడు లేని రాజ్యం లాగ.

రామాయణంతా విని, రామునికి సీత ఏంకావాలని అడిగాడట.

రామాయణంలో పిడకల వేట.

రాష్ట్రం దాగినా రంకు దాగదు.

రావేమయ్యా తిండివేమయ్యా అంటే వెనక్కే పోయానన్నాడట.

రావణాసురుడి కాష్టం వలె.

రాళ్ళు తినే పక్షిరాళ్ళు తింటుంది, రత్నాలు తినేపక్షి రత్నాలు తింటుంది.

రాళ్ళచేలో గుంటక తోలినట్టు.

రాళ్ళ చేను రత్నాలు పండుతుంది.

రాళ్ళ చెలుక రండబిడ్డ, కాపువారికి కలిసివస్తాయట.

## రి

రిక్త మనసు కోర్కెలకు పెద్ద.

## రీ

రీతికి వస్తే కదా రంగానికి వచ్చేది.

## రు

రుచీపచీలేని కూర కంచానికిచేటు, అందం చందంలేని పెళ్ళాం మంచానికి చేటు

రుచి మరిగిన పిల్లి ఉట్టిమీద కెగిరినట్లు

## రూ

రూపాన పాపిష్టి, గుణాన పాపిష్టి.

రూపం చేత స్త్రీలు, పరాక్రమంచేత పురుషులు రాణింతురు.

రూక లేనివాడు పోక చేయలేడు.

రూకలు పదివేలున్నా చారెడు నూకలే గతి.

రూక యివ్వని విటకాని పోటు మెండు.

## రె

రెండు పడవలలో కాళ్ళు బెట్టినట్లు.

రెండు నాలుకలవాడు.

రెండు నలుపులు కలిసి ఒక తెలుపు కానేరదు.

రెండు తప్ప లెప్పడూ ఒక ఒప్పకాలేవు.

రెండు చేతులు కలిస్తేనే చప్పడు అయ్యేది.

రెండు ఏండ్ల వలపు, మూడేండ్ల మురుగు ఉండదు.

రెండు ఊళ్ళ వ్యవసాయం, ఇద్దరు భార్యల సంసారం.

రెండావుల పాలు దాగేవాడు.

రెండావుల పాలు తాగిన దూడ.

రెంటికి చెడ్డ రేవడు వలె.

రెప్పలార్చేవాళ్ళు కొంపలారుస్తారు.

రెండూ రెండే, కొండప్పా.

రెండు వ్రేళ్ళతో నాటవచ్చునుకాని, అయిదు వ్రేళ్ళతో పెరకరాదు.

రెండు వేదాంతయుక్తులు వాగగానే రాజయోగి కాడు.

## రే

రేవులోని తాడి అడ్డుచేటు.

రేవతి వర్షం రమణీయం.

రేపు అనే మాటకు రూపులేదు.

రేపల్లెవాడలో పాలమ్మినట్లు.

రేపటి నెమలి కంటే, యీనాటి కాకి మేలు.

రేపటికి కూటికి లేదని రేయిబవలు వ్యసనమందవేల.

రేజీకటి మొగుడికి గుడ్డి పెండ్లాము.

రేగుబండ్లకు ముత్యాలమ్ముకొన్నట్లు.

రేగుచెట్టు కింద ముసలామెవలె.

రేగుచెట్టుకింద గుడ్డివాని సామ్యము.

రేగుకంపపై గుడ్డవేసి తీసుకొన్నట్లు.

రేగడి భూమినీ, రెడ్డినీ చేవిడువరాదు.

## రై

రైతు క్షేమం రాజు భాగ్యం.

రైతులెక్కచూస్తే, నాగలికూడా మిగులదు.

రైతుబీదగాని, చేను బీదగాడు.

రైతుపాడు, చేను బీడు.

## రొ

రొయ్యకు లేదా బారెడు మీసం.

రొట్టె విఱిగి నేతిలో పడ్డట్టు.

రొట్టెలేదుగాని, నెయ్యి ఉంటే అద్దుకు తిందును- అన్నాడట.

రొట్టెలవాడి పనికంటె, ముక్కలవాడి పని మేలు.

రొట్టె తిని రోసినావుకాని, నానివంకచూడు నా తమాషా.

రొట్టెకు ఎవరైతేనేమి.

రొట్ట కట్టె దేశంలో పుట్టగోచివాడే భాగ్యవంతుడు.

రొక్కమిచ్చినవాడే రేవెలదికి మన్మథుడు.

రొంపి కఱుపు రోతబుట్టించి వరపుకఱవు ఒరగబెట్టుతుందా.

రెండూ రెండే, ఈంటికి పుండ్లే.

## రో

రోగము ఒకటి, మందు ఇంకొకటి.

రోగ మంటే వచ్చిందిగాని, పాలు ఎక్కడి నుండి వస్తవీ.

రోకలిపోటు- దాసరి పాట.

రోకలి తూలితే చుట్టాలు వస్తారు.

రోకలి చిగురు పెట్టినట్లు.

రోకట చిగుళులు కోసినట్లు.

రోహిణి ఎండకు రోళ్ళు పగులును.

రోషానికి రోలు మెడను కట్టుకున్నట్లు.

రోషానికి పోయిన రొండ్లెగుసవు.

రోసి వేసినది రాశికి వచ్చింది.

రోసం లేని మూతికి మీసమెందుకు.

రోసంలేని బంటుకు మోసం లేదు.

రోళ్ళు పాడినట్లా, రోకళ్ళు పాడినట్లా.

రోలు పోయి మద్దెలతో మొర పెట్టుకున్నట్లు.

రోలు పగిలినా లిద్దె బాగా బిగిసినది అన్నట్లు.

రోలుకు ఒకవైపు, మద్దెల కిరువైపులా దెబ్బలు.

రోలు కళ వెళుగదు.

రోతలకు రోత ముదిమి.

రోటిలో తలదూర్చి రోకటి పోటుకు వెఱచినట్లు.

రోటిపాట రోకటి పాట.

రోటిని చూచి పాట పాడాలి.

రోజులుమంచివని పొద్దస్తమానం దొంగిలించినట్లు.

రోజులు మంచివని పగలే దొంగతనానికి బయలుదేరినట్లు.

రోగిష్టికి పాపిష్టి కావాలి.

రోగికోరిందీ పాలే వైద్యుడు చెప్పిందీ పాలే.

రోగికి కోపమెక్కువ.

రోగాలు మనుషులకు గాక మానులకు వస్తావా.

రోగాలలో గురక ప్రమాదం.

రోగానికి మందుగాని, ఆయుర్ధాయానికి మందులా.

రోహిణిలో విత్తనం, రోళ్ళు నిండని పంట.

రోహిణిలో రోకళ్ళు చిగిర్చనన్నా చిగిరిస్తవి, రోళ్ళు పగులనన్నా పగులతవి .

రోహిణిలో జొన్నలు- సాహిణిలో గుఱ్ఱాలు.

రోహిణికార్తెలో విత్తులోరోయక వేస్తారు, మృగశిరలో ముంచి పోస్తారు.

రోహిణికార్తెలో విత్తుట రోటిలోవిత్తుటే.

## రౌ

రౌతు దిగాలంటున్నాడు గుఱ్ఱం ఎగురవేయాలంటున్నది.

రౌతు కొద్దీ గుఱ్ఱము.

## ఱ

ఱంకుముండ బజారురచ్చకు వెరచునా, వీరపతివ్రత వెరచుగాని.

ఱంకుమగడు కడుపునొప్పి ఎఱుగడు.

ఱంకుతనం యిల్లెక్కి కూత వేస్తుంది.

ఱంకుటాలి చన్నుకూ, సంత సొరకాయకూ, వచ్చే పొయ్యే వాళ్ళ గోటిగాట్లు తప్పవు.

ఱంకుటాలికి క్రొత్తడి సుద్దులు పెచ్చు.

ఱంకు చదువు చదివి ఱంకున జెడుదురు.

ఱంకాడ నేర్చినమ్మ బొంకాడ నేర్వదా.

ఱంపాన కోసి రాచినకొలదీ గంధపుచెక్కకు వాసన ఎక్కువ.

ఱంకు సాగితే పెళ్ళెందుకు.

ఱంకులసాని రాగం తీస్తే, రల్లిబండ రాతిలింగం కడకు నడుస్తుంది.

ఱంకుమగడు వీపుమన్ను దులిపి పోవునా.

## ఱా

ఱాళ్ళు తిని, ఱాళ్ళు అరిగించుకొంటాడు.

ఱాల రువ్విన వానిని పూల రువ్వుతారా.

ఱాయివోలె ఉంటే, రాసికొందుము, పూవువోలె ఉంటే పూసి కొందుము.

ఱాయి గుద్దనేల,చేయి నొవ్వనేల.

ఱాతి బొమ్మకుచక్కిలిగింతలా.

ఱాతి టెంకాయవలె.

ఱాతి కంటె గట్టి రాయలసీమ కోడి.

ఱాతిలో నార తీసినట్లు.

## ఱె

ఱెప్పలతో దీపాలు ఆర్పినట్లు.

ఱెక్కలు విఱిగిన పక్షివలె.

ఱెక్కలు పెరికిన పిట్ట వలె.

ఱెక్కల కష్టం, బొక్కల పులుసు.

ఱెక్క ఆడితేగాని, డొక్క ఆడదు.

## ల

లంచమనే చెట్టు కొమ్మలునలుప్రక్కలా ప్రాకియుండును.

లంచం లేనిదే మంచమెక్కదు.

లంచం పెట్టినది మాట, పుంజం పెట్టినది బట్ట.

లంఖణాలకు పెడితేగాని, పైత్యం వదలదు.

లంకనానికి పెడితే పథ్యానికి దిగుతుంది.

లంకలో పుట్టిన వాళ్ళంతా రాక్షసులే.

లంక మేత, గోదావరి ఈత.

లంక మేతకు, ఏటి ఈతకు సరి.

లంకనాలలో మనుగుడువుల తలచుకొన్నట్లు.

లంక కాల్చినవాడు రాముడి లెంక.

లగ్గ పగ్గం పెట్టు చిక్కింది.

లక్కవంటి తల్లి ఱాయివంటి బిడ్డ.

లక్కలేని నగ, బొక్కలేని మాంసం.

లక్క జొచ్చిచననగ- కుక్క జొచ్చిన యిల్లు.

లక్షభక్ష్యాలు భక్షించే కుక్షికి ఒక భక్ష్యం లక్ష్యమా.

లక్ష నక్షత్రాలైనా ఒక చంద్రుడు గాడు.

లక్షణాలు గల బావగారికి రాగి మీసాలు, అవలక్షణాలు గల బావగారికి అవీలేవు

లక్షణం పలుకరా పెళ్ళికొడుకా అంటే అయిరేని కుండ పదహారువక్కలు అన్నట్లు

లక్షణం చెడితే అవలక్షణం.

లద్దిలో మాణిక్యం.

లడాయి వచ్చినప్పుడా కత్తులు చేసుకోవడం.

లచ్చి గాజులకు సంతకుచీటి వ్రాసినట్లు.

లచ్చ ఉంటే కోటి లక్షణాలు.

లగ్నంలో తుమ్మినట్లు.

లగ్గమంటే పగ్గ మన్నట్లు.

## లా

లావులేని చేను- లేగలేని ఆవు.

లావుమీద వంపు తెలియదు.

లాభం గూబలలోకి వచ్చింది.

లాడం దొరకగానే గుఱ్ఱం దొరికినట్లా.

లాకు ఏత్వము, దాకు కొమ్ము- అనలేనివాడు.

## లి

లింగిపెళ్ళి మంగిచావుకు వచ్చినట్లు.

లింగం కట్టగానే పిడుగు అన్నట్లు.

లింగధారులతో సంబంధం గంగలో దూకినట్లే.

లింగధారికన్న దొంగలు లేరయా.

## లె

లెక్కలు చూచినవాడి ఒక్క పగులను.

లెక్కలుచూచినవాడి తిక్కలు తిరుగుతాయి.

## లే

లేచిపోతూ అత్తా నీ కొడుకు ఆకలితో ఉన్నాడు అన్నదట.

లేచినాడోయ్ మగధీరుడు అంటే, అందుకుకాదులే అల్పాచమనాని కన్నాడట.

లేకుండా చూచి, పోకుండా పట్టు.

లేకలేక ఒక లోకాయపుడితే, లోకాయ కన్ను లొట్టపోయింది.

లేకలేక ఒక కూతురుపుడితే అది బసివి అయినదట.

లేస్తే మనిషిగాను మూలబెట్టి పొమ్మన్నాడట.

లేవలేని గొడ్డు బోరగలకు అలుసు.

లేవలేని అత్తకు వంగలేని కోడలు.

లేవదీయరా తంతాను అన్నాడట..

లేబరముకాదె బిడ్డలులేని బ్రతుకు.

లేనివానికి తెంపు, ఉన్నవానికిమొండి.

లేనివాడు లేక ఏడిస్తే, ఉన్నవాడు తినలేక ఏడ్చాడట.

లేని బావకంటె గుడ్డి బావే మేలు.

లేనిపోని పీకులాట, చావడిదాకా గుంజులాట.

లేనిదానికి పోగా, ఉన్నది ఊడి పోయిందట.

లేని దాతకంటె, ఉన్న లోభి నయము.

లేనమ్మకు ఊపిరిపోతుంటే, ఉన్నమ్మకు నీట్లు వెళ్లబోసిందట.

లేదంటే పోతుందా పేదల మునుక.

లేడిని చూచినవాళ్ళంతా వేటగాళ్ళే.

లేడి దొరికేది కాళ్ళు లేక గాదు కాలంగాక.

లేడికి లేచిందే పొద్దు.

లేడికి లేచిందే ప్రయాణము.

లేడి కడుపున పులి పుట్టునా.

## లొ

లొల్లిలో మల్లిగాని పెండ్లి.

లొట్టిపిట్ట శూల రోకళ్ళతోగాని పోదు.

## లో

లోవి మూయవచ్చునుగాని, లోకమునోరు మూయలేరు.

లోలోపల లొట్టి, నా మొగుడు విన్న కొట్టి.

లోభి సొమ్ము లోకుల పాలు.

లోభి బీదకంటే బీడు.

లోభి గడన సుంకరులకు వర్ణ సంకరులకు.

లోభికి మూట నష్టి.

లోభికి నాలుగందాల నష్టం.

లోభికి ధర్మచింత, వెట్టివానికి వివేకము దూరము.

లోపల లొటలొట మీద మిటమిట.

లోపల కంపు, వెలుపల సొంపు.

లోపల ఊబి, పైన పూరికప్పిన పాడునూయి.

లోన వికారం, బయట శృంగారం.

లోగుట్టు పెరుమాళ్ళ కెరుక.

లోకువదానికి నూకల జావ.

లోకులెల్ల వెట్టిపోకళ్ళు బోదురు.

లోకులు పలుగాకులు.

లోకులు కాకులు.

లోకాన్ని మాయను మూకుడున్నదా.

లోకము మూయను మూకుడున్నదే.

## వ

వంగుని వంకాయ, తొంగుని దోసకాయ తిన్నాడు అన్నట్లు.

వంగిన వానికింద మఱి వంగినవానికి పట్టలేతగులును.

వంగితే తెలుస్తుందమ్మా వరిమడి కలుపు, నిలబడినవానికి నీళ్ళు కారుతాయా.

వంగసములో పుట్టినది, పొంగలి పెట్టితే పోతుందా.

వంగలేనమ్మ టొంక పట్టుకుని ఏడ్చిందట.

వంగ ముదురు- వరి లేత.

వంగతోట వానికి కనుగ్రుడ్డి, ఆకుతోట వానికి చెవుడు.

వంగతోటలో గ్రుడ్డివాని భాగవతం వలె.

వంగతోటకాడ మాత్రం వదినా అనవద్దు అన్నట్లు.

వంగకు ముదురునాటు, అరటికి లేత నాటు.

వంకాయ వంటి కూరలేదు, శంకరుని వంటి దైవమూ లేడు.

వంకాయ లేనమ్మ దొంక పట్టుక వేళ్ళాడిందట.

వంకాయ రుచి తోటవాడెఱుగును, అరటికాయ రుచి రాజెఱుగును.

వంకాయ దొంగిలించినవాడు టెంకాయకు రాడా.

వంకాయ తమ్ముడు వాకుడు కాయ.

వంకరో టింకరో వయసే చక్కన.

వంకరటింకర కాయలేమి, అంటే చిన్ననాడు అమ్మిన చింతకాయ అన్నట్టు.

వంకర పెట్టే కింగలమే మందు.

వండిన కుండలో ఒక్క మెతుకే పట్టిచూచేది.

వండినంతవరకుండి, వార్చేలోపల పోయినట్లు.

వండినంతలోనే కుండకు దొరయగు.

వండిందే తినెనో, గంజితోనే పోయెనో.

వండాలేదు, వార్చాలేదు, ముక్కున మసెక్కడిదే అన్నట్లు.

వండవే పేరక్కా, అంటే, మందిని చూస్తూ మంచినీళ్ళు తెస్తానన్నదట.

వండవే పెండ్లికూతురా అంటే కుండ తీసుకుని నీళ్ళకు వెళ్లుతాను అన్నదట.

వండలేనక్కకువగపులు మెండు, తేలేనన్నకు తిండి మెండు.

వండమని అక్క కాళ్ళకు మొక్కవలె, వినుమని బావ కాళ్ళకు మొక్కవలె.

వండని కూడు, వడ్డనకి బట్ట.

వంట నింటికి అగ్గిబాధ.

వంటాపె అని తెచ్చుకుంటే ఇంటాపై కూర్చున్నదట.

వంటలక్కను వయలుబండిమీద తెచ్చి, తోటకూరకు ఎసరెంత, అంటే చంకచేతెడు పెట్టమన్నదట.

వంట ముగిసిన తర్వాత పొయ్యి మండుతుంది.

వంట చేయ కెట్లు వంటక మమరురా.

వంట ఇల్లు కుందేలు సొచ్చినట్లు.

వంట ఇంటిలో చిలుకకొయ్య మినహాయింపు.

వంటి ఇంటి కుందేలు ఎక్కడికి పోతుంది.

వంటంతా అయినది కాని, వడ్లు ఒక పొలుపు ఎండవలె.

వంచని కాలి ధర్మం నా ఒడిలో ఉన్నదత్తా కానక నా కాళ్ళు తగిలి నీ కళ్ళు పోయినవి.

వగచినట్టూ ఉండవలె వాత పెట్టినట్టూ ఉండవలె.

వగచనట్టే ఉండాల, వాడి ఆలితాడు తెగినట్లే ఉండాల.

వక్రమా వక్రమా ఎందుకు పుట్టినావంటే, సక్రమమైన వాళ్ళను వెక్కిరించను అన్నదట.

వక్కలింత తప్పిన వగిరింత, వగిరింత తప్పిన వగిరింత.

వక్క పేడిత్తునా వనము దాటింతునా ,చెక్కపేడింతునా చేను దాటింతునా.

వక్క కొతికి ఒక్క ప్రొద్దు చెడుపుకొన్నట్లు.

వంశమెతిగి వనితను, వన్నె నెతిగి పశువును కొనవలె.

వంశం బొట్లంతమ్మా కడివెడు కల్లెట్లమ్మా వడబోసి అక్కడ పెట్టమ్మా వడవకున్న ఒట్టు బెట్టమా అందిట.

వంపున్న చోటికే వాగులు పోతాయి.

వందమాటలు మాటలాడవచ్చు, ఒక్కనికి పెట్టేది కష్టం.

వంతు పెట్టుకున్నా వాత వేసుకొనేదానికిచ్చి పెట్టుకోవాల.

వంతుకు గంతేస్తే ఒరుబీజం దిగిందట.

వంతుకు మా వక్కివాడు పాలికి మా బక్కవాడు.

వండేది అడ్డెడు, ఓగెంగా తిను అల్లుడా అంటే అన్నంపై ద్వేషమెందుకు ఉన్నదంతా ఊడ్చి పెట్టుతా అన్నాడట.

వండుతూ ఉండగా వాంతి వస్తున్నది అంటే, ఉండి భోజనం చేసి పొమ్మన్నదట.

పండుకున్నమ్మ ఒకటే కూర, అడుక్కుతినే అమ్మకు ఆరుకూరలు.

వండినమ్మకు కంటే, దండుకున్నమ్మ మేలు.

వచ్చీరాని మాటలు, ఊరీ ఊరని ఊరగాయ రుచి.

వచ్చీరాని చన్ను- పేరీ పేరని పెరుగు.

వచ్చీపొయ్యేవాళ్ళు సత్రం గోడకు సున్నం కొడుతారా.

వచ్చిపోతూ ఉంటే బాంధవ్యము- ఇచ్చి పుచ్చుకుంటూంటే వ్యవహారము.

వచ్చినవారికి వరమిస్తాను, రానివారికి రాయివేస్తాను.

వచ్చినమ్మకు ఒయ్యారము, రానమ్మకు రాగాలు.

వచ్చిన పేరు చచ్చినా పోదు.

వచ్చినవాడు వరాచుట్టము, మరునాడు మాడచుట్టుము, మూడవవాడు ముటికి చుట్టము.

వచ్చినకోడలునచ్చితే, ఆడబిడ్డ అదిరిపడిందట.

వచ్చిన కర్మం వద్దంటే పోతుందా.

వచ్చింది క్రొత్త, వదిగి ఉండు పత్త.

వగ్గు కోతికి సివమెత్తినట్లు.

వగలేనివాడు లంజరిక మాడితే, ఇంటికి దుగ్గాని పంపకం.

వగలేని మొగుడా పగలెందుకు వచ్చినావంటే, అందుకు కాదులే అగ్గికి వచ్చినా నన్నాడట.

వగలు ఎందుకంటే పొగాకు కోసం అన్నట్లు.

వగలాడీ, నీకు మొగుళ్ళెందరే అంటే తోలాడిగాడితో తొంబయిమంది అన్నదట.

వగలాడీ నీకు మగలెందరే అంటే తొలి మగనితో తొంబైమంది అందిట.

వగలాడికి ముసలాతడు మగడైతే దాని వంత యింతింతా.

వగలమారి వంకాయ సెగలేక ఉడికినదట.

వట్టి విశ్వాసంతోనే ఏ పనీ కాకపోయినా , అది లేకపోతే మాత్రం ఏపనీ కాదు.

వట్టి ముట్టి అయితే మాత్రం ఉట్టినే వస్తుందా.

వట్టి మాటవల్ల పొట్టలు నిండునా.

వట్టి నేలలో కప్ప అఱచినా, నల్ల చీమ గుడ్డు మోసినా వాన తప్పదు.

వట్టి నిందలు చెప్పితే గట్టి నిందలు వచ్చును.

వట్టి చేతులతో మూర వేసి ఏమి లాభం.

వట్టి గొడ్డుకు అఱ్ఱులావు.

వట్టి గొడ్డుకు అరుపు లెక్కువ, వానలేని మబ్బుకు ఉఱుములెక్కువ.

వట్టి అమ్మి కెందుకురా నిట్టూర్పులు.

వట్టింటికి పోచిళ్ళు చల్లినట్లు.

వట్టలు వాసిన వీరారెడ్డీ వట్ల ధర ఎంతంటే, అవి ఉంటే ఇవి ఎందుకు వస్తవి అన్నాడట.

వట్టలు గీరుకొన్నంత సుఖం, వైకుంఠంలో గూడ ఉండదు.

వట్టల నొప్పి చీమ కేమి తెలుసు.

వజ్రానికిసాన- బుద్ధికి చదువు.

వచ్చేవారికి స్వాగతం- వెళ్ళేవారికి అసీమాంతం.

వచ్చేవారికి తట్టదింపి పొయ్యేవారికి తట్ట ఎత్తుట మంచి పని.

వచ్చేటప్పడు తీసుకురారు, పొయ్యేటప్పడు తీసుకుపోరు.

వచ్చేటప్పడు ఉలవ, పొయ్యేటప్పడు నువ్వు.

వచ్చు కీడు వాక్కే చెప్పను.

వచ్చీరాని మాట వరహాల మూట.

వత్తుపోయిలో పెట్టి,తీనె పొయిలో తీసినట్లు.

వడ్లు, గొడ్లు ఉన్నవానిదే వ్యవసాయం.

వడ్లు ఏదుం, పిచ్చుకలు పందుం.

వడ్లవాండ్ల పిల్లేమి జేస్తున్నదంటే, వలకబోసి ఎత్తుకుంటుందన్నాడట.

వడ్లరాసి వరదకుపోయినా, వానకు కఱవురాదు.

వడ్లరాసి వరదకు పోతుంటే, పాలోణ్ణి కనిపెట్టి ఉండమన్నాడట.

వడ్లతోకూడ దాగర ఎండినట్లు.

వడ్ల గింజలోది బియ్యపుగింజ.

వడ్లగాదిలో పందికొక్కువలె.

వడ్డీకి చేటు, అసలుకు పట్టము.

వడ్డి ఉప్పర సభామధ్యే, వైదికః పండితోత్తమః.

వడ్డి ఆశ మొదలు చెఱచును.

వడ్డించేవాడు మనవారైతే కడపటి బంతిని కూర్చున్నా ఒకటే.

వడ్డించి సద్ది తీసుకో.

వడికిందంతా పత్తి అయినట్లు.

వడగండ్లు పడితే వఱపు.

వరపుకు వారిధు లింకునా.

వరమైనా పేరు గలిగిన గంగరావికి పందన మొనర్చగానేవరమొసగునా.

వరదలు వస్తాయని వర్షాలాగవు.

వయస్సు ముసలెద్దు, మనస్సు కోడెదూడ.

వయసు తప్పినా ఒయ్యారం తప్పలేదు.

వయసు కురకుర బాతు కురకుర.

వయసు కలిగినవాడే వనిత వలపు.

వన్నెలమ్మను వండబెట్టిన ఇంటిరాజులను పండబెట్టిందట.

వన్నె మాదిరే వన్నె పుడుతుంది ఒళ్ళు వాచేది ఎఱుగదు.

వన్నె బట్టలమ్మ వలపుడు కన్న, గుడ్డ బట్టలమ్మ కులుకుడే లావు.

వన్నె చీర కట్టుకొన్న సంబరమేకాని, వెట్టికుక్క కఱచిన దెఱుగదు.

వన్నెకు సున్నం పెడితే, వమ్మక వుండయిందట.

వన్నెకాని గంజి ఈగలపాలు.

వనిత లేనప్పుడు విరక్తి మంచి దనినట్లు.

వనితగాని, కవితగాని వలచి రావాలి.

వనికెంపట్టు విత్తితే వజ్రాల పంట కంట చూస్తాము.

వనవాసం చేయాలేరు, వంగి వంగి తిరుగాలేరు.

వద్దన్న పని వాలాయించి చేస్తారు.

వదనె చందనా వచ్చిపావడ వదలించిపోయినట్లు.

వదినెకు ఒకసరి, గుంజకు బిదుసరి.

వదినాలు పాడకుంటే, వరిబువ్వ ఎవరు పెడతారు.

వత్తు చేయాలంటే, ప్రత్తి కావాలి.

వలచి వస్తే, మేనమామ  కూతురు వావికాదన్నట్లు.

వలకంటె ముందు రాళ్ళు విసిరినట్లు.

వట్టేట ఓడ ఉండగా, వద రూదినట్లు.

వఱపుకు మెఱుపులు,వట్టి గొడ్డుకు అఱపులుమెండు.

వర్లి వర్లి వాడు పోయె, వండుకతిని వీడుపోయె.

వరుసలెల్ల వల్లకాటిలో పెట్టి, వదినె పిన్నమ్మా గంపెత్తు.

వరుసను దున్నితే వజ్రాలిస్తా నంటుంది భూమి.

వరుగుతో దాగర గూడ ఎండవలసినట్లు.

వరి వడ్డుకేసి తుంగ నాటుపెట్టినట్లు.

వరి మొలకా, మగమొలకా ఒకటి.

వరిపొట్టకి పుట్టుడు నీరు.

వరిపట్టు కడితే వర్షం గొప్ప.

వరి పండని వూరు- దొర యుండని ఊరు ఒకటి.

వరి చెడి ఊదర బలిసినట్లు.

వరికివాక, దొరకు మూక.

వరికి ఒక వాన, ఊదరకు ఒక వాన కురుస్తుందా.

వరహాను ముప్పావు చేసుక వచ్చినా, మా యింటాయన ఎద్దుల బేరగాడైనాడంతే చాలు అన్నదట.

వరహాకన్నా వడ్డీ ముద్దు, కొడుకుకన్న మనుమడు ముద్దు.

వరపుడి ఇల్లాలౌనా, వాపు బలుపగునా.

వశిష్ఠుని వాక్కున విశ్వామిత్రుడు బ్రహ్మర్షి అనిపించుకోవలె.

వస్త్రహీనము విస్తరహీనము పనికిరావు.

వస్తూ ఇల్లు నింపుతుంది, పోతూ పెరళ్ళు నింపుతుంది.

వస్తుగుణం తెలియనివాడు, వైద్యంలో మొనగాడే.

వస్తావు పోతావు నా కొఱకు వచ్చి కూర్చున్నాడు నీ కొఱకు.

వస్తానన్నదాన్ని ఇస్తానన్నవాణ్ణి నమ్మరాదు.

వస్తా ఏమి తెస్తావు, పోతా ఏమి ఇచ్చిపోతావు.

వర్గరహితమైనదే శత్రువు.

వసుదేవుడు వెళ్ళి గాడిదకాళ్ళు పట్టుకొన్నాడట.

వచ్చిన కర్మము వద్దంటే పోతుందా.

వసుకవేయబోయిన, వతప్పలవాడు తగిలినాడు.

వల్లకాటి వైరాగ్యం, పురిటాలి వైరాగ్యం.

వలలోజిక్కిన మెకము చూడుదని వేటకాడు వదలునా.

వలపుకు పలుపు దెబ్బలు వయ్యారికి చెప్ప దెబ్బలు.

## వా

వాడు వట్టి ఇరవైఐదు, ఇరవై ఆరు.

వాడు చెడ్డోడు, తాగుబోతు, నాకొక ముంతెడు కల్లు పోయించు అన్నట్లు.

వాడిపోయిన పూవుల ముడుచువారుందురా.

వాడి తండ్రి, మా తండ్రి సయాం మగవాళ్ళు అన్నట్లు.

వాడికీ వీడికీ నిప్పకు ఉప్పకు.

వాడికి నలభై జరిగింది.

వాడవదినె కేల వావివరసలు.

వాచినమ్మకు పాచినకూడు పెడితే, మా అత్త పరమాన్నం పెట్టిందని ఇరుగింట పొరుగింట చెప్పకున్నదట.

వాగ్ధానం చేసేవాడు వాటిని మరచిపోవడం గూడ నేర్చుకొని ఉంటాడు.

వాగ్ధానం ఎందరు అవివేకులనో తృప్తి పరుస్తుంది.

వాగులో పోతున్నావే సెట్టీ, అంటే, లాభం లేందే పోతానా అన్నట్లు.

వాగు నీళ్ళు, వనం పత్రి.

వాగర్ధ చేలకు సొనలే వరవలు.

వాక్చాతుర్యములేని వేశ్య, గుణకారములేని లెక్క.

వాకిలి దాటగానే వారణాసి ఎంత దూరమన్నట్లు.

వాంతివస్తే, పెదవు అడ్డమా.

వానకు ఎచ్చయినా తేజి వెరచుగాని ఎనుబోతు వెరచునా.

వానకన్నా ముందే వరదనా.

వాన ఎక్కువైతే రొంపికరువు, వాన తక్కువైతే వరపు కరువు.

వాన ఉంటే కఱవు లేదు, పెనిమిటిఉంటే, పేదఱికం లేదు.

వాదుసుమీ అప్పిచ్చుట.

వాదులేక వల్లూరికి పోతున్నాను ఇరుగుపొరుగు నా సవతుల్లారా ఇల్లు భద్రం అన్నదట.

వాదులేక ప్రాణం, దాదిలేక రాణి పోరు.

వాదు తెచ్చుకోవాలంటే, అప్పు యివ్వమన్నారు.

వాది నాశం, ప్రతివాది మృతనష్టం, ప్లీడర్ల అదృష్టం, కోర్టువారి ఇష్టం.

వాద భ్రష్టుడు, వైద్య శ్రేష్టుడు.

వాతాపి జీర్ణం- వజ్ర శరీరం.

వాతికి వెరతునా, పీతికి వెరతునా అన్నట్లు.

వాపు మానునుగాని, వాతలు మానునా.

వాపు బలుపుగాదు- వాత అందముగాదు.

వాపును జూచి బలుపను కొన్నట్లు.

వాని యిల్లాలు దొమ్మరివాని డోలు.

వాన వచ్చినందుకు వంకపారిందే గుర్తు.

వానలేని వట్టి పిడుగువలె.

వాన లెక్కడా అంటే, దానధర్మాలున్న ధరణిలో అన్నట్లు.

వానలు ముంచతవోయ్ ముంచతవోయ్ అన్నాడట జ్యోతిష్కుడు.

వానలు కురిస్తే వాతలు మాసిపోవు, బిడ్డలుపుడితే అంకులు మఱచిపోరు.

వానలు కురిస్తే వసుంధర.

వానలుంటే పంటలు, లేకుంటే మంటలు.

వానలకు ముఖ, కుక్కలకు చిత్త.

వాన రాకడ, ప్రాణం పోకడ ఎవరెఱుగుదురు.

వాన బడాయి చవిటిమీద, మొగుడి బడాయి ఆలిమీద

వానపోటుకుకంటే ప్రానుపోటుకు ఎక్కువ.

వాననాటి వరద, పెళ్ళినాటి పప్పకూడు.

వానతోడ వచ్చు వడగండ్లు నిలుచునా.

వాన కురుస్తున్నది నాయనా అంటే, కురవనీలే అనగా అట్లనే కురవనిస్తాలే అన్నాడట.

వానకు ముందు ఉఱిమినా, మాటకు ముందు ఏడ్చినా తుదముట్టదు.

వాస్తుగలవారి కోడలు వరహా ఇచ్చి క్షవరం చేయించుకుందట.

వాసి తరిగితే వన్నె తరుగుతుంది.

వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు తులాభారం తూగితే, కరెడ్ల కామక్క వంకాయల భారం తూగిందట.

వాసానికి తగ్గ కూసం.

వావివరుసదప్పి వర్తించి చెడుదురు.

వాళ్ళు పిల్లనివ్వనన్నారు, నేను చేసుకోనన్నాను.

వాలుపై నడచినట్లు.

వారాశి దాటినను శని మారకుడై పట్టి చంపు.

వారవనిత ధనికు చేరదీయగగోరు.

వారకాంతలేల వలచెదరూరక.

వారకాంత జనంబులకు వాని గలదె.

వాయిపట్టే సందె ఉన్న ఒక భక్ష్యమైనా తినేవాడిని.

వామ్ము తింటావా, మామా అంటే వామ్ము పోసకు సందుంటే ఒక వడతుకైనా తిననా అన్నాడట.

వాములుమింగే స్వాములవారికి వచ్చి గడ్డిమోపులు ఫలహారము.(బరోబరు)

## వి

విందు అయినా మున్నాళ్ళు, మందు అయినా మున్నాళ్ళు.

వింత లేనిదే ఆవులింత పుట్టదు.

వింతలమారికి చండ్లు వస్తే మేనమామకి కండ్లు పోయినవట.

వింటే భారతం వినాల, తింటేవడలు తినాల.

వింటే బేగడ వినాల, తింటే మీగడ తినాల.

విడిచిన ముండ వీదికి పెద్ద, బడివిడిచిన ముండ బజారుకు పెద్ద.

విడిచిన ముండలకు విడవలూరు.

విడిచిన ముండకు వీరేశలింగం, తెగించినవాడికి తెడ్డేలింగం.

విడిచినది వీధికిపెద్ద, బరి తెగించినది బజారుకు పెద్ద

విడిచిన ఎద్దు కొట్టందారి చూచును.

విటుని పచ్చ జూచి తాళలేక తానిటు నిలను దిరుగుట.

విజరానికి తగవు లేదు.

విజయుండనువుదప్పి విరటుని గొలువడా.

విచిత్రపు పులుసుకూర విస్తరను మింగిందట.

విచిత్రం విన బూటకం, ఆలుగొట్టా మగడేడువ.

విచిత్రపు పచ్చిపులుసు ఈగలగొట్టి, తాలింపుపెట్టి ఇద్దరని రమ్మంటే ముగ్గురు వచ్చారట.

విఘ్నేశ్వరుని పెండ్లికి వేయి విఘ్నాలు

విగ్రహ పుష్టి, నైవేద్య నష్టి.

విక్రమార్కుని వంటి రాజు ఉంటే, భట్టివంటి మంత్రి అప్పుడే ఉంటాడు.

వికిరాలలో లేడు, పిండాలలో లేడు.

వికారం వాడు దుకాణం పెడితే, వచ్చే గిరాకీ అట్టే మరలిపోయిందట.

విందు మర్నాడు మందు.

విందు భోజనం చేస్తే, మిట్ట చేనుకు ఒడ్డు వేసినట్లుండాల.

విత్తు మంచిదయితే కాయా మంచిదగును.

విత్తుటకు శుక్రవారం, కోతకు గురువారం.

విత్తుకు వేయి విత్తులు.

విత్తుకన్నా క్షేత్రం మెరుగు.

విత్తు ఒకటి వేస్తే, చెట్టు ఇంకొకటి మొలచునా.

విత్తిన కొలది పైరు.

విత్తహీనుడు ధర్మవృత్తి దలచు.

విత్తనాలుంటేనే పెత్తనాలు.

విత్తనాల సంచులు మంచివయితే, విత్తపుసంచులు నిండును.

విత్తనానికి దాపరికం, విద్యకు వెల్లడి అవసరం.

విత్తనము వేసి, పొత్తు కలిపినట్లు.

విత్తనములో లేనిది విశ్వంలో లేదు.

విత్తనము కొద్దీ మొక్క

విత్తనం మళ్ళితే విడవకుండా ఏడేండ్లు సేద్యం చేయమన్నారు.

విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత.

విత్తకుండానే కోస్తామన్నట్లు.

విత్తంకొద్దీ విభవము, విద్యకొద్దీ వినయము.

విడివడితే గుఱ్ఱం గాడిదతో సమానం.

విడిపించిబోయిన పాముకు పగ, విడిపించుకున్న కప్పకు పగ.

విడిచిపెట్టిన ఇంటిలో మఱచిన మంగలు.

విడిచిన లంజ వీధికెక్కితే చావిట్లోవాళ్ళు చాటుకు పోయినారట.

వినాయకుడిమీది భక్తా, ఉండ్రాళ్ళమీద భక్తా.

వినయం లోకవశీకరం, విద్య రాజవశీకరం.

వినను కనను రెండేసి యిచ్చి, అనను ఒకటే యిచ్చినాడు- దేవుడు.

వినని బంటుకు వెన్నపూస కూడానా.

వినరాదు, కనరాదు, అనరాదు.

వినయోక్తులు లేని యీవి వ్యర్థము.

వినకు అనకు కనకు.

విధి వస్తే పొద లడ్డమా.

విధవైన మేలు, మగనికి తిథిబెట్టును కథలు వినును తీర్థము లాడు

విధవకు విరజాజి పూదండ కావలెనా.

విధవకు మ్రొక్కితే, నావలెనే వెయ్యేళ్ళు వర్ధిల్ల' మన్నది రెండోసారి దండం బెట్టితే, నా మొగుడు మాదిరే బ్రతుక మన్నదట.

విధవకు తలసుళ్ళు వెదకినట్లు.

విదియనాడుకనబడని చంద్రుడు తదియనాడు తనకు తానే కనపడుతాడు.

విత్తేచెట్టయ్యేది.

విత్తులు దీసినకోడె- యీకలు పెరికిన కోడి.

విత్తుముందా చెట్టుముందా.

విత్తు మంచిదయితేరైతుకు మంచిదగును.

విరాభికి ఆమనివంటి చుట్టములేదు.

విరామంలేని పశువుకు ఊరట లావు.

విరచుకొని  విరచుకొని  వియ్యపు రాలింటికి  పోతే,  పలుగు రాళ్ళతో  నలుగు పెట్టిందట.

వియ్యాలవారింటికిపోతే వీపులమీదనే వస్తుంది (స్ఫోటకం).

వియ్యా లందితే కయ్యా లందుతవి.

వియ్యానికి కయ్యానికి సమతవలయు.

వియ్యానికయినా, కయ్యానికయినా సాటి ఉండాల.

వియ్యానికి కయ్యం తోబుట్టువు.

వియ్యపువారింటి జాడ్యాలు ఇకిలించినా పోవు.

వియ్యపురాలి పేరు విసరమ్మ , నాపేర్దుంచమ్మ (విసరు(అమ్మ దంచు(అమ్మ).

వియ్యపురాలికి వీపుదెబ్బ, నాకు తోపుదెబ్బ.

వియ్యంకునికి వీపుదెబ్బలు, వియ్యపురాలికి వాపుదెబ్బలు(నామకరణం).

విభూతి పట్టెలు పెట్టుకుంటే, విష్ణుమూర్తి వనుకున్నానే ఆంజనేయుడి వటోయ్ వెంకటేశ్వర్లూ.

విప్రహస్తము వేదండ హస్తము ఊరుకోవు.

విన్నవన్నీ విశ్వసించవద్దు, విశ్వసించినవన్నీ వెలిబుచ్చవద్దు.

విన్నమ్మ వీపుకాలింది, కన్నమ్మ కడుపు కాలింది.

విన్నమాట కన్నంత నమ్మదగిందికాదు.

విన్న మాటకంటే చెప్పుడు మాటలు చెడ్డవి.

వినేవాటికి (చెవులకు) కనేవాటికి (కండ్లుకు) బెత్తెడే దూరం.

విని రమ్మంటే తిని వచ్చినట్టు.

విసరినరాయి గాలికి పోయినట్లు.

విసరగా విసరగా ఒక రాయి, తిట్టగా తిట్టగా ఒక తిట్టు తగులును.

విషానికి విషమే విరుగుడు.

విషయంలేని వక్తకు వాగాడంబరం ఎక్కువ.

విషములో పుట్టిన పురుగు, విషములోనే జీవిస్తుంది.

విషములో పుట్టిన పురుగుకు విషమే ఆహారం.

విషపాళపు విత్తు, నేపాళపు గింజ.

విశ్వాసం తప్పిన పీనుగు, మోసినవాడిని పట్టిందట.

విశేషము లేనిదే వింతెలా పుడుతుంది.

విశాఖ వరదలు- సంక్రాంతి మబ్బులు.

విశాఖతో మబ్బులు, మజ్జిగతో భోజనము సరి.

విశాఖ పట్టితే పిశాచి పట్టినట్లు.

విశాఖచూచి విడువర కొంప (ఉత్తరజూచి ఎత్తర గంప).

విశాఖ (కార్తె) కురిసిన విషము పెట్టినట్లు.

విల్లమ్ములు కలవారికి చల్లకడవలవారు తోడా.

విలుచుటకు ముందే విక్రయించే సులువు చూడాలి.

విరోధికి అపశకునం కలిగించను, తన ముక్కు గోసుకొని ఎదురుపడినాడట.

విరుగుబాటు పైని నూనెబొట్టు, విరచికట్లపైని పెరుగుబొట్టు.

విరిదాస్తే తావి దాగుతుందా.

విరజాజి పూదండ విధవకేల.

విరిగేదానికంటే వంగేదే మేలు.

విస్సన్న చెప్పినదే వేదం.

విస్తళ్ళు ఎత్తమంటే, భోంచేసిన వారెందరని లెక్కబెట్టినాడట.

విస్తరిచిన్నది, వీకమ్మ చెయ్యి పెద్దది.

విస్తరి కొదవా, సంసారపు కొదవా తీర్చేవారెవరు.

విసరురాయి గాలికి కొట్టుకుపోతే, విస్తరాకు సంగతి చెప్పాలనా.

## వీ

వీసం ఖర్చు కాకుండా నోము నోముతాను, ఆశపడకండి ఆడవనా బిడ్డల్లారా.

వీసం ఇచ్చి వాసానికి ఒడ్డినట్లు.

వీలెటిగి మాట, కీ లెటిగి వాత.

వీరోచిత కార్యాల సుగంధమే కీర్తి.

వీరభోగ్యా వసుంధర.

వీరభద్ర పళ్ళెమునకు హనుమత్పళ్ళెము.

వీరన్నముందు బసవన్న, గౌరి ముందు గణేశుడు.

వీరక్క పెండ్లిలో పేరక్క శోభనం.

వీపుమీద కొట్టవచ్చునుగాని, కడుపుమీద కొట్టరాదు.

వీపున తన్నుతుంటే, యింటి వెనుక చప్పడన్నట్లు.

వీపు తోమరా అంటే ఇక్కడొక బొక్క ఉన్నదే అన్నాడట.

వీపు గుద్దరా శిష్యా అంటే, నీకంటే తక్కువ తిన్నదెవరు అన్నాడట.

వీథిలోన దిరుగ వెలది పురుషుడౌనె.

వీథిలో చెప్పతో కొట్టి ఇంట్లో కాళ్ళు పట్టుకున్నట్లు.

వీసెడు చింతపండు పాసంగానికే సరిపోయింది.

వీసానికి వాసిన్నర అయితే, దూలన్నర ఎంత.

వీసంగల అమ్మి విడువా ముడువా, కాసుగల అమ్మి కట్టాపెట్టా.

## వృ

వృష్టికి ప్రమాణం ఉత్తర హస్తలు (కార్తెలు).

వృద్ధ వైద్యం- బాల జోస్యం.

వృద్ధనారి పతివ్రత.

వృథా బోడ (సన్నాసి) వైతివి, పొందవైతివి.

## వె

వెంట్రుకలు పెరికివేయగానే పీనుగు తేలిక అవుతుందా.

వెంట్రుక పట్టుకొని ప్రాకులాడినట్లు.

వెంట్రుకకన్న ఏడుపాళ్ళ సన్నం, రోకలికన్న ఏడుపాళ్ళు లావు.

వెంట రావద్దంటే, ఎత్తుకొమ్మని ఏడ్చాడట (బిడ్డ).

వెంట పోయైనా చూడాలి యింట ఉండైనా చూడాలి.

వెంట పోయినా వెనుక పోరాదు.

వెంకి పెండ్లి సుబ్బి చావు కొచ్చింది.

వెంకయ్య వేమవరము వెళ్ళనూ వెళ్లాడు, రానూ వచ్చాడు.

వెంకన్న తిండి జూచిన అంకాళమ్మకును సైతమరగుండె పడున్.

వెంకటరెడ్డికే కంకి దొరికితే వెంటవచ్చినవాండ్లూరకుంటారా.

వెనుక గుద్దరా శి ష్యా అంటే, వెనుక గుద్దగాక మొగం ఉంటుందా స్వామి-అన్నాడట.

వెధవ ముండకైనా వేవిళ్ళు తప్పవు.

వెదుక బోయిన తీర్థ మెదురైనట్లు.

వెదుకబోయిన తీగ కాలికి తగిలినట్లు.

వెదకు అదను అయితే వెలుగులో చల్లినా మంచిదే.

వెదకి వెదకి యతడు వెట్టియై చెడిపోయె.

వెతకి వెతకి వెయ్యి బళ్ళమీద వంటలక్కను తెస్తే, తగిలేని మిగిలేని తోటకూరకి, తొడలోతు ఎసరు పెట్టమందట.

వెట్టికి వెల ఏది.

వెట్టి మూటకీ, పంక్తి భోజనానికి ముందుగా వెళ్ళాలి.

వెట్టి గొలువరాదు విభుడెంత ఘనుడైన.

వెట్టి గుట్టం, తంగెడు బట్టె.

వెట్టికి పుట్టినబిడ్డ నెత్తికి లేక ఏడ్చిందట.

వెట్టికి చెపితే వేగుదాక చెప్పమన్నట్లు.

వెట్టికి గదరా పోలా అంటే ఏడవక తప్పదే అయ్యా అన్నట్లు.

వెట్టికి కని వెలుగులో పాఱవేసినట్లు.

వెచ్చంగా వుంటే ఏరుక తింటారు, పచ్చంగా ఉంటే పారిపోతారు.

వెక్కిరించబోయి బోర్లపడినట్లు.

వెంపలి చెట్టుకు దోట్లు వేసినట్లు.

వెంపలి చెట్టుకు నిచ్చెన వేసినట్లు.

వెంపలి పూస్తేనేమి కాస్తేనేమి.

వెండి బేరమాడుతూ బంగారు కొసరడిగినట్లు.

వెంట్రుకలున్నమ్మ ఏ కొప్పయినా పెట్టుతుంది.

వెయ్యి ఇండ్ల పూజారి వెతికినా దొరకడు.

వెయ్యి ఆవులున్న వానికి ఒకటి ఎగజేపితే నేమి.

వెయ్యి ఆవులు కలవానికి ఒకటి (పాలు ఇవ్వక) తన్నితేనేమి.

వెన్నెల దినాలలోనే అల్లో(ల్ల) నేరేడిపళ్ళు.

వెన్ను మూరెడు, దంటు బారెడు.

వెన్ను ముదిరి పొర్లిన గొడ్డు ఎక్కువ పాలిస్తుంది.

వెన్నుమీద గువ్వ (గూబ అరిష్టము).

వెన్నలో వెంట్రుక తీసినట్లు.

వెన్నలా దున్నితేవెన్నుల కేమి కొదువ (వెన్నులు కొండలాది).

వెన్న యుండ నేతికెవరైన వ్యసనపడుదురా.

వెన్నముద్ద పార వేసి వ్రేళ్ళు నాకినట్లు.

వెన్న ముద్దకేల వేడినీరపు పొందు.

వెన్నబడే సమయానికి బాన పగిలినట్లు.

వెన్న పెట్టితే మింగలేడు, వేలు పెడితే కఱవలేడు.

వెన్నను సన్నగా నూరినట్లు.

వెన్న దగ్గఱ ఉంచుకొని, నేతికి తడుముకొన్నట్లు.

వెన్నతో కొట్టిన వానిని రాయితో కొట్టినట్లు.

వెన్న తిన్నవాడు వెళ్ళిపోతే, చల్లదాగినవానిని చావ మోదినట్లు.

వెన్న చేత బట్టుకొని నేతికి వెదికినట్లు.

వెన్న కొద్దీ నెయ్యి.

వెన్న కత్తి దెబ్బ కోర్చునా.

వెన్నకు కళ్ళు వచ్చి ఏకులు కమికిన నాటికిగద.

వెన్నకు పండిచ్చి, దూలాలు కంకినవాడు.

వెనుక తుమ్ము ముందుకు మంచిది.

వెట్టివాని చేతిరాయి తగిలెనా తగులును, తప్పినా తప్పను.

వెట్టివాడు వెట్టివాడు అంటే వెక్కి వెక్కి ఏడ్చినాడట.

వెట్టివాడు ఏతం తొక్కినట్లు.

వెట్టివాడి పెళ్ళాం వాడకల్లా ఒదినే.

వెట్టి ముద్దుకేల వేదశాస్త్రాలు.

వెట్టిముండ వేడుకచూడబోతే, వెతక నిద్దరు, ఏడువ నిద్దరు.

వెట్టిపెయ్యకు తొట్టిపెయ్య తోడు.

వెట్టిదైన కుక్క వేసారి దిరుగురా.

వెట్టిది వెంకటమ్మ మనువుపోయి మళ్ళీ వచ్చింది.

వెట్టి కుదిరింది రోకలి తలకు చుట్టమన్నాడట.

వెట్టి కుక్కను బట్టి వేటాడవచ్చునా.

వెరపింపగాబోయి వెరచినట్లు.

వెయ్యి రూపాయలు పెట్టి ఏనుగు కొని, అరవీసం అంకుశానికి పాలు మాలినట్లు

వెయ్యి రూపాయలు పెట్టి ఎద్దునుకొన్నా, ముల్లుకట్ట ఉండాలి.

వెయ్యి రూపాయలు కావలెనా, వెధవ తోడబుట్టువు కావలెనా.

వెయ్యిమోపులు మంచుమేపుకు రోకువే.

వెయ్యి మోపులు వేకుజాము కట్టకు లోకువే.

వెయ్యి పుట్ల వడ్లకు ఒక చిలుకపురుగు చాలును.

వెయ్యి కాకుల కొకే రాయి.

వెయ్యి కన్నులు రేయికుంటే, పగటికేమో ఒకటే (చుక్కలు, సూర్యుడు).

వెలుగే చేనుమేస్తే, కాచేవారెవరు.

వెలుగు లేకున్న చీకటి లేదు, చీకటి లేకున్న వెలుగు లేదు.

వెలుగు నీడ గ్రామం తోడు.

వెలివాడలో వేదఘోష ఉంటుందా.

వెగులుకన్న దిక్కు వేరెవరున్నారు.

వెలిపొలమును, వెధవపిల్లను వదలకూడదు.

వెలిచవుల్ గొనుకాంత వెరువదు నిందకు.

వెలిగొండవంటి తండ్రికంటె, ఏకులబుట్టవంటి తల్లి మేలు.

వెలసులభం, ఫల మధికం.

వెలియాలిమాట- కలలోని మూట.

వెలమవారి పెండ్లికొడుకు మారడుగనేరడు, ఉన్నదంతా ఊడ్చిపెట్టు.

వెలమలున్న ఊరు- కొంగలున్న మట్టి- ఒకటి.

వెలమల వితరణ సాతాని శాస్త్రవాదము.

వెలమ పొందు వెయ్యేండ్లు చేసినా కాసువీసమైనా కానరాదు.

వెలమ చెలిమి కలలోకన్న కలిమి వంటిది.

వెలమ మెచ్చినముచ్చట జెప్ప- అలిగిన ప్రాణహాని దెచ్చు.

వెలమ నీల్లు, బరపట గంజి, తెడ్డు తేరా దేవుకతిందాం.

వెట్టి వేయివిధాలు, పైత్యం పదివేల విధాలు.

వెళ్ళిపొమ్మంటే చూరుపట్టుకొని వ్రేలాడినట్లు.

వెళ్లిపొమ్మంటే, పెళ్ళికి వెళ్ళుదామన్నట్లు.

వెల్లుల్లి మానికి జోరీగ, పాడూరికి దరిబేసి రాజులు.

వెల్లుటూరిలో ఎద్దును, పరుచూరిలో పడుచును ఇవ్వకూడదు.

వెల్లకిలావేసి పొడిస్తే ఒక దెబ్బకే చస్తున్నదని సన్యాసులమయిన మేమెందుకు చెప్పడం

వెల్లకిత్తలా పడుకుని ఉమ్మివేస్తే (ముఖం) మీద పడుతుంది.

వెలుపల వేడుక లోపల కసవు.

వెలుతురు కట్టెల( పుల్లల) వెలుగని వెలిగించు కొంటారా.

## వే

వేడినీళ్ళకు చన్నీళ్ళు, చన్నీళ్ళకు వేడినీళ్ళు తోడయినట్లు.

వేడినీళ్ళకు ఇల్లు కాలునా.

వేడికోర్వలేనమ్మ సహగమనం చేస్తానన్నదట.

వేడుకువేటు, మాటకు మాట.

వేచని కందిపప్పు, అవివేకుని మెప్పు.

వేటకాని ఇల్లు వెఅవక కుందేలు సొచ్చినట్లు.

వేగుకు ముందుచీకట్లు దట్టమైనట్లు.

వేగీవేగని పెసరపప్పు, వెనుకవచ్చిన పెండ్లామురుచి.

వేగీవేగనమ్మ వేకువజామున ముట్టయితే, తెలివిగలమ్మ తెల్లవారు జామున ముట్ట యిందట.

వేలు తెగినా సున్నం బెట్టడు.

వేలు చూపితే మురిగేది గుమ్మడి కాయ, తంతే పెరిగేది పుచ్చకాయ (దోహద చేష్టలు)

వేలుచూపితే మండ మింగుతారు, మండ చూపితే మనిషినే మింగుతారు.

వేలుచూపి అవలక్షణ మనిపించుకొన్నట్లు.

వేలుకు వేలు ఎడము.

వేలంవెర్రి-గొర్రెగాటు.

వేలంత చోటిస్తే రోలంత నష్టం.

వేరుమీద గోరు మొలిచింది, వేరుపోదాం రారా వెట్టిమొగుడా అన్నదట.

వేరుతవ్వి నీళ్ళు పోసినట్లు.

వేయి ఉన్నమ్మకైనా వేపుడు మంగలం అరువే.

వేములు కాస్తే భూములు పండును.

వేముల దగ్గఱ సమారాధనట ఏడుమూళ్ళ విస్తరి, మూడుమూళ్ళ దొప్పకట్టుకొని నిన్నెత్తుకుని నన్ను రమ్మన్నారట.

వేమనూరు వేమన్న వలె.

వేమనమాట వెట్టిమాటకాదు.

వేపచేదు వండగానే బెల్లమగునా.

వేపకాయంత తీపి, వేసంగంత చలువా.

వేదజడుడైన ఈడుకుకాని చేతలు చేయడు.

వేడుక వేంకటేశ్వరుడిది, గోలగోవిందుడిది (వెంకటేశ్వరుని గుడిలో గోవిందా అనే కేకలు, గోవిందుడు దిగువ తిరుపతిలో ఉండే స్వామి)

వేడుకకు వెలలేదు.

వేడినీళ్ళకు ముందు, వెట్టిమూటకు వెనుక పోకూడదు.

వేసేవాడు లేనిది కోసేనాడు వస్తుందా.

చేసేది ఒకడైతే, మేసేది ఇంకొకడు.

చేసినా వెదుళ్ళురా కాలిన ఇండ్లకు పొండి.

వేసిన వత్తికి, పోసిన చమురుకు సరిపోయింది.

వేసినదే ఒక గంతు, విరిగినదే ఒక కాలు.

వేసినదే ఒక గంతు, దిగినదే ఒక బుడ్డ.

వేసినట్టే వేస్తే, వెట్టివాడైనా గెలుచును.

వేరిగి వెలుగుమీద వేడినీళ్ళు చల్లినట్లు.

వేసరితే లేనిది విచారిస్తే వచ్చునా.

వేసరపుజాతిగాని, దాసికొడుకైనగాని కాసులు గలవాడె రాజు.

వేసమరసి చూడ గ్రాసంబు కొరకయా.

వేసంగి పంట ఒకనాటి పంట.

వేషాలమారికి వేవిళ్ళు వస్తే, ఉన్న చోటు కదలను అందట.

వేషాలన్నీ గ్రాసాలకే.

వేషాలకోసం దేశాల పాలు.

వేషగాని అడుగులు వేటలో పనికివచ్చునా.

వేషం వేయిమందిని కొడుతుంది.

వేశ్యాతనయుడు తండ్రికి బెట్టు తద్దినము.

వేళ్ళతో వెంపలి, కాయలతో కానుక (ఎరువుకు మంచివి).

వేలంగి రైతులు- వేల్పూరి రైతులు.

వేలు వాచి రోలంతయితే, రోలు వాస్తే మరెంత కావాలి.

వేలు వంక పెడితేనేగాని, వెన్న రాదు.

వేలు పెట్టేందుకు చోటిస్తే కాలు దూర్చినట్లు.

వేళ్ళపై నీళ్ళు పోసినా కొనలకే (చెట్లకు).

వేస్తే మునగకొయ్య, తీస్తే చంద్రకొయ్య.

వేస్తివిరా కన్నం అంటే, చేస్తివిలే కాపురం అన్నట్లు.

వేసేవి పులిగురకలు, మేసేది గడ్డిపరకము.

## వై

వైష్ణవులలో లింగయ్య ఉండడుగాని శైవులలో రామలింగయ్య ఉంటాడు(పేర్లు)

వైష్ణవుని మెడలో రుద్రాక్షలు కట్టినట్లు.

వైరికిగాని వడ్లు మెదగవు.

వైరాగ్యం ముదిరితే, వారవనితకూడా తల్లితో సమానం.

వైద్యుని భార్యకే భగంధరరోగము.

వైద్యుని పేరు చెబితే  వ్యాధి పోవునా.

వైద్యుడు రోగాలు కోరు, వైశ్యుడు కరువుకోరు.

వైద్యుడు మొదట తన వ్యాధిని పోగొట్టుకోవాల.

వైద్యుడి పెండ్లాము గూడా ముండమోసేదే అన్నాడట.

వైద్యుడా నీ సంచిలో వేడినీళ్ళు ఉన్నవా అన్నట్లు.

వైద్యం నేర్వనివాడు, వానకు తడియనివాడు లేడు.

వైదికునిచేతి విడిమాయె వనిత బ్రతుకు.

వైదికపు పిల్లీ, ప్రత్తిక పలుకవే అంటే మ్ర్యావ్, మ్ర్యావ్ అన్నదట.

## వ్య

వ్యవసాయం ఏలినవాటి శని, భార్య జన్మశని.

వ్యవసాయం వెట్టివాని (గుడ్డివాని) చేతిరాయి.

వ్యర్థమైన సొమ్ము వ్యర్థుల చేరురా.

## వ్యా

వ్యాస ప్రోక్తమా, పరాశర ప్రోక్తమా అన్నట్లు.

వ్యాపారివిత్తంబు వారకాంతల పాలు, కల్లువిత్తము రుంజకాని పాలు.

వ్యాపారం జోరుగా సాగిపోతున్నది, రెండో బట్టెను అమ్మి డబ్బు పంపమన్నట్లు.

వ్యాధిహీనునికి వర వైద్యుని చెలిమేల.

వ్యాధికి మందుగాని, విధికి మందా.

వ్యాపారం చమురువంటిది, కాబట్టే దాంట్లో మరేదీ ఇమడదు.

వ్యాధి వచ్చినవాడు వెట్టి బట్టినవాడు ఒకటి.

వ్యాధి రట్టు సంసారం గుట్టు.

వ్యాధి పీడితుడు దైవచింతన చేయు.

## వ్ర

వ్రతం చెడ్డా సుఖం దక్కవలె.

## వ్రా

వ్రాసేవాణ్ణి, కోసేవాణ్ణి, గీసేవాణ్ణి నమ్మరాదు.

వ్రాత వెంటగాని, వరమీదు దైవంబు.

వ్రాత రానివాడు కోత (స) కరణం, వ్రాతా కోతా రానివాడు మేతకరణం.

వ్రాత రాజ్యమేలమని ఉంటే, గ్రహచారం (కర్మం) గాడిదనేల మన్నదట (మేప మన్నదట).

వ్రాత దైవమండ్రు, చేత పౌరుషమండ్రు (వ్రాత కజుడుకర్త, చేతకు తాకర్త విశ్వదాభిరామ.......).

వ్రాతగదే కూతురా అంటే, కోతిమొగుడే అమ్మా అన్నట్టు.

వ్రాతకరణమా, మేత కరణమా.

## శ

శక్తిచాలనివాడు సాధుత్వము వహించు

శక్తి ఎవరిసొమ్ము యుక్తిచే సాధింప.

శకునం వేళ ఎక్కడికని అడగకూడదు గాని, ఎక్కడికో చెప్పిపో అన్నట్లు.

శంఖంలో (తో) పోస్తేగాని తీర్థం కాదు.

శంఖులో పోస్తే తీర్థం, పెంకులో పోస్తే నీళ్ళు.

శవానికి చేసిన అలంకారం వలె.

శవం బరువని, శష్పాలు బెరికి వేసినట్లు.

శల్య సారథ్యం.

శరము తప్పిన చెవుల వినరావు, గుణము తప్పిన కళ్ళు కానరావు.

శరముచాటెడు, చెప్పల మూటెడు.

శరత్కాలవర్షం కృపణుని ఔదార్యము వంటిది.

శయనైకాదశి తెలిసినవాడే శాస్త్రకారుడు.

శరణార్థిని లింగప్పా అంటే కందులు మూడుమాడలు అన్నాడట, చిన్నా పెద్దా బాగున్నారా అంటే పప్పు లక్కవలె ఉడుకుతుందన్నాడట.

శనేశ్వరానికి నిద్ర ఎక్కువ, దరిద్రానికి ఆకలెక్కువ.

శని విఱుగడ, పని ఒబ్బిడి.

శనివారం వాన శనివారమే విడుచును.

శనిపీనుగ తనీగా పోదు.

శని పట్టితే ఏడేళ్ళు, నేను పట్టితే పధ్నాలుగేళ్ళు.

శనగలు తిని చేయి కడుగుకొన్నట్లు.

శతాపరాధములకు సహస్రదండనములు లేవు.

శతకోటి దరిద్రాలకు, అనంతకోటి ఉపాయలు.

శఠగోపం లేకుంటే నా శంఠంపోయెగాని, ఇంటికిపోయి గంటె బోర్లించుకుంటాను.

## శా

శాస్త్రులవారి కొడుకు బ్రతికీ నిర్వాహకుడే, చచ్చీ నిర్వాహకుడే.

శాస్త్రులవారింట పుట్టి, సోమయాజుల వారింట మెట్టి, లవణమంటే దూడరేణమని (పేడని) ఎఱుగనా అన్నదట.

శాస్త్రప్రకారం విషయిస్తే కుక్కమూతి బిడ్డలు పుట్టినట్లు.

శాస్త్రం తప్పు, చచ్చేది నిజం.

శాపాలు ఉత్సవాల వంటివి, అవి ఊరేగి ఊరేగి బయలు దేరిన చోటుకే వచ్చి చేరును.

శాపాలకు చచ్చినవాడు, దీవెనలకు బ్రతికినవాడు లేరు.

శాగరోకలి యిగురు పెట్టినట్లు.

శాంతములేక సౌఖ్యములేదు, దాంతునకైన వేదాంతునకైన.

## శి

శివరాత్రికి జీడిపిందె, ఉగాదికి ఊరుగాయ.

శివరాత్రికిచింతాకంత వెట్ట.

శివరాత్రికి చింతగింజలంత చలి.

శివరాత్రికి చంక లెత్తనీయదు (చలి).

శివరాత్రికి చలి శివశివా అని పోతుంది.

శిలాభోగం, స్థలాభోగం నరా(ర)భోగం అన్నాట్ట.

శిరసుండగా మోకాటికి సేనలు బోసినట్లు.

శిభి శిఖల మీద మిడతలు చెనసి(గి) నట్లు.

శింగిడి లేస్తే పదిహేను దినాల వర్షం.

శిష్యున కెక్కడ సందేహమో, గురువు కక్కడే అనుమానం

శిష్యా, నా చెప్పలు వెదకరా అంటే, నీ కంటే తక్కువ తిన్నదెవరు స్వామి అన్నాడట.

శిష్యా! శిష్యా! నా కాళ్ళకు చెప్పలున్నవా అంటే నక్షత్ర మండలం మధ్య ఎక్కడా కనపడలేదు అన్నాడట. (బిఱ్ఱుగా తిని తల వంచలేక).

శిశువుకు దక్కని స్తన్యం వలె.

శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు.

శివుడు పురుషుడైన స్త్రీలకు జిక్కునా.

శివుడియ్యకున్న సిద్దలింగ మిచ్చునా.

శివరాత్రివాడింటికీ, ఏకాదశివాడొచ్చినట్లు.

శివరాత్రికి శివలింగాలంత- మామిడికాయలు.

శివరాత్రికి జీడికాయ, ఉగాదికి ఊరగాయ.

## శీ

శీలములేని సౌందర్యము తావిలేనిపువ్వు వంటిది.

## శు

శుష్కప్రియాలు, శూన్యహస్తాలు.

శుభాలు ముంచి, దీపాలు ఆర్పినట్లు.

శుభం పలకరా మంకెన్నా, అంటే చెల్లిముండకు పెళ్ళెప్పుడు అన్నాడట.

శుభం పలకరా మంకెన్నా అంటే ఎవడాలితాడు తెగితే నాకేమి నాకు వేసేపిండా కడు నా కేస్తే అయిరేని కుండలకాడ చచ్చినట్టే తొంగుంటా నన్నాడట.

శుభం పలకరా పెండ్లికొడుకా అంటే పెళ్ళి కూతురు ముండ ఎక్కడున్నదన్నాడట.

శుద్ధ మనసులేక పూజసేయుటే సూకరవృత్తి.

శుభం పలకరా పెండ్లికొడకా అంటే పెండ్లికి వచ్చిన ముత్తయిదువులంతా నా పెద్ద పెండ్లాలు అన్నాడట.

## శె

శెట్టిగారూ, మాలో ఎవరు బాగుంటారు? అని లక్ష్మీదేవి, దరిద్రదేవి వచ్చి అడిగితే చిన్నక్కలోపలికి వస్తే బాగుంటుంది, పెద్దక్క బయటకు పోతే బాగుంటుందిఅన్నాడట.

## శే

శేషాయలెస్సా అంటే గరుడాయలెస్సా అన్నట్లు (పరస్పరం ప్రీతిని గూర్చుకొనుట)

శేరుదొరకు మణవుబంటు.

## శొ

శొంఠిలేని కషాయమా.

## శో

శోభనం నాటి ముచ్చట్లు లంఖణం నాడు తలచినట్లు.

## శ్మ

శ్మశానానికి పోయిన శవం తిరిగిరాదు.

## శ్యా

శ్యామలకోరల పున్నానికి కోటోక్కపుట్ట బెట్టి నోముతుందట.

శ్యామలాకారుడమ్మా ఈ బిడ్డ కొన్నాళ్ళు బతకడమ్మా.

## శ్రా

శ్రావణంలో సెనగలజోరు, భాద్రపదములో బాధలపోరు.

శ్రాద్ధానికి అంటులేదు, యజ్ఞానికి ఎంగిలి లేదు.

## శ్రీ

శ్రీరంగంలో పుట్టిన బిడ్డకు తిరువాయిమొళి నేర్పాలా.

శ్రీరంగం రోకలి చేతులమీద నిలువదు.

శ్రీయుతలు నన్నూట యిరవై.

శ్రీరామ లంకలో బోడికోతి.

శ్రీరామరక్ష నూరేండ్లాయుస్సు.

శ్రీరంగనీతులు చెప్పేవారేగాని, చేసేవారు లేరు.

## శ్రు

శ్రుతిలేని పాట- సమ్మతి లేని మాట.

శ్రుతి మించి రాగాన పడినట్లు.

## శ్వా

శ్వాసుండేవారకు ఆశ ఉంటుంది.

## ష

షండునికి రంభ దొరికినట్లు (నపుంసకునికి).

షండున కబ్బిన చానవలె.

## స

సంత పాతతొత్తు సన్యాసి నెఱుగునా.

సంతానం లేని ఇల్లు చావడి కొట్టం.

సంతకు పోయి వచ్చిన ముఖం మాదిరి (వాడిపోయి వత్తురు - తిరునాళ్ళకు పోయివచ్చినట్లు).

సంతకు దొంగలయితే, చోళ్ళెక్కడ అమ్ముకోను.

సంతకు దొంగయితే చీరలమ్మే దెక్కడ.

సంజకు లంజకు రాగము నిలుకడగానిల్చునా (రాగముక్ష్మ ఎరుపు, ప్రేమ)

సంచి విప్పేవఱకు చల్లబడితే, మూట విప్పేవఱకు మాటలు పోతవి.

సంచిలాభం చిల్లి కూడ తీసినది.

సంగీతం, పురుషుని హృదయంలో అగ్నిని రగుల్కొల్పాల - స్త్రీ నేత్రంలో భాష్పముల నింపాల.

సంగాం కొమ్మ చక్కగా ఎత్తినట్లు.

సంక్రాంతి పండుగకు సంకెళ్ళలోని వాళ్ళూ వస్తారు.

సంక్రాంతికి చంకలెత్తకుండా చలి.

సంకురాత్రి మబ్బులు, మాలవాళ్ళ ఉబ్బులు.

సంకటాలు తగిలించుకొని మీసాలు పీక్కుంటే ఏమవుతుంది.

సంకటాల విత్తు- సానిదాని సొత్తు.

సంబరపు చలిగాలికి ఎదురు వాకిలి వలె.

సంపాదన ఒకరిది, అనుభవం ఇంకొకరిది.

సంపద స్నేహితులనుకల్పించును, దరిద్రము వారిని ఒకటిగా బంధించును.

సంపదలో మరపులు, ఆపదలలో అఱుపులు.

సంపద లున్ననాడెబంధువుల రాక, చెరువు నిండిననాడే కప్పల చేరిక.

సంపద గలిగిన తల్లికి వేకటిగాను తీరదు.

సంపదగలవాని సన్నిపాతం వలె.

సంపద గలదేని సన్నిపాతము పూను.

సంధ్య వార్చినావురా అంటే, ఊరివెలుపల గుంటలో వార్చినా నన్నాడట- అయితే, ఆ గుంటలోనీళ్ళు లేవే అంటే చాకలి సుబ్బడు ఉన్నవని చెప్పినాడు నాయనా అన్నాడట.

సందు దొరికితే, చావడి కొట్టం చంక బెట్టినట్లు.

సందుజూచి పెట్టెలు దించినట్లు (పీర్ల పెట్టెలు).

సందాయ సందాయ అంటే చిచ్చాయ చిచ్చాయ అన్నదట.

సందడిలో సమారాధన (చేసినట్లు).

సందడిలో సడేమియా నీకు నాకు లడేమియా.

సంతోషానికి సాకు లేదు, ఆలోచన కంతులేదు.

సంతోషం సగం సత్తువ.

సంతానానికని సప్తసాగరయాత్ర వెడితే, ఉప్పనీరు తగిలి ఉన్నది కాస్త ఊడ్చుక పోయిందట.

సంతలో బేరము లచ్చికి గాజులకు సరి.

సంతలో కొడితే సాక్షులెవరు.

సంత మెఱుగు సాని ఎఱుగును.

సతాకోటి (శతకోటి) జంగాలలో, నా బోడిలింగ మెక్కడన్నాడట.

సద్దంత ఊరగాయ, ఇల్లంత పందిరి తల్లంత పిల్ల.

సజ్జనుండు తిట్ట శాపంబదేను.

సగం సాలె నేత, సగం మాల నేత.

సగం పెట్టి మేనత్త అన్నట్లు.

సగం చచ్చి పురాణం, అంతా చచ్చి సంగీతం.

సగం ఈడుకు సమర్తకట్నాలు.

సక్కీలు పలికేవానికి సేలు(రు) మొద్దు గొట్టేవానికి దుడ్డు.

సకలసబ్బండు గోత్రానాం, పుల్లమ్మ పుత్రానాం.

సకలశాస్త్రాలూ, నిలబడి మూత్రాలు.

సంస్కారం లేని చదువు కాయగాయని చెట్టువంటిది.

సంసారి సైయ్ సన్నాసి సైయ్ అన్నాడట చలికిచచ్చే సన్యాసి.

సంసారి బీదగాని చేను బీదకాదు.

సంసారి దుఃఖి, సన్యాసి సుఖి.

సంసారి తిరిగి చెడును, సన్యాసి (జోగి) తిరుగక చెడును.

సంసారికి సాగువాటు, సన్యాసికి జోగు వాటు.

సంసారి సాగనిది ఆడదాని వ్రాత, పిల్లలు బ్రతకనిది మొగవాడి వ్రాత.

సంసారం లేనివారికి సరసాలెక్కువ.

సంసారం బాగాలేదని సన్యాసం పుచ్చుకుంటే, బూడిద బుఱ్ఱకాయ గాడిద బరువై నాయట.

సంసారం జానెడు ఖర్చు బారెడు.

సంసారం గుట్టు, వ్యాధి రట్టు.

సంసారం గట్టి, మెడ ఒట్టి.

సంభావనలతో వచ్చిన పావలా లోటు, నేతిలో తీస్తానన్నట్టు.

సంబూరాని సోకి పాసికుంటే, కుక్క- జమిడీకే ఏసుకపోయిందట.

సన్నెకల్లు దాచితే పెండ్లికాదా.

సన్నెకల్లు కడుగరా సయ్యదాలీ అంటే, కడిగినట్లే నాకినా, ఖుదా తోడు అన్నాడట.

సన్న సన్నంగా కాపుతనం వచ్చింది, సన్నబియ్యం వండవే అన్నాడట.

సన్నమో, ముతకో, సంతలో తేలిపోతుంది.

సన్న బువ్వ చిన్న చేపలు, కొఱ్ఱబువ్వ గోడిచారు.

సన్నబియ్యం, చాయపప్పు.

సన్నపని చేయబోతే సున్నం సున్నం అయిందట.

సద్దిబువ్వపై వెన్నపూస బెట్టినట్లు.

సద్దలు (సజ్జలు) పండితే సుద్దు లెక్కువ.

సదా కపటమతి దొరంగు మహికాంతులకేడ పరోపకారముల్.

సత్వాఢ్యులమీద బోపు జడమూర్తులు గెల్చు వాటింతురే.

సత్రం భోజనం- మఠం నిద్ర.

సత్రంలో ఉచ్చబోస్తున్నావేమిరా అంటే- దేవాలయం అనుకొన్నాలే అన్నాడట.

సత్రం కూటికి సర్కారు సెలవెందుకు.

సత్రం కూటికి అయ్యగారి ఆజ్ఞ.

సత్కార్యాలకు కార్యరంగం అంతరాత్మ.

సత్యహరిశ్చంద్రుడు పుట్టిన మరుసటినాడు పుట్టినాడన్నట్లు.

సత్యములు పొత్తు కుడుచునా బాసలు కలిసివచ్చునా.

సత్యమునా వద్ద చాలా ఉన్నది, చెప్పులుతేరా మగడా నిప్పులో దూకుతాను.

సత్యార్కాలకు కార్యరంగం అంతరాత్మ.

సతిపతులు చక్కగా ఉంటే, సంతలో పిల్ల చింత లేదు.

సముద్రములో వాన పడినట్లు.

సముద్రములో కొఱవి అద్దినట్లు.

సముద్రములో కెరటాలు అణిగిన తరువాత స్నానం చేద్దామనుకున్నాడట.

సముద్రంలో పిట్ట రెట్టవేసినట్లు.

సముద్రములో ఇంగువ గలిపినట్లు.

సముద్రము చంకలో పెట్టుకొని, చెలమకు చేయి చాచినట్లు.

సముద్రమయినా ఈతవచ్చుగాని, సంసార మీదలేము.

సముద్రంపై ఉటిమితే, వాన తప్పదు (గాలివాన).

సముద్రం నడుమ ఉన్నా, త్రాగునీటికి కొరవే.

సమర్తయీడు చాకలిదాన్ని కొట్టింది.

సమయానికి లేని పాక చచ్చినాకా.

సమయానికి లేనిది చంక నాకనా.

సమయమెరుగ(ని) నతడు సరసుండుకాడయా.

సమయము కాదనుట జరుపునేర్పు.

సమయం తప్పితే కాళ్ళు, సమయం వస్తే రాళ్ళు.

సభాపిరికిదానా, యింటిలోలేదని చెప్పవే.

సభమధ్య సాలెచాకలి, పండితుల మధ్య పొగదాసరి.

సన్యాసులమధ్య కల్లుకుండలు మాయమైనట్లు.

సన్యాసీ సన్యాసీ రాసుకుంటే, బూడిద రాలిందట.

సన్యాసి పెళ్ళికి జుట్టు దగ్గఱ నుంచి ఎరవే (అరవే).

సన్యాసి పెళ్ళాం అటు విధవా కాదు, ఇటు పునిస్త్రీ కాదు.

సన్యాసికి దొంగల భయమేమి.

సన్యాసం పుచ్చుకొన్నా, కావడి బరువు తప్పలేదు.

సన్యాసం చివఱ కష్టం, సంసారం మధ్య కష్టం.

సవతాలి కుండనైనా ఉడుకుతానన్నది గాని, తోడికోడలి కుండన ఉడుకనన్నదట.

సర్వేజనా స్సుఖినోభవంతు అంటే, సర్వే వాళ్ళేనా, మా సంగతేమి అన్నారట-రెవెన్యూ వాళ్ళు.

సర్వ విషయాలలో మానవుడుగా మనుము.

సర్వజననీయమైన భాష సంగీతము

సర్రాజు పెళ్ళిలో గుర్రాజుకాపోచ.

సరార్రుకు చాటుగా ఉండాలి.

సరాక్రుకు చాటుగా ఉండాలి, సావుకారి కెదురుగా ఉండాలి.

సర్వరోగాలకు సారాయి మందు.

సరసమునందు సమరమునందు సర్వమూ న్యాయసమ్మతమే.

సరువ తప్పేల పోయె, బరువు అలకనాయె.

సరివీ, పిల్లలూ లేస్తే సహస్రం మంది లేచినట్లు.

సరిపడనివారు చచ్చినవారితో సమానం.

సరసానికైనా సమయ ముండాలి.

సరము విరసము కొఱకే, పెరుగుట విరుగుట కొరకే, పరిపూర్ణ సుఖంబు లధిక బాధల కొరకే.

సరసమాడుటెల్ల చావుకు మూలంబు.

సరదాకి సమర్తాడితే, చాకలిది కోక దొబ్బింది.

సమ్ముఖానికి రాయబారమేల?

సముద్రాన్ని బయటనిలబడే పొగుడుతాము.

సముద్రానికి లవణదర్శన మన్నట్లు.

సముద్రానికి ఏతాము వేసినట్లు.

సముద్రములో వేసిన కాకిరెట్ట వలె.

సహనముంటే పశ్చాత్తాపానికి చోటులేదు.

సస్యాధిపతివా? సామ్రాజ్యాధిపతివా?

సవాసేరులో బోడి పరాచకమా?

సవరతీసిన కొద్దీ నిక్కినట్లు.

సవరణ సంతకుపోతే, ఏకులబుట్ట ఎదురుగా పోయిందట?

సవతి సాగనీయదు, ఏరా లెచ్చనీయదు.

సవతికి సంకెళ్ళు, నాకు పిల్లెండ్లు.

## సా

సాగితే సాగించుకోమన్నారు, జారితే పడమన్నారు.

సాగితే బొంకు, సాగకపోతే రంకు.

సాగితే బండి, సాగకపోతే మొండి.

సాతాని పీకులాట.

సాగితే పాకనాటివారు, సాగకున్న మోటాటివారు.

సాగితే నియోగం, సాగకపోతే చచ్చేయోగం.

సాగితే చాపకిందికి ఆరు కుంపట్లు, తొమ్మిది నెగళ్ళు.

సాగింది నిజము, సాగనిది దబ్బఱ(కల్ల)

సాకులు చెప్పినవానికి కాసు, ఇల్లు కప్పినవానికి దుగ్గాని.

సామజము చెరుకు మేస్తే, దోమలు యెన్ని అయినా తోలగలవా.

సాకు (సాకులు) మేకవుతుంది.

సాదు రేగితే తల పొలానగాని నిలువదు.

సాదు పలు(ల)వ.

సాతుముడికి సత్తువేటు పడితే. సచ్చిన తాతయినా లేచివస్తాడు అన్నట్లు.

సాతాని నుదుట విభూతి రాయడం సురబి బదనిక పాముకు చూపినట్లు.

సాతాని జుట్టుకు, సన్యాసి జంధ్యానికి ముడివేసినట్లు.

సాతాని గర్భాదానం.

సొమ్మ్మా పోయి దిమ్మ్మా పట్టినది.

సాతానికీ జంగానికీ సయ్యోద్య కుదురుతుందా?

సాటివారితో సరిగంగ స్నానాలు చేస్తుంటే, ముసలి మొగుణ్ణి కాస్తా మొసలెత్తుక పోయిందట?

స్థానబలిమిగానీ తనబలిమికాదు.

సాగియారాలు సరిగ బెట్టుకుంటే, తోడియారాలు ఉడిబెట్టుకొన్నదట.

సాటి అమ్మ సరిగ పెట్టుకుంటే, ఊరి అమ్మ ఉరిపెట్టుకున్నదట?

సానిచంట్లు సంతసొరకాయలు!

సాగువాటు చాలనాళ్ళాయె, గోగుకూర తెండమ్మా గోక్కు తిందామందట?

సాగినమ్మ చాకలివాడితో పోతే అది వ్రతమేమో అనుకున్నారట?

సాహసం లేని కత్తి తెగదు.

సాగినప్పడు పడుదునా? త్రాగినప్పడు పడుదునా?

సాలెజాండ్ర సభామధ్యే, సాతానిః పండితోత్తమః.

సావుకారుచతికిలబడితే - పీటవెల్లికిల పడిందట!

సాలెకు జంగానికి సాపత్యం కుదురుతుందా?

సామెతలేని సంభాషణ-ఉప్పలేని పప్పకూర వంటిది!

సామెత లేని మాట. ఆమెత లేని ఇల్లు.

సాము నేర్చిన వానికే చావు గండం.

సామజము చెఱకు మేసిన, దోమలు పదివేలు చేరి తోలంగలవా?

సానులలో సంసారి, సంసారులలో సాని.

సానిదాని సళ్లు సంత సొరకాయలు (గోటగిచ్చి ముదురు లేత చూచిపోతారు)

సానికి అంకులు నేర్పాలనా?

సానపై యిరవై, సంచికట్నం ముప్పై, ఇంటికి యాభై పంపించండి, కరకర ప్రొద్దేక్కేవఱకు కాటిలో పొగ లేపుతాను.

సానక్రింద వెన్నెల వలె.

సానక్రింద దీపము వలె.

సాధ్వి మహిమ నెట్లు స్వైరిణి ఎరుగురా.

సాదెద్దు సిదుకు రేగిన కంచెంత పాడు.

సాదు రేగినా, బూతు రేగినా సవసవగా పోవు.

సావడి (చావడి) కాలెరా సన్నాసీ అంటే, సా(చా)వసింపు నా సంకలోనే ఉన్నదన్నాడట.

సాక్షికాళ్లు పట్టుకోవటం కన్న, వాదికళ్లు పట్టుకోవటం మేలు.

## సి

సింహంలో చీరి ఊడ్చడమున్నూ, కన్యలో కంగాపింగా ఊడ్చడమున్నూ.

సింహంగూడ చీమకు భయపడే (తలకే) అదును వస్తుంది?

సింగి నీళ్లాడితే సింగడు ఇంగువదిన్నట్లు.

సింగినాదం, జీలకఱ్ఱ.

సింగి కంటే (నీళ్లాడితే) - సింగడు పథ్యం చేసినట్లు. (ఇంగువతిన్నట్లు)

సింగారం జూడరా బంగారు మొగుడా?

సింగన్నా! అద్దంకి పోయినావా? అంటే, పోనూపోయా రానూ వచ్చా అన్నాడట?

సింగడికేల పత్తి బేరము.

సిగ్గూ, శరమూ లేనమ్మ మొగుడి పెళ్ళికి పేరంటానికి వెళ్ళి, అడ్డగోడ చాటునుండి అర్ధరూపాయి కట్నం ఇచ్చిందట? (చదివించిందట)

సిగ్గు సిబ్బిన కొడితే, శరము చేటన కొడుతుంది.

సిగ్గు విడిస్తే శ్రీరంగము, అంతకూ విడిస్తే బోడితల.

సిగ్గు విడిస్తే రాయలకూడు, తిరుపతికి పోతే బోడితల.

సిగ్గులేని రాత్రికి ఏటా జాగరణమే!

సిగ్గులేని చిన్నాయనా, విడిచిన చిన్నమ్మను ఇంకా కొడుతువా?

సిగ్గులేని అత్తకు మోరతోపు అల్లుడు.

సిగ్గుమాలినదాన్ని చిటికేస్తే, ఆరామడ నుంచి ఆలకించిందట?

సిగ్గుబోవువేళ చీర లబ్బినట్లు.

సిగ్గుపడితే సిద్దె కట్టుపడుతుంది.

సిగ్గుదప్పిన చుట్టం వన్నెచీర కేడ్చినదట.

సిగ్గుతోటకూర వంటిది (చాల సుకుమారము)

సిగ్గు చెడ్డా బొజ్జ పెడితే చాలును.

సిగ్గు చిన్ననాడే పోయె, పరుపు పందిట్లో పోయె, కొరవా సరవా ఉంటే అన్నాడట.

సిగ్గంత పోయె చిన్న పెండ్లామా? పెండ్లికన్న పోదాం పెద్ద పెండ్లామా? అన్నాడట!

సిలార్? పిల్లలు, నేను తయార్.

సిరి రా మోకాలొడ్డినట్లు.

సిరిపోయినా చిన్నెలు పోలేదు.

సిరిపంచికుడువ మేలు.

సిరికొద్ది చిన్నెలు, మగనికొద్ది వన్నెలు.

సిద్ధారెడ్డోరి చద్దన్నం తిని, శివారెడ్డోరి ఆవులు మేపినట్లు.

సిద్దప్ప వంటి శిష్యుడూ లేడు, బ్రహ్మంగారి వంటి గురువూ లేడు, వేమన వంటి యోగీ లేడు.

సిడి పడితే మూన్నెల్ల (మూడేండ్ల) వఱపు.

సిగ్గే స్త్రీకి సింగారం.

సిగ్గెందుకు లేదురా జగ్గా? అంటే, నల్లనివానికి నాకేమి సిగ్గన్నాడట?

## సీ

సీలమండలం వరకు చీర కడితేగాని, సాలెమిండని కెక్కడ తెచ్చి యిచ్చేది?

సీదుకు రేగితే చిచ్చుబుడ్డి, కోపమొస్తే కొరివికట్టె.

సీతారామాభ్యాం నమః అంటే, మా ఇంటాయన ఎదురుకాలేదా అన్నదట?

(భిక్షానికి వచ్చిన వానితో)

సీతా పతే, సిరిచాపే గతి.

సీత పుట్టుక లంక చేటుకే.

సీతకు వ్రాసింది సీమకు వ్రాయవలెనా?

## సు

సుతారం, సూదిలోని దారం.

సుఖాలు పూవులవంటివి, అనుభవించగానే అంతరించిపోతవి.

సుఖవాసి దేహానికి మెత్తని చెప్ప.

సుఖ మెరుగని బ్రతుకు సున్నవేయని విడెము.

సుఖం మరిగిన దాసరి పదం మరచినాడట.

సుఖం మరిగినమ్మ మొగుణ్ణి అమ్ముకుని తినిందట.

సుకవితిట్లకు దొరబిడ్డ వెరచుగాని మోటుగాడు వెరచునా.

సుండు సూడనీయదు, మండి మాననీయదు.

సుంకరివద్ద సుఖదుఃఖాలు చెప్పకున్నట్లు.

సుగ్రీవాజ్ఞ.

సుంకరమోటుకు మాట నిలుకడలేదు.

సువ్వి అంటే తెలియదా? రోకలి పోటు.

సువాసిని కొప్పకేగాక బొండుమల్లెలు బోడిముండకేల?

సుయ్యంటే - రోకలిపోటు!

సురియు బట్టవచ్చు శూరుండు కాలేదు.

సురకు నిచ్చినట్లు సుధకును నీయరే.

సుబ్బి పెళ్ళి వెంకి చావుకు వచ్చింది.

సుబ్బి పెళ్ళిలో సూరి సమర్త.

సుబ్బడిది చుట్టాల రంది, రాముడిది తామర రంది.

సుపుత్రా! కొంప తీయకు (పీకకు) రా అన్నట్లు.

సున్నలో ఉన్నది సూక్ష్మం, సూక్ష్మలో ఉన్నది మోక్షం.

సున్నము పుట్టని ఊళ్ళో అన్నము పుట్టునా?

సున్నకు సున్న, హాళ్ళికి హాళ్ళి.

సుధను గోరువాడు సుడిబడి చచ్చునా.

సుతులు లేనివారికి గతులు లేవు.

## సూ

సూదికోసం దూలం మోసినట్లు (పరమానందయ్య శిష్యులు)

సూది కుతికె, దయ్యే పకాలి.

సూదికి రెండు మొనలు గలవా?

సూత్ర మెఱుగని మైథునశూరులు.

సూడిద బూడిద పాలు, యిల్లాలు యితరుల పాలు.

సూటిగల జంట రోటివద్ద మాటు పెట్టెనట?

సూక్ష్మంలో మోక్షం

సూర్యోదయానికు మాంగల్యధారణ, శుక్రోదయానికి మాంగల్య విసర్జన.

సూర్యుని మొగాన ఉమ్మేస్తే, తన మీదనే పడుతుంది.

సూర్యుని మొగాన దుమ్ము చల్లితే, ఎవరి కంట బడుతుంది?

సూర్యుడు తనోడైతే,చుక్కలన్నీ తన కుక్కలంట.

సూరన్న చిన్నవాడు, పేరన్న పెద్దవాడు, అయ్య కెత్తరా కోళ్ళగంప.

సూదేటువాడ్ణి, సుత్తేటువాణ్ణి, కండేటువాణ్ణి నమ్మరాదు. (కుట్టే జంగం, కంసాలి సాలి)

సూదివలె వచ్చి, దబ్బనం మాదిరి తేలినట్లు.

సూదిలా వచ్చి, గడ్డపారలా తేలినట్లు.

సూది బెజ్జం జూచి, జల్లెడ వెక్కిరించినట్లు.

సూది బెజ్జంలో ఒంటె దూరవచ్చును గాని భాగ్యవంతుడు స్వర్గం చేరలేడు. (ఇది బైబిల్ సూక్తి)

సూది తిప్పితే దారం సూటిగా బెజ్జంలో పడుతుందా.

సూదిగొంతు, బాన కడుపు.

సూది కోసం సోదెకు  వెడితే, కుంచెడు బియ్యం కుక్క ముట్టుకుందట?

సూదికోసం సోదెకు పోతే, పాతఅంకులు బయట పడ్డాయి.

## సె

సెభాష్ మద్దెలగాడా? అంటే, ఐదువ్రేళ్లు పగులగొట్టుకున్నాడట?

సెనగలు తిని, చెయ్యి కడుగుకొన్నట్లు.

సెనగలు గాదెమీద కుక్క పండుకొన్నట్లు (గాటిలో కుక్క).

సెట్టి సింగారించుకొనే లోపల  ఊరు కొల్లబోయిందట.

సెట్టియేరు, బుడ్డ సవాసేరు.

సెట్టి బ్రతుకు గిట్టినగాని తెలియదు.

సెగలేనిదే పొగరాదు.

సెగ లేనిదే కూడుడుకదు.

సెంటు భూమి లేని దానికెందుకు సెంటువాసలన్నట్లు.

## సే

సేవకునిలాగ చెయ్యాలి, రాజులాగ అనుభవించాలి.

సేరు దొరకు మణుగు బంటు.

సేరుకు సవాసేరు (వడ్డించినాడన్నట్లు) అన్నట్లు.

సేరుకాయ నీటాయె, ఉల్లెంగడ్డ మోటాయె.

## సై

సై అనే కలువాయి, అవిశలగల యిల్లు జూపే కలువాయి, బిళ్ళ కుడుము మాదిరి రూపాయి తట్టేసి బిగుసుకునే కలువాయి (కలువాయి గ్రామంలో అంకుటాలు చేసిన మోసమును గురించి)

సైంధవుడు అడ్డు పడినట్లు.

సైరా మాలోడా అంటే, వరమెత్తి పైన వేసుకొన్నాడట.

సైపలేని వాడు నెయ్యి నాకినట్లు.

సైదాపురం రాచ్చిప్ప (రాతిచిప్పవలె మొద్దు అనుట)

## సొ

సొమ్ము పొమ్ములోనే ఉండె, సోమయ్య మందిలోనే ఉండె.

సొమ్ము పోయేటప్పుడు, తట్టు తగిలేటప్పుడు మతి ఉండదు.

సొమ్ముపోగా దిమ్ము పట్టినట్లు.

సొమ్ము ఒకచోట, అపనమ్మిక ఇంకొకచోట.

సొగసైన లేమకు సెగరోగ మున్నట్లు.

సొగసైన బూరుగను పెంచితే సురస ఫలములనిచ్చునా?

సొగసు సోమవారం పోతే, మొగుడు ఆయవారం పోయాడట.

సొంతానికి పిడుగు, ఉమ్మడికి బడుగు.

సొంతానికి ఏనుగు ఉమ్మడికి పీనుగు.

## సో

సోయిదప్పిన వాడా? సొంగ ఎక్కడ పెట్టినావురా? అంటే, త్రాగి తమ్ముళ్ళ బాలమ్మ గుడిసెకు చెక్కినా నన్నాడట?

సోమిదమ్మ సొగసుగాండ్రకోరితే, సోమయాజి స్వర్గార్హుడగునా?

సోమారికి షోకు లెక్కువ.

సోమార్లకు స్వయంపాకం చేసిపెట్టి, పందులకు పక్క వేసినట్లు.

సోమరితనం, చిగర్చని పూయని కాయని చెట్టువంటిది.

సోధించడమెందుకు, సోడుపెట్టడ మెందుకు?

## సౌ

సౌందర్యమే శాశ్వతానందము.

## స్త

స్తనశల్య పరీక్ష చేసినట్లు.

స్తంభం చాటుగాడు ఒకడు, అదే పోతగాడు ఇంకొకడు, పోతే రానివాడు మరియొకడు.

స్తంభం చాటున ఏంది? అంటే, కుంభమన్నారట. అయితే, నాకేనా మూడు మెతుకులు?

## స్త్రీ

స్త్రీల నేర్పు మగలచీకాకు పరచురా.

స్థాన బలిమి కాని, తనబలిమి కాదు.

స్థిరాస్తి ఆయన, చరాస్తి ఆయన గుడ్డలు.

స్థూలం కనుగుడ్డు, సూక్ష్మం కనుపాప.

స్నానానికి ముందు, సంభావనకు వెనుక కూడదు.

స్నేహితునికి అప్పు యిస్తే రెండూ పోతవి.

## స్వ

స్వర్గానికి పోయినా సవతిపోరు తప్పిందికాదు అన్నట్లు.

స్వర్గానికి పోయినా విడాకులు తప్పలేదట.

స్వర్గానికి రాజా, స్వయం మంత్రీ, స్వయం చాకలి, స్వయం మంగలి.

స్వధనంబులకై బండపంచాంగమేల.

స్వకుచమర్దనం వల్ల రంభకైనా సుఖం లేదు.

స్వకుచమర్దనం (తన్ను తాను పొగడుకొనుట)

## స్వా

స్వాతివిత్తనం, స్వాతి కోపులు

స్వాతివాన ముత్యపు చిప్పకుగాని, నత్తగుల్ల కేల?

స్వాతివానకు సముద్రాలు నిండును.

స్వాతి వర్షం చేమకు హర్షం.

స్వాతికొంగల మీదికి సాళువం పోయినట్లు.

స్వాతికొంగ, పంటకాపు నీళ్ళున్న చోటే ఉంటారు.

స్వాతి కురిస్తే మూడు కార్తెలు కురుస్తాయి.

స్వాతి కురిస్తే భీతి కలుగుతుంది.

స్వాతి కురిస్తే చల్ల పిడతలలోకిరావు - జొన్నలు.

స్వాతి కురిస్తే చట్రాయిగూడా పండును.

స్వాతంత్ర్యం స్వర్గం, పారతంత్ర్యం ప్రాణసంకటం.

స్వామి కార్యం, స్వకార్యం కలిసి వచ్చినట్లు.

స్వాతీ! నేను జవురు కొస్తాను, విశాఖా! నీవు విసురుకురా.

స్వాతి సముద్రాన్ని చంకన బెట్టుకొస్తుంది.

## హ

హస్త ఆదివారం వచ్చింది.

హసేను హుసేను సేద్యం చేస్తే, ముచ్చెలతో పంచుకొన్నారట-పంటను.

హర్ష్ణిణ్ణి నమ్ముకుని, పురుషుణ్ణి పోగొట్టుకొన్నట్లు.

హరుని ఎరుకలేక ఆకులల్లాడునా.

హరిశ్చంద్రుని నోట అబద్ధం రాదు, నా నోట నిజంరాదు.

హరిదాసున కందరూ తనవారే.

హరిదాసుకు అమరావతి అడ్డమా? (పూర్వం బౌద్ధాలయము లుండినవని కాబోలు)

హనుమంతుని ముందు కుప్పిగంతులా?

హనుమంతుడు సువేలాంద్రిం కనిదానిపై నెక్కి, అని సాతాని పురాణం చదివితే, సాతాని దానిపై ఎందుకు ఎక్కకూడదు? అన్నాడట సభలో ఉన్నకనివాడు.

హద్దులో ఉంటే ఆడుది, హద్దుదాటితే గాడిది.

హక్కు హనుమంతరాయనిది, అనుభవం చెన్నారాయనిది.

హంస నడకలు రాకపోయె, కాకి నడకలు మఱచిపోయె.

హస్తలో చల్లితే, హస్తంలోకి రావు.

హస్తలో ఆకు అల్లాడితే, చిత్తలో చినుకు పడదు.

హస్తలో అడ్డెడు చల్లేకంటే, చిత్తలో చిట్టెడు చల్లేది మేలు.

హస్త పోయిన ఆరుదినాలకు ఆడక్కుండా విత్తు.

హస్త చిత్తలు వఱపయితే అందఱి సేద్యం ఒకటే.

హస్తకు ఆరుపాళ్లు, చిత్తకు మూడుపాళ్లు.

హస్తకు ఆది పంటా, చిత్తకు చివఱి పంటా?

హస్తకు అనకు (అణుగు) పొట్ట, చిత్తకుచిఱుపొట్ట.

హస్తకార్తెలో చల్లితే అక్షింతలకైనా కావు.

హస్త ఆదివారం వస్తే, చచ్చేటంత వాన.

హస్త ఆదివారం వచ్చింది, చస్తిమోయి గొల్లల్లారా! కాసుకొక దాన్ని కాలు పట్టి ఈడ్వండి (అన్నవట గొట్టెలు)

## హా

హాస్యగానికి తేలు కుట్టినట్లు(హాస్యమనుకొని నమ్మరు) కోతికి దయ్యం పట్టినట్లు.

హాస్యగాడు బావిలో పడిన తంతు.

## హీ

హీనస్వరం పెళ్ళాం ఇంటికి చేటు.

హీనజాతి ఇల్లు చొచ్చినా, ఈగ కడుపు చొచ్చినా నిలువవు.

## హే

హేమాహేమీలు ఏటివెంట కొట్టుక పోతుంటే, నక్క పాటిరేవు అడిగిందట?

## హో

హోరుగాలిలో దీపంపెట్టి? ఓరిదేవుడా? నీ మహత్త్యమన్నట్లు (మహిమ అన్నట్లు)

## క్ష

క్షణం చిత్తం - క్షణం మాయ!

క్షణిక సుఖానికి - సర్వం అర్పించకు!

## క్షే

క్షేమంగా పోయి, లాభంగా రమ్మనట్లు.

క్షేత్ర మెఱిగి విత్తనము, పాత్ర మెఱిగి దానము.

❋ ❋ ❋

# పొడుపుకథలు

## అ

- అక్కడ మాట్లాడితే ఇక్కడ వినబడతా, ఇక్కడ మాట్లాడితే అక్కడ వినబడతా?

  టెలిఫోన్

- అంగట్లో కొంటారు, ముందర పెట్టుకుని ఏడుస్తారు?

  ఉల్లిపాయ.

- అడ్డగోడ మీద ముద్దపప్పు, అటుతోసినా ఇటుతోసినా పడదు.

  ఎద్దుమూపురం.

- అత్తకాని అత్త?

  మేనత్త.

- అంధుల కాని అంధులు?

  మదాంధులు.

- అందరికి కనిపిస్తుంది కానీ నాకు  కనిపించదు?

  వీపు

- అందరితో చెప్పొస్తాడు, కానీ చెప్పకుండావెళ్ళిపోతాడు?

  ప్రాణం.

- అనంతమైన వస్త్రం మీద ముగ్గులుల మురిపాలు.

  నక్షత్రాలు

- అన్నను చూస్తే ఉక్రోషం, తమ్ముని చూస్తే సంతోషం.

  సూర్యుడు

- అన్నం తిని గోడకు చేరగిలిపడుతుంది?

  పళ్ళెం.

- అమరాదేశం నుండి కామరాపండ్లు వస్తే కొనేవాళ్ళేగాని తినేవాళ్ళు లేరు?

  పగడాలు

- అమ్మ అంటే దగ్గరకు వస్తాయి, నాన్న అంటే దూరం పోతాయి?

  పెదవులు

- అమ్మకానిఅమ్మ?

  పంతులమ్మ

- అయిదుగురు భర్తలుందురు గాని ద్రౌపది కాదు?

  చేయి

- అరచిన అరచును, మారుమాట్లాడదు?

  ప్రతిధ్వని

- అరచేతిలో అద్దం ఆరునెలల యుద్ధం?

  గోరంటాకు.

- అవ్వ చీరకు పుట్టెడు చిల్లులు?

  పుట్ట.

## ఆ

- ఆకాశం పచ్చన, నక్షత్రాలు తెల్లన?

  పచ్చిమిరపకాయ

- ఆకాశాన అరవై ఆరు కొడవళ్ళు?

  చింతకాయలు

- ఆకాశాన వెన్న ముద్దలు వేలాడుతున్నాయి?

  వెలక్కాయలు

- ఆకు అంగుళం కాయ మూరెడు?

  ములక్కాయలు.

- ఆకుపచ్చవేషంలో మేడపై కొస్తాడు, అరుణ వేషంలో క్రిందికి వస్తాడు?

  మిరపకాయ.

- ఆకు బారెడు తోక మూరెడు?

  మొగలిపువ్వు.

- ఆకులు లేకనే ప్రాకెడితీగ?

  కరెంటు తీగ

- ఆకువక్కలేని నోరు ఎర్రన, నీరు నారు లేని చేను పచ్చన?

  రామచిలుక.

- ఆ కొండలో ఆవు అరిస్తే ఈ కొండలో దూడ అరచు?

  తుపాకీ ప్రేలుడు.

  ఆడ కర్రావు, ఈడకర్రావు నీళ్ళు జూపి నిలుచు కర్రావు?

  చెప్పులు

- ఆడ పేళపేళ, ఈడ పేళపేళ, ముద్దమ్మగుడిలో మడ పేలపేల?

  గొర్రెలమంద.

- ఆడవారికి లేనిది, మగవాడికి ఉన్నది ఏమిటి?

  మీసం

- ఆ మనిషి ఎదుట నిలబడితే చాలు, మన ఒడలంతా దురద?

  దూలకొండ ఆకు.

- ఆ మనిషి చిన్నవాడే కాని కోపానికి ఆగలమే.

  చిన్న మిరపకాయ

- ఆ మనిషికి రెండే కాళ్ళు, ఏడు చేతులు?

  నిచ్చెన

## ఇ

- ఇంటికి కాపలా కాస్తుంది కాని కుక్కకాదు?

  తాళం

- ఇంటిలో మొగ్గ, బయటపూవు?

  గొడుగు

- ఇంటివెనక ఇంగువచెట్టు, ఎంతకోసినా గుప్పెడు కాదు?

  పొగ

- ఇంటి వెనుక విష్ణుచక్రం, ఏ కాయ కాయమంటే ఆకాయేకాస్తుంది?

  కుమ్మరిసారె.

- ఇంటి వెనకాల ఏనుగు పడ్డది, ఎంతమంది లేపినా లేవదు.

  పేడకుప్ప

- ఇంట్లో కలి, వంట్లో కలి, వాకిట్లో కలి, వీధిలో కలి?

  రోకలి, ఆకలి, వాకిలి, చాకలి

- ఇంట ఇంటికి అంత ముండ కావాలి?

  తాళం చెవి

- ఇకఇక కాయ, పకపకకాయ, నేలపోయే కాయ నెత్తికెక్కేకాయ?

  ఇప్పకాయ, ప్రతికాయ, తలకాయ

- ఇక్కడ విసిరినకాయ కాశీలో చేరు?

  ఉత్తరం

- ఇక్కడ నుండి ఇందూరు దాకా ఒకటే త్రోవ?

  చీమలబారు.

- ఇక్కడికెళుతుంది, అక్కడికెళుతుంది, ఎక్కడికెళుతుందో ఎవరికి తెలుసు?

  దారి

- ఇచ్చేవాడూ అతనే పుచ్చుకొనేవాడూ అతనే?

  చేయి
- ఇద్దరు అక్కచెల్లెండ్లు, బొక్కలు తెరుచుకుని ఉందురు?

  జంటపొయ్యిలు.
- ఇల్లుంది కానీ తలుపు లేదు, మనిషి ఉన్నాడు కాని మాటలేదు?

  గోరీ

## ఈ

- ఈకలు లేని కోడి ఇల్లెక్కింది?

  ఆనపకాయ, సొరకాయ
- ఈడ గుడుగుడు, ఆడ గుడుగుడు తంగేటి చెట్టుకింద గుడుగుడు?

  కుందేలు.
- ఈతచెట్టును ఇరవలేము, తాటిచెట్టు తన్నలేము, దాలిగుంట దాటలేము?

  ఇనుము, నాగుపాము, సముద్రం.
- ఈనెలేని ఆకు?

  నీరుల్లి ఆకు

## ఉ

- ఉత్తరం ఊరేగింది, పల్లకి పరుగెత్తింది?

  పల్లకిదారి
- ఉత్తరాలచెరువు ఊరికనే నిండింది?

  కొబ్బరికాయ
- ఉద్యోగం, సద్యోగం లేదు, ఊరంతా వ్యాపకమే?

  పక్క
- ఉరుములు లేవు, మెరుపులు లేవు, ఉత్తరాది చెరువు ఊరికే నిండింది?

  కొబ్బరికాయ

## ఊ

- ఊరంతా తిరిగొచ్చి మూలన నిలబడ్డది?

  చేతికర్ర

■ ఊరిచివరి కెళ్ళాను, కొండ చిలువ చూశాను, లాగి లాగి కొట్టాను వెర్రెత్తి కేక వేశాడు.

రైలుకూత.

## ఎ

■ ఎందరు ఎక్కినా విరగదు?

భూమి

■ ఎందరు ఎక్కినా విరగని మంచం?

అరుగు.

■ ఎక్కడికెళ్ళినా వెంటపడేది?

నీడ

## ఏ

■ ఏటవతల వెంపలిచెట్టు, ఎంతకోసినా గుప్పెడు కాదు?

పొగ

■ ఏటిలోని ఎద్దు ఎన్ని పగ్గాలు వేసినా రాదు?

ఏటిలో నీళ్ళు.

■ ఏట్లో కన్నెరాయి ఎంత తొక్కినా మునగదు?

వెన్నముద్ద.

■ ఏడాకుల మర్రిచెట్టు ఎక్కరాదు దిగరాదు?

జొన్నకర్ర

■ ఏడు కొండల అవతల ఎర్రెద్దు రంకెలేను?

పెదవులు

■ ఏడు మెట్లబావి ఎక్కలేరు, దిగలేరు?

జొన్నగడ

■ ఏడు సముద్రాలు తిరిగినా రెక్కలు ముడువని పక్షి?

తూనీగ

■ ఏ పాటుతప్పినా ఈ పాటు తప్పదు?

సాపాటు

## ఒ

- ఒంటిస్తంభం మేడపైన, ఒప్పుగ చలువ పందిరి, చలువ నీటి కుండల్లో   చవులూరె మీగడ
  లేతకొబ్బరి.
- ఒక అమ్మాయికి డెబ్బయి మంది బిడ్డలు ఒక్కొక్క బిడ్డకు ఒక్కొక్క గ్లాసు పాలు?
  కొబ్బరికాయ.
- ఒక కాయ, కాయకు మూడు పప్పులు, పప్పుకు ఒక గింజ?
  ఆముదంకాయ
- ఒక చెట్టుకు రెండు కాయలు, నాలుగు కొమ్మలు అంతా పూత?
  సూర్యుడు, చంద్రుడు, దిక్కులు.
- ఒకడుగు పోయే కొద్దీ దూరం తగ్గుతుంది?
  సూది, దారం.
- ఒక రాజెక్కుతుంటే, ఒక రాజు దిగుతుంటాడు?
  రాట్నె
- ఒక సీసాలో రెండు రకాల నూనె?
  కోడిగ్రుడ్డు.
- ఒక పెట్లో ఇద్దరు దొంగలు?
  వేరుశనగకాయలు.
- ఒరగడ్డన వంకాయచెట్టు?
  ముక్కుపోగు
- ఒళ్ళంతా  ముళ్ళు, కడుపంతా చేదు?
  కాకరకాయ

## ఓ

- ఓసే నీవు వండాలేదు, వార్చాలేదు, నా ముక్కెందుకు మసయ్యిందే?
  సీతాఫలం

## క

- కట్టుకుని పెట్టుకునేది?
  పూలమాల
- కడుపులేనిది నీళ్ళు తాగింది, రోజూ చెంచాడు పాలిస్తది?
  తాడిచెట్టు.

- కనులు తెరుచుకుని నిద్రించేది?

  చేప

- కన్నీరు కారుస్తాను, కాని మనిషినికాను వెలుగునిస్తాను కాని సూర్యుణ్ణిగాను, ప్రాణం పోతుంది గాని జీవం లేదు?

  కొవ్వొత్తి

- కన్నుగాని కన్ను

  నెమలి కన్ను

- కరం కాని కరం?

  భీకరం

- కాయకాస్తుంది పండుపండుతుంది పువ్వు మాత్రం కనబడదు?

  అత్తిచెట్టు.

- కాయలలో కెల్లా చిన్న కాయ?

  చెమటకాయ

- కాశీ నుండి కలకత్తాకు కదలకుండా పోయేది ఏది?

  దారి

- కిటకిట కొమ్మ కిటారి కొమ్మ ఎందరు తొక్కినా విరగని కొమ్ము?

  వెంట్రుక

## గ

- గరిక నెత్తిపై గాడిద పొర్లాడు?

  పేను

- గుంటలో జన్మించి గుడిసెలో జీవించి సంతలో నిలబడి పంక్తిలో వాలింది?

  రూపాయి

- గుంటూరు పట్ట, ఏలూరు మిట్ట, పదిమంది పట్ట ఒకడే కట్ట.

  దారి

- గుండు మీద గుండు ఎంత పెట్టినా నిలువదు?

  జలగ

- గుడి, గుడిమీద గుడి?

  మాతంగి

- గుండ్రంగా ఉంటుంది, చంద్రుడు కాడు, నల్లగా ఉంటుంది చీకటి కాదు ప్రతి బింబం కనిపిస్తుంది అద్దంకాదు?

  మంగలికత్తి.

- గుడి అంతా ఎర్రన, గుళ్లో తెల్లన?

  దానిమ్మపండు

## చ

- చక్కని పాపకు చుక్కల చీర?

  ఆకాశం

- చల్లనిగాలిలో మారాజు వస్తేను, సముద్రమెంతో వుప్పొంగేను లోకమంతా వెలుగయ్యేను.

  చందమామ.

- చాకలి మూట వచ్చి చంకలో పడింది?

  మంగలిపొద

- చాచుచింతలు చేటమాను, ఎంత నరికిన తెగదు?

  నీడ

- చితారు కొమ్మన అరవై ఆరు కోడవళ్ళు?

  చింతకాయ

- చిట్టిముండకు పెట్టెడు బట్టలు?

  ఉల్లిపాయ.

- చిన్నింటికి చిన్న కన్నమైన లేదు?

  గుడ్డు

- చిటపట చినుకులు చిటారి చినుకులు, ఎంత రాలినా చప్పుడు కావు?

  కన్నీళ్ళు

- చిలప చిలప నీళ్ళల్లో సీతమ్మవారి జడవేసుకుంది?

  వరిచేను

- చూడకుండానే సర్దుకుంటుంది?

  అద్దం.

- చేటంత కోట, కోటంతా కోటి గదులు, గదికొక సిపాయి, సిపాయి ఒక తుపాకి?

  పిడక

- చేతితో పడితే పిడికెడు, విడిస్తే ఇల్లెడు?

  బేడిస, చేప

## జ

- జనంగాని జనం?

  భోజనం

- జానెడు గుంటలో మానెడు పగడాలు?

  నిప్పులకుంపటి

- జీడివారి కోడలు, జింకవారి ఆడపడుచు, వయసొచ్చే వైశాఖ మాసాన వస్తుంది?

  మామిడికాయ

- జీవం లేని గరుడ పక్షి, దేశదేశాలు తిరుగుతుంది?

  విమానం.

- జొన్న చొప్పలో చుప్పనాతి?

  తేలు

## డ

- డబ్బుపెట్టి కొనడం, ముందరగానే ఏడ్వడం?

  ఉల్లి

- డాలు కాని డాలు?

  అప్పడాలు.

## త

- తండ్రి పుట్టక ముందే కొడుకు ముత్యాల బేరం చేశాడు?

  ముంత మామిడిపండు

- తలయు తోక గలదు నాలుకయే లేదు, పట్టి చూచినంత ప్రాణంబును లేదు?

  కుబుసం

- తల్లి దయ్యం పిల్ల పగడం?

  రేగుపండు

- తాకితే చాలు అంటుకుంటుంది. కాని అదేమి బంక కాదు, వదిలి పెడితే పని చేస్తుంది. కాని మంత్రం కాదు?

  కరెంటు షాక్

- తాత రెండు ఆవులను పట్టుకుని వస్తే ఒకటి పాలు ఇస్తుంది. ఒకటి రక్తం ఇస్తుంది.

  కలేకాయ

- తాపం గాని తాపం?

  ప్రతాపం

- తింటుంటె వుల్లగ, తిన్నాక తియ్యగా ఉంటుంది?

  ఉసిరికాయ

- తీసిన కొద్దీ పెరిగేది?

  గొయ్యి

- తెల్లగా ఉంటుంది, గడపలో ఉంటుంది, చూచేవాళ్ళని పిలుస్తుంది.

  ముగ్గులు

- తెల్లచేలో పచ్చని విత్తనాలు చేత్తో చల్లుతూ నోట తినెదరు?

  పెసలు

- తెల్లని టోపిలో నల్లని దారలు?

  సీతాఫలం

- తెల్లని చేలో నల్లని విత్తనాలు కళ్ళతో ఏరుతాం నోటితో తింటాం?

  న్యూస్ పేపరు

- తెల్లవానిని చూచిన నల్లవాడు పారిపోవును?

  సూర్యుడు

- తోటదారసాని, తొంగిసూసె?

  ముక్కుపుడగ

## ద

- దాని ఆకు పులుపు, కాయ కాయ తీపి?

  శెనగచెట్టు

- దారి కాని దారి?

  గోదారి.

- దినమంతా నిద్రపోతుంది, రాత్రంతా మేలుకొంటుంది?

  దీపం.

- దెబ్బ తగలంగానే గుర్తుకు వచ్చే దైవం?

  అమ్మ

## న

- నరుడు కాని నరుడు?

  వానరుడు

- నల్లచీర చిన్నది, నాజూకుగ ఉన్నది, ముగ్గులెట్టుతున్నది, ముద్దు లొలుకుచున్నది?

  ఆకాశం

- నల్లటింట్లో నలుగురు దొంగలు?

  గేదెపొదుగు

- నల్లని మంచం మీద వేసే పరుపుకు తీసే పరుపు?

  అట్లు

- నల్లని మంచం మీద తీసే పరుపు సందులేదు?

  పెనంపై దోసెలు.

- నాకు ఒళ్ళంతా కళ్ళే, నా కళ్ళు పీక్కుతింటారు లొట్టలేస్తూ?

  జొన్నపొత్తు.

- తోకుంది కాని, ఆంజనేయుడినికాను, పైకి ఎగురగలను గాని పక్షిని కాను.

  గాలిపటం

## ప

- పట్టుకుని చుట్టుకునేది?

  లుంగి

- పిట్టకొంచెం కూతఘనం?

  మిణుగురు పురుగు

- పండుకు పండ్రెండు తొనలు, తొనకు ముప్పయి పిక్కలు, పదిహేను పిక్కలు తెలుపు, పదిహేను నలుపు?

  సంవత్సరం.

- పండుగాని పండు?

  విభూతిపండు

- పచ్చటి మేడలో తెల్లటి కుర్చీలు, తెల్లటి కుర్చీలలో నల్లటి దొరలు?

  సీతాఫలం

- పచ్చని ఇంట్లో పుట్టాను, పలువురి చేతుల్లో పడ్డాను, పలురకాలుగా మారాను, పలకకుండా ఉంటాను?

  పత్తి

- పచ్చనిపెట్టెలో విచ్చుకుంటుంది.తెచ్చుకోబేతే గుచ్చుకుంటుంది?

  మొగలిపువ్వు.

- పట్నం పోయి మా తాతజోడెద్దులు తెస్తే ఒకటినడుస్తుంది. ఒకటి నడవదు?

  తిరుగలి.

## బ

- బడి కాని బడి?

  రాబడి

## మ

- మడుగు కాని మడుగు?

  జమ్ముల మడుగు

- మనవాడు పైకెళతాడు గాని దిగడు?

  పొగ

- మబ్బుటింట్లో దబ్బుడు దయ్యం?

  విసురురాయి

- మా అమ్మది గుండు, మా నాయన్ది కోసు?

  బొట్టు, నామం

- మా ఇంటికి మీ ఇంటికి ఒకటే గొళ్ళెం?

  నోరు

- మా ఇంటెనుక రెండిత్తనాల పేర్పులు?

  పిరుదులు

- మాతగాని మాత?

  గోమాత.

- మానం కాని మానం?

  కాలమానం

- మానుపుట్టి పన్నెండేండ్లాయె, పువ్వుకళ దప్పలేదు?

  నెమలీక

- మా బావిలో వెండిగిన్నె తేలుతుంది?

  సూర్యుడు

- మామ గాని మామ?

  చందమామ

- మా ఇంటి గుండ్రాయి సంతకు వెళ్ళింది?

  బెల్లం

- మా ఇంటి వెనుక ఐదు వ్రేళ్ళువాడు?

  పిడక

- మిద్దెమీద మిరపకాయ, నీళ్ళు లేక ఎండిపోయె?

  దీపం

- మీ ఊరి కొత్త కుండని మా ఊరు పంపండి, పాదరక్షల ప్రయోగం చేసి, మూడు మాసాలుంచి పంపుతాం, ఏమిటా విచిత్రం?

  ధనియాలు.

- ముంతలో ముగ్గురు పోలుసు వాళ్ళు?

  ఎర్రగడ్డ

- ముక్కు మూరెడు సిగ బారెడు?

  తోక, వరిగింజ

- ముఖాన్ని ముద్దగా చూపేది?

  అద్దం

- ముట్టుకుంటే ఆరిపోతుంది, వదిలేస్తే వెలుగుతుంది?

  మిణుగురుపురుగు

■ ముద్దల చెట్టుకు మోపెడు తీగలు?

జడ

■ ముళ్ళ కంచెలో మేక తలకాయ?

తేనెపట్టు

■ మూకుడులో మూడు కూరలు?

తాంబూలం

■ మూడక్షరముల పద్యం పంక్తిపేరు మధ్యక్షరం తొలగిస్తే సర్పం?

పాదము

■ మూడింటితో ముగిసేకథ?

కట్టె,కొట్టె, తెచ్చె

■ మూడు కళ్ళ ఏనుగు చెరుకు తింటుంది. బొగ్గులు కక్కుతుంది?

పొయ్యి

■ మూడు కన్నులుండు ముక్కంటియును గాదు, జుట్టుగలదు నెమలి పిట్టగాదు తీర్థంబు కలదు?

కొబ్బరికాయ.

■ మూడు మోముల గల జగత్పూజ్యుడు?

దత్తాత్రేయుడు

■ మొక్క చింతమానికి మోపెడు తీగలు?

వెంట్రుకలు

■ మొద్దుమానుకు మోపెడు తీగలు?

తలవెంట్రుకలు

## య

■ యిరిస్తే ఫెళ ఫెళ ఆకు?

అప్పడం

■ యేరు పారంగ ఎంపలి చెట్టు అడ్డమాయె?

జిల్లేడుమూకుడు

- యేగీశ్వరునిలా తపస్సు, గుట్టుగా తనపని చేసు?

  కొంగ

## ర

- రసం కాని రసం?

  నీరసం

- రాజు కాని రాజు?

  తరాజు

- రాత్రి సిగ మల్లెలు గిన్నె కిందున్నాయి. తెల్లారే సరికి లేవు?

  నత్త

- రాళ్ళు కాని రాళ్ళు?

  కీచురాళ్ళు, ఉప్పురాళ్ళు

- రంగడు పింగడు, రాట్లో ఏస్తే మెదగడు?

  నీడ

- రంగు కాని రంగు?

  సరంగు

- రెండు కొడతాయి, ఒకటి పుడతది?

  ఎండ, వాన, చలి

- రెండు మోముల గల ఘనుడెవరు?

  అగ్ని

- రెక్కలుమూయని పక్షి?

  తూనీగ

## ల

- లక్క బుడ్డి నిండా లక్ష వరహాలు

  ఉప్పు

- లింగడు కన్నె మనసు, దొంగిలించిన దొంగాడు?

  మన్మథుడు

- లోతు బాయిల జోరికి బెల్లం?

  గులాబి

## వ

- వంక వంకల గడ్డి, వన్నె తరగని గడ్డి, ఎంత కోసినా గుప్పెడు కాదు?

  పొగ

- వంకలో వన్నెకాడు?

  సూర్యుడు

- వదనంలో సువాసన వచ్చేది?

  దవనం

- వరం కాని వరం?

  సవరం

- వస్తా నీతో ఎప్పుడూ కలలోనైనా వదలను నిన్ను?

  నీడ

- వాకిలి లేని ఇల్లు?

  టెంకాయ

- వానలో కొండంతా తడిసినా లింగం తడవదు?

  ఆవులింగం

- వున్నాదాని కుక్షిలోనే కూర్చుంటారు జనం?

  విమానం

- విత్తనం లేని పండు?

  వెన్నముద్ద

- విరులు లేని కురులు, విడ్డూరపు మెదడు?

  మొక్కజొన్నపత్తి.

■ వీధిలో కేకలేసి ఇంట్లోకొచ్చి చేయి నాక్కుతాడు?

గాజులశెట్టి

■ వృషభుడికి నూరుకళ్ళు?

జల్లెడ

■ వెచ్చగా హాయినిచ్చే దానికి కాళ్ళు చేతులు లేవు?

కంబళి

■ వెయ్యి కళ్ళ జంతువు వేటకెళ్ళి వేటాడును?

వల

■ వేగం వల్ల పెరిగేది?

నది

■ వేసిన తాళం తీసేవారు లేరు?

పుట్టుమచ్చ

## శ

■ శివరాత్రికి చంకలెత్తనీయదు?

చలి

## స

■ సన్ననిమూతికి దాపులు లేవు?

కొబ్బరి

■ సావిడిలో అక్కమ్మ తల విరగబోసుకుంది?

గరుగు పువ్వు

■ సున్నపు గొట్టములో సన్నని రవిక?

కుబుసం

■ దూసుకెళ్ళింది సుక్కలంటింది?

తారాజువ్వ

■ సొలుపు చింతల, సొక్కరి పసిడి ఎంతకొట్టినా చప్పుడు కావు?

కనురెప్పలు

## హ

■ హస్త ఆరుపాళ్ళు - చిత్తు మూడు పాళ్ళు?

వర్షం

# మరికొన్ని పొడుపు కథలు

- కొంగ హీనమై ఎందుకుంది?
  చేపలేక
- చక్కని కొమ్మకు చిక్కని గజ్జలు?
  సజ్జ కంకి
- ఎముకలేని పులి ఏటినీళ్లకు పోయే?
  జలగ
- నేల నాకి మూల కూర్చింది?
  చీపిరి
- కన్నుంది చూడలేదు కాలుంది నడవలేదు?
  నవారు మంచం
- సముద్రంలో మునిగింది చేపకాదు?
  నది
- వస్తా నీతో ఎప్పుడూ పరుగులు వారేటప్పుడు
  నీడ
- చొక్కా తొడుక్కొని చక్కా వచ్చాడు?
  మర్రి
- రాళ్ళ మధ్యన రామచిలక?
  నాలుక
- వగలాడి రాణికి వాకిట్లో కాపలా?
  నాలుక
- నన్ను చూస్తే నిన్ను పట్టిస్తా?
  అద్దం
- దగ్గరికెళితే చాలు దాసిన నినేనంటుంది, గుబులు తిరిగితే చాలు కౌగిలికి సై అంటుంది?
  అలిగిన అమ్మాయి
- అమ్మాయి ఒకటే వచ్చింది, అమృతం నిండా పోసింది కులుకుతు కులుకుతు నడిచింది కాలిలో అట్లే ఒరిగింది?
  నీళ్ళబిందె

❊ ❊ ❊

# మహనీయుల సూక్తులు

■ సైనికుడు కాలేనివాడు గూఢచారి అయినట్టు, కళాకారుడు కాలేనివాడు విమర్శకుడవుతాడు. – గుస్తవ్ ఫ్లాబేర్

■ తొందరపడి వివాహం చేసుకున్నవారు తీరిగ్గా పశ్చాత్తాప పడతారు.
– విలియమ్ కాంగ్రీడ్

■ సంకుచితమైన మనస్తత్వం కలవారు ఎదుటి మనుషులను గురించి ఆలోచిస్తే, సగటు మనస్తత్వం గలవారు వివిధ సంఘటనలను గురించి ఆలోచిస్తారు. అదే ఉన్నతమైన మనస్తత్వం కలవారు బుద్ధికుశలతలను గురించి ఆలోచిస్తారు.
– జిడ్డు కృష్ణమూర్తి

■ ప్రతి విషయానికీ ముఖ్యమైనది మన మనస్సు. అది ప్రతి విషయాన్ని సరిగా అర్థం చేసుకొని, సరయిన సూచనలివ్వగలిగితే విజయం అతి సులభం. అందుకే మనస్సును అదుపులో ఉంచుకో. – సర్వేపల్లి రాధాకృష్ణన్

■ శరీర సౌందర్యం ఎంత వున్నా- హృదయ సౌందర్యం లేకపోతే అది అంతా వ్యర్థమే.
– స్వామి వివేకానంద

■ ప్రశాంతత నాలుగు రకాలు. మాటలకు సంబంధించినది- కళ్ళకు సంబంధించినది - చెవులకు సంబంధించినది- మనసుకు సంబంధించినది. వీటిలో మానసిక ప్రశాంతత ముఖ్యమైనది, గొప్పది కూడా. – రమణమహర్షి

■ శరీరానికి వ్యాయామం ఎలాంటిదో మనసుకు చదవటం అటువంటిది. – ఎడిసన్

■ ప్రేమ యుద్ధం వంటిది. మొదలు పెట్టడం చాలా సులభం, కానీ ముగించడం చాలా కష్టం. – టాల్ స్టాయ్

■ ప్రేమ కావాలని అడగదు, యిస్తుంది. – మహాత్మాగాంధీ

■ ప్రేమించే వ్యక్తికి దండించే అధికారం కూడా ఉంది. – రవీంద్రనాద్ ఠాగూర్

■ ఎదుటి మనిషిని అర్థం చేసుకొని నెమ్మదిగా స్నేహాన్ని పెంచుకో, కాని ఆ స్నేహం పది కాలాలపాటు నిలిచేటట్టు చూసుకో. – సోక్రటీస్

■ వివేకశూన్యుడైన మిత్రుడు వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదం. – షేక్స్పియర్

■ జీవితమనే విందు తర్వాత, మృత్యువు అనే పానీయం సేవించక తప్పదు ఎవ్వరికైనా. – గాలిబ్

■ జ్ఞానం అమాంతం పొంగిపొర్లదు, అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుంది. – మెకాలే

■ జ్ఞానం ఒక నిక్షేపం వంటిది. అభ్యాసం ద్వారానే దానిని సాధించ గలుగుతాము. అభ్యాసం లేని జ్ఞానం వల్ల మనిషి పరిపూర్ణ జ్ఞాని కాలేడు. – థామస్ ఫుల్లర్

■ మన అజ్ఞానాన్ని గురించి తెలుసుకోవడమే నిజమైన విజ్ఞానం. – డా॥ ఎస్. రాధాకృష్ణన్

■ జ్ఞానం కన్నా కల్పనా శక్తి గొప్పది. – ఐన్‌స్టీన్

■ పేదవాడి వద్దకు డబ్బు కుంటుతూ వస్తుంది. – సెనేకా

■ జేబు బరువు తగ్గితే హృదయభారం పెరుగుతుంది. – బెంజిమిన్ ఫ్రాంక్లిన్

■ విప్లవాలు, నేరాలు అనేవి పేదరికం నుంచే పుట్టుకొస్తాయి. – అరిస్టాటిల్

■ వివాహం ఒక పుస్తకం లాంటిది. దానిలో మొదటి అధ్యాయం కావ్య రూపం లోనూ, మిగతా అధ్యాయాలు గద్య రూపంలోనూ వుంటాయి. – బి. నికొలస్

■ పెళ్ళయిన మరునాడే హఠాత్తుగా తన వయస్సు ఏడేళ్ళు పెరిగిపోయినట్లు భావిస్తాడు పురుషుడు. – బేకన్

■ పిరికివాళ్ళు కూడా చేయగల ఒకే ఒక్క సాహసకృత్యం పెళ్ళి చేసుకోవటం. – వోల్టేర్

■ నిజం చెప్పటానికి ఎంతో ధైర్యం వుండాలి. అయితే నిజం ఒప్పుకోవడానికి అంతకు మించిన ధైర్యం వుండాలి. – ఆర్.కె. నారాయణ్

■ కిరీటం అలంకరించుకున్న శిరస్సు సుఖాలకు దూరం కావలసి వస్తుంది కూడా. –షేక్స్పియర్

■ ఏ పని అయినా తరచు చేస్తూ వుంటే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగనిస్తే మనలో పాతుకుపోతుంది. – ఎడ్వర్డ్స్

■ ఒక దురభ్యాసానికి అయ్యే ఖర్చుతో ఇద్దరు బిడ్డలను పెంచి పోషించవచ్చు. – ఫ్రాంక్లిన్

■ పిల్లలకు నిజాయితీ అలవర్చటం విద్యాభ్యాసంలో తొలిమెట్టు. –జాన్ రస్కిన్

■ విద్య అనేది మనిషి నుంచి వేరు చేయలేని సంపద వంటిది. – ఎపిక్టేటస్

■ నీవేమి మాట్లాడదలచుకున్నావో అంతా ఆలోచించుకో. కానీ ఆలోచించినదల్లా మాట్లాడకు. ఆలోచనలు మాత్రమే నీవి. అవి బయటకు వెడితే మాత్రం నీవి కావు. – డిలాని

■ ఆలోచనలే మనిషిని సరయిన దారిలోకి మళ్ళించి కార్యోన్ముఖునిగా చేస్తాయి. అందుకే ప్రతివారికీ ఆలోచన అతి ముఖ్యం. – భగవద్గీత

■ ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన పని 'ఆలోచించటం' – ఎమర్సన్

■ మన కోరికలు ఏ స్థాయిలో తగ్గిపోతే ఆ స్థాయిలో మనం భగవంతుడికి దగ్గరవుతున్నామని అర్థం. – సోక్రటీస్

■ కొద్దిపాటి కోర్కెలున్నవాడే అందరికంటే ధనవంతుడు. – సిసిరో

■ పేదరికం కష్టతరమైనదే, కాని అప్పు భయంకరమైనది. – స్పర్జన్

■ అందరిపట్ల మర్యాదగా వ్యవహరించు. ఎక్కువమందితో కలిసి మెలిసి వ్యవహరించు. కొద్దిమందితో పరిచయం పెంచుకో, ఒకరితో స్నేహితుడిగా వుండు. ఎవరికీ శత్రువు కావద్దు. – బెంజిమిన్ ఫ్రాంక్లిన్

■ ఎదుటివారు మనల్ని అర్థం చేసుకోలేపోవటం, మనకు అంతగా సంబంధం లేని విషయం. మనం ఎదుటివారిని అర్థం చేసుకోలేకపోవటం పూర్తిగా మనకు సంబంధించిన విషయం. – కన్ఫూషియస్

■ మౌనం, వినయం సంభాషణా చాతుర్యానికి చాలా ముఖ్యం. – మౌంటెన్

■ నారిలేని యిల్లు, నారిలేని విల్లూ వ్యర్థం. – సుభాషిత రత్నావళి

■ ఒక స్త్రీని విద్యావంతురాలిని చేస్తే ఒక కుటుంబం మొత్తాన్నీ విద్యావంతులను చేసినట్లే. – చార్లెస్ డి. మెక్వైర్

■ సౌష్ఠవం గల స్త్రీ నగతో సమానం, సౌశీల్యం గల స్త్రీ సంపదతో సమానం. – షేక్స్పియర్

■ ఏ వృత్తిలోనైనా విజయాన్ని సాధించటం శక్తి, సామర్థ్యం, తెలివితేటలపైన ఆధారపడి ఉంటుంది. – మోక్షగుండం విశ్వేశ్వరయ్య

■ మూర్ఖుడు ఎక్కడో దూరాన సుఖం ఉన్నదని నమ్ముతాడు. వివేకవంతుడు అది తన పాదాల దగ్గిరే ఉందని భావిస్తాడు. –జేమ్స్ బప్పెన్ హేమ్

■ వయసు ప్రేమ వంటిది, వద్దు వద్దన్నా బయటపడిపోతుంది. – డెక్కర్

■ బాగా వికసించి ఉన్నప్పడే పూలు కోసుకో, ఆలస్యం చేస్తే అవి వాడిపోతాయి. అలాగే వయస్సులో వున్నప్పడే మంచి పనులు చెయ్యి. ఆలస్యమయితే కాలం నీ చేతిలో వుండదు. – ఎడ్మండ్ స్పెన్సర్

■ ప్రశంస పన్నీరు వంటిది, దాన్ని వాసన చూచి వదిలేయాలే గాని త్రాగుతూ కూర్చోగూడదు. – జాన్ బిల్లింగ్స్

■ ముఖస్తుతి చేసేవాడికి, వెన్నుపోటు పొడిచేవాడికీ తేడా లేదు. – టెన్నిసన్

■ వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా ముకుళిత హస్తాలతో చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తముని లక్షణం. – జాన్ సావంత్

■ అతి తక్కువ వాగ్దానాలు చేసే వ్యక్తికే మీ ఓటు వెయ్యండి. అలా చేస్తే మీకు అతి తక్కువ ఆశాభంగం కలుగుతుంది. – బెర్మార్ట్ బరూచ్

■ కాలం కంటే ఎక్కువ విలువైన పదార్థం లోకంలో లేదు. అంతకంటే దుర్వినియోగం చేయబడేదేదీ లేదు. – జాగృతి

■ ఒకసారి మీ పట్ల విశ్వాసం కోల్పోయిన వ్యక్తిని తిరిగి విశ్వసించవద్దు. ఒకసారి ద్రోహం చేసినవాడు తిరిగి ద్రోహానికి పాల్పడవచ్చు. – షేక్స్పియర్

■ ముగ్గురు వ్యక్తులను నీవు ఎన్నడూ మోసగించరాదు. వారు నీ డాక్టరు, మతా చార్యుడు, నీ లాయరు. – వాల్‌పోల్

■ అన్ని జంతువులూ ఆకలి కోసం ఒకదానినొకటి చంపుకుంటాయి. కానీ ఒక్క జంతువు మాత్రం వినోదం కోసం చంపుతుంది. విద్వేషంతో చంపుతుంది. పగ తీర్చుకోవడానికి చంపుతుంది. ఆ జంతువు పేరే మానవుడు. – మార్క్‌ట్వేన్

■ ఎలా చదవాలో తెలియాలేగానీ ప్రతి మనిషీ ఒక గ్రంథమే. – విలియమ్ బాలింగ్

■ ధైర్యవంతులనే అదృష్టం, ప్రేమ వరిస్తాయి. – ఓవిడ్

■ రచయితలు రెండు రకాలు. ఒకరు ఆలోచించేవారు, కాగా మరొకరు ఇతరులను ఆలోచింపచేసేవారు. – రౌస్

■ ఒక డోసు విషం కేవలం ఒకేసారి పని చేస్తుంది. కాని చెడ్డ పుస్తకం ప్రజల మనస్సులను ఎంత కాలమైనా కలుషితం చేయగలదు. – జాన్‌ముర్రే

■ కవిత్వం ఒక అల్కెమీ. దాని రహస్యం కవికే తెలుసు. కాళిదాసుకు తెలుసు, పెద్దనకు తెలుసు, కృష్ణశాస్త్రికి తెలుసు, శ్రీశ్రీకీ తెలుసు. – తిలక్

■ ఒక పుస్తకం నుంచి కాపీ కొడితే తప్పవుతుంది. పెక్కు పుస్తకాల నుంచి కాపీ చేస్తే అది పరిశోధన అవుతుంది. – వి. మిజ్నెర్

■ ఉత్తమ గ్రంథం మహామేధావి రక్తంతో వ్రాయబడుతుంది. – మిల్టన్

■ డబ్బు విషయం వచ్చేటప్పటికి అందరిదీ ఒకటే మతం. – వోల్టేర్

■ లోకంలో నిన్ను భజియిస్తున్నారా, దూషిస్తున్నారా అనేది ముఖ్యం కాదు. నిన్ను గురించి చర్చిస్తున్నారా లేదా అనేది ముఖ్యం. – చర్చిల్

■ న్యాయమూర్తికి కావలసినవి నాలుగు లక్షణాలు. మర్యాదగా వినడం, వివేకంతో సమాధానమివ్వడం, ప్రశాంతంగా ఆలోచించడం, నిస్పాక్షికంగా నిర్ణయించడం. – సోక్రటీస్

■ సంగీతం మానవాళి అందరికీ అర్థం అయ్యే సార్వత్రిక భాష. – లాంగ్ సెల్లో

■ సంగీత సాహిత్యాలను మెచ్చుకోలేని మానవుడు కొమ్ములు, తోకలు లేక పోయినప్పటికీ నీచ జంతువులతో సమానము. – భర్తృహరి

■ చిత్రకారుడు, శిల్పి, నటుడు - ఈ ముగ్గురూ కూడా జీవితాంతం పాఠాలు నేర్చుకుంటూ ఉంటారు. – గాంధీ

■ వంద కళలలో ప్రవేశం సంపాదించుటకంటే, ఒక్క కళలో పరిపక్వత సాధించ గలగడమే మంచిది. – జపాన్ సూక్తి

■ వెయ్యి తుపాకుల కంటే, వ్యతిరేకంగా వ్రాసే వార్తాపత్రికలకు ఎక్కువ భయపడాలి. – నెపోలియన్

■ ఉత్తమురాలైన భార్య, మంచి ఆరోగ్యం, వీటికి మించిన సంపద మానవుడికి లేదు. – స్టార్గాన్

■ సంసారం సాగిస్తున్నా సంసారమనే బావిలో మునిగిపోకుండా చూసుకోవాలి. – రామకృష్ణ పరమహంస

■ సత్యం, ఆత్మనిగ్రహం, వైరాగ్యం, ఔదార్యం, అహింస, సజ్జనత్వం ఇవన్నీ విజయానికి సోపానాలు. వీటికి కులం, కుటుంబంతో సంబంధం లేదు. – శ్రీమహాభారతం

■ పలుకుబడి సేవింగ్స్ ఖాతా వంటిది. మనం దానిని ఎంత తక్కువగా వాడుకుంటే, అంత ఎక్కువగా దానిని పొందుతాము. –ఆండ్రూ యంగ్

■ ధనం, బంధుత్వం, వయస్సు, కర్మ, విద్య - ఇవి ఎక్కడ ఉన్నా గౌరవించ దగినవే. అంతేకాదు, ఇవి ఒకదానికంటే ఒకటి శ్రేష్ఠమైనవి. –సుభాషిత రత్నావళి

■ దురాశాపరుడైన వ్యక్తిని ధనంతోనూ, మొండిఘటాలను అభినందనల తోనూ, అవివేకిని హాస్యంతోనూ, పండితుడిని నిజంతోను జయించవచ్చు. – సంస్కృతసూక్తి

■ ఈ దేశం నాకేమి చేయగలదు అని ప్రశ్నించకు. ఈ దేశానికి నేనేమి చెయ్యాలి అని అడుగు. – జాన్. ఎఫ్. కెన్నడీ

■ ప్లుటోనియంను శుద్ధిచేయటమైనా శక్యమేగాని, మనిషిలోని అవలక్షణాలను తొలగించటం శక్యం కాదు. – ఐన్‌స్టీన్

■ పఠనం వల్ల మానవుడు పరిపూర్ణుడవుతాడు. – బేకన్

■ నిన్ను నీవు తెలుసుకొంటే, భగవంతుడిని తెలుసుకున్నట్టే. – రామకృష్ణ పరమహంస

■ చీకట్లో కూడా గంటకు నిమిషాలు అరవై మాత్రమే. –మారిస్ మాండల్

■ నిన్ను నీవు నాశనం చేసుకోవాలనుకుంటే ధనవంతురాలైన అమ్మాయిని పెళ్ళాడు. – మిచ్‌లెట్

■ విధి నిర్వహణకు మించిన దేశ సేవ లేదు. – మహాత్మాగాంధీ

■ మాతృమూర్తి, మాతృభూమి స్వర్గం కంటే మిన్న అయినవి. – ప్రాచీనసంస్కృతసూక్తి

■ సముద్రమంటే భయంలేనివాడు ఎప్పుడో ఒకసారి అందులో మునిగిపోక తప్పదు. –సింజో

■ దుఃఖ సమయంలో స్నేహితుణ్ణీ, యుద్ధంలోయోధుణ్ణీ, పేదరికంలో భార్యనూ, వినయ విధేయతలతో గొప్ప వ్యక్తులనూ పరీక్షించాలి. ఆ పరీక్షలకు నిలబడ గలిగిన వాళ్ళే ఉన్నతులు. –సుభాషిత రత్నావళి

■ నీ సంపాదనలో ఎంతో కొంత దాచుకోగలిగితే, దానికి మించిన సంతృప్తి మరొకటి ఉండదు. – పబ్లియన్ వైరస్

■ అప్పులపాలు కావడమనేది మానవుడికి గల దుర్గుణాలలో మొదటిది. అబద్ధాలు ఆడడం అనేది రెండవది. – లియోనార్డ్ డా విన్సీ

■ యవ్వనం గతించినపుడు, నడివయసు వీడ్కోలిచ్చినప్పుడు మానవుడు కన్నీరు కార్చడం మరచిపోతే మనకి మహాకావ్యాలుండవు. – ఉమర్ ఖయ్యాం

■ అన్ని ఋతువులలోనూ కోయిల కూయదు, అలాగే వైవాహిక జీవితంలో అన్ని వేళలలోనూ ఆనందం లభించదు. – థామస్ పుల్లర్

■ మన స్వాతంత్ర్యం కోసం, మన దేశ ఐక్యత కోసం, మన దేశాన్ని శక్తివంతమైన దేశంగా చేయడం కోసం సహాయపడిన విధంగానే దేశమేగతిన పయనిస్తున్నదో జాగ్రత్తగా పరిశీలిస్తూ దాన్ని బలమైన దేశంగా రూపొందించడానికి పత్రికలన్నీ కృషి చేయాలి. – రాజీవ్‌గాంధీ

■ దేశానికిగానీ, జాతికిగానీ సంఖ్యా బలమొక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై, ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో వున్నప్పడే ఆ జాతి బాగుపడుతుంది. – డా॥ అంబేద్కర్

■ క్షమత, సమత, మమతలతో కూడిన మానవతా వాదమే నేటి యుగధర్మం. – వాజ్‌పాయ్

■ నీవు ఏదైనా వ్రాయి, భయంతో మాత్రం వ్రాయవద్దు. – నెహ్రూ

■ ఏ ఊళ్ళో గ్రంథాలయాన్ని ప్రారంభించాలని కార్యకర్త బయలుదేరాడో అచట దేశం కోసం పరితపించే వ్యక్తి ఒకడున్నాడని అర్థం.

■ అసలు ప్రతి యింట్లోనూ వంట గది ఉన్నట్లే, ప్రతి యింట్లోనూ ప్రత్యేకించి పుస్తకాల గది ఉండాలి. – శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ

■ నీ ఎద తలుపులన్నీ తెరుచుకొని, నీవు ఎదగాలంటే తీరికలేని విధంగా చదవాలి. – సినారె

■ మేకల్ని బలి యిస్తారు కాని పులుల్ని బలి యివ్వరు. – డాక్టర్ అంబేద్కర్

■ ప్రపంచంలో మంచి పుస్తకాలు - చెడు పుస్తకాలు అంటూ లేవు. బాగా వ్రాయబడిన పుస్తకాలు, బాగా వ్రాయబడని పుస్తకాలు మాత్రమే. – అస్కార్‌వైల్డ్

■ కులం పునాదుల మీద మీరు దేనినీ సాధించలేరు. ఒక జాతిని నిర్మించలేరు. ఒక నీతిని నిర్మించలేరు. – డాక్టర్ అంబేద్కర్

■ ఈ ప్రపంచంలో అన్నిటికంటే కష్టమైన పని డబ్బు సంపాదించడం, అన్నిటికన్నా తేలికయిన పని కూడా డబ్బు సంపాదించటమే. – మైథిలీ వెంకటేశ్వరరావు

■ మేలు కోరేవాడు బంధువు, పోషించేవాడే తండ్రి, విశ్వాసం కలవాడే స్నేహితుడు, సుఖపెట్టేదే భార్య.

■ ఆయుష్షు, ధనం, ఇంటిగుట్టు, మంత్రం, ఔషధం, స్త్రీ సంబంధం, దానం, మానం, అవమానం ఈ తొమ్మిది విషయాలూ ఏ ఒక్కరికీ చెప్పరాదు.

■ కోకిలకు స్వరమే అందం, స్త్రీలకు పాతివ్రత్యమే అందం, అంద విహీనుడికి విద్యయే అందం, తపస్సు చేసుకొనేవారికి ఓరిమియే అందం.

■ న్యాయం గెలుస్తుందన్న మాట నిజమే కాని గెలిచిందంతా న్యాయం కాదు. – శ్రీశ్రీ

■ ఒక్కసారైనా జబ్బు పడని వైద్యుడు మంచి వైద్యుడు కాలేడు. – కన్ఫూషియన్

■ చెట్లు నరికినా మళ్ళీ చిగురిస్తాయి. చంద్రుడు కృష్ణ పక్షంలో కృశించినా శుక్ల పక్షంలో మళ్ళీ వృద్ధి చెందుతాడు. అలాగే ధైర్యవంతులు ఆపదులను నిబ్బరంగా ఎదుర్కొని మరల సుఖం పొందుతారు. – భర్తృహరి

■ ఉపాధ్యాయుడు తాను ఇంకా ఇంకా నేర్చుకుంటూ వుంటే తప్ప, అతను యదార్థంగా విద్యాభోదన చేయలేడు. దీపం తాను వెలుగుతూ వుంటే తప్ప, మరో దీపాన్ని వెలిగించలేదు. – రవీంద్రనాథ్ ఠాగూర్

■ కారులో కూర్చున్నంత మాత్రాన ఎవరూ గొప్పవారు కాలేరు. దానిమీద కాకి కూడా కూర్చోవచ్చు. – జవహర్‌లాల్ నెహ్రూ

■ ఉత్తమ గ్రంథం మహామేధావి రక్తంతో వ్రాయబడుతుంది. – ఒక సూక్తి

■ కీర్తి కోసం ఎవరూ రచనలు చేయలేరు. పెద్ద రచయితలుగా కీర్తి వచ్చినంత మాత్రాన పెద్ద రచనలు చేయలేరు, రచయిత ఎప్పుడూ తన కోసం తను వ్రాసుకోవాలి.
–బేస్‌టీ

■ కొందరు గొప్పవారుగా జన్మిస్తారు. మరికొందరు గొప్పవారుగా జీవిస్తారు. ఇంకా కొందరు గొప్పవారుగా చేయబడతారు. – విలియం షేక్స్‌స్పియర్

■ పెళ్ళయిన మనిషి డబ్బుకోసం ఏమయినా చేస్తాడు. – టావీరాండ్

■ తక్కువ చదవడం, ఎక్కువగా ఆలోచించడం, అలాగే తక్కువ మాట్లాడడం ఎక్కువ వినడం వివేకవంతుని లక్షణాలు – కోల్టన్

■ స్వయం కృషితో పైకి వచ్చిన వ్యక్తి దగ్గర 'అదృష్టం' గురించి మాట్లాడలేము.
– ఇ.బి.వైట్.

■ పరాయివాళ్ళ దివ్య భవనాల్లో నివసించడం కన్నా స్వంత కుటీరంలో వుండటమే మేలు. – జవహర్‌లాల్ నెహ్రూ

■ కోపం గలవాడు నాలుగు రకాలుగా వాగుతాడు. ఆ కోపం ఇంకా ఎక్కువై నపుడు ప్రతిజ్ఞలు కూడా చేస్తాడు. – మార్క్‌ట్వేన్

■ నోరు తెరచి మాట్లాడవలసిన సమయంలో మౌనం వహించడం, నోరు మూసుకుని ఊరుకోవలసిన సమయంలో మాట్లాడడం- ఈ రెండూ తప్పే.
– పర్షియన్ సామెత

■ ఒక్కొక్క సిరా బిందువుకు కోట్ల కొలది ప్రజలను ఆలోచింపచేయగల శక్తి వుంటుంది. – బైరన్

■ కార్టూన్లను, జోకులను హాస్యంగా తీసుకోండి. అభ్యంతరము లేదు. కానీ వాటిని సంతరించే మనుషుల (కార్టూనిష్టుల) జీవితాలను మాత్రం జోకుగా తీసుకోకండి. జోక్ చేయకండి. – సుధామ

■ నీరు ఎంత అమూల్యమైనదో, బావి ఎండిపోయేవరకు మనకు తెలియదు.
– థామస్ పుల్లర్

■ కూలి యిచ్చి పూజ చేయించి, తాము కూర్చున్నచోటికి తీర్థ ప్రసాదాలు తెప్పించుకోవడం కన్నా తామే మేనువంచి చేసిన నమస్కారంలో నమ్రత ఎక్కువ ఉంది.
– ఒక భక్తుడు

■ తిట్టినా తిరుగబడలేని తెలివి జాతికి లేకపోతే, దానిని దేవుడు కూడా రక్షించలేడు.
– మహతి

■ విద్యారంగాన్ని విస్మరిస్తే జాతి ప్రగతి, దేశ ప్రగతి కుంటుపడుతుంది.– ఒక సూక్తి